CLASS - 8

SOCIAL SCIENCE

SEMESTER - 1

B5Q3U4

© Government of Andhra Pradesh, Amaravati

First Published 2026

DISCLAIMER

Any form of copying of the content, information and illustrations from this textbook is a punishable offence.

All rights reserved

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published. Without a similar condition including this condition being imposed on the subsequent purchaser. The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 GSM, SS Maplitho, Title Page 220 GSM, White Artcard.

Published by Samagra Shiksha & SCERT - Government of Andhra Pradesh, Amaravati.

AP SCERT

https://amaravatiteacher.com

Vande Mataram



Vande Mataram!

Sujalam, suphalam, malayaja shitalam,

Shasyashyamalam, Mataram!

Vande Mataram!

Shubhrajyotsna pulakitayaminim,

Phullakusumita drumadala shobhinim,

Suhasinim sumadhura bhashinim,

Sukhadam varadam, Mataram!

Vande Mataram, Vande Mataram!

- Bankimchandra Chatterji

వందేమాతరం

వందేమాతరం!
సుజలాం సుఫలాం మలయజ శీతలాం,
సస్యశ్యామలాం మాతరం!
వందేమాతరం!

శుభ్రజ్యోత్స్న పులకితయామినీం,
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం,
సుఖదాం వరదాం మాతరం!
వందేమాతరం!

- బంకించంద్ర ఛటర్జీ

AP SCERT

Printed in India
at the A.P. Govt., Textbook Press,
Amaravati, Andhra Pradesh.

https://amaravatiteacher.com

Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tava subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

- Rabindranath Tagore

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్చల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాంగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

– రవీంద్రనాథ్ ఠాగూర్

AP SCERT

https://aravathiteacher.com

Pledge | ప్రతిజ్ఞ

"India is my country. All Indians are my brothers and sisters.
I love my country and I am proud of its rich and varied heritage.
I shall always strive to be worthy of it.
I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.
To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone lies my happiness."

- Pydimarri Venkata Subba Rao

"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం."

- పైడిమర్రి వెంకట సుబ్బారావు

National Education Policy - 2020

This Social Science textbook is developed in accordance with the National Education Policy (NEP) 2020 and the National Curriculum Framework for School Education (NCFSE). It aims to help students gain a clear and meaningful understanding of society, history, geography, economics, and civics. As suggested in NEP 2020, Social Science learning goes beyond memorization and focuses on understanding concepts through real-life connections.

Students learn better by asking questions, participating in discussions, doing projects, and observing their local surroundings. This experiential and activity-based approach helps them relate textbook knowledge to everyday life. Through such methods, students develop critical thinking, problem-solving skills, and the ability to analyse social issues from different perspectives.

Social Science under NEP 2020 also promotes values such as empathy, respect for diversity, democratic principles, and social responsibility. It helps students understand their rights and duties as citizens and encourages active participation in community and national life. By integrating classroom learning with real-world experiences, NEP 2020 enables students to learn with interest and confidence. Overall, Social Science education under NEP 2020 prepares students to become informed, thoughtful, and responsible citizens who can contribute positively to society and nation-building.

NCF (SE) 2023 – Curricular Goals

"Learning in Social Science progresses through different stages of schooling in a structured and meaningful way. In the Foundational and Preparatory Stages, children begin by observing their immediate environment, understanding family, community, and surroundings through simple experiences and activities. This early learning is rooted in exploration and curiosity, helping learners build a basic understanding of the world around them. As students move to the Middle Stage, this understanding becomes more structured, and concepts are explored in greater depth. In the Secondary Stage, learners develop advanced analytical and critical thinking skills to understand complex social, economic, and political processes."In the Middle Stage, Social Science is introduced as a distinct curricular area with a focus on developing key competencies such as observation, analysis, interpretation, and decision-making. Learners are encouraged to examine social issues, understand cultural diversity, explore historical developments, and analyze geographical patterns. The curriculum aims to build responsible citizenship, promote values of equality and sustainability, and equip students with the knowledge and skills required to participate effectively in society.

AP SCERT

https://aravathiteacher.com

NCF(SE) 2023 - Curricular Goals (Middle Stage)

CURRICULAR GOAL (CG)	COMPETENCY (C)
CG-1: Comprehends and interprets sources related to different aspects of human life and makes meaningful interpreta -tions.	**C-1.1 :** Collects and interprets multiple sources of information (primary and secondary) to understand the historical, cultural, geographical, and socio-political aspects of human life. **C-1.2 :** Represents and analyses data related to various aspects of human life given in the form of text, tables, charts, diagrams, and maps.
CG-2 : Explores the process of continuity and change in human civilisations through specific examples from their context and a few historical episodes.	**C-2.1:** Explains and analyses major changes in the past and their impact on society. **C-2.2:** Recognises elements of the continued prevalence of certain beliefs, relationships, practices, and activities in human society, notwithstanding major changes in society.
CG-3: Draws connections between the causes and effects of different social and historical events or episodes and connects them with the overall impact on human life.	**C-3.1:** Analyses the effect of various changes in early human society from nomadism to settled life and early civilisation (such as agriculture, food habits, technologies like construction, transport, pottery, metallurgy), and changes in habitation, family structures, and socio-cultural beliefs (e.g., Ahimsa, wars, invasions). **C-3.2:** Identifies reasons behind harmony and conflict among social groups and communities, in their region and elsewhere, and their impact on human societies.
CG-4: Understands the functioning of social, cultural, and political institutions and their impact on society, and the way individuals and collectives shape these institutions.	**C-4.1:** Collects, organises, and interprets information about various social, cultural, economic, and political institutions in their vicinity and region, and realises its significance for human society. **C-4.2:** Assesses the influence of social, cultural, and political institut -ions on an individual or group or community or society in general.
CG-5: Understands various forms of inequality and prejudice in society, from those prevalent in a family to those at a community or regional or national level, and also the initiatives and efforts at various levels to address these issues.	**C-5.1:** Identifies, explains, and raises questions about different forms of inequality, prejudice, and discrimination prevailing in one's own family, locality, region, and national and global levels. **C-5.2:** Identifies, explains, and appreciates efforts made at different levels through various (social, cultural, economic, and political) mechanisms and institutions, and what individuals can do to ensure equity, inclusion, and justice.
CG-6: Understands the spatial distribution of resources (from local to global), their conservation, the interdependence between natural phenomena and human life, and their environmental and other implications.	**C-6.1:** Explains key natural phenomena, such as climate, weather, ocean cycles, soil formation, and the flow of rivers, and how they are spatially distributed. **C-6.2:** Identifies the distribution of resources such as water, agriculture, raw materials, and services across geographies. **C-6.3:** Analyses Indian perspectives on and efforts towards conservation and sustainability, and advocates what more needs to be done, including in the context of global climate change. **C-6.4:** Correlates patterns of livelihoods with types of landforms, availability of resources, and climatic conditions and changes (local to global).

APSCERT

https://aravathiteacher.com

CURRICULAR GOAL (CG)	COMPETENCY (C)
CG-7: Appreciates the importance and meaning of being Indian (Bharatiya) by understanding (a) India's rich past and present including its glorious cultural unity in diversity, pluralism, heritage, traditions, literature, art, architecture, philosophy, medicine, science, and other contributions to humanity, and (b) other integrating factors despite the geographical diversity of India	**C-7.1 :** Explains India's unity in diversity by recognising commonalities in its rich and diverse cultural elements, languages, art, philosophical ideas, values, clothing, cuisines, traditions, festivals, trade, commerce, and health practices including Ayurveda and yoga. **C-7.2 :** Discovers the topographical diversity of the Indian landmass from the semiarid zone in the west and the areas of heavy rains in the northeast to the long coastal areas in the south and the snow-clad mountains in the north, as well as, the rich biodiversity of the country. **C-7.3 :** Appreciates India's tradition of inclusion across communities and social groups, and its influence in vast parts of the world through its cultural elements.
CG-8: Understands and appreciates the process of development of the Constit -ution of India and upholds its importance to promote democratic values in Indian society.	**C-8.1 :** Understands the need for a constitution for any country, especially India, and its deeper objectives. **C-8.2 :** Explains the process of formation of the Indian Constitution and understands the ideas and ideals of the national movement and India's civilisational heritage. **C-8.3 :** Explains the working of the three tiers of local self-government and appreciates its significance in upholding democracy at the grassroots level.
CG-9: Understands the processes of economic activities (production and consumption, trade, and commerce).	**C-9.1:** Explains the key elements of trade and commerce (commodity, production, consumption, and capital) and their impact on individual life and society.
CG-10: Understands and appreciates the contributions of India through history and in the present times, to the overall field of Social Science, including the different disciplines that constitute it.	**C-10.1:** Knows and explains the significant contributions of India to all matters (concepts, explanations, methods) studied within the curriculum, in an integrated manner along with the particular matter, illustratively, understands the strengths of India's democratic traditions through its history.
CG-11: In the curricular goals CG-1 to CG-10, there is a basic and adequate understanding of the history, geogr -aphy, and culture of the locality, region, and country.	***Note:*** Competencies for this Curricular Goal have already been incorporated under CG-1 to CG-10

APSCERT

https://aravathiteacher.com

CONTENTS

Chapter	Chapter Name	Month	Page No.
	Readiness (సంసిద్ధత)	June/జూన్	2
	Theme A – India and the World : Land and the People		
1.	Natural Resources and Their Use సహజ వనరులు మరియు వాటి వినియోగం	July జూలై	32
	Theme B – Tapestry of the Past		
2.	Reshaping India's Political Map భారతదేశ రాజకీయ పటం పునరాకృతి	July జూలై	66
3.	The Rise of the Marathas మరాఠాల ఆవిర్భావం	July జూలై	124
4.	The Colonial Era in India భారతదేశంలో వలసవాద యుగం	August ఆగష్టు	164
5.	The Kakatiya kingdom కాకతీయ రాజ్యం	August ఆగష్టు	220
	Theme D – Governance and Democracy		
6.	Universal Franchise and India's Electoral System సార్వత్రిక ఓటు హక్కు మరియు భారతదేశ ఎన్నికల వ్యవస్థ	September సెప్టెంబర్	240
7.	The Parliamentary System : Legislature and Executive పార్లమెంటరీ వ్యవస్థ: శాసననిర్మాణ మరియు కార్యనిర్వాహక శాఖలు	September సెప్టెంబర్	278
	Theme E – Economic Life Around Us		
8.	Factors of Production ఉత్పత్తి కారకాలు	October అక్టోబర్	320
9.	Integrating AI (కృత్రిమ మేధతో అనుసంధానం)	October/అక్టోబర్	358
	Glossary (పదకోశం)		378
	Mind Map (మైండ్‌మ్యాప్)		382

A7E8K1
Teacher Corner

Y5K7W5
Student Corner

APSCERT

https://aravathiteacher.com

READINESS

DAY - 1 Geographical Diversity of India

Q3P2J6

Learning Outcomes: Students will be able to -

- Identify the physical features of India.
- Identify the country's natural diversity and its geographical boundaries.

Teacher Activity

The teacher initiates a discussion on the physical features of India.

Discussion points :

1. Can you name some neighbouring countries of India?
2. Think about physical features (mountains, seas, desert etc) of our country? Share your thoughts...
3. Have you heard of the Himalayas? what do you know about them?
4. Why are mountains, rivers and plains important for people?
5. How do physical features affect climate and human life?

Student Activity

Activity – 1 : Think and Answer

1. Why are the Gangetic plains fertile for agriculture?
2. Which mountain range forms the northern boundary of India?
3. Name any two famous hill stations in the Himachal range.
4. Why are the Himalayas important for India?

Activity – 2 :

Locate the following places in the outline map of India.

Himalayas, Thar desert, Arabian sea, Bay of Bengal, Indian Ocean, Gangetic plains, Ladakh (cold desert) Aravali hills, Lakshadweep, Andaman and Nicobar Islands.

Activity – 3 : Complete the table

Physical features	Location in India	One importance

AP SCERT

https://aravaliteacher.com

సంసిద్ధత

రోజు - 1

భారతదేశ భౌగోళిక వైవిధ్యం

H5G9V9

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- భారతదేశపు భౌతిక లక్షణాలను గుర్తిస్తారు.
- భారతదేశపు సహజ వైవిధ్యాన్ని మరియు భౌగోళిక సరిహద్దులను గుర్తిస్తారు.



ఉపాధ్యాయుడు భారతదేశ భౌగోళిక లక్షణాలపై తరగతి గదిలో చర్చ ప్రారంభిస్తారు.

చర్చనీయాంశాలు :

1. భారతదేశానికి గల సరిహద్దు దేశాలను కొన్నింటిని చెప్పగలరా?
2. మన దేశపు భౌతిక స్వరూపాల (పర్వతాలు, సముద్రాలు, ఎడారులు మొదలగునవి)గురించి ఆలోచించి మీ ఆలోచనలను పంచుకోండి?
3. హిమాలయాల గురించి మీరు విన్నారా? వాటి గురించి మీకు ఏమి తెలుసు?
4. పర్వతాలు, నదులు, మైదానాలు మనకు ఎందుకు ముఖ్యమైనవి?
5. భౌగోళిక లక్షణాలు శీతోష్ణస్థితి మరియు మానవ జీవితం పై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?



కృత్యం-1 : సమాధానాలు వ్రాయండి.

1. గంగా మైదానాలు వ్యవసాయానికి ఎందుకు సారవంతంగా ఉంటాయి?
2. భారతదేశం ఉత్తర సరిహద్దును ఏర్పరచే పర్వత శ్రేణి ఏది?
3. హిమాచల్ శ్రేణిలోని రెండు ప్రసిద్ధ వేసవి విడుదులు పేర్లు చెప్పండి?
4. హిమాలయాలు భారతదేశానికి ఎందుకు ముఖ్యమైనవి?

కృత్యం-2 :

భారతదేశం అవుట్ లైన్ పటంలో ఈ క్రింది ప్రదేశాలను గుర్తించండి.

హిమాలయాలు, థార్ఎడారి, అరేబియా సముద్రం, బంగాళాఖాతం, హిందూ మహాసముద్రం, గంగా మైదానాలు, లడఖ్(శీతల ఎడారి), ఆరావళి కొండలు, లక్షదీవులు, అండమాన్ నికోబార్ దీవులు.

కృత్యం-3 : పట్టికను పూరించండి.

భౌతిక లక్షణాలు	భారతదేశంలో అవి ఎక్కడ ఉన్నాయి	వాటి ప్రాధాన్యత

AP SCERT
https://aravathiteacher.com

DAY - 2

Geographical Diversity of India

Learning Outcomes : Students will be able to -

- Understand the desert and cold desert regions of India.
- Identify the Aravalli Hills and coastal states of India.



The teacher initiates a discussion to help students explore different geographical regions of India.

Discussion points

1. Have you heard of places like deserts, mountains or Islands?
2. What kind of climate do you think Indian desert region has?
3. What are hills or mountains? Can you say famous mountains in India?
4. Have you heard of islands? where do you find them?



Activity-1 :

1. Name the Indian states that has the sea coast of Bay of Bengal.
2. Name the Indian states that has the sea cost of Arabian Sea.

Activity-2 :

1. ..... water body lies to the west of India.
2. .....mountain range forms the northern boundary of India.
3. The cold desert of India is .....
4. India has ..... coastal states.
5. Which of the following influences India's monsoon patterns the most?
   A) Thar Desert B) Indian Ocean C) Himalayas D) Bay of Bengal( )
6. The Thar Desert is mainly located in which Indian state? ( )
   A) Gujarat B) Rajasthan C) Punjab D) Haryana

Activity-3 :

Choose any one region (Desert, hills cold region) imagine that you are living in that place. Write a few points about that.

AP SCERT

https://aravalliteacher.com

రోజు - 2

భారతదేశ భౌగోళిక వైవిధ్యం

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- భారతదేశంలోని ఎడారి మరియు శీతల ఎడారి ప్రాంతాలను అవగాహన చేసుకుంటారు.
- భారతదేశంలోని ఆరావళి కొండలు మరియు తీరప్రాంత రాష్ట్రాలను గుర్తిస్తారు.

ఉపాధ్యాయ కృత్యం

ఉపాధ్యాయుడు భారతదేశంలోని భిన్న భౌగోళిక ప్రాంతాల గురించి పున:శ్చరణ చేయడానికి చర్చ ప్రారంభిస్తారు.

చర్చనీయ అంశాలు

1. ఎడారులు, పర్వతాలు, దీవులు వంటి ప్రదేశాల గురించి మీరు విన్నారా! వాటి గురించి మీకు ఏమి తెలుసు?
2. భారతదేశ ఎడారి ప్రాంతంలో ఏ విధమైన శీతోష్ణస్థితి ఉంటుందని నీవు అనుకుంటున్నావు?
3. కొండలు లేదా పర్వతాలు అంటే ఏమిటి? భారతదేశంలో ప్రసిద్ధమైన పర్వతాలను చెప్పగలరా?
4. దీవుల గురించి మీరు విన్నారా? అవి ఎక్కడ ఉంటాయి?

విద్యార్థి కృత్యం

కృత్యం-1 :

1. బంగాళాఖాతం తీరరేఖగా గల భారతీయ రాష్ట్రాలు ఏవి?
2. అరేబియా సముద్రం తీరరేఖగా గల భారతీయ రాష్ట్రాలు ఏవి?

కృత్యం-2 :

1. భారతదేశానికి పశ్చిమాన ..... జలభాగం ఉంది.
2. భారతదేశ ఉత్తర సరిహద్దును ..... పర్వత శ్రేణి ఏర్పరుస్తుంది.
3. భారతదేశపు శీతల ఎడారి .....
4. భారతదేశంలో ..... తీరప్రాంత రాష్ట్రాలు ఉన్నాయి
5. కింది వాటిలో ఏది భారతదేశ రుతుపవనాల క్రమాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తుంది? ( )

   ఎ) థార్ ఎడారి బి) హిందూ మహాసముద్రం సి) హిమాలయాలు డి) బంగాళాఖాతం
6. థార్ ఎడారి ప్రధానంగా భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఉంది? ( )

   ఎ) గుజరాత్ బి) రాజస్థాన్ సి) పంజాబ్ డి) హర్యానా

కృత్యం-3 :

మీరు ఏదైనా ఒక ప్రాంతాన్ని (ఎడారి ప్రాంతము, పర్వత ప్రాంతము, శీతల ప్రాంతం) ఎంచుకోండి. మీరు ఆ ప్రాంతంలో నివసిస్తారని ఊహించుకోండి. ఆ అనుభవాలను గురించి రాయండి.

AP SCERT

https://aravathiteacher.com

DAY - 3

Political Maps

Learning Outcomes: Students will be able to -

- Know the components of maps.
- Understand cardinal and intermediate directions.

Teacher Activity

The teacher initiats a discussion to develop map skills and understanding of directions and types of maps.

Discussion Points :

1. What are the four main directions and how do we find them in map?
2. What are intermediate directions? Can you name them?
3. What is the difference between political maps, physical maps, and thematic maps?


Student Activity

Activity – 1 : Match the Following.

Column - A	Column - B
1. Politica map	a) Mountains and rivers
2. Physical map	b) States and boundries
3. Thematic map	c) Mountains
4. Andaman & Nicobar	d) Rainfall and population
5. Aravali Hills	e) Bay of Bengal

Activity – 2 :

Locate the Intermediate directions.



Activity – 3 :

Observe the diffrent stages in drawing a compass and draw in your note book.

AP SCERT

https://aravalliteacher.com

రోజు - 3

రాజకీయ పటాలు

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- పటాల అంశాలను తెలుసుకుంటారు.
- ప్రధాన దిక్కులు మరియు మూలలను అర్థం చేసుకుంటారు.

ఉపాధ్యాయ కృత్యం

ఉపాధ్యాయులు పట నైపుణ్యాలు, దిశలు మరియు పటాల రకాలపై గురించి పునశ్చరణ కొరకు చర్చ ప్రారంభిస్తారు.

చర్చనీయాంశాలు :

1. నాలుగు ప్రధాన దిశలు ఏమిటి? వాటిని పటంలో ఎలా గుర్తిస్తాము?
2. మధ్యలో ఉండే దిశలు ఏమిటి? వాటి పేర్లు చెప్పగలరా?
3. రాజకీయ, భౌతిక విషయ నిర్దేశిక పటాల మధ్య తేడా ఏమిటి?


విద్యార్థి కృత్యం

కృత్యం-1 : **జతపరచండి.**

వరుస - A	వరుస - B
1. రాజకీయ పటం	ఎ) పర్వతాలు మరియు నదులు
2. భౌగోళిక పటం	బి) రాష్ట్రాలు మరియు సరిహద్దులు
3. విషయ సూచిక పటం	సి) పర్వతాలు
4. అండమాన్ & నికోబార్	డి) వర్షపాతం మరియు జనాభా
5. ఆరావళి కొండలు	ఇ) బంగాళాఖాతం

కృత్యం-2 :

ప్రధాన మూలలను గుర్తించండి.



కృత్యం-3 :

దిగువ చిత్రంలో దిక్సూచిని గీసే వివిధ దశలను చూసి మీ నోటు పుస్తకంలో దిక్సూచిని గీయండి.

AP SCERT


https://aravathiteacher.com

Activity – 4 : Think and Answer

1. What are the cardinal directions and intermediate directions?
2. Why are maps important in geography?
3. Which type of map shows mountains and rivers?
4. Which type of map shows population or rainfall distribution?

Activity – 5 : Map Activity

Students will observe the political map of India and answer the below questions.



1. Name two Indian states that share border with Nepal?
2. Which the Indian state that share close marine border with Srilanka?
3. Name the Indian states that share border with Pakisthan?
4. Name the Indian states that share border with Bangaladesh?

APSCERT


https://aravathiteacher.com

కృత్యం - 4 : సమాధానాలు వ్రాయండి

1. నాలుగు ప్రధాన దిక్కులు మరియు మూలలు ఏవి?
2. భూగోళ శాస్త్రంలో పటాలు ఎందుకు ముఖ్యమైనవి?
3. పర్వతాలు మరియు నదులను ఏ రకమైన పటం చూపిస్తుంది?
4. జనాభా లేదా వర్షపాత విస్తరణను ఏ రకమైన పటం చూపిస్తుంది?

కృత్యం - 5 : పట నైపుణ్యాలు

విద్యార్థులు భారతదేశ రాజకీయ పటాన్ని పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు.



1. నేపాల్‌తో సరిహద్దు పంచుకునే రెండు భారతీయ రాష్ట్రాలను పేర్కొనండి?
2. శ్రీలంకతో దగ్గరగా సముద్ర సరిహద్దు పంచుకునే భారతదేశ రాష్ట్రం ఏది?
3. పాకిస్తాన్‌తో సరిహద్దులు పంచుకునే భారతీయ రాష్ట్రాలను పేర్కొనండి?
4. బంగ్లాదేశ్‌తో సరిహద్దులు పంచుకునే భారతీయ రాష్ట్రాలను పేర్కొనండి?

APSCERT

https://aravathiteacher.com

DAY - 4 Emergence of Kingdoms and Republics

Learning Outcomes : Students will be able to -

- Know the factors "responsible" for the rise of Janapadas and Mahajanapadas.
- Identify the importance of Magadha and Vajji in early Indian history.



The teacher initiates the discussion with the students how the ancient epics are connected to the states of India today.

1. Have you heard ancient kingdoms like Magadha or vajji? What do you know about them?
2. Why do you think people settled near rivers like the Ganga and Yamuna?
3. What is the difference between a Kingdom ruled by one king and a group of rulers?



Activity -1: Complete the table.

Features	Magadha	Vajji
Type of rule		
Importent feature		
Rulers		

Activity–2 : Think and Answer.

1. Why did many tribes settle near the Gangetic Valley?
2. Name four Janapadas in North India?
3. Why did Magadha become a powerful kingdom?
4. What is meant by Gana form of government?

Activity – 3 : Map Activity.

Locate the following places on an outline map of ancient India:

- Magadha, Vajji, Asmaka
- Ganga River, Yamuna River, Godavari River

Discuss which modern states of India are located in these regions.

AP SCERT

https://aravathiteacher.com

రోజు - 4 రాజ్యాలు మరియు గణతంత్రాల ఆవిర్భావం

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- జనపదాలు మరియు మహాజనపదాల ఆవిర్భావానికి దారితీసిన అంశాలను తెలుసుకుంటారు.
- ప్రారంభ భారతదేశ చరిత్రలో మగధ మరియు వజ్జి ప్రాముఖ్యతను గుర్తిస్తారు.

ఉపాధ్యాయ కృత్యం

ప్రాచీన మహాజనపదాలు నేటి భారతదేశ రాష్ట్రాలతో ఎలా అనుసంధానించబడి ఉన్నాయో ఉపాధ్యాయుడు విద్యార్థులతో చర్చిస్తారు.

1. మగధ లేదా వజ్జి వంటి ప్రాచీన రాజ్యాల గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? వాటి గురించి మీకు ఏమి తెలుసు?
2. గంగా యమునా వంటి నదుల దగ్గర ప్రజలు ఎక్కువగా ఎందుకు నివసిస్తారని మీరు అనుకుంటున్నారు?
3. ఒక రాజు పాలించే రాజ్యం మరియు కొంతమంది వ్యక్తులు కలిసి పాలించే రాజ్యానికి మధ్య తేడా ఏమిటి?

విద్యార్థి కృత్యం

కృత్యం-1 : పట్టిక పూరించండి.

లక్షణం	మగధ	వజ్జి
పాలనా విధానం		
ముఖ్య లక్షణం		
పాలకులు		

కృత్యం-2 : సమాధానాలు వ్రాయండి.

1. గంగా లోయ సమీపంలో అనేక తెగలు ఎందుకు స్థిరపడ్డాయి?
2. ఉత్తర భారతదేశంలోని నాలుగు జనపదాలను పేర్కొనండి?
3. మగధ ఎందుకు శక్తివంతమైన రాజ్యంగా మారింది?
4. గణ ప్రభుత్వం అంటే ఏమిటి?

కృత్యం-3 : పట నైపుణ్యాలు.


పురాతన భారతదేశం యొక్క అవుట్‌లైన్ మ్యాప్‌లో క్రింది ప్రదేశాలను గుర్తించండి:

- మగధ, వజ్జి, అస్మక, .
- గంగా నది, యమునా నది, గోదావరి నది.

భారతదేశంలోని ఏ రాష్ట్రాలు ప్రస్తుతం ఈ ప్రాంతాలలో ఉన్నాయో చర్చించండి.

https://aravathiteacher.com
AP SCERT

Activity – 4 : **Look at the map and fill in the blanks.**




AP SCERT

1. The _____ Janapada was settled on both sides of the river Yamuna.
2. The Panchala was settled on both banks of the river _____.
3. The _____ Janapada was situated on the western side of the Surasena.
4. The _____ Janapada was on the extreme north.
5. The _____ Janapada was situated on the banks of the river Godavari.
6. The Gandhara was situated on the banks of the river _____.

https://aravathiteacher.com

కృత్యం -4 : పటాన్ని చూసి ఖాళీలు పూరించండి.



1. ..... జనపదం యమునా నదికి ఇరువైపులా స్థిరపడింది.
2. పాంచాల ..... నదికి రెండు ప్రక్కల స్థిరపడింది.
3. ..... జనపదం శూరసేనకు పశ్చిమాన ఉంది.
4. ..... జనపదం అన్నింటికన్నా ఉత్తరాన ఉంది.
5. ..... జనపదం గోదావరి నది ఒడ్డున ఉంది.
6. గాంధార ..... నది ఒడ్డున ఉంది.

AP SCERT

https://aravathiteacher.com

DAY - 5

Kingdoms and Empires

Learning Outcomes: Students will be able to -

- Learn about the establishment of the Mauryan Dynasty.
- Know the important kings of the Gupta Dynasty and their contributions.
- Understand the role of Satavahanas in South Indian history.



The teacher initiats the discussion to introduce important dynasties and rulers of Ancient India.

Discussion points

1. Have you heard about any kings and empires in ancient India. Can you name one?
2. What kind of things do you think a king does for his kingdom?
3. How does a king become famous?
4. Do you think all kings ruled in the same way why are why not?
5. Can you guess what changes a good ruler might bring to his Kingdom?



Activity – 1 : Think and Answer

1. Who was the founder of the Mauryan Empire?
2. What change do you observe in Ashoka after the Kalinga War?
3. Which Gupta king patronized “Navaratnas”?
4. Who ruled the Deccan region after the Mauryas?

Activity – 2 :

Prepare a poster or chart showing

1. Mauryan dynasty
2. Gupta dynasty
3. Satavahana dynasty

Include one important King from each dynasty and right one important achievement of each king

AP SCERT

https://aravathiteacher.com

రోజు - 5

రాజ్యాలు మరియు సామ్రాజ్యాలు

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- మౌర్య రాజవంశం స్థాపన గురించి తెలుసుకుంటారు.
- గుప్త రాజవంశంలోని ముఖ్యమైన రాజులు, వారి తోడ్పాటును తెలుసుకుంటారు.
- దక్షిణ భారత చరిత్రలో శాతవాహనుల పాత్రను అర్థం చేసుకుంటారు.



ప్రాచీన భారతదేశంలోని ముఖ్య వంశాలు మరియు పాలకుల గురించి పునఃశ్చరణ చేయడానికి ఉపాధ్యాయులు చర్చ ప్రారంభిస్తారు.

చర్చనీయాంశాలు

1. ప్రాచీన భారతదేశంలో ఎవరైనా రాజులు లేదా సామ్రాజ్యాల గురించి విన్నారా. ఒక దాని గురించి చెప్పండి?
2. ఒక రాజు తన రాజ్యానికి ఏ విధమైన పనులు చేస్తాడని మీరు అనుకుంటున్నారు?
3. ఒక రాజు ఎలా ప్రసిద్ధి చెందుతాడు?
4. అందరు రాజులు ఒకేలా పాలిస్తారని మీరు అనుకుంటున్నారా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
5. ఒక మంచి రాజు తన రాజ్యంలో ఏ విధమైన మార్పులు తీసుకురాగలడో మీరు ఊహించగలరా!



కృత్యం-1 : సమాధానాలు రాయండి.

1. మౌర్య సామ్రాజ్యాన్ని ఎవరు స్థాపించారు?
2. కళింగ యుద్ధం తర్వాత అశోకుడిలో నీవు గమనించిన మార్పు ఏమిటి?
3. "నవరత్నాలు" అని పిలువబడే కవులను పోషించిన గుప్తుల రాజు ఎవరు?
4. మౌర్యుల తర్వాత దక్కన్ ప్రాంతాన్ని ఏ రాజ్యం పాలించింది?

కృత్యం-2 :

ఒక పోస్టర్ లేదా చార్ట్ తయారు చేయండి.

1. మౌర్య వంశం
2. గుప్త వంశం
3. శాతవాహన వంశం

ప్రతివంశం నుండి కనీసం ఒక ప్రధాన రాజును తీసుకొని, ప్రతి రాజు యొక్క ఒక ముఖ్య విజయాన్ని గురించి వ్రాయండి.

AP SCERT

https://aravathiteacher.com

DAY - 6

Kingdoms and Empires

Learning Outcomes: Students will be able to -

- Learn about the establishment of the Mauryan Dynasty.
- Know the important kings of the Gupta Dynasty and their contributions.
- Understand the role of Satavahanas in South Indian history.



The teacher initiats the discussion to introduce important dynasties and rulers of Ancient India.

Discussion points

1. Have you heard about any kings and empires in ancient India? Can you name one.
2. What do you think a king does for his Kingdom?
3. How can you King become famous are important?
4. Do you think all things ruled in the same way why are why not?
5. Can you guess what changes a good roller might bring to his Kingdom?



Activity – 1 : Fill in the Blanks

1. Magadha became powerful because of the fertile land near the ..... River.
2. Vajji had a ..... form of government.
3. The capital of the Mauryan Empire was .....
4. Ashoka fought the ..... War.

Activity – 2 : Multiple choice questions

1. Chandragupta Maurya founded the ..... Empire. ( )
   A) Gupta B) Mauryan C) Satavahana D) Mughal
2. Ashoka fought the ..... War. ( )
   A) Panipat B) Kalinga C) Plassey D) Talikota
3. The Gupta Empire was founded by ..... ( )
   A) Samudragupta B) Ashoka
   C) Chandragupta I D) Harsha
4. The nine scholars in Chandragupta's court were called .....
   A) Navaratnas B) Panchatantra ( )
   C) Ashtadiggajas D) Sapta Rishis

APSCERT

https://aravathiteacher.com

రోజు - 6

రాజ్యాలు మరియు సామ్రాజ్యాలు

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- మౌర్య రాజవంశం స్థాపన గురించి తెలుసుకుంటారు.
- గుప్త రాజవంశంలోని ముఖ్యమైన రాజులను మరియు వారి సహకారాలను తెలుసుకుంటారు.
- దక్షిణ భారత చరిత్రలో శాతవాహనుల పాత్రను అర్థం చేసుకుంటారు.

ఉపాధ్యాయ కృత్యం

ప్రాచీన భారతదేశంలోని ముఖ్య వంశాలు మరియు పాలకుల గురించి పునఃశ్చరణ చేయడానికి ఉపాధ్యాయులు చర్చ ప్రారంభిస్తారు.

చర్చనీయాంశాలు

1. ప్రాచీన భారతదేశంలో ఏమైనా రాజులు లేదా సామ్రాజ్యాల గురించి విన్నారా? ఒక దాని గురించి చెప్పండి.
2. ఒక రాజు తన రాజ్యానికి ఏ విధమైన పనులు చేస్తాడని మీరు అనుకుంటున్నారు?
3. ఒక రాజు ఎలా ప్రసిద్ధి చెందుతాడు?
4. అందరు రాజులు ఒకేలా పాలిస్తారని మీరు అనుకుంటున్నారా ఎందుకు లేదా ఎందుకు కాదు?
5. ఒక మంచి రాజు తన రాజ్యంలో ఏ విధమైన మార్పులు తీసుకురాగలడో మీరు ఊహించగలరా?

విద్యార్థి కృత్యం

కృత్యం -1 : ఖాళీలు పూరించండి.

1. ..... నది దగ్గర సారవంతమైన భూమి కారణంగా మగధ శక్తివంతమైంది.
2. వజ్జీలో ..... ప్రభుత్వ రూపం ఉంది.
3. మౌర్య సామ్రాజ్య రాజధాని .....
4. అశోకుడు ..... యుద్ధం చేశాడు.

కృత్యం -2 : బాహుళైచ్ఛిక ప్రశ్నలు

1. చంద్రగుప్త మౌర్య ..... సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ( )

   ఎ) గుప్తా బి) మౌర్యన్ సి) శాతవాహన డి) మొఘల్

2. అశోకుడు ..... యుద్ధం చేశాడు. ( )

   ఎ) పానిపట్ బి) కళింగ సి) ప్లాసీ డి) తళ్ళికోట

3. గుప్త సామ్రాజ్యాన్ని ..... స్థాపించారు. ( )

   ఎ) సముద్రగుప్తుడు బి) అశోకుడు సి) చంద్రగుప్త డి) హర్ష

4. చంద్రగుప్త ఆస్థానంలో ఉన్న తొమ్మిది మంది పండితులను ..... అని పిలుస్తారు. ( )

   ఎ) నవరత్నాలు బి) పంచతంత్రం సి) అష్టదిగ్గజాలు డి) సప్త ఋషులు

AP SCERT

https://aravathiteacher.com

DAY - 7 Regional Kingdoms during Medieval Period – Kakatiyas

Learning Outcomes: Students will be able to -

- Appreciate the importance of Kakatiya rulers in Andhra history.
- Identify the important rulers of the Kakatiya dynasty.

Teacher Activity

The teacher initiates a discussion to introduce the Kakatiya dynasty and its rulers..

Discussion points

1. Have you heard of the dynasty. What do you know about it?
2. Why are some rulers rememberd in history?
3. What kind of work do you think Kings did for their Kingdom?
4. How can rulers contribute to the development of a region and its culture?
5. How you seen or heard of any famous monuments built by kings?

Student Activity

Activity – 1: **Match the Following.**


Column - A	Column - B
1. Prola Raju II	A) Thousand Pillar Temple
2. Rudra Deva	B) Promoted Telugu culture
3. Ganapathi Deva	C) Famous woman ruler
4. Rudrama Devi	D) Motupalli Inscription
5. Kakatiyas	E) Started rule from Hanumakonda

Activity – 2 : **Map Activity**

Locate the following places on an outline map of Telangana/Andhra region:

Hanumakonda, Warangal, Godavari River, Motupalli port.

Discuss how these places were important during the Kakatiya period.



AP SCERT

https://aravathiteacher.com

రోజు - 7 మధ్యయుగ కాలంలో ప్రాంతీయ రాజ్యాలు - కాకతీయులు

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- ఆంధ్ర చరిత్రలో కాకతీయ పాలకుల ప్రాముఖ్యతను అభినందిస్తారు.
- కాకతీయ రాజవంశంలోని ముఖ్యమైన పాలకులను గుర్తిస్తారు.

ఉపాధ్యాయ కృత్యం

కాకతీయ వంశము మరియు దాని పాలకుల గురించి పరిచయం చేయడానికి ఉపాధ్యాయులు చర్చను ప్రారంభిస్తారు..

చర్చనీయాంశాలు

1. మీరు రాజవంశం గురించి ఎప్పుడైనా విన్నారా? దాని గురించి మీకు ఏమి తెలుసు?
2. చరిత్రలో కొంతమంది రాజులు ఎందుకు గుర్తుండిపోతారు?
3. రాజులు తమ రాజ్యానికి ఏ విధమైన పనులు చేస్తారని మీరు అనుకుంటున్నారు?
4. ఒక ప్రాంత అభివృద్ధికి మరియు సంస్కృతికి పాలకులు ఎలా సహాయపడతారు?
5. రాజులు నిర్మించిన ప్రఖ్యాత కట్టడాల గురించి మీరు చూడటం కానీ వినడం గాని చేశారా?

విద్యార్థి కృత్యం

కృత్యం-1 : జతపరచండి.


వరుస - A	వరుస - B
1 ప్రోల రాజు II	ఎ) వేయి స్తంభాల గుడి
2. రుద్రదేవుడు	బి) తెలుగు సంస్కృతిని ప్రోత్సహించాడు
3. గణపతి దేవ	సి) ప్రముఖ మహిళా పాలకురాలు
4. రుద్రమదేవి	డి) మోటుపల్లి శాసనం
5. కాకతీయులు	ఇ) హనుమకొండ నుండి పాలన ప్రారంభించారు

కృత్యం-3 : పట నైపుణ్యాలు

తెలంగాణ/ఆంధ్ర ప్రాంత అవుట్‌లైన్ మ్యాప్‌లో ఈ క్రింది ప్రదేశాలను గుర్తించండి:

హనుమకొండ, వరంగల్, గోదావరి నది, మోటుపల్లి ఓడరేవు.

కాకతీయుల కాలంలో ఈ ప్రదేశాలు ఎలా ముఖ్యమైనవో చర్చించండి.



AP SCERT

https://aravathiteacher.com

DAY - 8

Government

Learning Outcomes: Students will be able to -

- Identify the three organs of Government.
- Understand the different forms of Government.



Teacher discuss with students about the facilities created by the government in their surroundings such as schools, hospitals, roads, water supply and electricity.

Discuss the importance of government in providing public services.

Discussion the points

1. Can anyone tell me what the government is doing?
2. How can we define what government is?
3. Name any two programs undertaken by government?
4. Why is government important for our society?
5. What are the three organs of Government and what do they do?



Activity – 1 : Think and Answer.

1. What is meant by Government?
2. Name the three organs of Government.
3. What is the difference between Direct Democracy and Indirect Democracy?

Activity -2 : Fill in the blanks.

1. The three organs of government are _____, _____ and _____.
2. A country ruled by a king or queen is called _____.
3. In _____ democracy people take part in decision making directly.
4. Switzerland is an example for _____ democracy.

Activity -3 :

Why do we need government? Write two or three sentences.

AP SCERT

https://aravathiteacher.com

రోజు - 8

ప్రభుత్వం

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- ప్రభుత్వం యొక్క మూడు అంగాలను గుర్తిస్తారు.
- ప్రభుత్వం యొక్క వివిధ రూపాలను అర్థం చేసుకుంటారు.

ఉపాధ్యాయ కృత్యం

విద్యార్థులతో పరిసరాలలో ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల గురించి చర్చిస్తారు. ఉదాహరణకు పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు, నీటి సరఫరా మరియు విద్యుత్, ప్రజా సేవలను అందించడంలో ప్రభుత్వ ప్రాముఖ్యతను చర్చించండి.

చర్చనీయాంశాలు

1. ప్రభుత్వం ఏఏ పనులను చేపడుతుందో ఎవరైనా చెప్పగలరా?
2. ప్రభుత్వం అంటే ఏమిటో మనం ఏ విధంగా నిర్వచించగలం?
3. ప్రభుత్వాలు చేపట్టే ఏవైనా రెండు కార్యక్రమాలు చెప్పండి?
4. మన సమాజానికి ప్రభుత్వం ఎందుకు ముఖ్యమైనది?
5. ప్రభుత్వంలోని మూడు ప్రధాన భాగాలు ఏమిటి? అవి ఏమి చేస్తాయి?

విద్యార్థి కృత్యం

కృత్యం-1 : సమాధానాలు వ్రాయండి.

1. ప్రభుత్వం అంటే ఏమిటి?
2. ప్రభుత్వం యొక్క మూడు అంగాలను పేర్కొనండి.
3. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం మరియు పరోక్ష ప్రజాస్వామ్యం మధ్య తేడా ఏమిటి?

కృత్యం-2 : ఖాళీలు పూరించండి.

1. ప్రభుత్వ యొక్క మూడు అంగాలు ....., ... మరియు .....
2. రాజు లేదా రాణి పాలించే దేశాన్ని ..... అంటారు.
3. ..... ప్రజాస్వామ్యంలో ప్రజలు నేరుగా నిర్ణయం తీసుకోవడంలో పాల్గొంటారు.
4. స్విట్జర్లాండ్ ..... ప్రజాస్వామ్యానికి ఉదాహరణ.

కృత్యం-3 :

మనకు ప్రభుత్వం ఎందుకు అవసరం? రెండు లేదా మూడు వాక్యాలలో రాయండి.

AP SCERT

https://aravathiteacher.com

DAY - 9

Local Self - Government

Learning Outcomes: Students will be able to -

- Understand the concept of Local Self-Government.
- Identify the three-tier Panchayat Raj system in rural areas.

Teacher Activity

Discuss the three-tier Panchayat Raj system with the student and discuss how local self-government helps in village development such as roads, sanitation, water supply and schools.


discussion points

1. What problems do we see in our village? Who solve them?
2. Have you heard of Gram Panchayat? What do you think it does?
3. Do you know how leaders like sarpanch elected?
4. Why do we need local self government in villages?
5. What kind of development works or done by panchayat?

Student Activity

Activity – 1 : Think and Answer

1. What is meant by Local Self-Government?
2. Name the three tiers of Panchayat Raj system.
3. How often are Gram Panchayat elections held?
4. Who is the head of the Gram Panchayat?



Activity – 2 : Identify the three level of Panchayat Raj system.

Gram Panchayat; Mandal Parishad; Zilla Parishad;

arrange them from lowest to highest

Activity – 3 : Collect information about your village panchayat.

1. Name of The sarpanch
2. Number of ward members
3. Any development works done roads water sanitation schools libraries etc.

AP SCERT

https://aravathiteacher.com

రోజు - 9

స్థానిక ప్రభుత్వము

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- స్థానిక స్వపరిపాలన భావనను అవగాహన చేసుకుంటారు.
- గ్రామీణ ప్రాంతాల్లో మూడు అంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను గుర్తిస్తారు.

ఉపాధ్యాయ కృత్యం

ఉపాధ్యాయుడు విద్యార్థులతో మూడు అంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి చర్చిస్తారు. ఉదా. రోడ్లు, పారిశుధ్యం, నీటి సరఫరా మరియు పాఠశాలలు వంటి గ్రామ అభివృద్ధికి స్థానిక స్వపరిపాలన ఎలా సహాయపడుతుందో చర్చించండి.


చర్చనీయాంశాలు

1. మన గ్రామంలో ఎలాంటి సమస్యలు చూస్తాము? వాటిని ఎవరు పరిష్కరిస్తారు?
2. మీరు గ్రామపంచాయతీ గురించి విన్నారా? అది ఏమి చేస్తుంది?
3. సర్పంచ్ వంటి నాయకులు ఎలా ఎన్నిక అవుతారో మీకు తెలుసా?
4. గ్రామాల్లో స్థానిక స్వపరిపాలన ఎందుకు అవసరం.?
5. పంచాయతీలు ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తాయి?

విద్యార్థి కృత్యం

కృత్యం - 1 : సమాధానాలు వ్రాయండి.

1. స్థానిక స్వపరిపాలన అంటే ఏమిటి?
2. పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క మూడు అంచెలను పేర్కొనండి.
3. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎంత తరచుగా జరుగుతాయి?
4. గ్రామ పంచాయతీ అధిపతి ఎవరు?



కృత్యం - 2 : పంచాయతీరాజ్ వ్యవస్థలోని మూడు స్థాయిలను గుర్తించండి.

గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్

వీటిని క్రింద నుండి పై స్థాయికి క్రమంలో రాయండి.

కృత్యం - 3 : మీ గ్రామ పంచాయతీ గురించి సమాచారం సేకరించండి.

1. సర్పంచ్ పేరు 2. వార్డు సభ్యుల సంఖ్య
3. చేసిన అభివృద్ధి పనులు రోడ్లు, నీరు, పరిశుభ్రత, పాఠశాలలు, గ్రంథాలయాలు మొదలగునవి.

AP SCERT

https://aravathiteacher.com

DAY - 10

State Government

Learning Outcomes: Students will be able to -

- Understand the formation of the State Government.
- Understand the law-making process in the state.



Teacher discuss with the students about the structure of the State Government using a diagram showing Governor, Legislative Assembly and Legislative Council.

Discussion points

1. What is the capital city of Andhra Pradesh?
2. Have you ever heard the word government?
3. Do you know what MLA means?
4. Can you tell who is called the head of our state government?



Activity – 1 : Think and Answer.

1. What is meant by State Legislature?
2. Who appoints the Governor of a state?
3. What is the difference between Legislative Assembly and Legislative Council?
4. Why is the Legislative Council called a permanent house?

Activity - 2 : Fill in the Blanks.

1. The Governor is appointed by the _____ of India.
2. The lower house of the State Legislature is called _____.
3. Members of the Legislative Council are called _____.
4. Elections to the Legislative Assembly are held every _____ years.

Activity - 3 : Multiple Choice Questions.

1. The upper house of the State Legislature is:

   A) Legislative Assembly B) Legislative Council

   C) Parliament D) Panchayat

2. Members of the Legislative Council serve a term of:

   A) 4 years B) 5 years C) 6 years D) 7 years

AP SCERT

https://aravathiteacher.com

రోజు - 10

రాష్ట్ర-ప్రభుత్వం

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటును అర్థం చేసుకుంటారు.
- రాష్ట్రంలో చట్టాలను రూపొందించే ప్రక్రియను అర్థం చేసుకుంటారు.

ఉపాధ్యాయ కృత్యం

ఉపాధ్యాయుడు గవర్నర్, శాసనసభ మరియు శాసన మండలిని చూపించే రేఖాచిత్రాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణాన్ని గురించి విద్యార్థులతో చర్చిస్తారు.

చర్చనీయాంశాలు

1. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏమిటి?
2. ప్రభుత్వం అనే పదాన్ని మీరు ఎప్పుడైనా విన్నారా?
3. ఎంఎల్ఏ అంటే ఏమిటో తెలుసా?
4. మన రాష్ట్ర ప్రభుత్వ అధినేత అని ఎవరిని పిలుస్తారో చెప్పగలరా?

విద్యార్థి కృత్యం

కృత్యం-1 : సమాధానాలు వ్రాయండి.

1. రాష్ట్ర శాసనసభ అంటే ఏమిటి?
2. రాష్ట్ర గవర్నర్‌ను ఎవరు నియమిస్తారు?
3. శాసనసభ మరియు శాసనమండలి మధ్య తేడా ఏమిటి?
4. శాసన మండలిని శాశ్వత సభ అని ఎందుకు పిలుస్తారు?

కృత్యం-2 : ఖాళీలు పూరించండి.

1. గవర్నర్‌ను భారతదేశపు _____ నియమిస్తాడు.
2. రాష్ట్ర శాసనసభ దిగువ సభను _____ అంటారు.
3. శాసన మండలి సభ్యులను _____ అంటారు.
4. శాసనసభకు ఎన్నికలు ప్రతి _____ సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి.

కృత్యం-3 : బహుళైచ్ఛిక ప్రశ్నలు.

1. రాష్ట్ర శాసనసభ ఎగువ సభ:

   ఎ) శాసనసభ బి) శాసనమండలి సి) పార్లమెంట్ డి) పంచాయతీ

2. శాసనమండలి సభ్యులు ఎంత కాలం పాటు సేవలందిస్తారు:

   ఎ) 4 సంవత్సరాలు బి) 5 సంవత్సరాలు సి) 6 సంవత్సరాలు డి) 7 సంవత్సరాలు

AP SCERT

https://aravathiteacher.com

DAY - 11 State Government – Judiciary and Law-Making Process

Learning Outcomes: Students will be able to -

- Understand the Law making process in the State Government.
- Develop awareness about how laws are implemented.

Teacher Activity

The teacher discuss with the students about the State Government, State Legislative Assembly, Legislative Council, and the law-making process using a simple flow chart on the board.

Discussion point

1. Does anyone in your home drive two wheeler without licence?
2. What is license?
3. Who are involved in making and implementing law?
4. Why is it important to follow laws in society?

Student Activity



ANDHRA PRADESH HIGH COURT



ANDHRA PRADESH ASSEMBLY

Activity – 1 : Fill in the Blanks

1. The _____ is the upper house of the State Legislature.
2. Members of the Legislative Council are called _____.

Activity – 2 : Think and Answer

1. What is meant by Judiciary?
2. Which is the highest court at the state level?
3. What is a Bill?

Activity – 3 :

Prepare the flowchart of law making process.

© SCERT

https://aravathiteacher.com

రోజు - 11 రాష్ట్ర ప్రభుత్వం - న్యాయవ్యవస్థ మరియు చట్టనిర్మాణ ప్రక్రియ

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- రాష్ట్ర ప్రభుత్వంలో చట్ట నిర్మాణ ప్రక్రియను అర్థం చేసుకుంటారు.
- చట్టాలను ఎలా అమలు చేస్తారనే దానిపై అవగాహన పెంచుకుంటారు.

ఉపాధ్యాయ కృత్యం

ఉపాధ్యాయుడు బోర్డుపై సరళమైన ఫ్లోచార్ట్ ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర శాసనసభ, శాసన మండలి మరియు చట్ట తయారీ ప్రక్రియ గురించి విద్యార్థులతో చర్చిస్తారు.

చర్చనీయాంశాలు

1. మీ ఇంట్లో ఎవరైనా ద్విచక్ర వాహనాన్ని లైసెన్స్ లేకుండా నడుపుతున్నారా?
2. లైసెన్స్ అంటే ఏమిటి?
3. చట్టాలను రూపొందించడం మరియు అమలు చేయడంలో ఎవరెవరు పాల్గొంటారు?
4. సమాజంలో చట్టాలు పాటించడం ఎందుకు ముఖ్యం?

విద్యార్థి కృత్యం



ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

కృత్యం - 1 : ఖాళీలు పూరించండి.

1. ..... అనేది రాష్ట్ర శాసనసభ యొక్క ఎగువ సభ.
2. శాసన మండలి సభ్యులను ..... అంటారు.

కృత్యం - 2 : సమాధానాలు వ్రాయండి.

1. న్యాయవ్యవస్థ అంటే ఏమిటి?
2. రాష్ట్ర స్థాయిలో అత్యున్నత న్యాయస్థానం ఏది?
3. బిల్లు అంటే ఏమిటి?

కృత్యం - 3 :

చట్టాలను రూపొందించే ప్రక్రియ యొక్క ఫ్లోచార్టును తయారు చేయండి.

AP SCERT

https://aravathiteacher.com

DAY - 12

Indian Constitution - An Introduction

Learning Outcomes: Students will be able to -

- Understand the basic meaning of the Constitution.
- Develop awareness about citizens' rights and responsibilities in a democracy.



Teacher discuss with the students about the importance of the Constitution and the Preamble, the Fundamental Rights enjoyed by citizens in daily life.

Discussion Points :

1. Have you ever heard the word constitution?
2. Do you know the meaning of the word rights?
3. What do you think you have the right to study freely?
4. What rights do you think citizens have in a democracy?
5. How do rights and responsibilities help in maintaining peace in society?



Activity - 1 : Fill in the Blanks.

1. The _____ is the set of rules to govern a country.
2. The _____ is the introduction to the Constitution of India.
3. Fundamental Rights are protected by the _____.
4. Fundamental Rights are mentioned in Articles _____ to _____.

Activity - 2 : Multiple Choice Questions.

1. The Constitution of India came into effect in: ( )

   a) 1945 b) 1947 c) 1950 d) 1952

2. Fundamental Rights are mentioned in: ( )

   a) Part I b) Part II c) Part III d) Part IV

Activity-3 :

Write two or three sentences explaining why is the constitution important for us.

AP SCERT

https://aravathiteacher.com

రోజు - 12

భారత రాజ్యాంగం - ఒక పరిచయం

అభ్యసన ఫలితాలు : విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు –

- రాజ్యాంగం యొక్క ప్రాథమిక అర్థాన్ని అర్థం చేసుకుంటారు.
- ప్రజాస్వామ్యంలో పౌరుల హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన చేసుకుంటారు.



రాజ్యాంగం మరియు ప్రవేశిక యొక్క ప్రాముఖ్యతను, రోజువారీ జీవితంలో పౌరులు అనుభవిస్తున్న ప్రాథమిక హక్కుల గురించి ఉపాధ్యాయుడు విద్యార్థులతో చర్చ ప్రారంభిస్తాడు.

చర్చనీయాంశాలు

1. రాజ్యాంగం అనే పదాన్ని మీరు ఎప్పుడైనా విన్నారా?
2. హక్కులు అనే పదానికి అర్థం తెలుసా?
3. మీకు స్వేచ్ఛగా చదువుకునే హక్కు ఉందని భావిస్తున్నారా?
4. పౌరులకు ప్రజాస్వామ్యంలో ఎలాంటి హక్కులు ఉంటాయని మీరు అనుకుంటున్నారు?
5. హక్కులు మరియు బాధ్యతలు సమాజంలో శాంతిని ఎలా కాపాడుతాయి?



కృత్యం - 1 : ఖాళీలు పూరించండి.

1. ..... అనేది ఒక దేశాన్ని పరిపాలించడానికి గల నిర్ధిష్ట నియమాల సంపుటి.
2. ..... అనేది భారత రాజ్యాంగానికి ఒక పరిచయం.
3. ప్రాథమిక హక్కులు ..... ద్వారా రక్షించబడతాయి.
4. ప్రాథమిక హక్కులు ..... నుండి ..... వరకు ఉన్న నిబంధనలలో ప్రస్తావించబడ్డాయి.

కృత్యం - 2 : బహుళైచ్ఛిక ప్రశ్నలు.

1. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సంవత్సరం: ( )

   ఎ) 1945 బి) 1947 సి) 1950 డి) 1952

2. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలోని ఏ భాగంలో ప్రస్తావించారు : ( )

   ఎ) పార్ట్ I బి) పార్ట్ II సి) పార్ట్ III డి) పార్ట్ IV

కృత్యం - 3 :

మనకు రాజ్యాంగం ఎందుకు ముఖ్యమైనదో వివరిస్తూ రెండు లేదా మూడు వాక్యాలలో రాయండి.

AP SCERT

https://aravathiteacher.com

SLIP TEST

Part – A: Fill in the Blanks (Knowledge & Mechanical)

1. India is the ..... largest country in the world.
2. The cold desert of India is .....
3. The four main directions are North, South, ... and .....
4. The founder of the Mauryan Empire was .....
5. The capital of the Satavahana Empire was .....
6. The three organs of government are Legislature, ... and .....
7. A country ruled by a king or queen is called .....

Part – B: Multiple Choice Questions (Understanding & Application)

8. Which river flows through the Northern plains? ( )
   a) Godavari b) Ganga c) Krishna d) Kaveri
9. The Thar Desert is mainly located in: ( )
   a) Gujarat b) Rajasthan c) Punjab d) Haryana
10. Which type of map shows mountains and rivers? ( )
    a) Political Map b) Physical Map
    c) Thematic Map d) Road Map
11. Ashoka fought which famous war? ( )
    a) Panipat b) Plassey c) Kalinga d) Talikota
12. The most powerful Kakatiya ruler was: ( )
    a) Rudra Deva b) Prola Raju c) Ganapathi Deva d) Mahadeva
13. Switzerland is an example of: ( )
    a) Monarchy b) Direct Democracy
    c) Dictatorship d) Republic
14. A proposed law is called: ( )
    a) Act b) Rule c) Bill d) Order

Part – C: Short Answer (Understanding & Application)

15. Why are the Gangetic plains good for agriculture?
16. What are the three tiers of the Panchayat Raj system?

Part – D: Creative Question

17. Write two differences between local markets and international markets.

AP SCERT

https://saravathiteacher.com

లఘు పరీక్ష

భాగం-A: ఖాళీలు పూరించండి (జ్ఞానం & యాంత్రికం)

1. భారతదేశం ప్రపంచంలో ..... అతిపెద్ద దేశం.
2. భారతదేశంలోని శీతల ఎడారి .....
3. నాలుగు ప్రధాన దిశలు ఉత్తరం, దక్షిణం, ... మరియు .....
4. మౌర్య సామ్రాజ్య స్థాపకుడు .....
5. శాతవాహనుల రాజధాని.....
6. ప్రభుత్వానికి మూడు అంగాలు శాసనసభ ..... మరియు .....
7. రాజు లేదా రాణి పాలించే ప్రభుత్వ విధానాన్ని ..... అంటారు.

భాగం – B : బహుళ ఎంపిక ప్రశ్నలు (అవగాహన & అన్వయం)

8. ఉత్తర మైదానాల గుండా ప్రవహించే నది ఏది? ( )

ఎ) గోదావరి బి) గంగా సి) కృష్ణా డి) కావేరి

9. థార్ ఎడారి ప్రధానంగా ఎక్కడ ఉంది? ( )

ఎ) గుజరాత్ బి) రాజస్థాన్ సి) పంజాబ్ డి) హర్యానా

10. పర్వతాలు మరియు నదులను చూపే మ్యాప్ ఏది? ( )

ఎ) రాజకీయ మ్యాప్ బి) భౌతిక మ్యాప్ సి) థీమాటిక్ మ్యాప్ డి) రోడ్ మ్యాప్

11. అశోకుడు ఏ ప్రసిద్ధ యుద్ధం చేశాడు? ( )

ఎ) పానిపట్ బి) ప్లాసీ సి) కలింగ డి) తళ్ళికోట

12. కాకతీయులలో అత్యంత శక్తివంతమైన రాజు ఎవరు? ( )

ఎ) రుద్రదేవ బి) ప్రోలరాజు సి) గణపతిదేవ డి) మహాదేవ

13. స్విట్జర్లాండ్ ఏ ప్రభుత్వ విధానానికి ఉదాహరణ? ( )

ఎ) రాజ్యపాలన బి) ప్రత్యక్ష ప్రజాస్వామ్యం సి) నియంతృత్వం డి) గణతంత్రం

14. ప్రతిపాదిత చట్టాన్ని ఏమని అంటారు? ( )

ఎ) చట్టం బి) నియమం సి) బిల్లు డి) ఆదేశం

భాగం – C : చిన్న ప్రశ్నలు (అవగాహన & అన్వయం)

15. గంగానది మైదానాలు వ్యవసాయానికి ఎందుకు అనుకూలంగా ఉంటాయి?
16. పంచాయతీ రాజ్ వ్యవస్థలోని మూడు స్థాయిలు ఏమిటి?

భాగం – D : సృజనాత్మక ప్రశ్న

17. స్థానిక మార్కెట్ మరియు అంతర్జాతీయ మార్కెట్ మధ్య రెండు తేడాలను వ్రాయండి.

AP SCERT

https://aravathiteacher.com

Natural Resources and Their Use

CHAPTER

1

LEARNING OUTCOMES

The student will be able to :

- Define the term resource and identify the different categories of natural resources. (CG - 1)
- Locate the places where important minerals are available in the map of India. (CG - 1)
- Examine the distribution of natural resources and its impacts. (CG - 5)
- Recognise the traditional practices to raise ground water levels and to rejuvenate soil. (CG - 1)
- Analyse the impact of Green Revolution on over exploitation of ground water. (CG - 1)

"Concerned social scientists are clear on what we need to do: we must move toward a regenerative economy, an economy that operates in harmony with nature, repurposing used resources, minimizing waste, and replenishing depleted resources. We must return to the innate wisdom of nature herself, the ultimate regenerator and recycler of all resources."

– Christiana Figueres and Tom Rivett-Carnac in 'The Future We Choose...

Fig. 1.1. Dudhsagar waterfall and the railway bridge, Goa, India



The Big Questions ?

1. *How do we categorise natural resources?*
2. *What is the connection between the distribution of natural resources and different aspects of life?*
3. *What are the implications of unsustainable use / over exploitation of natural resources?*

© NCERT not to be republished

https://aravalliteacher.com

సహజ వనరులు మరియు వాటి వినియోగం

అధ్యాయం
1

Z4T2R5

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

→ వనరు అనే పదాన్ని నిర్వచించి వివిధ రకాల సహజవనరులను గుర్తిస్తారు. (CG - 1)

→ భారతదేశ పటంలో ముఖ్యమైన ఖనిజాలు లభించే ప్రదేశాలను గుర్తిస్తారు. (CG - 1)

→ సహజ వనరుల విస్తరణ మరియు వాటి ప్రభావాలను గురించి పరిశీలన చేస్తారు. (CG - 5)

→ భూగర్భ జలాల స్థాయిని పెంచడంలో మరియు నేల సారాన్ని తిరిగి పెంపొందించడంలో గల సంప్రదాయ పద్ధతులను గుర్తిస్తారు. (CG - 1)

→ భూగర్భ జలాల అధిక వినియోగంపై హరిత విప్లవ ప్రభావాన్ని విశ్లేషిస్తారు. (CG - 1)

"బాధ్యత కలిగిన సామాజిక శాస్త్రవేత్తలు మనం ఏమి చేయాలో స్పష్టంగా చెబుతున్నారు: "మనం ప్రకృతితో సామరస్యంగా పనిచేసే ఆర్థిక వ్యవస్థ, ఉపయోగించిన వనరులను పునర్వినియోగం చేస్తూ, వ్యర్థాలను తగ్గించి, క్షీణించిన వనరులను పునరుద్ధరణ చేసే మనం పునరుత్పత్తిదాయక (పునరుత్పాదక) ఆర్థిక వ్యవస్థ వైపు పయనించాలి. అన్ని వనరులకు అంతిమ పునరుత్పత్తిదారు, పునర్వినియోగం చేయగల ప్రకృతి యొక్క సహజసిద్ధమైన జ్ఞానానికి మనం తిరిగి వెళ్లాలి."

- క్రిస్టియానా ఫిగ్యురెస్ మరియు టామ్ రివెట్-కార్నాక్ 'ది ఫ్యూచర్ వి చూజ్' (మనం ఎంచుకునే మన భవిష్యత్తు)గ్రంథం నుండి ...

చిత్రం 1,1 గోవాలోని దూద్ సాగర్ జలపాతం, రైల్వే వంతెన



ప్రధాన ప్రశ్నలు ?

1. సహజ వనరులను మనం ఎలా వర్గీకరించగలము?
2. సహజ వనరుల విస్తరణ, జీవితంలోని వివిధ అంశాల మధ్య ఎటువంటి సంబంధం ఉంది?
3. సహజ వనరుల అస్థిర వినియోగం / తీవ్ర దోపిడీ వల్ల కలిగే పరిణామాలు ఏవి?

© NCERT

https://aravathiteacher.com




Fig. 1.2. A micro hydel plant in Himachal Pradesh—the power of flowing water converted into electricity



Fig. 1.3. An offshore oil rig extracts petroleum from below the seabed

When does Nature become a Resource?

One of the meanings of the word 'Nature' is the totality of life and non-life forms that are part of our environment but have not been created by humans. When humans use these for their sustenance, or create new things from them for consumption, these elements of Nature become 'resources'. For example, trees are part of the environment; they exist independently of humans. When we cut them and convert their wood into furniture, we see the trees as a resource.

Often these entities are not easily accessible. For example, there may be petroleum in places deep under the ocean that we do not have the technology to access, or the extraction cost may be too high; or it may be culturally unacceptable like cutting trees in sacred groves. So, for an entity to be called a resource, it should be technologically accessible, and its exploitation should be economically feasible and culturally acceptable. (Usually, the word 'exploitation' has a negative connotation; in the context we use it here, it means 'extraction, utilisation and consumption of Natural resources'.)

The Earth has treasures, many of which have formed over millions of years, and which humans have taken and learnt to use. These include the most obvious ones like water, air and soil, and also the not-so-obvious ones like coal, petroleum, precious stones, metal ores, timber, etc.




Fig. 1.4. Gentle ploughing causes minimal disturbance to the underground ecosystem and retains soil moisture.



Fig. 1.5. Honey from a beehive

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం1.2. హిమాచల్ ప్రదేశ్‌లోని ఒక సూక్ష్మ జలవిద్యుత్ కేంద్రం ప్రవహించే నీటి శక్తిని విద్యుత్ శక్తిగా మారుస్తుంది.



చిత్రం 1.3. సముద్రపు అడుగుభాగం నుండి పెట్రోలియంను వెలికితీసే ఒక సముద్రపు చమురు బావి.

ప్రకృతి ఎప్పుడు వనరుగా మారుతుంది?

మన పర్యావరణంలో భాగమై, మానవులచే సృష్టించబడని జీవ, నిర్జీవ రూపాల మొత్తం ప్రకృతి అనబడే దానికి ఉన్న అనేక అర్థాలలో ఒకటి. మానవులు వీటిని తమ జీవనోపాధి కోసం ఉపయోగించినప్పుడు, లేదా వినియోగం కోసం వాటి నుండి కొత్త వస్తువులను సృష్టించినప్పుడు, ప్రకృతిలోని ఈ అంశాలు 'వనరులు'గా మారతాయి. ఉదాహరణకు, చెట్లు పర్యావరణంలో భాగం; అవి మానవులతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉంటాయి. మనం వాటిని నరికి, వాటి కలపను గృహోపకరణాలుగా మార్చినప్పుడు, మనం ఆ చెట్లను ఒక వనరుగా పరిగణిస్తాము.

తరచుగా ఈ వస్తువులు సులభంగా అందుబాటులో ఉండవు. ఉదాహరణకు, సముద్రంలో చాలా లోతులో పెట్రోలియం ఉండవచ్చు, కానీ దానిని పొందడానికి అవసరమైన సాంకేతికత మనకు అందుబాటులో ఉండకపోవచ్చు, లేదా వెలికితీతకు అయ్యే వ్యయం చాలా ఎక్కువగా ఉండవచ్చు; లేదా పవిత్రమైన తోటలలో చెట్లను నరకడం వంటివి సాంస్కృతికంగా ఆమోదయోగ్యం కాకపోవచ్చు. కాబట్టి, ఒక వస్తువును వనరు అని పిలవాలంటే, అది సాంకేతికంగా అందుబాటులో ఉండాలి, మరియు దాని వినియోగం ఆర్థికంగా లాభదాయకంగా మరియు సాంస్కృతికంగా ఆమోదయోగ్యంగా ఉండాలి. (సాధారణంగా, 'వినియోగం' అనే పదానికి ప్రతికూల అర్థం ఉంటుంది; మనం ఇక్కడ ఉపయోగించే సందర్భంలో, దీని అర్థం 'సహజ వనరులను వెలికితీయడం, ఉపయోగించడం మరియు వినియోగించడం'.)

భూమిలో నిధులు ఉన్నాయి, వాటిలో చాలా వరకు మిలియన్ల సంవత్సరాలు క్రితం ఏర్పడ్డాయి.వాటిని మానవులు తీసుకుని ఉపయోగించడం నేర్చుకున్నారు. వీటిలో నీరు, గాలి మరియు నేల వంటి విరివిగా లభించే వనరులు, అలాగే బొగ్గు, పెట్రోలియం, విలువైన రాళ్లు, లోహ ఖనిజాలు, కలప మొదలైన అరుదుగా లభించే వనరులు కూడా ఉన్నాయి.



చిత్రం 1.4 తేలికపాటి దుక్కిదున్నడం వలన భూగర్భ పర్యావరణ వ్యవస్థకు అతి తక్కువ అంతరాయం ఏర్పడి నేలలో తేమ నిలుస్తుంది.



చిత్రం 1.5. తేనెపట్టులో ఉన్న తేనె

AP SCERT

https://aravathiteacher.com

DON'T MISS OUT

→ In many indigenous traditions of the world, Nature is considered sacred. You have read about this. In such traditions, Nature is a nurturer and nourisher.

→ Do you know of practices that reflect this?



Fig. 1.6. Tulasi puja for wellbeing

THINK ABOUT IT

Take a pause. Look at yourself and the things around you. What is the origin of each of them? At some point they all lead to Nature; even the plastic button on your shirt.

In short, we apply the term 'natural resources' to materials and substances that occur in Nature and are valuable to humans.

Categories of Natural Resources

In Science, we learn the usefulness of categorisation and naming we use some shared characteristics (or criteria) when we categorise ideas or things; we name the categories so that we can refer to them with just one word or a short phrase. When these names and meanings are shared cross groups of people, it helps us discuss a set of ideas or things without needing to describe them every time. We can communicate more effectively, too. In earlier classes, you learnt about living and non-living things. As soon as we use these words, you know what they mean. This is a simple example of categories.We do the same with natural resources.

THINK ABOUT IT

What might be the different criteria we can use to categorise natural resources? One of the ways we could categorise natural resources is based on the uses we put them to essential for our life, source for materials and sources for energy.

Resources essential for life

Life could not exist on Earth without the air we breathe, the water we drink and the food we eat. We take these from the atmosphere, the rivers and ponds, and through the cultivation of soil or other living things. We cannot make the air we breathe, the water we drink, or the soil which gives us food.

AP SCERT

https://aravathiteacher.com

తప్పక తెలుసుకుందాం

→ ప్రపంచంలోని అనేక దేశీయ సంప్రదాయాలలో, ప్రకృతిని పవిత్రమైనదిగా భావిస్తారు. దీని గురించి మీరు చదివే ఉంటారు. అటువంటి సంప్రదాయాలలో ప్రకృతి పోషకురాలుగానూ మరియు జీవనాధారంగానూ ఉంటుంది.

→ ఈ విషయాన్ని ప్రతిబింబించే ఆచారాల గురించి మీకు తెలుసా?



1.6 శ్రేయస్సు కొరకు తులసి పూజ

ఆలోచించండి

ఒక్క క్షణం ఆగండి. మిమ్మల్ని మీరు మరియు మీ చుట్టూ ఉన్న వస్తువులను గమనించండి. వాటిలో ప్రతీది దేని నుండి ఆవిర్భవించి ఉంటుంది? ఏదో ఒక సమయంలో అవన్నీ ప్రకృతినుండే లభిస్తున్నాయి. మీ చొక్కాపై ఉన్న ప్లాస్టిక్ బటన్ తో సహా.

సంక్షిప్తంగా, ప్రకృతిలో లభించే, మానవులకు విలువైన పదార్థాలకు మనం 'సహజ వనరులు' అనే పదాన్ని వర్తింపజేస్తాము.

సహజ వనరుల వర్గీకరణ

విజ్ఞానశాస్త్రంలో, వర్గీకరణ మరియు నామకరణం యొక్క ప్రయోజనాన్ని మనం తెలుసుకుంటాము. మనం ఆలోచనలను లేదా వస్తువులను వర్గీకరించేటప్పుడు కొన్ని ఉమ్మడి లక్షణాలను (లేదా ప్రమాణాలను) ఉపయోగిస్తాము; మనం వాటిని కేవలం ఒక పదంతో లేదా ఒక చిన్న పదబంధంతో సూచించడానికి వీలుగా ఆ వర్గాలకు పేర్లు పెడతాము. ఈ పేర్లు మరియు అర్థాలు ప్రజా సమూహాలలో చర్చించబడినప్పుడు, ప్రతిసారీ వాటిని వివరించాల్సిన అవసరం లేకుండానే మనం కొన్ని ఆలోచనలు లేదా విషయాలను చర్చించడంలో అది సహాయపడుతుంది. అందువలన మనం మరింత సమర్థవంతంగా సంభాషించగలము. గత తరగతులలో, మీరు జీవులు మరియు నిర్జీవుల గురించి నేర్చుకున్నారు. మనం ఈ పదాలను ఉపయోగించిన వెంటనే, వాటి అర్థం ఏమిటో మనకు తెలుస్తుంది. ఇది వర్గీకరణకు ఒక ఉదాహరణ. సహజ వనరుల విషయంలో కూడా మనం ఇలాగే చేస్తాము.

ఆలోచించండి

సహజ వనరులను వర్గీకరించడంలో మనం ఉపయోగించే వివిధ ప్రామాణికాలు ఏమై ఉండవచ్చు?

సహజ వనరులను మనం ఉపయోగించే విధానం ఆధారంగా ఇలా వర్గీకరించవచ్చు. అవి మన జీవనానికి ఆవశ్యకమైనవి, పదార్థాలకు మూలమైనవి మరియు శక్తికి మూలమైనవి.

జీవించడానికి ఆవశ్యకమైన వనరులు

పీల్చడానికి గాలి, త్రాగడానికి నీరు, తినేందుకు ఆహారం లేకుండా భూమిపై జీవులు మనుగడ సాగించలేవు. మనం వీటిని వాతావరణం నుండి, నదులు, చెరువుల నుండి, మరియు నేలను సాగు చేయడం ద్వారా లేదా ఇతర జీవుల నుండి పొందుతాము. మనం పీల్చే గాలిని, మనం తాగే నీటిని లేదా మనకు ఆహారాన్ని ఇచ్చే నేలను మనం సృష్టించలేము.

AP SCERT

https://aravathiteacher.com

Resources for materials

Human beings create physical objects out of Nature's gifts. We make them for our utility or to create things of beauty that enrich our lives and those of others a piece of wood can be transformed into a chair and also carved into a statuette. India's geographical diversity provides us with a wide variety of natural resources, from wood to marble, and coal to gold.

Resources for energy

Energy is a cornerstone of modern living electricity for our buildings, transportation, and all types of production processes. This energy can come from diverse natural sources: coal, water, petroleum, natural gas, sunlight, wind, etc.



Fig. 1.7. River water, a renewable resource as long as glaciers and forests exist



Fig. 1.8. We can take timber from the forest, in limited quantities, for a long time if we allow it to regenerate.

Renewable and non-renewable resources

A second way of categorising natural resources could be based on whether they are renewable or not.

A general principle of Nature is that it functions in a restorative and regenerative way. **Restoration** is the process of returning something to its original healthy state if it has been degraded or damaged. Nature heals, renews and maintains herself over time. A cut on your skin will normally heal; a forest recovers after a wildfire. Regeneration goes beyond restoration. It is about Nature's ability to create new life and the conditions for thriving.

We plant trees in areas that may have lost them on account of human interventions like clearing forests for housing. Planting the types of trees that were originally growing there restores the ecosystem the trees provide food and shelter for birds, squirrels and other creatures, enabling life to return.

https://aravathiteacher.com

పదార్థాల కోసం వనరులు

మానవులు ప్రకృతి ప్రసాదించిన వనరుల నుండి భౌతిక వస్తువులను సృష్టిస్తారు. మనం వాటిని మన ఉపయోగం కోసం లేదా మన జీవితాలను, ఇతరుల జీవితాలను సుసంపన్నం చేసే అందమైన వస్తువుల తయారీకి ఉపయోగిస్తాము. ఒక కలప ముక్కను కుర్చీగా మార్చవచ్చు; విగ్రహంగా కూడా చెక్కవచ్చు. భారతదేశం యొక్క భౌగోళిక వైవిధ్యం మనకు కలప నుండి పాలరాయి వరకు మరియు బొగ్గు నుండి బంగారం వరకు అనేక రకాల సహజ వనరులను అందిస్తుంది.

శక్తి కోసం వనరులు

శక్తి అనేది ఆధునిక జీవనానికి ఒక మూలాధారం. మన భవనాలకు, రవాణాకు మరియు అన్ని రకాల ఉత్పత్తి ప్రక్రియలకు విద్యుత్ అవసరం. ఈ శక్తి బొగ్గు, నీరు, పెట్రోలియం, సహజ వాయువు, సూర్యరశ్మి, గాలి మొదలైన విభిన్న సహజ వనరుల నుండి లభిస్తుంది.



చిత్రం 1. 7. హిమానీనదాలు, అడవులు ఉన్నంత కాలం నదీ జలాలు ఒక పునరుత్పాదక వనరుగా ఉంటాయి.



చిత్రం 1. 8. మనం అడవులను పునరుత్పత్తి చెందడానికి అవకాశం కల్పిస్తే, పరిమిత పరిమాణంలో కలపను చాలా కాలం పాటు పొందవచ్చు.

పునరుత్పాదక మరియు పునరుత్పాదకం కాని వనరులు

పునరుత్పాదకమా, కాదా అనే దానిపై ఆధారపడి సహజ వనరులను వర్గీకరించడం రెండవ మార్గం.

పునరుద్ధరణ మరియు పునరుత్పాదక మార్గంలో పనిచేయడం సాధారణంగా ప్రకృతి నియమం. ఏదైనా పదార్థం క్షీణించినా లేదా దెబ్బతిన్నా దాని వాస్తవ ప్రారంభ స్థితికి తిరిగి వచ్చే ప్రక్రియనే పునరుద్ధరణ అంటారు. ప్రకృతి కాలక్రమేణా తనను తాను నయం చేసుకుంటుంది; పునరుజ్జీవింపజేస్తుంది మరియు కాపాడుకుంటుంది. మీ చర్మానికి గాయమైతే సాధారణంగా నయం అవుతుంది; కార్చిచ్చు తర్వాత అడవి కోలుకుంటుంది. పునరుత్పత్తి ప్రక్రియ పునరుద్ధరణకు మించి ఉంటుంది. ఇది కొత్త జీవాన్ని మరియు అది వృద్ధి చెందడానికి అవసరమైన పరిస్థితులను సృష్టించగల ప్రకృతి సామర్థ్యానికి సంబంధించినది.

నివాసాల కోసం అడవులను నరికి వేయడం లాంటి మానవ జోక్యం కారణంగా అడవులు నాశనమైన చోట్ల మనం చెట్లను తిరిగి నాటుతాము. సహజసిద్ధంగా అక్కడ పెరిగే చెట్ల రకాలను తిరిగి నాటడం ద్వారా పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరించబడుతుంది. పక్షులు, ఉడుతలు మరియు ఇతర జీవులకు ఆహారం మరియు ఆశ్రయాన్ని అందించడం ద్వారా జీవం తిరిగి రావడానికి చెట్లు అవకాశం కల్పిస్తాయి.

https://aravathiteacher.com

Nature works in cycles where there is no waste. Take a forest. Let's say a tree falls in the forest. It decomposes with the bacteria, fungi and insects feeding on it. The tree becomes part of the soil enriching it. New trees and plants grow from seeds eventually some will fall and the cycle starts again.

These are examples of Nature's principle of restoration and regeneration in practice.

Renewable resources

Renewable resources exhibit these characteristics over time. Most of India has abundant sunshine. In the natural course, rivers are fed regularly by rain and melting glaciers, forests renew themselves, soil replenishes itself through natural processes, and so on.



Fig. 1.9. Offering arghyam to Surya, the sun-god, in gratitude.

Solar energy, wind energy, energy from flowing water, timber from forests are renewable resources as long as we are able to manage them in a sustainable manner.

However, for them to remain renewable there is a condition the natural rhythm of restoration and regeneration must not be disturbed. If we harvest timber faster than the forest can grow trees, we will eventually deplete the forest. Scientists have shown that through irresponsible human actions, many of Nature's cycles have been disturbed. A combination of several factors interacting fossil fuel-driven industrialisation and the cutting down of forests for agriculture and other purposes are two of them has led to rising temperatures that we are experiencing; on account of this, the glaciers in some places in the Himalayas are melting at a rate faster than precipitation can replace them. This has implications on water security for the populations living in the plains dependent on the 'water tower'.

Arghyam: offering, generally of water, as a mark of resect or gratitude

DON'T MISS OUT

→ Traditionally, communities had a system of regulating (or refraining from) fishing during the spawning season to enable the maintenance of the fish population. However, the commercialisation of fishing resulted in over-fishing. In the case of a type of fish called tuna, for example, the rapid and extensive decline in their population led to some agreements on control of fishing. Nevertheless, this important type of fish that keeps the ocean ecosystem in balance by consuming smaller fish, shrimps, etc., is on a decline.

AP SCERT

https://aravathiteacher.com

వ్యర్థాలన్నవి లేకుండా ప్రకృతి తనకు తానుగా పునఃచక్రీయంగా పనిచేస్తుంది. ఉదాహరణకు ఒక అడవిని తీసుకుందాం. అడవిలో ఒక చెట్టు పడిపోతుందని అనుకుందాం. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు మరియు క్రిమికీటకాలు దానిని తిని కుళ్లిపోయేలా చేస్తాయి. ఈ విధంగా చెట్టు భూమిలో కలిసిపోయి నేలను సారవంతం చేస్తుంది. విత్తనాల నుండి కొత్త మొక్కలు మరియు చెట్లు పెరుగుతాయి. ఈ క్రమంలో కొన్ని పడిపోతాయి; చక్రం మళ్ళీ ప్రారంభమవుతుంది.

ఇవి పునరుద్ధరణ మరియు పునరుత్పత్తి అనే ప్రకృతి సూత్రానికి ఉదాహరణలు.

పునరుత్పాదక వనరులు

పునరుత్పాదక వనరులు కాలక్రమేణా ఈ లక్షణాలను ప్రదర్శిస్తాయి. భారతదేశంలో ఎక్కువ భాగంలో సూర్యరశ్మి సమృద్ధిగా ఉంటుంది. వర్షం, హిమానీనదాలు కరగడం ద్వారా క్రమం తప్పకుండా నదులు సహజ మార్గంలో నిండుతున్నాయి. అడవులు తమను తాము పునరుద్ధరించుకుంటాయి. నేల, సహజ ప్రక్రియల ద్వారా తనను తాను తిరిగి పునరుజ్జీవింప చేసుకుంటుంది.



చిత్రం 1.9. కృతజ్ఞతా పూర్వకంగా సూర్యభగవానునికి అర్ఘ్యం సమర్పించడం.

సౌరశక్తి, పవన శక్తి, ప్రవహించే నీటి శక్తి, అడవుల నుండి కలప వంటి వాటిని మనం వాటిని సుస్థిరమైన పద్ధతిలో నిర్వహించగలిగినంత కాలం పునరుత్పాదక వనరులుగా ఉంటాయి.

అయితే, అవి పునరుత్పాదకంగా ఉండటానికి ఒక షరతు ఉంది. వాటి పునరుద్ధరణ మరియు పునరుత్పత్తి యొక్క సహజ ప్రక్రియకు భంగం కలగకూడదు. అడవి చెట్లు పెరిగే వేగం కంటే మనం వేగంగా కలపను వినియోగిస్తే, మనం చివరికి అడవిని క్షీణింపజేస్తాము. బాధ్యతారహిత మానవ చర్యల ద్వారా, ప్రకృతి యొక్క అనేక సహజ ప్రక్రియలు దెబ్బతిన్నాయని శాస్త్రవేత్తలు నిరూపించారు. శిలాజ ఇంధనాల ఆధారిత పారిశ్రామికీకరణ; వ్యవసాయం, ఇతర ప్రయోజనాల కోసం అడవులను నరికివేయడం లాంటి అనేక అంశాల కలయిక మనం ఎదుర్కొంటున్న ఉష్ణోగ్రతలు పెరగడానికి దారితీసింది; దీని కారణంగా, హిమాలయాలలోని కొన్ని ప్రదేశాలలో హిమానీనదాలు, అవపాతం వాటిని భర్తీ చేయగల దానికంటే వేగంగా కరుగుతున్నాయి. ఇది 'వాటర్ టవర్'పై (హిమాలయాలు) ఆధారపడిన మైదానాలలో నివసించే జనాభాకు నీటి భద్రతపై ప్రభావం చూపుతుంది.

అర్ఘ్యం : సాధారణంగా గౌరవం లేదా కృతజ్ఞతకు సూచకంగా, నీటిని సమర్పించడం.

తప్పక తెలుసుకోండి

→ చేపల సంతానోత్పత్తి కాలంలో వాటి జనాభాను కాపాడటానికి చేపలు పట్టడాన్ని నియంత్రించే (లేదా నిలిపివేసే) సాంప్రదాయ వ్యవస్థ ఉండేది. అయితే, చేపల వేట వాణిజ్యీకరణ కారణంగా అధికంగా చేపలు పట్టడం జరిగింది. ఉదాహరణకు, ట్యూనా అనే ఒక రకమైన చేపల విషయంలో, వాటి జనాభా వేగంగా మరియు విపరీతంగా తగ్గడం వల్ల చేపల వేటను నియంత్రించడంపై కొన్ని ఒప్పందాలు ఏర్పడ్డాయి. అయినప్పటికీ, చిన్న చేపలు, రొయ్యలు మొదలైనవాటిని తినడం ద్వారా, సముద్ర పర్యావరణ వ్యవస్థను సమతుల్యంగా ఉంచే ఈ ముఖ్యమైన చేపల జాతి క్షీణిస్తోంది.

AP SCERT

https://aravathiteacher.com

→ Do you know of other traditional practices that help the ecosystem to stay in balance?

We need industries to produce the goods we consume. The process also creates wastes that are frequently discharged into rivers and other water bodies. Often, these wastes cannot decay to become the food of some lifeform. Instead, it leads to a disturbance in Nature's cycle of restoration and regeneration, leading to a situation where the river becomes poisonous and cannot support life.



Fig. 1.10. Waste from industries is often disposed without proper treatment

LET'S REMEMBER

Identify human actions in your surroundings that result in Nature losing her ability to restore and regenerate. What types of interventions can be undertaken to restore Nature's cycle?

DON'T MISS OUT

→ **Ecosystem functions and ecosystem services:** Nature has some inherent ways of working. For example, trees naturally produce oxygen. When these natural processes benefit humans, we call them **'ecosystem services'**. We can think of it like this: a forest naturally filters water, prevents soil erosion, and provides habitat for animals these are ecosystem functions. When we benefit from clean water, protected farmland, and pollinated crops because of that forest, we are receiving ecosystem services from Nature.

→ A mature tree produces about 275 litres of oxygen per day (this varies a little depending on the type of tree). A human being needs about 350 litres of oxygen every day (this can change based on the type of activity that an individual engages in, their height and weight, and so on).

© SCERT

https://aravathiteacher.com

→ పర్యావరణ వ్యవస్థ సమతుల్యంగా ఉండటానికి సహాయపడే ఇతర సాంప్రదాయ పద్ధతులు మీకు తెలుసా?

మనం వినియోగించే వస్తువులను ఉత్పత్తి చేయడానికి పరిశ్రమలు అవసరం. ఈ ప్రక్రియలో వ్యర్థాలు కూడా ఏర్పడతాయి. వాటిని తరచుగా నదులు మరియు ఇతర జలాశయాల లోకి వదులుతారు. చాలా సందర్భాలలో, ఈ వ్యర్థాలు కుళ్ళిపోయి ఏ జీవికి కూడా ఆహారంగా మారలేవు. అంతేగాక, ఇది ప్రకృతి యొక్క పునరుద్ధరణ మరియు పునరుత్పత్తి చక్రంలో అంతరాయాన్ని కలిగిస్తుంది. ఫలితంగా నది విషపూరితంగా మారి జీవరాశికి ఆవాసయోగ్యం కాని పరిస్థితి ఏర్పడుతుంది.



చిత్రం 1.10. పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాలను చాలాసార్లు సరిగా శుద్ధి చేయకుండానే బయటకు వదిలివేస్తారు.

గుర్తు చేసుకుందాం

మీ పరిసరాలలో, ప్రకృతి తనను తాను పునరుద్ధరించుకునే మరియు పునరుజ్జీవింపజేసుకునే సామర్థ్యాన్ని కోల్పోవడానికి కారణమయ్యే మానవ చర్యలను గుర్తించండి. ప్రకృతి చక్రాన్ని పునరుద్ధరించడానికి ఎలాంటి చర్యలు చేపట్టవచ్చు?

తప్పక తెలుసుకోండి

→ **పర్యావరణ వ్యవస్థ విధులు మరియు సేవలు:** ప్రకృతికి కొన్ని స్వాభావిక పని విధానాలు ఉన్నాయి. ఉదాహరణకు, చెట్లు సహజంగా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ సహజ ప్రక్రియలు మానవులకు ప్రయోజనం చేకూర్చినప్పుడు, మనం వాటిని **'పర్యావరణ వ్యవస్థ సేవలు'** అని పిలుస్తాము. మనం దీనిని ఇలా ఆలోచించవచ్చు: అడవి సహజంగా నీటిని వడపోస్తుంది, నేల కోతను నివారిస్తుంది. జంతువులకు ఆవాసాలను అందిస్తుంది. ఇవి పర్యావరణ వ్యవస్థ విధులు. ఆ అడవి కారణంగా మనం పరిశుభ్రమైన నీరు, రక్షిత వ్యవసాయ భూమి మరియు పరాగ సంపర్కం చెందిన పంటల నుండి ప్రయోజనం పొందినప్పుడు, మనం ప్రకృతి నుండి పర్యావరణ వ్యవస్థ సేవలను పొందుతున్నాము.

→ బాగా ఎదిగిన ఒక చెట్టు రోజుకు 275 లీటర్ల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది (చెట్టు రకాన్ని బట్టి ఇందులో కొద్దిగా మార్పు ఉండవచ్చు). ఒక మనిషికి ప్రతిరోజూ దాదాపు 350 లీటర్ల ఆక్సిజన్ అవసరం (ఒక వ్యక్తి చేసే పనులు, వారి ఎత్తు మరియు బరువు మొదలైన వాటి ఆధారంగా ఇది మారవచ్చు).

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

Take up a small research study to assess the types of renewable resources in your region; you may discuss with your teacher the geographical area of your study and sources to access information that you may need. What has been the change in their status over time? Make a small report that identifies the reasons for the change and what may be done.

Non-renewable resources

Non-renewable resources are created over long periods. They cannot be replenished at the rate we use them. For example, fossil fuels (coal and petroleum), and minerals and metals like iron, copper and gold, are non-renewable resources. India has significant quantities of coal reserves. We mine coal to meet our growing need for energy, but it has been estimated that the coal reserves in India may last another 50 years; the demand for electricity has been increasing as the population expands and development work accelerates. Till more sustainable options become available widely, we need to use the coal we have judiciously.

LET'S EXPLORE

What are the non-renewable resources that you use daily, directly or indirectly? What are the possible renewable substitutes? What are some of the steps we can take to transition to renewables?

Distribution of Natural Resources and its Implications

Natural resources are not evenly distributed across our planet or even within countries. This uneven distribution shapes human settlements, trade patterns, international relations, and conflicts too. Many wars have been fought, and continue to be fought, to gain control over natural resources.




Fig. 1.11. Distribution of important minerals

AP SCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

మీ ప్రాంతంలోని పునరుత్పాదక వనరుల రకాలను అంచనా వేయడానికి ఒక చిన్న పరిశోధనా అధ్యయనాన్ని చేపట్టండి; మీరు అధ్యయనం చేసే భౌగోళిక ప్రాంతం గురించి, మీకు అవసరమైన సమాచారాన్ని పొందడానికి గల వనరుల గురించి మీ ఉపాధ్యాయుడితో చర్చించవచ్చు. కాలక్రమేణా వాటి స్థితిలో వచ్చిన మార్పు ఏమిటి? ఈ మార్పుకు గల కారణాలను, ఈ విషయంలో మనం ఏమి చేయవచ్చో తెలియజేస్తూ ఒక చిన్న నివేదికను తయారు చేయండి.

పునరుత్పాదకం కాని వనరులు


పునరుత్పాదకం కాని వనరులు తయారు కావటానికి చాల కాలం పడుతుంది.. మనం వాటిని ఉపయోగించినంత వేగంగా వాటిని తిరిగి తయారు చేయలేము . ఉదాహరణకు, శిలాజ ఇంధనాలు (బొగ్గు, పెట్రోలియం), ఖనిజాలు, ఇనుము, రాగి, బంగారం వంటి లోహాలు పునరుత్పాదకం కాని వనరులు. భారతదేశంలో గణనీయమైన మొత్తంలో బొగ్గు నిల్వలు ఉన్నాయి. మన పెరుగుతున్న ఇంధన అవసరాన్ని తీర్చడానికి మనం బొగ్గును త్రవ్వుతాము. కానీ భారతదేశంలోని బొగ్గు నిల్వలు మరో 50 సంవత్సరాలు కొనసాగవచ్చని అంచనా వేయబడింది; జనాభా విస్తరిస్తున్న కొద్దీ, అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్న కొద్దీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. మరింత స్థిరమైన ప్రత్యామ్నాయాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చే వరకు, మన దగ్గర ఉన్న బొగ్గును మనం వివేకవంతంగా ఉపయోగించాలి.

అన్వేషిద్దాం

మీరు ప్రతిరోజూ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపయోగించే పునరుత్పాదకం కాని వనరులు ఏమిటి? వాటికి సాధ్యమయ్యే పునరుత్పాదక ప్రత్యామ్నాయాలు ఏమిటి? పునరుత్పాదక వనరులగా మారడానికి మనం తీసుకోగల కొన్ని చర్యలు ఏమిటి?

సహజ వనరుల పంపిణీ మరియు దాని పర్యవసానాలు

సహజ వనరులు మన భూమి అంతటా లేదా ఆయా దేశాలలోని వివిధ ప్రాంతాలలో ఒకేలా విస్తరించబడలేదు. ఈ అసమాన పంపిణీ,మానవ నివాసాలు, వాణిజ్య విధానాలు, అంతర్జాతీయ సంబంధాలు మరియు సంఘర్షణలకు దారితీస్తోంది. సహజ వనరులపై నియంత్రణ సాధించడానికి గతంలో అనేక యుద్ధాలు జరిగాయి, ప్రస్తుతం కూడా జరుగుతూనే ఉన్నాయి.



పటం 1.11
ముఖ్యమైన ఖనిజాల విస్తరణ

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

Observe the map in Fig.1.11. Notice the uneven distribution of important minerals. What types of resources are available in your region? How are they distributed?




Fig. 1.12. Shared waters of the Brahmaputra river

Industries located near natural resources create employment opportunities for the local people. Townships grow around them and expand economic opportunities for others, too. More modern facilities that improve the quality of life become accessible. However, these benefits are often accompanied by costs, in the short term as well as in the long term. We have examples from across the world of people living in resource rich areas who have been **displaced** from their homes to facilitate such developments. In some cases their sacred places are under threat, leading to conflicts.

National and international trade depend on the geographical location of natural resources. Combined with human knowledge and skills, these can create unique products like the Wootz steel. As we know, trade fuelled the development of large empires in India.

LET'S EXPLORE

→ Select any two natural resources. Gather information about their availability across different parts of India. Mark them on a map. What do you observe about their distribution? What are the types of economic activities connected with them?

→ Discuss the implications of extracting the natural resources in those parts for current and future generations. Suggest ways in which we can use Nature's gifts in responsible ways.

Nature does not pay attention to political boundaries. This leads to tensions regarding the sharing of natural resources across states as well as countries. One example is the sharing of Kaveri River water among Karnataka, Tamil Nadu, Kerala and Puducherry; Godavari river water shared between Maharashtra, Karnataka, Telangana and Andhrapradesh, Odisha and Chattiisgarh; negotiations and deft management were required to maintain peace and fair sharing. Of course, reaching such agreements between neighbouring countries is not easy.

LET'S EXPLORE


Find out about such a conflict in the international context. Discuss your findings in the class.

APSCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

పటం 1.11ను గమనించండి. ముఖ్యమైన ఖనిజాల అసమాన పంపిణీని గమనించండి. మీ ప్రాంతంలో ఏ రకాల వనరులు అందుబాటులో ఉన్నాయి? అవి ఎలా పంపిణీ చేయబడ్డాయి?



పటం 1.12.
బ్రహ్మపుత్ర నది యొక్క ఉమ్మడి జలాలు

సహజ వనరులకు సమీపంలో ఉన్న పరిశ్రమలు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. వాటి చుట్టూ పట్టణాలు పెరుగుతాయి. ఇతరులకు కూడా ఆర్థిక అవకాశాలను విస్తరింప చేస్తాయి. జీవన నాణ్యతను మెరుగుపరిచే మరింత ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. అయితే, ఈ ప్రయోజనాలతో పాటు స్వల్పకాలంలో మరియు దీర్ఘకాలికంగా వారి జీవన వ్యయాలు పెరుగుతాయి. వనరులు అధికంగా ఉన్న ప్రాంతాలలో నివసించే ప్రజలు అటువంటి అభివృద్ధిని సులభతరం చేయడానికి తమ ప్రాంతాల నుండి స్థానభ్రంశం చెందిన ఉదాహరణలు ప్రపంచవ్యాప్తంగా మనకు చాలా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో వారి పవిత్ర స్థలాలు ముప్పునకు గురవుతాయి. ఇవి కూడా, అనేక సంఘర్షణలకు దారితీస్తాయి.

జాతీయ మరియు అంతర్జాతీయ వాణిజ్యం సహజ వనరుల భౌగోళిక లభ్యతపై ఆధారపడి ఉంటుంది. మానవ పరిజ్ఞానం మరియు నైపుణ్యాలతో కలిపి, ఇవి వూట్జ్ స్టీల్ వంటి ప్రత్యేకమైన ఉత్పత్తులను సృష్టించగలవు. భారతదేశంలో పెద్ద సామ్రాజ్యాల అభివృద్ధికి, వాణిజ్యం దోహదం చేయడం మనకు తెలిసిన విషయమే.

అన్వేషిద్దాం

→ ఏవైనా రెండు సహజ వనరులను ఎంచుకోండి. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వాటి లభ్యత గురించి సమాచారాన్ని సేకరించండి. వాటిని ఒక పటంపై గుర్తించండి. వాటి పంపిణీ గురించి మీరు ఏమి గమనించారు? వాటితో సంబంధం ఉన్న ఆర్థిక కార్యకలాపాల రకాలు ఏమిటి?

→ ఆ ప్రాంతాలలో సహజ వనరులను వెలికితీయడం వల్ల ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలపై కలిగే ప్రభావాల గురించి చర్చించండి. ఈ ప్రకృతి వరాలను మనం బాధ్యతాయుతమైన మార్గాల్లో ఉపయోగించుకోవడానికి కొన్ని మార్గాలను సూచించండి.

ప్రకృతి రాజకీయ సరిహద్దులను పట్టించుకోదు. ఇది రాష్ట్రాల మధ్యే కాకుండా దేశాల మధ్య కూడా సహజ వనరుల పంపిణీ విషయంలో ఉద్రిక్తతలకు దారితీస్తుంది. ఉదాహరణకు కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు పుదుచ్చేరి మధ్య కావేరీ నదీ జలాల పంపిణీ; మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య గోదావరి నదీ జలాల పంపిణీ; నదీ జలాల న్యాయమైన పంపిణీకి, శాంతి కొనసాగించడానికి చర్చలు మరియు నేర్పుతో కూడిన నిర్వహణ అవసరమయ్యాయి. అయితే, పొరుగు దేశాల మధ్య ఇటువంటి ఒప్పందాలకు రావడం అంత సులభం కాదు.

అన్వేషిద్దాం

ఇటువంటి అంతర్జాతీయ సంఘర్షణల గురించి తెలుసుకోండి. మీరు కనుగొన్న విషయాలను తరగతిలో చర్చించండి.

AP SCERT
https://aravathiteacher.com



Fig. 1.13. Mettur dam in Tamil Nadu built on the Kaveri river

The 'Natural Resource Curse'

Having abundant natural resources does not guarantee economic prosperity. Some regions rich in natural resources can experience slower economic growth and development a phenomenon economists call the 'natural resource curse' or the 'paradox of plenty'. Put very simply, this means that often having plenty of natural resources does not automatically mean that a country is rich. Frequently, economies are unable to develop industries that convert the resources into products of higher value; the chapter 'Factors of Production' in the latter part of this book will give you an understanding of this.

India has generally avoided this curse by investing in the development of such industries to meet our growing needs.

LET'S EXPLORE

What do you think are the different inputs required to enable the use of the natural resources available in different geographical areas?

However, the challenge of balancing resource extraction with sustainability remains. Understanding and managing natural resources is a valuable starting point, but human knowledge, good governance, and strategic planning determine whether they become lasting benefits or temporary windfalls.

Biodiversity loss :
The decline in the variety of life on Earth

Responsible and Wise Use of Natural Resources: Stewardship

Sustaining life on Earth requires that we respect Nature and use natural resources in a way that enables the restoration and regeneration of renewable resources, and the responsible and judicious use of non-renewable ones.

Scientists studying these aspects have warned that the irresponsible treatment of natural resources has led to pollution, biodiversity loss and climate change, which has been taking place at an increased pace in recent years.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 1.13. కావేరీ నదిపై తమిళనాడులో నిర్మించిన మెట్టూరు ఆనకట్ట

'సహజ వనరుల శాపం'

సహజ వనరులు సమృద్ధిగా ఉండటం ఆర్థిక సంవృద్ధికి హామీ ఇవ్వదు. సహజ వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాలు ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధి నెమ్మదిగా ఉండవచ్చు ఈ దృగ్విషయాన్ని ఆర్థికవేత్తలు 'సహజ వనరుల శాపం' లేదా 'సమృద్ధి వైరుధ్యం' అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే, తరచుగా సహజ వనరులు పుష్కలంగా ఉన్నంత మాత్రాన ఒక దేశం దానికదే ధనిక దేశమని అర్థం కాదు. చాలాసార్లు ఆర్థిక వ్యవస్థలు వనరులను అధిక విలువ కలిగిన ఉత్పత్తులుగా మార్చే పరిశ్రమలను అభివృద్ధి చేయలేవు; ఈ పుస్తకం యొక్క చివరి భాగంలోని 'ఉత్పత్తి కారకాలు' అనే అధ్యాయం మీకు దీని గురించి అవగాహన కల్పిస్తుంది.

మన పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి, అటువంటి పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడి పెట్టడం ద్వారా భారతదేశం ఈ శాపాన్ని తప్పించుకుంది.

అన్వేషిద్దాం

→వివిధ భౌగోళిక ప్రాంతాలలో లభించే సహజ వనరులను ఉపయోగించుకోవడానికి అవసరమైన విభిన్న కారకాలు ఏమిటని మీరు భావిస్తున్నారు?

అయితే, వనరుల వెలికితీతను స్థిరత్వంతో సమతుల్యం చేయడం అనే సవాలు ఉంది. సహజ వనరులను అర్థం చేసుకోవడం, నిర్వహించడం అనేది ఒక విలువైన ఆరంభం. కానీ అవి శాశ్వత ప్రయోజనాలుగా మారతాయా లేక తాత్కాలిక లాభాలుగా పరిణమిస్తాయా అనేది మానవ పరిజ్ఞానం, సుపరిపాలన మరియు వ్యూహాత్మక ప్రణాళికలు నిర్ణయిస్తాయి.

జీవవైవిధ్య నష్టం: *భూమిపై జీవరాశిలో వైవిధ్యం తగ్గిపోవడం*

సహజ వనరులను బాధ్యతాయుతంగా మరియు వివేకవంతంగా ఉపయోగించడం: సంరక్షణ

భూమిపై జీవాన్ని నిలబెట్టడానికి మనం ప్రకృతిని గౌరవించడం, పునరుత్పాదక వనరుల పునరుద్ధరణ మరియు పునరుత్పత్తికి వీలు కల్పించే విధంగా సహజ వనరులను ఉపయోగించడం, పునరుత్పాదకం కాని వనరులను బాధ్యతాయుతంగా మరియు వివేకవంతంగా ఉపయోగించడం అవసరం.

ఈ అంశాలను అధ్యయనం చేసే శాస్త్రవేత్తలు సహజ వనరులను బాధ్యతా రహితంగా నిర్వహించడం వల్ల కాలుష్యం, జీవవైవిధ్య నష్టం మరియు వాతావరణ మార్పు సంభవిస్తుందని హెచ్చరించారు, ఇది ఇటీవలి సంవత్సరాలలో చాలా వేగంగా జరుగుతోంది.

AP SCERT

https://aravathiteacher.com

Restoration and regeneration of renewable resources

Here are two examples of how we are pushing the use of natural resources beyond their capacity to regenerate.



Fig. 1.14. Crop failure on account of injudicious use of chemical fertilisers

Many farmers in our country extract ground water for irrigation purposes. In most states, the extraction rate is greater than the rate at which the water table is replenished. Over time, this deficit builds up, leading to higher cost of extraction of groundwater and eventually to its unavailability. It has been predicted that many of our growing cities will run out of ground water soon. Initiatives to raise groundwater levels have been launched to remedy this. Traditional practices of water harvesting, rejuvenation of ponds and tanks, cutting down on wasteful consumption of water, processing and reusing water are some of the strategies attempted.

Similarly, the improper use of chemical fertilisers and pesticides has led to soil degradation. Traditional farming practices considered soil to be part of Mother Earth. Practices like the use of cow dung and other natural fertilisers, mulching, multi-cropping, and so on, enabled holistic soil management. We must learn from these practices and apply them in our current situation to prevent further degradation. We need to replenish and rejuvenate our soil.

Over exploitation of groundwater: a caselet from Punjab

A crisis has unfolded in the fertile plains of Punjab where groundwater resources have been severely depleted. Punjab was home to the Green Revolution that fed a large proportion of our population, and contributed to India becoming self-sufficient in food. Today the same state faces issues of sustainability Nature has been exploited beyond regeneration, at least in the short term. However, this concern is not particular to Punjab; it affects many other states.

In the 1960s, farmers shifted to high-yielding varieties of wheat and paddy. These required more water than the traditional seeds, and farmers began to extract groundwater to meet this need. In addition, the supply of free power led to the over-pumping of groundwater (a situation still prevalent in much of India today). Modern farming techniques also required the use of chemical pesticides and fertilisers.

The combined effect of these factors is that the groundwater level in a large part of Punjab (see fig. 1.17) has become inaccessible till depths of about 30 metres; and the chemicals from the pesticides and fertilisers have dissolved in the groundwater causing health hazards.

AP SCERT

https://manavathiteacher.com

పునరుత్పాదక వనరుల పునరుద్ధరణ మరియు పునరుత్పత్తి

సహజ వనరులను పునరుత్పత్తి సామర్థ్యానికి మించి ఉపయోగించడాన్ని మనం ఎలా ప్రోత్సహిస్తున్నామో తెలిపే రెండు ఉదాహరణలు ఇక్కడ ఉన్నాయి.



చిత్రం 1.14. రసాయన ఎరువులను అనుచితంగా ఉపయోగించడం వల్ల పంట నష్టం

మన దేశంలోని చాలా మంది రైతులు నీటిపారుదల ప్రయోజనాల కోసం భూగర్భ జలాలను వెలికితీస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో, భూగర్భ జలాలను పునరుద్ధరించే రేటు కంటే వెలికితీత రేటు ఎక్కువగా ఉంది. కాలక్రమేణా, ఈ లోటు పెరుగుతుంది, ఇది భూగర్భ జలాలను వెలికితీసే ఖర్చును పెంచుతుంది. చివరికి అవి అందుబాటులో ఉండవు. అభివృద్ధి చెందుతున్న మన నగరాల్లో చాలా వరకు భూగర్భ జలాలు త్వరలోనే తగ్గిపోతాయని అంచనా వేయబడింది. దీనిని పరిష్కరించడానికి, భూగర్భ జలాలను పెంచడానికి కార్యక్రమాలు ప్రారంభించ బడ్డాయి. సాంప్రదాయ నీటి సేకరణ పద్ధతులు, చెరువులు మరియు ట్యాంకుల పునరుద్ధరణ, వృధాగా నీటిని వినియోగించడాన్ని తగ్గించడం, నీటిని శుద్ధి చేసి తిరిగి ఉపయోగించడం వంటి కొన్ని వ్యూహాలు ప్రయత్నించబడ్డాయి.

అదేవిధంగా, రసాయన ఎరువులు మరియు పురుగుమందులను విరివిగా ఉపయోగించడం నేల క్షీణతకు దారితీసింది. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు నేలను భూమాతగా పరిగణించాయి. ఆవు పేడ మరియు ఇతర సహజ ఎరువుల వాడకం, మల్చింగ్, బహుళ-పంటలు సాగు మొదలైన పద్ధతులు సమగ్ర నేల నిర్వహణకు దారితీస్తోంది. ఈ పద్ధతులను మనం నేర్చుకుని, మన ప్రస్తుత పరిస్థితిలో మరింత క్షీణతను నివారించడానికి వాటిని వర్తింపజేయాలి. మనం నేలలో సారం పెంచి తిరిగి పునరుజ్జీవింపజేయాలి.

భూగర్భ జలాల అతి వినియోగం : పంజాబ్ రాష్ట్రంలోని ఒక ఉదంతం.

పంజాబ్‌లోని సారవంతమైన మైదానాలలో భూగర్భ జలాలు తీవ్రంగా క్షీణించి ఒక సంక్షోభం తలెత్తింది. ఇక్కడ హరిత విప్లవానికి పంజాబ్ నిలయం, ఇది మన జనాభాలో ఎక్కువ మందికి ఆహారాన్ని సమకూర్చింది. భారతదేశం ఆహారంలో స్వయం సమృద్ధి సాధించడానికి దోహదపడింది. నేడు అదే రాష్ట్రం సుస్థిరత్వ సమస్యలను ఎదుర్కొంటోంది స్వల్ప వ్యవధిలో ప్రకృతి పునరుత్పత్తికి మించి అధిక వినియోగం జరిగింది. అయితే, ఈ సమస్య పంజాబ్‌కు మాత్రమే పరిమితం కాదు ఇది అనేక ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాగే జరిగింది.

1960లలో, రైతులు అధిక దిగుబడినిచ్చే గోధుమ మరియు వరి రకాలకు మారారు. వీటికి సాంప్రదాయ విత్తనాల కంటే ఎక్కువ నీరు అవసరం. రైతులు ఈ అవసరాన్ని తీర్చడానికి భూగర్భ జలాలను వెలికి తీయడం ప్రారంభించారు. అదనంగా, ఉచిత విద్యుత్ సరఫరా భూగర్భ జలాలను అతిగా పంపింగ్ చేయడానికి దారితీసింది (ఈ పరిస్థితి నేటికీ భారతదేశంలో చాలా వరకు ప్రబలంగా ఉంది). ఆధునిక వ్యవసాయ పద్ధతులకు రసాయన పురుగుమందులు మరియు ఎరువుల వాడకం కూడా అవసరం.

ఈ కారకాల మిశ్రమ ప్రభావం వల్ల పంజాబ్‌లోని చాలా భాగంలో భూగర్భజల స్థాయి (చిత్రం1.17 చూడండి) దాదాపు 30 మీటర్ల లోతు వరకు అందుబాటులో లేకుండా పోయింది. పురుగుమందులు మరియు ఎరువుల నుండి వచ్చే రసాయనాలు భూగర్భ జలాల్లో కరిగి ఆరోగ్య ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

https://aravathiteacher.com



Fig. 1.15. Extraction of groundwater



Fig. 1.16. Wet paddy fields

Almost 80% of the area of Punjab has been classified as 'overexploited'; in other words, we have drawn water at a rate much greater than at which restoration and rejuvenation of groundwater is possible.

We can see that food security was ensured for the short term, but the long-term consequences will take time and effort to heal.




Fig 1.17. Depth to water level map of Punjab and Chandigarh, June 2022 (m bgl = metres below ground level)

© NCERT

https://aravathiteacher.com




చిత్రం 1.15. భూగర్భ జలాల వెలికితీత



చిత్రం 1.16. నీటితో నిండిన వరి పొలాలు

పంజాబ్ ప్రాంతంలో దాదాపు 80% భూభాగాన్ని 'అతిగా వినియోగించబడిన' ప్రాంతంగా వర్గీకరించారు; మరో మాటలో చెప్పాలంటే, భూగర్భ జలాలు పునరుద్ధరణ మరియు పునరుజ్జీవనం పొందటానికి సాధ్యమయ్యే దానికంటే చాలా ఎక్కువ వేగంగా మనం నీటిని తోడేశాము.

ఆహార భద్రత స్వల్పకాలానికి మాత్రమే అందుబాటులో ఉన్నదని మనం అర్థం చేసుకోవచ్చు. కానీ దీర్ఘకాలిక పరిణామాల నుండి కోలుకోవడానికి సమయం, కృషి చాలా అవసరం.



పటం 1.17. జూన్ 2022లో పంజాబ్(రాష్ట్రం) మరియు చండీగఢ్(కేంద్ర పాలిత ప్రాంతం) యొక్క భూగర్భ జలమట్టం లోతులను తెలిపే పటం, (m bgl భూమి ఉపరితలం నుండి మీటర్ల లోతులో)

© NCERT

https://aravalliteacher.com



Fig. 1.18. Jaisalmer fort, Rajasthan. A mud structure built in the 12th century and refurbished later using sandstone.

The case of cement

We cannot imagine life without cement. Our houses, schools and hospitals and other buildings, bridges, roads and airports, all require cement. The production of cement has been listed as one of the most polluting industries. The process of production releases fine dust that enters our lungs and those of animals damaging them, settles on leaves of plants decreasing their yields,and causes soil and water pollution too. The Central Pollution Control Board has created guidelines for cement factories to ensure that the pollution is minimised or eliminated.

In addition, there is a move towards creating alternative materials that reduce pollution. These include the use of traditional materials like stone and mud, new plant-based materials and recycled materials from waste plastic.




Fig. 1.19. A community building in Auroville constructed by Auroville Earth Institute (which holds the UNESCO Chair for Earthen Architecture). This modern building is made of mud using special techniques.

Traditional materials and methods are being combined with modern technological advances to create new materials that are sustainable the process of production is less polluting, provides local employment, and is designed keeping in mind the climate of the place.

https://aravalliteacher.com




పటం 1.18. జైసల్మేర్ కోట, రాజస్థాన్. 12వ శతాబ్దంలో నిర్మించబడిన ఒక మట్టి కట్టడం, దీనిని తర్వాత ఇసుకరాయిని ఉపయోగించి పునరుద్ధరించారు.

సిమెంట్ – కొన్ని విషయాలు

సిమెంట్ లేని జీవితాన్ని మనం ఊహించలేము. మన ఇళ్ళు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర భవనాలు, వంతెనలు, రోడ్లు మరియు విమానాశ్రయాలు, అన్నింటికీ సిమెంట్ అవసరం. అత్యంత కాలుష్యకారక పరిశ్రమల జాబితాలో సిమెంట్ ఉత్పత్తి ఒకటిగా చేర్చబడింది. ఈ సిమెంట్ ఉత్పత్తి ప్రక్రియ సూక్ష్మ ధూళిని విడుదల చేసి మన ఊపిరితిత్తులలోకి మరియు జంతువుల ఊపిరితిత్తులలోకి ప్రవేశించి వాటిని దెబ్బతీస్తుంది. ధూళి మొక్కల ఆకులపై చేరి వాటి దిగుబడిని తగ్గిస్తుంది. అంతేగాక అది నేల మరియు నీటి కాలుష్యానికి కూడా కారణమవుతుంది. కాలుష్యాన్ని తగ్గించడానికి లేదా తొలగించడానికి అవసరమయ్యే మార్గదర్శకాలను సిమెంట్ కర్మాగారాలకు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు రూపొందించింది.

అదనంగా, కాలుష్యాన్ని తగ్గించే ప్రత్యామ్నాయ పదార్థాలను సృష్టించే దిశగా ఒక ప్రయత్నం మొదలైంది. వీటిలో రాయి, మట్టి వంటి సాంప్రదాయ పదార్థాల వాడకం, మొక్కల ఆధారిత కొత్త పదార్థాలు మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నుండి రీసైకిల్ చేయబడిన పదార్థాలు ఉన్నాయి.



చిత్రం 1.19. ఆరోవిల్లెలోని ఒక కమ్యూనిటీ భవనం, ఆరోవిల్లె ఎర్త్ ఇన్స్టిట్యూట్ (యునెస్కో చైర్ ఫర్ ఎర్తెన్ ఆర్కిటెక్చర్ ఉంది) ద్వారా నిర్మించబడింది. ఈ ఆధునిక భవనం ప్రత్యేక సాంకేతికతను ఉపయోగించి మట్టితో తయారు చేయబడింది.

సాంప్రదాయ పదార్థాలు మరియు పద్ధతులను ఆధునిక సాంకేతిక పురోగతులతో కలిపి, పర్యావరణ హితమైన కొత్త పదార్థాలను సృష్టిస్తున్నారు. ఈ ఉత్పత్తి ప్రక్రియ తక్కువ కాలుష్యాన్ని కలిగిస్తుంది, స్థానిక ఉపాధిని అందిస్తుంది మరియు ఆ ప్రదేశం యొక్క శీతోష్ణ స్థితిని దృష్టిలో ఉంచుకొని దీనిని రూపొందించారు.

https://aravathiteacher.com

Vrikshayurveda is an ancient Indian botanical science that focuses on the study and care of plants and trees. The term comes from Sanskrit, with *vriksha* meaning tree and *ayurveda* meaning the science of life or health. This traditional knowledge system dates back several millennia and was formalised in texts such as Surapala's *Vrikshayurveda* around the 10th century CE.

It has elaborate recommendations on the specific plants to be grown on different soil types, and provides intricate methods for seed collection, preservation, and pre-planting treatments. Irrigation techniques are elaborately described, with recommendations varying according to plant species, growth stage, and seasonal conditions. It specifies pest management strategies through natural repellents and plants that should be grown together. This form of sustainable agriculture promotes practices like crop rotation and mixed cropping to maintain soil health. *Vrukshayurveda* also offers advice on proper methods of ploughing soil so as to retain soil moisture as well as facilitate the growth of living organisms in the soil like fungi, bacteria and earthworms.

A caselet from Sikkim

Pema's family farm in Sikkim faced declining yields and mounting debts from expensive chemical inputs. When the state government announced a policy to promote organic farming throughout the state, Pema's family decided to try. It was not an easy transition initially the yields dropped as the soil was recovering from years of chemical use.



Fig. 1.20. Organic farming in Sikkim

The family switched to compost, prepared natural pest repellents using neem and garlic, and started growing multiple crops across the year. After about five years, Pema's farm was thriving. She was able to sell her cardamom, ginger, and traditional vegetables at premium prices. In 2016, Sikkim became a 100 per cent **organic state** with all of its farmland certified organic. The effects were transformational local biodiversity flourished, with beneficial insects and birds returning; tourism increased as visitors came to see the organic farming model, and farmers' incomes grew by 20 per cent on average. Today, Sikkim serves as a global model, demonstrating that an entire region can successfully transition to sustainable agricultural practices while improving both ecological and economic outcomes.

Responsible and judicious use of resources

In the case of non-renewables we need to ensure that we use the resources so that they can last long enough for humanity to find more sustainable alternatives. For example, we need to make the switch to renewable sources of energy for as many purposes as we can.

https://aravathiteacher.com

వృక్షాయుర్వేదం అనేది మొక్కలు, చెట్ల అధ్యయనం మరియు సంరక్షణపై దృష్టి సారించే ఒక ప్రాచీన భారతీయ వృక్షశాస్త్రం. ఈ పదం సంస్కృతం నుండి వచ్చింది, ఇందులో 'వృక్ష' అంటే చెట్టు మరియు 'ఆయుర్వేదం' అంటే జీవితం లేదా ఆరోగ్య శాస్త్రం. ఈ సాంప్రదాయ విజ్ఞాన వ్యవస్థ అనేక సహస్రాబ్దాల నాటిది. సామాన్య శకం 10వ శతాబ్దం నాటికి సురపాలుని వృక్షాయుర్వేదం వంటి గ్రంథాలలో క్రమబద్ధీకరించబడింది.

వివిధ రకాల నేలల్లో పెంచాల్సిన నిర్దిష్ట మొక్కల గురించి ఇందులో విస్తృతమైన సిఫార్సులు ఉన్నాయి. విత్తనాల సేకరణ, సంరక్షణ, మరియు నాట్లు వేయడానికి ముందు చేయవలసిన పనుల కోసం క్లిష్టమైన పద్ధతులను సూచిస్తుంది. మొక్కల జాతి, పెరుగుదల దశ మరియు కాలానుగుణ పరిస్థితుల ప్రకారం మారుతున్నందున నీటిపారుదల పద్ధతులు వివరించబడ్డాయి. తెగుళ్ల నివారణ వ్యూహాలలో భాగంగా ఇది ఏ సహజ వికర్షకాలను మరియు మొక్కలను కలిపి పెంచాలో నిర్దేశిస్తుంది. ఈ రకమైన సుస్థిర వ్యవసాయం నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి పంట మార్పిడి మరియు మిశ్రమ పంటల వంటి పద్ధతులను ప్రోత్సహిస్తుంది. నేలలో తేమను నిలుపుకోవడానికి, నేలలోని శిలీంధ్రాలు, బ్యాక్టీరియా మరియు వానపాముల వంటి జీవుల పెరుగుదలను సులభతరం చేయడానికి, నేలను దున్నే సరైన పద్ధతులపై కూడా వృక్షాయుర్వేదం సలహాలు ఇస్తుంది.

సిక్కిం నుండి ఒక చిన్న కేస్ స్టడీ

సిక్కింలోని పేమా కుటుంబానికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో దిగుబడులు తగ్గిపోవడం, ఖరీదైన రసాయన ఎరువుల వాడకం వల్ల అప్పులు పెరిగిపోవడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానాన్ని ప్రకటించినప్పుడు, పేమా కుటుంబం దానిని ప్రయత్నించాలని నిర్ణయించుకుంది. ఇది అంత సులభమైన మార్పు కాదు, సంవత్సరాల తరబడి రసాయనాల వాడకం నుండి నేల కోలుకుంటున్నందున, ప్రారంభంలో దిగుబడులు తగ్గాయి.



చిత్రం 1.20. సిక్కింలో సేంద్రీయ వ్యవసాయం

ఆ కుటుంబం వ్యవసాయాన్ని సేంద్రీయ ఎరువుకు మార్చి, వేప మరియు వెల్లుల్లిని ఉపయోగించి సహజ తెగులు వికర్షకాలను తయారు చేసి, ఏడాది పొడవునా బహుళ పంటలను పండించడం ప్రారంభించింది. దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత, పేమా పొలం వృద్ధి చెందుతోంది. ఆమె తాను పండించిన ఏలకులు, అల్లం మరియు సాంప్రదాయ కూరగాయలను ఆశించిన ధరలకు అమ్మగలిగింది. 2016లో, సిక్కిం తన వ్యవసాయ భూములన్నింటినీ సేంద్రీయంగా ధృవీకరించడంతో 100 శాతం సేంద్రీయ రాష్ట్రంగా మారింది. ప్రభావాలు పరివర్తన చెంది, స్థానిక జీవవైవిధ్యం వృద్ధి చెందింది. ప్రయోజనకరమైన కీటకాలు మరియు పక్షులు తిరిగి వచ్చాయి; సేంద్రీయ వ్యవసాయ నమూనాను చూడటానికి సందర్శకులు రావడంతో పర్యాటకం పెరిగింది. రైతుల ఆదాయాలు సగటున 20 శాతం పెరిగాయి. గుర్తించదగిన ఈ మార్పులన్నీ సేంద్రీయ వ్యవసాయం కారణంగా ప్రభావితం చెందాయి.పర్యావరణ మరియు ఆర్థిక ఫలితాలను మెరుగుపరుస్తూనే మొత్తం ప్రాంతం స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు విజయవంతంగా మారగలదని నేడు, సిక్కిం ఒక ప్రపంచ నమూనాగా నిరూపిస్తోంది.

వనరుల బాధ్యతాయుతమైన మరియు న్యాయబద్ధమైన ఉపయోగం

పునరుత్పాదకం కాని విషయంలో, మానవాళి మరింత స్థిరమైన ప్రత్యామ్నాయాలను కనుగొనడానికి అవి చాలా కాలం పాటు ఉండేలా వనరులను ఉపయోగించుకునేలా మనం నిర్ధారించుకోవాలి. ఉదాహరణకు, మనం వీలైనన్ని ఎక్కువ ప్రయోజనాల కోసం పునరుత్పాదక శక్తి వనరులకు మారాలి.

https://aravathiteacher.com





Fig. 1.21. Satellite image of one of the largest solar parks in the world located in Rajasthan. It can generate enough electricity to power about 15% of the current needs of Rajasthan.



Fig. 1.22. Solar farm near Raichur, Karnataka

© NCERT

https://karavalitecher.com



చిత్రం 1.21. రాజస్థాన్‌లో ఉన్న ప్రపంచంలోని అతిపెద్ద సౌర విద్యుత్ పార్కులలో ఒకదాని ఉపగ్రహ చిత్రం. ఇది రాజస్థాన్ ప్రస్తుత విద్యుత్ అవసరాలలో సుమారు 15%కి సరిపడా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు.



చిత్రం 1.22. కర్ణాటకలోని రాయచూర్ సమీపంలో సౌర విద్యుత్తు క్షేత్రం

https://aravathiteacher.com

The International Solar Alliance — India's leadership in renewable energy

India and France launched the International Alliance for Solar Energy (IASE) in 2015 a coalition of sunshine-rich countries committed to harnessing solar power. The alliance focuses on countries blessed with abundant sunlight throughout the year. India has helped channel billions of dollars into solar projects across developing nations, sharing technical expertise and creating affordable financing options. The Bhadla Solar Park is a symbol of India's solar ambitions, demonstrating how a country can transition from traditional energy sources to renewable alternatives. For Indians, this alliance represents both environmental responsibility and economic opportunity.

Even as we deal with these issues we must be mindful that the distribution and access to resources, including basic ones like water and clean air, is often unfair to some sections of society. In cities, many areas do not receive adequate and regular supply of drinking water. Air pollution caused by industries and excessive use of fossil fuels, affects those who are unable to protect themselves from these hazards.

We must remember our relationship with Nature and act as stewards of natural resources toward restoration, regeneration, and sustainability. The Bhagavad Gita refers to *lokasangraha*, the idea that everyone must transcend personal desires and act for the wellbeing of all. Has the time come for us to consider this seriously?



Before we move on ...

- → 'Natural resources' are materials and substances that occur in Nature and are valuable to humans.
- → There are different ways of categorising resources; renewable and non-renewable are useful categories.
- → The 'resource curse' can be overcome through investments in the development of technology and skills.
- → We need to become vigilant about the rate at which we use renewables so as not to overexploit them; judicious and wise use of non-renewables will enable stretching their use for a longer period of time.

AP SCERT

https://aravathiteacher.com

అంతర్జాతీయ సౌర కూటమి – పునరుత్పాదక శక్తిలో భారతదేశ నాయకత్వం

భారతదేశం మరియు ఫ్రాన్స్ 2015లో ఇంటర్నేషనల్ అలయన్స్ ఫర్ సోలార్ ఎనర్జీ ప్రారంభించాయి. ఇది సౌరశక్తిని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉన్న, సూర్యరశ్మి అధికంగా ఉన్న దేశాల కూటమి. ఈ కూటమి ఏడాది పొడవునా సమృద్ధిగా సూర్యకాంతి ఉన్న దేశాలపై దృష్టి పెడుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో సౌర విద్యుత్ ప్రాజెక్టులలోకి బిలియన్ల డాలర్ల పెట్టుబడికి భారతదేశం సహాయపడింది. సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకుంది. సరళమైన ఋణ సదుపాయ మార్గాలను అందించింది. భడ్లా సోలార్ పార్క్ భారతదేశం యొక్క సౌర ఆశయాలకు చిహ్నం.ఇది ఒక దేశం సాంప్రదాయ ఇంధన వనరుల నుండి పునరుత్పాదక ప్రత్యామ్నాయాలకు ఎలా మారగలదో తెలియజేస్తుంది. ఈ కూటమి, భారతీయులకు పర్యావరణ బాధ్యతను మరియు ఆర్థిక అవకాశాలను తెలియజేస్తుంది .

ఈ సమస్యలను మనం పరిష్కరించేటప్పుడు, నీరు, స్వచ్ఛమైన గాలి వంటి ప్రాథమిక వనరులతో సహా వనరుల పంపిణీ మరియు లభ్యత విషయంలో, సమాజంలోని కొన్ని వర్గాలకు తరచుగా అన్యాయం జరుగుతుందని మనం గుర్తుంచుకోవాలి. నగరాల్లో చాలా ప్రాంతాలకు తగినంత, క్రమమైన తాగునీటి సరఫరా అందదు. పరిశ్రమలు మరియు శిలాజ ఇంధనాల అధిక వినియోగం వల్ల కలిగే వాయు కాలుష్యం, ఈ ప్రమాదాల నుండి తమను తాము రక్షించుకోలేని వారిని ప్రభావితం చేస్తుంది.

మనం ప్రకృతితో మనకున్న సంబంధాన్ని గుర్తుంచుకోవాలి. పునరుద్ధరణ, పునరుత్పత్తి మరియు స్థిరత్వం వైపు సహజ వనరుల నిర్వాహకులుగా మనం సారధ్యం వ్యవహరించాలి. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత కోరికలను అధిగమించి, అందరి శ్రేయస్సు కోసం పనిచేయాలి అనే ఆలోచనను 'భగవద్గీత లోకసంగ్రహం' సూచిస్తుంది. దీనిని మనం తీవ్రంగా పరిగణించాల్సిన సమయం ఆసన్నమైందా?



ముగించే ముందు ...

→ 'సహజ వనరులు' అంటే ప్రకృతిలో లభించే, మానవులకు విలువైన పదార్థాలు మరియు వస్తువులు.

→ వనరులను వర్గీకరించడానికి వివిధ మార్గాలు ఉన్నాయి; పునరుత్పాదక మరియు పునరుత్పాదకం కానివి అన్నది ఉపయోగకరమైన వర్గీకరణ.

→ సాంకేతికత మరియు నైపుణ్యాల అభివృద్ధిలో పెట్టుబడుల ద్వారా 'వనరుల శాపాన్ని' అధిగమించవచ్చు.

→ పునరుత్పాదక వనరులను మనం అధికంగా వినియోగించకుండా ఉండేందుకు, వాటిని ఉపయోగించే వేగంపై మనం అప్రమత్తంగా ఉండాలి; పునరుత్పాదకం కాని వనరులను వివేకంతో మరియు తెలివిగా వినియోగించడం వల్ల వాటిని ఎక్కువ కాలం పాటు ఉపయోగించుకోవడానికి వీలవుతుంది.

AP SCERT

https://aravathiteacher.com

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. Which of the following practices best reflect holistic soil management that prevents soil degradation? ( )

   A) Excessive use of chemical fertilisers and pesticides

   B) Use of cow dung and other natural fertilisers

   C) Mulching and multi-cropping

   D) Both (b) and (c)

2. Assertion (A) : Uneven distribution of resources influences human settlements, trade patterns, international relations, and conflicts

   Reason (R) : Natural resources are not evenly distributed across the world.

   i. Both A and R are true, and R is the correct explanation of A. ( )

   ii. Both A and R are true, but R is not the correct explanation of A.

   iii. A is true, but R is false.

   iv. A is false, but R is true

3. What can make what is today a renewable resource nonrenewable tomorrow? Describe some actions that can prevent this from happening.
4. Name five ecosystem functions that serve humans.
5. What are renewable resources? How are they different from non-renewable ones? What can people do to ensure that renewable resources continue to be available for our use and that of future generations? Give two examples.
6. Why is it important to conserve non-renewable resources?
7. Identify cultural practices in your home and neighbourhood that point to mindfulness in the use of natural resources.
8. What are some considerations to keep in mind in the production of goods for our current use?
9. To what extent do human actions lead to the 'Natural Resource ToCurse'?
10. Frame slogans that spread awareness about saving the environment.

AP SCERT

https://aravathiteacher.com

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. నేల క్షీణతను నివారించే సమగ్ర నేల నిర్వహణను కింది పద్ధతులలో ఏది ఉత్తమంగా ప్రతిబింబిస్తుంది?

   ఎ) రసాయన ఎరువులు మరియు పురుగుమందులను అధికంగా వాడటం ( )

   బి) ఆవు పేడ మరియు ఇతర సహజ ఎరువుల వాడకం

   సి) మల్చింగ్ మరియు బహుళ పంటల విధానం

   డి) (బి) మరియు (సి) రెండూ

2. ప్రతిపాదన (A): వనరుల అసమాన పంపిణీ మానవ నివాసాలు, వాణిజ్య సరళి, అంతర్జాతీయ సంబంధాలు మరియు సంఘర్షణలను ప్రభావితం చేస్తుంది. ( )

   కారణం (R): సహజ వనరులు ప్రపంచవ్యాప్తంగా సమానంగా పంపిణీ చేయబడలేదు.

   i. **A** మరియు **R** రెండూ నిజం, మరియు **R** అనేది **A** కు సరైన వివరణ.

   ii. **A** మరియు **R** రెండూ నిజం, కానీ **R** అనేది **A** కు సరైన వివరణ కాదు.

   iii. **A** నిజం, కానీ **R** తప్పు.

   iv. **A** తప్పు, కానీ **R** నిజం

3. ఈ రోజు పునరుత్పాదక వనరుగా ఉన్నదాన్ని రేపు పునరుత్పాదకం కానిదిగా ఏది మార్చగలదు? ఇది జరగకుండా నిరోధించగల కొన్ని చర్యలను వివరించండి.

4. మానవులకు ఉపయోగపడే ఐదు పర్యావరణ వ్యవస్థ విధులను పేర్కొనండి.

5. పునరుత్పాదక వనరులు అంటే ఏమిటి? అవి పునరుత్పాదకం కాని వనరుల నుండి ఎలా భిన్నంగా ఉంటాయి? మన ఉపయోగం కోసం మరియు భవిష్యత్ తరాల కోసం పునరుత్పాదక వనరులు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రజలు ఏమి చేయగలరు? రెండు ఉదాహరణలు ఇవ్వండి.

6. పునరుత్పాదకం కాని వనరులను పరిరక్షించడం ఎందుకు ముఖ్యం?

7. సహజ వనరుల వినియోగంలో జాగరూకతను సూచించే మీ ఇల్లు మరియు పరిసరాల్లోని సాంస్కృతిక పద్ధతులను గుర్తించండి.

8. మన ప్రస్తుత ఉపయోగం కోసం వస్తువుల ఉత్పత్తిలో గుర్తుంచుకోవలసిన కొన్ని అంశాలు ఏమిటి?

9. మానవ చర్యలు 'సహజ వనరుల శాపానికి' ఏ మేరకు దారితీస్తాయి?

10. పర్యావరణాన్ని కాపాడటం గురించి అవగాహన కల్పించే నినాదాలను రూపొందించండి.

AP SCERT

https://aravathiteacher.com

A NOTE ON HISTORY'S DARKER PERIODS

History sometimes seems to be full of wars and destruction; it is true that it rarely focuses on periods when the society is, on the whole, harmonious and peaceful. But while every country may have had such peaceful eras and some benevolent rulers, history seems peopled by incompetent, corrupt or cruel rulers. We find them especially in what we may call the darker chapters or periods of history, when war, abuse, fanaticism, bloodshed, etc., suddenly dominate the landscape and inflict suffering and misery on the whole society or country.

The world over, historians have faced this dilemma: how much attention should we draw to such darker periods? Should we omit them entirely? Should we mention them in passing, with most atrocious details left out? Or should we face them and analyse them so as to understand what made such developments possible and, hopefully, help avoid their recurrence in future? The third option is, in our opinion, the best, if it can be done with enough detachment and sensitivity; it is important to know our past, pleasant or unpleasant, since the past continues to live with us and shapes the present.

What do we mean by 'detachment and sensitivity'? Simply that it is important to study those darker developments dispassionately, without blaming anyone living today for them. For instance, you will learn later that World War II (1939–1945) resulted in millions of deaths worldwide; Germany then followed a cruel ideology (known as 'Nazism') which believed in the extermination of 'inferior races' and resulted in the inhuman treatment of some ethnic groups and a brutal rule of occupied nations. Yet it would be clearly unacceptable to blame today's Germans for what happened over eight decades ago. Rather, what matters is to understand what made the Nazi ideology possible, so that similar ideologies today or tomorrow may be defeated.

The same principle applies to the 'Tapestry of the Past' chapters in this textbook, which include passages on warfare and instances of cruelty or brutality. While those happenings cannot be erased or denied, it would be wrong to hold anyone today responsible for them. Understanding the historical origin of cruel violence, abusive misrule or misplaced ambitions of power is the best way to heal the past and build a future where, hopefully, they will have no place.

AP SCERT

https://aravathiteacher.com

చరిత్రలోని చీకటి రోజులపై ఒక వ్యాఖ్య

చరిత్ర కొన్నిసార్లు యుద్ధాలు మరియు విధ్వంసాలతో నిండి ఉన్నట్లు అనిపిస్తుంది. సమాజం మొత్తం మీద సామరస్యపూర్వకంగా, శాంతియుతంగా ఉన్న కాలాలపై ఇది అరుదుగా దృష్టి సారిస్తుందనేది నిజం. కానీ ప్రతి దేశానికి అలాంటి శాంతియుత యుగాలు మరియు కొంతమంది దయగల పాలకులు ఉండవచ్చు, అసమర్థులు, అవినీతిపరులు లేదా క్రూరమైన పాలకులతో చరిత్ర నిండి ఉన్నట్లు అనిపిస్తుంది. ముఖ్యంగా మనం వాటిని చరిత్రలోని చీకటి అధ్యాయాలు లేదా కాలాలు అని పిలవబడే వాటిలో గమనించవచ్చు. యుద్ధం, దుర్వినియోగం, మతోన్మాదం, రక్తపాతం మొదలైనవి అకస్మాత్తుగా ప్రకృతిపై ఆధిపత్యం చేసి, మొత్తం సమాజం లేదా దేశంలో, బాధ మరియు దుఃఖాన్ని కలిగిస్తాయి.

ప్రపంచవ్యాప్తంగా చరిత్రకారులు ఈ సందిగ్ధతను ఎదుర్కొన్నారు: అటువంటి చీకటి కాలాలపై మనం ఎంత శ్రద్ధ వహించాలి? మనం వాటిని పూర్తిగా విస్మరించాలా? చాలా దారుణమైన వివరాలను వదిలివేసి, వాటిని మనం ప్రస్తావించాలా? లేదా అలాంటి పరిణామాలకు కారణమైన వాటిని అర్థం చేసుకోవడానికి, భవిష్యత్తులో అవి పునరావృతం కాకుండా ఉండటానికి మనం వాటిని ఎదుర్కొని విశ్లేషించాలా? మా అభిప్రాయం ప్రకారం, తగినంత నిర్లిప్తత మరియు సున్నితత్వంతో చేయగలిగితే మూడవ మార్గం ఉత్తమమైనది; మన గతాన్ని, అది ఆహ్లాదకరమైనదైనా లేదా అసహ్యకరమైనదైనా, తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే గతం మనతో నివసిస్తూ, వర్తమానాన్ని రూపొందిస్తుంది.

'విడిగా ఉండటం మరియు సున్నితత్వం' అంటే మన ఉద్దేశ్యం ఏమిటి? నేడు జీవిస్తున్న ఎవరినీ గడిచిన వాటి కోసం నిందించకుండా, ఆ చీకటి పరిణామాలను నిష్పాక్షికంగా అధ్యయనం చేయడం ముఖ్యం. ఉదాహరణకు, రెండవ ప్రపంచ యుద్ధం (1939–1945) ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది మరణాలకు దారితీసిందని మీరు తరువాత తెలుసుకుంటారు; జర్మనీ అప్పుడు క్రూరమైన భావజాలాన్ని ('నాజీయిజం' అని పిలుస్తారు) అనుసరించింది. ఇది 'తక్కువ జాతుల' నిర్మూలనను విశ్వసించింది. ఫలితంగా కొన్ని జాతి సమూహాలపై అమానవీయ ప్రవర్తన మరియు ఆక్రమిత దేశాల క్రూరమైన పాలనకు దారితీసింది. అయినప్పటికీ ఎనిమిది దశాబ్దాల క్రితం జరిగిన దానికి, నేటి జర్మన్లను నిందించడం ఆమోదయోగ్యం కాదు. దీని బదులుగా, నాజీ భావజాలానికి కారణమైన వాటిని అర్థం చేసుకోవడం ముఖ్యం. తద్వారా నేడు లేదా రేపు ఇలాంటి ప్రమాదకర భావజాలాలు తలెత్తినా అవి మనుగడ సాగించలేకపోవచ్చు.

ఈ పాఠ్యపుస్తకంలోని 'రంగుల వస్త్రం పై అల్లుకున్న గతం' అధ్యాయాలకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఇందులో యుద్ధం మరియు క్రూరత్వానికి సంబంధించిన సందర్భాలు ఉన్నాయి. ఆ సంఘటనలను తుడిచివేయలేకపోయినా లేదా తిరస్కరించలేకపోయినా, నేడు ఎవరినైనా వాటికి బాధ్యులుగా చేయడం తప్పు. క్రూరమైన హింస, దుర్వినియోగ దుష్ప్రవర్తన లేదా తప్పుడు అధికారకాంక్షల చారిత్రక మూలాన్ని అర్థం చేసుకోవడం గతాన్ని నయం చేయడానికి, వాటికి చోటు లేని ఆశాజనక భవిష్యత్తును నిర్మించడానికి ఉత్తమ మార్గం.

AP SCERT

https://aravathiteacher.com

Reshaping India's Political Map

CHAPTER

2


LEARNING OUTCOMES

The student will be able to :

- → Identify the period from 11th to 17th centuries as the medieval period in India. (CG - 1)
- → Recognise the rise and fall of kingdoms and empires and understand continuous warfare, alliances and conquests reshaped India's political boundaries. (CG - 2)
- → Interpret the pictures and maps related to the context. (CG - 1)
- → Explain the rise and fall of the Delhi sultanate. (CG - 1)
- → Develop sensitivity to respect and preserve monuments and works of art as part of cultural heritage rather than viewing them through a religious lence. (CG - 3)

"If there is a Paradise on Earth it is here, it is here, it is here... It is India"

- Amir khusro



© NCERT

The Big Questions ?

1. *How did foreign invasions and the rise of new dynasties reshape India's political boundaries during this period?*
2. *How did Indian society respond to invasions? How did India's economy adapt during times of political instability?*
3. *What impact did this period have on the lives of the people?*

https://aravathiteacher.com

భారతదేశ రాజకీయ పటం పునరాకృతి

అధ్యాయం
2

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

→ భారతదేశం లో 11వ శతాబ్దం నుండి 17 వ శతాబ్దం వరకు గల కాలాన్ని మధ్య యుగంగా గుర్తిస్తారు. (CG - 1)

→ భారతదేశ రాజకీయ సరిహద్దులను రాజ్యాలు, సామ్రాజ్యాల ఉన్నతి మరియు పతనం మరియు నిరంతర యుద్ధాలను గుర్తించడం ద్వారా, కూటములు మరియు దండయాత్రలు ఏ విధంగా పునర్నిర్మించాయో అవగాహన చేసుకుంటారు. (CG - 2)


→ వివిధ చిత్రాలు మరియు పటములను సందర్భానుసారంగా వ్యాఖ్యానిస్తారు. (CG - 1)

→ ఢిల్లీ సుల్తానుల ఉన్నతి మరియు పతనాన్ని వివరిస్తారు. (CG - 1)

→ కట్టడాలు, కళాఖండాలను మత దృష్టితో కాకుండా సాంస్కృతిక వారసత్వంలో భాగంగా గౌరవించి కాపాడాలి అనే సునిశితత్వాన్ని ఏర్పరచుకుంటారు. (CG - 3)

"భూమిపై స్వర్గం అంటూ ఏదైనా ఉంటే అది ఇక్కడే, అది ఇక్కడే, అది ఇక్కడే... అదే భారతదేశం"

– అమీర్ ఖుస్రూ



ప్రధాన ప్రశ్నలు ?

1. ఈ కాలంలో విదేశీ దండయాత్రలు మరియు కొత్త రాజవంశాల ఆవిర్భావం భారతదేశ రాజకీయ సరిహద్దులను ఎలా పునర్నిమించాయి?
2. భారతీయ సమాజం దండయాత్రలకు ఎలా స్పందించింది? రాజకీయ అస్థిరత కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ ఎలా అనుగుణంగా మారింది?
3. ఈ కాలం ప్రజల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపింది?

https://aravalliteacher.com




Fig. 2.2.

AP SCERT

The period in this chapter and the next is often called the latter part of the 'medieval period' of Indian history. The term 'medieval' (i.e., 'between two ages') was originally applied to European history, roughly from the fall of the Roman Empire (5th century CE) to the Renaissance (Europe's cultural revival in the 14th–16th centuries, nurtured by the rediscovery of Greek and Roman art and literature). It was once thought to mark a dark age before the development of modern science; but, of course, Europe's and India's histories are very different, so applying the same term 'medieval' to both is not ideal, and historians do not always agree on which period it covers in India. We will sometimes have to use the term 'medieval' but for us it simply means the period from the 11th to the 17th centuries.

'Tapestry of the Past', have tried to keep as few dates as possible, only those that mark important reference points. It will be helpful to keep revisiting the timelines in those chapters. Revisit the maps too, as they will help visualise the geography that was traversed by armies, common people, traders, scholars or spiritual figures.

https://aravathiteacher.com




Fig. 2.2.

AP SCERT

ఈ అధ్యాయం మరియు తరువాతి అధ్యాయంలో చర్చించే కాలాన్ని తరచుగా భారతదేశ చరిత్రలో 'మధ్యయుగ కాలం' అని పిలవబడుతుంది. 'మధ్యయుగం' (అంటే 'రెండు యుగాల మధ్య') అనే పదం మొదట యూరోపియన్ చరిత్రకు ఉపయోగించేవారు. ఇది సుమారుగా రోమన్ సామ్రాజ్యం పతనం (5వ శతాబ్దం **CE**) నుండి పునరుజ్జీవనం (14–16 శతాబ్దాలలో యూరోపు యొక్క సాంస్కృతిక పునరుద్ధరణ, గ్రీకు మరియు రోమన్ కళ మరియు సాహిత్యం యొక్క పునరావిష్కరణ ద్వారా అభివృద్ధి చెందింది.) వరకు ఉన్న కాలాన్ని సూచిస్తుంది. ఆధునిక విజ్ఞానం యొక్క అభివృద్ధి చెందక ముందు ఉన్న చీకటి యుగాన్ని ఇది సూచిస్తుందని ఒకప్పుడు భావించేవారు. కానీ, వాస్తవానికి, ఐరోపా మరియు భారతదేశం యొక్క చరిత్రలు చాలా భిన్నమైనవి, కాబట్టి ఒకే పదాన్ని రెండింటికీ వర్తింపజేయడం సరైనది కాదు. భారతదేశంలో ఏ కాలాన్ని మధ్యయుగం అని పిలవాలి. దానిపై చరిత్రకారుల మధ్య ఏకాభిప్రాయం లేదు. కానీ మన సౌలభ్యం కోసం, దీనిని కేవలం 11వ శతాబ్దం నుండి 17వ శతాబ్దం వరకు ఉన్న కాలంగా పరిగణిస్తాము.

'రంగుల వస్త్రంపై అల్లుకున్న గతం' అధ్యాయాలలో వీలైనంత తక్కువ తేదీలను ఇవ్వడానికి కృషి జరిగింది. కేవలం ముఖ్యమైన మైలురాళ్ళు మాత్రమే పేర్కొనబడ్డాయి. ఈ పాఠాలలోని కాలక్రమ పట్టికలను మళ్ళీ చూడడం ఉపయోగకరంగా ఉంటుంది. సైన్యాలు, సామాన్య ప్రజలు, వ్యాపారులు, పండితులు లేదా ఆధ్యాత్మిక వ్యక్తుల ప్రయాణించిన భౌగోళిక ప్రాంతాలను ఊహించుకోవడానికి పటాల పున:పరిశీలన సహాయపడుతుంది.

https://aravathiteacher.com

Turkic: Refers to peoples, languages, and cultures historically associated with a vast region stretching across Central Asia, all the way to Turkey and Siberia.

Spellings, spellings …

Because of difficulties in transcribing the Persian script in the Roman script, you will find some alternative spellings in parentheses here and there. For instance, 'Khalji' or 'Khilji' are the same. Similarly, we use here the now standard spelling of 'Mughal' spelling, but alternatives such as 'Mughul' or 'Moghul' are still sometimes used.

A new era in India's journey began in the early 11th century. Invasions from beyond the Hindu Kush mountains reshaped India's political map. No doubt, India had seen much warfare in earlier periods, but the spate of invasions by people from outside the Indian subcontinent during this period was unprecedented. Many of these invaders were Central Asian Turkic or Afghan. They were drawn to India not only for her reputed riches and for territorial ambitions, but also often to spread their own versions of their religion.

Let us now explore in this chapter the ever-changing landscape of India from the 13th century onward.




Fig. 2.3. A comparison of the territories under the Tughlaqs and the Lodis (13th to 15th centuries), and regional powers in the south and east.

© NCERT

https://aravalliteacher.com


టర్కిక్: మధ్య ఆసియా నుండి టర్కీ, సైబీరియా వరకు విస్తరించిఉన్న విశాల ప్రాంతంతో చారిత్రకంగా ముడిపడిఉన్న ప్రజలు, భాషలు మరియు సంస్కృతులను సూచిస్తుంది.

స్పెల్లింగ్స్, స్పెల్లింగ్స్ ...

పర్షియన్ లిపిని రోమన్‌లిపిలోకి మార్చడంలో ఉన్న ఇబ్బందుల వల్ల, అక్కడక్కడా బ్రాకెట్లలో కొన్ని ప్రత్యామ్నాయ స్పెల్లింగ్‌లను మీరు చూస్తారు. ఉదాహరణకు, 'ఖల్జి' లేదా 'ఖిల్జి' అనేవి రెండూ ఒక్కటే. అదేవిధంగా, మేము ఇక్కడ 'మొఘల్' అనే ప్రామాణిక స్పెల్లింగ్‌ను ఉపయోగిస్తున్నాము, అయితే 'మొఘుల్' లేదా 'మోఘుల్' వంటి ప్రత్యామ్నాయాలు ఇప్పటికీ అప్పుడప్పుడూ ఉపయోగించబడుతున్నాయి.

11వ శతాబ్దం ప్రారంభంలో భారతదేశ ప్రయాణంలో ఒక కొత్త యుగం మొదలైంది. హిందూకుష్ పర్వతాలకు అవల నుండి వచ్చిన దాడులు భారతదేశ రాజకీయ పటాన్ని మార్చేశాయి. గత కాలాల్లో కూడా భారతదేశంలో యుద్ధాలు జరిగినప్పటికీ, ఈ కాలంలో భారత ఉపఖండానికి వెలుపల నుండి వచ్చిన దండయాత్రల పరంపర నిస్సందేహంగా ఇంతకు ముందు సంభవించనిది. భారతదేశం వెలపలనుండి వచ్చిన ఈ దురాక్రమణ దారులలో చాలామంది మధ్య ఆసియా తుర్కికి లేదా ఆఫ్ఘన్ ప్రజలు. వారు భారతదేశానికి కేవలం సంపద కోసం, లేదా భూభాగాన్ని ఆక్రమించాలనే ఆకాంక్షతో మాత్రమే కాకుండా, తమ మతాన్ని వ్యాప్తి చేయాలనే ఉద్దేశంతో కూడా వచ్చారు.

ఈ అధ్యాయంలో మనం ఇప్పుడు 13వ శతాబ్దం నుండి మారుతున్న భారతదేశ భౌగోళిక పరిస్థితులను మనం అన్వేషిద్దాం.



చిత్రం 2.3 :13 నుండి 15 శతాబ్దాల మధ్య తుగ్లక్ మరియు లోడీల పాలనలోని భూభాగాలు మరియు దక్షిణ, తూర్పున ఉన్న ప్రాంతీయ శక్తుల పోలిక

© NCERT

https://aravathiteacher.com




Fig. 2.4. The Qutub Minar. Fig. 2.5. A section of the Quwwat-ul-Islam ('Might of Islam') mosque in Delhi's Qutub Minar complex; its construction began in Qutub-ud-din Aibak's time (early 13th century) and was completed by later sultans. An inscription states that materials of some demolished temples were used in its construction, some of which can be seen here.

Rise and Fall of the Delhi Sultanate

Delhi Sultanate, formed after the defeat of King Prithviraj Chauhan, in 1192 who ruled over parts of northwestern India. This Sultanate saw the rule of five successive foreign dynasties of Turkic-Afghan origin the Mamluks (or 'Slave dynasty'), the Khiljis (or Khaljis), the Tughlaqs, the Sayyids, and the Lodis (or Lodhis). While certain parts of northern India came under the control of the Delhi Sultanate, neighbouring kingdoms, such as the Eastern Gangas in the east and the Hoysalas in the south resisted its advance (Fig. 2.3) and also emerged as thriving centres of art, culture, and administration. The city of Delhi also assumed a bigger role in the political landscape of northern India.

The Sultanate period was marked by political instability combined with efforts at territorial expansion. This resulted in military campaigns that raided villages and cities, and plundered and destroyed temples and seats of learning. Successions (the appointments of new sultans) were often violent: almost two sultans out of three seized power by eliminating their predecessor, so that a sultan's average reign was hardly more than nine years!





Fig. 2.6. A coin minted by Ala-ud-din Khilji, which bears the inscription 'Sikander-i-Sani' or 'the second Alexander' in Persian.

Sultanate : A territory ruled by a 'Sultan' a title that some Muslim rulers adopted.

AP SCERT

https://aravathiteacher.com





చిత్రం 2.4. కుతుబ్ మినార్. చిత్రం 2.5. ఢిల్లీలోని కుతుబ్ మినార్ సముదాయంలోని కువ్వత్-ఉల్-ఇస్లాం ('ఇస్లాం యొక్క శక్తి') మసీదులోని ఒక విభాగం; దీని నిర్మాణం కుతుబ్-ఉద్-దిన్ ఐబక్ కాలంలో (13వ శతాబ్దం తొలిభాగం) ప్రారంభమై, తరువాతి సుల్తాన్‌లచే పూర్తి చేయబడింది. దీని నిర్మాణంలో కొన్ని ధ్వంసం చేయబడిన దేవాలయాల శకలాలను ఉపయోగించారని ఒక శాసనం పేర్కొంది. వాటిలో కొన్నింటిని ఇక్కడ చూడవచ్చు.

ఢిల్లీ సుల్తానుల ఆవిర్భావం మరియు పతనం

1192లో ఉత్తర భారతదేశంలోని వాయువ్య భారత భూభాగాన్ని పాలించిన రాజా పృథ్వీరాజ్ చౌహాన్ ఓడిపోయిన తర్వాత ఢిల్లీ సల్తనత్ ఏర్పడింది. ఈ సల్తనత్‌ను తుర్కీ-అఫ్గాన్ మూలం కలిగిన ఐదు విదేశీ వంశాలు వరుసగా పాలించాయి. మామ్లుక్‌లు (బానిస వంశం), ఖిల్జీలు, తుగ్లక్‌లు, సయ్యద్‌లు, లోడీలు. ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు ఢిల్లీ సుల్తానుల ఆధీనంలోకి వచ్చినప్పటికీ, తూర్పున ఉన్న తూర్పుగాంగ రాజ్యాలు, దక్షిణంలో హోయసలుల వంటి పొరుగున ఉన్న రాజ్యాలు దాని విస్తరణను అడ్డగించాయి, ఇవి కళ, సంస్కృతి, పరిపాలనలో అభివృద్ధి చెందిన కేంద్రాలుగా ఎదిగాయి. ఉత్తర భారతదేశ రాజకీయ ముఖచిత్రంలో ఢిల్లీ నగరం కూడా ఒక కీలక పాత్రను పోషించింది.

సల్తనత్ కాలంలో రాజకీయ అస్థిరతతో పాటు రాజ్య విస్తరణ ప్రయత్నాలు ప్రధానంగా కనిపిస్తాయి. దీని ఫలితంగా గ్రామాలు, నగరాలపై సైనిక దాడులు జరిగాయి, దేవాలయాలు, విద్యాకేంద్రాలు దోచుకోబడ్డాయి, ధ్వంసం చేయబడ్డాయి. వారసత్వాలు (కొత్త సుల్తాన్ల నియామకాలు) తరచుగా హింసాత్మకంగా ఉండేవి: ముగ్గురు సుల్తాన్లలో దాదాపు ఇద్దరు సుల్తాన్లు తమ పూర్వీకుని తొలగించడం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకున్నవారే. దీనివల్ల సుల్తాన్ సగటు పాలనాకాలం తొమ్మిది సంవత్సరాల కంటే తక్కువగానే ఉండేది.



చిత్రం 2.6. అలా-ఉద్దీన్ ఖిల్జీ ముద్రించిన నాణెం, దానిపై పర్షియన్ భాషలో 'సికందర్-ఇ-సాని' లేదా 'రెండవ అలెగ్జాండర్' అని రాసి ఉంది.

సల్తనత్ : 'సుల్తాన్' అనే పదవిని స్వీకరించిన కొంతమంది ముస్లిం పాలకులు పాలించే ప్రాంతం

AP SCERT
https://aravalliteacher.com

LET'S EXPLORE

Looking at Fig. 2.6, why do you think Ala-ud-din Khilji called himself 'the second Alexander'?

At the turn of the 14th century, **Ala-ud-din Khilji** conducted military campaigns over large areas of north and central India, sacking and plundering many cities; at the same time, he also repelled several invasions by Mongol forces, who were trying to add India to the vast Mongol Empire (it covered most of Asia at the time).

His slave-general Malik Kafur expanded the Sultanate's reach southward, conquering several kingdoms on the way; their plundered wealth helped finance the Sultanate's enormous military apparatus. He also attacked a number of religious centres such as Srirangam, Madurai, Chidambaram.

LET'S EXPLORE

What kind of resources do you think were needed to maintain an army and wage war in those days? Discuss in groups the various types of expenditure involved, from weapons or food for soldiers to animals used in warfare, road construction, etc.

Almost after a decade, Muhammad bin Tughlaq (or 'Tughluq') ruled Delhi and expanded the Delhi Sultanate's territories further. For the first time since the Mauryan Empire, most of the Subcontinent was now under one ruler. Although this dominance was significant, it proved to be short-lived. Muhammad bin Tughlaq had ambitious schemes, but they were often poorly executed. One such was moving his capital from Delhi to Daulatabad (then called 'Devagiri', near present-day Sambhaji Nagar); perhaps he thought its more central location would offer better control of the empire. The people were forced to travel over 1,000 km, and a few years later, as his plan misfired, he shifted the capital back to Delhi; both transfers resulted in great loss of life according to some sources. Another instance was the introduction of 'token currency', where cheap copper coins were declared to be tokens and have the value of silver or gold coins although this was a progressive idea (most of our currency today is actually 'token'), at the time




Fig. 2.7. A 19th-century painting depictingMuhammad bin Tughlaq in his court

AP SCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

చిత్రం 2.6ను పరిశీలించి అల్లా-ఉద్-దిన్ ఖిల్జీ తనను తాను 'రెండవ అలెగ్జాండర్' (సికందర్-ఇ-సాని) అని ఎందుకు ప్రకటించుకున్నాడో తెలపండి?


14వ శతాబ్దం ప్రారంభంలో, **అల్లా-ఉద్-దీన్ ఖిల్జీ** ఉత్తర మరియు మధ్య భారతదేశంలోని విస్తారమైన ప్రాంతాలపై సైనిక దాడులు నిర్వహించాడు. చాలా నగరాలను కొల్లగొట్టి దోచుకున్నాడు; అదే సమయంలో, భారతదేశాన్ని తమ విశాలమైన మంగోల్ సామ్రాజ్యంలో (అప్పటికి ఇది ఆసియాలోని ఎక్కువ భాగాన్ని ఆక్రమించింది) అంతర్భాగం చేయడానికి ప్రయత్నిస్తున్న మంగోల్ దళాల దాడులను కూడా అతను సమర్థంగా తిప్పికొట్టాడు.

అతని బానిస సైన్యాధ్యక్షుడు మాలిక్ కాఫర్ సల్తనత్ యొక్క విస్తరణను దక్షిణం వైపునకు విస్తరింపజేసాడు, ఆ ప్రయాణంలో అనేక రాజ్యాలను స్వాధీనం చేసుకున్నాడు. వాటి నుండి దోచుకున్న సంపద సల్తనత్ యొక్క భారీ సైనిక వ్యవస్థను నిర్వహించడానికి సహాయపడింది. అతను శ్రీరంగం, మదురై, చిదంబరం వంటి అనేక మత కేంద్రాలపై దాడులు చేశాడు.

అన్వేషిద్దాం

ఆ రోజుల్లో ఒక సైన్యాన్ని నిర్వహించడానికి, యుద్ధాన్ని చేయడానికి ఎలాంటి వనరులు అవసరమని మీరు అనుకుంటున్నారు? ఆయుధాలు, సైనికులకు ఆహారం, యుద్ధంలో ఉపయోగించే జంతువులు, రహదారి నిర్మాణం మొదలైన వివిధ ఖర్చుల గురించి మీ గ్రూపుల్లో చర్చించండి.

దాదాపు ఒక దశాబ్దం తరువాత, ముహమ్మద్ బిన్ తుగ్లక్ (లేదా 'తుగ్లక్') ఢిల్లీని పాలించాడు, ఢిల్లీ సుల్తాన్‌ల రాజ్యాన్ని మరింత విస్తరించాడు. మౌర్య సామ్రాజ్యం తరువాత మొదటిసారిగా, చాలా వరకు భారత ఉపఖండం ఒకే పాలకుడి కిందకు వచ్చింది. ఈ ఆధిపత్యం గణనీయమైనదే అయినప్పటికి, ఇది స్వల్పకాలం మాత్రమే కొనసాగింది. ముహమ్మద్ బిన్ తుగ్లక్ ప్రతిష్టాత్మకమైన పథకాలను రూపొందించాడు. కానీ, అవి తరచుగా సరిగా అమలు కాలేదు. వాటిలో ఒకటి తన రాజధానిని ఢిల్లీ నుండి దౌలతాబాద్ (అప్పుడు 'దేవగిరి' అని పిలువబడేది, ప్రస్తుత శంభాజీ నగర్ సమీపంలో) కు తరలించడం; బహుశా దాని కేంద్ర స్థానం సామ్రాజ్యంపై మెరుగైన నియంత్రణను సాధించవచ్చునని అతను భావించి ఉండవచ్చు. ప్రజలు 1,000 కిమీ కంటే ఎక్కువ దూరం ప్రయాణం చేయవలసి వచ్చింది, కొన్ని సంవత్సరాల తరువాత, అతని ప్రణాళిక విఫలమైనందున, అతను రాజధానిని తిరిగి ఢిల్లీకి మార్చాడు; ఈ రెండు మార్పుల వల్ల భారీ ప్రాణ నష్టం జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. మరొక ఉదాహరణ 'టోకెన్ కరెన్సీ' (నాణేల మార్పిడి)ని ప్రవేశపెట్టడం దీనిలో భాగంగా చౌకైన రాగి నాణేలను వెండి లేదా బంగారు నాణేలతో సమానం విలువ కలిగినవిగా ప్రకటించాడు. ఇది ఒక ప్రగతిశీల ఆలోచన అయినప్పటికీ (ప్రస్తుతం మన కరెన్సీ కూడా టోకెన్ కరెన్సీనే) అప్పట్లో అది విఫలమైంది.



(పటం 2.7. ముహమ్మద్ బిన్ తుగ్లక్ తన రాజదర్బార్‌లో ఉన్న 19వ శతాబ్దపు చిత్రాన్ని చూపిస్తుంది)

AP SCERT

https://aravathiteacher.com

this created confusion in the trade and encouraged people to counterfeit copper coins, all of which caused the economy to decline.

The sultans and their court elite lived in luxurious palaces, enjoying elaborate clothing, jewelled ornaments and fine food. This wealth was largely derived from plunder from their military campaigns, taxes levied on common people and conquered regions, and engagement in slave trade (as enslaved people provided free labour or were sent away to distant Central Asia to be sold). But plunder, in turn, affected trade networks and agricultural production. This period also witnessed numerous attacks on sacred or revered images in native Buddhist, Jain and Hindu temples.

Iconoclasm: The rejection or destruction of icons or religious images considered idolatrous.



THINK ABOUT IT



Imagine that you are a ruler in the time of the Delhi Sultanate.

In your kingdom, some people are very rich while many others are very poor.

How would you try to change this situation?

If you conquer a new region, how would you treat the people of different cultures, and beliefs?

Some of the sultans also imposed the *jizya*, a tax on non-Muslim subjects to grant them protection and exemption from military service. In practice, depending on the ruler, this discriminatory tax would be a source of economic burden and public humiliation, and formed a financial and social incentive for subjects to convert their religion. At the end of the 14th century, Timur, a brutal Turkic-Mongol conqueror from central Asia, invaded northwest India and launched a devastating attack on Delhi, then a thriving city. As he wrote in his memoirs, his two-fold objective was to wage "war with the infidels and to gain something by plundering the wealth of the infidels." Large numbers were killed or enslaved, and the city was left in ruins. Timur soon withdrew from India with huge plunder, leaving chaos behind. In the aftermath, the Lodis emerged and established the last dynasty of the Delhi Sultanate. By then, however, its territory had shrunk considerably in the face of increasing resistance from other states and kingdoms from within India (see Fig. 2.3).

Infidel: Literally, someone who does not share the faith (of a given religion). For medieval Christianity, infidels were Muslims or Pagans; for medieval Islam, infidels were Christians or, in the context of India, Hindus, Buddhists or Jains.

AP SCERT

https://aravathiteacher.com

ఇది వాణిజ్యంలో గందరగోళాన్ని సృష్టించింది, ప్రజలను నకిలీ రాగి నాణేలను తయారుచేయడానికి ప్రోత్సహించింది, ఇవన్నీ ఆర్థిక వ్యవస్థ క్షీణతకు కారణమయ్యాయి.

సుల్తానులు, వారి ఆస్థాన ప్రముఖులు విలాసవంతమైన రాజభవనాలలో నివసించారు, ఖరీదైన దుస్తులు, రత్నాలతో అలంకరించబడిన ఆభరణాలు, చక్కటి ఆహారాన్ని ఆస్వాదించారు. ఈ సంపద ఎక్కువగా వారి సైనిక ఆక్రమణల వల్ల, సామాన్య ప్రజలపై విధించిన పన్నులు, జయించిన ప్రాంతాల నుండి, బానిస వ్యాపారంలో పాల్గొనడం ద్వారా (బానిసలుగా ఉన్న ప్రజలు ఉచితంగా సేవలు చేయడానికి సుదూర మధ్య ఆసియాకు అమ్మకానికి పంపబడటం) దోపిడీలు చేయడం నుండి వచ్చింది. కానీ దోపిడీ, క్రమంగా, వాణిజ్య సంబంధాలను మరియు వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేసింది. ఈ కాలంలో వివిధ స్థానిక మతాలైన బౌద్ధ, జైన, హిందు దేవాలయాలల్లో పవిత్రముగా భావించబడే పూజనీయ చిత్రాలపై అనేక దాడులు జరిగాయి.

ఐకానోక్లాజమ్: విగ్రహాలను లేదా మతపరమైన చిత్రాలను విగ్రహారాధనగా పరిగణించి తిరస్కరించడం లేదా నాశనం చేయడం.



ఆలోచించండి



మీరు ఢిల్లీ సల్తనత్ కాలంలో ఒక రాజు అని ఊహించుకోండి.

మీ రాజ్యంలో కొంతమంది బాగా ధనవంతులు, మరికొందరు బాగా పేదవారు ఉన్నారు.

ఈ పరిస్థితిని మీరు ఎలా మార్చాలనుకుంటారు?

మీరు కొత్త ప్రాంతాన్ని జయిస్తే, వివిధ సంస్కృతులు మరియు నమ్మకాలున్న ప్రజలతో మీరు ఎలా వ్యవహరిస్తారు?

కొంతమంది సుల్తానులు ముస్లిమేతరులపై జిజియా అనే పన్నును విధించారు, ఇది వారికి సైనిక దళాల నుండి రక్షణ, మినహాయింపును ఇచ్చింది. ఆచరణలో, పాలకుడిని బట్టి, వివక్షత కనబరిచే ఈ పన్ను ప్రజలకు ఆర్థిక భారం కలిగించేదిగా, అవమానకరంగా, మతం మారడానికి ఆర్థిక, సామాజిక ప్రోత్సాహకారిగా మారింది. 14వ శతాబ్దం చివరిలో, మధ్య ఆసియా నుండి క్రూరుడైన టర్కిక్-మంగోల్ విజేత అయిన తైమూర్, వాయువ్య భారతదేశంపై దండెత్తి, అప్పట్లో అభివృద్ధి చెందుతున్న నగరమైన ఢిల్లీపై విధ్వంసకర దాడిని ప్రారంభించాడు. తన జ్ఞాపకాలలో రాసుకున్నట్లుగా, అతనికి రెండు లక్ష్యాలు అప్పుడు ఉన్నాయి. "నాస్తికులతో యుద్ధం చేయడం, వారి సంపదను దోచుకోవడం ద్వారా ఏదైనా కూడబెట్టుకోవడం". పెద్ద సంఖ్యలో ప్రజలు చనిపోయారు లేదా బానిసలుగా మార్చివేయబడ్డారు, నగరం శిథిలావస్థకు చేరింది. తైమూర్ సంపదలను దోచుకుని గందరగోళాన్ని సృష్టించి భారతదేశం వదిలి వెళ్లిపోయాడు. తర్వాత, లోడీలు వెలుగులోకివచ్చి, ఢిల్లీ సల్తనత్ యొక్క చివరి వంశాన్ని స్థాపించారు. అయితే, ఆ సమయానికి, భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు మరియు రాజ్యాల నుండి పెరుగుతున్న ప్రతిఘటన వల్ల దాని పరిధి చాలా తగ్గిపోయింది (చిత్రం2.3 చూడండి).

అవిశ్వాసి: ఒక నిర్దిష్ట మతంపై విశ్వాసం లేని వ్యక్తి. మధ్యయుగ క్రైస్తవ మతంలో ముస్లింలు లేదా అన్యమతస్థులు అవిశ్వాసులుగా; మధ్యయుగ ఇస్లాంలో క్రైస్తవులు అలాగే భారతీయ సందర్భంలో హిందువులు బౌద్ధులు లేదా జైనులు అవిశ్వాసులుగా పిలువబడ్డారు

AP SCERT

https://aravathiteacher.com

Resistance to the Delhi Sultanate

Throughout its rule, the Delhi Sultanate faced resistance from many quarters. While many kingdoms fell into its net, it failed to subdue the Eastern Ganga kingdom (see Fig. 2.3) of Kalinga, which included present-day Odisha and parts of Bengal and Andhra Pradesh. One of its rulers in the mid-13th century, Narasimhadeva I (also spelt Narasingha Deva I), was noted for the military strength and cultural brilliance he brought to the kingdom. Apart from repelling multiple inroads of the Sultanate, he defeated the Delhi Sultanate's governor of Bengal. Partly to commemorate these victories, he built the famed **Surya temple** at Konark (present-day Odisha).



Fig. 2.8. A statue depicting Narasimhadeva I seated on his throne, surrounded by attendants and musicians.



THINK ABOUT IT



During the time of the Tughlaqs, the Musunuri Nayakas, Telugu chieftains, rallied over 75 more chieftains of the region, formed a confederacy that defeated smaller provinces, formed a confederacy that defeated the Delhi Sultanate forces, and expelled Muhammad bin Tughlaq's army from Warangal (present-day Telangana) around 1330-1336. Do you think it would have been an easy task to bring together 75 leaders in those days?



Fig. 2.9 The Hoysalas built magnificent temples, for instance those of Belur (this picture) and Halebidu.

We mentioned earlier Ala-ud-din's push to the South, attracted by its renowned wealth. At the time, the **Hoysalas** ruled parts of southern India (mostly present-day Karnataka, see Fig. 2.3) and fended off several attacks from the Delhi Sultanate, remaining the only independent kingdom in the south. However, weakened by these attacks and internal conflicts, the Hoysala kingdom declined and, in the mid-14th century, was absorbed into the Vijayanagara Empire further south (see below).

© NCERT not to be republished

https://karavalitheeram.com

ఢిల్లీ సల్తనత్‌కు వ్యతిరేకంగా పోరాటాలు

ఢిల్లీ సుల్తానులు తమ పాలనలో అనేక ప్రాంతాల నుండి ప్రతిఘటనను ఎదుర్కొన్నారు. అనేక రాజ్యాలు వారి ఆధీనంలోకి వచ్చినప్పటికీ, వారు కళింగ ప్రాంతంలోని తూర్పు గాంగ రాజ్యాన్ని (ప్రస్తుత ఒడిశా, బెంగాల్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని భాగాలు) స్వాధీనపరుచుకోవడంలో విఫలమయ్యారు. 13వ శతాబ్ది మధ్యలో ఈ రాజ్యాన్ని పాలించిన నరసింహదేవుడు (నరసింహ దేవుడు **I**) తన సైనిక శక్తి, సాంస్కృతిక వైభవానికి ప్రసిద్ధిగాంచాడు. ఢిల్లీ సుల్తానుల అనేక దాడులను తిప్పికొట్టడమే కాక, బెంగాల్‌లోని ఢిల్లీ సుల్తానుల గవర్నర్‌ను కూడా ఓడించాడు. ఈ విజయాలకు గుర్తుగా, అతను ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయాన్ని (ప్రస్తుత ఒడిశా) నిర్మించాడు.




చిత్రం 2.8. సింహాసనం పై కూర్చున్న మొదటి నరసింహ దేవుడు ఆయన చుట్టూ పరివారము మరియు సంగీత కారులు ఉన్న శిల్పం



ఆలోచించండి



తుగ్లక్‌ల కాలంలో, తెలుగు అధిపతులు అయిన ముసునూరి నాయకులు ఈ ప్రాంతంలోని 75 మంది అధిపతులను సమీకరించారు, చిన్న పరిపాలనా ప్రాంతాలను ఓడించే సమాఖ్యను ఏర్పాటు చేశారు, ఢిల్లీ సల్తనత్ దళాలను ఓడించే సమాఖ్యను ఏర్పాటు చేశారు. 1330–1336 ప్రాంతంలో వరంగల్(ప్రస్తుత తెలంగాణ) నుండి ముహమ్మద్ బిన్ తుగ్లక్ సైన్యాన్ని తరిమికొట్టారు. ఆ రోజుల్లో 75 మంది నాయకులను ఏకంచేయడం సులభమైన పని అని మీరు అనుకుంటున్నారా?



చిత్రం 2.9 హోయసలులు అద్భుతమైన దేవాలయాలను నిర్మించారు, ఉదాహరణకు బేలూరు (ఈ చిత్రం) మరియు హళేబీడు.

దక్షిణ భారతదేశంలోని అపారమైన సంపదకు ఆకర్షితుడైన అల్లావుద్దీన్ ఖిల్జీ దక్షిణ దిశగా చేసిన దండయాత్రల గురించి మనం ఇంతకుముందే తెలుసుకున్నాం. ఇది ఆ సమయంలో హోయసలులు దక్షిణ భారత దేశంలో కొన్ని భాగాలను (ప్రధానంగా ప్రస్తుత కర్ణాటక చిత్రం 2.3 చూడండి) పరిపాలించేవారు. వారు ఢిల్లీ సల్తనత్ నుండి ఎదురైన అనేక దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని దక్షిణాన మిగిలిన ఏకైక స్వతంత్ర రాజ్యంగా నిలిచారు. అయితే ఈ నిరంతర దాడులు మరియు అంతర్గత కలహాల వల్ల బలహీనపడిన హోయసల రాజ్యం 14వ శతాబ్ధం మధ్యలో పతనమై దక్షిణాన ఉన్న విజయనగర సామ్రాజ్యంలో విలీనమైంది.

© SCERT

https://aravathiteacher.com

DON'T MISS OUT

The sculpture in Fig. 2.9 narrates the story behind the Hoysalas' emblem. Kannada folklore recounts the story of Sala, a young man who fought a lion to save his guru, giving the dynasty its name 'Hoy (strike)! Sala'.

The Delhi Sultanate also faced rebellions from the emergence of several independent regional Sultanates. The Bahmani Sultanate, for instance, rose in the mid-14th century and controlled much of the Deccan for a while. Powerful Sultanates also emerged in Gujarat, Bengal and other regions, leading to a complex interplay of alliances - and frequent wars. Parts of Rajasthan also remained beyond the reach of the Delhi Sultanate; in the 15th century, it faced stiff resistance from **Rana Kumbha,** the ruler of the Mewar kingdom, who also successfully repelled invasions from these later sultanates.



Fig. 2.10. A view of the Kumbhalgarh Fort in the Aravalli hills

© NCERT

DON'T MISS OUT

Kumbhalgarh Fort (Fig. 2.10) was built by Rana Kumbha in the 15th century in the Aravalli hills and served as a stronghold for the rulers of Mewar, a prominent Rajput kingdom (in the central and southern parts of today's Rajasthan). Surrounded by forests and steep slopes, it is famous for its massive 36-kilometre-long wall, one of the longest continuous walls in the world.

LET'S EXPLORE

Why do you think such locations were chosen for many of the medieval forts? Discuss pros and cons. *(Hint: think of issues of strategy, security, vulnerability, etc.)*

https://aravaliteacher.com

తప్పక తెలుసుకోండి

పటం 2.9 లోని శిల్పం హోయసలుల చిహ్నం వెనుక ఉన్న కథను వివరిస్తుంది. కన్నడ జానపద కథ ప్రకారం, సల అనే యువకుడు తన గురువును రక్షించేందుకు సింహాన్ని ఎదుర్కొని పోరాడాడు. అందువల్ల ఆ వంశానికి **'హోయ** (దాడి చేయి)! **సల'** అనే పేరు వచ్చింది.

ఢిల్లీ సల్తనత్‌కు అనేక స్వతంత్ర ప్రాంతీయ సల్తనత్‌ల నుండి తిరుగుబాట్లు ఎదురయ్యాయి. ఉదాహరణకు, బహమనీ సల్తనత్ 14వ శతాబ్దం మధ్యలో ఏర్పడి కొంతకాలం డెక్కన్ ప్రాంతాన్ని నియంత్రించింది. గుజరాత్, బెంగాల్ మరియు ఇతర ప్రాంతాల్లో కూడా శక్తివంతమైన సల్తనత్‌లు ఏర్పడ్డాయి, ఫలితంగా సంక్లిష్టమైన పొత్తులు తరచూ యుద్ధాలు చోటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లోని కొన్ని భాగాలు కూడా ఢిల్లీ సల్తానేత్ ఆధీనంలోకి రాలేదు. 15వ శతాబ్దంలో మేవార్ రాజ్య పాలకుడు **రాణా కుంభా** ఢిల్లీ సల్తనత్‌కు గట్టి ప్రతిఘటన ఇచ్చాడు, అలాగే తరువాతి సల్తనత్‌ల దాడులను కూడా విజయవంతంగా తిప్పికొట్టాడు.



చిత్రం 2.10. ఆరావళి కొండల్లో ఉన్న కుంభాల్‌ఘఢ్ కోట యొక్క దృశ్యం

తప్పక తెలుసుకోండి

కుంబాల్‌ఘడ్ కోట (చిత్రం 2.10)ను రాణా కుంభ 15వ శతాబ్దంలో ఆరావళి పర్వతాల్లో నిర్మించారు. ఇది మేవార్ రాజ్యానికి (ఇప్పటి రాజస్థాన్‌లోని మధ్య, దక్షిణ ప్రాంతాలు), ఎత్తైన కొండలు,అడవులు చుట్టూ ముట్టిఉన్న, ఈ కోట 36 కిలోమీటర్ల పొడవైన భారీ గోడతో ప్రసిద్ధి చెందింది. ఇది ప్రపంచంలోనే అత్యంత పొడవైన అవిచ్ఛిన్న గోడలలో ఒకటిగా గుర్తింపు పొందింది.

అన్వేషిద్దాం

మధ్యయుగ కాలంలో కోటల నిర్మాణానికి అలాంటి ప్రదేశాలను ఎందుకు ఎంచుకున్నారని మీరు అనుకుంటున్నారు? దీని వల్ల లాభాలు మరియు నష్టాలను చర్చించండి. (సూచన: వ్యూహం, భద్రత, బలహీనత వంటి అంశాలను ఆలోచించండి)

AP SCERT

https://aravathiteacher.com

The Vijayanagara Empire

While the Delhi Sultanate grew politically more unstable, a new centre of power emerged in the south. In the 14th century, two brothers, Harihara and Bukka, who had initially served as governors under Muhammad bin Tughlaq, eventually rejected Delhi's authority, and established an independent kingdom that became a significant force in southern India and grew into the Vijayanagara Empire.



Fig. 2.11. A section of the ruins of Vijayanagara city (present-day Hampi). The large building is the Virkpksha temple.

APSCERT

DON'T MISS OUT

According to popular folklore, Harihara and Bukka witnessed a remarkable sight at Hampi (in present-day Karnataka) a hare turning around and chasing a pack of hounds, symbolising unexpected strength and courage. When they recounted this incident to their guru, Vidyaranya, he interpreted it as a symbol of resilience and bravery, and advised them to establish their capital at that very spot.

To the north of the Vijayanagara Empire (see Fig. 2.12), the Bahmani Sultanate was a major rival; it eventually fragmented into five independent states called the 'Deccan Sultanates' Bijapur, Golconda, Berar, Ahmednagar, and Bidar each ruled by former governors or *tarafdars* who declared autonomy. The Vijayanagara rulers battled with the first two, as well as with the Gajapati rulers of Odisha in the east.

THINK ABOUT IT

Have you noticed the term *pati* in titles like 'Gajapati'? *Pati* means 'lord' or 'master' and was commonly used by many ruling dynasties of this period to signify power and stature. The Vijayanagara kings were called 'Narapati', the Bahmani Sultanate rulers 'Ashwapati', and the Maratha rulers 'Chhatrapati' each title reflecting different aspects of kingship and power. Can you guess what these three terms might mean?

https://saraavathiteacher.com

విజయనగర సామ్రాజ్యం

ఢిల్లీ సల్తనత్ రాజకీయంగా మరింత అస్థిరంగా మారుతుండగా, దక్షిణాదిలో కొత్త అధికార కేంద్రం ఆవిర్భవించింది. 14వ శతాబ్దంలో, ముహమ్మద్ బిన్ తుగ్లక్ పరిపాలనలో గవర్నర్లుగా పనిచేసిన ఇద్దరు సోదరులు, హరిహర మరియు బుక్కా, చివరికి ఢిల్లీ అధికారాన్ని తిరస్కరించి, ఒక స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు. అది దక్షిణ భారతదేశంలో ఒక అద్వితీయమైన శక్తిగా మారి, విజయనగర సామ్రాజ్యంగా అభివృద్ధి చెందింది.



2.11. విజయనగర నగర శిథిలాలలో ఒక భాగం (ప్రస్తుత హంపి). పెద్ద భవనం విరూపాక్ష దేవాలయం.

తప్పక తెలుసుకోండి

ప్రసిద్ధ జానపద కథల ప్రకారం, హరిహర మరియు బుక్క హంపి (ప్రస్తుత కర్ణాటకలో) వద్ద ఒక పారిపోతున్న కుందేలు వెనుతిరిగి ఊహించని ధైర్యసాహసాలు ప్రదర్శించి వేటకుక్కల గుంపును వెంబడించే అద్భుత దృశ్యాన్ని చూశారు. వారు ఈ సంఘటనను తమ గురువు విద్యారణ్యుడికి వివరించినప్పుడు, ఆయన దానిని విపత్తులను ఎదుర్కోగల ధీరత్వానికి, ధైర్యానికి చిహ్నంగా అర్థం చేసుకుని, అదే ప్రదేశంలో తమ రాజధానిని స్థాపించమని సలహా ఇచ్చారు.

విజయనగర సామ్రాజ్యానికి ఉత్తరంగా (చిత్రం 2.12 చూడండి) బహమనీ సల్తనత్ ప్రధాన ప్రత్యర్థిగా ఉండేది చివరికి అది ఐదు స్వతంత్ర రాష్ట్రాలుగా విడిపోయింది, వీటిని 'డెక్కన్ సల్తనత్' అంటారు, బీజాపూర్, గోల్కొండ, బీరార్, అహ్మద్‌నగర్, మరియు బీదర్. ఇవి ఒక్కొక్కటి స్వతంత్రత ప్రకటించు కొనిన మాజీ గవర్నర్లు లేదా తరఫ్‌దార్లచేత పాలించబడ్డాయి. విజయనగర పాలకులు మొదటి రెండు సల్తనత్‌లతో పాటు, తూర్పున ఒడిశా గజపతి పాలకులతో కూడా యుద్ధాలు చేశారు.

ఆలోచించండి

మీరు 'గజపతి' వంటి బిరుదుల్లో 'పతి' అనే పదాన్ని గమనించారా? 'పతి' అంటే 'ప్రభు' లేదా 'యజమాని' అని అర్థం, ఇది అధికారాన్ని, ప్రతిష్టను సూచించేందుకు ఆ కాలంలో అనేక రాజవంశాలు సాధారణంగా ఉపయోగించేవారు. విజయనగర రాజులను 'నరపతి', బహమనీ సుల్తానుల్ని 'అశ్వపతి', మరాఠా రాజులను 'ఛత్రపతి' అని పిలిచేవారు. ప్రతి బిరుదు వారి రాజ్యాధికారాన్ని, బలం యొక్క విభిన్న కోణాలను ప్రతిబింబించే బిరుదులు. ఈ మూడు పదాలు అర్థం ఏమిటో మీరు ఊహించగలరా?

AP SCERT

https://aravathiteacher.com





Fig. 2.12. Kingdoms in the Deccan and the Vijayanagara Empire

ARCERT

https://aravathiteacher.com



చిత్రం 2.12 : దక్కన్ రాజ్యాలు మరియు విజయనగర సామ్రాజ్యం.

https://aravalliteacher.com

Krishnadevaraya

In the 16th century, the Vijayanagara Empire reached its peak under its celebrated ruler, Krishnadevaraya, who expanded and secured the empire's dominance over the Deccan. Under his rule, the empire achieved both military power and cultural renaissance. He patronised poets and scholars in Sanskrit, Telugu and Kannada; he himself composed an epic poem in Telugu, *Amuktamalyada*, on the story of the Tamil poet-saint Andal; one section of the work is a *Rajaniti* ('royal policy') where he expounded his ideas of good governance. Krishnadevaraya provided grants to many temples, including Tirupati in Andhra Pradesh and the Vitthala temple in his own capital Vijayanagara, which displayed many grand temples, palaces and other buildings.



Fig. 2.13. The mahmandapa (great hall) of the Vitthala temple; note the grandeur and intricacy of the architecture, in particular the finely sculpted monolithic pillars; when struck, their smaller columns give out different musical notes — hence their name 'musical pillars'!

APSCERT

DON'T MISS OUT

Foreign travellers visited Vijayanagara for trade. Portuguese travellers, in particular, were very well treated, as they came to sell horses and the king did not want them to go and sell those precious horses to enemy kingdoms! One of them, Domingo Paes, left a long and detailed record of his stay in the Vijayanagara capital. An excerpt: "This city... seemed to me as large as Rome, and very beautiful to the sight; there are many groves of trees within it, in the gardens of the houses, and many conduits of water which flow into the midst of it, and in places there are lakes. The people in this city are countless in number. This is the best provided city in the world. The streets and markets are full of laden oxen... you could find in great abundance everything that you wanted."

https://amaravathiteacher.com

కృష్ణదేవరాయలు

16వ శతాబ్దంలో, విజయనగర సామ్రాజ్య. సుప్రసిద్ధ పాలకుడైన కృష్ణదేవరాయ పాలనలో శిఖరాగ్రానికి చేరుకుంది, అతను దక్కన్ పై సామ్రాజ్య ఆధిపత్యాన్ని విస్తరించి స్థిరపరిచాడు. అతని పాలనలో, సామ్రాజ్యం సైనిక శక్తి మరియు సాంస్కృతిక పునరుజ్జీవనం రెండింటినీ సాధించింది. అతను సంస్కృతం, తెలుగు, కన్నడ భాషలలో కవులను, పండితులను పోషించాడు; తమిళ సాధ్వి పండితురాలయిన అయిన ఆండాళ్ కథపై తెలుగులో **ఆముక్తమాల్యద** అనే ఇతిహాస కావ్యాన్ని ఆయన స్వయంగా రచించాడు. ఈ రచనలోని ఒక భాగం రాజనీతి ('రాజ విధానం'), దీనిలో ఆయన తన సుపరిపాలన ఆలోచనలను వివరించాడు. కృష్ణదేవరాయలు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, తన సొంత రాజధాని అయిన విజయనగరంలోని విఠల ఆలయంతో సహా అనేక దేవాలయాలకు విరాళాలు ఇచ్చాడు. ఆయన రాజధాని విజయనగరంలో అనేక గొప్ప దేవాలయాలు, రాజప్రసాదాలు ఇతర భవనాలు నిర్మించబడ్డాయి.



చిత్రం 2.13. విఠల ఆలయం యొక్క మహామండపం (గొప్ప హాలు); వాస్తుశిల్పం యొక్క గొప్పతనం మరియు సంక్లిష్టతను గమనించండి, ప్రత్యేకంగా చక్కగా చెక్కబడిన ఏకశిలా స్తంభాలు వాటి చిన్న స్తంభాలను మీటినపుడు వేర్వేరు సంగీత స్వరాలను ఇస్తాయి. అందుకే వాటికి 'సంగీత స్తంభాలు' అని పేరు వచ్చింది!

APSCERT



తప్పక తెలుసుకోండి



విదేశీ ప్రయాణికులు వ్యాపారం కోసం విజయనగరాన్ని సందర్శించారు. ముఖ్యంగా పోర్చుగీస్ ప్రయాణికులను చాలా బాగా చూసుకునేవారు, ఎందుకంటే వారు గుర్రాలను అమ్మడానికి వచ్చేవారు, రాజు ఆ విలువైన గుర్రాలను శత్రు రాజ్యాలకు అమ్మకుండా ఉండాలని కోరుకునేవాడు. వారిలో ఒకరు, డొమింగో పేస్, విజయనగర రాజధానిలో తన బస గురించి సుదీర్ఘంగా, వివరణాత్మకంగా తెలియజేశాడు. ఒక సారాంశం: "ఈ నగరం నాకు రోమ్ అంత పెద్దదిగా, మరియు చూడటానికి చాలా అందంగా అనిపించింది; దాని లోపల అనేక వనాలు, తోటలు ఉన్నాయి, ఇళ్ల తోటలలో, మరియు దాని మధ్యలోకి ప్రవహించే అనేక నీటి కాలువలు ఉన్నాయి, కొన్ని చోట్ల సరస్సులు ఉన్నాయి... ఈ నగరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమమైన నగరం. వీధులు మరియు మార్కెట్లు ఎద్దులతో నిండి ఉన్నాయి. మీరు కోరుకున్న ప్రతిదాన్ని చాలా సమృద్ధిగా చూడవచ్చు."

https://aravathiteacher.com



Fig. 2.14. A panel from the Vitthala temple

LET'S EXPLORE

In Fig. 2.14, what elements do you observe? What do they tell you about life then? *(Hint: observe the weapons, the animals, the activities.)*

After winning many wars against his neighbours, Krishnadevaraya died of illness in 1529. In 1565, the Deccan Sultanates formed a coalition and defeated the Vijayanagara forces led by Ramaraya, Krishnadevaraya's son-in-law, at the Battle of Talikota. The city was sacked over several months; houses, shops, buildings, palaces and most of its temples were destroyed, and much of its civilian population massacred; it was left in ruins. After this, the empire got fragmented into smaller regions ruled by Nayakas, who were former military governors; the empire came to an end in the mid-17th century.




Fig. 2.15. The battle of Panipat as depicted in a copy of the Baburnama. Note the use of cannons.

The Mughals

While the Delhi Sultanate weakened, Babur, a Turkic- Mongol ruler and military strategist who, having been thrown out of Samarkand (modern-day Uzbekistan), turned his sights to India. A descendant of Timur, Babur defeated Ibrahim Lodi at Panipat in 1526, which will later be called the 'First Battle of Panipat'; it relied heavily on gunpowder, field artillery, and matchlock guns, which had recently been introduced in warfare in India. That defeat put a final end to the Delhi Sultanate and laid the foundation of the **Mughal Empire**, as Babur assumed control of the Delhi throne.

© NCERT

https://karavalitteacher.com



చిత్రం 2.14 విఠల ఆలయం నుండి ఒక శిల్పఫలకం

అన్వేషిద్దాం

"చిత్రం 2.14 లో మీరు ఏయే అంశాలను గమనిస్తున్నారు? అవి అప్పటి జీవన విధానాన్ని గురించి మీకు ఏమి చెబుతున్నాయి? (సూచన: ఆయుధాలు, జంతువులు, కార్యకలాపాలను గమనించండి.)"

కృష్ణదేవరాయలు తన పొరుగువారిపై అనేక యుద్ధాలలో విజయం సాధించిన తరువాత, 1529లో అనారోగ్యంతో మరణించారు. 1565లో దక్కన్ సుల్తానులు ఐక్యమై, అళియ రామరాయలు (కృష్ణదేవరాయ కుమార్తె భర్త) నాయకత్వంలో ఉన్న విజయనగర సేనలను **తళ్ళికోట యుద్ధం**లో ఓడించారు. నగరాన్ని నెలల తరబడి దోచుకున్నారు; ఇళ్లను, దుకాణాలను, భవనాలను, రాజప్రాసాదాలను, చాలా దేవాలయాలను ధ్వంసం చేశారు, అక్కడి ప్రజలను పెద్ద ఎత్తున ఊచకోత కోశారు. నగరం శిథిలావస్థకు చేరింది. ఈ తరువాత, సామ్రాజ్యం చిన్న చిన్న ప్రాంతాలుగా విడిపోయింది, వీటిని నాయకులు (మాజీ సైనిక గవర్నర్లు) పాలించారు. ఈ సామ్రాజ్యం 17వ శతాబ్ద మధ్యలో పూర్తిగా అంతరించిపోయింది.



చిత్రం 2.15: బాబర్‌నామాలోని ఒక ప్రతిలో చూపబడిన పానిపట్ యుద్ధం. ఇందులో తుపాకుల (పెద్ద తుపాకులు) వినియోగాన్ని గమనించండి.

మొఘలులు

ఢిల్లీ సుల్తానులు బలహీనపడుతున్న సమయంలో, సమర్కండ్ (ఇప్పటి ఉజ్బెకిస్తాన్) నుండి బయటకు వెళ్లిపోయిన పరాక్రమవంతుడైన తుర్కి-మంగోలియన్ పాలకుడు మరియు సైనిక వ్యూహవేత్త అయిన బాబర్ భారతదేశంపై తన దృష్టిని సారించాడు. తైమూర్ అనువంశీకుడైన బాబర్, 1526లో పానిపట్ వద్ద ఇబ్రహీంలోడిని ఓడించాడు. దీనిని తరువాత 'మొదటి పానిపట్ యుద్ధం' అని పిలిచారు. ఈ యుద్ధంలో తుపాకి మందు, ఫిరంగి మరియు అగ్గిపెట్టె తుపాకీలు ప్రధాన పాత్ర పోషించాయి, ఇవి అప్పుడే భారతదేశ యుద్ధాల్లో ప్రవేశించాయి. ఆ ఓటమి ఢిల్లీ సల్తనత్‌కు చరమాంకమయింది, బాబర్ ఢిల్లీ సింహాసనంపై నియంత్రణ సాధించి **మొఘల్ సామ్రాజ్యానికి** పునాది వేశాడు.

© NCERT

https://aravathiteacher.com

Babur and India

Babur left a candid autobiography of great historical value, *Baburnama* ('Babur's Memoirs'). In it, he comes out as cultured and intellectually curious, with a keen appreciation for architecture, poetry, animals (birds in particular, many of which he lists in some detail) and flora (fruit trees especially). At the same time, he was a brutal and ruthless conqueror, slaughtering entire popultion of cities enslaving women and children.

Babur was nostalgic about Central Asia and found India to be a 'country of few charms'; at the same time, he acknowledged, "Hindustan is a large country and has masses of gold and silver. Through the rainy season, the air is remarkably fine, not to be surpassed for healthiness and charm.... There are countless artisans and workmen of every sort in Hindustan." Perhaps for the last reasons, especially India's wealth, he decided to stay and build his empire in India rather than return to Central Asia.



THINK ABOUT IT



What strikes you in Babur's impressions of India? Discuss in groups.

After Babur's death in 1530, his son Humayun struggled to hold the empire together. Taking advantage of this, Sher Shah Suri, a powerful Afghan leader, established the Sur Empire over large parts of north India and introduced many lasting reforms; the empire was short-lived, however, as Humayun soon reconquered the lost ground.

Before this happened, Himu (or Hemu), a skilled military commander and chief minister ('wazir') under one of the last Suri rulers, captured Delhi and ruled it briefly under the royal name of Hemchandra Vikramaditya. Although Hemu had won some battles before, Akbar, the grandson of Babar, defeated him in the second battle of Panipatt and reclaimed Delhi per Mugal Emphire.

Akbar

Declared emperor at the age of 13 upon his father Humayun's accidental death, Akbar set out to bring the entire Subcontinent under Mughal control; his reign was a blend of brutality and tolerance, shaped by ambition and strategy. In early conquests, following many of his predecessors' examples, he showed no mercy at the fort Chittor (or Chittorgarh, in Rajasthan). The siege of Chittorgarh

AP SCERT

https://aravathiteacher.com

బాబర్ మరియు భారతదేశం

బాబర్ గొప్ప చారిత్రక విలువ కలిగిన స్వీయ జీవిత చరిత్ర అయిన బాబరు నామా (బాబర్ జీవిత విశేషాలు) రాశాడు. దానిలో అతను సంస్కారవంతుడిగా, మేధోపరమయిన జిజ్ఞాస కలవాడిగా కనిపిస్తాడు. అతనికి వాస్తుశిల్పం, కవిత్వం, జంతువులు (ముఖ్యంగా పక్షులు, వాటిలో చాలా వాటిని వివరంగా పేర్కొన్నాడు), మొక్కల (ముఖ్యంగా పండ్ల చెట్లు) పట్ల గొప్ప అభిరుచి ఉంది. కానీ పట్టణాలలోని పూర్తి జనాభాను సంహరించి, స్త్రీలను, పిల్లలను బానిసలుగా చేసి, క్రూరమైన, నిర్ణయ గల విజేతగా కూడా నిలిచాడు.

బాబర్ మధ్య ఆసియా గురించి మంచి ఆసక్తిని కలిగిఉన్నాడు. మరియు భారతదేశాన్ని 'ఏ విధమైన ఆకర్షణలు లేని దేశంగా భావించాడు.' "హిందూస్తాన్ పెద్ద దేశం, ఇక్కడ బంగారం, వెండి భారీ మొత్తంలో ఉన్నాయి. వర్షాకాలంలో, గాలి అద్భుతంగా ఉంటుంది, ఆరోగ్యం మరియు ఆకర్షణలో దీనిని మించినది లేదు. హిందూస్తాన్‌లో చాలా మంది కళాకారులు మరియు కార్మికులు ఉన్నారు." బహుశా చివరి కారణాల వల్ల ముఖ్యంగా భారతదేశం యొక్క సంపద కోసం, అతను మధ్య ఆసియాకు తిరిగి వెళ్ళకుండా, భారతదేశంలోనే తన సామ్రాజ్యాన్ని నిర్మించడానికి నిర్ణయించుకున్నాడు.



ఆలోచించండి



బాబర్ భారతదేశం గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలలో మీకు ఏమి ఆకట్టుకుంది? గ్రూపులలో చర్చించండి.

బాబర్ మరణం (1530) తర్వాత, అతని కుమారుడు హుమాయూన్ సామ్రాజ్యాన్ని కాపాడుకోవడంలో చాలా కష్టపడాడు. దీనిని అవకాశంగా చేసుకుని, పరాక్రమవంతుడయిన ఆఫ్ఘన్ నాయకుడు షేర్ షా సూరి ఉత్తర భారతదేశంలో విస్తృత ప్రాంతాల్లో సూర్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు, అనేక శాశ్వత సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అయితే ఈ సామ్రాజ్యం ఎక్కువ కాలం నిలబడలేదు, ఎందుకంటే హుమాయూన్ వేగంగానే తాను కోల్పోయిన భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు.

ఈ సంఘటనకు ముందు, హిము (లేదా హేము) అనే, ఒక నైపుణ్యత కలిగిన సైనిక అధికారి, చివరి సూరీ పాలకుల్లో ఒకరికి ప్రధాన మంత్రి ('వజీర్')గా పనిచేశారు. ఆయన ఢిల్లీని ఆక్రమించి, హేమచంద్ర విక్రమాదిత్య అనే వంశనామంతో కొంతకాలం పాలించారు. కొన్ని సైనిక విజయాలు సాధించినప్పటికీ, బాబర్ మనవడు అక్బర్‌తో జరిగిన రెండో పానిపట్ యుద్ధంలో అక్బర్ తన ప్రత్యర్థి అయిన హేమూని ఓడించి, ఢిల్లీని తిరిగి స్వాధీనం చేసుకుని, మొఘల్ సామ్రాజ్యానికి అందించాడు.

అక్బర్

తన తండ్రి హుమాయూన్ యొక్క ఆకస్మిక మరణం తరువాత 13 సంవత్సరాల వయసులో చక్రవర్తిగా ప్రకటించబడిన అక్బర్, సమస్త ఉపఖండాన్ని మొఘల్ నియంత్రణలో తీసుకురావాలని సంకల్పించాడు; అతని పాలన ఆరాటం, వ్యూహంలతో రూపొందించబడిన క్రూరత్వం, సహనంల మిశ్రమంగా సాగింది. అతని విజయ పరంపర ఆరంభంలో అతని పూర్వీకులను ఉదాహరణలుగా తీసుకొని, చిత్తోర్‌కోటను (రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్) కనికరించలేదు, చిత్తోర్‌గఢ్ ముట్టడి సమయంలో, రాజపుత్ర సైనికులు ముఘల్ దళాలకు దీర్ఘకాలం పాటు దృఢమైన ప్రతిఘటన చూపించారు. ఈ యుద్ధం అనేక నెలలు కొనసాగి,

AP SCERT

https://aravathiteacher.com

lasted for several months during which the Rajput soldiers offers strong resistance. Many soldiers died fighting bravely, and accounts mention that some women performer Johar. Some contemporary resources describe that a large number of people were killed after the fall of the fort and enslaved women and children. However, the exact numbers vary depending on the sources and these events by him reflect the harsh nature of l

What is jauhar?

There are historical examples of Rajput women jumping into mass fires to avoid being captured and enslaved; this *jauhar* was considered a heroic act of final resistance and a means of preserving one's honour.




Fig. 2.16. The Mughals and the rise of regional powers at different periods


Akbar followed his predecessors in this thought of his: "A monarch should be ever intent on conquest, otherwise his enemies rise in arms against him." As his empire grew *(Fig. 2.16)*, he increasingly used political strategies to stabilise it; he entered into marriage alliances with princesses of neighbouring kingdoms, welcomed Rajput and regional leaders into his court, abolished the *jizya*, and promoted the doctrine of *sulh-ikul* literally, 'peace with all' or tolerance of all faiths. Through interfaith dialogues, appointment of Hindu officials in high positions and other bold reforms, Akbar expanded and stabilised his empire, even gaining the support of many Rajput rulers.

https://aravalliteacher.com

కోట చివరకు స్వాధీనం అయ్యే సమయానికి, అనేక మంది రాజపుత్ర యోధులు ధైర్యంగా పోరాడుతూ మరణించినట్లు చెప్పబడుతుంది. అలాగే, కొన్ని కథనాల ప్రకారం కొందరు మహిళలు యుద్ధంలోని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో 'జౌహర్' ఆచరించినట్లు పేర్కొనబడింది. కొంతమంది సమకాలీన లిఖిత ఆధారాలను బట్టి కోట పతనానంతరం పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించినట్లు తెలుస్తోంది (అయితే ఖచ్చితమైన సంఖ్యలు వనరులనుబట్టి మారుతూ ఉంటాయి). ఈ సంఘటనలు ఆ కాలంలో యుద్ధం ఎంత తీవ్రంగా మరియు కఠినంగా ఉండేదో, ముఖ్యంగా దీర్ఘకాల ముట్టడులు ఎంత భారీ ప్రాణనష్టానికి మరియు సామాజిక ప్రభావాలకు దారితీసేవో తెలియజేస్తాయి.

జౌహర్ అంటే ఏమిటి?

చరిత్రలో రాజపుత్ మహిళలు బానిసత్వం నుంచి తప్పించు కోవడానికి, తమ గౌరవాన్ని కాపాడు కోవడానికి పెద్ద ఎత్తున అగ్నిలోకి దూకి ఆత్మాహుతి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి; దీనిని జౌహర్ అంటారు. ఇది తుది ప్రతిఘటనగా, గౌరవాన్ని కాపాడుకునే వీరోచిత చర్యగా పరిగణించబడింది.



చిత్రం 2.16. మొఘలులు మరియు వివిధ కాలాల్లో ప్రాంతీయ శక్తుల పెరుగుదల

అక్బర్ తన పూర్వీకుల ఆలోచనలను అనుసరించాడు: "ఒక రాజు ఎప్పుడూ విజయం కోసం ప్రయత్నించాలి, లేకపోతే అతని శత్రువులు ఆయన్ని ఎదిరిస్తారు." అతని సామ్రాజ్యం విస్తరించేకొద్దీ, (చిత్రం 2.16) దాన్ని స్థిరపర్చడానికి రాజకీయ వ్యూహాలను ఎక్కువగా ఉపయోగించాడు; పొరుగున ఉన్న రాజ్యాల యువరాణులతో వివాహ సంబంధాలు ఏర్పరచుకున్నాడు, రాజపుత్, ప్రాంతీయ నాయకులను తన కొలువు లోకి ఆహ్వానించాడు, జిజియా పన్నును రద్దు చేశాడు, **సుల్హ్-ఇ-కుల్** అనే సిద్ధాంతాన్ని ప్రోత్సహించాడు. దీని అర్థం 'అందరితో శాంతి' లేదా అన్ని మతాల పట్ల సహనం. మతాల మధ్య చర్చలు జరపడం, అమలు చేశాడు. ఉన్నత పదవుల్లో హిందూ అధికారులను నియమించడం, ఇతర సాహసోపేతమైన సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా, అక్బర్ తన సామ్రాజ్యాన్ని విస్తరించి స్థిరపరిచాడు, అనేక మంది రాజపుత్ర పాలకుల మద్దతును కూడా పొందాడు.

APSCERT

https://aravathiteacher.com



His long reign lasted almost 50 years (1556 to his death in 1605); while its middle period was relatively peaceful, the final 15 years involved fresh military campaigns in Kashmir, Sindh, the Deccan, and Afghanistan.

Fig. 2.17. Painting showing Akbar in his court receiving scholars, including two Jesuits (dressed in black).

THINK ABOUT IT

Why do you think Akbar employed different strategies to expand his empire, while the earlier rulers of Delhi relied mostly on military might?

LET'S EXPLORE

Compare the maps in Figs. 2.3, 2.12 and 2.16. What differences do you notice? What is the 'reshaping' that has occurred?



Fig. 2.18. The five-storied 'Panch Mahal' at Fatehpur Sikri, a city built by Akbar near present-day Agra

Despite being illiterate, Akbar became keen to explore Persian and Indian texts, and showed great interest in classical Indian thought and often invited scholars to his court (Fig. 2.17). He established a 'house of translation' at **Fatehpur Sikri** where he had major Sanskrit texts translated into Persian, including the Mahbhrata (*Razmnama* in Persian, or the 'Book of War'), the RmyaGa (with 176 beautiful miniature paintings), the *Bhagavad Git*, and the *Pañchatantra*.

Akbar's son Jahangir shared with his father a love for art and architecture and tried to expand the empire into the Deccan. His son Shah Jahan fought several rebellions and is best remembered as the builder of the Taj Mahal at Agra.

AP SCERT

https://aravathiteacher.com



అతని పరిపాలన దాదాపు 50 సంవత్సరాలు (1556 నుండి 1605లో అతని మరణం వరకు) సాగింది. మధ్య కాలం సాపేక్షంగా ప్రశాంతంగా ఉన్నప్పటికీ, చివరి 15 సంవత్సరాలలో కాశ్మీర్, సింధు, దక్కన్ మరియు ఆఫ్ఘనిస్తాన్‌లలో కొత్త సైనిక స్థావరాలు ఏర్పడ్డాయి.

చిత్రం 2.17. అక్బర్ తన ఆస్థానంలో ఇద్దరు జెస్యూట్‌లు (క్రైస్తవ మత గురువులు) సహా పండితులను స్వీకరిస్తున్నట్లు చూపించే చిత్రం.

ఆలోచించండి

ఢిల్లీని పాలించిన పూర్వ పాలకులు ఎక్కువగా సైనిక శక్తిపై ఆధారపడగా, అక్బర్ తన సామ్రాజ్యాన్ని విస్తరించడానికి ఎందుకు విభిన్న వ్యూహాలను ఉపయోగించాడని మీరు అనుకుంటున్నారు?

అన్వేషిద్దాం

2.3, 2.12 మరియు 2.16 లోని చిత్రాలను పోల్చండి. మీరు ఏ తేడాలను గమనించారు? జరిగిన 'పునర్నిర్మాణం' ఏమిటి?



చిత్రం 2.18. ఫతేపూర్ సిక్రీ వద్ద ఐదు అంతస్తుల 'పంచ్ మహల్', ప్రస్తుత ఆగ్రా సమీపంలో అక్బర్ నిర్మించిన నగరం.

అక్బర్ నిరక్షరాస్యుడైనప్పటికీ, పర్షియన్, భారతీయ గ్రంథాలను అన్వేషించడానికి ప్రోత్సహించాడు, భారతీయ శాస్త్ర విధానాలపై గొప్ప ఆసక్తిని కనబర్చి, తరచుగా పండితులను తన ఆస్థానానికి ఆహ్వానించాడు (చిత్రం 2.17). అతను ఫతేపూర్ సిక్రీలో ఒక 'అనువాద గృహం'ను స్థాపించాడు, ఇక్కడ అతను ప్రధాన సంస్కృత గ్రంథాలను పర్షియన్‌కు అనువదించాడు, వీటిలో మహాభారతం (పర్షియన్‌లో రజ్మ్ నామ లేదా 'యుద్ధ గ్రంథం'), రామాయణం (176 అందమైన చిత్ర కల్పనలతో), భగవద్గీత, మరియు పంచతంత్రం ఉన్నాయి. అక్బర్ కుమారుడు జహాంగీర్ తన తండ్రి వలెనే కళలు, శిల్పకళలపై ఆసక్తి చూపించాడు. సామ్రాజ్యాన్ని డెక్కన్ వైపు విస్తరించేందుకు ప్రయత్నించాడు. అతని కుమారుడు షాజహాన్ అనేక తిరుగుబాట్లను ఎదుర్కొన్నాడు. ఆగ్రాలోని తాజ్ మహల్ నిర్మాతగా స్మరించుకోదగిన వాడయ్యాడు.

AP SCERT

https://aravathiteacher.com



The Taj Mahal is even today recognized as one of the great architectural marvels of the world. This period formed the peak of an immense flowering of art and architecture, which included the building of Humayun's tomb in Delhi and the Red Forts in Delhi and Agra. Other classical arts and music of India also flourished during this period, as also remarkable works of calligraphy and miniature painting.

Fig. 2.19. A miniature painting illustrating the Persian translation of the Ramayana and depicting the well-known episode of Rama chasing the golden deer.

Aurangzeb

We mentioned earlier the frequent violent successions during the Sultanate period; this was repeated during the succession of Shah Jahan, who fell ill in 1657. He wished the throne to go to Dara Shikoh, his eldest son, but Dara's younger brother Aurangzeb defeated him in a series of battles and eventually executed him. Aurangzeb also removed his two other brothers. To prevent further challenge to his rule, Aurangzeb imprisoned his father Shah Jahan in the Agra Fort, where he remained until his death. Aurangzeb crowned himself emperor in 1658 and named himself 'Alamgir' or 'conqueror of the world'; he ruled for almost 49 years.



THINK ABOUT IT



We saw above that Delhi sultans' average reign lasted about nine years. This figure becomes 27 years in the case of Mughal emperors up to Aurangzeb; and 16 years if we consider all Mughal rulers, up to the end of the empire in the 19th century. What do you make of these numbers of years of reign?

Aurangzeb, skilled in military matters, conducted manycampaigns, conquering parts of the South in particular. Under his reign the Mughal empire

https://aravathiteacher.com



తాజ్ మహల్ ఈ రోజుకూడా ప్రపంచంలోని గొప్ప శిల్పకళా అద్భుతాలలో ఒకటిగా గుర్తించబడుతోంది. ఈ కాలం భారతీయ కళలు, శిల్పకళలు విస్తృతంగా వికసించి శిఖర స్థాయిని చేరుకున్నాయి. ఇందులో ఢిల్లీలోని హుమాయూన్ సమాధి, ఢిల్లీ మరియు ఆగ్రాలో ఎర్ర కోటలు నిర్మాణం ఉన్నాయి. భారతదేశ సాంప్రదాయిక కళలు, సంగీతం కూడా ఈ కాలంలో అభివృద్ధి చెందాయి, అలాగే శిల్పకళా నైపుణ్యాలు, సూక్ష్మ చిత్రలేఖనం అద్భుతంగా అభివృద్ధి చెందాయి.

చిత్రం 2.19. రామాయణం యొక్క పర్షియన్ అనువాదాన్ని వివరించే ఒక చిన్న చిత్రం మరియు రాముడు బంగారు జింకను వెంబడించే ప్రసిద్ధ ఘట్టాన్ని వర్ణిస్తుంది.

ఔరంగజేబు

సుల్తానుల కాలంలో తరచుగా జరిగే హింసాత్మక వారసత్వాల గురించి మనం ఇంతకు ముందే చెప్పుకున్నాము 1657లో అనారోగ్యానికి గురైన షాజహాన్ వారసత్వ సమయంలో కూడా ఇది పునరావృతమైంది. అతను సింహాసనాన్ని తన పెద్ద కుమారుడు దారా షికోకు ఇవ్వాలని కోరుకున్నాడు, కానీ దారా తమ్ముడు ఔరంగజేబు వరుస యుద్ధాలలో అతన్ని ఓడించి చివరికి అతడిని ఉరి తీశాడు. ఔరంగజేబు తన మరో ఇద్దరు సోదరుల అడ్డును కూడా తొలగించుకున్నాడు. తన పాలనకు ఎదిరించకుండా ఉండటానికి, ఔరంగజేబు తన తండ్రి షాజహాన్‌ను ఆగ్రా కోటలో బంధించాడు. అక్కడే అతను మరణించే వరకు ఉన్నాడు. ఔరంగజేబు 1658లో తనను తాను చక్రవర్తిగా పట్టాభిషేకం చేసుకున్నాడు, తనను తాను 'ఆలంగీర్' (ప్రపంచ విజేత)గా ప్రకటించుకున్నాడు అతను దాదాపు 49 సంవత్సరాలు పరిపాలించాడు.

ఆలోచించండి

పైన మనం చూసినట్లుగా ఢిల్లీ సుల్తానుల సగటు పాలన దాదాపు తొమ్మిది సంవత్సరాలు కొనసాగింది. ఔరంగజేబు వరకు మొఘల్ చక్రవర్తుల విషయంలో ఈ సంఖ్య 27 సంవత్సరాలు అవుతుంది మరియు 19వ శతాబ్దంలో సామ్రాజ్యం ముగింపు వరకు మొఘల్ పాలకులందరినీ పరిగణనలోకి తీసుకుంటే 16 సంవత్సరాలు అవుతుంది. ఈ పాలనా సంవత్సరాల సంఖ్య గురించి మీరు ఏమనుకుంటున్నారు?

సైనిక వ్యవహారాలలో నైపుణ్యం కలిగిన ఔరంగజేబు అనేక పోరాటాలు చేసి, ముఖ్యంగా దక్షిణాది ప్రాంతాలను జయించాడు. అతని పాలనలో మొఘల్ సామ్రాజ్యం అత్యధికంగా విస్తరించబడింది.

AP SCERT

https://aravathiteacher.com

Aurangzeb had to spend the last 25 years of his life fighting wars, particularly in the Deccan. As a result, he was unable to build a strong administrative system. Maintaining large armies for these campaigns, along with tax exemptions granted to muslims and the bribes given during the capture of forts, depleted the empire's treasury and placed a great strain on the administration. Frequent conflicts with the Marathas under Shivaji and his successors further weakened imperial strength. Indeed, these factors are often considered among the key reasons for the rapid decline of Mughal power after Aurangzeb's death in 1707.



Fig. 2.20. Aurangzeb in court, holding a hawk, with one of his sons standing in front of him (17th-century painting).

Aurangzeb, who belonged to Islam's Sunni sect, was deeply religious; he led an austere life, and, unlike Akbar, observed all religious rituals and occasions. He gradually banned practices he regarded as un-Islamic, such as music and dance in his court, and reimposed the ***jizya*** **tax** on non-Muslims as well as a **pilgrimage tax** on Hindus travelling to their sacred places (both of which had been abolished by Akbar). Religious intolerance, narrow mindedness, impulsiveness were his main flaws. Some scholars argue that Aurangzeb's motives were primarily political, that is, to establish and strengthen his empire's dominance; they also give examples of grants and assurances of protection he gave to some temples. While accroding to few, politics did play a part in his decisions, Aurangzeb in his own farmans (or firmans, i.e., edicts) ordered to demolish schools and temples of infedels. Temples at banares, (present day Varanasi), Mathura, Somanath as well as Jain temples, Sikh Gurudwaras were destroyed. He persecuted Muslims of other sects.

https://aravathiteacher.com

ఔరంగజేబ్ తన జీవితంలోని చివరి 25 సంవత్సరాలను యుద్ధాల మధ్య గడపాల్సి వచ్చింది. ముఖ్యంగా డెక్కన్ ప్రాంతంలో వరుస యుద్ధాల వల్ల, ఆయన పటిష్టమైన పాలనా వ్యవస్థను నిర్మించలేకపోయాడు. ఆ యుద్ధాల కోసం పెద్ద సైన్యాలను నిర్వహించడం, ముస్లింలకు ఇచ్చిన పన్ను మినహాయింపులు, కోటలను ఆక్రమించే క్రమంలో ఇచ్చిన లంచాలు, ఇవన్నీ కలిసి సామ్రాజ్య ఖజానాను ఖాళీ చేసి, పాలనపై తీవ్రమైన ఒత్తిడిని కలిగించాయి. శివాజీ అతని వారసుల నేతృత్వంలోని మరాఠాలతో తరచుగా జరిగిన ఘర్షణలు సామ్రాజ్య శక్తిని మరింత దెబ్బతీశాయి. ఈ కారణాలన్నీ కలిసి, 1707లో ఔరంగజేబు మరణానంతరం మొఘల్ సామ్రాజ్యం వేగంగా క్షీణించడానికి ప్రధాన కారణాలుగా పరిగణించబడుతున్నాయి.



చిత్రం 2.20. రాజ దర్బారులో ఔరంగజేబు, గద్దను పట్టుకుని, అతని కుమారులలో ఒకరు అతని ముందు నిలబడి ఉన్నారు. (17వ శతాబ్దపు చిత్రలేఖనం).

ఇస్లాం సున్నీ శాఖకు చెందిన ఔరంగజేబు గాఢ మత విశ్వాసాలు గలవాడు. అతను కఠినమైన జీవితాన్ని గడిపాడు మరియు అక్బర్‌లా కాకుండా, అన్ని మతపరమైన ఆచారాలు మరియు వేడుకలను పాటించాడు. అతను తన ఆస్థానంలో ఇస్లాంకు విరుద్ధమైనవిగా భావించే సంగీతం మరియు నృత్యం వంటి ఆడంబరాలను క్రమంగా నిషేధించాడు, ముస్లిమేతరులపై జిజియా పన్నును అలాగే వారి పవిత్ర స్థలాలకు ప్రయాణించే హిందువులపై తీర్థయాత్ర పన్నును తిరిగి విధించాడు. (ఈ రెండింటినీ గతంలో అక్బర్ రద్దు చేశాడు). పరమత ద్వేషం, సంకుచితత్వం, తొందరపాటు ఇతని ప్రధాన దుర్గుణాలు. ఔరంగజేబు ఉద్దేశాలు ప్రధానంగా రాజకీయపరమైనవని, అంటే తన సామ్రాజ్య ఆధిపత్యాన్ని స్థాపించడం మరియు బలోపేతం చేయడం అని కొందరు పండితులు వాదిస్తున్నారు కొన్ని దేవాలయాలకు అతను ఇచ్చిన విరాళాలు మరియు రక్షణ హామీలను కూడా వారు ఉదాహరిస్తారు. రాజకీయాలు అతని నిర్ణయాలలో పాత్ర పోషించినప్పటికీ, ఔరంగజేబు సొంత ఫర్మాన్లలో (శాసనాలు)అవిశ్వాసుల పాఠశాలలు, మందిరాలను నేలమట్టం చేయవలసిందిగా కోరాడు. బనారస్ (నేటి కాశి), మథుర, సోమనాథ్‌తో పాటు జైన మందిరాలు, సిఖ్ గురుద్వారాలను పడగొట్టించాడు. ముస్లిమ్‌లలోని ఇతర శాఖల వారిని కూడా హింసించాడు.

https://aravathiteacher.com

LET'S EXPLORE

In his last letters to two of his sons, Aurangzeb wrote, "I came alone and am going away alone. I know not who I am and what I have been doing. ... I have not done well for the country and the people, and of the future there is no hope. I was helpless [in life] and I am departing helpless." What do these words tell us about Aurangzeb? How do you feel about them?

THINK ABOUT IT

Some of the invaders and rulers mentioned above committed terrible deeds and atrocities. We must keep in mind that this is about people in the past, not people of today. We need to know the facts of the past, and the victims of these atrocities deserve our respect and remembrance. But it is important to keep in mind that we, today, bear no responsibility for actions of individuals hundreds of years ago.

Resistance to the Mughals

Let us survey some of the major rebellions that ended up eroding the Mughal power (keeping the special case of the Marathas for the next chapter). Over the centuries, many peasant communities rebelled against harsh exploitation. One such case, in the 17th century, involves the Jat peasantry (in present-day western Uttar Pradesh, Haryana and eastern Rajasthan), who managed to kill an oppressive officer of the Mughal administration. In a subsequent battle, 20,000 men confronted the Mughal army and fought valiantly, but their Jat leader was killed and the rebellion suppressed. Many tribal groups the Bhils, the Gonds, the Santhals, the Kochs, for instance also fought back against attempts to annex their territory or impose taxes on them. While some of these groups were subdued or gradually integrated into the Delhi Sultanate or the Mughal Empire, others especially those inhabiting forested, hilly, or remote regions managed to maintain some degree of independence.

Rani Durgavati is remembered as a valiant queen of the Garha kingdom (one of the Gond kingdoms in central India). From all accounts, she ruled wisely and made her kingdom prosperous. She kept an army of 20,000 soldiers and 1,000 elephants, with which she repelled several attempted invasions. When a general sent by Akbar attacked her kingdom in 1564, despite being outnumbered and outmatched in weaponry, she led her troops and fought bravely. Wounded, she took her own life on the battlefield to avoid capture. She was only 40. Her sacrifice became a symbol of regional pride and resistance, and she is still revered as a heroic figure in Indian history.



Fig. 2.21. An artist's impression of Rani Durgavati.

APSCERT

https://aravalliteacher.com

అన్వేషిద్దాం

ఔరంగజేబు తన ఇద్దరు కుమారులకు రాసిన చివరి లేఖలలో, "నేను ఒంటరిగా వచ్చాను మరియు ఒంటరిగా వెళ్తున్నాను. నేను ఎవరినో నేను ఏమి చేస్తున్నానో నాకు తెలియదు. "నేను దేశానికి మరియు ప్రజలకు మంచి చేయలేదు మరియు భవిష్యత్తు గురించి ఎటువంటి ఆశ లేదు. నేను జీవితంలో నిస్సహాయుడను, నేను నిస్సహాయంగానే వెళ్లిపోతున్నాను" అని రాశాడు. ఈ మాటలు ఔరంగజేబు గురించి మనకు ఏమి చెబుతున్నాయి? వాటి గురించి మీరు ఎలా భావిస్తున్నారు?

ఆలోచించండి

పైన పేర్కొన్న కొంతమంది అక్రమణదారులు మరియు పాలకులు అనేక భయంకరమైన చర్యలు మరియు ఆకృత్యాలకు పాల్పడ్డారు. ఇది గతంలో ఉన్న వ్యక్తుల గురించి, నేటి వ్యక్తుల గురించి కాదు అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. మనం గతంలోని వాస్తవాలను తెలుసుకోవాలి. ఆకృత్యాలకు ఒకరైన బాధితులు మన గౌరవానికి స్మరణకు అర్హులు అయితే వందల ఏళ్ళ క్రితం వ్యక్తులు చేసిన పనులకు నేటి మనకు ఎటువంటి బాధ్యత లేదని మనం గుర్తుంచుకోవడం ముఖ్యం.

మొఘలులపై తిరుగుబాటు

మొఘల్ అధికారాన్ని క్షీణింపజేసిన కొన్ని ప్రధాన తిరుగుబాట్లను (తరువాత అధ్యాయాలలో మరాఠాల గురించి ప్రత్యేకంగా చర్చిద్దాం)పరిశీలిద్దాం. శతాబ్దాలుగా, అనేక రైతు సంఘాలు కఠినమైన దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాయి. అలాంటి ఒక సందర్భంలో, 17వ శతాబ్దంలో, జాట్ రైతులు (ప్రస్తుత పశ్చిమ ఉత్తరప్రదేశ్, హర్యానా మరియు తూర్పు రాజస్థాన్‌లో) మొఘల్ పరిపాలనలోని ఒక అణచివేత అధికారిని చంపగలిగారు. తరువాతి యుద్ధంలో, 20,000 మంది పురుషులు మొఘల్ సైన్యాన్ని ఎదుర్కొని ధైర్యంగా పోరాడారు, కానీ వారి జాట్ నాయకుడిని చంపివేశారు, తిరుగుబాటు అణచివేయబడింది. అనేక గిరిజన సమూహాలు ఉదాహరణకు భిల్స్, గోండ్స్, సంతాల్స్, కోల్‌లు వారి భూభాగాన్ని స్వాధీనం చేసుకున్న లేదా వారిపై పన్నులు విధించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడారు. వీటిలో కొన్ని గుంపులు అణిచివేయబడ్డాయి లేదా దూర ఢిల్లీ సల్తనత్/మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయాయి. అయితే అడవులు, కొండలు లేదా దూర ప్రాంతాల్లో నివసించే కొందరు కొంతమేర స్వతంత్రతను కొనసాగించగలిగారు.

రాణి దుర్గావతిని మధ్య భారతదేశంలోని గోండు రాజ్యాలలో ఒకటి అయిన గర్హా రాజ్యానికి చెందిన ధైర్యవంతురాలైన ఒక రాణిగా స్మరించుకుంటారు. ఆమె అన్ని కథనాల ప్రకారం విజ్ఞతతో తన రాజ్యాన్ని పరిపాలించింది, సుసంపన్నం చేసింది. ఆమె తన వద్ద ఉన్న 20,000 మంది సైనికులు, 1,000 ఏనుగుల సైన్యంతో అనేక దండయాత్రలను తిప్పికొట్టేది. 1564లో అక్బర్ పంపిన సేనాధిపతి ఆమె రాజ్యంపై దాడి చేసినప్పుడు, ఆమె సైన్యం సంఖ్యాపరంగాను, ఆయుధ పరంగా చాలా తక్కువ అయినప్పటికీ, తన దళాలను నడిపించి ధైర్యంగా పోరాడింది. గాయపడి, పట్టుబడకుండా ఉండటానికి యుద్ధభూమిలో తన ప్రాణాలను తీసుకుంది. ఆమె వయస్సు కేవలం 40 సంవత్సరాలు. ఆమె స్థానికుల ఆత్మీయాభిమానానికి, ప్రతిఘటనకు చిహ్నంగా మారింది. ఆమె ఇప్పటికీ భారతీయ చరిత్రలో వీరోచిత వ్యక్తిగా గౌరవించబడుతోంది.



చిత్రం 2.21. రాణి దుర్గావతిపై ఒక కళాకారుడి భావన

AP SCERT

https://aravathiteacher.com

Surge of the Rajputs

Because of their location in northwest India and the proud traditions they inherited from earlier dynasties (such as the Pratiharas, who had resisted the Arab invasions of Sindh a few centuries earlier), the Rajputs were often battling the invading forces from beyond the Subcontinent. They had rebuilt their kingdoms after the Khiljis' conquest, two major clans emerged in this process, in the Mewar and Marwar regions. Inspirational stories of their heroic deeds are still told today, in particular through popular ballads. Among the valorous rulers those clans produced, we met **Rana Kumbha** earlier. **Rana Sanga** (early 16th century) unified several Rajput clans, won many battles against sultans, ultimately meeting defeat against Babur at the Battle of Khanwa.



Fig. 2.22. An artist's impression of the Battle of Haldighati (from Udaipur palace)

Although he inherited a wounded kingdom from his predecessors, Mewar's ruler **Maharana Pratap** refused to accept Mughal suzerainty and became the face of Rajput resistance. A confrontation took place at the Haldighati pass in the Aravallis in 1576 (Fig. 2.22), and although the Mughal army had the upper hand, Maharana Pratap escaped and pursued for years guerrilla warfare against the Mughals from the Aravalli hills, living in harsh conditions but firm on his independence. It is noteworthy that Maharana Pratap received strong support from the Bhils, who not only joined his troops as archers but also contributed their knowledge of the terrain; their service (on other occasions too) earned them



Fig. 2.23. The Mewar emblem, with a Bhil warrior on the left

https://aravalliteacher.com

రాజపుత్రుల తిరుగుబాటు

వాయువ్య భారతదేశంలో నివాసులు ఆగుట వలన, ఘనమైన గత చరిత్ర కలిగిన రాజవంశీయుల వారసులు అగుట వలన (కొన్ని శతాబ్దాల క్రితం సింధ్ పై అరబ్ దండయాత్రలను ప్రతిఘటించిన ప్రతిహారులు వంటివి) రాజపుత్రులు తరచుగా ఉపఖండం వెలుపల నుండి వచ్చిన ఆక్రమణదారులతో యుద్ధాలు చేశారు. ఖిల్జీల ఆక్రమణ తర్వాత వారు తమ రాజ్యాలను పునర్నిర్మించుకున్నారు, ఈ పరిణామక్రమంలో మేవార్, మార్వార్ ప్రాంతాలలో రెండు ప్రధాన వంశాలు వెలుగులోకి వచ్చాయి. వారి వీరోచిత కార్యాల గురించి స్ఫూర్తిదాయకమైన కథలు నేటికీ చెప్పబడుతున్నాయి, ముఖ్యంగా ప్రసిద్ధ జానపద గేయాల ద్వారా. ఆ వంశజులైన పరాక్రమ పాలకులలో, మనం ముందుగా **రాణా కుంభ** గురించి తెలుసుకున్నాము. **రాణా సంగ** (16వ శతాబ్దం ప్రారంభంలో)అనేక రాజపుత్ర వంశాలను ఏకం చేశాడు, సుల్తాన్లపై చేసిన అనేక యుద్ధాలలో గెలిచాడు, చివరికి ఖాన్వా యుద్ధంలో బాబర్‌పై ఓటమిని చవిచూశాడు.



చిత్రం 2.22. హల్దీఘాటి యుద్ధం.. ఒక కళాకారుడి యొక్క కళాత్మక చిత్రణ (ఉదయ్‌పూర్ రాజభవనం)

తనకు వారసత్వంగా లభించిన శిధిలావస్థకు చేరిన మేవారు రాజ్యానికి రాజైన **మహారాణా ప్రతాప్** మొఘల్ ఆధిపత్యాన్ని అంగీకరించడానికి నిరాకరించాడు, రాజపుత్రుల తిరుగుబాటుకు నేతృత్వం వహించాడు. 1576లో ఆరావళిలోని హల్దిఘాటి కనుమ వద్ద జరిగిన యుద్ధంలో (చిత్రం 2.22), మొఘల్ సైన్యం పైచేయి సాధించినప్పటికీ, మహారాణా ప్రతాప్ తప్పించుకుని, ఆరావళి కొండల నుండి మొఘలులపై సంవత్సరాల తరబడి గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించాడు, కఠినమైన పరిస్థితులలో జీవిస్తూ తన స్వాతంత్ర్యంపై దృఢంగా ఉన్నాడు. మహారాణా ప్రతాప్ భిల్లుల నుండి బలమైన మద్దతు పొందాడని గమనించవచ్చు, వారు రాజు దళాలలో విలుకారులుగా చేరడమే కాకుండా భూభాగం గురించి జ్ఞానాన్ని కూడా వారికి అందించారు. వారిసేవ (ఇతర సందర్భాలలో కూడా) ద్వారా మేవార్ సైనిక సంప్రదాయంలో



చిత్రం 2.23. మేవార్ చిహ్నం, ఎడమ వైపున భిల్ యోధుడు

https://aravalliteacher.com

Guerrilla warfare: A style of fighting where small groups with knowledge of the terrain carry out surprise attacks and ambushes to defeat bigger armies.

a respected place in Mewar's military tradition, as the Mewar emblem shows (Fig. 2.22).While some Rajput states eventually allied with the Mughals through diplomacy and marriage alliances some, especially Mewar, did not accept Mughal dominance. During Aurangzeb's reign, several Rajput nobles rebelled, including Durga Das Rathore of Marwar, who fought to protect the independence of Jodhpur. Mughal authority thus remained limited in Rajasthan.

The Ahoms

In the 13th century, the Ahom ethnic group migrated from present-day Myanmar to the Brahmaputra Valley and formed the Ahom kingdom there.

During both the Sultanate and the Mughal periods, the Ahom rulers offered stiff resistance to attempts at expansion into the Northeast. Their unique *paik* system called on every able-bodied man to provide service to the state through labour or military duty in exchange for land rights. This allowed the rulers to create public infrastructure and maintain a large standing force without a permanent army. Over time, the Ahoms assimilated the local culture, promoted agriculture, encouraged diverse faiths, and contributed to the rich traditions of Assam.

LET'S EXPLORE

Discuss in class how the *paik* system affected the daily lives of the people in the Ahom kingdom, both in terms of challenges and benefits, and helped the king manage both the army and the economy.

In the 17th century, when Aurangzeb sent Mughal forces, briefly capturing the Ahom capital Garhgaon, the Ahoms used their knowledge of the terrain dense forests, hills and rivers and persistent guerrilla tactics to repulse the attack, although the latter had more men and a larger fleet of river boats. Notably, in the Battle of Saraighat (1671), fought on the Brahmaputra River near present-day Guwahati, the Ahom military commander Lachit Borphukan and his 10,000 men defeated a Mughal force of 30,000 soldiers. Ultimately, the Ahom were able to preserve their independence.

DON'T MISS OUT

Ram Singh, the general of the Mughal army, praised the Ahom warriors in these terms: "Every Assamese soldier is expert in rowing boats, in shooting arrows, in digging trenches, and in wielding guns and cannons. I have not seen such specimens of versatility in any other part of India."

AP SCERT

https://aravathiteacher.com

గెరిల్లా యుద్ధం: స్థానిక ప్రాంతాలపై అవగాహన ఉన్న చిన్న సమూహాలు ఆకస్మిక దాడులు చేసి పెద్ద సైన్యాలను ఓడించడానికి చేసే పోరాట శైలి.

వారు గౌరవనీయమైన స్థానాన్ని పొందగలిగారని, మేవార్ చిహ్నం తెలియజేస్తుంది (చిత్రం 2.22). కొన్ని రాజపుత్ర రాజ్యాలు చివరికి మొఘలులతో దౌత్యం, వివాహ సంబంధాల ద్వారా పొత్తు పెట్టుకున్నాయి కొన్ని, ముఖ్యంగా మేవార్, మొఘలుల ఆధిపత్యాన్ని అంగీకరించలేదు. ఔరంగజేబు పాలనలో, జోధ్‌పూర్ స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి పోరాడిన మార్వార్‌కు చెందిన దుర్గా దాస్ రాథోడ్‌తో సహా అనేక మంది రాజపుత్ర ప్రభువులు తిరుగుబాటు చేశారు. అందువల్ల రాజస్థాన్‌లో మొఘలుల అధికారం పరిమితంగా ఉండిపోయింది.

అహోములు

13వ శతాబ్దంలో, అహోం జాతి సమూహం ప్రస్తుత మయన్మార్ నుండి బ్రహ్మపుత్ర లోయకు వలస వచ్చి అక్కడ అహోం రాజ్యాన్ని ఏర్పాటు చేసింది.

అహోం పాలకులు, సల్తనత్‌లు మొఘలులు ఈశాన్యంలోకి విస్తరించే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించారు. వారి ప్రత్యేకమైన పైక్ వ్యవస్థ భూమి హక్కులకు బదులుగా ప్రతి దృఢకాయుడు సైనిక విధి ద్వారా రాష్ట్రానికి సేవ అందించాలని పిలుపునిచ్చింది. దీని ద్వారా పాలకులు ప్రజా మౌలిక సదుపాయాలను కల్పించడానికి, శాశ్వత సైన్యం లేకుండా పెద్ద నిబద్ధత గల దళాన్ని నిర్వహించడానికి వీలు కల్పించింది. కాలక్రమేణా, అహోంలు స్థానిక సంస్కృతిని సమీకరించారు, వ్యవసాయాన్ని ప్రోత్సహించారు, విభిన్న విశ్వాసాలను ప్రోత్సహించారు, అస్సాం యొక్క ప్రసిద్ధ సంప్రదాయాలకు దోహదపడ్డారు.

అన్వేషిద్దాం

అహోం రాజ్యంలో పైక్ వ్యవస్థ ప్రజల దైనందిన జీవితాల యొక్క సవాళ్లు మరియు ప్రయోజనాల పరంగా ఎలా ప్రభావితం చేసిందో, రాజు సైన్యాన్ని ఆర్థిక వ్యవస్థను ఎలా నిర్వహించాలో తరగతిలో చర్చించండి.

17వ శతాబ్దంలో, ఔరంగజేబు అహోం రాజధాని గర్హ్‌గావ్‌ను స్వాధీనం చేసుకోవడానికి మొఘల్ దళాలను పంపినప్పుడు, అహోంలు తమ భూభాగంలోని దట్టమైన అడవులు, కొండలు, నదులు నిరంతర గెరిల్లా వ్యూహాల గురించిన జ్ఞానాన్ని ఉపయోగించి శత్రు సైన్యం దాడిని తిప్పికొట్టారు. అయినప్పటికీ వారి వద్ద ఎక్కువ మంది సైనికులు, పెద్ద సంఖ్యలో నది పడవలు ఉన్నప్పటికి ముఖ్యంగా ప్రస్తుత గౌహతి సమీపంలోని బ్రహ్మపుత్ర నదిపై జరిగిన సరైఘాట్ యుద్ధం (1671)లో అహోం సైనిక అధిపతి లచిత్ బోర్ఫుకాన్, అతని 10,000 మంది పురుషులు 30,000 మంది సైనికుల మొఘల్ దళాన్ని ఓడించారు. చివరికి, అహోంలు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలిగారు.

తప్పక తెలుసుకోండి

మొఘల్ సైన్యాధ్యక్షుడు రామ్ సింగ్ అహోం యోధులను ఈ మాటలతో ప్రశంసించాడు: "ప్రతి అస్సామీ సైనికుడు పడవలు నడపడంలో, బాణాలు వేయడంలో, కందకాలు తవ్వడంలో, తుపాకులు, ఫిరంగులను ప్రయోగించడంలో నిపుణుడు. భారతదేశంలోని మరే ప్రాంతంలోనూ నేను ఇంత బహుముఖ ప్రజ్ఞావంతులను చూడలేదు."

APSCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

How did the Ahoms use the rivers, hills and forests of Assam to their advantage? Can you think of ways in which the geography helped them build defences and fight wars?



Fig. 2.24. A plaque commemorating the Battle of Saraighat, with an Ahom boat in the foreground (Saraighat War Memorial Park).



Fig. 2.25. Statues depicting Ahom warriors during the Battle of Saraighat.

© NCERT

The Rise of the Sikhs

In 15th century Punjab, Guru Nanak spread the message of equality, compassion, and the oneness of God (*Ik Onkar*); his followers came to be known as Sikhs. Although Sikhism began purely as a spiritual movement, the later Sikh Gurus had to respond to the growing intolerance and persecution under some Mughal rulers. When Emperor Jahangir found out that Guru Arjan had supported his rebellious son, he had Guru Arjan tortured to death. This prompted Guru Arjan's son and successor, Guru Hargobind, to introduce martial training and form a Sikh army, which fought several battles against the Mughal forces.

https://saravanateacher.com

అన్వేషిద్దాం

అహోం వంశీయులు అస్సాం నదులు, కొండలు, అడవులను తమ ప్రయోజనాలకు ఎలా ఉపయోగించుకున్నారు? భౌగోళిక స్థితి వారికి రక్షణను కల్పించడానికి, యుద్ధాలు చేయడానికి ఎలా సహాయపడిందో మీరు ఆలోచించగలరా?



చిత్రం 2.24. సరైఘాట్ యుద్ధాన్ని గుర్తుచేసే ఫలకం, ముందు భాగంలో అహోం పడవ (సరైఘాట్ వార్ మెమోరియల్ పార్క్).



చిత్రం 2.25. సరైఘాట్ యుద్ధంలో అహోం యోధులను వర్ణించే విగ్రహాలు

ARSCERT

సిక్కుల విజృంభణ

15వ శతాబ్దపు పంజాబ్‌లో, గురునానక్ సమానత్వం, కరుణ మరియు భగవంతుడు ఒక్కడే (ఇక్ ఓంకార్) అన్నసందేశాన్ని వ్యాప్తి చేశాడు; అతని అనుచరులు సిక్కులుగా పిలువబడ్డారు. సిక్కు మతం పూర్తిగా ఆధ్యాత్మిక ఉద్యమంగా ప్రారంభమైనప్పటికీ, తరువాతి సిక్కు గురువులు కొంతమంది మొఘల్ పాలకుల పాలనలో పెరుగుతున్న అసహనం, హింసకు ప్రతిస్పందించాల్సి వచ్చింది. చక్రవర్తి జహంగీర్ తనపై తిరుగుబాటు చేసిన తన కుమారుడికి గురు అర్జన్ మద్దతు ఇచ్చాడని తెలుసుకున్నప్పుడు, అతను గురు అర్జన్‌ను హింసించి చంపాడు. దీని ఫలితంగా గురు అర్జన్ కుమారుడు, వారసుడు గురు హర్‌గోబింద్ యుద్ధ శిక్షణను ప్రవేశపెట్టి సిక్కు సైన్యాన్ని ఏర్పాటు చేశాడు, ఇది మొఘల్ దళాలకు వ్యతిరేకంగా అనేక యుద్ధాలు చేసింది.

https://aravathiteacher.com

DON'T MISS OUT

In the context of this chapter, 'Punjab' refers to the vast region now split across India and Pakistan. The Sikhs' sacred text, Guru Granth Sahib, was first compiled by Guru Arjan; Guru Tegh Bahadur's hymns were added later. It stresses that there is one God for all (who "established the earth as a home for Dharma") and enjoins Sikhs to practise truthfulness, compassion, humility and self-control, among other values. An example: "Truth is high but higher still is truthful living."

Aurangzeb imprisoned Guru Tegh Bahadur and ordered him to change his religion, tortured him, and even after witnessing the torture and killing of his two disciples, the Guru refused. Accroding to a narrative, Guru Tegh Bahadur told Aurangzed "Everyone on earth is subject to the will of God. It is God's will that there should be more than one religion in the world. He ultimately prepared himself to sacrifice his life to protect the freedom of worship. His son, Guru Gobind Singh, the tenth and last Guru, founded the Khalsa, a brotherhood of brave warriors committed to justice, equality, and the defense of faith, who fought the Mughal forces even at the cost of their lives.




Fig. 2.26. Miniature painting of Guru Gobind Singh

© NCERT

https://aravathiteacher.com

తప్పక తెలుసుకోండి

ఈ అధ్యాయం లోని, 'పంజాబ్' అనేది ఈ నాటి భారతదేశం మరియు పాకిస్తాన్‌లుగా విభజించబడిన ప్రాంతాల లోనిది. సిక్కుల పవిత్ర గ్రంథం, గురు గ్రంథ్ సాహిబ్‌ను మొదట గురు అర్జన్ సంకలనం చేశారు గురు తేజ్ బహదూర్ శ్లోకాలను తరువాత జోడించారు. అందరికీ ఒకే దేవుడు ఉన్నాడని ("భూమిని ధర్మానికి నిలయంగా స్థాపించినవాడు") ఇది నొక్కి చెబుతుంది మరియు ఇతర విలువలతో పాటు సత్యం, కరుణ, వినయం మరియు స్వీయ నియంత్రణను పాటించాలని సిక్కులను ఆదేశిస్తుంది. ఒక ఉదాహరణ: "సత్యం ఉన్నతమైనది కానీ దానికన్నా ఉన్నతమైనది సత్యవంతంగా జీవించడం."

ఔరంగజేబు గురు తేజ్ బహదూర్‌ను ఖైదుచేసి మతం మారమని ఆదేశించాడు, హింసించాడు, అతని ఇద్దరు శిష్యులను హింసించి చంపడాన్ని చూసినప్పటికీ, గురువు నిరాకరించాడు. ఒక కథనం ప్రకారం "భూమిపై ప్రతి ఒక్కరూ దేవుని సంకల్పానికి లోబడి ఉంటారు. ప్రపంచంలో ఒకటి కంటే ఎక్కువ మతాలు ఉండాలనేది దేవుని సంకల్పమే" అని తేజ్‌బహదూర్ ఔరంగజేబుతో చెప్పాడు. ఆరాధనా స్వేచ్ఛను కాపాడేందుకు ఆయన చివరికి ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాడు. అతని కుమారుడు గురు గోవింద్ సింగ్ 10వ మరియు చివరి గురువు న్యాయం, సమానత్వం,విశ్వాసాల రక్షణకు కట్టుబడి మొఘల్ దళాలతో ప్రాణాలకు తెగించి పోరాడ గలిగే వీర సోదరులతో ఖల్సాను స్థాపించాడు.



చిత్రం 2.26. గురు గోవింద్ సింగ్ యొక్క సూక్ష్మ చిత్రం

© NCERT

https://saranavathiteacher.com

DON'T MISS OUT

Do you know what the Gurudwara Sis Gunj Sahib in Chandni Chowk the famous shopping area in Delhi signifies? In Sikhism, a gurudwara is a place of worship. This one marks the site where Guru Tegh Bahadur, the ninth Sikh Guru, was executed by Aurangzeb in 1675. This historic Gurdwara is uniquely honoured by the Sikh Regiment, which has saluted it before the President in the Republic Day parade each year since 1979. It stands as a powerful symbol of faith and sacrifice in Indian history.

THINK ABOUT IT

→ Why do you think Guru Tegh Bahadur endured torture rather than convert? Why did he think his sacrifice would make a difference?

→ What values did the Sikh Gurus and the Khalsa embody?

→ How are they relevant in today's world?

As the Mughal Empire declined, especially under the onslaughts of the Marathas (see next chapter), several Sikh confederacies emerged in the Punjab region; they were ultimately unified through the efforts of Maharaja Ranjit Singh at the turn of the 19th century. Ranjit Singh's military acumen, diplomatic skill and religious tolerance allowed him to establish a strong, centralised Sikh Empire which spanned much of the Northwest, including parts of Kashmir. Till the mid-19th century, this empire resisted both Mughal remnants and later British expansion.




Fig. 2.27. This graphic sums up the chief dynasties involved in this chapter, with a rough indication of their geographical locations.

https://aravathiteacher.com


తప్పక తెలుసుకోండి

ఢిల్లీలోని ప్రసిద్ధ వ్యాపార ప్రాంతం చాందినీ చౌక్‌లోని గురుద్వారా సిస్ గంజ్ సాహిబ్ దేనిని సూచిస్తుందో మీకు తెలుసా? సిక్కు మతంలో, గురుద్వారా ఒక ప్రార్థనా స్థలం. ఇది మాత్రం తొమ్మిదవ సిక్కు గురువు గురు తేజ్ బహదూర్‌ను 1675లో ఔరంగజేబు మరణ శిక్ష విధించిన ప్రదేశం. ఈ చారిత్రాత్మక గురు ద్వారాను సిక్కు రెజిమెంట్ ప్రత్యేకంగా గౌరవిస్తుంది, ఇది 1979 నుండి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ కవాతులో రాష్ట్రపతికి కంటే ముందుగా దీనికి సెల్యూట్ చేస్తారు. ఇది భారత చరిత్రలో విశ్వాసం మరియు త్యాగానికి బలీయమైన ప్రతీకగా నిలుస్తుంది.

ఆలోచించండి

- → గురు తేజ్ బహదూర్ మతం మారడానికి బదులుగా హింసను ఎందుకు సహించారని మీరు అనుకుంటున్నారు? తన త్యాగం మార్పును తీసుకువస్తుందని ఆయన ఎందుకు భావించారు?
- → సిక్కు గురువులు, ఖల్సా ఏ విలువలను కలిగి ఉన్నారు?
- → నేటి ప్రపంచానికి అవి ఎంతవరకు ముడిపడిఉన్నాయి?

ముఖ్యంగా మరాఠాల దాడుల కారణంగా (తదుపరి అధ్యాయం చూడండి) మొఘల్ సామ్రాజ్యం క్షీణించడంతో, పంజాబ్ ప్రాంతంలో అనేక సిక్కు సమాఖ్యలు ఉద్భవించాయి. 19వ శతాబ్దం ప్రారంభంలో మహారాజా రంజిత్ సింగ్ కృషి వలన అవి చివరికి ఏకమయ్యాయి. రంజిత్ సింగ్ సైనిక చతురత, దౌత్య నైపుణ్యం మరియు మతపరమైన సహనం అతనికి బలమైన, కేంద్రీకృత రాజ్యాన్ని స్థాపించడానికి వీలు కల్పించాయి. సిక్కు సామ్రాజ్యం కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలతో సహా వాయువ్య ప్రాంతంలో ఎక్కువ భాగం విస్తరించి ఉన్నది. 19వ శతాబ్దం మధ్యకాలం వరకు, ఈ సామ్రాజ్యం మిగిలిన మొఘల్ రాజులతోనూ, తరువాత బ్రిటిష్ విస్తరణను ప్రతిఘటించింది.



చిత్రం 2.27. ఈ అధ్యాయంలో ఉన్న ప్రధాన రాజవంశాలను, వాటి భౌగోళిక స్థానాలను స్థూలంగా సూచించే సంక్షిప్త వివరణను ఈ గ్రాఫిక్ సంగ్రహంగా తెలియజేస్తుంది.

AP SCERT

https://aravalliteacher.com

Administering India Administration under the Delhi Sultanate

The Delhi Sultanate introduced a political system centred on the sultan, who possessed absolute authority as the political and military head, and whose duties, according to contemporary chronicles, included "defending the territories of Islam against possible aggression," "collecting fees and taxes" and "keeping in touch with public affairs and the condition of the people by personal contact." The sultan was however assisted by a council of ministers who were in charge of the various departments of the Sultanate.

One instrument of the administration was the *iqta* system, in which territories were assigned to nobles (*iqtadars*) to collect taxes which, minus expenses, were supposed to go to the Sultan's treasury; they were needed, in particular, to maintain the army. The system created a network of local administrators loyal to the central authority, but their posts were not hereditary. While taxes were levied on trade at every stage, the burden fell most heavily on the peasantry, and some contemporary accounts report considerable cruelty in extracting revenue from the land.

The Mughal administrative framework

Aiming at greater control and efficiency, Akbar reorganised his administrative machinery. The *Diwan* took care of the finances, while the *Mir Bakhshi* looked after military matters and the *Khan-i-Saman* was in charge of public works, trade, industry and agriculture, besides the royal household. The *Sadr* was responsible for justice, religious and educational matters. Such ministers were assigned to each of the empire's twelve provinces (*subahs*), which were further subdivided, with effective checks and balances enforced between the government officials. At the village level, traditional structures of self-governance continued more or less undisturbed.




Fig. 2.28. Manuscript painting of Abul Fazl seated on a terrace with his completed chronicles before him.

Akbar also instituted the ***mansabdari system***. As Abul Fazl recorded in his *Ain-i-Akbari*, which describes Akbar's administration, *mansabdars* (officers) according to their *mansab* (rank) were expected to maintain a precise number of elephants, horses, camels as well as troops for the state. This made it possible to assemble an army at a short notice without having to maintain a permanent centralised army. Regular inspections were carried out to ensure compliance. Mansabdars were generally paid by being assigned land (*jagirs*) and were therefore also known as *jagirdars*. Despite Akbar's growing tolerance for different

AP SCERT

https://anavathiteacher.com


ఢిల్లీ సల్తనత్ పాలనలో భారతదేశ పరిపాలన

ఢిల్లీ సుల్తానులు సుల్తాన్ కేంద్రీకృతమైన రాజకీయ వ్యవస్థను ప్రవేశపెట్టారు, చక్రవర్తికి రాజకీయ, సైనిక అధిపతిగా సంపూర్ణ అధికారం ఉంది, సమకాలీన చరిత్రల ప్రకారం, అతని విధుల్లో "ఇస్లాం భూభాగాలను దురాక్రమణ నుండి రక్షించడం", "రుసుములు, పన్నులు వసూలు చేయడం", "వ్యక్తిగత సంప్రదింపులు ద్వారా ప్రజా వ్యవహారాలు మరియు ప్రజల స్థితిగతులలో పాలు అవగాహన కలిగిఉండటం" అనేవి ఉన్నాయి. అయితే, రాజ్యం యొక్క వివిధ విభాగాలకు బాధ్యత వహించే మంత్రుల మండలి సుల్తాన్‌కు సహాయపడేది.

పరిపాలనలో ఒక విధానం ఇక్తా వ్యవస్థ, దీనిలో భూభాగాలను ప్రభువులకు (ఇక్తాదార్లు) కేటాయించి పన్నులు వసూలు చేసేవారు, ఖర్చులను మినహాయించగా మిగిలిన ధనం ఖజానాకు వెళ్లాలి; ముఖ్యంగా సైన్యాన్ని నిర్వహించడానికి ఈ ధనం అవసరమయ్యేది. ఈ వ్యవస్థ కేంద్ర అధికారానికి విధేయులైన స్థానిక నిర్వాహకుల సమూహాన్ని సృష్టించింది, కానీ వారి పదవులు వంశపారంపర్యం కావు. ప్రతి దశలోనూ వాణిజ్యంపై పన్నులు విధించినప్పటికీ, రైతులపైనే ఎక్కువగా భారం పడింది, భూమి శిస్తు వసూలు చేయటంలో అమితమైన క్రూరత్వాన్ని చూపేవారని కొన్ని సమకాలీన నివేదికలు తెలియజేస్తున్నాయి.

మొఘల్ పరిపాలన నిర్మాణం :

ఎక్కువ నియంత్రణ, సామర్థ్యమే లక్ష్యంగా చేసుకుని, అక్బర్ తన పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాడు. దివాన్ ఆర్థిక వ్యవహారాలను చూసుకున్నాడు, మీర్ బక్షి సైనిక విషయాలను చూసుకున్నాడు. ఖాన్-ఇ-సమన్ రాజ గృహంతో పాటు ప్రజా పనులు, వాణిజ్యం, పరిశ్రమ, వ్యవసాయం బాధ్యత వహించాడు. సదర్ న్యాయం, మతపరమైన, విద్యా విషయాలకు బాధ్యత వహించాడు. అటువంటి మంత్రులను సామ్రాజ్యంలోని పన్నెండు ప్రావిన్సులలో (సుబాలు) ప్రతిదానికీ కేటాయించారు, వీటిని మరింత ఉపవిభజన చేశారు, ప్రభుత్వ అధికారుల మధ్య గొప్ప తనిఖీలు, సమరూపతలు అమలు చేయబడ్డాయి. గ్రామ స్థాయిలో, స్వపరిపాలన యొక్క సాంప్రదాయ నిర్మాణాలు పెద్దగా మార్పు లేకుండా కొనసాగాయి.



అక్బర్ మన్సబ్ దారీ వ్యవస్థను కూడా ప్రవేశపెట్టాడు. అక్బర్ పరిపాలనను వివరించే తన ఐన్-ఇ-అక్బరీలో అబుల్ ఫజల్ నమోదు చేసినట్లుగా, మన్సబ్దార్లు (అధికారులు) వారి మన్సబ్ (ర్యాంక్) ప్రకారం రాష్ట్రం కోసం నిర్దిష్ట సంఖ్యలో ఏనుగులు, గుర్రాలు, ఒంటెలు, దళాలను కలిగిఉండాలని భావించారు. దీని వలన శాశ్వత అధికారిక సైన్యాన్ని నిర్వహించాల్సిన అవసరం లేదు, తక్కువ సమయంలో సైన్యాన్ని సమీకరించడం సాధ్యమవుతుంది. వారి సమ్మతిని నిర్ధారించడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించబడ్డాయి. మన్సబ్దార్లకు సాధారణంగా జీతంగా భూమిని (జాగీర్లు) కేటాయించేవారు, అందువల్ల వారిని జాగీర్దార్లు అని కూడా పిలుచేవారు. అక్బర్ వివిధ విశ్వాసాల పట్ల సహనం పెరుగుతున్నప్పటికీ, పరిపాలనలోని ఉన్నత స్థాయిలలో

చిత్రం 2.28. టెర్రస్‌పై కూర్చుని ఉన్న అబుల్ ఫజల్ యొక్క మాన్యుస్క్రిప్ట్ పెయింటింగ్, అతని ముందు అతని పూర్తి చేసిన చరిత్రలు ఉన్నవి.

AP SCERT

https://aravathiteacher.com

faiths, non-Muslims were kept in a minority in the higher echelons of the administration; the total percentage of non-Muslim officials in his administration was often much less. Even among Muslim officials, those of foreign origin were generally favoured over those of Indian origin.

Todar Mal, Akbar's finance minister, introduced an efficient revenue system. He made detailed surveys for crop yields and prices, and determined prices for each crop on the basis of that information. He also initiated a systematic survey of the land in the entire empire which boosted revenue collection and strengthened the state apparatus.We will see a different kind of administration, that of the Marathas, in the next chapter.

People's Lives

Despite shifting political powers between the 13th and 17th centuries, India witnessed vibrant economic activity, thanks to its agrarian foundations, thrivingartisanal industries, community-based and temple - based economies, and extensive trade networks. Building on decentralised economic and social systems such as *shren is* (guilds), *jtis* (professionally defined communities), and systems for credit the Subcontinent remained one of the wealthiest regions in the world.

The Sultanate period saw some progress in infrastructural works, especially roads in north India, bridges, a few canals and other irrigation works, apart from the creation of new cities, all of which expanded considerably during the Mughal period. Coins in several metals and denominations were introduced as currency. The Mughals used a different system, with a *rupaya* of silver and a *dam* of copper.




Fig. 2.29. A Persian wheel used to draw water from wells or tanks to irrigate fields.

AP SCERT

https://aravathiteacher.com


ముస్లిమేతరులను మైనారిటీగా ఉంచారు; అతని పరిపాలనలో ముస్లిమేతర అధికారుల మొత్తం తరచూ చాలా తక్కువగా ఉండేది. ముస్లిం అధికారులలో కూడా, విదేశీ మూలాలు ఉన్నవారికి సాధారణంగా భారతీయ మూలాలు ఉన్న వారి కంటే ప్రాధాన్యత ఉండేది.

అక్బర్ ఆర్థిక మంత్రి తోడర్ మల్ సమర్థవంతమైన రెవెన్యూ వ్యవస్థను ప్రవేశపెట్టాడు. పంట దిగుబడి లెక్కింపు, ధరల కోసం ఆయన ఖచ్చితమయిన సర్వేలు చేశారు, ఆ సమాచారం ఆధారంగా ప్రతి పంటకు ధరలను నిర్ణయించారు. ఆదాయ వనరులు పెంచి, రాష్ట్ర యంత్రాంగాన్ని బలోపేతం చేశాడు. మొత్తం సామ్రాజ్యంలోని భూమి యొక్క క్రమబద్ధమైన సర్వేను కూడా ఆయన ప్రారంభించారు. మరాఠాల పరిపాలనను, తదుపరి అధ్యాయంలో మనం చూస్తాము.

ప్రజా జీవితాలు

13వ మరియు 17వ శతాబ్దాల మధ్య రాజకీయ అధికారాలు మారినప్పటికీ, భారతదేశం దాని వ్యవసాయ పునాదులు, అభివృద్ధి చెందుతున్న చేతివృత్తుల పరిశ్రమలు, సమాజ ఆధారిత, దేవాలయ ఆధారిత ఆర్థిక వ్యవస్థలు, విస్తృతమైన వాణిజ్య వ్యవస్తల వలన ఆర్దిక కార్యకలాపాలకు సాక్షీభూతమైంది. శ్రేణులు (గిల్డ్‌లు), జాతులు (వృత్తిపరంగా నిర్వచించబడిన సంఘాలు) ఋణ వ్యవస్థలు వంటి వికేంద్రీకృత ఆర్థిక మరియు సామాజిక వ్యవస్థలపై నిర్మించడం ద్వారా ఉపఖండం ప్రపంచంలోని అత్యంత సంపన్న ప్రాంతాలలో ఒకటిగా నిలిచింది.

సల్తనత్ కాలంలో మౌలిక సదుపాయాల పనులలో, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో రహదారులు, వంతెనలు, కొన్ని కాలువలు, ఇతర నీటిపారుదల పనులలో కొంత పురోగతి కనిపించింది. దీనితో పాటు కొత్త నగరాలు కూడా నిర్మించబడ్డాయి. ఇవన్నీ మొఘల్ కాలంలో గణనీయంగా విస్తరించాయి. వివిధ లోహాలు మరియు విలువలతో కూడిన నాణేలను కరెన్సీగా ప్రవేశపెట్టారు. మొఘలులు వెండి రూపాయి, రాగి దాం తో కూడిన భిన్నమైన వ్యవస్థను ఉపయోగించారు.



చిత్రం 2.29. పొలాలకు నీళ్ళు పోయడానికి బావులు లేదా ట్యాంకుల నుండి నీటిని తోడడానికి ఉపయోగించే పర్షియన్ చక్రం.

AP SCERT

https://aravathiteacher.com



Fig. 2.30. A Vijayanagara land grant, inscribed on a copper plate, the equivalent of modern-day property deeds.

Agriculture was the mainstay of the Indian economy, we have already seen how rulers relied on agrarian revenue to maintain their administration and military, typically extracting land revenue at one-fifth of the produce, though some of the sultans raised it as high as one-half. The expansion of irrigation systems increased agricultural productivity, allowing for the production of multiple crops, including both food (rice, wheat, barley, pulses, sugarcane, spices, etc.) and non-food items (cotton, which fed a thriving textile production, silk, wool, dyes, timber, jute, etc.). Let us note that agriculture output varied from region to region and period to period; the peasantry suffered several severe famines in this period, with relief depending upon the particular ruler's benevolence.

Apart from textiles, craftspeople made a wide range of products, from weapons to utensils to ornaments and jewellery items. Ship-building, essential to river and overseas trade, developed considerably in those centuries. Indian goods were exported through coastal and riverside towns such as Calicut, Mangalore, Surat, Masulipatnam or Hooghly. India imported much less than it exported; import products included silk, horses, metals, and all kinds of luxury goods. Merchants from Arabia, Persia (now Iran), and Central Asia settled in Indian ports, contributing to the bustling trade activity.

The ***hundi* system** also enabled merchants to transfer funds across political boundaries without physically transporting currency, making them less vulnerable to plunder. Trader communities, such as the Marwaris, became adept at operating across different political regimes, developing parallel systems of credit and trust that functioned independently of official structures.

DON'T MISS OUT

A *hundi* was a written instruction to make payment to an individual. It could be carried across political borders and enabled financial transactions without the need to carry currency a precursor to modern banking. These systems worked across trade networks without the participation of the ruling classes.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 2.30 రాగి రేకుపై చెక్కబడిన విజయనగర రాజుల భూదానం ఇవి ఆధునిక కాలంలోని ఆస్తిపత్రాలతో సమానం

భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం కీలకమైనది, పరిపాలన మరియు సైన్యాన్ని నిర్వహించడానికి వ్యవసాయ ఆదాయంపై ఎలా ఆధారపడ్డారో మనం ఇప్పటికే చూశాము సాధారణంగా పండిన పంటలో ఐదవ వంతును ఆదాయంగా సంగ్రహించేవారు. అయితే కొంతమంది సుల్తాన్లు దానిని సగానికి పెంచారు. నీటిపారుదల వ్యవస్థల విస్తరణ వ్యవసాయ ఉత్పత్తిని పెంచింది, ఆహార పంటలు (బియ్యం, గోధుమ, బార్లీ, పప్పుధాన్యాలు, చెరకు, సుగంధ ద్రవ్యాలు మొదలైనవి), ఆహారేతర వస్తువులు (వస్త్ర ఉత్పత్తిని పెంచే పత్తి, సిల్కు, ఉన్ని, రంగులు, కలప, జనపనార వంటి బహుళ పంటల ఉత్పత్తికి వీలు కల్పించింది. వ్యవసాయ ఉత్పత్తి ప్రాంటానికి అనుగుణంగా, కాలానికి అనుగుణంగా మారుతూ ఉంటుందని గమనించండి; ఈ కాలంలో రైతులు అనేక తీవ్రమైన కరువులను ఎదుర్కొన్నారు, పాలకుడి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి కరువు నుండి ఉపశమనం లభించింది.

వస్త్రాలతో పాటు, చేతివృత్తులవారు ఆయుధాల నుండి పాత్రల వరకు నగలు, ఆభరణాలు వరకు విస్తృత శ్రేణి ఉత్పత్తులను తయారు చేశారు. నది, విదేశీ వాణిజ్యానికి అవసరమైన ఓడల నిర్మాణం ఆ శతాబ్దాలలో గణనీయంగా అభివృద్ధి చెందింది. భారతీయ వస్తువులు కాలికట్, మంగళూరు, సూరత్, మసులీపట్నం లేదా హుగ్లీ వంటి తీరప్రాంత, నదీతీర పట్టణాల ద్వారా ఎగుమతి చేయబడ్డాయి. భారతదేశం ఎగుమతి చేసిన దానికంటే చాలా తక్కువ దిగుమతి చేసుకుంది. దిగుమతి ఉత్పత్తులలో పట్టు, గుర్రాలు, లోహాలు మరియు అన్ని రకాల విలాస వస్తువులు ఉన్నాయి. అరేబియా, పర్షియా (ఇరాన్) మరియు మధ్య ఆసియా నుండి వ్యాపారులు భారత ఓడరేవులలో స్థిరపడే ఉత్సాహభరితమైన కార్యకలాపాలు సాగించారు.

హుండీ వ్యవస్థ వ్యాపారులు భౌతికంగా కరెన్సీని రవాణా చేయకుండా రాజకీయ పరిధిలో నిధులను బదిలీ చేయడానికి వీలు కల్పించింది, దీని వలన వారు దోపిడీకి గురయ్యే అవకాశం తక్కువగా ఉండేది. మార్వారీల వంటి వర్తక సంఘాలు వివిధ రాజకీయ పాలకుల నియంత్రణలో కాకుండా స్వతంత్రంగా పనిచేయగల నమ్మకాన్ని గౌరవాన్ని దక్కించుకున్నాయి.

తప్పక తెలుసుకోండి

హుండీ అనేది ఒక వ్యక్తికి చెల్లింపు చేయమని ఇచ్చే రాతపూర్వక సూచన. దీనిని రాజకీయ సరిహద్దులలో కూడా తీసుకెళ్లవచ్చు, కరెన్సీని తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా ఆర్థిక లావాదేవీలను ప్రారంభించవచ్చు – ఇది ఆధునిక బ్యాంకింగ్‌కు ముందు ఉండే వ్యవస్థ. ఈ వ్యవస్థలు పాలక వర్గాల భాగస్వామ్యం లేకుండా వాణిజ్య నెట్‌వర్క్‌లలో పనిచేశాయి.

AP SCERT

https://aravathiteacher.com

Temples as centres of economic activity

Many temples were more than centres for worship, learning, social interaction or performing arts. They also created ecosystems with bustling markets; ruling classes donated land and wealth (*dna*) to temple deities, held in trust by temple managers who developed community infrastructure (irrigation systems, tanks, etc.) and pilgrim accommodations (*dharmashls* and *chhatrams*). Temples provided merchants with credit and funded internal as well as maritime trade.

While early periods saw prosperity, the late 1600s witnessed economic stress. Peasants were often left with a small share of their produce after taxes and payments to intermediary parties. This caused many to lose their land and become bonded labourers.

Historians suggest that craftspeople and labourers, too, often faced harsh economic conditions. India was still a land of abundance, as testified by many Arab and European travellers, but the wealth was largely concentrated in the hands of the rulers, courtiers, high officials and the merchant class. Frequent warfare, in addition, caused forced displacement of population.

At the level of the common people, there were instances of clashes, especially over sacred sites that had been desecrated or destroyed under the rulers' sanction. But by and large, people of different faiths and communities lived peacefully side by side, economically dependent on each other.

Even as most rulers across India patronised the arts, communities, too, strove to maintain or revive their traditions, many of which adapted to changing circumstances. Among those cultural traditions, a fair degree of interaction resulted in the creation of a shared heritage.

Through it all, India endured, economically prosperous on the whole but often politically unstable. During this period of frequent reshaping of the political map, India faced serious challenges, but survived. It is a tale not only of hardship but also of resilience through the sword when the occasion demanded, but also through fresh creation in art, literature, spirituality, and timeless values.

AP SCERT

https://aravathiteacher.com

ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా దేవాలయాలు

అనేక దేవాలయాలు పూజ, అభ్యాసం, సామాజిక పరస్పర చర్య లేదా ప్రదర్శన కళలకు కేంద్రాలుగా ఉండేవి. అవి మార్కెట్లతో కలసి సందడి వాతావరణాన్ని కల్పించాయి. పాలక వర్గాలు ఆలయ దేవతలకు భూమి, సంపద (దాన)ను దానం చేశాయి, వీటి పట్ల ఆలయ నిర్వాహకులు విశ్వసనీయతతో ఉంటూ, వారు సమాజ మౌలిక సదుపాయాలను (నీటిపారుదల వ్యవస్థలు, ట్యాంకులు మొదలైనవి), యాత్రికుల వసతి సౌకర్యాలను (ధర్మశాలలు మరియు ఛత్రాలు) అభివృద్ధి చేశారు. దేవాలయాలు వ్యాపారులకు రుణాలను అందించాయి, అంతర్గత, సముద్ర వాణిజ్యానికి నిధులు సమకూర్చాయి.

ప్రారంభ కాలాలు సమృద్ధిగా కనిపించినప్పటికీ, 1600ల చివరిలో ఆర్థిక ఒత్తిడి కనిపించింది. పన్నులు, మధ్యవర్తులకు చెల్లింపుల తర్వాత రైతులకు తరచుగా వారి ఉత్పత్తిలో కొద్ది భాగం మాత్రమే మిగిలి ఉండేది. దీని వల్ల చాలామంది తమ భూమిని కోల్పోయి ఒప్పంద కార్మికులుగా మారారు.

చేతివృత్తులవారు, కార్మికులు కూడా తరచుగా కఠినమైన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొనేవారని చరిత్రకారులు సూచిస్తున్నారు. అనేక మంది అరబ్, యూరోపియన్ ప్రయాణికులు చెప్పినట్లుగా భారతదేశం ఇప్పటికీ సమృద్ధిగా ఉన్న దేశం. కానీ సంపద ఎక్కువగా పాలకులు, సభికులు, ఉన్నతాధికారులు, వర్తక తరగతి చేతుల్లో కేంద్రీకృతమై ఉంది. అదనంగా, తరచుగా జరిగే యుద్ధాలు జనాభాను బలవంతంగా తరలించడానికి కారణమయ్యాయి.

సామాన్య ప్రజల స్థాయిలో ఘర్షణలు జరిగిన సందర్భాలు ఉన్నాయి ముఖ్యంగా పాలకుల ఆజ్ఞల మేరకు పవిత్ర స్థలాలు అపవిత్రం చేయబడటం లేదా ధ్వంసం చేయబడటం వంటివి జరిగాయి. కానీ సామాన్యంగా విభిన్న విశ్వాసాలు, వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా ఒకరిపై ఒకరు ఆధారపడుతూ శాంతియుతంగా కలిసి జీవించారు.

భారతదేశం అంతటా చాలా మంది పాలకులు కళలను పోషించినప్పటికీ, సమాజాలు కూడా తమ సంప్రదాయాలను కొనసాగించడానికి లేదా పునరుద్ధరించడానికి ప్రయత్నించాయి. వీటిలో చాలా వరకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారాయి. ఆ సాంస్కృతిక సంప్రదాయాలలో, ఒక సాధారణ స్థాయి పరస్పర చర్య ఉమ్మడి వారసత్వాన్ని సృష్టించడానికి దారితీసింది.

వీటన్నిటి మధ్య భారతదేశం రాజకీయంగా అస్థిరంగా ఉన్నప్పటికీ ఆర్థికంగా సుసంపన్నంగా ఉండి తన ఉనికిని చాటుకుంది. రాజకీయపటంలో తరచుగా మార్పులు జరుగుతున్న ఈ కాలంలో భారతదేశం తీవ్రమైన సవాళ్ళను ఎదుర్కొన్నప్పటికీ తట్టుకొని నిలబడింది. కేవలం ఇది కష్టాల కథ మాత్రమే కాదు. అవసరమైనప్పుడు కత్తితో చూపిన పరాక్రమానికి అలాగే కళలు, సాహిత్యం, ఆధ్యాత్మికత, శాశ్వతమైన విలువల ద్వారా చూపిన సృజనాత్మకతకు నిదర్శనం.

AP SCERT

https://aravathiteacher.com



Before we move on ...

- → This period witnessed many foreign invasions led by Turkic, Afghan, and Mughal forces, which caused widespread destruction, the fall of old dynasties, and the rise and fall of kingdoms and empires. Continuous warfare, alliances and conquests reshaped India's political boundaries.
- → The period had many instances of religious intolerance. People of different sects some times faced severe violence from the rulers, though some rulers were more broad-minded than others.
- → Agriculture and trade expanded, enhancing India's wealth and connectivity with the wider world. Yet the economic condition of the common subjects generally remained harsh.
- → Indian society showed adaptability and resilience in rebuilding towns, cities, temples, and other aspects of the economy. At the same time, it found ways to preserve cultural traditions and blend indigenous and foreign elements to create new cultural expressions. Many forms of art and culture, including architecture, music and painting, flourished.

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. Identify the correct chronological order of the Delhi Sultanate dynasties.

   A) Mamluks → Khaljis → Tughluqs → Sayyids → Lodis ( )

   B) Khaljis → Mamluks → Tughluqs → Sayyids → Lodis

   C) Mamluks → Tughluqs → Khaljis → Sayyids → Lodis

   D) Mamluks → Khaljis → Sayyids → Tughluqs → Lodis

2. The primary purpose of the Mansabdari system in Akbar's administration

   A) To maintain a permanent central army ( )

   B) To maintain a decentralized army

   C) To reduce the number of officers

   D) To promote trade and commerce

AP SCERT

https://aravathiteacher.com



ముగించే ముందు ...

→ ఈ కాలంలో తుర్కిక్, ఆఫ్ఘన్ మరియు మొఘల్ దళాల నేతృత్వంలో అనేక విదేశీ దండయాత్రలు జరిగాయి, దీని ఫలితంగా విస్తృత విధ్వంసం, పాత రాజవంశాల పతనం మరియు రాజ్యాలు మరియు సామ్రాజ్యాల పెరుగుదల మరియు పతనం సంభవించాయి. నిరంతర యుద్ధాలు, పొత్తులు మరియు విజయాలు భారతదేశ రాజకీయ సరిహద్దులను పునర్నిర్మించాయి.

→ ఆ కాలంలో మతపరమైన అసహనం అనేక సందర్భాల్లో కనిపించింది. వివిధ వర్గాల ప్రజలు కొన్నిసార్లు పాలకుల నుండి తీవ్రమైన హింసను ఎదుర్కొన్నారు, అయితే కొంతమంది పాలకులు ఇతరులకన్నా విశాల దృక్పథం కలిగి ఉన్నారు.

→ వ్యవసాయం మరియు వాణిజ్యం విస్తరించాయి, భారతదేశ సంపద, విస్తృత ప్రపంచంతో అనుసంధానాలు మెరుగుపడ్డాయి. అయినప్పటికీ సాధారణ ప్రజల ఆర్థిక పరిస్థితి సాధారణంగా కష్టతరంగానే ఉంది.

→ భారతీయ సమాజం పట్టణాలు, నగరాలు, దేవాలయాలు మరియు ఆర్థిక వ్యవస్థలోని ఇతర అంశాలను పునర్నిర్మించడంలో అనుకూలత మరియు పునరుత్తేజం కనబరిచింది. అదే సమయంలో, సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకోవడానికి మరియు కొత్త సాంస్కృతిక వ్యక్తీకరణలను సృష్టించడానికి స్వదేశీ మరియు విదేశీ అంశాలను కలపడానికి మార్గాలను కనుగొంది. వాస్తుశిల్పం, సంగీతం మరియు చిత్రలేఖనంతో సహా అనేక రకాల కళలు, సంస్కృతులు అభివృద్ధి చెందాయి.

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. 1. ఢిల్లీ సల్తనత్ రాజవంశాల సరైన కాలక్రమాన్ని గుర్తించండి. ( )

   ఎ) మామ్లూకులు → ఖల్జీలు → తుగ్లక్‌లు → సయ్యద్‌లు → లోడీలు

   బి) ఖల్జీలు → మామ్లూకులు → తుగ్లక్‌లు → సయ్యద్‌లు → లోడీలు

   సి) మామ్లూకులు → తుగ్లక్‌లు → ఖల్జీలు → సయ్యద్‌లు → లోడీలు

   డి) మామ్లూకులు → ఖల్జీలు → సయ్యద్‌లు → తుగ్లక్‌లు → లోడీలు

2. అక్బర్ పరిపాలనలో మన్సబ్దారీ వ్యవస్థ యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం ( )

   ఎ) శాశ్వత కేంద్రీకృత సైన్యాన్ని నిర్వహించడం

   బి) వికేంద్రీకృత సైన్యాన్ని నిర్వహించడం

   సి) అధికారుల సంఖ్యను తగ్గించడం

   డి) వ్యాపార వాణిజ్యాన్ని ప్రోత్సహించడం

AP SCERT

https://aravathiteacher.com

3. Compare the political strategies of the Delhi Sultanate and the Mughals. What similarities and differences existed between them?
4. Why did kingdoms like the Vijayanagara Empire and the Ahom Kingdom manage to resist conquest for a longer time compared to others? What geographical, military, and social factors contributed to their success?
5. Imagine you are a scholar in the court of Akbar or Krishnadevaraya. Write a letter to a friend describing the politics, trade, culture, and society you are witnessing.
6. How come Akbar, a ruthless conqueror in his young days, grew tolerant and benevolent after some years? What could have led to such a change?
7. What might have happened if the Vijayanagara Empire had won the Battle of Talikota? Imagine and describe how it could have changed the political and cultural history of south India.
8. Many values promoted by early Sikhism, including equality, seva, and justice, remain relevant today. Select one of these values and discuss how it remains relevant in contemporary society.
9. Imagine you are a trader in a port city (Surat, Calicut or Hooghly). Describe the scenes you see as regards goods, people you trade with, movement of ships, etc.
10. How did foreign invasions and the rise of new dynasties reshape India's political boundaries during this period?

AP SCERT



https://aravathiteacher.com

3. ఢిల్లీ సల్తనత్ మరియు మొఘలుల రాజకీయ వ్యూహాలను పోల్చండి. వాటి మధ్య ఉన్న సారూప్యతలు మరియు వ్యత్యాసాలు ఏమిటి?

4. ఇతరులతో పోలిస్తే విజయనగర సామ్రాజ్యం, అహోం రాజ్యం వంటి రాజ్యాలు ఎక్కువ కాలం పాటు దండయాత్రలను ఎందుకు నిరోధించగలిగాయి? వారి విజయానికి ఏ భౌగోళిక, సైనిక, సామాజిక కారకాలు దోహదపడ్డాయి?

5. మీరు అక్బర్ లేదా కృష్ణదేవరాయల ఆస్థానంలోని ఒక పండితుడని ఊహించుకోండి. మీరు గమనించిన రాజకీయ వాణిజ్యం, సంస్కృతి, సమాజాన్ని వివరిస్తూ మీ స్నేహితునికి ఒక లేఖ రాయండి.

6. యవ్వనంలో కఠిన మైన విజేతగా పేరుపొందిన అక్బర్, కొన్ని సంవత్సరాల తర్వాత సహనశీలిగా, దయగలవాడిగా ఎలా మారాడు? అటువంటి మార్పుకు ఏది దారితీసి ఉండవచ్చు?

7. ఒకవేళ విజయనగర సామ్రాజ్యం తళ్ళికోట యుద్ధంలో గెలిచి ఉంటే ఏమై ఉండేది? అది దక్షిణ భారతదేశ రాజకీయ, సాంస్కృతిక చరిత్రను ఎలా మార్చి ఉండేదో ఊహించి, వివరించండి.

8. సమానత్వం, సేవ, న్యాయం వంటి తొలి సిక్కుమతం ప్రోత్సహించిన అనేక విలువలు నేటికీ అమలులో ఉన్నాయి. ఈ విలువల్లో ఒకదాన్ని ఎంచుకుని, అది సమకాలీన సమాజంలో ఎలా అనుసరించ బడుతుందో చర్చించండి.

9. మీరు ఒక ఓడరేవు నగరంలో (సూరత్, కాలికట్ లేదా హుగ్లీ) వ్యాపారి అని ఊహించుకోండి. సరుకులు, మీరు వ్యాపారం చేసే వ్యక్తులు, ఓడల రాకపోకలు మొదలైన వాటికి సంబంధించి మీరు చూసే దృశ్యాలను వివరించండి.

10. ఈ కాలంలో విదేశీ దండయాత్రలు మరియు కొత్త రాజవంశాల ఆవిర్భావం భారతదేశ రాజకీయ సరిహద్దులను ఎలా పునర్నిర్మించాయి?

AP SCERT

https://aravathiteacher.com

The Rise of the Marathas

CHAPTER

3

LEARNING OUT COMES

The student will be able to :

- → Understand the impact of the Bhakti Movement on the rise of Marathas. (CG -1)
- → Explain the role of Shivaji in laying strong foundation for the Maratha kingdom. (CG -4)
- → Describe the role of Marathas in the expansion of kingdom after Shivaji. (CG -2)
- → Understand the Civil, Unitary, Maritime, Judicial and Cultural contribution of the Marathas. (CG -4)
- → Appreciate the role of the mighty Maratha women rulers. (CG -1)

"Among the merchants, the hat-wearers like the Portuguese, the English, the Dutch, the French and the Danes also conduct trade. But they are not like other merchants.... They are fully intent on entering this land, increasing their territory and propagating their religion. They are obstinate people, and navy and gunpowder are their chief weapons. Their traffic should be controlled, and they shouldn't be allowed to build strong buildings."

— Ramachandrapant Amatya, adnypatra (1715)

Fig. 3.1. Raigad Fort, Maharashtra, with the grand entrance to the palace where Chhatrapati Shivaji Maharaj was crowned in 1674, marking the formal beginning of the Maratha Empire.



The Big Questions ?

1. *Who were the Marathas? How did they manage to become the largest pan-Indian power before the British took over?*
2. *What were some features of their governance?*
3. *What impact did the Maratha Empire leave in Indian history?*

© SCERT

https://maravathiteacher.com

అధ్యాయం

3

మరాఠాల ఆవిర్భావం

B8Q5T7

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

→ భక్తి ఉద్యమం మరాఠాల ఆవిర్భావం పై చూపిన ప్రభావాన్ని అవగాహన చేసుకుంటారు. **(CG -1)**

→ మరాఠా రాజ్యానికి గట్టి పునాదిని ఏర్పరచడం లో శివాజీ యొక్క పాత్రను వివరిస్తారు. **(CG -4)**

→ శివాజీ అనంతరం రాజ్య విస్తరణలో మరాఠాల పాత్రను వివరిస్తారు. **(CG -2)**


→ పౌరసేవ, ఐక్యత, నౌకా వాణిజ్యం, న్యాయపరిపాలన మరియు సాంస్కృతిక రంగాలలో మరాఠాల కృషిని అవగాహన చేసుకుంటారు. **(CG -4)**


→ మరాఠా మహిళా పాలకుల యొక్క పరాక్రమాన్ని ప్రశంసిస్తారు. **(CG -1)**

"భారతదేశంలో వర్తకం చేసేవారిలో, తలపాగా ధరించేవారైన పోర్చుగీసు, ఇంగ్లీష్, డచ్, ఫ్రెంచ్ మరియు డెన్మార్క్ వర్తకులు కూడా ఉండేవారు. కానీ వారు ఇతర వ్యాపారుల వలె కేవలం వ్యాపార దృక్పథం కలవారు మాత్రమే కాదు. ఈ దేశంలో ప్రవేశించాలని, వారి ప్రాబల్యం విస్తరించాలని, వారి మతాన్ని ప్రచారం చేయాలని స్పష్టమైన ఉద్దేశ్యం కలవారు. పట్టుదల గల సైన్యం, నౌకాదళం మరియు ప్రేలుడు పదార్థాలు వారికి ముఖ్యమైన ఆయుధాలు. వారి రాకను నియంత్రించాలి, పటిష్టమైన వారి కోటల నిర్మాణాన్ని అనుమతించకూడదు."

– రామచంద్రపంత్ అమాత్య, ఆజ్ఞాపత్ర (1715)

చిత్రం 3.1 మహారాష్ట్రలోని రాయగఢ్ కోట: 1674లో ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన రాజప్రాసాద ప్రధాన ద్వారం. ఇది మరాఠా సామ్రాజ్య అధికార అరంభానికి గుర్తుగా నిలిచింది.





ప్రధాన ప్రశ్నలు ?

1. మరాఠాలు ఎవరు? బ్రిటిష్‌వారి రాకకు ముందు వారు భారతదేశమంతటా శక్తివంతమైనవారిగా ఎలా మారారు?
2. వారి ప్రభుత్వ నిర్వహణా విధానంలో ముఖ్య అంశాలు ఏమిటి?
3. భారతదేశ చరిత్రలో మరాఠా సామ్రాజ్యం యొక్క ప్రభావం ఏమిటి?

© SCERT

https://aravathiteacher.com




Fig.3.2.

WHO ARE THE MARATHAS?

The Marathas are a group of people native to the Deccan plateau, more specifically present-day Maharashtra. They are identified with the language they speak Marathi which has had a rich and continuous literary history since the 12th century. In this chapter, we will see them rise as a powerful political entity that will alter the course of India's history.




Fig. 3.3. Sant Ramdas




Fig. 3.4. Postal stamp showing Sant Tukaram

During the 13th century, most of Maharashtra was ruled by the Yadava dynasty with Devagiri (presentday Daula tabad) as its capital. In the early 14th century, the Yadava dynasty was overcome by the Khilji Sultanate from Delhi.

Amidst such political changes, the cultural traditions continued, particularly those related to bhakti (devotion to the divine or a particular deity).

AP SCERT


https://aravathiteacher.com



చిత్రం:3.2

మరాఠాలు ఎవరు?

దక్కన్ పీఠభూమిలో ప్రత్యేకించి నేటి మహారాష్ట్ర ప్రాంతంలో నివసించే స్థానిక ప్రజలే మరాఠాలు. వారు మాట్లాడే 'మరాఠీ' భాష ఆధారంగా గుర్తింపు పొందిన వీరికి 12వ శతాబ్దం నుండి సుసంపన్నమైన, సమగ్రమైన సాహిత్య చరిత్ర ఉన్నది. భారతదేశ చరిత్ర గతిని మార్చగల వారి ఉన్నతిని, రాజకీయ అస్థిత్వాన్ని గురించి మనం ఈ పాఠంలో చర్చించుకుందాం.



చిత్రం: 3.3 సంత్ రామ్‌దాస్




చిత్రం: 3.4 సంత్ తుకారం
తపాల స్టాంప్

13వ శతాబ్దంలో మహారాష్ట్రలోని అధిక భాగం దేవగిరిని (నేటి దౌలతాబాద్) రాజధానిగా చేసుకొని పరిపాలించిన 'యాదవ వంశం' పాలనలో ఉండేది. 14వ శతాబ్ది నాటికి ఢిల్లీ సుల్తానులలోని ఖిల్జీ వంశస్థులు యాదవ రాజ్యాన్ని ఆక్రమించారు.

ఇలాంటి రాజకీయ అస్థిరత మధ్య కూడా సంస్కృతి సంప్రదాయాలు ముఖ్యంగా భక్తికి (దైవత్వాన్ని లేక ప్రత్యేక దేవతను ఆరాధించుట) సంబంధించిన ఆచారాలు కొనసాగించబడ్డాయి.

AP SCERT

https://aravathiteacher.com



Between the 7th and the 17th centuries, for spiritual up lift ment, saints and seekers from several parts of India preferred the path of bhakti to merely external ritualism. These saints, coming from diverse sections of society, composed devotional songs and poetry in the languages of the masses, which allowed their messages to travel far and wide.

Literary history: The historical development of writings in prose or poetry in a particular language.

LET'S EXPLORE


Have you ever heard the term 'bhakti'? What does it mean to you? Choose a bhakti saint from any part of India and learn about their life, their teachings, and the message they shared. You can also find one of their poems or *bhajans* and share it with your classmates.

In Maharashtra, many saints like Dnyaneshwar, Namdev, Tukaram, Ramdas, etc., gained popularity at this time. They helped translate important texts like the Upanichads and the Bhagavad Gita into Marathi, making their philosophy accessible to the people. Some also focused on social organisation and political awareness, similar to the Sikh gurus. As a result, the society acquired a solid cultural foundation, which later helped the Marathas to organise themselves into a political power.

By the 17th century, some Maratha chiefs made early attempts at establishing sovereignty, but they proved unsuccessful until Shivaji rose to power and brought the Marathas together. But who was Shivaji?

AP SCERT

https://aravathiteacher.com



భారతదేశంలోని అనేక ప్రాంతాలలో 7 నుండి 17 శతాబ్దాల మధ్య కాలంలో అనేకమంది సాధువులు, గురువులు బాహ్య ఆచారాలకంటె భక్తి మార్గానికి ప్రాధాన్యతనిస్తూ ఆధ్యాత్మిక ఉన్నతికి పూనుకొన్నారు. సమాజంలోని విభిన్న వర్గాల నుండి వచ్చిన ఈ సాధువులు సామాన్య ప్రజల వాడుక భాషల్లో అనేక భక్తిగీతాలు, పద్యాలు స్వరపరుస్తూ, వారి బృందాల ద్వారా విస్తృత ప్రభావాన్ని కలిగించారు.

సాహిత్యచరిత్ర : ఒక ప్రత్యేక భాషలో గద్య లేదా పద్య రచనల చారిత్రక పరిణామ క్రమం.

అన్వేషిద్దాం

మీరు ఎప్పుడైనా **'భక్తి'** అనే పదం విన్నారా? దాని అర్థం మీకు తెలుసా? భారతదేశంలోని ఒక భక్తి ఉద్యమకారుని జీవితం, వారి బోధనలు, వారు వ్యాపింపజేసిన సందేశము గురించి తెలుసుకోండి. వారి భజనలు లేదా పద్యాలలో ఒకదానిని ఎంచుకొని తరగతిలో మీ స్నేహితులతో పంచుకోండి.

మహారాష్ట్రలో జ్ఞానేశ్వర్, నామదేవ్, తుకారాం, రామదాస్ వంటి సాధువులు ఆ సమయంలో ప్రసిద్ధి చెందినవారు. ఉపనిషత్తులు, భగవద్గీత వంటివాటిని వారు మరాఠీ భాషలోకి అనువదించుటకు సహాయపడటం వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలకు వారి తత్వం సులభంగా అర్థమయ్యింది. సిక్కు గురువుల వలె వీరిలో కొందరు సామాజిక సంస్థలు మరియు రాజకీయ అవగాహన పట్ల కూడా దృష్టి సారించారు. ఫలితంగా సమాజంలో ఏర్పడిన దృఢమైన సాంస్కృతిక పునాది, తర్వాత కాలంలో మరాఠాలు గొప్ప రాజకీయ శక్తిగా వ్యవస్థీకృతం కావడానికి దోహదం చేసింది.

17వ శతాబ్దం నాటికి కొందరు మరాఠా యోధులు సార్వభౌమాధికారాన్ని స్థాపించడానికి ప్రాథమిక ప్రయత్నాలు చేసినప్పటికీ శివాజీ అధికారంలోకి వచ్చి మరాఠీలను ఏకం చేసేవరకు. విజయవతం కాలేదు. ఇంతకీ శివాజీ ఎవరు?

AP SCERT

https://aravathiteacher.com

Foundation of Maratha Power and the Rise of Shivaji



Fig. 3.5. A painting of Shivaji made in the 1680s (British Museum)

In 1630, Shivaji was born in the **Bhonsle clan** to Shahji and Jijabai. At the time, Shahji served the Deccan sultanates and was often away from his family. Meanwhile, in his *jagir* at Pune, Shivaji grew up under the watchful eyes of Jijabai and some trusted officials, receiving values and a good education. At this time, the Pune region was deeply affected by constant infighting between the Deccan sultans whom the Marathas served, which caused much hardship for the common people.

When he was just 16, Shivaji launched military campaigns, first consolidating his hold over the Pune region by capturing neglected and unoccupied forts and strengthening their defences. His vision of a sovereign kingdom or 'Swarjya' grew over the years, extending to political, economic and cultural aspects, which we will explore in this chapter.

***Jagir:** A jagir was a piece of land given by a king or ruler to someone (usually a noble or soldier) as a reward for their service. The person who got the jagir could collect taxes from the land and use the money to take care of their needs or help the king when needed.*



Fig. 3.6. The Sindhudurg Fort near the Maharashtra-Goa border is one of the several naval fortifications built by the Marathas.

© NCERT

https://maravathiteacher.com

మరాఠా అధికార స్థాపన, శివాజీ విజృంభణ



చిత్రం 3.5 1680లో చిత్రించిన శివాజీ తైలవర్ణచిత్రం, బ్రిటీష్ మ్యూజియం

శివాజీ 1630వ సంవత్సరంలో భోంస్లే వంశానికి చెందిన షాజీ, జిజియాబాయి లకు జన్మించారు. శివాజీ తండ్రి షాజీ ఆ సమయంలో దక్కన్ సుల్తానుల కొలువులో పని చేస్తుండటం వలన తరచూ కుటుంబానికి దూరంగా ఉండవలసి వచ్చేది. కానీ పుణే వద్దనున్న అతని జాగీరులో తల్లి జిజియాబాయి, నమ్మకస్తులైన కొందరు అధికారుల పర్యవేక్షణలో శివాజీ పెరుగుతూ, విలువలతో కూడిన విద్యను అభ్యసించాడు. ఆ సమయంలో పుణే ప్రాంతం మరాఠాలు సేవలందించే దక్కన్ సుల్తానుల మధ్య నిరంతర అంతర్యుద్ధం కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యింది. దీనివలన సామాన్య ప్రజలు తీవ్ర మైన ఇబ్బందులు పడ్డారు.

శివాజీ కేవలం 16 సం॥ల వయస్సులో సైనిక దండయాత్రలను ప్రారంభించి, నిర్లక్ష్యానికి గురైన కోటలను ఆక్రమించి, వాటి రక్షణను పటిష్టం చేయటం ద్వారా మొదట పుణే ప్రాంతంపై పట్టు సాధించాడు. సార్వభౌమ రాజ్యం లేదా స్వరాజ్యం గురించి ఆయనకున్న దృష్టి కాలక్రమేణా పెరుగుతూ, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలకు విస్తరించింది. వీటి గురించి మనం ఈ ఆధ్యాయంలో తెలుసుకుందాం.

శివాజీ రాజ్యం అతిశీఘ్రంగా భారతదేశ పశ్చిమ తీరానికి విస్తరించింది.

జాగీర్ : రాజు లేదా పరిపాలకుడు తన వద్ద సేవ చేసిన ఉన్నతోద్యోగి లేదా సైన్యాధికారికి సేవలకు ప్రతిఫలంగా ఇచ్చే భూభాగమే జాగీర్. జాగీర్ పొందిన వ్యక్తి తన జాగీర్ నుండి పన్నులు వసూలు చేసుకొని అనుభవించవచ్చు లేదా రాజుకు అవసరమైన సందర్భంలో సహకరించవచ్చు.



చిత్రం 3.6 సింధు దుర్గ్ కోట: మహారాష్ట్ర – గోవా సరిహద్దులో సముద్ర తీరంలో మరాఠాలు నిర్మించిన అనేక కోటలలో ఇది ఒకటి.

https://aravathiteacher.com

Shivaji's kingdom soon expanded to India's west coast, and to secure access to the resources of coastal regions, he felt the need to establish a navy. This was a truly revolutionary step at the time. By comparison, the Bijapur Sultanate (ruled by the Adil Shahi dynasty), maintained merchant ships but did not possess a fulltime naval force which could protect the coast; even the Mughal Empire's use of a navy was very limited. Thus, the Maratha Navy was born, whose exploits became legendary.

To protect his people from powerful enemies, Shivaji had recourse to the tactic of guerrilla warfare, which uses small groups of people in a focused way, with speed, surprise, and knowledge of the terrain to defeat bigger armies. His successes soon invited the wrath of the Bijapur Sultanate, which sent the veteran general Afzal Khan to confront him. Shivaji and his advisers managed to convince Afzal Khan to meet him for a one-on-one meeting at the foot of the Pratapgad fort amid thick forests. There, Shivaji killed Afzal Khan, and the Marathas, hidden in the mountains, routed the Khan's army with guerrilla attacks.



THINK ABOUT IT



If you could time-travel and meet Shivaji, what three questions would you ask him and why?



DON'T MISS OUT



The wgh nakh is a small weapon shaped like a tiger's claw, which Shivaji used to kill Afzal Khan in close combat.



Fig. 3.7. Wgh nakh or the 'tiger's claw'.



LET'S EXPLORE



Try to find out more about guerrilla warfare. Which other countries in the world adopted this method? What geographical advantages did they utilise for this? Discuss your findings in groups.

Soon afterwards, the Mughal nobleman Shaista Khan invaded Shivaji's territories with a big army for three years. Finally, with only a few soldiers, Shivaji raided Shaista Khan's camp at night. The Khan barely escaped from the raid, losing a few fingers, and promptly left Maharashtra. This daring raid resembles the modern-day surgical strike.

***Surgical strike:** A military attack intended to damage only a specific target, with no or minimal damage to other people or infrastructure.*

AP SCERT

https://aravathiteacher.com

తీరప్రాంతంలో ఉన్న వనరుల రక్షణకు నౌకాదళ నిర్మాణం అవసరమని ఆయన భావించాడు. ఇది ఆ రోజుల్లో చాలా విప్లవాత్మకమైన చర్యగా భావించబడినది. బీజాపూర్ సుల్తానులు (ఆదిల్‌షాహి వంశం) వాణిజ్య నౌకలను కలిగియున్నారు కానీ పూర్తిస్థాయి యుద్ధనౌకలుగానీ, తీరప్రాంత రక్షణకవచంగానీ లేవు. మొఘలులకు చాలా పరిమిత స్థాయి నౌకాదళం మాత్రమే ఉండేది. ఆ విధంగా ఆవిర్భవించిన మరాఠా నౌకాదళ సాహసకృత్యాలు తర్వాత కాలంలో చరిత్రాత్మకంగా మారాయి.

శక్తివంతులైన శత్రువుల నుండి తన ప్రజలను రక్షించుకోవడానికి శివాజీ వ్యూహాత్మకమైన 'గెరిల్లా' యుద్ధ తంత్రాన్ని అవలంబించాడు. ఈ పద్ధతిలో తక్కువ మంది వ్యక్తులతో కూడిన బృందాలు వేగం, ఆకస్మికదాడులు, స్థానిక భౌగోళిక పరిస్థితులపై ఉన్న పట్టుతో పెద్ద సైన్యాలను సైతం ఓడిస్తాయి. ఆయన విజయాలు బీజాపూర్ సుల్తాన్ ఆగ్రహానికి గురయ్యాయి. దీనితో ఆ రాజ్యం శివాజీని ఎదుర్కోడానికి అనుభవజ్ఞుడైన జనరల్ అఫ్జల్‌ఖాన్‌ను పంపింది. దట్టమైన అడవుల మధ్య ఉన్న ప్రతాప్ ఘడ్‌కోట దిగువన ముఖాముఖిగా కలవడానికి శివాజీ, ఆయన సలహాదారులు అఫ్జల్‌ఖాన్‌ను ఒప్పించగలిగారు. అక్కడ శివాజీ అఫ్జల్‌ఖాన్‌ను చంపగా, పర్వతాలలో దాగియున్న మరాఠాలు గెరిల్లా దాడులతో ఖాన్ సైన్యాన్ని తుదముట్టించాయి.

ఆలోచించండి

ఒక వేళ మీరు కాలగమనంలో వెనక్కి ప్రయాణించి శివాజీని కలువగలిగితే మీరు ఆయనను ఏ మూడు ప్రశ్నలు అడుగుతారు? ఎందుకు?

తప్పక తెలుసుకోండి

పులిగోళ్ళ వలె తయారుచేయబడిన చిన్న ఆయుధాన్ని 'వాఘ్ నఖ్' అంటారు. పరస్పర పోరాటంలో అఫ్జల్ ఖాన్‌ను చంపడానికి శివాజీ దీనినే ఉపయోగించాడు.



చిత్రం 3.7 వాఘ్ నఖ్

అన్వేషిద్దాం

గెరిల్లా యుద్ధ తంత్రం గురించి మరింత తెలుసుకోండి. ఈ పద్ధతిని అనుసరించిన ఇతర దేశాలు ఏమైనా ఉన్నాయా? ఎలాంటి భౌగోళిక అనుకూలతను వారు దీని కోసం ఉపయోగించుకొని ఉంటారు? మీరు తెలుసుకున్న విషయాలను మీ బృందాలతో చర్చించండి.

వెనువెంటనే మొఘల్ ప్రముఖుడు షయిస్తఖాన్ శివాజీ రాజ్యంపై 3 సంవత్సరాల పాటు పెద్ద సైన్యంతో దండయాత్ర చేశాడు. చివరికి శివాజీ అతి కొద్దిమంది సైనికులతో షయిస్తఖాన్ శిబిరంపై రాత్రిపూట గెరిల్లా దాడి చేయగా, గాయపడి చేతి వేళ్లను కోల్పోయిన షయిస్తఖాన్ ప్రాణాలను కాపాడుకొని మహారాష్ట్ర నుండి నిష్క్రమించాడు. శివాజీ యొక్క సాహసోపేతమైన ఈ దాడులు నేటి కాలంలోని సర్జికల్ స్ట్రైక్స్‌ను పోలియున్నాయి.

సర్జికల్ స్ట్రైక్ : ఇతర ప్రాంతాలకు, ప్రజలకు నష్టం కలుగుకుండా, కేవలం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ధ్వంసం చేసేందుకు చేపట్టే సైనిక దాడిని సర్జికల్ స్ట్రైక్ అంటారు.

AP SCERT

https://aravathiteacher.com

As a retaliatory action for the three-year-long wave of attacks, Shivaji sacked Surat, a wealthy port city of the Mughal Empire (in present-day Gujarat). There, he obtained enormous treasure worth almost one crore of rupees, an extremely large sum for the time. However, he was careful not to attack religious places and even spared the house of Mohandas Parekh, a charitable man. He sacked Surat again after a few years. These events became so famous that they appeared in the London Gazette, an English newspaper of the time, which conveyed how Shivaji wrote to all European diplomatic agents in Surat, demanding 'immediate presents of money', failing which he would 'return and ruin that city'.

The sacking of Surat was a great insult to the might and prestige of the Mughal Empire. Therefore, Aurangzeb sent Jai Singh, a distinguished Rajput general, to defeat Shivaji. Against him, Shivaji had to concede defeat at Purandar Fort (near Pune) and enter into a treaty. He had to give up a sizeable part of his kingdom, and his son Sambhaji had to enter Mughal service.

Shivaji was persuaded by Jai Singh to visit the Mughal court at Agra, where he was made to stand before Aurangzeb, and a Mughal general whom he had defeated earlier. Incensed at this insult, Shivaji stormed out of the court, following which Aurangzeb put him under house arrest. To escape this, Shivaji devised a strategy he started distributing gifts to holy men and Mughal generals. The gifts often contained fruits and sweets, packed in big baskets. The guards initially checked them, but soon stopped doing so; expecting this, Shivaji and his son Sambhaji hid themselves in the baskets and made their escape. Aurangzeb could never capture Shivaji again.



Fig. 3.8. A court scene with Shivaji on his throne receiving visitors (panel in Chhatrapati Shivaji Maharaj Park, Mumbai)

A few years later, in 1674, Shivaji was coronated as king with full Vedic rites at the strong mountain fortress of Raigad. His formal title after the coronation was **'Shri Raja Shiva Chhatrapati'**, and like some past rulers, he started his own era, the ***Rajyabhisheka shaka.***

AP SCERT

https://maravathiteacher.com

తన రాజ్యంపై 3 సంవత్సరాలపాటు జరిగిన సుదీర్ఘ దాడులకు ప్రతీకారంగా మొఘల్ సామ్రాజ్యంలోని సుసంపన్న రేవు పట్టణమైన సూరత్ (నేటి గుజరాత్)ను శివాజీ కొల్లగొట్టాడు. ఫలితంగా అక్కడ నుండి అపారమైన కోటి రూపాయల నిధిని (ఆ రోజుల్లో ఇది చాలా ఎక్కువ మొత్తం) సొంతం చేసుకున్నాడు. ఈ దాడుల సమయంలో ఇతర మతాల ప్రార్థనా మందిరాలు ధ్వంసం కాకుండా జాగ్రత్తలు తీసుకొన్నాడు. మంచి దాత, ప్రజలకు సహాయం చేసే మోహన్ దాస్ పరేఖ్ అనే వ్యక్తి యొక్క ఆస్తులకు కూడా ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త వహించాడు. కొద్ది సంవత్సరాల తర్వాత మరోసారి సూరత్‌ని శివాజీ కొల్లగొట్టాడు. ఈ సంఘటనలు ఎంతగా ప్రసిద్ధి చెందాయంటే, ఆ కాలంలో ఆంగ్ల వార్తాపత్రిక లండన్ గెజిట్‌లో అవి ప్రచురితమయ్యాయి. శివాజీ సూరత్ లోని అందరు యూరోపియన్ దౌత్యవేత్తలకు ఎలా లేఖలు వ్రాశారో, వెంటనే డబ్బు, బహుమతులు డిమాండ్ చేశారో, లేకుంటే అతను తిరిగివచ్చి ఆ నగరాన్ని నాశనం చేస్తాడని అందులో తెలియజేయబడింది.

సూరత్ ముట్టడి మొఘల్ సామ్రాజ్య శక్తికి మరియు ప్రతిష్ఠకు పెద్ద అవమానంగా నిలిచింది. అందువల్ల శివాజీని ఓడించాడానికి ఔరంగజేబు ప్రముఖ రాజపుత్ర సైనికాధికారి జైసింగ్‌ను పంపాడు. ఆయనతో జరిగిన యుద్ధంలో శివాజీ తన ఓటమిని అంగీకరించి పుణే సమీపంలోని పురంధర్‌కోట వద్ద ఒప్పందం చేసుకోవాల్సివచ్చింది. శివాజీ తన రాజ్యంలో ఎక్కువ భాగాన్ని వదులుకోవాల్సి వచ్చింది. శివాజీ కుమారుడు శంభాజీ మొఘలుల సేవలో చేరాల్సి వచ్చింది.

అగ్రాలోని మొఘల్ దర్బారును సందర్శించవలసినదిగా జైసింగ్ శివాజీని ఒప్పించాడు. అక్కడ శివాజీని ఔరంగజేబు, శివాజీ గతంలో ఓడించిన ఒక మొఘల్ సైనికాధికారిముందు నిలబెట్టాడు. ఈ అవమానంతో అగ్రహించిన శివాజీ దర్బారు నుండి బయటకు వచ్చాడు. దీంతో ఔరంగజేబు శివాజీని గృహనిర్భంధం చేశాడు. దీని నుండి తప్పించుకోడానికి శివాజీ ఒక వ్యూహాన్ని రచించాడు. శివాజీ సాధువులకు, మొఘల్ సైన్యాధికారులకు బహుమతులు పంపిణీ చేయడం ప్రారంభించాడు. ఆ బహుమతులలో పండ్లు మరియు తీపి పదార్థాలు ఉండేవి. వాటిని పెద్ద బుట్టలలో పెట్టేవారు. రక్షక భటులు మొదట్లో వాటిని తనిఖీ చేశారు. కానీ తరువాత తనిఖీ చేయడం ఆపివేశారు. దీని ముందుగానే ఊహించిన శివాజీ, అతని కుమారుడు శంభాజీ ఆ బుట్టలలో దాక్కొని అక్కడి నుండి తప్పించుకున్నారు. ఆ తరువాత ఎప్పుడూ ఔరంగజేబు శివాజీని పట్టుకోలేకపోయాడు.



చిత్రం 3.8 శివాజీ తన దర్బారులో సింహాసనంపై కూర్చొని సంధర్శకులను కలుస్తున్న ఒక దృశ్యం. (ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ పార్కులోని చిత్ర ఫలకం)

కొన్ని సంవత్సరాల తర్వాత 1674లో దృఢమైన రాయఘడ్ దుర్గంలో పూర్తి వేదోక్త విధివిధానాల ప్రకారం శివాజీ పట్టాభిషేకం జరిగింది. పట్టాభిషేకం తర్వాత 'శ్రీ రాజా శివ ఛత్రపతి' బిరుదును వహించారు. గత భారతీయ పాలకుల వలె శివాజీ కూడా 'రాజ్యాభిషేక శకం' పేరుతో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించారు.

https://aravathiteacher.com

After this, Shivaji embarked upon a **conquest of the South**, also referred to as the *dakshina-digvijaya*, which included the important and then ill-defended region of present-day northern Tamil Nadu and parts of Karnataka (see map in Fig. 3.9). This southern extension later gave the Marathas great strategic depth against the Mughal invasion.

DON'T MISS OUT

While in the South, Shivaji forbade the Dutch from trading slaves. At the time, most Europeans were capturing and selling Indians as slaves and encountered no opposition from Indian powers, until Shivaji intervened. His stance on this abuse showed his deep concern for his subjects.




Fig. 3.9. Shivaji's Kingdom about 1680 (Ekoji's role is explained later in the chapter).


© NCERT not to be republished

https://maravathiteacher.com

ఆ తర్వాత శివాజీ దక్షిణ దండయాత్రకు సిద్ధమయ్యారు. దీనిని **'దక్షిణ దండయాత్ర'** గా కూడా పిలుస్తారు. నేటి ఉత్తర తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు (చిత్రం 3.9ని చూడండి.) దీనిలో ఉన్నాయి. ఈ దక్షిణ ప్రాంత విస్తరణ మరాఠాలకు తర్వాత కాలంలో మొఘలుల వ్యతిరేక దండయాత్రల సమయంలో వ్యూహాత్మకంగా ఎంతో ఉపయోగపడింది.

తప్పక తెలుసుకోండి

దక్షిణ దండయాత్రలో ఉన్నప్పుడు శివాజీ, డచ్‌వారి బానిస వ్యాపారాన్ని నిషేధించారు. ఆ సమయంలో చాలామంది ఐరోపావారు భారతీయులను బానిసలుగా బంధించి, అమ్ముకునేవారు. శివాజీ జోక్యం చేసుకొనే వరకు ఏ భారతీయ రాజు నుండి బ్రిటీష్ వారు అటువంటి వ్యతిరేకతను ఎదుర్కోలేదు. ఈ దురాగతంపై ఆయన చూపిన వైఖరి తన ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది.



చిత్రం 3.9 1680లో శివాజీ రాజ్యం అధ్యాయంలో (ఎకోజి పాత్ర తరువాత వివరించబడుతుంది.)

AP SCERT

https://aravathiteacher.com

A fever claimed Shivaji's life when he was fifty. He was a master strategist and a true visionary, and within his lifetime, his exploits had become legendary across India and beyond. The Europeans compared him with ancient generals like Alexander, and the Bundela prince Chhatrasal was so inspired by Shivaji's struggle against the Mughals that he managed to create an independent kingdom of Bundelkhand (divided between present-day Uttar Pradesh and Madhya Pradesh). The famous Hindi poet Bhushan specifically came to Maharashtra to meet Shivaji and composed poems in his praise, some of which remain famous to this day.

LET'S EXPLORE

Pick an event from Shivaji's life and, with your classmates, stage it as a play.

The Marathas after Shivaji



Fig. 3.10. Chhatrapati Shahu Maharaj (Sambhaji's son), seated right and sporting a falcon, in counsel with Nanasaheb Peshwa

Shivaji had two sons Sambhaji and Rajaram. After Shivaji's death, Sambhaji became the Chhatrapati. The Marathas were then the only obstacle to total Mughal control of the Deccan. Aurangzeb invaded the Deccan and conquered the Bijapur (or Adil Shahi) and Golconda (or Qutb Shahi) Sultanates. He then captured Sambhaji and, after torturing him, executed him. After this, he captured Raigad, the Maratha capital.

After Sambhaji, Rajaram became the Chhatrapati and fled to Gingee (in present-day Tamil Nadu). The Mughal-Maratha conflict thus spread to south India. The Marat has staunchly defended their fortresses and often had the upper hand over the Mughals in battles and skirmishes. Aurangzeb was thus unable to leave the Deccan and died without having succeeded in subduing the Marathas, who emerged as a strong contender to the Mughals.

© NCERT

https://maravathiteacher.com

శివాజీ 50 ఏళ్ల వయసులో తీవ్రమైన జ్వరంతో కన్నుమూశారు. అతను ఒక నిష్ణాతుడైన వ్యూహకర్త. నిజమైన దూరదృష్టిగల నాయకుడు. అతని కాలంలోనే ఆయన సాహస కృత్యాలు భారతదేశం అంతటా మరియు వెలుపల చారిత్రాత్మక గాథలుగా మారాయి. శివాజీని ఐరోపావారు ప్రాచీన గ్రీకు యోధుడు అలెగ్జాండర్ తో పోల్చగా, బుందేల్‌ఖండ్ యువరాజు ఛత్రసాల్ శివాజీ పోరాటాల నుంచి స్ఫూర్తి పొంది, మొఘలులకు వ్యతిరేకంగా పోరాడి స్వతంత్ర బుందేల్‌ఖండ్ (ప్రస్తుతము ఉత్తరప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్ మధ్య ఉన్న ప్రాంతం)ఉన్న రాజ్యాన్ని స్థాపించ గలిగాడు. ప్రముఖ హిందీ కవి భూషణ్ ప్రత్యేకంగా మహారాష్ట్ర వచ్చి, శివాజీని కలిసి అతన్ని ప్రశంసిస్తూ అనేక పద్యాలు రచించారు. వాటిలో కొన్ని నేటికీ ఎంతో ప్రసిద్ధి చెందాయి.

అన్వేషిద్దాం

శివాజీ జీవితంలో ఒక సంఘటనను ఎంచుకొని మీ సహ విద్యార్థులతో కలిసి వేదికపై ప్రదర్శించండి.

శివాజీ అనంతరం మరాఠాలు



చిత్రం 3.10 ఛత్రపతి సాహు మహారాజ్ (శంభాజీ కుమారుడు) నానాసాహెబ్ పీష్వాతో కలిసి కూడివైపు కూర్చుని దేగను ప్రదర్శిస్తున్న దృశ్యం

శివాజీకి శంభాజీ, రాజారామ్ అనే ఇద్దరు కుమారులు గలరు. శివాజీ మరణానంతరం శంభాజీ ఛత్రపతి అయ్యాడు. ఆ సమయంలో దక్కన్ ప్రాంతంలో మొఘలుల పూర్తి నియంత్రణకు మరాఠాలు మాత్రమే అడ్డుగా ఉన్నారు. ఔరంగజేబు దక్కన్‌పై దండయాత్ర చేసి బీజాపూర్ (ఆదిల్ షా మరియు గోల్కొండ (కుతుబ్‌షాహి) సుల్తానులను జయించాడు. తర్వాత కాలంలో శంభాజీని బంధించి, అతన్ని హింసించి తర్వాత ఉరితీశాడు. ఆ తర్వాత మరాఠా రాజధాని రాయఘడ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

శంభాజీ తర్వాత రాజారామ్ ఛత్రపతి అయ్యాడు, రాజధానిని గింజి (తమిళనాడు)కి తరలి వెళ్ళాడు, ఆ విధంగా మొఘల్, మరాఠా ఘర్షణలు దక్షిణ భారత దేశానికి విస్తరించాయి. మరాఠాలు తమ కోటలను పట్టుదలతో రక్షించుకున్నారు. ఆ తరువాత జరిగిన యుద్ధాలలో, చిన్నపాటి ఘర్షణలలో మొఘలులపై తరచుగా పైచేయి సాధించారు. దీనివల్ల ఔరంగజేబు దక్కన్ ప్రాంతాన్ని వదిలి వెళ్ళలేకపోయాడు. మొఘలులకు బలమైన పోటీ దారులుగా ఎదిగిన మరాఠాలను లొంగదీసుకోవడంలో విజయం సాధించకుండానే మరణించాడు.

© NCERT

https://aravathiteacher.com

No longer on the defensive, the Marathas led by Tarabai, Rajaram's queen, made large-scale inroads into Mughal territories, eventually conquering large parts of India. During this rapid expansion, the Marathas themselves underwent a structural transformation. The centralised state from Shivaji's time gave way to a more decentralised structure, still nominally centred around the Chhatrapati, but with the chiefs wielding more power. In particular, the Peshwa (a Persian term for 'prime minister') wielded great influence, even over the Chhatrapati himself. In particular, Peshwa Bajirao I and his son Nanasaheb Peshwa were instrumental in the pan-Indian expansion of the Marathas.

The Marathas brought large parts of India (Fig. 3.11) under their control and generally ruled them well. But with the regional chiefs acquiring more power and autonomy, this also resulted in occasional indiscipline and abuse, in stark contrast with Shivaji's values. For instance, the Marathas' ten-year campaign in Bengal inflicted much cruelty and devastation on the common people.

In their northward expansion, the Marathas briefly controlled the areas of Lahore, Attock and even Peshawar (in modern-day Pakistan). They fought with the Afghans, and despite suffering a disastrous defeat at Panipat in 1761, they quickly recovered during the time of Peshwa Madhavrao I. Under the leadership of Mahadji Shinde (also known as Mahadji Scindia), they went on to recapture Delhi in 1771, which remained under their control till the British captured it three decades later.

In the latter half of the 18th century, the chief rivals of the British in India were the Marathas. Three Anglo-Maratha wars (as they are called) were fought between 1775 and 1818. Owing to the Marathas' increased internal disunity and the superior organisational and technological abilities of the British, they succeeded in ending the Maratha power. In effect, the British took India from the Marathas more than from the Mughals or any other power.

AP SCERT

https://aravathiteacher.com

ఇకపై ఆత్మరక్షణ ధోరణిలో ఉండిపోకుండా రాజారాం రాణి అయిన తారాబాయ్ నాయకత్వంలో మరాఠాలు మొఘల్ భూభాగాల్లోకి భారీగా చొచ్చుకువెళ్ళారు. ఫలితంగా భారతదేశంలోని పెద్ద భూభాగాలను జయించారు. ఈ వేగవంతమైన విస్తరణ సమయంలో మరాఠాలు ఒక నిర్వహణాత్మక మార్పుకు గురయ్యారు. శివాజీ కాలం నాటి కేంద్రీకృత రాజ్యం స్థానంలో మరింత వికేంద్రీకృత వ్యవస్థ వచ్చింది. ఇది పేరుకు మాత్రమే ఛత్రపతి చుట్టూ కేంద్రీకృతమై ఉన్నప్పటికీ, ప్రాంతీయ నాయకులు ఎక్కువ అధికారం కలిగి ఉండేవారు. ముఖ్యంగా పీష్వా (పర్షియన్ భాషలో ప్రధానమంత్రి) ఛత్రపతి కంటే ఎక్కువ ప్రభావాన్ని చూపే వారు. ముఖ్యంగా పీష్వా బాజీరావు-1 మరియు అతని కుమారుడు నానాసాహెబ్ పీష్వా మరాఠాలు భారతదేశమంతటా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు.

మరాఠాలు భారతదేశంలోని చాల భాగాలను తమ నియంత్రణలోకి తెచ్చుకుని బాగా పాలించారు. ప్రాంతీయ అధిపతులు మరింత అధికారం మరియు స్వయంప్రతిపత్తిని పొందడంతో, ఇది అప్పుడప్పుడు క్రమశిక్షణారాహిత్యం మరియు దుర్వినియోగానికి దారితీసింది. ఇది శివాజీ ఆశయాలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఉదాహరణకు బెంగాల్‌లో మరాఠాలు 10 సంత్సరాలపాటు చేసిన దండయాత్ర సామాన్య ప్రజలకు ఎంతో క్రూరత్వాన్ని, వినాశనాన్ని మిగిల్చింది.

తమ ఉత్తర దిశ విస్తరణలో మరాఠాలు లాహోర్, అటక్ మరియు పెషావర్ (ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నవి) ప్రాంతాలను కూడా కొంత కాలం తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఆఫ్ఘన్లతో పోరాడారు. 1761 లో పానిపట్ వద్ద ఘోరమైన ఓటమిని చవిచూసినప్పటికీ, పీష్వా మాధవరావు-1 మళ్లీ సమాయానికి త్వరగా కోలుకున్నారు. 1771 లో మహాదాజీ షిండే నాయకత్వంలో వారు ఢిల్లీని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. మూడు దశాబ్దాల తర్వాత బ్రిటిష్ వారు దానిని స్వాధీనం చేసుకునే వరకు ఢిల్లీ మరాఠాల నియంత్రణలోనే ఉంది.

18వ శతాబ్దపు రెండవ భాగంలో భారతదేశంలో బ్రిటిష్‌వారికి ప్రధాన ప్రత్యర్థులు మరాఠాలే. 1775-1818 మధ్య మూడు ఆంగ్లో-మరాఠా యుద్ధాలు జరిగాయి. మరాఠాలలో అంతర్గత విభేదాలు పెరగడం మరియు బ్రిటిష్ వారి మెరుగైన సంస్థాగత, సాంకేతిక నైపుణ్యాల వల్ల వారు మరాఠాల అధికారాన్ని అంతం చేయడంలో విజయం సాధించారు. మొఘలులు లేదా ఏ ఇతరులకన్నా ఎక్కువగా, బ్రిటీష్ వారు మరాఠాల నుండి భారతదేశాన్ని స్వాధీనం చేసుకున్నారు.

AP SCERT

https://aravathiteacher.com




Fig. 3.11. The extent of the Maratha empire in 1759.

APSCERT

https://aravathiteacher.com




Fig. 3.11. 1759లో మరాఠా సామ్రాజ్యం యొక్క విస్తీర్ణం.

APSCERT

https://aravathiteacher.com

DON'T MISS OUT

Did you know that Nana Phadnavis, a powerful official under the Peshwas, is credited with organising the first pan-Indian anti-British alliance? He even united with old adversaries like Hyder Ali of Mysore and the Nizam of Hyderabad in this endeavour.



Fig. 3.12. A mural of a British officer surrendering before Nana Phadnavis and Mahadji Shinde after the first Anglo-Maratha war.

AP SCERT

MARATHA ADMINISTRATION

Civilian administration

Shivaji instituted a relatively centralised administration for his kingdom. He abolished the hereditary posts (generally practised under the Sultans or the Mughals) and land assignments and paid a salary to every government official out of the state treasury. Many officials were periodically transferred as well, ensuring that they would not have enough power to dictate terms to the king.



Fig. 3.13. Shivaji minted gold and copper coins in his own name, signifying his sovereignty. The use of the Devanagari script was also an assertion of his cultural identity.

Shivaji also gave pensions to widows of soldiers who died in battles, even offering military posts to their sons, thus demonstrating his care for the soldiers and their families.

https://aravathiteacher.com

తప్పక తెలుసుకోండి

పీష్వాల కాలంలో అత్యంత శక్తివంతుడైన అధికారి నానా ఫడ్నవీస్ మొదటి అఖిల భారత బ్రిటీష్ వ్యతిరేక కూటమిని ఏర్పాటు చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు అని మీకు తెలుసా? ఈ ప్రయత్నంలో ఆయన మైసూర్ పాలకుడైన హైదర్ అలీ మరియు హైదరాబాద్ నిజాం వంటి పాత శత్రువులను కూడా ఏకం చేశాడు.



చిత్రం 3.12 మొదటి ఆంగ్లో- మరాఠా యుద్ధం తర్వాత నానా ఫడ్నవీస్ మరియు మహాదాజి షిండే ముందు బ్రిటీష్ అధికారి లొంగిపోయినట్లు చూపే ఒక గోడ చిత్రం

మరాఠాల పరిపాలన, పౌర పరిపాలన విశేషాలు

శివాజీ తన రాజ్యంకోసం సాపేక్షంగా కేంద్రీకృత పరిపాలన వ్యవస్థను ఏర్పాటు చేశారు. వంశపారంపర్య పదవులు (సాధారణంగా సుల్తానులు లేదా మొఘలుల కాలంలో ఈ పద్ధతి ఉండేది), భూమి కేటాయింపులను రద్దు చేశాడు. రాష్ట్ర ఖజానా నుండి ప్రతి ప్రభుత్వ అధికారికి జీతం చెల్లించాడు. ఏ ఒక్క అధికారి కూడా రాజును శాసించే స్థాయికి ఎదగకుండా, అధికారం ఒకే చోట కేంద్రీకృతం కాకుండా ఉండేందుకు అధికారులను క్రమాను గతంగా బదిలీ చేసేవారు.



చిత్రం.3.13 శివాజీ తన సార్వభౌమాధికారానికి గుర్తుగా తన పేరు మీద బంగారు మరియు రాగి నాణేలు ముద్రించాడు. అందులో దేవనాగరి లిపిని ఉపయోగించడం ఆయన సాంస్కృతిక గుర్తింపును చాటి చెప్పింది.

యుద్ధాల్లో మరణించిన సైనికుల భార్యలకు శివాజీ పింఛన్లను ఇచ్చేవారు. వారి కుమారులకు సైనిక పదవులు కూడా కల్పించేవారు. తద్వారా సైనికులు, వారి కుటుంబాల పట్ల ఆయనకున్న శ్రద్ధ, బాధ్యతను చాటుకున్నారు.

AP SCERT

https://aravathiteacher.com

THINK ABOUT IT

Shivaji issued strict instructions to his officials not to mistreat the subjects or to forcefully grab even a blade of grass from them. In one of the letters issued to his officials, Shivaji says: "Wood from big trees like teak is required for the Navy. If needed, secure permission for cutting the trees from the forest and then proceed. Other trees like the mango and jackfruit are also useful, but do not touch them. Because such trees take many years to mature, and the people look after them like their children. If you cut them, will their sorrow ever end? If you accomplish something by oppressing others, it perishes soon, along with the oppressor. There is harm in the absence of such trees as well. Therefore, do not use force in any circumstances."

Based on Shivaji's letter, what can you tell about his values as a ruler?

Shivaji also had an *"ashta pradhana mandala"*, or council of eight ministers (Fig. 3.14), to assist him with administration.




Fig.3.14.

AP SCERT

https://aravathiteacher.com

ఆలోచించండి

ప్రజలను వేధించవద్దని వారి నుండి బలవంతంగా గడ్డిపోచను కూడా లాక్కోవద్దని శివాజీ తన అధికారులకు కఠినమైన ఆదేశాలు జారీ చేశాడు. తన అధికారులకు జారీ చేసిన ఒక లేఖలో శివాజీ ఇలా అన్నాడు – "నౌకాదళం కోసం టేకు వంటి పెద్ద చెట్లనుండి కలప అవసరం అవుతుంది. అవసరమైతే అడవుల నుండి చెట్లను నరకడానికి అనుమతి పొంది ఆపై ముందు వెళ్లండి. మామిడి, పనస వంటి ఇతర చెట్లు కూడా ఉపయోగకరంగా ఉంటాయి, కానీ వాటిని తాకవద్దు. ఎందుకంటే అటువంటి చెట్లు పెరగడానికి చాల సంవత్సరాలు పడుతుంది. ప్రజలు వాటిని స్వంత బిడ్డలుగా చూసుకుంటారు. మీరు వాటిని నరికితే వారి దుఃఖం ఎప్పటికైనా తీరుతుందా? మీరు ఇతరులను అణిచివేయడం ద్వారా ఏదైనా సాధిస్తే, అది అణచివేసేవాడితో సహా త్వరలోనే నశిస్తుంది. అటువంటి చెట్లు లేకపోవడం వల్ల హానికూడా జరుగుతుంది. అందువల్ల ఎట్టి పరిస్థితులలోను బలవంతం చేయకండి"

ఆయన వ్రాసిన ఉత్తరం ఆధారంగా, పరిపాలకుడిగా శివాజీ పాటించిన విలువల గురించి నీవు ఏమి చెప్పగలవు?

పరిపాలనలో తనకు సహాయం చేయడానికి శివాజీకి అష్టప్రధానులు అనే ఎనిమిది మంది మంత్రి మండలి ఉండేది.




Fig.3.14.

ARSCERT

https://aravathiteacher.com

The Marathas often levied taxes called *chauth* (25 per cent) and *sardeshmukhi* (an additional 10 per cent to *chauth*) from provinces that were not directly under them, including places in the Deccan and north India. In return, the Marathas protected those provinces and did not intervene in their internal administration. The Mughals also approved of this arrangement through various treaties, and over time, some of these provinces became a part of the Maratha Empire.



DON'T MISS OUT



Fig. 3.15.

In the 18th century, the Marathas often adopted the Mughal style of coinage owing to its popularity, but added their own cultural symbols to it. For instance, this rare Maratha coin known as the 'Ganapathi Pantapradhn rupee', minted in the early 19th century by the Patwardhans (generals under the Peshwa), features inscriptions in two scripts — Devanagari and Persian. One side is an invocation to Ganapati while the other declares loyalty to the Peshwa (often referred to as 'Pantapradhn' in Marathi).

Military administration

The Maratha armed forces were divided into three parts — infantry, cavalry and navy. The cavalry was made up of two types of soldiers — the *bargirs*, whose horses and equipment were paid for by the state, and the *shiledrs*, whose horses and equipment were paid for by the soldiers themselves. In the 18th century, the Marathas also noticed the superiority of Europeanstyle disciplined troops and artillery, and they tried to raise and recruit such troops. In particular, Mahadji Shinde had a large European-style army.

Swords and lances were the preferred weapons of the Marathas (Fig. 3.16). However, they also used guns in sizable numbers. Rockets were used in military campaigns from the days of Shivaji himself, and by 1770, metal tube rockets were also being used.




Fig. 3.16. Some of the weapons used by the Marathas.

AP SCERT

https://aravathiteacher.com

శివాజీకి పరిపాలనలో సహాయం చేయడానికి 'అష్ట ప్రధాన మండలి' లేదా 8 మంది మంత్రుల మండలి కూడా ఉండేది. మరాఠాలు తరచుగా దక్కన్ మరియు ఉత్తర భారతదేశంలోని ప్రాంతాలతో సహా ప్రత్యక్షంగా తమ పాలనలో లేని ప్రాంతాల నుండి 'చౌత్' (25 శాతం) మరియు 'సర్దేశ్‌ముఖి' (చౌత్ కు అదనంగా 10 శాతం) అని పిలవబడే పన్నులు వసూలు చేసేవారు. ప్రతిగా మరాఠాలు ఆ ప్రాంతాలను రక్షించారు. కానీ వారి అంతర్గత పరిపాలనలో జోక్యం చేసుకోలేదు. మొఘలులు కూడా ఈ ఏర్పాటును వివిధ ఒప్పందాల ద్వారా ఆమోదించారు. కాలక్రమేణా ఈ ప్రాంతాలలో కొన్ని మరాఠా సామ్రాజ్యంలో భాగమయ్యాయి.

తప్పక తెలుసుకోండి




(చిత్రం 3.15)

18వ శతాబ్దంలో మరాఠాలు మొఘల్ తరహా నాణేల తయారీని అవలంభించారు, కానీ దానికి తమ స్వంత సాంస్కృతిక చిహ్నాలను జోడించారు. ఉదాహరణకు: 19వ శతాబ్ద ప్రారంభంలో పట్వర్ధన్లు (పీష్వాల క్రింద పనిచేసే సైనికాధికారులు) ముద్రించిన గాగాపంత్ ప్రధాన్ రూపాయి (చిత్రం 3.15) అనే అరుదైన మరాఠా నాణేంపై దేవనాగరి మరియు పర్షియన్ అనే రెండు లిపిలలో శాసనాలు ఉన్నాయి. ఒకవైపు గణపతికి ప్రార్థన ఉండగా, మరొక వైపు పిష్వాకు (మరాఠీలో తరచుగా 'పంత్ ప్రధాన్' అని పిలుస్తారు.) విధేయతను ప్రకటించే వాక్యం ఉంటుంది.

సైనిక పరిపాలన

మరాఠా సాయుధ దళాలు కాల్బలం, అశ్వదళం, నౌకాదళం అనే మూడు భాగాలుగా విభజించబడ్డాయి. అశ్వదళంలో రెండు రకాల సైనికులు ఉండేవారు. బార్గిర్లు అనబడేవారికి గుర్రాలు, సామగ్రి కోసం అయ్యే ఖర్చును రాజ్యమే భరించేది. శిలేదార్లు అనబడేవారు వారి గుర్రాలను, సామగ్రిని అవసరమైన డబ్బును వారే సమకూర్చుకొనేవారు. 18వ శతాబ్దంలో మరాఠాలు యురోపియన్ తరహా క్రమశిక్షణ కలిగిన సైన్యం, ఫిరంగిదళం యొక్క గొప్పతనాన్ని గుర్తించారు. అటువంటి దళాలను నియమించడానికి ప్రయత్నించారు. ముఖ్యంగా మహాదాజీ షిండే వద్ద ఒక పెద్ద యూరోపియన్ తరహా సైన్యం ఉండేది.

ఖడ్గాలు, ఈటెలు మరాఠాలకు ఇష్టమైన ఆయుధాలు (చిత్రం 3.16). అయితే వారు తుపాకులను కూడా గణనీయమైన సంఖ్యలో ఉపయోగించారు. శివాజీ కాలం నుండే సైనిక పోరాటాలలో రాకెట్లను ఉపయోగించేవారు. 1770 నాటికి మెటల్ ట్యూబ్ రాకెట్లను కూడా వాడటం మొదలుపెట్టారు.



చిత్రం 3.16 మరాఠాలు ఉపయోగించిన కొన్ని ఆయుధాలు

AP SCERT

https://aravathiteacher.com

As we saw earlier, forts were initially the mainstay of Maratha power. Shivaji controlled and built a considerable number of forts, as they were essential to strategically control important routes and shelter the army when engaging in guerrilla warfare.

Ramachandrapant Amatya, the finance minister of Shivaji, in his work *dnypatra* ('The Royal Edict') explains,

"Forts are the core of the state. In their absence, the land gets devastated in the face of an invasion. Therefore, all the former kings secured the country by building forts. This kingdom (Maratha kingdom) was created by the late great master [Shivaji] from forts alone ... A great enemy like Aurangzeb invaded [this kingdom], conquered great empires like Bijapur and Bhaganagar

[... but] it was due to forts that the [Maratha] state survived despite decades of onslaught."

Maritime supremacy

As we saw, Shivaji created a navy to secure the west coast. In the 18th century, Kanhoji Angre guided the Marathas to victory in many naval battles, thanks to a clever use of geography and battle tactics, despite the Maratha ships not being as technologically advanced as the European ones.

At the time, the main strength of Europeans in India was their navies. They forced Indians to purchase their naval trade passes (*cartaz* in Portuguese) at a price; any ship without a pass was confiscated. The Marathas challenged this practice and started demanding passes from the Europeans themselves - who showed their frustration by labelling Kanhoji Angre a 'pirate'!



Fig. 3.17. Maratha ships attacking English ships

AP SCERT

https://maravathiteacher.com

మనం ముందే చూసినట్లుగా మొదట్లో కోటలే మరాఠాశక్తికి ప్రధాన ఆధారంగా ఉండేవి. శివాజీ అనేక కోటలను నిర్మించడమే కాకుండా, వాటిని తన అధీనంలో ఉంచుకున్నాడు. గెరిల్లా యుద్ధం చేసేటప్పుడు ముఖ్యమైన మార్గాలను నియంత్రించడానికి, సైన్యానికి అశ్రయం ఇవ్వడానికి ఇది చాలా అవసరం.

శివాజీ ఆర్థిక మంత్రి రామచంద్రపంత్ అమాత్య, ఆయన వ్రాసిన 'ఆజ్ఞాపత్ర'లో ఈ విధంగా వివరించారు: "కోటలు రాజ్యానికి ప్రాణం. అవి లేనట్లయితే దండయాత్ర ఎదురైనప్పుడు రాజ్యం నాశనం అవుతుంది. అందువల్ల పూర్వపు రాజులందరూ కోటలను నిర్మించటం ద్వారా దేశాన్ని రక్షించారు. దివంగత శివాజీ మహారాజు సృష్టించిన ఈ రాజ్యం కేవలం కోటల ద్వారా మాత్రమే చిరకాలం జీవించగలిగింది. శత్రువు చేతికి చిక్కలేదు. బీజాపూర్, భాగ్యనగర్ వంటి గొప్ప రాజ్యాలను జయించిన ఔరంగజేబుకు దశాబ్దాలు ప్రయత్నించినా మరాఠా రాజ్యం దక్కలేదంటే ఈ కోటలే కారణం."

దశాబ్దాల తరబడి దాడులు జరిగినప్పటికి మరాఠా రాజ్యం నిలబడిందంటే అది కేవలం కోటల వల్లే సాధ్యమైంది.

సముద్ర ఆధిపత్యం

మనం చూసినట్టుగా, శివాజీ పశ్చిమ తీర రక్షణ కోసం ఒక నౌకాదళాన్ని నిర్మించాడు. 18వ శతాబ్దంలో కన్హోజీ ఆంగ్రే భౌగోళిక పరిస్థితులను, యుద్ధతంత్రాలను తెలివిగా ఉపయోగించి మరాఠాలను అనేక నౌకాయుద్ధాలలో విజయం వైపు నడిపించాడు. మరాఠాల నౌకలు అంత సాంకేతికంగా అభివృద్ధి చెందకపోయినప్పటికీ ఆయన ఈ విజయాలు సాధించారు.

ఆ సమయంలో భారతదేశంలోని యూరోపియన్ల ప్రధాన బలం వారి నౌకా దళాలే. వారు భారతీయులను తన నౌకా వ్యాపార పాస్‌లను (కార్టేజ్–పోర్చుగీసు పదం) భారీ ధరకు కొనేలా బలవంతం చేసేవారు. పాస్‌లు లేని ఏ నౌకనైన వారు స్వాధీనం చేసుకునేవారు. మరాఠాలు ఈ పద్ధతిని సవాలు చేశారు, యూరోపియన్ల నుండే పాస్‌లను డిమాండ్ చేయడం ప్రారంభించారు. దీనిపై తమ అసహనాన్ని వ్యక్తం చేస్తూ యూరోపియన్లు కన్హోజీ ఆంగ్రేను ఒక "సముద్ర దొంగ" అని పిలిచారు.



Fig. 3.17. ఆంగ్లేయుల నౌకలపై దాడి చేస్తున్న మరాఠా నౌకలు

https://aravathiteacher.com

DON'T MISS OUT

In 1665, four ships from Shivaji's fleet reached Muscat, the capital of Oman. The ruler there captured them and arrested the men onboard. He also prepared a few ships to attack Shivaji's coastal possessions. But, on hearing that Shivaji's Navy contained more than a hundred ships, he retreated inside the harbour with his ships.

Judicial system

The Marathas had an efficient judicial system, remarkable for its moderation in using capital punishment (the death penalty). The *panchyat* (not to be confused with the currentday Panchayat, a governmental body) was a local gathering of officials and prominent men, and the main body that delivered justice. An appeal could be made to a Maratha chief in case of an unsatisfactory verdict. Additionally, in various prominent towns such as Pune, Indore, etc., the *kotwl* or the police was also deployed to ensure law and order within the city.

Trade networks

Shivaji encouraged trade and actively participated in maritime foreign trade himself. He and his officials had their own ships, which they regularly sent to ports as far away as Mocha in Yemen, Muscat in Oman, and Malacca in Malaysia. Some of these ships carried cargo like gold, textiles, etc. Roads were constructed and maintained. In places such as Odisha in the 18th century, a network of ferries was maintained for riverine transport. Bridges were built over rivers and small streams.

Cultural Revival

The Marathas contributed substantially to India's cultural developments. Shivaji's vision of Swarjya is evident in his seal, which carried a Sanskrit inscription, a notable departure from the prevalent Persian seals "This seal (i.e. authority) of Shivaji, the son of Shahji, waxing like the new moon, revered by the world, reigns for the welfare (of the people)." Shivaji also commissioned a treatise called *Rajya-Vyavahara- Kosha* with the aim of promoting the Marathi language; it provided Sanskrit equivalents for the prevalent Persian words used in diplomatic exchanges, as a result of which, the percentage of foreign loanwords in Maratha diplomacy decreased considerably.



Fig. 3.18. Shivaji's seal

APSCERT

https://aravathiteacher.com

తప్పక తెలుసుకోండి

1665లో శివాజీ నౌకాదళానికి చెందిన నాలుగు నౌకలు ఒమన్ రాజధాని మస్కట్ చేరుకున్నాయి. అక్కడి పాలకుడు ఆ నౌకలను స్వాధీనం చేసుకొని అందులోని వ్యక్తులను బంధించాడు. శివాజీ తీర ప్రాంతాలపై దాడిచేయడానికి ఒమన్ పాలకుడు కొన్ని నౌకలను కూడా సిద్ధం చేశాడు. కానీ శివాజీ నౌకాదళంలో వందకు పైగా నౌకలు ఉన్నాయని విన్న తరువాత ఆయన భయపడి తన నౌకలతో సహా ఓడరేవు లోపలికి వెనుతిరిగాడు.

న్యాయవ్యవస్థ

మరాఠాలు సమర్థవంతమైన న్యాయ వ్యవస్థను కలిగిఉండేవారు. మరణశిక్షను విధించడంలో వారు చాల మితంగా ఉండటం గమనార్హం. అధికారులు మరియు స్థానిక ప్రముఖులతో కూడిన పంచాయతీ (అంటే నేటి గ్రామ పంచాయతీ కాదు) న్యాయం అందించే ప్రధాన సంస్థ. తీర్పు అసంతృప్తికరంగా ఉంటే మరాఠా అధికారులకు అప్పీల్ చేసుకోవచ్చు. పుణే, ఇండోర్ వంటి వివిధ ప్రముఖ పట్టణాలలో, శాంతిభద్రతల నిర్వహణకు కొత్వాల్ లేదా పోలీసులను కూడా నియమించారు.

వాణిజ్య వ్యవస్థ

శివాజీ వాణిజ్యాన్ని ప్రోత్సహించడమే కాకుండా సముద్ర విదేశీ వాణిజ్యంలో చురుకుగా పాల్గొన్నాడు. ఆయనకు మరియు ఆయన అధికారులకు వారి స్వంత ఓడలు ఉండేవి. వాటిని వారు క్రమం తప్పకుండా యెమెన్‌లోని మోచా, ఒమన్‌లోని మస్కట్ మరియు మలేషియాలోని మలక్కా వంటి సుదూర ప్రాంతాలకు పంపేవారు. ఈ ఓడల్లో కొన్ని బంగారం, వస్త్రాల వంటి సరుకులను రవాణా చేసేవి. రోడ్లు నిర్మించి, నిర్వహించారు. 18వ శతాబ్దంలో ఒడిశా వంటి ప్రదేశాలలో నదీ రవాణా కోసం ఫెర్రీ నెట్‌వర్క్ నిర్వహించబడినది. నదులు, మరియు చిన్న వాగులపై వంతెనలు నిర్మించబడ్డాయి.

సాంస్కృతిక పునరుజ్జీవనం

భారతదేశ సాంస్కృతిక అభివృద్ధికి మరాఠాలు గణనీయంగా దోహదపడ్డారు. శివాజీ స్వరాజ్య దార్శనికత ఆయన ముద్రలో స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై సంస్కృత శాసనము ఉంది. అప్పట్లో వాడుకలో ఉన్న పర్షియన్ ముద్రల నుండి ఇది ఒక ముఖ్యమైన మార్పు. ఆ ముద్రలోని వాక్యానికి అర్థం " షాజీ కుమారుడైన శివాజీ యొక్క ఈ ముద్ర (అంటే అధికారం) శుక్ల పక్ష చంద్రుడిలా పెరుగుతూ, ప్రపంచం చేత గౌరవించబడుతూ, ప్రజల సంక్షేమం కోసం పాలన సాగింది". మరాఠీ భాషను ప్రోత్సాహించే లక్ష్యంతో శివాజీ "రాజ్య–వ్యవహార–కోశ" అనే గ్రంథాన్ని రూపొందించాడు. ఇది దౌత్యపరమైన చర్చలో ఉపయోగించే పర్షియన్ పదాలకు బదులుగా సమానమైన సంస్కృత పదాలను అందించింది. దీని ఫలితంగా మరాఠా దౌత్యంలో విదేశీ పదాల వాడకం గణనీయంగా తగ్గింది.



చిత్రం 3.18 శివాజీ యొక్క ముద్ర

AP SCERT

https://aravathiteacher.com

Shivaji was a devout Hindu who respected other religions while upholding his own. His saffron-coloured flag was adopted by all Marathas. He rebuilt desecrated temples, promoted Sanskrit and Marathi literature, religious institutions, and traditional arts.

But perhaps he contributed most to the revival of ancient Indian culture and values by giving people a demonstration that mighty kingdoms and empires could be defeated, and the Marathas could maintain, expand and administer an empire of their own.

The mighty Maratha women

Tarabai was a fearless Maratha warrior queen who ruled in the early 18th century after the death of her husband Rajaram. Realising that with the presence of Aurangzeb and the Mughal army in the Deccan, north India was unprotected, she organised large Maratha armies and sent them to invade Mughal territories in the north. In that sense, she was the architect of the northward Maratha expansion. Her sense of military strategy and her tenacity outsmarted the Mughal Empire and preserved Maratha independence during a critical period.




Fig. 3.19. Tarabai in battle (painting by M.V. Dhurandhar)

Ahilyabai Holkar was a scion of the Holkar dynasty, one of the chief families instrumental for the Maratha expansion in north India; during the 18th century, this dynasty ruled a kingdom of considerable extent in central India, around present-day Indore. Even after losing her husband and son, she bravely governed the state for thirty years, administering it wisely while caring for the common people. Ahilyabai was a devout person who built and restored hundreds of temples, ghats, wells, and roads throughout India, from Kedarnath in the north to Rameswaram in the south.



Fig. 3.20. A postage stamp commemorating Ahilyabai Holkar

Most famously, she rebuilt the Kashi Vishwanath temple in Varanasi that had been destroyed by Aurangzeb and the Somnath temple in Gujarat that had been destroyed by Mahmud of Ghazni. Ahilyabai Holkar is also credited with promoting the Maheshwar weaving industry in Madhya Pradesh, revitalising traditional handloom crafts that continue to thrive today.

© NCERT not to be republished

https://maravathiteacher.com

శివాజీ తన మతాన్ని పాటిస్తూనే ఇతర మతాలను గౌరవించే భక్తిగల హిందువు. ఆయన కాషయ జెండాను మరాఠాలందరూ స్వీకరించారు. ఆయన పాడుబడిన ఆలయాలను పునర్నిర్మించాడు. సంస్కృత, మరాఠీ సాహిత్యాన్ని మత సంస్థలను, సంప్రదాయ కళలను ప్రోత్సహించాడు.

అయితే ప్రాచీన భారతీయ సంస్కృతి, విలువల పునరుద్ధరణకు ఆయన చేసిన అతిపెద్ద కృషి ఏమిటంటే– శక్తివంతమైన రాజ్యాలను, సామ్రాజ్యాలను కూడా ఓడించవచ్చని, మరాఠాలు తమదైన సామ్రాజ్యాన్ని నిర్మించుకుని, విస్తరించి, పరిపాలించగలరని నిరూపించడమే.

శక్తివంతమైన మరాఠా మహిళలు



చిత్రం 3.19 యుద్ధంలో తారాబాయి
(ఎం.వి. దురంధర్ గీసిన చిత్రం)

తారాబాయి ఒక నిర్భయమైన మరాఠా యోధురాలు. ఆమె భర్త రాజారామ్ మరణం తరువాత రాజ్యపాలన చేసింది. దక్కన్‌లో ఔరంగజేబు, మొఘల్ సైన్యం ఉండటంతో ఉత్తర భారతదేశం రక్షణ లేకుండా ఉందని గ్రహించి, ఆమె పెద్ద మరాఠా సైన్యాలను ఏర్పాటుచేసి, ఉత్తరాన మొఘల్ భూభాగాలపై దండెత్తడానికి వారిని పంపింది. ఆ కోణంలో ఆమె ఉత్తరం వైపు మరాఠా విస్తరణకు రూపశిల్పిగా నిలిచింది. ఆమె తన యుద్ధ వ్యూహాలతో మొఘల్ సామ్రాజ్యాన్ని మించి ఆలోచించి క్లిష్టసమయంలో మరాఠా స్వాతంత్ర్యాన్ని కాపాడింది.

18వ శతాబ్దంలో ఉత్తర భారతదేశంలో మరాఠా విస్తరణకు కీలక పాత్ర పోషించిన హోల్కర్ రాజవంశ వారసురాలు **అహల్యాబాయి హోల్కర్.** ఈ రాజవంశం నేటి ఇండోర్ చుట్టూ గల మధ్య భారతదేశంలోని గణనీయమైన ప్రాంతాన్ని పరిపాలించింది. ఆమె తన భర్త, కొడుకును కోల్పోయినప్పటికీ కూడా, ఆమె 30 సంవత్సరాల పాటు ధైర్యంగా, వివేకంతో రాజ్యాన్ని పరిపాలించింది. భక్తిపరురాలైన అహల్యాబాయి ఉత్తరాన కేదార్‌నాథ్ నుండి దక్షిణాన రామేశ్వరం వరకు భారతదేశం అంతటా వందలాది దేవాలయాలు, ఘాట్లు, బావులు మరియు రోడ్లను నిర్మించి పునరుద్ధరించినది.

అత్యంత ప్రసిద్ధి చెందిన వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయాన్ని ఔరంగజేబు ధ్వంసం చేయగా, అహల్యాబాయి పునర్నిర్మించారు. అలాగే ఘజ్నీ మహమ్మద్ నాశనం చేసిన గుజరాత్ లోని సోమనాథ్ దేవాలయాన్ని కూడా పునర్నిర్మాణం గావించారు. మధ్యప్రదేశ్‌లో మహేశ్వర్ చేనేత పరిశ్రమను ప్రోత్సహించి, నేటికి వర్ధిలుతున్న సాంప్రదాయ చేనేత కళలకు ఆమె ప్రాణం పోశారు.



చిత్రం 3.20 అహల్యాబాయి హోల్కర్ జ్ఞాపకార్థం విడుదల చేసిన తపాలా స్టాంప్

AP SCERT

https://aravathiteacher.com

DON'T MISS OUT

The Modi script (a cursive form of Devanagari) was the main script used by Marathas for their correspondence.




Fig. 3.21. A sample of Chhatrapati Shahu Maharaj's handwriting in the Modi script

Shivaji's example continued to inspire his successors. For instance, the Bhonsles of Nagpur emerged as the enthusiastic supporters of local culture and tradition, and the worship of the deity Jagannath at Puri (in Odisha), which was often interrupted during the Mughal rule, was revived with the support of the Marathas. But perhaps the most impressive contribution came from a few remarkable Maratha women. Let us hear about two of them (see facing page).

In focus: Thanjavur

Let us turn southward to witness another example of cultural contribution. Ekoji, the half-brother of Shivaji, conquered the Thanjavur region (in present-day Tamil Nadu) in the late 17th century, marking the beginning of Maratha rule in the area. The Thanjavur Marathas especially helped create a syncretic culture that was rich and full of innovation. They were great patrons of the arts, and many of the rulers themselves were poets and dramatists.




Fig. 3.22. A traditional Thanjavur style painting, featuring delicate gold foil work that lends it a rich, radiant appearance; this style flourished under the patronage of the Marathas

© NCERT

https://maravathiteacher.com

తప్పక తెలుసుకుందాం

మోడీలిపి : మరాఠాలు తమ ఉత్తర ప్రత్యుత్తరాల కోసం మోడీ లిపిని (దేవనాగరి లిపి యొక్క వాలు రూపం) ప్రధానగా ఉపయోగించేవారు.



చిత్రం 3.21 మోడీ లిపిలో ఛత్రపతి సాహుమహారాజ్ చేతి వ్రాత నమూనా

శివాజీ మహారాజ్ అదర్శం ఆయన వారసులకు నిరంతర స్ఫూర్తినిస్తూనే ఉంది. ఉదాహరణకు నాగపూర్‌కు చెందిన భోంస్లేలు స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను ఎంతో ఉత్సాహంతో ఆదరించారు. మొఘల్ పాలనలో తరచుగా అంతరాయం కలిగిన పూరీ (ఒడిశా) లోని జగన్నాథస్వామి ఆరాధన మరాఠాల మద్దతుతో తిరిగి పునరుద్ధరించబడినది. అయితే మరాఠా సామ్రాజ్యానికి అత్యంత అద్భుతమైన సహకారం కొందరు విశిష్టమైన మరాఠా ప్రత్యేక దృష్టి గల కొద్దరు విశిష్ట, మరాఠా మహిళల నుండి అందింది. వారిలో ఇద్దరి గురించి తెలుసుకుందాం.

తంజావూరు

సాంస్కృతిక సహకారానికి మరో ఉదాహరణను చూడటానికి దక్షిణం వైపుకి వెళ్దాము. శివాజీ సవతి సోదరుడు ఎకోజీ 17వ శతాబ్దం చివరలో తంజావూరు (ప్రస్తుతం తమిళనాడులో ఉంది.)ను జయించాడు. దీనితో ఈ ప్రాంతంలో మరాఠా పాలన ప్రారంభమైంది. తంజావూరు మరాఠాలు వినూత్నమైన, సంపన్నమైన ఒక మిశ్రమ సంస్కృతిని సృష్టించడంలో సహాయపడ్డారు. వీరు కళను గొప్పగా పోషించారు. పాలకులలో చాలమంది స్వయంగా కవులు, నాటక కర్తలు కూడా.



చిత్రం 3.22 సంప్రదాయ తంజావూరు శైలి చిత్రం. దీనిలో ఉపయోగించిన సన్నని బంగారు రేకు పని చిత్రానికి అద్భుతమైన, కాంతివంతమైన రూపాన్ని ఇస్తుంది. మరాఠాల పోషణలో ఈ చిత్రకళాశైలి వర్ధిల్లింది.

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

Have you heard of the dance form 'Bharatnatyam'? Did you know that this dance form has a deep connection with the Marathas? Can you find out what this connection was?

Of all the Thanjavur Maratha rulers, the contributions of Serfoji II are the most notable. He was well-versed in many Indian and European languages and wrote a Marathi play named *Devendra Kuravanji*, where he describes world geography in detail as was known at the time. Serfoji patronised many talented musicians, and it was during his time that modern Carnatic music took shape. It is also said that the modern stages of the famous classical dance form of Bharatanatyam took shape in this period.




Fig. 3.23. Marathi inscription on a wall of the Brihadishwara temple wall recording the history of the Bhonsle family.


Serfoji was quite interested in medicine and established the Dhanwantari Mahal, a centre of medicine that offered free treatment of diseases using both Indian and Western medicine. He also started a printing press, the first such example in India by a native ruler. He got the history of the Bhonsle family inscribed on the walls of the Brihadishwara temple at Thanjavur, which is one of the largest single inscriptions in India, a record for posterity. The cultural environment of Thanjavur was multilingual, with a mix of many influences. The local Tamil culture, the Telugu culture of the former rulers, and the current rulers' Marathi culture interacted with each other freely.

https://maravathiteacher.com

అన్వేషిద్దాం

మీరు భరతనాట్యం గురించి విన్నారా? ఈ నృత్యరూపానికి మరాఠాలతో లోతైన సంబంధం ఉందని మీకు తెలుసా? ఈ సంబంధం ఏమిటో మీరు తెలుసుకోగలరా?

తంజావూరు మరాఠా పాలకులలో సెర్ఫోజీ-2 చేసిన కృషి అత్యంత విశిష్టమైనది. ఆయన అనేక భారతీయ మరియు యూరోపియన్ భాషల్లో బాగా ప్రావీణ్యం కలవాడు. ఆయన 'దేవేంద్ర కురవంజి' అనే మరాఠీ నాటకాన్ని వ్రాశాడు. అందులో అప్పటి కాలానికి తెలిసిన ప్రపంచ భౌగోళిక శాస్త్రాన్ని వివరంగా తెలిపాడు. సెర్ఫోజీ ఎంతోమంది ప్రతిభావంతులైన సంగీత విద్వాంసులను పోషించాడు. అతని కాలంలోనే ఆధునిక కర్ణాటక సంగీతం రూపుదిద్దుకుంది. అలాగే ప్రసిద్ధ శాస్త్రీయ నృత్యరూపం **'భరతనాట్యం'** యొక్క ఆధునిక దశలు కూడా ఇతని కాలంలోనే రూపుదిద్దుకున్నాయి అంటారు.



చిత్రం 3.23 భోంస్లే కుటుంబ చరిత్రను నమోదు చేస్తూ తంజావూరు బృహదీశ్వర ఆలయ గోడపై ఉన్న మరాఠా శాసనం.

సెర్ఫోజీకి వైద్య శాస్త్రంపై చాలా ఆసక్తి ఉంది. 'ధన్వంతరి మహల్' అనే వైద్య కేంద్రాన్ని స్థాపించాడు. ఇది భారతీయ మరియు పాశ్చాత్య వైద్య విధానాలను ఉపయోగించి వ్యాధులకు ఉచిత చికిత్సను అందించింది. అతను ఒక ప్రింటింగ్ ప్రెస్‌ను కూడా ప్రారంభించాడు. ఇది భారతదేశంలో ఒక స్వదేశీ పాలకుడు స్థాపించిన మొదటి ముద్రణాలయం. తంజావూరులోని బృహదీశ్వర ఆలయ గోడలపై భోంస్లే కుటుంబ చరిత్రను శాసనాలుగా చెక్కించాడు. ఇది భారతదేశంలో అతి పెద్ద ఏకైక శాసనాలలో ఒకటి. ఇది భావితరాలకు రికార్డు చేయబడింది. తంజావూరు యొక్క సాంస్కృతిక వాతావరణం బహు భాషా సంస్కృతితో విల్లసిల్లింది. అక్కడ స్థానిక తమిళ సంస్కృతి, అప్పటి పాలకులైన మరాఠీ సంస్కృతి ఒకదానితో ఒకటి స్వేచ్ఛగా కలిసిపోయి ఉండేవి.

https://aravathiteacher.com

The Maratha legacy

The Maratha rule challenged Mughal dominance and established the largest Indian empire before the British took over the Subcontinent, controlling much of central and northern India. They set up a new way of governing with an efficient administration, and also revived the local Hindu traditions without religious discrimination. Their brave fight against oppressive rule and foreign power was driven by the fiery ideal of Swarjya. Later it inspired many Indians to believe they could govern themselves, planting the early seeds for India's freedom movement.



Before we move on ...

- → Chhatrapati Shivaji Maharaj founded the Maratha kingdom in the 17th century. Its decades-long resistance to Mughal power, and the experience gained from this, helped in its pan-Indian expansion in the 18th century.
- → The British captured India effectively from the Marathas more than from any other Indian power.
- → Forts were the core of Maratha state; the Marathas controlled hundreds of forts, thus strategically strengthening their control over the region.
- → Their formidable navy resisted European naval supremacy for quite some time despite lack of access to the latest technology of the time.
- → The Marathas inspired a new cultural confidence amongst Indians in various regions, thus contributing to the cultural revival and innovation.

AP SCERT

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. A historian studying the Aravalli hills finds that the narrow Haldi Ghati Pass was strategically used for hit-and-run tactics against a powerful army. This pass is best known for the ( )

   A) Battle of Talikota

   B) Guerrilla warfare of Maharana Pratap

   C) Jauhar at Chittorgarh Fort

   D) Second Battle of Panipat

https://aravaliteacher.com

మరాఠా వారసత్వం

మరాఠా పాలన మొఘలుల ఆధిపత్యాన్ని సవాలు చేసింది. బ్రిటీష్‌వారికంటే ముందే ఉపఖండంపై అతిపెద్ద భారత సామ్రాజ్యాన్ని స్థాపించింది. వీరు మధ్య, ఉత్తర భారతదేశంలో ఎక్కువ భాగాన్ని తమ అధీనంలో ఉంచుకున్నారు. వారు సమర్థవంతమైన పరిపాలనతో కొత్త పాలనా విధానాన్ని ఏర్పాటుచేసినారు. మత పరమైన వివక్ష లేకుండా స్థానిక హిందూ సాంప్రదాయాలను పునరుద్ధరించారు. అణచివేత పాలన, విదేశీ శక్తికి వ్యతిరేకంగా మరాఠాల యొక్క సాహసోపేత పోరాటం స్వరాజ్యం అనే ఉజ్వల ఆదర్శంతో నడపబడింది. తరువాత కాలంలో భారతీయులు తమను తాము పరిపాలించుకోగలమనే నమ్మకాన్ని ప్రేరేపించింది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి తొలి బీజాలుపడ్డాయి.



ముగించే ముందు ...

→ ఛత్రపతి శివాజీ మహరాజ్ 17వ శతాబ్దంలో మరాఠా రాజ్యాన్ని స్థాపించాడు. మొఘల్ అధికారానికి సవాలుగా ఎదిగిన ప్రతిఘటన, దీని నుండి పొందిన అనుభవం 18వ శతాబ్దంలో మరాఠాలు భారతదేశం మొత్తం విస్తరించడానికి ఉపయోగపడింది.

→ బ్రిటీష్‌వారు భారతదేశాన్ని ఇతర భారతీయ శక్తులకంటే ప్రధానంగా మరాఠాల నుండే ప్రభావ వంతంగా స్వాధీనం చేసుకున్నారు.

→ కోటలు మహారాష్ట్ర రాజ్యానికి ప్రధాన ఆధారం మరాఠాలు వందలాది కోటలను నియంత్రించారు. తద్వారా ఈ ప్రాంతంపై వారి పట్టును వ్యూహాత్మకంగా బలోపేతం చేసుకున్నారు.

→ తమ కాలంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేనప్పటికీ వారి పటిష్ఠమైన నావికా దళం కొంతకాలం పాటు యూరోపియన్ నౌకాదళ ఆధిపత్యాన్ని ప్రతిఘటించింది.

→ మరాఠాలు వివిధ ప్రాంతాలలోని భారతీయులలో కొత్త సాంస్కృతిక విశ్వాసాన్ని నింపారు. తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనం మరియు ఆవిష్కరణలకు తోడ్పాడారు.

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. ఆరావళి కొండలను అధ్యయనం చేస్తున్న ఒక చరిత్రకారుడు, శక్తివంతమైన సైన్యంపై మెరుపుదాడి వ్యూహాల కోసం ఇరుకైన హల్దీ ఘాటీ కనుమను వ్యూహాత్మకంగా ఉపయోగించారని కనుగొన్నాడు. ఈ కనుమ దేనికి ప్రసిద్ధి చెందింది?

ఎ) తళ్ళికోట యుద్ధం ( )

బి) మహారాణా ప్రతాప్ యొక్క గెరిల్లా యుద్ధం

సి) చిత్తోర్‌గఢ్ కోట వద్ద జౌహర్

డి) రెండవ పానిపట్ యుద్ధం

AP SCERT

https://aravalliteacher.com

2. Why were officials periodically transferred in Shivaji's system? ( )

   A) To give them experience in different regions

   B) To prevent them from becoming too powerful in one place

   C) To collect taxes from regional peasants

   D) To promote local alliances in different regions

3. Analyse how geography (particularly mountains and coastlines) guided Maratha military strategy and state formation.

4. Explain the Ashta Pradhana Mandala established by Shivaji and mention its importance in administration.

5. The chapter states, "The British took India from the Marathas more than from the Mughals or any other power." What do you think this means? What evidence from the chapter supports this idea?

6. Compare how Shivaji and later Marathas treated religious places and people of different faiths. What evidence from the chapter shows their approach to religious diversity?

7. The chapter describes how forts were 'the core of the state' for Marathas. Why were they so important? How did they help the Marathas survive against larger enemies?

8. After this introduction to the Maratha period, what do you think was their most important contribution to Indian history? Write a paragraph supporting your opinion with examples from the chapter. Then share and discuss your ideas with classmates.

9. Imagine you are creating a short biography of a Maratha leader for younger students. Choose one personality (Kanhoji Angre, Bajirao I, Mahadji Shinde, Ahilyabai Holkar or Tarabai) and write 3-4 paragraphs highlighting what makes them inspirational. Include at least one challenge they overcame.

10. If you could visit one Maratha fort today (such as Raigad, Sindhudurg, Gingee, or Pratapgad), which would you choose and why? Research its history, architecture, and strategic importance. Present your findings as a digital presentation or a poster in class.

11. You have been appointed as the chief designer for Maratha coins. Design a coin that represents Maratha achievements and values. Explain the symbols you chose

AP SCERT

https://aravathiteacher.com

2. శివాజీ తన రాజ్యంలోని అధికారులను ఎందుకు క్రమానుగతంగా బదిలీ చేసేవారు? ( )

ఎ) వారికి వివిధ ప్రాంతాల పట్ల అవగాహన కల్పించడానికి

బి) వారు ఒకే చోట అతి శక్తివంతులు కాకుండా నిరోధించడానికి

సి) ప్రాంతీయ రైతుల నుండి పన్నులు వసూలు చేయడానికి

డి) వివిధ ప్రాంతాలలో స్థానిక పొత్తులను ప్రోత్సహించడానికి

3. మరాఠా సైనిక వ్యూహానికి మరియు రాజ్య ఏర్పాటుకు భౌగోళిక పరిస్థితి (ముఖ్యంగా పర్వతాలు మరియు తీరప్రాంతాలు) ఎలా మార్గనిర్దేశం చేసిందో విశ్లేషించండి.

4. శివాజీ స్థాపించిన అష్ట ప్రధాన మండలిని వివరించి, పరిపాలనలో దాని ప్రాముఖ్యతను పేర్కొనండి.

5. ఈ అధ్యాయంలో "బ్రిటిష్ వారు మొఘలులు లేదా మరే ఇతర శక్తి కంటే ఎక్కువగా మరాఠాల నుండి భారతదేశాన్ని తీసుకున్నారు." దీని అర్థం ఏమిటని మీరు అనుకుంటున్నారు? ఈ ఆలోచనకు అధ్యాయంలోని ఏ ఆధారాలు మద్దతు ఇస్తున్నాయి?

6. శివాజీ మరియు తర్వాతి మరాఠాలు మతపరమైన ప్రదేశాలను మరియు విభిన్న మతాల ప్రజలను ఎలా ఆదరించారో పోల్చండి. మతపరమైన వైవిధ్యం పట్ల వారి వైఖరిని అధ్యాయంలోని ఏ ఆధారాలు చూపిస్తున్నాయి?

7. మరాఠాలకు కోటలు 'రాజ్యానికి మూలస్తంభం'గా ఎలా ఉండేవో ఈ అధ్యాయం వివరిస్తుంది. అవి ఎందుకు అంత ముఖ్యమైనవి? పెద్ద శత్రువుల నుండి మరాఠాలు మనుగడ సాగించడానికి అవి ఎలా సహాయపడ్డాయి?

8. మరాఠా కాలం గురించిన ఈ పరిచయం తరువాత, భారత చరిత్రకు వారి అత్యంత ముఖ్యమైన సహకారం ఏమిటని మీరు అనుకుంటున్నారు? అధ్యాయంలోని ఉదాహరణలతో మీ అభిప్రాయానికి మద్దతు ఇస్తూ ఒక పేరా రాయండి. ఆ తర్వాత మీ ఆలోచనలను తోటి విద్యార్థులతో పంచుకుని, చర్చించండి.

9. మీరు విద్యార్థుల కోసం ఒక మరాఠా నాయకుడి సంక్షిప్త జీవిత చరిత్రను సృష్టిస్తున్నట్లు ఊహించుకోండి. ఒక వ్యక్తిని (కన్హోజీ ఆంగ్రే, బాజీరావు I, మహాదాజీ షిండే, అహల్యాబాయి హోల్కర్ లేదా తారాబాయి) ఎంచుకుని, వారిని స్ఫూర్తిదాయకంగా నిలిపిన అంశాలను ప్రధానంగా పేర్కొంటూ 3–4 పేరాలు రాయండి. వారు అధిగమించిన కనీసం ఒక సవాలును చేర్చండి.

10. ఈ రోజు మీరు రాయగడ్, సింధుదుర్గ్, జింజీ లేదా ప్రతాప్‌గడ్ వంటి ఒక మరాఠా కోటను సందర్శించగలిగితే, మీరు దేనిని ఎంచుకుంటారు మరియు ఎందుకు? దాని చరిత్ర, వాస్తుశిల్పం మరియు వ్యూహాత్మక ప్రాముఖ్యత గురించి పరిశోధన చేయండి. మీరు కనుగొన్న విషయాలను తరగతిలో డిజిటల్ ప్రజెంటేషన్ లేదా పోస్టర్ రూపంలో సమర్పించండి.

11. మిమ్మల్ని మరాఠా నాణేలకు ప్రధాన డిజైనర్‌గా నియమించారు. మరాఠా విజయాలు మరియు విలువలకు ప్రాతినిధ్యం వహించే ఒక నాణాన్ని డిజైన్ చేయండి. మీరు ఎంచుకున్న చిహ్నాలను వివరించండి.

https://aravathiteacher.com

The Colonial Era in India

4

LEARNING OUTCOMES

The student will be able to :

- Understand how European power enslaved Africa, Asia, the Americans, Australia and many Pacific Islands. (CG - 2)
- Recognise that the wealth of India attracted European powers and the process of colonisation. (CG - 2)
- Describe how traders became the rulers and consolidated their power in India. (CG - 2)
- Analyse the strategy of 'divide and rule' and the drain of India's wealth by the British. (CG - 2)
- Explain the impact and consequences of the European colonialism in India. (CG - 2)
- Appreciate the resisting movements of the Sanyasi - Fakir Rebellion, Tribal and Peasant. (CG - 2)

"Nearly two centuries ago the early Britons in Bengal and the sister Presidencies regarded the land and the people as fair game for plunder. ... Under the later Britons, as administrators ... the plunder is proceeding far more outrageously today than at any preceding period. Modern England has been made great by Indian wealth, ... wealth always taken by the might and skill of the stronger."

— William Digby (1901)



Fig. 4.1. A painting entitled 'The East offering its richesto Britannia', by a Greek painter, Spiridione Roma, 1778.
(The painting is discussed later in the chapter.)

The Big Questions ?

1. *What is colonialism?*
2. *What drew European powers to India?*
3. *What was India's economic and geopolitical standing before and during the colonial period?*
4. *How did the British colonial domination of India impact the country?*

© SCERT

https://aravathiteacher.com

భారతదేశంలో వలసవాద యుగం

అధ్యాయం
4

R4H7P2

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

→ ఆఫ్రికా, ఆసియా, అమెరికా, ఆస్ట్రేలియా మరియు పసిఫిక్ ద్వీపాలను యూరోపియన్ శక్తులు ఎలా వశపరచుకున్నాయో అవగాహన చేసుకుంటారు. (CG - 2)

→ భారత దేశ సంపద యూరోపియన్ శక్తులను ఆకర్షించి వలసపాలనకు దారితీసిందని గుర్తిస్తారు. (CG - 2)

→ వర్తకులు పాలకులుగా మారి భారతదేశంలో ఏ విధంగా అధికారాన్ని స్థాపించారో వివరిస్తారు. (CG - 2)

→ బ్రిటిష్ వారు భారతదేశ సంపదను ఏ విధంగా హరించారో మరియు విభజించు-పాలించు వ్యూహాన్ని అమలు చేసారో విశ్లేషిస్తారు. (CG - 2)

→ భారతదేశం పై వలసపాలన యొక్క ప్రభావం మరియు తదనంతర పరిణామాలను వివరిస్తారు. (CG - 2)

→ సన్యాసి ఫకీర్లు, గిరిజనుల మరియు రైతుల ప్రతిఘటన ఉద్యమాలను ప్రశంసిస్తారు. (CG - 2)

"దాదాపు రెండు శతాబ్దాల క్రితం బెంగాల్, ఇతర ప్రెసిడెన్సీలలోని బ్రిటిష్ వారు ఈ భూమిని, ప్రజలను దోపిడీ చెయ్యడానికి అనుకూలమైన ప్రదేశం గా భావించారు... తరువాతి బ్రిటిష్ పరిపాలకుల కాలంలో ఈ దోపిడీ మరింత తీవ్రమైంది... ఆధునిక ఇంగ్లాండ్ భారతదేశ సంపద ద్వారానే వృద్ధి చెందింది.. బలవంతులైన బ్రిటిష్ పాలకులు వారి శక్తి మరియు నైపుణ్యాలతో ఈ సంపదను దోచుకుపోయారు."

-విలియం డిగ్బీ (1901)




చిత్రం: బ్రిటానియా కు 'తూర్పు దేశాలు తమ సంపదలను అందిస్తున్నాయి' అనే భావంతో గ్రీకు చిత్రకారుడు స్పైరిడియోన్ రోమా 1778 లో వేసిన చిత్రం)

ప్రధాన ప్రశ్నలు ?

1. వలస పాలన అంటే ఏమిటి?
2. యూరోపియన్ దేశాలను భారతదేశం వైపు ఆకర్షించినది ఏమిటి?
3. వలస పాలనకు ముందు మరియు వలస పాలన సమయంలో భారతదేశ ఆర్థిక, భౌగోళిక స్థితి ఎలా ఉండేది?
4. బ్రిటిష్ వలస పాలన భారతదేశంపై ఎలా ప్రభావం చూపింది?

SCERT




AP SCERT

In the previous chapter, we saw the Marathas considerably weaken the Mughal Empire, before they themselves succumbed to the British forces early in the 19th century. And yet, military campaigns were only one factor in India becoming the 'jewel in the Crown' of the British Empire indeed, the empire's largest colony.

The Age of Colonialism

Before we get there, we must step back a little in time and consider the phenomenon of colonialism. Its usual definition is the practice where one country takes control of another region, establishing settlements there, and imposing its political, economic, and cultural systems. This is not a recent occurrence: colonialism can be traced to the time of the great empires in the 1st millennium BCE; in the 1st millennium CE, the spread of Christianity and Islam also involved the colonisation of the territories converted to the new faiths.

https://aravathiteacher.com




మునుపటి అధ్యాయంలో, 19వ శతాబ్దం ప్రారంభంలో మరాఠాలు బ్రిటిష్ దళాలకు లొంగిపోక ముందు, మొఘల్ సామ్రాజ్యాన్ని వారు గణనీయంగా ఎలా బలహీనపరిచారో చూసాము. అయినప్పటికీ భారత దేశం బ్రిటిష్ సామ్రాజ్యానికి "కిరీటంలోని రత్నం" గా అంటే ఆ సామ్రాజ్యం యొక్క అతిపెద్ద వలసరాజ్యంగా మారడానికి కేవలం సైనిక దాడులు మాత్రమే కారణం కాదు.

వలసవాద యుగం

ఈ విషయం గురించి మరింత తెలుసుకొనే ముందు మనం కొంచెం వెనక్కి వెళ్లి **వలసవాదపాలన** అనే భావన గురించి తెలుసుకోవాలి. దీని యొక్క సాధారణ నిర్వచనం ఏమిటంటే, ఒక దేశం మరొక ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తీసుకుని, అక్కడ స్థిరనివాసాలను ఏర్పాటు చేసుకుని, ఆ ప్రాంతం యొక్క రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక వ్యవస్థలను శాసించడం. వలసవాదం ఇటీవలి సంఘటన కాదు: వలసవాదం పూర్వ సాధారణ శకం 1వ సహస్రాబ్దిలో గొప్ప సామ్రాజ్యాల కాలం నాటి నుండి వుంది 1వ సహస్రాబ్దిలో, క్రైస్తవ మతం మరియు ఇస్లాం మత వ్యాప్తిలో భాగంగా వలసరాజ్యాలలో కొత్త విశ్వాసాలను స్థాపించడం జరిగింది.

AP SCERT

https://aravathiteacher.com




But the **'Age of Colonialism'** usually refers to Europe's expansion from the 15th century onward, which, within a few centuries, extended to large parts of the world. As you will discover in higher grades, European powers in particular, Spain, Portugal, Britain, France, and Netherlands established colonies across Africa, Asia, the Americas, Australia and many Pacific islands, after conquering large parts of those regions of the world. Often, the conquests were achieved through military campaigns that involved the massacre or enslavement of native populations.

What impelled those nations to undertake such campaigns? Political competition between European powers created a race for territorial expansion and global influence. Territorial expansion had obvious economic advantages: access to new natural resources, new markets and new trade routes and, often, plunder, as we will see. Converting indigenous populations to Christianity was another powerful motivation. A lesser one, but significant nonetheless, was scientific inquiry the desire to explore unknown lands so as to accumulate knowledge of the planet's geography and natural history.

Enslavement: Turning someone into a slave.

AP SCERT

https://aravathiteacher.com



కానీ 'వలస వాద యుగం' అంటే సాధారణంగా సా.శ. 15వ శతాబ్దం నుండి ప్రారంభమైన యూరప్ విస్తరణను సూచిస్తుంది. ఇది కొన్ని శతాబ్దాల్లోనే ప్రపంచంలోని చాలా ప్రాంతాలకు విస్తరించింది. దీనిని గురించి మీరు రాబోయే తరగతుల్లో తెలుసుకుంటారు. ముఖ్యంగా యూరోపియన్ శక్తులు ముఖ్యంగా స్పెయిన్, పోర్చుగల్, బ్రిటన్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి యూరోపియన్ దేశాలు, ఆఫ్రికా, ఆసియా, అమెరికాలు, ఆస్ట్రేలియా మరియు పసిఫిక్ దీవుల్లోని అనేక ప్రాంతాలను సైనిక దాడుల ద్వారా ఆక్రమించి వలస ప్రాంతాలుగా మార్చాయి. చాలా సందర్భాల్లో ఈ విజయాలు సైనిక దాడులు స్థానిక ప్రజలను ఊచ కోత కోయడం లేదా బానిసలుగా మార్చడం ద్వారా సాధించబడ్డాయి.

అయితే అటువంటి దాడులు చేయడానికి ఆదేశాలను ప్రేరేపించినది ఏమిటి? యూరోపియన్ శక్తుల మధ్య ఉన్న రాజకీయ పోటీ. ఈ పోటీ భూభాగాల విస్తరణ మరియు ప్రపంచ ఆదిపత్యం కోసం ఒక పోటీలా మారింది. భూభాగాల విస్తరణకు కొన్ని స్పష్టమైన ఆర్థిక ప్రయోజనాలు కారణంగా ఉండేవి. కొత్త సహజ వనరులు, కొత్త మార్కెట్లు మరియు కొత్త వాణిజ్య మార్గాల లభ్యత. అలాగే మనం చూడబోతున్నట్లుగా దోపిడీ కూడా ఒక ప్రధాన కారణం. స్థానిక ప్రజలను క్రైస్తవ మతం లోకి మార్చడం కూడా ఒక బలమైన ప్రేరణ. వీటితో పాటు తెలియని భూభాగాలు అన్వేషించాలనే శాస్త్రీయ కుతూహలం మరియు భూమి యొక్క భౌగోళిక ప్రకృతి చరిత్రపై అవగాహన పెంచుకోవాలనే కోరిక కూడా తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ ముఖ్యమైన కారణాలుగా నిలిచాయి.

బానిసత్వం: ఒకరిని బానిసగా మార్చడం.

https://aravathiteacher.com

While colonisers often claimed they had the **'civilising mission'** of bringing 'progress' to the colonised peoples, who were often demonised as 'savage', 'primitive' or 'barbaric', the reality was very different: loss of independence, exploitation of resources by the colonisers, the destruction of traditional ways of life, and the imposition of foreign cultural values.

It is true that the colonial age brought the world together, saw a rapid growth of economies and technologies, but the benefits were mostly for the colonisers; many historical studies have documented the immense hardships that the colonised people had to endure.



Fig. 4.3. A cartoon depicting a British business magnate straddling Africa while he holds a telegraph wire (Edward Linley Sambourne in Punch magazine, London, 1892).

© NCERT

LET'S EXPLORE

What do you think the cartoon (Fig. 4.3) is trying to express? (Keep in mind that the telegraph, which permitted instant communications for the first time, was then a recent invention.) Analyse different elements of the drawing.

In many of the colonised regions, resistance built up against the colonisers. The phenomenon of colonialism declined in the mid-20th century, especially after World War II; many factors contributed to rapid worldwide decolonisation, with most colonised countries attaining independence. Here, however, we will focus on the special case of India.

https://aravathiteacher.com

వలసవాదులు తరచుగా తమ వలస ప్రాంతాల ప్రజలకు "నాగరికత నేర్పించే లక్ష్యం" కలిగి ఉన్నామని వారిని అనాగరికులు, అడవి మనుషులు, సంస్కృతి తెలియని వారు అని ముద్రవేస్తూ వారిని అభివృద్ధిలోకి తెస్తున్నామని చెప్పుకునేవారు. కానీ వాస్తవం దానికి పూర్తి భిన్నంగా ఉండేది. అది స్వాతంత్ర్యం కోల్పోవడం, వలసవాదుల చేత వనరుల దోపిడి, స్థానిక సాంప్రదాయ జీవన విధానాల విధ్వంసం మరియు పరాయి సాంస్కృతిక విలువలను బలవంతంగా రుద్దడం వంటి దుష్పరిణామాలకు దారి తీసింది.

వలస వాదయుగం ప్రపంచాన్ని దగ్గర చేసిందని, ఆర్థిక వ్యవస్థలు మరియు సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందాయని చెప్పడం నిజమే అయినప్పటికీ ఆ ప్రయోజనాలు ఎక్కువగా వలసవాదులకే దక్కాయి. వలస పాలనలో ఉన్న ప్రజలు అనుభవించిన అపారమైన కష్టాలను అనేక చారిత్రక అధ్యయనాలు నిరూపించాయి.



చిత్రం 4.3 ఆఫ్రికా ఖండం పై తన పాదాలను మోపి టెలిగ్రాఫ్ ను పట్టుకున్న ఒక బ్రిటిష్ వ్యాపారవేత్తను వర్ణించే వ్యంగ చిత్రం

APCERT

అన్వేషిద్దాం

ఈ వ్యంగ చిత్రం (చిత్రం 4.3) ఏమి వ్యక్తపరచడానికి ప్రయత్నిస్తుందని మీరు అనుకుంటున్నారు. ఆ సమయంలో తక్షణ సమాచార మార్పిడికి వీలు కల్పించిన టెలిగ్రాఫ్ అప్పట్లో ఒక సరికొత్త ఆవిష్కరణ అని గుర్తుంచుకోండి. చిత్రంలోని వివిధ అంశాలను విశ్లేషించండి.

అనేకవలస ప్రాంతాలలో వలసవాదులకు వ్యతిరేకంగా ప్రతిఘటనలు మొదలయ్యాయి. 20 శతాబ్దంలో ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వలసవాదుల ప్రభావం క్షీణించింది. ప్రపంచ వ్యాప్తంగా వలస పాలనలు ముగియడానికి అనేక అంశాలు దోహదపడ్డాయి. దీనివల్ల వలస దేశాలు స్వాతంత్ర్యం పొందాయి. ఇక్కడ మన భారతదేశం యొక్క ప్రత్యేక పరిస్థితిపై దృష్టి సారిస్తాము.

https://aravathiteacher.com

EUROPEANS IN INDIA

India traded with the Greeks and the Romans over two millennia ago. Indian goods spices, cotton, ivory, gems, sandalwood, teakwood, wootz steel, among other commodities were highly sought after in the Mediterranean world. Until the 16th century CE, when Europeans powers began sailing to the Indian Subcontinent, India was a vibrant economic and cultural powerhouse. Historical estimates (by economist Angus Maddison, in particular) suggest that India contributed at least one-fourth of the world GDP during this whole period, making it one of the two largest economies globally alongside China (whose contribution was of the same order). It is remarkable that from the 16th century onward, many European travellers to India described her as 'flourishing' and noted her manufacturing capabilities, diverse agricultural output, and extensive internal as well as external trading networks. However, this economic prosperity also made India an attractive target for European colonial ambitions.

GDP: Abbreviation of 'gross domestic product', a measure of the value of goods and services a country (or the world, in this case) produces in one year.

Let us survey Europe's first colonial powers in India.



A few centuries ago, the port town of Ullal (in present-day southern Karnataka) was an important tradingpoint controlled by Rani Abbakka I. In the latter half of the 16th century,the Portuguese repeatedly attempted to take it over, but Rani Abbakka I formed strategic alliances with neighbouring kingdoms and thwarted their attempts. She was eventually captured and died fighting in prison. Her successor Rani Abbakka II is reported to have created fireballs out of coconut shells and set several ships of the Portuguese navy on fire.Their inspirational stories are remembered even today through the Yakchagana, a traditional form of dance-drama.

The Portuguese: commerce and atrocities

ThePortuguese explorer and navigator Vasco da Gama's arrival at Kappad (near Kozhikode in Kerala) in May 1498 paved the way for the beginning of European colonisation in India.

Though he was well received, his aggressive ways failed to establish friendly relations with the local rulers. During his second voyage four years later, he seized, tortured and killed Indian merchants, and bombarded Calicut from

AP SCERT

https://aravathiteacher.com

భారతదేశంలో యూరోపియన్లు

భారతదేశం రెండు వేల సంవత్సరాల క్రితం గ్రీకులు మరియు రోమన్లతో వ్యాపారం చేసింది. భారతీయ వస్తువులు – సుగంధ ద్రవ్యాలు, పత్తి, దంతాలు, రత్నాలు, గంధపు చెక్క, టేకు కలప, ఊట్జ్ ఉక్కు వంటి వాటికి ఇతర వస్తువులతో సహా – మధ్యధరా ప్రపంచంలో బాగా గిరాకీ ఉండేది. సా.శ.16వ శతాబ్దం వరకు, యూరోపియన్ శక్తులు భారత ఉపఖండానికి ప్రయాణించడం ప్రారంభించే వరకు, భారతదేశం ఒక శక్తివంతమైన ఆర్థిక మరియు సాంస్కృతిక శక్తి కేంద్రంగా ఉండేది. చారిత్రక అంచనాల (ముఖ్యంగా ఆర్థికవేత్త అంగస్ మాడిసన్ రాసిన) ప్రకారం, ఈ మొత్తం కాలంలో భారతదేశం ప్రపంచంలో కనీసం నాలుగో వంతు స్థూలజాతీయోత్పత్తిని కలిగివుండేది, ఇది చైనాతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉండేది (చైనా కూడా దాదాపు అదే విధంగా ఉండేది). 16వ శతాబ్దం నుండి, భారతదేశానికి వచ్చిన అనేక మంది యూరోపియన్ ప్రయాణికులు దీనిని 'సుసంపన్న' దేశంగా అభివర్ణించడం మరియు దాని తయారీ సామర్థ్యాలు, విభిన్న వ్యవసాయ ఉత్పత్తులు మరియు విస్తృతమైన అంతర్గత మరియు బాహ్య వర్తక వలయంగా గుర్తించడం గమనార్హం. అయితే, ఈ ఆర్థిక సుసంపన్నతే భారతదేశాన్ని యూరోపియన్ వలస వాద ఆకాంక్షలకు ఒక ఆకర్షణీయమైన లక్ష్యంగా మార్చింది.

స్థూలదేశీయోత్పత్తి : ఒక సంవత్సర కాలంలో ఒక దేశం (లేదా ప్రపంచం, ఈ సందర్భంలో) ఉత్పత్తి చేసిన వస్తు, సేవల విలువ

మొదటి యూరోపియన్ వలస శక్తుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



కొన్ని శతాబ్దాల క్రితం, ఉల్లాల్ (ప్రస్తుతం దక్షిణ కర్ణాటకలోఉంది) అనే ఓడరేవు పట్టణం రాణి అబ్బక్క I నియంత్రణలో ఒక ముఖ్యమైన వాణిజ్య కేంద్రంగా ఉండేది. 16వ శతాబ్దం చివరి భాగంలో, పోర్చుగీస్ వారు దానిని స్వాధీనం చేసుకోవడానికి పలుమార్లు ప్రయత్నించారు, కానీ రాణి అబ్బక్క I తన పొరుగు రాజ్యాలతో వ్యూహాత్మక పొత్తులు ఏర్పరచుకుని వారి ప్రయత్నాలను అడ్డుకుంది. చివరికి ఆమె పట్టుబడి జైలులో పోరాడుతూ మరణించింది. ఆమె వారసురాలు రాణి అబ్బక్క I కొబ్బరి చిప్పల నుండి అగ్నిగోళాలను సృష్టించి, పోర్చుగీస్ నావికాదళానికి చెందిన అనేక నౌకలను తగలబెట్టిందని నివేదించబడింది. వారి స్ఫూర్తిదాయక కథలు నేటికీ యక్షగానం అనే సాంప్రదాయ నృత్య-నాటకం ద్వారా గుర్తింపబడుతున్నాయి.

పోర్చుగీస్: వాణిజ్యం మరియు దురాగతాలు

పోర్చుగీస్ అన్వేషకుడు మరియు నావికుడు వాస్కో డ గామా మే 1498 లో కప్పడ్ (కేరళలోని కోజికోడ్ సమీపంలో) వద్దకు రావడంతో భారతదేశంలో యూరోపియన్ వలసరాజ్యాల ప్రారంభానికి మార్గం సుగమం అయ్యింది.

అతనికి మంచి ఆదరణ లభించినప్పటికీ, స్థానిక పాలకులతో స్నేహ పూర్వక సంబంధాలను ఏర్పరచు కోవడంలో అతని చర్యలు విఫలమయ్యాయి. నాలుగు సంవత్సరాల తరువాత అతని రెండవ సముద్రయానంలో, అతను భారతీయ వ్యాపారులను స్వాధీనం చేసుకుని , హింసించి

AP SCERT

https://aravathiteacher.com

the sea. The Portuguese captured strategic ports, including Goa (in 1510), which became the capital of their colony in India, as well as several trading posts along the Malabar and Coromandel coasts. The Portuguese implemented a system known as *cartaz* (pass), requiring all ships in the Arabian Sea to purchase Portuguese permits for navigation. Ships without these permits were seized. This naval dominance allowed them to monopolise the spice trade between India and Europe for nearly a century.

Alongside commercial exploitation, the Portuguese presence in western India was characterised by religious persecution. In Goa, they established the **Inquisition** in 1560, which severely persecuted Hindus, Muslims, Jews, and Christian converts suspected of practising their original faith. Such persecution was accompanied by forced conversions and the destruction of many Hindu temples, among other forms of abuse of the native population. (The Goa Inquisition was only abolished in 1812.)




Fig. 4.4. A plaque in Kozhikode marking Vasco da Gama's arrival in 1498

Inquisition: A tribunal set up by the Roman Catholic Church to judge heretics (i.e. Christians suspected of holding opinions contrary to the Church's doctrine). Over some 600 years, across Europe many thousands of supposed heretics were tortured and executed.

The Dutch: commerce and competition


The Dutch arrived in India in the early 17th century and, unlike the Portuguese, focused primarily on commercial dominance, particularly in the spice trade. They established a Dutch East India Company, with trading posts in various parts of India, including, on the west coast, Surat, Bharuch, Cochin (Kochi), and on the east coast Nagapattinam and Masulipatnam (presentday Machilipatnam). Their most significant presence was in the Malabar region of Kerala, where they displaced the Portuguese from several trading centres.

AP SCERT

https://aravathiteacher.com

చంపాడు మరియు సముద్రం నుండి కాలికట్ పై బాంబు దాడి చేశాడు. పోర్చుగీసువారు గోవాతో సహా వ్యూహాత్మక ఓడరేవులను (1510లో) స్వాధీనం చేసుకున్నారు. ఇది భారతదేశంలో వారి వలసపాలనకి రాజధానిగా మారింది. అలాగే మలబార్ మరియు కోరమండల్ తీరాల వెంబడి అనేక వాణిజ్య పోస్టులను స్వాధీనం చేసుకున్నారు. పోర్చుగీసు వారు కార్టాజ్ (పాస్) అనే వ్యవస్థను అమలు చేశారు. దీని ప్రకారం అరేబియా సముద్రంలోని అన్ని ఓడలు నావికావ్యాపారం కోసం పోర్చుగీస్ అనుమతులను కొనుగోలు చేయాలి. అనుమతి లేని ఓడలను స్వాధీనం చేసుకునేవారు. ఈ నావికా ఆధిపత్యం వల్ల దాదాపు ఒక శతాబ్దం పాటు భారతదేశం మరియు యూరప్ మధ్య సుగంధ ద్రవ్యాల వాణిజ్యాన్ని పోర్చుగీస్ వారు ఏకస్వామ్యం చేసుకునేందుకు వీలు కలిగింది.

వాణిజ్య దోపిడీతో పాటు, పశ్చిమ భారతదేశంలో పోర్చుగీసు వారి ఉనికి మతపరమైన హింస ద్వారా కూడా నిరూపితమైంది. గోవాలో, వారు 1560లో **మతపరమైన విచారణాధికార సంస్థను** స్థాపించారు. ఇది వారి స్వంత మతాన్ని ఆచరిస్తున్నట్లు అనుమానించబడిన హిందువులు, ముస్లింలు, యూదులు మరియు క్రైస్తవ మత మార్పిడి చెందని వారిని తీవ్రంగా హింసించింది. అటువంటి హింసతో పాటు బలవంతపు మత మార్పిడులు మరియు అనేక హిందూ దేవాలయాల ధ్వంసం, స్థానిక జనాభాపై పలు రకాల దురాగతాలు జరిగాయి. (గోవా మత విచారణ 1812లో మాత్రమే రద్దు చేయబడింది.)



చిత్రం 4.4. 1498లో వాస్కోడ గామా రాకను గుర్తుచేసే కోజికోడ్‌లోని ఒక ఫలకం

మత విచారణ : మత విరోధులను (అంటే క్రైస్తవులు అయి వుండి చర్చి సిద్ధాంతానికి విరుద్ధంగా అభిప్రాయాలను కలిగి ఉన్నారని అనుమానించబడినవారు) తీర్పు చెప్పడానికి రోమన్ కాథలిక్ చర్చి ఏర్పాటు చేసిన న్యాయస్థానం. సుమారు 600 సంవత్సరాలలో, యూరప్ అంతటా వేలకొద్దీ మత విరోధులు ఈ పద్ధతి ద్వారా హింసించారు.

డచ్ వారు : వాణిజ్యం మరియు పోటీ

17వ శతాబ్దం ప్రారంభంలో డచ్ వారు భారతదేశానికి వచ్చారు మరియు పోర్చుగీసు వారిలా కాకుండా, ప్రధానంగా వాణిజ్య ఆధిపత్యంపై, ముఖ్యంగా సుగంధ ద్రవ్యాల వ్యాపారంపై దృష్టి సారించారు. వారు డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీని స్థాపించారు, పశ్చిమ తీరంలో, సూరత్, భారుచ్, కొచ్చిన్ (కొచ్చి), మరియు తూర్పు తీరంలో నాగపట్నం మరియు మసులిపట్నం (ప్రస్తుతం మచిలీపట్నం)తో సహా భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వీరి వ్యాపార స్థావరాలు ఉండేవి. వారి ప్రభావం కేరళలోని మలబార్ ప్రాంతంలోఎక్కువగా ఉండేది, అక్కడ వీరు అనేక వాణిజ్య కేంద్రాల నుండి పోర్చుగీసులను వెళ్లగొట్టారు.

AP SCERT

https://aravathiteacher.com



Fig. 4.5. A depiction of the surrender of Dutch forces to King Marthanda Varma of Travancore after the Battle of Colachel, 1741 CE (Padmanabhapuram Palace).

The Dutch presence in India was ultimately limited; it declined significantly after their defeat at the Battle of Colachel in 1741, where the forces of Travancore under King Marthanda Varma decisively defeated the Dutch both on land and at sea (the Travancore kingdom was in the southern part of present day Kerala). This battle was a rare instance of an Asian power successfully repelling a European colonial force.

The French : colonial ambitions

The French entered India later, establishing their first trading post at Surat in 1668 and subsequently at Pondicherry (present day Puducherry) in 1674, where they established their East India Company (*Compagnie des Indes Orientales*) and developed ambitious plans to establish a French empire in India.

Dupleix, who served as Governor-General of French India from 1742 to 1754, pioneered several colonial strategies that would later be adopted by the British. In particular, he trained Indian soldiers in European military techniques, creating disciplined infantry soldiers known as *sepoys*. Dupleix also developed the strategy of indirect rule through puppet Indian rulers,who were installed through interventions in local succession disputes.

https://aravathiteacher.com



చిత్రం 4.5. 1741 కొలచెల్ యుద్ధం తర్వాత ట్రావెన్‌కోర్ రాజు మార్తాండ వర్మకు డచ్ దళాలు లొంగిపోయిన దృశ్యం (పద్మనాభపురం ప్యాలెస్).

భారతదేశంలో డచ్ వారి ఉనికి కొంతకాలం తరువాత క్రమంగా తగ్గసాగింది; 1741లో కొలచెల్ యుద్ధంలో వారి ఓటమి తర్వాత అది గణనీయంగా తగ్గింది, ఆ యుద్ధంలో మార్తాండ రాజు నేతృత్వంలో ట్రావెన్‌కోర్ దళాలు భూమిపై మరియు సముద్రంలో డచ్‌వారిని పూర్తిగా ఓడించాయి (ట్రావెన్‌కోర్ రాజ్యం ప్రస్తుత కేరళ దక్షిణ భాగంలో ఉంది). ఈ యుద్ధం ఒక ఆసియా శక్తి యూరోపియన్ వలస దళాన్ని విజయవంతంగా తిప్పికొట్టడానికి ఇది ఒక అరుదైన ఉదాహరణ అని చెప్పవచ్చు.

ఫ్రెంచ్ : వలస ఆశయాలు

ఫ్రెంచ్ వారు తరువాత భారతదేశంలోకి ప్రవేశించి, 1668లో సూరత్‌లో మరియు తరువాత 1674లో పాండిచ్చేరి (ప్రస్తుత పుదుచ్చేరి)లో తమ మొదటి వాణిజ్య స్థావరాన్ని స్థాపించారు, అక్కడ వారు తమ ఈస్ట్ ఇండియా కంపెనీని (కంపాగ్నీ డెస్ ఇండెస్ ఓరియంటల్స్) స్థాపించారు మరియు భారతదేశంలో ఫ్రెంచ్ సామ్రాజ్యాన్ని స్థాపించడానికి ప్రతిష్టాత్మక ప్రణాళికలు అభివృద్ధి చేశారు.

1742 నుండి 1754 వరకు ఫ్రెంచ్ ఇండియా గవర్నర్ జనరల్‌గా పనిచేసిన డూప్లే, తరువాత బ్రిటిష్ వారు అనుసరించిన అనేక వలస వ్యూహాలకు మార్గదర్శకత్వం వహించారు. ముఖ్యంగా, అతను భారతీయ సైనికులకు యూరోపియన్ సైనిక పద్ధతులలో శిక్షణ ఇచ్చాడు. సిపాయిలు అని పిలువబడే క్రమశిక్షణ కలిగిన పదాతిదళ సైనికులను తయారుచేసాడు. స్థానిక వారసత్వ వివాదాలలో జోక్యం చేసుకొని తమ ఆధీనంలో పనిచేసే భారతీయ పాలకుల ద్వారా పరోక్ష పాలన సాగించే వ్యూహాన్ని కూడా డూప్లే అభివృద్ధి చేసాడు.

https://aravalliteacher.com

The French colonial ambitions in India were ultimately checked during the Carnatic Wars (1746–1763), a series of conflicts between Britain and France. Despite initial successes under Dupleix, who captured Madras (present-day Chennai) in 1746, the French ultimately lost ground to the British and their colony was reduced to Pondicherry and a few smaller enclaves.

Like the Dutch, and unlike the Portuguese, the French colonial powers did not much intervene in Indians' social and religious life. A rare exception was the destruction in 1748 of Pondicherry's large Vedapurishwaran temple, ordered by Dupleix on the persistent request of Pondicherry's Jesuit priests and Dupleix's own wife, with a view to asserting the dominance of Christianity. Generally, however, the French had to be content with a modest amount of trade with India.





Fig. 4.6. A 1764 plan of Pondicherry showing the city enclosed in fortifications and grid planning. The large structure facing the sea (at the bottom) was the fort. (The top of the plan points to the west.)

© NCERT

https://karavalitheacher.com

కర్ణాటక యుద్ధాల (1746--1763) సమయంలో, బ్రిటన్ మరియు ఫ్రాన్స్ మధ్య వరుస ఘర్షణల సమయంలో భారతదేశంలో ఫ్రెంచ్ వలసరాజ్యాల ఆశయాలు చివరికి అరికట్టబడ్డాయి. 1746లో మద్రాస్ (ప్రస్తుత చెన్నై)ను స్వాధీనం చేసుకున్న డూప్లే నేతృత్వంలో ప్రారంభంలో విజయాలు సాధించినప్పటికి, ఫ్రెంచ్ వారు చివరికి బ్రిటిష్ వారి చేతిలో తన స్థానాన్ని కోల్పోయారు వారి కాలనీ పాండిచ్చేరి మరియు కొన్ని చిన్న ప్రాంతాలకు పరిమితమైంది.

డచ్ మరియు పోర్చుగీసుల మాదిరిగా కాకుండా, ఫ్రెంచ్ వలసరాజ్యాల పాలకులు భారతీయుల సామాజిక మరియు మత జీవితంలో పెద్దగా జోక్యం చేసుకోలేదు. క్రైస్తవ మత ఆధిపత్యాన్ని చాటడానికి పాండిచ్చేరిలోని జెసూట్ బోధకులు మరియు డూప్లే భార్య పదేపదే చేసిన అభ్యర్థన మేరకు 1748లో పాండిచ్చేరిలోని పెద్ద వేదపురేశ్వర ఆలయాన్ని ధ్వంసం చేయాలని ఆదేశించారు. అయితే సాధారణంగా ఫ్రెంచ్ వారు భారత దేశంలో స్వల్ప పరిమాణంలో జరిగే వాణిజ్యంతోనే సంతృప్తి చెందవలసి వచ్చింది.



చిత్రం 4.6. 1764 నాటి పాండిచ్చేరి ప్రణాళికలో కోటలు మరియు గ్రిడ్ ప్లానింగ్‌తో చుట్టుముట్టబడిన నగరం కనిపిస్తుంది. సముద్రానికి ఎదురుగా ఉన్న పెద్ద నిర్మాణం (దిగువన) కోట. (ప్లాన్ పైభాగం పశ్చిమం వైపు చూపుతుంది.)

https://aravalliteacher.com

Enter the British

Britain dominated the Indian subcontinent for nearly two centuries. How did this happen? Many books have dissected the methods of the British rulers; we will not attempt to tell a complete story, but will focus on the main aspects of their colonial presence in India.

From traders to rulers

The British conquest of India is one of history's most remarkable examples of how a trading company could transform into an imperial power. Unlike classic conquests, the British takeover of India was gradual, calculated, and often disguised as commercial enterprise rather than military invasion.

The English East India Company was established as a trading company and was granted a royal charter by Queen Elizabeth I, which gave it special powers to raise a private army, for instance. Nevertheless, its agents initially kept up a pretence of being mere traders, which allowed them, in the 17th century, to establish footholds along India's coast with minimal resistance: Surat, Madras, Bombay and Calcutta among the first. Local rulers did not mind these trading posts, as they generally welcomed foreign trade (which, let us recall, was a longstanding practice in India). These modest beginnings concealed the Company's longterm ambitions.

LET'S EXPLORE

Before you read further, have a good look at the painting on the first page of this chapter. It was specially ordered for the London headquarters of the East India Company and is over three metres long. Observe every aspect of it — the people in it, the objects, the symbols and the attitudes. Form groups of four or five students and let each group present its conclusions as regards the messages the painting conveys.

(You will find our answers a few pages down, when we return to the painting, but avoid looking at them right now!)

The strategy of 'divide and rule'

While maintaining an appearance of traders, the Company's agents cultivated political relationships with local rulers, offering military support to some against their rivals, thus inserting themselves into Indian political conflicts and emerging as power brokers rather than foreign invaders.

AP SCERT

https://aravathiteacher.com

బ్రిటిష్ వారి ఆగమనం

బ్రిటన్ దాదాపు రెండు శతాబ్దాలు భారత ఉపఖండం పై ఆధిపత్యం చెలాయించింది. ఇది ఎలా జరిగింది? అనేక పుస్తకాలు బ్రిటిష్ పాలకుల పద్ధతులను విశ్లేషించాయి. మేము ఇక్కడ పూర్తి కథను చెప్పడానికి ప్రయత్నించడం లేదు. కానీ భారతదేశంలో వారి వలస పాలనకు సంబంధించిన ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తాము.

వ్యాపారుల నుండి పాలకుల వరకు

ఒక వ్యాపార సంస్థ సామ్రాజ్య శక్తిగా ఎలా రూపాంతరం చెందగలదో చెప్పడానికి, భారతదేశంపై బ్రిటిష్ వారి విజయం చరిత్రలోని అత్యంత అద్భుతమైన ఉదాహరణలలో ఒకటి. సాంప్రదాయ విజయాలకు భిన్నంగా, భారతదేశాన్ని బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకోవడం అనేది క్రమంగా, ప్రణాళికాబద్ధమైనది మరియు సైనిక దండయాత్రగా కాకుండా వాణిజ్య సంస్థగా మభ్యపెట్టబడింది.

క్వీన్ ఎలిజబెత్ I రాయల్ చార్టర్ ను జారీ చేయడం ద్వారా ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఒక వ్యాపార సంస్థగా స్థాపించబడింది. కంపెనీకి ప్రైవేట్ సైన్యాన్ని పోషించుకునే కొన్ని ప్రత్యేక అధికారాలను కూడా ఇచ్చింది. అయినప్పటికీ దాని ఏజెంట్లు ప్రారంభంలో కేవలం వ్యాపారులు వలే వ్యవహరించారు. ఇది 17వ శతాబ్దంలో భారతదేశం తీరం వెంబడి పెద్దగా ప్రతిఘటన లేకుండానే (సూరత్, మద్రాస్, బొంబాయి మరియు కలకత్తా) స్థావరాలను ఏర్పర్చుకోవడానికి ఇది వీలు కల్పించింది. స్థానిక పాలకులు ఈ వాణిజ్య కేంద్రాల్ని పట్టించుకోలేదు. ఎందుకంటే వారు సాధారణంగా విదేశీ వాణిజ్యాన్ని స్వాగతించేవారు. భారతదేశంలో ఇది చాలా కాలంగా ఉన్న పద్ధతి ఈ సామాన్యమైన ప్రారంభం వెనుక కంపెనీకి ఉన్న దీర్ఘకాలిక ఆశయాలు దాగి ఉన్నాయి.

అన్వేషిద్దాం

మీరు మరింత చదవడానికి ముందు, ఈ అధ్యాయంలోని మొదటి పేజీలోని పెయింటింగ్‌ను బాగా చూడండి. దీనిని ప్రత్యేకంగా ఈస్ట్ ఇండియా కంపెనీ లండన్ ప్రధాన కార్యాలయం కోసం ఆర్డర్ చేయబడింది, మూడు మీటర్ల కంటే ఎక్కువ పొడవు ఉంటుంది. దానిలోని ప్రతి అంశాన్ని గమనించండి. దానిలోని వ్యక్తులు, వస్తువులు, చిహ్నాలు మరియు భావ వ్యక్తీకరణాలు. నలుగురు లేదా ఐదుగురు విద్యార్థులతో కూడిన సమూహాలను ఏర్పాటు చేయండి మరియు పెయింటింగ్ అందించే సందేశాలకు సంబంధించి ప్రతి సమూహం తమ పరిశీలనలను ప్రదర్శించనీయండి.

కొన్ని పేజీల తర్వాత వీటి సమాధానాలు ఉన్నాయి మీరు తిరిగి పెయింటింగ్ ను చూసే వరకు మధ్యలో పెయింటింగ్ చూసే ప్రయత్నం చేయవద్దు.

'విభజించి పాలించు' వ్యూహం

వ్యాపారులవలే కనిపిస్తూనే కంపెనీ ఏజెంట్లు స్థానిక పాలకులతో రాజకీయ సంబంధాలను పెంచుకున్నారు కొందరు పాలకుల పరిస్థితులకు వ్యతిరేకంగా సైనిక సహాయాన్ని అందించడం ద్వారా భారతీయ రాజకీయ వివాదాలతో జోక్యం చేసుకున్నారు. దీనివల్ల వారు విదేశీ ఆక్రమణదారులుగా కాకుండా అధికార దళారులుగా ఎదిగారు.

https://aravathiteacher.com

They would also play on rivalries between regional rulers or succession disputes within ruling houses, so as to benefit from these conflicts the 'divide and rule' policy. The British were equally skilled at exploiting existing divisions within Indian society: they identified and often encouraged tensions between religious communities, for instance. The Battle of Plassey (1757) exemplifies this approach. When tensions arose between Siraj-ud-daulah, the Nawab of Bengal, and the East India Company officials led by Robert Clive, the latter identified disgruntled elements within the Nawab's court. Clive hatched a conspiracy with Mir Jafar, the Nawab's military commander, promising to install him as the new Nawab in exchange for his betrayal. The battle took place at Palashi (Plassey as the British spelt it), some 150 kilometres north of present-day Kolkata. Some French forces assisted the Nawab, but Mir Jafar's forces constituting the majority of the Nawab's army stood aside, ensuring a British victory despite their smaller number. Even today, 'Mir Jafar' in India remains a synonym for 'traitor'! By positioning themselves as a kingmaker, the East India Company gradually established control over increasingly large territories. In the 19th century, it went a step further and introduced the infamous Doctrine of Lapse, according to which any princely state would be annexed if its ruler died without a natural male heir. This deliberately disregarded the Hindu tradition of adoption, which was a legitimate means of succession in Indian royal houses.




Fig. 4.7. Clive leading the East India Company's troops

ARSOFT



DON'T MISS OUT



In the Indian context, a princely state was a region that remained under the rule of an Indian prince, maharaja or nawab, but which had accepted British protection and guidance in exchange for maintaining internal autonomy. There were hundreds of them, from large ones (such as Hyderabad, Mysore, Travancore or Jammu & Kashmir) to smaller ones. At the time of India's Independence, there were over 500 princely states, covering about 40 per cent of the Subcontinent.

https://aravathiteacher.com

వారు ప్రాంతీయ పాలకుల మధ్య వైషమ్యాలను లేదా పాలక కుటుంబాలలోని వారసత్వ వివాదాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకునేవారు. తద్వారా ఈ విభేదాల నుండి ప్రయోజనం పొంది విభజించు పాలించు విధానాన్ని అమలు చేసేవారు భారతీయ సమాజంలో ఉన్న విభేదాలను ఉపయోగించుకోవడంలో బ్రిటిష్ వారు అత్యంత నైపుణ్యం కలిగి ఉండేవారు. ఉదాహరణకు మతపరమైన వర్గాల మధ్య ఉద్రిక్తలను వారు గుర్తించి తరచుగా వాటిని ప్రోత్సహించేవారు. ప్లాసీ యుద్ధం (1757) ఈ విధానానికి ఒక ఉత్తమ ఉదాహరణ. బెంగాల్ నవాబు సిరాజ్-ఉద్-దౌలా మరియు రాబర్ట్ క్లైవ్ నేతృత్వంలోని ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారుల మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు, నవాబు ఆస్థానంలోని అసంతృప్తి చెందిన వారిని క్లైవ్ గుర్తించాడు. నవాబు సైనిక కమాండర్ మీర్ జాఫర్‌తో క్లైవ్ కుట్ర పన్నాడు, అతని ద్రోహానికి బదులుగా అతన్ని కొత్త నవాబుగా నియమిస్తానని హామీ ఇచ్చాడు. ఈ యుద్ధం ప్రస్తుత కోల్‌కతాకు ఉత్తరాన 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న పలాషి (బ్రిటిష్ వారు చెప్పిన విధంగా ప్లాసీ) వద్ద జరిగింది. కొన్ని ఫ్రెంచ్ దళాలు నవాబుకు సహాయం చేశాయి, కానీ నవాబు సైన్యంలో మెజారిటీగా ఉన్న మీర్ జాఫర్ దళాలు పక్కన నిలిచి, వారి సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ బ్రిటిష్ విజయాన్ని నిర్ధారించాయి. నేటికీ, భారతదేశంలో 'మీర్ జాఫర్' అనేది 'దేశద్రోహి'కి పర్యాయపదంగా ఉంది! ఈస్ట్ ఇండియా కంపెని తమను తాము రాజులను నిర్ణయించే వారిగా గుర్తింపును నెలకొల్పి క్రమంగా పెద్ద భూ భాగాలపై నియంత్రణ సాధించింది. 19వ శతాబ్దంలో ఒక అడుగు ముందుకు వేసి, "రాజ్యసంక్రమణ సిద్ధాంతాన్ని"ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఏదైనా స్వదేశీ సంస్థానానికి సహజ సిద్ధమైన మగవారు వారసుడిగా లేకుండా పాలకుడు మరణిస్తే , ఆ ప్రాంతం బ్రిటిష్ రాజ్యంలో విలీనం చేయబడుతుంది. ఇది హిందూ సాంప్రదాయమైన దత్తతను ఉద్దేశ పూర్వకంగా విస్మరించింది. నిజానికి భారతీయ రాజవంశాలలో దత్తత అనేది వారసత్వానికి ఒక చట్టబద్ధమైన మార్గంగా ఉండేది.



చిత్రం 4.7 ఈస్ట్ ఇండియా కంపెనీ దళాలను నడిపిస్తున్న క్లైవ్

తప్పక తెలుసుకోండి

భారతదేశంలో, స్వదేశీ సంస్థానం అంటే భారతీయ యువరాజు, మహారాజు లేదా నవాబు పాలనలో ఉండి, అంతర్గత స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవడానికి బదులు బ్రిటిష్ రక్షణ మరియు మార్గదర్శకత్వాన్ని అంగీకరించిన ప్రాంతం. (స్వదేశీ సంస్థానాలలో హైదరాబాద్, మైసూర్, ట్రావెన్‌కోర్ లేదా జమ్మూ కాశ్మీర్ వంటివి) పెద్ద వాటి నుండి చిన్న వాటి వరకు వందలాది రాజ్యాలు ఉండేవి. భారతదేశం స్వాతంత్ర్యం పొందే సమయానికి, భారత ఉపఖండంలో దాదాపు 40 శాతం భూభాగంలో విస్తరించి ఉన్న 500 కంటే ఎక్కువ స్వదేశీ సంస్థానాలు ఉండేవి.

https://aravathiteacher.com

The Doctrine of Lapse led to the annexation of numerous states, contributing to the expansion of the territorial control of the British. This created much resentment in sections of Indian society and contributed to the 1857 Rebellion (to which we return below).

Another stratagem (known as 'subsidiary alliance') was to install a British 'Resident' in the courts of Indian rulers to protect them against internal or external threats; in exchange, they would have to maintain British troops at their own expense and conduct foreign relations only through the British. While appearing to preserve the sovereignty of princely states, the system effectively transferred real power to the British while burdening Indian rulers with the costs of their own subjugation!

The ruler of Hyderabad was among the first to enter such an alliance in 1798; several others soon followed. These so-called alliances allowed the British to control vast territories without the administrative costs of direct rule, creating what was called 'an empire on the cheap'. Once a state entered the system, exiting it was virtually impossible, as any attempt to break free would face overwhelming British military response.

FROM PARADISE TO HELL?

Devastating famines

A few years after its victory at Plassey, the East India Company secured the right to collect revenue in Bengal, Bihar, and Odisha some of India's richest regions. Clive described Bengal in particular as 'the paradise of the earth'. The Company's agents extracted maximum revenue while investing minimally in governance or development, with devastating consequences for the population.

In 1770–1772, coming on top of two years of crop failure, the harsh revenue collection targets imposed by the East India Company in Bengal requiring farmers to pay a high rate of cash taxes on the produce of their lands, regardless of harvest condition scaused a catastrophic famine which killed nearly one-third of its population or an estimated 10 million people.

In fact, the Company maintained harsh revenue collection targets, even increasing the land tax during the famine. Such cruelty was denounced later not only by Indian personalities but by some British officials and public intellectuals (such as William Digby whom we quoted at the start of this chapter). For instance, a century later, W.W. Hunter, an official, wrote:

AP SCERT

https://aravathiteacher.com

"రాజ్యసంక్రమణ సిద్ధాంతం" అనేక స్వదేశీ రాజ్యాల విలీనానికి దారితీసింది, ఇది బ్రిటిష్ వారి ప్రాదేశిక నియంత్రణ విస్తరణకు దోహదపడింది. ఇది భారత సమాజంలోని కొన్ని విభాగాలలో తీవ్ర ఆగ్రహాన్ని సృష్టించి1857 తిరుగుబాటుకు దోహదపడింది (దీని గురించి మనం తదుపరి భాగంలో తెలుసుకుంటాము).

మరొక విస్తరణ వ్యూహం "సైన్యాసహకార పద్ధతి". ఈ పద్ధతిలో భారతీయ పాలకుల ఆస్థానాలలో ఒక బ్రిటిష్ 'రెసిడెంట్' ను నియమించడం జరుగుతుంది. వీరు అంతర్గత, బాహ్య ముప్పుల నుండి పాలకులను రక్షిస్తారు. దీనికి ప్రతిగా పాలకులు బ్రిటిష్ సైన్యాన్ని తన సొంత ఖర్చుతో పోషించాలి మరియు విదేశీ సంబంధాలను బ్రిటిష్ వారి ద్వారా మాత్రమే నిర్వహించాలి. అదే సమయంలో భారతీయపాలకుల అణిచివేత ఖర్చుల భారాన్ని వారిపైనే మోపింది.

1798 లో ఈ ఒప్పందానికి అంగీకరించిన పాలకులలో హైదరాబాద్ పాలకుడు తొలివాడు. తరువాతి కాలం లో అనేక ఇతర రాజ్యాలు కూడా ఇదే బాటను అనుసరించాయి. ఈ ఒప్పందాలు బ్రిటిష్ వారి ప్రత్యక్ష పాలన ఎటువంటి పరిపాలనా ఖర్చులు లేకుండా విస్తారమైన భూభాగాలను నియంత్రించడానికి అనుమతించాయి, దీనిని 'ఖర్చులు లేని సామ్రాజ్యం' అని పిలుస్తారు. ఒక రాజ్యం ఈ వ్యవస్థలోకి ప్రవేశించిన తర్వాత, దాని నుండి నిష్క్రమించడం దాదాపుగా అసాధ్యం, ఎందుకంటే విడిపోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా అధిక బ్రిటిష్ సైనిక దాడిని ఎదుర్కొనడానికి సిద్ధపడాలి.

స్వర్గం నుండి నరకానికి?

వినాశకరమైన కరువులు

ప్లాసీ యుద్ధంలో విజయం సాధించిన కొన్ని సంవత్సరాల తర్వాత, ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలోని అత్యంత ధనిక ప్రాంతాలైన బెంగాల్, బీహార్ మరియు ఒడిశాలో పన్నులు సేకరించే హక్కును పొందింది. క్లైవ్ బెంగాల్‌ను 'భూమిపై స్వర్గం'గా అభివర్ణించాడు. కంపెనీ ఏజెంట్లు పాలన లేదా అభివృద్ధిలో తక్కువ పెట్టుబడి పెడుతూ గరిష్ట ఆదాయాన్ని సేకరించడం ప్రజలకు వినాశకరమైన పరిణామాలను కలిగించింది.

1770– 1772లో, వరుసగా రెండు సంవత్సరాల పంట వైఫల్యంతో పాటు, ఈస్ట్ ఇండియా కంపెనీ బెంగాల్‌లో విధించిన కఠినమైన ఆదాయ వసూలు లక్ష్యాల వల్ల బెంగాల్లోని రైతులు పంట చేతికి వచ్చిన రాకపోయినా తమ భూములపై అధిక పన్నులు చెల్లించాల్సి వచ్చింది. ఈ పరిస్థితులు ఒక భయంకరమైన కరువుకు దారి తీసాయి. దీనివల్ల అక్కడి జనాభాలో దాదాపు మూడవ వంతు అంటే సుమారు పది మిలియన్ల మంది చావుకు కారణమైంది.

వాస్తవానికి కంపెనీ కఠినమైన ఆదాయ సేకరణ లక్ష్యాలను కొనసాగించింది. కరువు సమయంలో కూడా భూమి శిస్తుని పెంచింది. ఇటువంటి క్రూరత్వాన్ని భారతీయ ప్రముఖులే కాకుండా కొందరు బ్రిటిష్ అధికారులు మరియు మేధావులు (ఈ అధ్యాయం ప్రారంభంలో మనం ఉటంకించిన విలియం డిగ్బీ వంటి వారు) కూడా ఖండించారు. ఉదాహరణకు ఒక శతాబ్దం తరువాత డబ్ల్యూ. డబ్ల్యూ. హంటర్ అనే అధికారి ఇలా వ్రాశాడు:

AP SCERT

https://aravathiteacher.com

"While the country every year became a total waste, the English government constantly demanded an increased land-tax. ... All through the stifling summer of 1770 the people went on dying. The husbandmen [farmers] sold their cattle; they sold their implements of agriculture; they devoured their seed-grain; they sold their sons and daughters, till at length no buyer of children could be found; they ate the leaves of trees and the grass of the field. ... Day and night a torrent of famished and diseasestricken wretches poured into the great cities."

Such tragic famines were going to recur throughout the British rule in India. During the **Great Famine** of 1876–1878, for instance, up to 8 million Indians perished, mostly in the Deccan plateau.



Fig. 4.8. Grain bags on Madras beach, ready for export, while people were dying of hunger in large numbers.




Fig. 4.9. People waiting for famine relief in Bangalore (today Bengaluru) during the 1877 famine (Illustrated London News)

Disregarding the severity of the crisis, some Indian traders would hold on to their stocks in the hope of price rise, causing an artificial scarcity, and the British administration continued to export grain to Britain about one million tonnes of rice alone per year during the three years of the famine (Fig. 4.8).

Apart from the factors mentioned above, the British economic policy of **'free market'**, which left prices of commodities free to fluctuate, contributed to the severity of the famines.


https://maravathiteacher.com

"దేశం కరువులతో పూర్తిగా నాశనమవుతున్నా, ఇంగ్లీష్ ప్రభుత్వం మాత్రం నిరంతరం భూమి పన్నును పెంచుతూ వచ్చింది. 1770 యొక్క ఊపిరాడని వేసవిలో ప్రజలు చనిపోతూనే ఉన్నారు. రైతులు తమ పశువులను అమ్మేశారు. వారు తమ వ్యవసాయ పరికరాలను అమ్మేశారు, ధాన్యాన్నే తిని బ్రతికేవారు. వారు తమ కుమారులు, కుమార్తెలను కూడా అమ్మేశారు. వివరికి పిల్లలను కొనేవాళ్లు కూడా ఎవరూ లేని స్థితి వచ్చింది. వారు చెట్ల ఆకులు, పొలాల్లోని గడ్డిని తింటూ బతికారు. పగలు రాత్రి ఆకలితో, రోగాలతో విసిగి వేసారిన బాధితులు తండోపతండాలుగా పెద్ద నగరాల్లోకి వచ్చి పడ్డారు.

భారతదేశంలో బ్రిటిష్ పాలనలో ఇటువంటివి పదేపదే సంభవించాయి. ఉదాహరణకు 1876– 1878 మధ్య వచ్చిన 'మహా కరువు' వలన దాదాపు 8 మిలియన్ల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువమంది దక్కన్ పీఠభూమికి చెందిన వారే."



చిత్రం 4.8. ప్రజలు పెద్ద సంఖ్యలో ఆకలితో చనిపోతున్న కాలంలో మద్రాస్ బీచ్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న ధాన్యపు సంచులు,



చిత్రం 4.9. 1877 కరువు సమయంలో బెంగళూరు (నేటి బెంగళూరు)లో కరువు ఉపశమనం కోసం ఎదురుచూస్తున్న ప్రజలు (ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్)

"సంక్షోభ తీవ్రతను పట్టించుకోకుండా, కొంతమంది భారతీయ వ్యాపారులు ధరలు పెరుగుతాయనే ఆశతో తమ ధాన్య నిల్వలను దాచిపెట్టి ఉంచేవారు, దీని వల్ల కృత్రిమ కొరత ఏర్పడేది. అదే సమయంలో బ్రిటిష్ పాలకులు కూడా ధాన్యాన్ని బ్రిటన్‌కు ఎగుమతి చేయడాన్ని కొనసాగించారు. కరువు జరిగిన ఆ మూడు సంవత్సరాల్లో ప్రతీ ఏడాదీ దాదాపు ఒక మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేశారు (చిత్రం 4.8)."

పైన చెప్పిన అంశాలతో పాటు, వస్తువుల ధరలను స్వేచ్ఛగా మార్చే 'స్వేచ్ఛా మార్కెట్' అనే బ్రిటిష్ ఆర్థిక విధానం కూడా కరువుల తీవ్రతను మరింత పెంచింది.

https://aravalliteacher.com

Thus Lord Lytton, Viceroy of India during the 1876–1878 famine issued an order that "there is to be no interference of any kind on the part of the Government with the object of reducing the price of food." At the same time, in 1876, at the height of the Great Famine, Lytton organised an extravagant durbar in Delhi which involved 'a week-long feast for 68,000 officials, satraps and maharajas'.

Precise numbers of severe famines during the entire British rule vary from a dozen to over 20. According to several Famine Commissions and other reports, it has been estimated that the total number of human victims ('human' since millions of cattle and other animals also died) is anywhere between 50 and 100 million nearly the number of deaths caused by World War II.

The British administration did open famine relief camps in some cities (Fig. 4.9), but far too few and with inadequate supplies. Some officials argued that famine relief should be deliberately kept very low; the Famine Commission of 1878–80, for example, stated: "The doctrine that in time of famine the poor are entitled to demand relief ... would probably lead to the doctrine that they are entitled to such relief at all times."

We should note that famines in India had occurred throughout history, caused by droughts, floods, military campaigns and other factors, but never on such a scale. During the colonial era, India, especially rural India, sank into deep poverty and never recovered.

The drain of India's wealth

As we saw earlier, economic exploitation of India formed the foundation of British colonial policy. In 1895, the U.S. historian and political scientist Brooks Adams noted:

"Very soon after [the Battle of] Plassey, the Bengal plunder began to arrive in London, and the effect appears to have been instantaneous, for all authorities agree that the 'industrial revolution' ... began with the year 1760. ... Possibly since the world began no investment has ever yielded the profit reaped from the Indian plunder."

In other words, according to Adams, the Industrial Revolution in Britain, which required much investment, was made possible at least partly by the 'stolen wealth from India' (this phrase is by the U.S. historian Will Durant).

Taking his cue from scholars such as Adams and Digby, Dadabhai Naoroji, a respected political figure, authored in 1901 *Poverty and Un-British Rule in India*, in which he compiled from British reports the wealth estimated to have been drained out of India. About the same time, Romesh Chunder Dutt, a historian, did a similar exercise in his *Economic History of India*.

AP SCERT

https://aravathiteacher.com

అందువల్ల 1876-1878 కరువు సమయంలో భారత వైస్రాయ్ అయిన లార్డ్ లిట్టన్ ప్రభుత్వం 'ఆహారధరలను తగ్గించేందుకు ఏ విధమైన ప్రభుత్వ జోక్యం ఉండకూడదు' అని ఆదేశం జారీ చేశాడు. "కరువు ఉధృతంగా వున్న పరిస్థితిలో 1876లో, వైస్రాయ్ లిట్టన్ ఢిల్లీలో అత్యంత వైభవంగా ఒక 'దర్బార్'ను నిర్వహించాడు ఇందులో 68,000 మంది అధికారులు, ప్రాంతాధిపతులు మరియు మహారాజులకు వారం రోజులపాటు గొప్ప విందు ఏర్పాటు చేశారు.

బ్రిటిష్ పాలనా కాలమంతా సంభవించిన తీవ్రమైన కరువుల సంఖ్య 12 నుండి 20 కంటే ఎక్కువ ఉండవచ్చని భావిస్తున్నారు. వివిధ కరువు కమీషన్లు మరియు ఇతర నివేదికల ప్రకారం, మొత్తం మానవ ప్రాణ నష్టం (ఇక్కడ 'మానవ' అని ప్రత్యేకంగా చెప్పడానికి కారణం లక్షలాది పశువులు మరియు ఇతర జంతువులు కూడా చనిపోయాయి) సుమారు 5 కోట్ల నుండి 10 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. ఈ సంఖ్య రెండవ ప్రపంచ యుద్ధం వల్ల జరిగిన మరణాల సంఖ్యకు దాదాపు సమానమే.

బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని నగరాల్లో కరువు సహాయ శిబిరాలను (చిత్రం 4.9) ప్రారంభించింది, కానీ అవి చాలా తక్కువ సంఖ్యలో ఉండి, సరిపడిన సరఫరాలు కూడా ఉండేవి కాదు. కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా కరువు సహాయాన్ని చాలా తక్కువ స్థాయిలో ఉంచాలని వాదించారు. ఉదాహరణకు, 1878-80 కరువు కమీషన్ ఇలా పేర్కొంది 'కరువు సమయంలో పేదలు ఉపశమనాన్ని డిమాండ్ చేయడానికి అర్హులు అన్న సిద్ధాంతం, చివరికి వారు ఎల్లప్పుడూ అలాంటి సహాయం కోరే హక్కు కలిగి ఉన్నారని చెప్పే సిద్ధాంతానికి దారి తీయవచ్చు.'

భారతదేశంలో చారిత్రక కాలమంతా కరువులు సంభవించాయి. కానీ, వాటికి కారణాలు వర్షాభావం, వరదలు, యుద్ధాలు మరియు ఇతర సంఘటనలు. కానీ ఇవి ఏ సమయంలోనూ బ్రిటిష్ కాలం లో సంభవించినంత తీవ్ర స్థాయిలో సంభవించలేదు. వలస పాలనలో భారతదేశం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, తీవ్రమైన పేదరికంలో మునిగిపోయి, ఆ పరిస్థితి నుండి తిరిగి కోలుకోలేకపోయాయి.

భారత దేశ సంపద తరలింపు

మనం ఇంతకు ముందు చూసినట్లుగా, భారతదేశం యొక్క ఆర్థిక దోపిడీ బ్రిటిష్ వలస విధానానికి పునాది వేసింది. 1895లో, అమెరికా చరిత్రకారుడు మరియు రాజకీయ శాస్త్రవేత్త బ్రూక్స్ ఆడమ్స్ ఇలా పేర్కొన్నాడు:

"ప్లాసీ యుద్ధం జరిగిన వెంటనే కొద్ది కాలంలోనే, బెంగాల్ దోపిడీతో కూడిన సంపద లండన్‌కు చేరడం ప్రారంభమైంది. దీని ప్రభావం కనబడిందని తెలుస్తోంది, ఎందుకంటే అన్ని ఆధారాలు పరిశీలిస్తే 'పారిశ్రామిక విప్లవం' 1760 సంవత్సరం నుంచే ప్రారంభమైందని సూచిస్తున్నాయి. ప్రపంచం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు ఏ పెట్టుబడి భారతదేశ దోపిడీ ద్వారా వచ్చినంత లాభాలను తెచ్చిపెట్టలేదు."

మరో మాటలో చెప్పాలంటే, బ్రిటన్‌లో భారీ పెట్టుబడులు అవసరమైన పారిశ్రామిక విప్లవం జరగడానికి, కనీసం కొంతవరకు అయినా 'భారతదేశం నుంచి దోచుకున్న సంపద' కారణమైందని అడమ్స్ అభిప్రాయపడ్డాడు. (ఈ పదబంధం అమెరికా చరిత్రకారుడు విల్ డ్యూరెంట్‌ది).

"అడమ్స్, డిగ్బీ వంటి పండితుల రచనల నుంచి ప్రేరణ పొందిన అప్పటి ప్రఖ్యాత రాజకీయ నేత దాదాభాయి నౌరోజీ -1901లో "పావర్టీ అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా" అనే గ్రంథాన్ని రచించాడు. ఇందులో బ్రిటిష్ నివేదికలను ఆధారంగా తీసుకుని, భారతదేశం నుండి బయటకు తరలింపబడిన సంపదను లెక్కలతో సహా చూపించాడు. దాదాపు అదే సమయంలో చరిత్రకారుడు రోమేశ్ చందర్ దత్ కూడా "ఎకానమిక్ హిస్టరీ ఆఫ్ ఇండియా" అనే గ్రంథంలో ఇదే విధమైన అధ్యయనం చేశాడు.

AP SCERT

https://aravathiteacher.com

All these studies showed that the colonisers had extracted many billions of pounds from India.

A more recent estimate (by Utsa Patnaik) for the period 1765 to 1938 comes to 45 trillion U.S. dollars (in today's value), or about 13 times Britain's GDP in 2023! This was extracted not just through taxes, but by charging Indians for the colonial power's expenditures on building the railways, the telegraph network, and even on wars!

Had this wealth remained invested in India, it would have been a very different country when it attained Independence.

House of Commons :is the name for the elected lower house of the bicameral parliament of the United Kingdom. Dadabhai Naoroji was the first Indian to be elected to the British House of Commons.

LET'S EXPLORE

Why do you think Dadabhai Naoroji means by 'un-British rule in India'? (*Hint: he was an MP in the* **House of Commons** *in 1892.*)




Fig. 4.10. Brooks Adams



Fig. 4.11. William Digby




Fig. 4.12. Dadabhai Naoroji



Fig. 4.13. R.C. Dutt

THINK ABOUT IT

Let us return to this painting (Fig. 4.14), but now with some clues to its symbolism. Note how Britannia (a symbolic figure for Britain) sits higher than the colonies, pointing to her superior power; contrast with the lower position and bent posture of the colonies. Did they really 'offer' their wealth? Or did Britain seize it by force or ruse? Note also the Indians' dark complexion (in contrast with that of Britannia), reflecting the belief in the superiority of white people over the dark-skinned 'natives'.

APSCERT

https://aravathiteacher.com

ఈ అధ్యాయనాలన్ని వలస పాలకులు భారతదేశం నుండి అనేక బిలియన్ల పౌండ్ల విలువైన సంపదను దోచుకున్నారని స్పష్టం చేశాయి.


ఇటీవలి అంచనా (ఉత్సా పట్నాయక్‌ది) ప్రకారం, 1765 నుండి 1938 వరకు భారతదేశం నుండి తరలింపబడిన సంపద విలువ నేటి అంచనాల ప్రకారం 45 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు సమానం. అంటే 2023లోని బ్రిటన్ స్థూలజాతీయోత్పత్తి మొత్తం కంటే సుమారు 13 రెట్లు ఎక్కువ! ఈ సంపద కేవలం పన్నుల ద్వారా మాత్రమే కాకుండా, రైల్వేలు, టెలిగ్రాఫ్‌లు నిర్మించడానికి మరియు యుద్ధాలకు కూడా ఖర్చు చేసిన వ్యయం భారతీయులపైనే పన్నులు మోపడం ద్వారా దోచుకున్నారు.

ఈ సంపద భారతదేశంలోనే పెట్టుబడిగా మిగిలి ఉండి ఉంటే, భారతదేశం స్వాతంత్ర్యం పొందే సమయానికి పూర్తిగా వేరే స్థాయిలో దేశం అభివృద్ధి చెందేదని చెప్పవచ్చు.

హౌస్ ఆఫ్ కామన్స్ : ఇది యునైటెడ్ కింగ్‌డమ్ యొక్క రెండు సభల పార్లమెంట్‌లోని దిగువ సభకు గల పేరు. దాదాభాయి నౌరోజీ బ్రిటిష్ హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికైన మొదటి భారతీయుడు.

అన్వేషిద్దాం


దాదాబాయి నౌరోజీ "అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" అనడంలో ఉద్దేశ్యం ఏమిటి?
(సూచన: 1892 నాటి హౌస్ ఆఫ్ కామన్స్‌లో అతను ఒక ఎం.పి గా ఉండేవారు).



చిత్రం 4.10 బ్రూక్స్ ఆడమ్స్



చిత్రం 4.11 విలియం డిగ్బీ



చిత్రం 4.12 దాదాభాయి నౌరోజీ



చిత్రం 4.13 ఆర్ .సి.దత్

ఆలోచించండి

మనం ఈ పెయింటింగ్‌కి తిరిగి వద్దాం (చిత్రం 4.14), కానీ ఇప్పుడు దాని ప్రతీకవాదానికి కొన్ని ఆధారాలతో. బ్రిటానియా (ఒక ప్రతీకాత్మక బ్రిటన్ ప్రతీక అయిన బ్రిటానియా ఉన్న స్థానం వలస ప్రాంతాల కంటే ఎత్తుగా ఉంటుంది. ఇది ఆమె యొక్క అధిక శక్తిని సూచిస్తుంది; అదే సమయంలో వలస ప్రాంతాలు తక్కువ స్థాయిలో, వంగిన భంగిమలో కనిపిస్తున్నాయి. వారు నిజంగా తమ సంపదను 'అర్పించారా'? లేక బ్రిటన్ బలవంతంగా లేదా మోసపూరితంగా స్వాధీనం చేసుకున్నదా? అలాగే చిత్రంలో భారతీయులను నలుపు చర్మం కలిగిన వారిగా చూపడం గమనించాలి (బ్రిటానియా యొక్క తెల్లని చర్మంతో పోల్చినప్పుడు). ఇది తెల్లజాతి ప్రజలు నలుపు చర్మం కలిగిన 'స్థానికుల' కంటే శ్రేష్ఠులు అన్న వలస పాలకుల నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది."

APSCERT

https://aravathiteacher.com




Fig. 4.14. 'The East offering its riches to Britannia' — making sense of the painting's symbolism

CHANGING LANDSCAPES

The expanding colonial rule impacted nearly every aspect of Indian life, as the rulers were convinced that India should be reshaped according to their 'superior' conceptions. Let us briefly look at a few of those impacts.

Embossed: With a design stamped on the cloth in such a way that it stands out in relief.

Decline of India's indigenous industries

Before the 18th century, India was renowned for its manufacturing capabilities, particularly in textiles cotton, silk, wool, jute, hemp and coir being the chief ones. Indian cotton textiles, in particular, with rich and intricate designs, bright colours, and textures ranging from ultra-thin muslins to richly embossed fabrics were in high demand in many parts of the world.

https://aravathiteacher.com



'చిత్రం 4.14 బ్రిటానియాకు తమ సంపదను సమర్పిస్తున్న తూర్పు దేశాలు'
– ఈ వర్ణ చిత్రంలోని సంకేతాల అంతరార్థం.

మారుతున్న పరిస్థితులు

విస్తరిస్తున్న వలస పాలన భారత జీవితంలోని దాదాపు ప్రతి అంశాన్ని ప్రభావితం చేసింది. భారతదేశాన్ని తమ ఉన్నతమైన భావనలకు అనుగుణంగా మార్చాలని బ్రిటిష్ పాలకులు గట్టిగా నమ్మారు. ఆ ప్రభావాలలో కొన్నింటిని మనం క్లుప్తంగా పరిశీలిద్దాం.

ఉబ్బెత్తుగా ఉన్న అలంకరణ : వస్త్రంపై ఒక డిజైన్ ఉబ్బెత్తుగా కనిపించేలా ముంద్రించబడి ఉండుట.

"భారతీయ స్వదేశీ పరిశ్రమల క్షీణత

18వ శతాబ్దానికి ముందు, భారతదేశం తన తయారీ నైపుణ్యాల వల్ల , ముఖ్యంగా వస్త్ర పరిశ్రమలో ప్రధానంగా పత్తి, పట్టు, ఉన్ని , జనపనార, కొబ్బరిపీచు వంటి ఉత్పత్తుల్లో ప్రపంచంలో ప్రసిద్ధి పొందింది. భారతీయ పత్తి వస్త్రాలు, గొప్ప మరియు క్లిష్టమైన అందమైన డిజైన్లు, ప్రకాశవంతమైన రంగులు, అతి పలుచని మస్లిన్‌ల నుండి ఘనంగా నేసిన వస్త్రాల వరకూ విస్తరించిన వర్ణాలూ, నాణ్యతతో ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో అత్యంత గిరాకి కలిగినవిగా ఉండేవి."

https://aravalliteacher.com

LET'S EXPLORE

Do you understand all the terms used above to list and describe Indian textiles? If not, form groups of four or five and try to find out more, then compare your findings with the help of your teacher.

British policy imposed heavy duties on Indian textiles imported into Britain while forcing India to accept British manufactured goods with minimal tariffs. Moreover, Britain now controlled most of the sea trade as well as exchange rates, so Indian traders found it difficult to export as earlier. The result was the ruin of Indian textile industry. In the 19th century, India's textile exports fell sharply, while Britain's imports into India grew even more sharply. Communities of skilled artisans who had practised their craft for generations were reduced to poverty and forced to return to subsistence agriculture on increasingly overtaxed land. As William Bentinck, then Governor-General of India, observed in 1834, "The bones of the cotton weavers are bleaching the plains of India."

Similar scenarios unfolded for India's manufactures of iron, steel, paper and other goods. India's share of the world GDP kept declining throughout the colonial rule, reaching hardly 5 per cent at the time of Independence. In less than two centuries, one of the richest lands of the world had become one of the poorest.

Dismantling traditional governance structures

Before British colonisation, India possessed well-organised systems of local self-governance. Village councils managed community affairs, resolved disputes, and organised public works such as irrigation, roads, etc. Regional kingdoms maintained complex administrative structures that had evolved over centuries to address local needs and conditions. Charles Metcalfe, an acting Governor-General in the 1830s, described the system and its efficiency in this important statement:

"The village communities are little republics, having nearly everything they want within themselves. They seem to last where nothing else lasts. Dynasty after dynasty tumbles down; revolution succeeds to revolution; but the village community remains the same. This union of the village communities, each one forming a separate little state in itself, has contributed more than any other cause to the preservation of the people of India."

The British systematically dismantled these indigenous governance systems, replacing them with a centralised bureaucracy designed primarily to facilitate tax collection and maintain order, rather than promote public welfare. This transformation destroyed centuries-old mechanisms of community decision-making.

AP SCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

భారతీయ వస్త్రాలను వివరించడానికి పైన ఉపయోగించిన అన్ని పదాలు మీకు అర్థమయ్యాయా? లేకపోతే, నలుగురు లేదా ఐదుగురు సభ్యులతో సమూహాలుగా ఏర్పడి మరింత తెలుసుకోవడానికి ప్రయత్నించండి. ఆపై మీ చర్చా ఫలితాలను మీ ఉపాధ్యాయుని సహాయంతో సరిపోల్చుకోండి .

"బ్రిటిష్ వారి వాణిజ్య విధానం భారత్ నుంచి బ్రిటన్‌కు వెళ్లే భారతీయ వస్త్రాలపై భారీ సుంకాలను విధించింది. బ్రిటన్‌లో తయారైన వస్తువులను భారత్ తక్కువ సుంకాలతో దిగుమతి చేసుకొనేలా బలవంతం చేసింది. అంతేకాదు, సముద్ర వాణిజ్యం మరియు మారకపు విలువలపైనా బ్రిటన్ ఆధిపత్యం సాధించడంతో, భారతీయ వ్యాపారులు పూర్వంలాగా ఎగుమతులు చేయడం కష్టమైంది. దీని ఫలితంగా భారతీయ వస్త్ర పరిశ్రమ కుప్పకూలిపోయింది. 19వ శతాబ్దంలో భారతీయ వస్త్ర ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయి, అదే సమయంలో బ్రిటన్ నుంచి భారత్‌కు దిగుమతులు అంతకంటే వేగంగా పెరిగాయి. తరతరాలుగా వృత్తిని నమ్ముకున్న నైపుణ్యం కలిగిన కళాకారులు చేనేత పనివాళ్లు పేదరికంలోకి నెట్టివేయబడి, అధిక పన్నులు వసూలు చేయబడే భూములలో వ్యవసాయం అనే జీవనోపాధిలోకి మళ్లీ బలవంతంగా వెళ్లాల్సి వచ్చింది. 1834 సంవత్సరంలో భారత గవర్నర్ జనరల్ విలియంబెంటింక్ ఇలా పేర్కొన్నారు. "నేత కార్మికుల ఎముకలతో భారతదేశ మైదానాలు తెల్లగా మార్చ బడ్డాయి."

ఇదే తరహా పరిస్థితులు "ఇనుము, ఉక్కు, కాగితం మరియు ఇతర వస్తువుల భారతీయ తయారీ రంగాల్లో కూడా చోటుచేసుకున్నాయి. వలస పాలన కొనసాగిన మొత్తం కాలంలో ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో భారతదేశపు వాటా నిరంతరం తగ్గుతూ వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చే సమయానికి ఇది కనీసం 5 శాతానికి పడిపోయింది. రెండు శతాబ్దాలకు లోపే ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలలో ఒకటైన భారతదేశం, అత్యంత పేద దేశాలలో ఒకటిగా మారిపోయింది."

సాంప్రదాయ పాలనా నిర్మాణాలను విచ్ఛిన్నం చేయడం

బ్రిటిష్ వలస పాలనకు ముందు, భారతదేశం స్థానిక స్వపరిపాలన యొక్క చక్కటి వ్యవస్థలను కలిగి ఉండేది. గ్రామ పంచాయతీలు స్థానిక వ్యవహారాలను నిర్వహించేవి. సామాజిక వ్యవహారాలను నిర్వహించటం, వివాదాలను పరిష్కరించటం, నీటిపారుదల, రహదారులు వంటి ప్రజా పనులను నిర్వహించేవి. ప్రాంతీయ రాజ్యాలు శతాబ్దాల పాటు అభివృద్ధి చెందిన, స్థానిక అవసరాలు మరియు పరిస్థితులకు సరిపడే క్లిష్టమైన పరిపాలనా నిర్మాణాలను నిర్వహించాయి. 1830లలో తాత్కాలిక గవర్నర్-జనరల్ అయిన చార్లెస్ మెట్కాఫ్, ఈ వ్యవస్థను మరియు దాని సమర్థతను ఈ ముఖ్యమైన ప్రకటనలో వివరించాడు:

"గ్రామ సమాజాలు చిన్న చిన్న గణతంత్రా రాజ్యాల వంటివి; వారికి అవసరమైన దాదాపు ప్రతిదీ వారి స్వంత వ్యవస్థలోనే ఉంటుంది. మిగిలినవన్నీ పతనమైనప్పుడు కూడా ఇవి నిలిచి ఉన్నట్లు స్పష్టంగా చూడవచ్చు. వంశం తరువాత వంశం పతనం అవుతుంది. విప్లవం తరువాత విప్లవం వస్తుంది; కానీ గ్రామ సమాజం మాత్రం యథాతథంగా ఉంటుంది. ప్రతి గ్రామం ఒక చిన్న రాజ్యంగా ఏర్పడటం అనే ఈ గ్రామ సమాజాల ఐక్యత, భారత ప్రజలను కాపాడటంలో మరే ఇతర పాలన కంటే ఎక్కువుగా దోహద పడింది."

బ్రిటిష పాలకులు ఈ స్థానిక పరిపాలనా వ్యవస్థలను క్రమ పద్ధతి ప్రకారం విచ్ఛిన్నం చేశారు. వాటి స్థానంలో ప్రజా సంక్షేమాన్ని ప్రోత్సహించడంకంటే పన్నులు సేకరించడాన్ని సులభతరం చేయడానికీ, శాంతి-భద్రతలను కాపాడడానికి కేంద్రీయ కార్యదర్శి వ్యవస్థను ఏర్పాటు చేసారు. ఈ మార్పు సమాజంలో శతాబ్దాలుగా ఉన్న సామూహిక నిర్ణయాధికారాల వ్యవస్థలను నాశనం చేసింది.

https://aravathiteacher.com

The introduction of British codes of law disregarded customary laws and practices that had governed Indian communities for generations. While presented as modernisation, this imposition of a foreign system unsuited to India alienated ordinary Indians from the judicial system, creating courts that were expensive, time-consuming, and conducted in a foreign language.

Transforming Indian education: creating 'brown Englishmen'

Education became a powerful tool for the creation of a class of Indians who would serve British interests. In earlier centuries, India had diverse educational traditions *pathashalas*, *madrass*, *viharas*, and many forms of apprenticeship learning. These institutions transmitted not only practical knowledge but also cultural values and traditions. Even in the early 19th century, British reports reported hundreds of thousands of village schools across India (for instance, 100,000 to 150,000 of them in Bengal and Bihar up to 1830!) "where young natives are taught reading, writing and arithmetic, upon a system so economical, ... and at the same time so simple and effectual..."

A sharp turning point in India's educational history was marked by the notorious 1835 'Minute on Indian Education' of British historian and politician, Thomas B. Macaulay. In it, although he admitted that he had "no knowledge of either Sanskrit or Arabic," he expressed his conviction that European knowledge was vastly superior to India's: "I have never found one among them [Orientalists] who could deny that a single shelf of a good European library was worth the whole native literature of India and Arabia." Indians, therefore needed British education, whose objective would be to create a class of Indians who would be "Indian in blood and colour, but English in taste, in opinions, in morals, and in intellect."

Although a few prominent British Orientalists argued that Indian students should be left to study in their own languages, Macaulay's policy gained the upper hand and India's traditional schools slowly disappeared, while English became a language of prestige associated with the colonial masters, resulting in lasting divisions in Indian society between English-educated elites and the masses.

The new education system served multiple colonial objectives. It created a pool of Indian clerks and minor officials who could staff the lower ranks of the colonial administration at a fraction of the cost of British personnel. It also sidelined traditional sources of knowledge and authority, creating generations of Indians disconnected from their own cultural heritage.

AP SCERT

https://aravathiteacher.com

బ్రిటిష్ చట్టాలను ప్రవేశపెట్టడం వల్ల, తరతరాలుగా భారతీయ సమాజాలను పాలించిన సాంప్రదాయిక చట్టాలు, ఆచారాలు విస్మరించబడ్డాయి. దీనిని ఆధునీకరణగా చూపించినప్పటికీ, భారత పరిస్థితులకు సరిపోని విదేశీ వ్యవస్థను రుద్దడం వల్ల సాధారణ భారతీయులు న్యాయ వ్యవస్థ నుండి దూరమయ్యారు. ఇది ఖరీదైన, సమయం పట్టే, విదేశీ భాషలో నడిచే కోర్టులను నిర్మించింది.

భారతీయ విద్యను మార్చడం:

'భారతీయ ఆంగ్లేయులను' తయారుచేయడం

బ్రిటిష్ ప్రయోజనాలకు సేవ చేసే భారతీయుల తరగతిని తయారుచేయడానికి విద్య ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. పూర్వ శతాబ్దాలలో, భారతదేశంలో పాఠశాలలు, మదర్సాలు, విహారాలు, అలాగే శిష్యరికం వంటి అనేక రకాల విద్యా సంప్రదాయాలు ఉండేవి. ఈ సంస్థలు ప్రాయోగిక జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, సాంస్కృతిక విలువలను మరియు సంప్రదాయాలను కూడా పంచేవి. 19వ శతాబ్దం ప్రారంభంలో బ్రిటిష్ నివేదికలు భారతదేశం అంతటా లక్షల సంఖ్యలో గ్రామ పాఠశాలలు ఉన్నాయని పేర్కొన్నాయి (ఉదాహరణకు, 1830 నాటికి బెంగాల్ మరియు బీహార్ ప్రాంతాల్లో మాత్రమే 1,00,000 నుండి 1,50,000 పాఠశాలలు!). ఈ పాఠశాలల్లో "యువ భారతీయులకు ఎంతో తక్కువ ఖర్చుతో, అదే సమయంలో ఎంతో సరళంగా మరియు ఫలప్రదంగా చదవడం, వ్రాయడం, గణితం బోధించబడుతోంది" అని ఆ నివేదికలు పేర్కొన్నాయి.

భారత విద్యా చరిత్రలో భారీ మార్పును తెచ్చిన బ్రిటిష్ చరిత్రకారుడు మరియు రాజకీయ నాయకుడు థామస్ బి. మెకాలే రూపొందించిన ప్రఖ్యాత 1835 'మినిట్స్ ఆన్ ఇండియన్ ఎడ్యుకేషన్'లో, తనకు "సంస్కృతం గానీ అరబిక్ గానీ తెలియదని" అంగీకరించినప్పటికీ, యూరోపియన్ జ్ఞానం భారత జ్ఞానానికి మించినదని తన ప్రగాఢ నమ్మకాన్ని వ్యక్తం చేశాడు. "భారతదేశం మరియు అరేబియాకు చెందిన మొత్తం సాహిత్యాని కంటే ఒక మంచి యూరోపియన్ గ్రంథాలయంలోని ఒక్క అర విలువైనదని ఒప్పుకోని ప్రాచ్య వాదులు ఒక్కరినీ నేను చూడలేదు" అని అతడు పేర్కొన్నాడు. కాబట్టి భారతీయులకు ఇంగ్లీష్ విద్య అవసరమని, రక్తంలో మరియు రంగులో భారతీయులుగా ఉండి, అభిరుచిలో, అభిప్రాయాలలో, నైతికతలో మరియు మేధస్సులో ఇంగ్లీషు వారుగా ఉండే ఒక తరగతిని తయారుచేయడం దీని లక్ష్యం.

కొంతమంది ప్రముఖ బ్రిటిష్ ప్రాచ్య వాదులు భారతీయ విద్యార్థులు తమ భాషలోనే చదవాలి అని వాదించినప్పటికీ, 'మెకాలే' విధానానికి ప్రాధాన్యత దక్కింది. ఫలితంగా భారతీయ సంప్రదాయ పాఠశాలలు క్రమంగా కనుమరుగయ్యాయి. ఇంగ్లీష్ వలస పాలకులకు సంబంధించిన ప్రతిష్టాత్మక భాషగా మారింది. దీనివల్ల ఇంగ్లీష్ చదువుకున్న ఉన్నత వర్గాలకు మరియు సామాన్య ప్రజలకు మధ్య భారతీయ సమాజంలో శాశ్వతమైన విభజనలకు దారితీసింది.

కొత్త విద్యా విధానం అనేక వలసవాద లక్ష్యాలను నెరవేర్చింది. ఇది తక్కువ ఖర్చుతో వలస పాలనలో దిగువ స్థాయిలో పనిచేయగల భారతీయ క్లర్కులు మరియు చిన్న అధికారుల సమూహాన్ని తయారుచేసింది. అలాగే, ఇది సాంప్రదాయ జ్ఞానం మరియు అధికారం యొక్క మూలాలను పక్కనపెట్టి తమ సొంత సాంస్కృతిక వారసత్వం నుండి దూరమైపోయిన భారతీయుల తరాలను సృష్టించింది.

AP SCERT

https://aravathiteacher.com

Orientalist: A largely obsolete term to designate a scholar of the 'Orient', hat is, regions from West Asia to the Far East. In India, Orientalists (now called'Indologists') were often scholars of Sanskrit, Pali, Persian and other languages.



THINK ABOUT IT



What exactly did Macaulay mean when he wrote that "a single shelf of a good European library was worth the whole native literature of India and Arabia"? And why should he want to make Indians "English in taste, in opinions, in morals, and in intellect"? How does this relate to

the 'civilising mission' mentioned at the start of the chapter? Ask your teacher to guide a class debate on these questions.

Reshaping economic structures to serve imperial needs

The British transformed India's economy from a self-sufficient agricultural system supplemented by craft and manufacture production into a supplier of raw materials for British industry and a market forced to buy British goods. Without going into the technical details of this economic transformation, let us take the example of the construction of India's vast railway network, often cited as a colonial blessing. While the railways did bring people closer together and integrated India's internal market, it was designed primarily to move raw materials from the interior to ports for export and to distribute British manufactured goods throughout India. Railway routes largely ignored existing trade patterns to serve colonial economic interests. Another purpose was to move armies quickly from their cantonments if they had to fight a distant rebellion or war.



Fig. 4.15. A steam locomotive of the Madras Railway (one of the companies operating the rail network in British India) in 1860

AP SCERT

https://aravathiteacher.com

ఓరియెంటలిస్ట్ : ఇప్పటికే చాలా వరకు వాడుకలో లేని పదం. ఇది 'ఓరియెంట్' అనే ప్రాంతాలపై అంటే పశ్చిమ ఆసియా నుంచి తూర్పు ఆసియా వరకు ఉన్న ప్రాంతాలపై అధ్యయనం చేసే పండితులను సూచించడానికి ఉపయోగించబడింది. భారతదేశంలో, ఓరియెంటలిస్టులు (ఇప్పుడు 'ఇండాలజిస్టులు' అనే పదం ఎక్కువగా వాడతారు) సాధారణంగా సంస్కృతం, పాళీ, ఫార్సీ మరియు ఇతర భాషల్లో నైపుణ్యం కలిగిన పండితులు ఉండేవారు.



ఆలోచించండి



"ఒక మంచి యూరోపియన్ లైబ్రరీలోని ఒక్క సెల్ఫ్ లోని సాహిత్యం భారతదేశం మరియు అరేబియా మొత్తం సాహిత్యానికంటే విలువైనది" అని మెకాలే చెప్పడం ద్వారా ఏమి సూచించాడు? అతడు ఎందుకు భారతీయులను "రుచుల్లో, అభిప్రాయాల్లో, నైతిక విలువల్లో, మేధస్సులో ఇంగ్లీషువారిలా" మార్చాలని కోరుకున్నాడు?

అధ్యాయ ప్రారంభంలో పేర్కొన్న 'సివిలైజింగ్ మిషన్' (నాగరికతను నేర్పే లక్ష్యం)అనే భావనతో ఈ విషయం ఎలా సంబంధం కలిగివుంటుంది ఈ ప్రశ్నల గురించి తరగతిలో చర్చ జరపడానికి మీ ఉపాధ్యాయుడిని సంప్రదించండి.

వలస పాలన అవసరాలకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థను మార్చడం

బ్రిటిష్ పాలకులు భారత ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చివేశారు. స్వయం సమృద్ధితో నడిచే వ్యవసాయ వ్యవస్థకు తోడుగా ఉన్న చేతివృత్తులు, చిన్నతరహా తయారీ రంగాన్ని నాశనం చేసి, భారతదేశాన్ని బ్రిటిష్ పరిశ్రమలకు ముడి పదార్థాల సరఫరాదారుగా, మరియు బ్రిటిష్ వస్తువులను బలవంతంగా కొనే మార్కెట్‌గా మార్చేశారు. ఈ ఆర్థిక మార్పులోని సాంకేతిక అంశాల జోలికి వెళ్లకుండా, మనమందరం తరచుగా వలస పాలన యొక్క వరమని చెప్పబడే భారతదేశ విశాలమైన రైల్వేల నిర్మాణాన్ని ఉదాహరణగా తీసుకుందాం. రైల్వేలు ప్రజలను కలిపాయి, దేశీయ మార్కెట్‌ను మరింత కలిపి ఉంచాయి అనేది నిజమే. కానీ అవి ప్రధానంగా దేశ అంతర్భాగాల నుండి ముడి పదార్థాలను తీర ప్రాంత నౌకాశ్రయాలకు తీసుకువెళ్లడానికి, మరియు బ్రిటిష్ తయారీ సరుకులను భారతదేశం అంతటా పంపిణీ చేయడానికి రూపుదిద్దుకున్నవి. రైల్వే మార్గాలు అప్పటికే ఉన్న స్థానిక వాణిజ్య మార్గాలు, సాంప్రదాయ వాణిజ్య నెట్‌వర్క్‌లను పట్టించుకోలేదు. వలస పాలకుల ఆర్థిక ప్రయోజనాలను సాధించేందుకు వివిధ విధానాలు రూపొందించబడ్డాయి. మరో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, సైన్యాన్ని వారి కంటోన్మెంట్ల నుండి దూర ప్రాంతాల్లో జరిగే తిరుగుబాట్లు లేదా యుద్ధాలను అణచటానికి త్వరగా తరలించడం.



చిత్రం 4.15. 1860లో మద్రాస్ రైల్వే (బ్రిటిష్ ఇండియాలో రైలు నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్న కంపెనీలలో ఒకటి)యొక్క ఆవిరి యంత్రం

AP SCERT

https://aravathiteacher.com

Besides, the construction of India's railways was not a gift from the colonial rulers to India. Most of it was paid for by Indian tax revenue, which means that Indian funded infrastructure that primarily served British strategic and commercial interests, instead of being focused on serving the people's needs. The same can be said of the telegraph network.

Even the administrative costs of colonialism were borne by Indian subjects. The colonial administrative apparatus, military installations, and the lavish lifestyles of British officials in India were all financed by Indian taxation. In short, Indians funded their own subjugation.

Early Resistance Movements: Challenging Colonial Authority

India was such an enormous source of wealth, natural and human resources for the British that they nicknamed her 'the jewel in the crown of the British Empire'. And they asserted that India would forever remain part of the British Empire, "on which the sun never sets."



THINK ABOUT IT



What is meant by "the sun never sets on the British Empire"?
Do you think this was a correct statement?

However, almost from the beginning of the British conquest of India, resistance movements manifested to try and repel this self-imposed 'guest'. We will briefly survey a few such movements, but before we do so, let us have a good look at the map of the British Indian Empire (Fig. 4.16). The red and pink territories are those directly under British administration, while the yellow ones are the princely states we discussed earlier. (Theblack lines stand for the railway lines.)



LET'S EXPLORE



Examine the map (Fig. 4.16.)What are the main differences with the map of today's India, in terms both of borders and of names?

AP SCERT

https://aravathiteacher.com

అంతేకాదు భారతదేశంలోని రైల్వే నిర్మాణం వలస పాలకులు భారతదేశానికి ఇచ్చిన ఒక బహుమతి కాదు. దానికి అయ్యే ఖర్చులో ఎక్కువ భాగం భారతీయులపై విధించిన పన్నుల ద్వారానే సమకూరింది. అంటే భారతీయ నిధులతో నిర్మించిన ఈ మౌలిక సదుపాయాలు ప్రజల అవసరాలను తీర్చడం కంటే బ్రిటిష్ వారి వ్యూహాత్మక మరియు వాణిజ్య ప్రయోజనాలకే ఎక్కువగా ఉపయోగపడ్డాయి. టెలిగ్రాఫ్ నెట్‌వర్క్ విషయంలో కూడా ఇదే జరిగింది.

వలస పాలన యొక్క పరిపాలన ఖర్చులను కూడా భారతీయ ప్రజలే భరించారు. భారతదేశంలోని బ్రిటిష్ అధికారుల విలాసవంతమైన జీవనశైలి సైనిక స్థావరాలు మరియు వలసపాలనా యంత్రాంగం అంతా భారతీయుల పన్నులతోనే నడిచాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే భారతీయులు తమ సొంత బానిసత్వానికి నిధులు సమకూర్చుకున్నారు.

తొలి ప్రతిఘటన ఉద్యమాలు :

వలస అధికారానికి సవాలు

భారతదేశం బ్రిటిష్ వారికి సంపద, సహజ మరియు మానవ వనరుల యొక్క అపారమైన వనరుగా ఉంది. అందుకే వారు దీనిని "బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క కిరీటంలో రత్నం" అని పిలిచేవారు అంతేకాక "భారతదేశం ఎప్పటికీ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగానే ఉంటుంది" అని వారు నొక్కి చెప్పారు.

ఆలోచించండి

"బ్రిటిష్ సామ్రాజ్యంపై సూర్యుడు ఎప్పుడూ అస్తమించడు" అంటే ఏమిటి?
ఇది సరైన ప్రకటన అని మీరు అనుకుంటున్నారా?

అయితే, బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని జయించడం ప్రారంభించిన నాటి నుంచే, ఈ స్వీయ ఆహ్వానిత 'అతిథిని' తరిమేయడానికి ప్రతిఘటన ఉద్యమాలు వెలువడసాగాయి. అలాంటి కొన్ని ఉద్యమాలను గురించి మనం సంక్షిప్తంగా పరిశీలించబోతున్నాం. కానీ దాని కంటే ముందు, బ్రిటిష్ భారత సామ్రాజ్యపు మ్యాప్‌ను (చిత్రం 4.16) ఒకసారి పరిశీలిద్దాం.

ఎరుపు మరియు గులాబీ రంగుల్లో చూపబడిన ప్రాంతాలు నేరుగా బ్రిటిష్ పరిపాలనలో ఉన్నవి. పసుపు రంగులో ఉన్నవి మనం ముందుగా మాట్లాడిన స్వదేశీ సంస్థానాలు. (నలుపు గీతలు రైల్వే మార్గాలను సూచిస్తాయి.)

అన్వేషిద్దాం

మ్యాప్‌ను పరిశీలించండి. (చిత్రం 4.16) నేటి భారతదేశ పటంతో, సరిహద్దులు మరియు పేర్ల పరంగా ప్రధాన తేడాలు ఏమిటి?

AP SCERT

https://aravathiteacher.com





Fig. 4.16. A map of the British Indian Empire in 1909

The 'Sannyasi-Fakir rebellion'

One of the earliest organised resistance movements, often called the 'the Sannyasi (or Sannyasi-Fakir) Rebellion', began in Bengal after the terrible famine of 1770. Groups of sannyasis (Hindu ascetics) and fakirs (Muslim ascetics), who traditionally travelled freely for pilgrimage and charity, found their movements restricted by the British East India Company policies, specially by the new land and taxation policies. The precise motivations of the sannyasis and fakirs have been debated, but over the next three decades they attacked British treasuries and tax collectors. The British called them 'bandits', executed some of them and used their superior forces to eventually defeat them. This rebellion later inspired the Bengali writer Bankim Chandra Chattopadhyay's novel *Anandamath* (1882); it contained the song 'Vande Mataram', which would inspire Indians during the struggle for freedom in the early 20th century and, after Independence, became India's national song.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 4.16. 1909లో బ్రిటిష్ ఇండియన్ సామ్రాజ్యం యొక్క పటం

'సన్యాసీ – ఫకీర్ తిరుగుబాటు'

ప్రారంభకాలంలో భారతదేశంలో జరిగిన సంఘటిత ప్రతిఘటనల్లో ముఖ్యమైనది సన్యాసీ (లేదా సన్యాసీ–ఫకీర్) తిరుగుబాటు'గా పిలువబడే ఉద్యమం. ఇది 1770లో బెంగాల్‌లో జరిగిన భయంకరమైన కరువు తర్వాత ప్రారంభమైంది.

సన్యాసులు (హిందూ సాధువులు) మరియు ఫకీరులు (ముస్లిం సాధువులు) సమూహాలుగా ఏర్పడి సాంప్రదాయక తీర్థయాత్రలు చేయడానికి, దాన ధర్మాలు నిర్వహించడానికి స్వేచ్ఛగా సంచరించే వీరికి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాలు ముఖ్యంగా కొత్త భూసంబంధిత మరియు పన్నుల విధానాలు తీవ్ర ఆంక్షలు పెట్టాయి. సన్యాసులు, ఫకీరులు ఎందుకు తిరుగుబాటు చేశారు అనే విషయంపై భిన్న వాదనలు ఉన్నప్పటికీ, వీరు దాదాపు మూడు దశాబ్దాల పాటు బ్రిటిష్ ఖజానాలపై, పన్ను వసూలుదారుల పై దాడి చేశారు. బ్రిటిష్ వారు వీరిని 'దొంగలు' అని పిలిచి, కొందరికి మరణశిక్ష విధించారు. తమ అపార సైనిక శక్తిని ఉపయోగించి చివరకు ఈ తిరుగుబాట్లను అణిచివేశారు. ఈ తిరుగుబాటు తరువాతి కాలంలో బెంగాలీ రచయిత బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ 1882లో రచించిన **'ఆనందమఠ్'** నవలకి ప్రేరణగా నిలిచింది. ఇందులో ఉన్న **'వందే మాతరం'** అనే గేయం 20వ శతాబ్ద ప్రారంభంలో స్వాతంత్ర్య పోరాటంలో భారతీయులను ఉత్తేజపరిచింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది భారతదేశం యొక్క జాతీయ గేయంగా ప్రకటించబడింది.

https://aravathiteacher.com

Tribal uprisings

India's tribal communities faced unique threats as the British expanded into forests and hills, disrupting their traditional way of life. The British described tribals as 'primitive', restricted their access to forests and forest produce, sometimes acquiring tribal land or turning it into private property, imposing cash taxes, catching tribals in debt traps, replacing traditional tribal councils with the British legal system and encouraging missionaries to 'civilise' and convert tribals to Christianity. Besides, a colonial law categorised hundreds of tribal communities as 'criminal tribes', causing them to be unjustly harassed for decades.

Some of the above abuse led some tribes to rise in rebellion against the colonial power. Among the first such events, the Kol Uprising (1831–1832) in Chota Nagpur (in present-day Jharkhand) started when the British introduced land policies that favoured outsiders over the original tribal inhabitants. The Kol tribes (which included the Mundas and Oraons, among others) temporarily established their control over significant territory before being defeated by the British forces. The **Santhal Rebellion** of 1855 –1856, a widespread uprising of the Santhal people across parts of present-day Jharkhand, Bihar and West Bengal, was led by two brothers, Sidhu and Kanhu Murmu, and rebelled against moneylenders and landlords who were taking away their ancestral lands with British support. The Santhals declared their own government and vowed to 'fight to the last drop of blood'. The British response was brutal; after some initial losses, they burned entire villages and killed thousands of Santhals, including, eventually, the rebel leaders. However, the daring Santhal rebellion inspired other tribal communities to resist colonial rule.




Fig. 4.17. An 1856 sketch in the Illustrated London News depicting an unequal confrontation between Santhal rebels and gun-wielding sepoys


AP SCERT

https://anavathiteacher.com

గిరిజన తిరుగుబాట్లు

బ్రిటిష్ పాలకులు అడవులు, కొండ ప్రాంతాల్లోకి విస్తరించడంతో భారతదేశంలోని గిరిజన సమాజాలు అనేక ప్రమాదాలను ఎదుర్కొన్నాయి. ఈ విస్తరణ వారి సాంప్రదాయ జీవన విధానాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. బ్రిటిష్ వారు గిరిజనులను 'ఆదిమవాసులు'గా వర్ణిస్తూ, వారికి అడవులు మరియు అటవీ ఉత్పత్తుల యాజమాన్యాన్ని పరిమితం చేశారు. కొన్నిసార్లు గిరిజన భూములను స్వాధీనం చేసుకోవడం లేదా వాటిని వ్యక్తిగత ఆస్తిగా మార్చడం, నగదు పన్నులు విధించడం, అప్పుల ఊబిలోకి నెట్టడం చేశారు. అదేవిధంగా, సంప్రదాయ గిరిజన మండళ్లను రద్దు చేసి బ్రిటిష్ న్యాయవ్యవస్థను అమలు చేశారు. గిరిజనులను 'సభ్యులుగా' మార్చేందుకు మరియు క్రైస్తవ మతంలోకి మార్చేందుకు మిషనరీలను ప్రోత్సహించారు. అంతేకాకుండా, వలస పాలకుల చట్టం వందలాది గిరిజన సమూహాలను వర్గీకరించడంతో, దశాబ్దాల పాటు వారు అన్యాయ మైన వేధింపులకు గురయ్యారు.

వలస వాదుల వివక్షత కారణంగా కొన్ని గిరిజన సమూహాలు వలస పాలకులపై తిరుగుబాటుకు ప్రయత్నించాయి. అలాంటి తొలి విప్లవాలలో ఒకటి **కోల్ తిరుగుబాటు** (1831-1832). ఇది ప్రస్తుత ఝార్ఖండ్‌లోని ఛోటా నాగపూర్ ప్రాంతంలో జరిగింది. బ్రిటిష్ వారు గిరిజనేతరులకు అనుకూలంగా భూవిధానాలను ప్రవేశపెట్టడంతో, స్థానిక గిరిజనుల హక్కులు దెబ్బతిన్నాయి. అందుకు ప్రతిగా, ముండా, ఓరాన్ తదితర తెగలను కలిగి ఉన్న కోల్ గిరిజనులు, కొంతకాలం పాటు విశాలమైన ప్రాంతంపై తమ ఆధిపత్యాన్ని స్థాపించారు. అయితే చివరికి వారు బ్రిటిష్ సైన్యం చేత ఓడించబడ్డారు. **సంతాల్ తిరుగుబాటు** (1855-1856) ప్రస్తుత ఝార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో విస్తృతంగా జరిగిన ఒక భారీ ఉద్యమం. సంతాళ్ ప్రజలను సిద్ధూ మరియు కన్హు ముర్ము అనే ఇద్దరు సోదరులు నడిపించారు. వడ్డీవ్యాపారులు, భూస్వాములు బ్రిటిష్ మద్దతుతో వారి పూర్వీకుల భూములను హరిస్తుండటాన్ని ప్రతిఘటిస్తూ సంతాళ్లు తిరుగుబాటు చేశారు. సంథాలులు తమ స్వంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, "చివరి రక్తబిందువు వరకు పోరాడతాం" అని ప్రమాణం చేశారు. బ్రిటిష్ వారు అత్యంత క్రూరంగా అణిచివేతకు పాల్పడ్డారు. ప్రారంభంలో కొంత నష్టాన్ని ఎదుర్కొన్న తరువాత, వారు మొత్తం గ్రామాలను దహనం చేసి, వేలాది మంది సంతాళ్లను చివరికి తిరుగుబాటు నాయకులను కూడా హతమార్చారు. అయితే, ఈ ధైర్యవంతమైన సంతాల్ తిరుగుబాటు ఇతర గిరిజన సమాజాలకు వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడే స్ఫూర్తిని ఇచ్చింది.



చిత్రం 4.17 ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్‌లో 1856లో ప్రచురితమైన ఒక రేఖాచిత్రం. తుపాకులు ధరించిన సిపాయిలతో సంతాల్ తిరుగుబాటు దారుల మధ్య జరిగిన అసమాన పోరాట దృశ్యాన్ని చూపిస్తుంది.

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

Note how the Santhals are depicted in the 1856 sketch (Fig. 4.17) drawn from an artist's imagination: observe their complexion, dress, weapons and draw your conclusions as regards the image this depiction would create in the popular mind in Britain.

Peasant uprisings against economic exploitation

Even without famines, peasants suffered under the unfair British revenue collections, often losing their lands to money lenders or new landlords. The Indigo Revolt (1859–1862) illustrates this exploitation. European planters forced peasants in the northern parts of Bengal to abandon food crops and, instead, grow indigo plants, as the indigo dye was then in great demand in Europe. From planters to traders, everyone earned huge profits except the peasants, who were so poorly paid that they got trapped in debt slavery. When they refused to grow indigo, they faced imprisonment, torture, and destruction of their property. Their uprising was directed mostly at the planters, who retaliated by hiring mercenaries to attack the peasants. Their cause was supported by educated Bengalis and the Bengali press; the British authorities were eventually forced to restrict some of the worst abuses.

LET'S EXPLORE

Indigo is a natural deep blue pigment used in dyeing. Can you think of other natural substances that have been traditionally used in India to dye cloth?

There are several more notable examples of uprisings across the Subcontinent, which, along with the other aspects of the British rule that we saw earlier, built up to the largest uprising of the 19th century. Let us turn to it.

THE GREAT REBELLION OF 1857

The British called it the 'Sepoy Mutiny'. 'Sepoys', let us recall, were the Indian soldiers enrolled in the East India company's British Army; its officers, of course, were almost all British. After India's Independence, historians rejected the term 'Sepoy Mutiny', proposing a few others instead; following many scholars, we will call the event the 'Great Rebellion of 1857'. But what exactly happened?

LET'S EXPLORE

Why do you think was the term 'Sepoy Mutiny' rejected after Indian Independence? Write one paragraph explaining your reasons.

AP SCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

ఒక కళాకారుడి కల్పనతో రూపొందించిన 1856 రేఖాచిత్రం (చిత్రం 4.17)లో సంతాల్ తెగను ఎలా చిత్రీకరించారో గమనించండి: వారి శరీరపు రంగు, వస్త్రధారణ, ఆయుధాలు ఎలా చూపించబడ్డాయో పరిశీలించండి. ఈ విధంగా చిత్రీకరించడం బ్రిటన్ ప్రజల మనస్సుల్లో ఏ విధమైన భావనను సృష్టించేదో మీ అభిప్రాయాన్ని తెలపండి .

ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా రైతుల తిరుగుబాట్లు

కరువులు లేకపోయినా, అన్యాయమైన బ్రిటిష్ పన్ను వసూళ్ల వల్ల రైతులు ఇబ్బందులుపడ్డారు, తరచుగా వారి భూములను వడ్డీ వ్యాపారులు లేదా కొత్త భూస్వాములకు కోల్పోయారు. నీలిమందు తిరుగుబాటు (1859-1862) ఈ దోపిడీకి ఒక స్పష్టమైన ఉదాహరణ. యూరోపియన్ నీలి సాగుదారులు (ప్లాంటర్లు) బెంగాల్ ఉత్తర ప్రాంతాల రైతులను ఆహార పంటలను వదిలి, బదులుగా నీలి మొక్కలు పండించమని బలవంతం చేశారు. ఎందుకంటే ఆ కాలంలో యూరప్‌లో నీలిమందు కి విపరీతమైన డిమాండ్ ఉండేది.తోటల యజమానుల నుంచి వ్యాపారస్తుల వరకు అందరూ మంచి లాభాలు సంపాదించగా, రైతులు మాత్రం అత్యల్ప పారితోషికం పొందడంతో పాటు అప్పుల బానిసత్వంలో చిక్కుకున్నారు. రైతులు నీలిమందును పండించడానికి నిరాకరించినప్పుడు, వారిని జైలులో పెట్టడం, హింసించడం, ఆస్తులను ధ్వంసం చేయించడం వంటివి ఎదుర్కొన్నారు. రైతుల తిరుగుబాటు ప్రధానంగా నీలిమందు సాగుదారులనే లక్ష్యంగా చేసుకుంది. ప్రతీకారంగా, తోట యజమానులు కిరాయి సైనికులను తీసుకువచ్చి రైతులపై దాడి చేశారు. రైతుల ఉద్యమానికి విద్యావంతులైన బెంగాలీలు మరియు బెంగాలి పత్రికలు మద్దతు ఇచ్చాయి.చివరకు బ్రిటిష్ ప్రభుత్వమే కొన్ని దారుణమైన దోపిడీ చర్యలను నియంత్రించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అన్వేషిద్దాం

నీలిమందు అనేది వస్త్రాలకు రంగు వేయడానికి ఉపయోగించే సహజ ముదురు నీలి వర్ణద్రవ్యం. భారతదేశంలో సాంప్రదాయకంగా వస్త్రాలకు రంగు వేయడానికి ఉపయోగించే ఇతర సహజ పదార్థాల గురించి మీరు ఆలోచించగలరా?

ఇవే కాక ఉపఖండంలో మరెన్నో ముఖ్యమైన తిరుగుబాట్లు చోటుచేసుకున్నాయి. వీటితో పాటుగా బ్రిటిష్ పాలనలో ఇంతకు ముందు చూసిన ఇతర అంశాలు అన్నీ కలిసి 19వ శతాబ్దంలోని అతిపెద్ద ప్రజా తిరుగుబాటుకు దారితీశాయి. ఇప్పుడు మనం ఆ తిరుగుబాటును పరిశీలిద్దాం.

1857 మహా తిరుగుబాటు

బ్రిటిష్ వారు దీనిని 'సిపాయిల తిరుగుబాటు' అని పిలిచారు. 'సిపాయిలు' అంటే, మనకు తెలిసినట్లుగానే, ఈస్ట్ ఇండియా కంపెనీ యొక్క బ్రిటిష్ సైన్యంలో చేరిన భారతీయ సైనికులు. ఆ సైన్యంలో ఉన్నత అధికారులంతా దాదాపు బ్రిటిష్ వారే. భారత స్వాతంత్ర్యం తర్వాత, చరిత్రకారులు 'సిపాయిల తిరుగుబాటు' అనే పదాన్ని తిరస్కరించి, ఇతర పదాలను సూచించారు. అనేకమంది పండితుల అభిప్రాయాన్ని అనుసరించి, ఈ సంఘటనను '1857 మహా తిరుగుబాటు' అని పిలుస్తాం. అయితే, నిజంగా ఏమి జరిగింది?

అన్వేషిద్దాం

భారతదేశ స్వాతంత్ర్యానంతరం 'సిపాయిల తిరుగుబాటు' అనే పదాన్ని ఎందుకు తిరస్కరించారని మీరు అనుకుంటున్నారు? మీ కారణాలను వివరిస్తూ ఒక పేరా రాయండి

AP SCERT

https://aravathiteacher.com



Fig. 4.18. Imaginary depiction of the sepoys' rebellion at Meerut (Illustrated London News, 1857)

Even earlier, there were several signs of severe discontent among the sepoys, beginning with the so-called **'Vellore Mutiny'** of 1806, which erupted when the British introduced new uniform regulations that violated the religious practices of both Hindu and Muslim sepoys. For example, they were forbidden from wearing religious marks on their foreheads and were required to shave their beards. The sepoys seized the Vellore fort (in present-day Tamil Nadu) and killed many British officers and troops; the British however crushed the revolt, killing or executing hundreds of sepoys.

We should also keep in mind that most sepoys were from agricultural families, which had been suffering great hardship owing to the British policies on land revenue. After decades of increasing frustration, in 1857 rumours spread across northern and central India that rifle cartridges were greased with cow and pig fat, offending the Hindu and Muslim sepoys' religious sensibilities. At Barrackpore (in present-day West Bengal), the sepoy Mangal Pandey attacked British officers. His execution

spread further discontent among the sepoys. In Meerut (in present-day Uttar Pradesh), some of them killed their British officers and marched to nearby Delhi, where they proclaimed the elderly but politically powerless Mughal emperor Bahadur Shah Zafar as their leader (his 'empire' was limited to a small area in Delhi).

APSCERT

https://aravathiteacher.com



పటం 4.18. మీరట్‌లో సిపాయిల తిరుగుబాటు యొక్క ఊహాత్మక చిత్రణ (ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్, 1857)

అంతకుముందే సిపాయిలలో తీవ్ర అసంతృప్తికి సంబంధించిన అనేక సంకేతాలు కనిపించాయి. ఇది 1806 నాటి వెల్లూరు తిరుగుబాటుతో ప్రారంభమైంది. ఇది హిందూ మరియు ముస్లిం సిపాయిల మతపరమైన ఆచారాలను ఉల్లంఘించే కొత్త నిబంధనలను బ్రిటిష్ వారు ప్రవేశపెట్టినప్పుడు చెలరేగింది. ఉదాహరణకు, వారు నుదిటిపై మతపరమైన గుర్తులు ధరించడం నిషేధించారు మరియు రోజూ గడ్డం గీసుకోవడం తప్పనిసరి చేయబడింది. దీనితో సిపాయిలు వెల్లూర్ కోటను (ప్రస్తుత తమిళనాడులో) స్వాధీనం చేసుకుని అనేక మంది బ్రిటిష్ అధికారులను మరియు దళాలను చంపారు; అయితే బ్రిటిష్ వారు ఈ తిరుగుబాటును వందలాది మంది సిపాయిలను చంపడం లేదా ఉరితీయడం ద్వారా అణిచివేశారు.

చాలా మంది సిపాయిలు వ్యవసాయ కుటుంబాలకు చెందినవారని కూడా మనం గుర్తుంచుకోవాలి, వారు భూ ఆదాయంపై బ్రిటిష్ విధానాల కారణంగా చాలా కష్టాలను ఎదుర్కొంటున్నారు. దశాబ్దాలుగా పెరుగుతున్న నిరాశ తర్వాత, 1857లో ఉత్తర మరియు మధ్య భారతదేశం అంతటా రైఫిల్ గుళికలకు ఆవు మరియు పంది కొవ్వు పూశారని, హిందూ మరియు ముస్లిం సిపాయిల మతపరమైన సున్నితత్వాన్ని కించపరిచే పుకార్లు వ్యాపించాయి. బరాక్‌పూర్ (ప్రస్తుత పశ్చిమ బెంగాల్‌లో) వద్ద, మంగళ్ పాండే అనే సిపాయి బ్రిటిష్ అధికారులపై దాడి చేశాడు. అతనిని ఉరితీయడం సిపాయిలలో మరింత అసంతృప్తిని వ్యాప్తి చేసింది.

మీరట్‌లో (ప్రస్తుత ఉత్తరప్రదేశ్‌లో) ఉన్న కొంతమంది సిపాయిలు తమ బ్రిటిష్ అధికారులను హతమార్చి సమీపంలోని ఢిల్లీ వైపు కదిలారు. అక్కడ వారు వృద్ధుడైన, రాజకీయంగా బలహీనుడైన మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జఫర్‌ను తమ నాయకుడిగా ప్రకటించారు. (ఆయన 'సామ్రాజ్యం' ఢిల్లీలోని ఒక చిన్న ప్రాంతానికి మాత్రమే పరిమితం అయింది).

https://aravathiteacher.com

The military decisions were, however, taken by the commanders. The revolt quickly spread across northern and central India, with sepoys capturing key cities like Kanpur, Lucknow and Jhansi. At Kanpur, rebel forces under Nana Saheb initially agreed to give safe passage to British civilians, but then massacred over 200 men, women and children for reasons that are still debated.

The British response was systematic and extremely brutal, beginning with the recapture of Delhi in September 1857, where the British forces conducted house-to-house massacres. At Kanpur, they conducted mass executions designed to strike terror in the population. In a long punitive campaign they burned villages and destroyed crops, causing countless deaths vastly more than those inflicted by the rebels.

According to some historians, the Great Rebellion failed because the sepoys lacked a unified command and a consistent strategy, despite some heroic leaders.The uprising failed, but it marked a turning point, especially in sowing a seed for the idea that foreign domination was unacceptable. The seed would grow early in the 20th century into a full-fledged struggle for freedom, though with different methods. Meantime, in 1858, the British Crown took direct control of India from the East India Company, initiating the period of the British Raj. British policies shifted from aggressive territorial expansion to consolidation of control. The Indian Army was reorganised so as to prevent unified resistance in the future.

The Legacy of European Colonialism in India

The European (mostly British) conquest and rule of India was not a 'civilising mission' India's own civilisation was much older than Europe's. It was a process of subjugation and exploitation executed systematically, with brutal repression if necessary. Except for a small Indian elite who accepted British rule as inevitable, the Indians suffered the fate of many of the world's colonised populations: abuse, exploitation, violence and uprooting.

At the same time, the colonial rule had some largely unintended consequences. It opened (or re-opened) India to the world and the world to India. The British (and the French to a much smaller extent) were systematic in documenting every aspect of their conquest, from its geography (they conducted meticulous surveys of the Subcontinent). They created impressive lists of all ethnic groups, although the lists were flawed because of the unscientific but prevalent notions of 'race' (as genetics has shown, 'races' do not exist). They also documented India's monuments, studying their art and architecture, restoring some of the ruined ones, and initiating the discipline of archaeology.

AP SCERT

https://anavathiteacher.com

అయితే సైనిక నిర్ణయాలను తిరుగుబాటు కమాండర్లు మాత్రమే తీసుకునేవారు. తిరుగుబాటు ఉత్తర మరియు మధ్య భారతదేశంలో వేగంగా వ్యాపించింది; సిపాయిలు కాన్పూర్, లక్నో, ఝాన్సీ వంటి కీలక పట్టణాలను స్వాధీనం చేసుకున్నారు. కాన్పూర్‌లో నానా సాహెబ్ నేతృత్వంలోని తిరుగుబాటు దళాలు మొదట బ్రిటిష్ పౌరులకు సురక్షిత మార్గం ఇస్తామని అంగీకరించినప్పటికీ, తర్వాత వివాదాస్పద కారణాలతో 200కి పైగా పురుషులు, మహిళలు మరియు చిన్నారులను హతమార్చారు.

బ్రిటిష్ వారి ప్రతిస్పందన క్రమబద్ధంగా మరియు అత్యంత క్రూరమైందిగా ఉంది. 1857 సెప్టెంబర్ నెలలో ఢిల్లీని తిరిగి స్వాధీనం చేసుకోవడంతో ఇది ప్రారంభమైంది. వారు ఇంటింటికి వెళ్లి హత్యలు చేశారు. కాన్పూర్ నగరంలో ప్రజల్లో భయం పుట్టించడానికి భారీ ఎత్తున ఉరిశిక్షలు అమలు చేశారు. దీర్ఘకాలిక శిక్షణలో భాగంగా బ్రిటిష్‌సైన్యం గ్రామాలలో పంటలను తగలబెట్టి, ధ్వంసం చేసి అనేకమంది ప్రజలు మరణించేలా చేసింది. తిరుగుబాటు దారులు హతమార్చిన దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ మందిని హతమార్చారు.

కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం, ఈ గొప్ప తిరుగుబాటు విఫలమవడానికి కారణం సిపాయిలకు ఏకీకృత నాయకత్వం లేకపోవడం, కొంతమంది వీరోచిత నాయకులు ఉన్నప్పటికీ ఒక నిరంతర వ్యూహం లేకపోవడం. ఈ తిరుగుబాటు విఫలమైనా, ఒక కీలక మలుపును మాత్రం తీసుకువచ్చింది. విదేశీ ఆధిపత్యం అంగీకారయోగ్యం కాదన్న భావనకు ఇది మొదటి విత్తనాన్ని నాటింది. ఆ విత్తనం 20వ శతాబ్ద ఆరంభంలో భిన్నమైన పద్ధతులతో పూర్తిస్థాయి స్వాతంత్ర్య ఉద్యమంగా ఎదిగింది. ఇదిలా ఉండగా, 1858లో బ్రిటిష్ రాణి, ఈస్ట్ ఇండియా కంపెనీ నుండి భారత దేశ పాలనను నేరుగా తీసుకొని బ్రిటిష్ రాజు ప్రత్యక్ష పరిపాలనా కాలాన్ని ప్రారంభించింది. తరువాత బ్రిటిష్ విధానాలు భూవిస్తరణ నుండి నియంత్రణను బలపరచుకునే దిశగా మారాయి. భవిష్యత్తులో ప్రతిఘటన రాకుండా భారత సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించారు.

భారతదేశంలో యూరోపియన్ వలసపాలన యొక్క వారసత్వం

భారతదేశంపై యూరోపియన్ (ముఖ్యంగా బ్రిటిష్) ఆక్రమణ మరియు పాలన ఏ 'నాగరికులను చేసే లక్ష్యం' కాదు. ఎందుకంటే భారతీయ నాగరికత యూరోపియన్ నాగరికతకంటే ఎంతో పురాతనమైనది. అది నిజానికి ఒక లొంగదీసుకునే ప్రక్రియ మరియు వలసపాలన అమలు విధానం పూర్తిగా కుట్ర పూరితమైనది; అవసరమైతే క్రూరమైన అణచివేతతో వ్యవస్థాబద్ధంగా అమలు చేయబడింది. బ్రిటిష్ పాలన అనివార్యమని అంగీకరించిన కొద్దిమంది భారతీయ ఉన్నతవర్గాలు తప్ప మిగతా భారతీయులు ప్రపంచంలోని అనేక వలస పాలిత ప్రజల మాదిరిగానే దుర్వినియోగం, దోపిడీ, హింస మరియు తమ మూలాల నుండి వేరుపడే పరిస్థితులను అనుభవించారు.

అదే సమయంలో, వలసపాలన కొన్ని అనూహ్య ఫలితాలను కూడా తెచ్చింది. అది భారతదేశాన్ని ప్రపంచానికి (లేదా ప్రపంచాన్ని భారతదేశానికి) పరిచయం చేసింది. బ్రిటిష్ వారు (చాలా తక్కువ స్థాయిలో ఫ్రెంచ్ కూడా) తమ ఆక్రమణలో ప్రతి అంశాన్ని శాస్త్రీయంగా లిఖితబద్ధం చేశారు. ఉపఖండం యొక్క భౌగోళిక విశేషాలను ఖచ్చితంగా సర్వే చేయడం మొదలుకుని, వారు అన్ని జాతి వర్గాల జాబితాలను తయారు చేశారు, అయితే అవి అప్పట్లో ప్రాచుర్యంలో ఉన్న 'వర్గం' అనే అవాస్తవ మరియు అవిజ్ఞానపూరిత భావనపై ఆధారపడ్డందున లోపాలను కలిగి ఉన్నాయి (జన్యు శాస్త్రం ప్రకారం 'రేస్' అనే జీవశాస్త్రీయ విభాగం అసలు లేదు). వారు భారతదేశపు స్మారక చిహ్నాలను కూడా పత్రబద్ధం చేసి, వాటి కళా–వాస్తు శిల్పాలను అధ్యయనం చేసి, కొన్ని శిథిలావస్థలో ఉన్నవాటిని మరమ్మతు చేశారు. పురావస్తు శాస్త్ర విభాగాన్ని ప్రారంభించడంలో కూడా వారి పాత్ర ఉంది.

https://aravathiteacher.com

But in the process, they (and other colonial powers) stole thousands of statues, paintings, jewels, manuscripts and other cultural artefacts from India and sent them to European museums or private collections. While this represented a profound cultural loss and violation of India's heritage, it also promoted some appreciation of Indian art in the European public. Such massive theft took place over much of the colonised world; today, there are ongoing debates and efforts to repatriate some of these cultural treasures to their countries of origin.

LET'S EXPLORE

- → In the sentence "It opened (or re-opened) India to the world and the world to India", why do you think we added 're-opened'?
- → Some argue that stolen cultural heritage has been better preserved abroad than it would have been in India. What is your view on its repatriation? Discuss in groups.

Finally, although British scholars were not the first Europeans to master the Sanskrit language, they started publishing some of the first translations of Sanskrit texts into a European language; the French, the Germans and others soon followed. The motivations were mixed: some scholars were genuine students or admirers of India's ancient culture, while others were convinced that by studying Indian languages and texts, it would be easier to demonstrate the superiority of Christianity.



THE
BHĂGVĂT-GĒĒTĀ,
OR
DIALOGUES
OF
KRĔĔSHNĂ AND ĂRJŎŎN;
IN EIGHTEEN LECTURES;
WITH
NOTES.
TRANSLATED FROM THE ORIGINAL, IN THE *Sămskrĭt*, OR ANCIENT LANGUAGE OF THE *Brăhmăns*,
BY
CHARLES WILKINS,
SENIOR MERCHANT IN THE SERVICE OF THE HONOURABLE THE EAST INDIA COMPANY, ON THEIR BENGAL ESTABLISHMENT.
LONDON:
PRINTED FOR C. NOURSE,
OPPOSITE CATHARINE-STREET, IN THE STRAND.
MDCCLXXXV.

Fig. 4.21. The title age of the first English translation (in 1785) of a Sanskrit text: 'The Bhagavad Gita or Dialogues of Krishna and Arjuna' (using modern spelling). The translator was Charles Wilkins.

The spread of Sanskrit studies and texts in Europe (followed later by other Indian languages) was like the 'discovery of a new continent', in the words of the German philosopher Georg Hegel. Indian texts had a great impact on European philosophers, writers, poets, artists, and sometimes statesmen; this influence extended to the United States of America in the 19th century. This is a reminder that although political domination may flow in one direction, cultural influence sometimes flows in the opposite direction.

AP SCERT


https://manavathiteacher.com

కానీ ఈ ప్రక్రియలో, ఇతర వలసాధికారులతో పాటు, వారు వేలాది విగ్రహాలు, చిత్రాలు, ఆభరణాలు, రాతప్రతులు మరియు ఇతర సాంస్కృతిక వస్తువులను భారతదేశం నుండి దోచుకుని యూరోపియన్ మ్యూజియంలకు లేదా ప్రైవేట్ సేకరణలకు పంపించారు. ఇది భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి తీవ్రమైన నష్టం మరియు అవమానమే అయినప్పటికీ, యూరోపియన్ ప్రజల్లో భారతీయ కళపై కొంత ప్రశంసను పొందడానికి దోహదపడింది. ఇలాంటి భారీ స్థాయి దోపిడీలు చాలా వలస దేశాల్లో జరిగాయి; నేటికీ ఈ దోచుకున్న సాంస్కృతిక సంపదను మూల దేశాలకు తిరిగి అందించే విషయంపై చర్చలు మరియు చర్యలు కొనసాగుతున్నాయి

అన్వేషిద్దాం

→ "ఇది భారతదేశాన్ని ప్రపంచానికి మరియు ప్రపంచాన్ని భారతదేశానికి పరిచయం చేసింది అనే వాక్యంలో, మనం 'తిరిగి పరిచయం చేయబడింది ' అని ఎందుకు జోడించామని మీరు అనుకుంటున్నారు?

→ దొంగిలించబడిన సాంస్కృతిక వారసత్వం భారతదేశంలో కంటే విదేశాలలో బాగా సంరక్షించబడిందని కొందరు వాదిస్తున్నారు. వాటిని స్వదేశానికి తిరిగి పంపడంపై మీ అభిప్రాయం ఏమిటి? మీ తరగతిలో చర్చించండి.


THE
BHĂGVĂT-GĒĒTĀ,
OR
DIALOGUES
OF
KRĔĔSHNĂ AND *ĂRJÖÖN*;
IN EIGHTEEN LECTURES;
WITH
NOTES.
TRANSLATED FROM THE ORIGINAL, IN THE *Sămsĕrĕt*, OR ANCIENT LANGUAGE OF THE *Brăhmăns*,
BY
CHARLES WILKINS,
SENIOR MERCHANT IN THE SERVICE OF THE HONOURABLE THE EAST INDIA COMPANY, ON THEIR BENGAL ESTABLISHMENT.
LONDON:
PRINTED FOR C. NOURSE,
OPPOSITE CATHARINE-STREET, IN THE STRAND.
MDCCLXXXV.

చిత్రం 4.21 సంస్కృత గ్రంథం యొక్క మొదటి ఆంగ్ల అనువాదం యొక్క శీర్షిక భగవద్గీత, (1785) కృష్ణార్జునుల సంభాషణ. చార్లెస్ విల్కిన్స్ అనువాదం

చివరగా, సంస్కృత భాషను నేర్చుకున్న తొలి యూరోపీయులు బ్రిటిష్ పండితులు కాకపోయినా, సంస్కృత గ్రంథాలను యూరోపియన్ భాషలోకి మొదటి అనువాదాలు చేయడం బ్రిటిష్ వారి ద్వారా ప్రారంభమైంది; వెంటనే ఫ్రెంచ్, జర్మన్ మరియు ఇతర యూరోపియన్ పండితులు కూడా వారిని అనుసరించారు. ఈ అనువాదాల వెనుక ఉన్న ప్రేరణలు భిన్నంగా ఉండేవి: కొంతమంది పండితులు భారతీయ ప్రాచీన సంస్కృతిని నిజంగా అభిమానం లేదా ఆసక్తితో అధ్యయనం చేసినవారు, మరికొందరు మాత్రం భారతీయ భాషలు, గ్రంథాలను అధ్యయనం చేయడం ద్వారా క్రైస్తవ మతం గొప్పదనాన్ని నిరూపించడం సులభమవుతుందని నమ్మినవారు.

సంస్కృత అధ్యయనం మరియు గ్రంథాలు యూరప్‌లో వ్యాపించటం (తరువాత ఇతర భారతీయ భాషల గ్రంథాలు కూడా వ్యాపించాయి.) జర్మన్ తత్వవేత్త జార్జ్ హెగెల్ మాటల్లో చెప్పాలంటే "ఒక కొత్త ఖండాన్ని కనుగొన్నట్లుగా" అనిపించింది. భారతీయ గ్రంథాలు యూరోపియన్ తత్వవేత్తలు, రచయితలు, కవులు, కళాకారులు, అలాగే కొంతమంది రాజకీయనాయకులపై కూడా గొప్ప ప్రభావం చూపాయి. ఈ ప్రభావం 19వ శతాబ్దంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలకూ వ్యాపించింది. ఇది రాజకీయ ఆధిపత్యం ఒక దిశలో ఉన్నప్పటికీ సాంస్కృతిక ప్రభావం కొన్నిసార్లు పూర్తిగా వ్యతిరేక దిశలో కూడా ప్రవహిస్తుందని ఇది మనకు గుర్తు చేస్తుంది.

APSCERT

Two heroines



Fig. 4.19. A miniature portrait of Rani Lakshmibai (1853 or earlier)

Rani Lakshmibai of Jhansi fought bravely to save her kingdom from British annexation; assisted by the Maratha Tatia (or Tantia) Tope, Nana Saheb's military adviser, Rani Lakshmibai managed to escape a besieged Jhansi and to conquer the Gwalior fort, seizing the treasury and the arsenal. She was killed on 18 June 1858 on the battlefield. The British army officer who commanded the attack on Jhansi noted that the Rani was "remarkable for her beauty, cleverness, perseverance [and] generosity to her subordinates.

These qualities, combined with her rank, rendered her most dangerous of all the rebel leaders. ... [She was the] best and bravest of the rebels." Tatia Tope continued fighting until early 1859 but was betrayed and handed over to the British, who hanged him.



Fig. 4.20. Detail of a portrait of Begum Hazrat Mahal in the 1850s

Begum Hazrat Mahal of Awadh (northcentral portion of Uttar Pradesh) also resisted the British-led resistance after her kingdom was annexed and joined the rebels during the 1857 uprising, leading the defence of Lucknow when the British attempted to recapture the city. She rejected British offers of safe passage if she surrendered and ultimately had to take refuge in nearby Nepal. In November 1858, Queen Victoria issued a proclamation marking the end of the East India Company's rule in India; she promised non-interference in religious matters and greater inclusion of Indians in the administration.

Begum Hazrat Mahal issued a counter-proclamation, warning Indians not to trust such assurances, as "it is the unvarying custom of the English never to forgive a fault be it great or small."



Before we move on ...

→ The Portuguese, the Dutch, the French and the British were attracted to India primarily because of great wealth. They fought among themselves for dominance of the Subcontinent, with the British gaining the upper hand.

AP SCERT

https://aravathiteacher.com

ఇద్దరు వీరనారీమణులు



చిత్రం 4.19. రాణి లక్ష్మీబాయి యొక్క సూక్ష్మచిత్రం(1853 లేదా అంతకు ముందు)

ఝాన్సీ రాణి లక్ష్మీబాయి బ్రిటిష్ ఆక్రమణ నుండి తన రాజ్యాన్ని కాపాడడానికి అత్యంత ధైర్యంగా పోరాడింది. మరాఠా నాయకుడు టాటియా (లేదా తాంతియా) టోపే, నానా సాహెబ్‌కు సైనిక సలహాదారు, ఆమెకు సహకరించాడు. ముట్టడికి గురైన ఝాన్సీ నుండి ఆమె తప్పించుకుని, గ్వాలియర్ కోటను స్వాధీనం చేసుకుంది , అక్కడి ఖజానా మరియు ఆయుధాగారాన్ని కూడా అదుపులోకి తీసుకుంది. 1858 జూన్ 18న యుద్ధ భూమిలో ఆమె వీర మరణం పొందింది. ఝాన్సీపై దాడిని నడిపించిన బ్రిటిష్ సైన్యాధికారి రాణి గురించి ఇలాచెప్పాడు: ఆమె "అందం, మేధస్సు, పట్టుదల మరియు అనుచరులపట్ల ఉదారత కలిగిన అసాధారణ మహిళ అని పేర్కొన్నారు.

ఈ లక్షణాలన్నీ కలిసి, ఆమెను తిరుగుబాటు నాయకులందరిలో అత్యంత ప్రమాదకారురాలిని చేశాయి... ఆమె తిరుగుబాటుదారులలో ఉత్తమురాలు, అతి ధైర్యవంతురాలు." **తాంతియా తోపే** 1859 ఆరంభం వరకు పోరాటాన్ని కొనసాగించాడు, కానీ చివరికి మోసానికి గురై బ్రిటిష్ వారికి అప్పగించబడి ఉరిశిక్షకు గురయ్యాడు.



చిత్రం 4.20. 1850లలో బేగం హజ్రత్ మహల్ చిత్రపటం

అవధ్ (ప్రస్తుత ఉత్తరప్రదేశ్ మధ్యభాగం)కు చెందిన **బేగమ్ హజ్రత్ మహల్** కూడా బ్రిటిష్ అధీనంలోకి తన రాజ్యం వెళ్ళిన తర్వాత ప్రతిఘటనలో పాల్గొంది. 1857 తిరుగుబాటులో ఆమె తిరుగుబాటుదారులతో చేరి, బ్రిటిష్ వారు లక్నోను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు నగర రక్షణకు నాయకత్వం వహించింది. లొంగిపోతే రక్షణ ఇస్తామని బ్రిటిష్ వారు చేసిన ప్రతిపాదనను ఆమె తిరస్కరించింది. చివరకు ఆమె సమీపంలోని నేపాల్‌లో ఆశ్రయం తీసుకోవాల్సి వచ్చింది.

1858 నవంబరులో రాణి విక్టోరియా భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన ముగిసినట్లు ప్రకటిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది; ఆమె మతవ్యవహారాల్లో జోక్యం చేసుకోబోమని మరియు భారతీయులకు పరిపాలనలో ఎక్కువ స్థానం ఇస్తామని హామీ ఇచ్చింది.

దీనికి ప్రతిస్పందనగా బేగమ్ హజ్రత్ మహల్ ఒక ప్రతిప్రకటనను జారీచేసి, బ్రిటిష్ హామీలను నమ్మొద్దని హెచ్చరించింది, ఎందుకంటే "ఇంగ్లీష్ వారికి పెద్ద తప్పు కావచ్చు, చిన్న తప్పు కావచ్చు క్షమించడం అన్నది ఎప్పుడూ ఉండదు" అని ఆమె పేర్కొంది.



ముగించే ముందు ...

→ పోర్చుగీస్, డచ్, ఫ్రెంచ్ మరియు బ్రిటిష్ భారతదేశంలోని అపార సంపదకు ఆకర్షితులయ్యారు. వారు ఉపఖండంపై ఆధిపత్యం కోసం పరస్పరం పోరాడారు; చివరకు బ్రిటిష్ పూర్తి ఆధిపత్యం సాధించింది.

AP SCERT

https://aravathiteacher.com

- → The British ruthless taxation policy inflicted great misery on the people, causing severe famines in particular and millions of deaths. The deliberate deindustrialization of India devastated her once thriving manufacturing sector.
- → Gradually, the British imposed their administrative structures, legal systems and educational institutions to ensure total colonial control over the Indian society.
- → The Portuguese focused on religious conversion and cultural transformation in Goa created long-lasting social divisions. The French policy of assimilation created a small elite of culturally French Indians in Pondicherry.
- → Several uprisings took place from the late 18th century onward, with the Great Rebellion of 1857 threatening the colonial rule for a while. Most of these uprisings were brutally repressed.
- → In the 19th century, India's classical culture (in particular through translated Sanskrit texts) flowed back to the West, creating a lasting influence.

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. Arrange the following European powers in the correct order of their arrival in India. ( )

   A) Portuguese → Dutch → British → French

   B) Dutch → Portuguese → French → British

   C) Portuguese → British → Dutch → French

   D) British → Portuguese → Dutch → French

2. Choose the correct answer by observing assertion and reason. ( )

   Assertion (A) : Age of Colonialism usually refers to Europeans expansion from the 15th century onward.

   Reason (R) : Political competition, economic advantages, religious conversion, and scientific inquiry motivated these campaigns.

   A) Both A and R are true, and R is the correct explanation of A

   B) Both A and R are true, but R is not the correct explanation of A

   C) A is true, but R is false

   D) A is false, but R is true.

AP SCERT

https://aravathiteacher.com

→ బ్రిటిష్ వారి కఠినమైన పన్నుల విధానం ప్రజలకు తీవ్ర బాధలు కలిగించింది. ముఖ్యంగా భారీ కరువులు ఏర్పడి, లక్షలాది మంది మరణించారు. భారతదేశం ఒకప్పుడు వెలుగొందిన తయారీ రంగాన్ని దురుద్దేశపూర్వకంగా నాశనం చేయడం దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది.

→ క్రమంగా, భారతీయ సమాజంపై సంపూర్ణ వలసపాలనా నియంత్రణ పొందేందుకు బ్రిటిష్ వారు తమ పరిపాలనా వ్యవస్థలు, న్యాయ వ్యవస్థలు, విద్యా సంస్థలను అమలు చేశారు.

→ గోవాలో పోర్చుగీస్ వారు మత మార్పిడి మరియు సాంస్కృతిక మార్పులపై దృష్టి పెట్టడం వల్ల దీర్ఘకాలిక సామాజిక విభేదాలు ఏర్పడ్డాయి. ఫ్రెంచ్ వారి విలీనీకరణ విధానం పుదుచ్చేరిలో సాంస్కృతికంగా ఫ్రెంచ్‌లా మారిన చిన్న భారతీయ ఉన్నతవర్గాన్ని తయారుచేసింది.

→ 18వ శతాబ్దం చివరి నుంచి అనేక తిరుగుబాట్లు చోటుచేసుకున్నాయి; 1857లో జరిగిన మహా తిరుగుబాటు కొంతకాలం వలసపాలనను కుదిపేసింది. అయితే ఈ తిరుగుబాట్లలో చాలావాటిని బ్రిటిష్ వారు క్రూరంగా అణచివేశారు.

→ 19వ శతాబ్దంలో, ముఖ్యంగా సంస్కృత గ్రంథాల అనువాదాల ద్వారా, భారతదేశపు శాస్త్రీయ సంస్కృతి పాశ్చాత్య దేశాలకు తిరిగి ప్రవహించి, అక్కడ దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపింది.

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. భారతదేశానికి వచ్చిన క్రింది ఐరోపా దేశాలను సరైన క్రమంలో అమర్చండి. ( )

   ఎ) పోర్చుగీస్ → డచ్ → బ్రిటిష్ → ఫ్రెంచ్

   బి) డచ్ → పోర్చుగీస్ → ఫ్రెంచ్ → బ్రిటిష్

   సి) పోర్చుగీస్ → బ్రిటిష్ → డచ్ → ఫ్రెంచ్

   డి) బ్రిటిష్ → పోర్చుగీస్ → డచ్ → ఫ్రెంచ్

2. ప్రతిపాదన మరియు కారణాన్ని గమనించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి. ( )

   ప్రతిపాదన (A) : 'వలసవాద యుగం' సాధారణంగా 15వ శతాబ్దం నుండి ఐరోపా విస్తరణను సూచిస్తుంది.

   కారణం (R) : రాజకీయ పోటీ, ఆర్థిక ప్రయోజనాలు, మత మార్పిడి మరియు శాస్త్రీయ పరిశోధన ఈ ప్రచారాలకు ప్రేరణగా నిలిచాయి.

   ఎ) **A** మరియు **R** రెండూ నిజం, మరియు **R** అనేది **A** కి సరైన వివరణ

   బి) **A** మరియు **R** రెండూ నిజం, కానీ **R** అనేది **A** కి సరైన వివరణ కాదు

   సి) **A** నిజం, కానీ **R** తప్పు

   డి) **A** తప్పు, కానీ **R** నిజం.

AP SCERT

https://aravathiteacher.com

3. What is colonialism? Give three different definitions based on the chapter or on your knowledge.
4. Colonial rulers often claimed that their mission was to civilise the people they ruled. Based on the evidence in this chapter, do you think this was true in the case of India? Why or why not?
5. How was the British approach to colonising India different from earlier European powers like the Portuguese?
6. Indians funded their own subjugation. What does this mean in the context of British infrastructure projects in India like the railway and telegraph networks?
7. What does the phrase divide and rule mean? Give examples of how this was used by the British in India?
8. Choose one area of Indian life, such as agriculture, education, trade, or village life. How was it affected by colonial rule? Can you find any signs of those changes still with us today? Express your ideas through a short essay, a poem, a drawing, or a painting.
9. Imagine you are a reporter in 1857. Write a brief news report on Rani Lakshmibai resistance at Jhansi. Include a timeline or storyboard showing how the rebellion began, spread, and ended, highlighting key events and leaders.
10. Imagine an alternate history where India was never colonised by European powers. Write a short story of about 300 words exploring how India might have developed on its own path.
11. Role-play : Enact a historical discussion between a British official and an Indian personality like Dadabhai Naoroji on the British colonial rule in India
12. Explore a local resistance movement (tribal, peasant, or princely) from your state or region during the colonial period. Prepare a report or poster describing:
    - What was the specific trigger, if any? Who led the movement?
    - What were their demands?
    - How did the British respond?
    - How is this event remembered today (e.g., local festivals, songs, monuments)?

AP SCERT

https://aravathiteacher.com

3. వలసవాదం అంటే ఏమిటి? ఈ అధ్యాయం ఆధారంగా లేదా మీకున్న పరిజ్ఞానం ఆధారంగా మూడు విభిన్న నిర్వచనాలను ఇవ్వండి.

4. వలస పాలకులు తాము పరిపాలించే ప్రజలను 'నాగరికత' వైపు తీసుకురావడమే తమ లక్ష్యమని తరచుగా చెప్పుకునేవారు. ఈ అధ్యాయంలోని సాక్ష్యాధారాల ప్రకారం, భారతదేశం విషయంలో ఇది నిజమని మీరు భావిస్తున్నారా! ఎందుకు? లేదా ఎందుకు కాదు?

5. భారతదేశాన్ని వలసగా మార్చడంలో మునుపటి పోర్చుగీస్ యూరోపియన్ శక్తుల విధానానికి, బ్రిటిష్ వారి విధానానికి తేడా ఏమిటి?

6. "భారతీయులు తమ సొంత అణచివేతకు నిధులు సమకూర్చుకున్నారు." భారతదేశంలో బ్రిటిష్ వారు రైల్వే మరియు టెలిగ్రాఫ్ నెట్‌వర్క్‌ల వంటి మౌలిక సదుపాయాల కల్పనల సందర్భంలో దీని అర్థం ఏమిటి?

7. 'విభజించి పాలించు' అనే పదబంధానికి అర్థం ఏమిటి? భారతదేశంలో బ్రిటిష్ వారు దీనిని ఎలా ఉపయోగించారో ఉదాహరణలతో చెప్పండి?

8. వ్యవసాయం, విద్య, వాణిజ్యం లేదా గ్రామ జీవితం వంటి భారతీయ జీవితంలోని ఒక రంగాన్ని ఎంచుకోండి. వలస పాలన వల్ల అది ఎలా ప్రభావితమైంది? ఆ మార్పుల ఆనవాళ్లు ఏవైనా నేటికీ మనలో కనిపిస్తున్నాయా? మీ ఆలోచనలను ఒక చిన్న వ్యాసం, కవిత, డ్రాయింగ్ లేదా పెయింటింగ్ ద్వారా వ్యక్తపరచండి.

9. మీరు 1857లో ఒక విలేకరి అని ఊహించుకోండి. ఝాన్సీలో రాణి లక్ష్మీబాయి ప్రతిఘటనపై ఒక సంక్షిప్త వార్తా నివేదికను రాయండి. తిరుగుబాటు ఎలా ప్రారంభమై, వ్యాపించి, ముగిసిందో చూపిస్తూ, కీలక సంఘటనలు మరియు నాయకులను హైలైట్ చేస్తూ ఒక టైమ్‌లైన్ లేదా స్టోరీబోర్డ్‌ను చేర్చండి.

10. ఐరోపా శక్తులచే భారతదేశం ఎన్నడూ వలస పాలనకు గురి కాకపోయి ఉంటే అప్పుడు భారతదేశం తన సొంత మార్గంలో ఎలా అభివృద్ధి చెంది ఉండేదో ఊహిస్తూ సుమారు 300 పదాలలో ఒక చిన్న కథను రాయండి.

11. పాత్ర పోషణ: భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనపై ఒక బ్రిటిష్ అధికారికి మరియు దాదాభాయ్ నౌరోజీ వంటి భారతీయ వ్యక్తికి మధ్య జరిగిన చారిత్రక చర్చను ప్రదర్శించండి.

12. వలస పాలన కాలంలో మీ రాష్ట్రం లేదా ప్రాంతంలోని ఒక స్థానిక ప్రతిఘటన ఉద్యమాన్ని (గిరిజన, రైతు, లేదా రాచరిక) అన్వేషించండి. ఈ క్రింది విషయాలను వివరిస్తూ ఒక నివేదిక లేదా పోస్టర్‌ను సిద్ధం చేయండ

- ఏదైనా నిర్దిష్ట ప్రేరేపణ ఉందా? ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించారు?
- వారి డిమాండ్లు ఏమిటి?
- బ్రిటిష్ వారు ఎలా స్పందించారు?
- ఈ సంఘటనను ఈ రోజు ఎలా గుర్తుంచుకుంటారు (ఉదా., స్థానిక పండుగలు, పాటలు, స్మారక చిహ్నాలు)?

AP SCERT

https://aravathiteacher.com

CHAPTER

5

The Kakatiya kingdom

LEARNING OUTCOMES

The student will be able to :

- → Trace the political unification of the Telugu-speaking regions under the Kakatiya dynasty. (CG - 1)
- → Analyze Administrative & Economic Systems (CG - 9)
- → Evaluate the cultural contributions of the Kakatiyas by examining UNESCO World Heritage sites like the Ramappa Temple and the growth of Telugu literature. (CG - 1)
- → Examine the role of female leadership in medieval India by studying the reign of Queen Rudrama Devi, her administrative abilities, and her success in defending the kingdom against external invasions. (CG - 6)

"Heritage is our legacy from the past. It means what we live with today, and what we pass on to future generations. Our cultural and natural heritage are both irreplaceable sources of life and inspiration." ***UNESCO***

© SCERT


5.1 Ekasila thoranam



5.2 Thousand piller temple



5.3 Rudrama Devi



The Big Questions ?

1. What is the importance of Kakatiya kingdom in the history of Telugu rulers?
2. Explain the contribution of Kakatiyas to literature art and architecture.

https://aravathiteacher.com

అధ్యాయం

5

కాకతీయ రాజ్యం

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

→ తెలుగు మాట్లాడే ప్రాంతాలను కాకతీయ రాజవంశం కింద రాజకీయ ఏకీకరణ చేసినట్లుగా గుర్తిస్తారు. (CG - 1)

→ పరిపాలనా మరియు ఆర్థిక వ్యవస్థలను విశ్లేషిస్తారు. (CG - 9)

→ రామప్ప దేవాలయం వంటి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాలను, తెలుగు సాహిత్యం యొక్క అభివృద్ధిని పరిశీలించడం ద్వారా కాకతీయుల సాంస్కృతిక సహకారాన్ని అంచనా వేస్తారు. (CG - 1)

→ రాణి రుద్రమదేవి పాలన, ఆమె పరిపాలనా సామర్థ్యాలు, బాహ్య దండయాత్రల నుండి రాజ్యాన్ని రక్షించడంలో ఆమె సాధించిన విజయాన్ని అధ్యయనం చేయడం ద్వారా మధ్యయుగ భారతదేశంలో మహిళా నాయకత్వ పాత్రను పరిశీలిస్తారు (CG - 6)

"వారసత్వం అనేది పూర్వీకుల నుండి మనకు అందించబడినది. ఈరోజు మనం ఎలా జీవిస్తున్నామో, భవిష్యత్ తరాలకు మనం ఏమి అందివ్వగలమో అది వారసత్వం అనబడుతుంది. మన సంస్కృతి మరియు వారసత్వం రెండూ మార్చలేనివి. అవి మానవ జీవితానికి ప్రేరణ ఇచ్చే అంశాలు." – యునెస్కో


5.1 ఏకశిలాతోరణం



5.2 వేయి స్తంభాల గుడి



5.3 రుద్రమదేవి



ప్రధాన ప్రశ్నలు ?

1. తెలుగు పాలకుల చరిత్రలో కాకతీయ రాజ్యానికి ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?
2. సాహిత్యం, కళ వాస్తుశిల్పానికి కాకతీయులు చేసిన సేవలను వివరించండి.

AP SCERT

https://aravathiteacher.com



5.4 Thousand piller temple

The reference of Andhra is found from this Vedic period itself. The Aitareya Brahmana of Rigveda mention this Andhra. It was a part of Mahajanapada. Later it was under the rule of Satavahanas. It came to be ruled by Ikshvakus Pallavas and Vishnukundinas. Later the Eastern Chalukyas built a strong rule in the coastal Andhra Pradesh. It was the Kakatiyas who brought the entire Telugu speaking people under one rule in the medieval period.

There emerged a five important kingdoms emerged in south India. They were The Chalukyas of Kalyani, The Yadavas, The Kakatiyas, The Hoyasalas and The Pandyas. Out of these five kingdoms, one belongs to the Telugu land known as the Kakatiyas. Even though these kingdoms commonly faced invasions from the neighbors as well as the Delhi sultanate, they tried to preserve their rule with their own effort. They tried to promote unity among their controlled region, encouraged local languages, art and architecture.

Who were the Kakatiyas?

The Kakatiyas united the entire Telugu Andhra area politically and they succeeded in imbibing a spirit of oneness among the the Andhras. The region as per location was called Trilingadesam. They could successfully withstand the Muslim invasions from the north for some extent and brought respect to the word Andhra.

They made the word Andhra respectable. Early Kakatiyas served as a feudatories to the Rashtrakutas and the Western Chalukya kings. The Kakatiya Kingdom emerged after the fall of the western Chalukyas. They ruled most of the eastern Deccan region comprising present day Andhra Pradesh, Telangana, parts of eastern Karnataka and southern Odisha. Their contribution is remarkable to the telugu literature. They have given wonderful sculptures to the telugu land.

AP SCERT

https://aravathiteacher.com



5.4 వేయి స్థంబాల గుడి

ఆంధ్రుల ప్రస్తావన వేద కాలం నుండే కనిపిస్తుంది. ఋగ్వేదంలోని ఐతరేయ బ్రాహ్మణం ఈ ఆంధ్ర ప్రాంతాన్ని ప్రస్తావించింది. ఇది మహాజనపదంలో ఒక భాగం. తరువాత కాలంలో ఇది శాతవాహనుల పాలనలో ఉండేది. దీనిని ఇక్ష్వాకులు, పల్లవులు మరియు విష్ణుకుండినులు పాలించారు. తరువాత తూర్పు చాళుక్యులు కోస్తా ఆంధ్ర ప్రాంతంలో శక్తివంతమైన పాలనావ్యవస్థను నిర్మించారు. మధ్యయుగ కాలంలో తెలుగు మాట్లాడే ప్రజలను మొత్తం ఒకే పాలనలోకి తెచ్చినవారు కాకతీయులు.

దక్షిణ భారతదేశంలో ఐదు ముఖ్యమైన రాజ్యాలు ఆవిర్భవించాయి. అవి కళ్యాణి చాళుక్యులు, యాదవులు, కాకతీయులు, హోయసలలు మరియు పాండ్యులు. ఈ ఐదు రాజ్యాలలో ఒకటి కాకతీయులుగా పిలువబడే రాజ్యం తెలుగు ప్రాంతానికి చెందినది. ఈ రాజ్యాలు సాధారణంగా పొరుగువారి నుండి మరియు ఢిల్లీ సల్తనత్ నుండి దండయాత్రలను ఎదుర్కొన్నప్పటికీ, ఎవరికి వారే తమ రాజ్యాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించారు. వారు తమ అధీనంలోని ప్రాంతంలో ఐక్యతను పెంపొందించడానికి ప్రయత్నించారు. స్థానిక భాషలు, కళలు మరియు వాస్తుశిల్పాన్ని ప్రోత్సహించారు.

కాకతీయులు ఎవరు?

కాకతీయులు మొత్తం తెలుగు మాట్లాడే ఆంధ్ర ప్రాంతాన్ని రాజకీయంగా ఏకం చేసి, ఆంధ్రులలో ఏకత్వ స్ఫూర్తిని నింపడంలో విజయం సాధించారు. ఉనికి పరంగా ఈ ప్రాంతాన్ని త్రిలింగదేశం అని పిలిచేవారు. వారు ఉత్తర భారతదేశం నుండి జరిగిన ముస్లిం దండయాత్రలను కొంతవరకు నిలువరించగలిగారు. వీరు ఆంధ్ర అనే పదానికి గౌరవం చేకూర్చారు.

కాకతీయులు మొదట్లో రాష్ట్రకూటులు, పశ్చిమ చాళుక్య రాజులకు సామంతులుగా పనిచేశారు. పశ్చిమ చాళుక్యుల పతనం తర్వాత కాకతీయ రాజ్యం ఆవిర్భవించింది. వారు నేటి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తూర్పు కర్ణాటకలోని, దక్షిణ ఒడిశాలోని కొన్ని ప్రాంతాలతో కూడిన తూర్పు దక్కన్ ప్రాంతాన్ని పరిపాలించారు. తెలుగు సాహిత్యానికి వీరందించిన ప్రోత్సాహం చాలా గొప్పది. వారు తెలుగు నేలకు అద్భుతమైన శిల్పసంపదలను అందించారు.

AP SCERT

https://aravathiteacher.com

Even though they continuously participated in wars with neighbouring kingdoms as well as Delhi sultans, they tried to promote peace and harmony in the Deccan region. They achieved many victories as a part of protecting their empire.

DON'T MISS OUT

How does the name "Kakatiya" originate:

Some historians are of the opinion that the word Kakatiya comes as they worshipped the deity "Kakati" another form of Durga devi. Some others say the word Kakatiya has come as they are the protectors of the fort Kakati. Still other historians say that Kakatiyas belong to Kakatipura a place once ruled by Cholas.

Kakatiya dynasty was founded by Gundyana. They started their rule from Hanumakonda as their capital.Rudra deva, the Kakatiya king built a new capital Orugallu. After that they changed their capital from Hanumakonda to Orugallu. Tikkana who contributed the first poetic work Srimadandhra Mahabharatham in Telugu belonged to this period.

DON'T MISS OUT


Thrilinga places: Kaleswaram (Telangana), Srisilam (Rayalaseema), Draksharamam (Coastal Andhra).

Present name of Orugallu is Warangal and its ancient name was Ekasilanagaram.

AP SCERT

Prola II: (1115-1157 CE):

The Region of the Prola -II was a land mark in the history of the Kakatiyas. He threw off the lordship of the Chalaukyas and carved out for himself an independent kingdom. It grew into a powerful kingdom under his successors embracing the whole of the Andhra region. He started independent rule from Hanumakonda.



5.5 Temple (Kakatiya period)

https://aravathiteacher.com

వీరు పొరుగు రాజ్యాలతో పాటు ఢిల్లీ సుల్తాన్‌లతో నిరంతరం యుద్ధాలలో పాల్గొన్నప్పటికీ, దక్కన్ ప్రాంతంలో శాంతి సామరస్యాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించారు. వారి సామ్రాజ్యాన్ని రక్షించుకోవడంలో భాగంగా వారు అనేక విజయాలు సాధించారు.

తప్పక తెలుసుకోండి

"కాకతీయులకు ఆ పేరు ఎలా వచ్చింది :

దుర్గాదేవి యొక్క మరొక రూపమైన "కాకతి"ని పూజించడం వలన కాకతీయ అనే పదం వచ్చిందని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. మరికొందరు కాకతీయులు కోటను రక్షించేవారు కాబట్టి కాకతీయ అనే పదం వచ్చిందని భావించారు. కాకతీయులు ఒకప్పుడు చోళులు పాలించిన కాకతిపురానికి చెందినవారని మరికొందరు చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు.

కాకతీయ రాజవంశాన్ని 'గుండ్యన' స్థాపించాడు. ఇతడు హనుమకొండను రాజధానిగా చేసుకుని తమ పాలనను ప్రారంభించాడు. కాకతీయ రాజు రుద్రదేవుడు కొత్త రాజధాని ఓరుగల్లును నిర్మించాడు. తన రాజధానిని హనుమకొండ నుండి ఓరుగల్లుకు మార్చాడు. శ్రీమదాంధ్ర మహాభారతాన్ని ఆంధ్రీకరించిన తిక్కన ఈ కాలానికి చెందినవాడు.

తప్పక తెలుసుకోండి

త్రిలింగ ప్రాంతాలు: కాళేశ్వరం (తెలంగాణ), శ్రీశైలం (రాయలసీమ), ద్రాక్షారామం (కోస్తా ఆంధ్ర).
ఓరుగల్లు ప్రస్తుత పేరు వరంగల్; ప్రాచీన నామం – ఏకశిలానగరం.

ప్రోలరాజు II: (1115-1157 CE):

ప్రోలరాజు –II పాలన కాకతీయుల చరిత్రలో ఒక మైలురాయి. అతను చాళుక్యుల ఆధిపత్యాన్ని ఎదిరించి, కాకతీయుల స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరిచాడు. ఈ రాజ్యం అతని వారసుల కాలంలో మొత్తం ఆంధ్ర ప్రాంతం కాకతీయుల అధీనంలోకి తేబడి దక్షిణ భారతదేశంలో ఒక శక్తివంతమైన రాజ్యంగా ఆవిర్భవించింది. ఇతడు హనుమకొండ నుండి స్వతంత్రపాలన ప్రారంభించారు.



5.1 కాకతీయుల కాలం నాటి దేవాలయం

AP SCERT

https://aravathiteacher.com


Rudra Deva (1158-1195)

He defeated a number of neighbouring princes and extended his dominion right up to the banks of the river Godavari. In the south, Rudra deva defeated four kings of the Telugu Choda origin. He also invaded Vengi. In the last year of his reign, he came into conflict with the Yadavas of Devagiri which resulted in his defeat and death. He wrote a book Neetisara in Sanskrit. He built the magnificent thousand pillar temple in Hanumakonda. Orugallu capital built by him, continued to be the capital during the period of his successors.

Rudra Deva was succeeded by his brother Mahadeva. He ruled a short period of about four years. He invaded the Yadava kingdom and died in the attack on Devagiri.

Ganapathi Deva (1199-1262 CE):

Though Ganapathi Deva began his rule under unfavourable circumstances, his reign was destined to become one of the most brilliant epochs in the history of Andhra. During his long reign of 63 years, he swept over almost the whole land inhabited by the Telugu speaking people. He had a title Mahamandaleswara.



5.6 *Extent of Ganapathi deva*



5.7 Eaksilatoranam

Ganapathi deva was the most powerful of the Kakatiya sovereigns. He built up an extensive empire stretching from the Godavari region up to Chengalpattu and from Yelgandal up to the sea. He invaded the coastal region and captured Vijayawada and the island of Diviseema. He issued the Motupalli inscription. According to that inscription, he enunciated the principles of taxation, foreign trade and imposition of taxes on various goods. He was a good administrator. He took measures for improving Trade and agriculture. He constructed reservoirs and dug tanks for irrigation. Large amount of forest land was brought under cultivation. Ganapathi Deva encouraged temple construction and literary works. He strengthened his relations with neighbouring kingdoms by arranging matrimonial alliances.

AP SCERT

https://aravathiteacher.com


రుద్రదేవుడు (1158-1195 CE)

ఇతడు అనేక మంది పొరుగు రాజులను ఓడించి, గోదావరి నది తీరం వరకు తన ఆధిపత్యాన్ని విస్తరించాడు. దక్షిణాన, రుద్రదేవుడు తెలుగు చోళ మూలానికి చెందిన నలుగురు రాజులను ఓడించాడు. అతను వేంగిపై కూడా దండయాత్ర చేశాడు. తన పాలనాకాలంలో చివరిగా దేవగిరి యాదవులతో యుద్ధం చేయవలసి వచ్చింది. ఆ యుద్ధంలో అతను ఓటమిపాలయ్యాడు. ఇతడు సంస్కృత భాషలో **'నీతిసారము'** అనే గ్రంథాన్ని రాశాడు. హనుమకొండలో అద్భుతమైన వేయి స్తంభాల ఆలయాన్ని నిర్మించాడు. అతను నిర్మించిన ఓరుగల్లు రాజధాని, అతని వారసుల కాలంలో రాజధానిగా కొనసాగింది.

రుద్రదేవుని తర్వాత అతని సోదరుడు మహాదేవుడు నాలుగు సంవత్సరాల స్వల్ప కాలం మాత్రమే పరిపాలించాడు. అతను యాదవ రాజధాని 'దేవగిరి' ముట్టడి సమయంలో మరణించాడు.

గణపతి దేవుడు (1199-1262 CE):

గణపతిదేవుడు ప్రతికూల పరిస్థితులలో తన పాలన ప్రారంభించినప్పటికీ, ఇతని పాలన ఆంధ్ర చరిత్రలో అత్యంత అద్భుతమైన పాలనగా ప్రసిద్ధికెక్కింది. 63 సంవత్సరాల సుదీర్ఘ పాలనలో, అతను దాదాపు తెలుగు మాట్లాడే ప్రజలు నివసించే ప్రాంతాలన్నింటినీ తన పాలన పరిధిలోకి తెచ్చుకున్నాడు. ఇతనికి మహామండలేశ్వర అనే బిరుదు కలదు.



5.6 గణపతి దేవుని రాజ్యం



5.7 ఏకశిలాతోరణం

AP SCERT


కాకతీయ రాజులలో గణపతి దేవుడు అత్యంత శక్తివంతమైన పాలకుడు. గోదావరి ప్రాంతం నుండి చెంగల్పట్టు వరకు మరియు యలగందల నుండి సముద్రం వరకు విస్తరించి ఉన్న విశాలమైన సామ్రాజ్యాన్ని నిర్మించాడు. ఇతడు తీరప్రాంతంపై దండెత్తి విజయవాడ మరియు దివిసీమ దీవిని స్వాధీనం చేసుకున్నాడు. గణపతిదేవుడు 'మోటుపల్లి శాసనాన్ని' జారీ చేశాడు. ఈ శాసనం ప్రకారం, పన్నుల విధింపు, విదేశీ వాణిజ్యం, వివిధ వస్తువులపై పన్నురేట్లు విధించిన తీరును ప్రకటించాడు. ఇతడు సమర్థవంతమైన పాలకుడు. వాణిజ్యం, వ్యవసాయాన్ని మెరుగుపరచడానికి అనేక చర్యలు తీసుకున్నాడు. ఇతడు జలాశయాలను నిర్మించాడు, నీటిపారుదల కోసం చెరువులను తవ్వించాడు. పెద్ద మొత్తంలో అటవీ భూమిని సాగులోకి తెచ్చాడు. గణపతి దేవుడు ఆలయ నిర్మాణాన్ని మరియు సాహిత్య రచనలను ప్రోత్సహించాడు. వివాహ సంబంధాలను ఏర్పరచుకోవడం ద్వారా తన పొరుగు రాజ్యాలతో సంబంధాలను బలోపేతం చేసుకున్నాడు.

https://aravathiteacher.com

DON'T MISS OUT

MOTUPALLI INSCRIPTION

Motupalli, an ancient village in the Chinaganjam mandal of Bapatla district, stands as a testament to its rich history as an international seaport during the early and medieval periods. Dating back almost 2000 years, Motupalli played a crucial role in shaping the economy of Andhra during the reigns of Kakatiya, Reddy, and Vijayanagara kings. Foreign trade thrived at Motupalli from 260 BC to the 15th century AD, connecting it to destinations. Marco Polo, the Italian merchant, documented his visit to Motupalli in the 13th century AD. During Queen Rudrama Devi's rule in the 13th century, he observed the export of high-quality cloths from Motupalli to the East and West, marking it as a popular pilgrimage center with renowned temples.



5.8 Motupalli Inscription

Historical records mention trade relations during the reign of Chandragupta Maurya, where Motupalli exported diamonds, fabrics, medicines, and cotton wool to distant lands. Greek ambassador Megasthenes highlighted the town's prosperity in the sale of gems and gold ornaments. Chinese traveler Pahian, in the 5th century AD, noted Motupalli's importance in navigation.

Historically, Buddhist monks from Motupalli port traveled to spread Buddhism during the reign of Gautamiputra Yagnashri Satakarni in AD 106-130. In the 13th century, Lord Ganapati of Kakatiya took drastic measures to protect the people from the pirates who traded through the port of Motupalli. As part of this, Motupalli carved 'Abhayasasanas' in Telugu Sanskrit languages in Veerabhadra Swamy temple. These can still be seen in Motupalli.

AP SCERT

Rudrama Devi (1262-1289 CE)


Rudrama devi Came to throne in1262 CE.One of the Yadava kings Mahadeva invaded the kakatiya kingdom. Rudrama Devi defeated him and compelled him to sue for peace. Another worst trouble came from the Kakatiya feudatory Ambadeva who opposed the Rudrama Devi's rule in Nellore. She herself invaded him with a large army. Finally, she defeated him and recovered Tripurantakam along with other places.

https://aravathiteacher.com

తప్పక తెలుసుకోండి

మోటుపల్లి శాసనం

బాపట్ల జిల్లాలోని చినగంజాం మండలంలోని ఒక పురాతన గ్రామం మోటుపల్లి. ఇది ప్రాచీన మరియు మధ్యయుగ కాలంలో ఇతర దేశాలతో వర్తకం చేయడంలో గొప్ప ఓడరేవుగా ప్రసిద్ధికెక్కింది. దాదాపు 2000 సంవత్సరాల చరిత్ర కలిగిన 'మోటుపల్లి' కాకతీయులు, రెడ్డి రాజులు, విజయనగర రాజుల కాలంలో ఆంధ్ర ప్రాంత ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది. పూర్వ సాధారణ శకం 260 నుండి 15వ శతాబ్దం వరకు మోటుపల్లిలో విదేశీ వాణిజ్యం అభివృద్ధి చెందింది. 13వ శతాబ్దంలో రాణి రుద్రమదేవి పాలన కాలంలో, ఇటాలియన్ యాత్రికుడు 'మార్కో పోలో' మోటుపల్లి నుండి తూర్పు, పడమర ప్రాంతాలకు అధిక-నాణ్యత గల వస్త్రాల ఎగుమతి జరిగిందని, ఇది ప్రసిద్ధ దేవాలయాలతో పేరు పొందిన తీర్థయాత్ర కేంద్రంగా గుర్తించబడిందని పేర్కొన్నాడు.



5.8 మోటుపల్లి శాసనం

చంద్రగుప్త మౌర్యుని పాలన కాలంలో మోటుపల్లి నుండి వజ్రాలు, బట్టలు, మందులు, దూదిని సుదూర ప్రాంతాలకు ఎగుమతి చేసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. గ్రీకు రాయబారి 'మెగస్తనీస్' రత్నాలు, బంగారు ఆభరణాల అమ్మకంలో పట్టణ సంపద గురించి విశేషంగా పేర్కొన్నాడు. 5వ శతాబ్దంలో చైనా యాత్రికుడు 'పాహియన్', నౌకాయానంలో మోటుపల్లి ప్రాముఖ్యతను వివరించాడు.

సాధారణ శకం 106 -130 లో గౌతమీపుత్ర శాతకర్ణి, యజ్ఞశ్రీ శాతకర్ణి పాలన కాలంలో బౌద్ధమతాన్ని వ్యాప్తి చేయడానికి బౌద్ధ సన్యాసులు మోటుపల్లి ఓడరేవు నుండి ప్రయాణించినట్లు చరిత్ర చెబుతోంది. 13వ శతాబ్దంలో, కాకతీయ పాలకుడు గణపతి దేవుడు మోటుపల్లి ఓడరేవు ద్వారా వ్యాపారం చేసే వర్తకులను, సముద్ర దొంగల నుండి రక్షించడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాడు. ఇందులో భాగంగా, మోటుపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో తెలుగు, సంస్కృత భాషలలో 'అభయశాసనాలు' వేయించాడు. వీటిని ఇప్పటికీ మోటుపల్లిలో చూడవచ్చు.

రుద్రమదేవి (1262-1289 CE)

సాధారణ శకం 1262 **(CE)** లో రుద్రమదేవి పాలన ప్రారంభమైంది. ఈమె కాలంలో యాదవ రాజులలో ఒకరైన 'మహాదేవుడు' కాకతీయ రాజ్యంపై దండెత్తాడు. రుద్రమదేవి అతన్ని ఓడించి శాంతి ఒప్పందం చేసుకునేలా చేసింది. నెల్లూరులో రుద్రమదేవి పాలనను వ్యతిరేకించిన కాకతీయ సామంతుడు 'అంబదేవుడి' నుండి మరొక కఠినమైన సమస్య వచ్చింది. ఆమె స్వీయ నేతృత్వంలో పెద్ద సైన్యంతో అతనిపై దండెత్తి, ఓడించి త్రిపురాంతకంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది.

https://aravathiteacher.com

Rudrama Devi was undoubtedly one of the greatest rulers of the Andhra region. An Italian traveller Marco polo who visited Rudrama Devi's court paid tributes to her administrative abilities. According to his writings Andhra Desha was famous for valuable stones, ornaments and diamonds for foreign trade.

She also built tanks and temples. She patronized architecture. Foreign trade developed during her period. Rudrama Devi declared her grandson Pratapa Rudra as next heir-apparent of the Kakatiya dynasty.



5.9 Rudrama Devi

DON'T MISS OUT

Other names of Rudrama Devi were Rudramamba,Rudradeva Maharaja.

Political, Socio & Economic Life:

Kakatiya Administration:

The administration of the kingdom was organized on a military basis. The Kakatiyas divided their territories among a number of military chiefs known as Nayankara.

Economic and Social life:

Land revenue was the major source of income to the kingdom.

The Kakatiyas brought large tracts of forest land under cultivation. They constructed reservoirs and dug many tanks for agriculture. Some of them are available even today also, Ex. Pakala, Lakkavaram, Ghanapuram tanks etc.

Kakatiya kings gave much importance to foreign trade. They developed Motupalli port for the purpose of developing foreign trade. In that period many women members of royal family like Muppamamba and Mallamba made land grants. Other rich section also made gifts like land, others. tanks, money, cattle, jewellry etc. They were donated to temples, Brahmins and others.

Religion:

The first emperors of the Kakatiyas were Jains, while the subsequent emperors were Saivas. Saivism in general, Veerasaivism in paritcular were the very popular religious sects during the Kakatiya period. Vaishnavisim was also popular. Mallikarjuna Panditharadya who was one of the followers of Veera Saiva sampradaya, wrote **Sivatatva saaram**. He belonged to Kakatiya period.

AP SCERT

https://aravathiteacher.com

రుద్రమదేవి నిస్సందేహంగా ఆంధ్ర ప్రాంతంలోని గొప్ప పాలకులలో ఒకరు. రుద్రమదేవి ఆస్థానాన్ని సందర్శించిన ఇటాలియన్ యాత్రికుడు 'మార్కో పోలో' ఆమె పరిపాలనా సామర్థ్యాలను గొప్పగా ప్రశంసించాడు. అతని రచనల ప్రకారం, విలువైన రాళ్ళు, ఆభరణాలు మరియు వజ్రాలకు ఆంధ్ర దేశం విదేశీ వాణిజ్యములో ప్రసిద్ధి చెందింది.

రుద్రమదేవి చెరువులు మరియు దేవాలయాలను కూడా నిర్మించింది. ఆమె వాస్తుశిల్పాన్ని పోషించింది. ఆమె కాలంలో విదేశీ వాణిజ్యం అభివృద్ధి చెందింది. రుద్రమ దేవి తన మనవడు ప్రతాప రుద్రుడిని కాకతీయ రాజవంశానికి తదుపరి వారసునిగా ప్రకటించింది.



5.9 రుద్రమదేవి

తప్పక తెలుసుకోండి

రుద్రమదేవి యొక్క ఇతర పేర్లు రుద్రమాంబ, రుద్రదేవ మహారాజు.

రాజకీయ, సామాజిక ఆర్థిక జీవితం :

కాకతీయ పరిపాలన :

రాజ్య పాలన 'నాయంకర' పద్ధతిలో నిర్వహించబడింది. కాకతీయులు తమ రాజ్య భూభాగాలను 'నాయంకర' అని పిలువబడే అనేక మంది సైనిక అధిపతుల మధ్య విభజించారు.

ఆర్థిక మరియు సామాజిక జీవితం :

రాజ్యానికి ప్రధాన ఆదాయ వనరు భూమి శిస్తు, కాకతీయులు పెద్ద ఎత్తున అటవీ భూములను సాగులోకి తెచ్చారు. వారు జలాశయాలను నిర్మించారు, వ్యవసాయం కోసం అనేక చెరువులను తవ్వారు. వాటిలో కొన్ని నేటికీ అందుబాటులో ఉన్నాయి, ఉదా. పాకాల, లక్కవరం, ఘణపురం చెరువులు మొదలైనవి.

కాకతీయ రాజులు విదేశీ వాణిజ్యానికి చాలా ప్రాముఖ్యత ఇచ్చారు. విదేశీ వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడానికి వారు మోటుపల్లి ఓడరేవును అభివృద్ధి చేశారు. ఆ కాలంలో ముప్పమాంబ మరియు మైలాంబ వంటి రాజకుటుంబానికి చెందిన చాలా మంది మహిళలు భూదానాలు చేశారు. ఇతర ధనిక వర్గాలు కూడా భూమి, చెరువులు, డబ్బు, పశువులు, ఆభరణాల వంటి బహుమతులు ఇచ్చారు. వాటిని దేవాలయాలు, బ్రాహ్మణులు మరియు ఇతరులకు దానం చేశారు.

మతం :

కాకతీయుల తొలి చక్రవర్తులు జైనులు కాగా, తదుపరి చక్రవర్తులు శైవులు. శైవమతం, ప్రత్యేకించి వీరశైవమతం కాకతీయుల కాలంలో బాగా ప్రాచుర్యం పొందిన మత శాఖ. వైష్ణవమతం కూడా ప్రజాదరణ పొందింది. వీరశైవ సంప్రదాయాన్ని అనుసరించేవారిలో ఒకరైన మల్లికార్జున పండితారాధ్యుడు **'శివతత్వ సారం'** అనే గ్రంధాన్ని రచించాడు. ఇతను కాకతీయుల కాలానికి చెందినవాడు.

AP SCERT

https://aravathiteacher.com

Literature:

The Kakatiya rulers extended liberal patronage to Sanskrit. Several Sanskrit writers and poets were there in their court. Telugu literature also flourished in their reign-Basavapuranam was written by Palkuriki Somanatha. **Kumarasam - bhavam** was written by Nannechoda. **Vidyanatha** wrote Prataparudreeyamu in Sanskrit. Geetha ratnavali, **Nrutya ratnavali were written by Jayapa senani in Sanskrit**. Vallabha Raya wrote **Kreedabhiramam** in Telugu. These literary works enriched the literature of the Kakatiya period.

5.4. Art and Architecture :




5.10 The Thousand pillar temple and Ramappa temple were glorious constructions of the Kakatiya dynasty.

Ramappa temple which is near **Palampet** village in Warangal area is very famous. This temple is famous for Vishnu and Siva being combinedly worshipped in the same place. Some of the pillars of that temple produce saptaswaras. Nrutyaratnavali written by Jayapa explains the dance styles which are reflected in the temple sculpture.



5.11 Mahanandi



5.12 Sculpture art of kakatiyaperiod

AP SCERT

https://aravathiteacher.com

సాహిత్యం:

కాకతీయ పాలకులు సంస్కృత భాషకు తమ ప్రోత్సాహాన్ని అందించారు. వారి ఆస్థానంలో అనేక మంది సంస్కృత రచయితలు, కవులు ఉన్నారు. తెలుగు సాహిత్యం కూడా వారి పాలనా కాలంలో వృద్ధి చెందింది. పాల్కురికి సోమనాథుడు 'బసవపురాణం' ను రచించాడు. నన్నెచోడుడు 'కుమార సంభవం' అనే గ్రంథాన్ని రచించాడు. 'విద్యానాథుడు' సంస్కృతంలో 'ప్రతాపరుద్రీయము'ను రచించాడు. 'జాయప సేనాని' సంస్కృతంలో 'గీత రత్నావళి, నృత్య రత్నావళి' లను రచించారు. వల్లభ రాయలు తెలుగులో 'క్రీడాభిరామం' రచించారు. ఈ సాహిత్య రచనలు కాకతీయుల కాలం నాటి సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయి.

5.4 కళ మరియు వాస్తుశిల్పం:





5.10 వేయి స్తంభాల గుడి మరియు రామప్ప ఆలయం కాకతీయ రాజవంశం యొక్క అద్భుతమైన నిర్మాణాలు.

వరంగల్ ప్రాంతంలోని పాలంపేట గ్రామానికి సమీపంలో ఉన్న రామప్ప ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం విష్ణువు మరియు శివుడు ఒకే చోట కలిసి పూజింపబడటం వలన ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని కొన్ని స్తంభాలు సప్తస్వరాలను పలికిస్తాయి. జాయప రాసిన నృత్యరత్నావళిలోని నృత్య శైలులు ఈ ఆలయ శిల్పంలో ప్రతిబింబిస్తాయి.



5.11 మహానంది



5.12 కాకతీయుల కాలం నాటి శిల్పకళా చిత్రం

https://aravathiteacher.com

DON'T MISS OUT

- → UNESCO definition to Heritage : Heritage is our legacy from the past. It means what we live with today, and what we pass on to future generations. Our cultural and natural heritage are both irreplaceable sources of life and inspiration.
- → Thousand pillared temple, Ramappa temple are recognized by the UNESCO as world heritage centres.

The End of the Kakatiya Dynasty:

During Prataparudra- II 's time Delhi sultans invaded the Kakatiya kingdom many times. Kakatiya kingdom was finally occupied by Delhi sulthans when Ulugh khan invaded it in 1323C.E, Prataparudra was taken prisioner. Unable to bear the humiliation, Pratapa Rudra committed suicide. Thus, the glory of the Kakatiya dynasty came to an end.

After the decline of this kingdom, many small kingdoms like Addanki, Kondaveedu, Rajahmundry, Kandukuru etc emerged in coastal Andhra Small kingdoms such as Kondveedu, Rajahmundry, Kandukuru etc emerged. These kindoms formed an alliance to protect themselves from muslim invasions. Prolaya Vema Reddi and Prolaya Nayaka had joined efforts to drive the muslim rule out from this area.

Reddy Nayaka age

After the fall of Kakatiya Kingdom Andhra region came under the rule of Reddy kings, Musunuri Nayakas and Padmanayakas. They United by the with the stand the Muslim onslought. The Manusuri nayakas ruled the area northern part of river Krishna from Rakapalli. The Padmanayakas Telangana area from Rachakonda and velamakonda. The Reddy ruled parts of coastal Andhra.

Many great poets were patronised during this period. Errapragada completed The Mahabharata. Potana translated Sanskrit Mahabharata into telugu. Srinatha wrote palnati Charitra, Bhama khadambham, kasi khadambham etc. Later the present Andhra Pradesh came under the role of Vijayanagara empires.

AP SCERT

https://aravathiteacher.com



తప్పక తెలుసుకుందాం



→ వారసత్వం అనేది పూర్వీకుల నుండి మనకు అందించబడినది. ఈరోజు మనం ఎలా జీవిస్తున్నామో ,భవిష్యత్ తరాలకు మనం ఏమి అందివ్వగలమో అది వారసత్వం అనబడుతుంది. మన సంస్కృతి మరియు వారసత్వం రెండూ మార్చలేనివి. అవి మానవ జీవితానికి ప్రేరణ ఇచ్చే అంశాలు.

→ వేయి స్తంభాల గుడి, రామప్ప ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ కేంద్రాలుగా గుర్తించింది.

కాకతీయ రాజవంశం ముగింపు :

రెండవ ప్రతాపరుద్రుడి కాలంలో ఢిల్లీ సుల్తానులు కాకతీయ రాజ్యంపై అనేకసార్లు దండయాత్రలు చేశారు. సా.శ.1323లో ఉలుఘ్ ఖాన్ నాయకత్వంలో ఢిల్లీ సుల్తానులు దండెత్తినప్పుడు, కాకతీయ సామ్రాజ్యాన్ని ఆక్రమించుకుని, ప్రతాపరుద్రుడిని బందీగా తీసుకెళ్లారు. అవమానాన్ని భరించలేక ప్రతాపరుద్రుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆవిధంగా కాకతీయ రాజవంశం యొక్క వైభవం అంతరించింది.

కాకతీయ రాజ్యం పతనమైన తర్వాత ఆంధ్ర తీరంలో అద్దంకి, కొండవీడు, రాజమండ్రి, కందుకూరు మొదలైన చిన్న రాజ్యాలు ఆవిర్భవించాయి. ఈ వంశాలు ముస్లిం దండయాత్రల నుండి తమను తాము రక్షించుకోవడానికి ఒక కూటమిగా ఏర్పడ్డాయి. ప్రోలయ వేమారెడ్డి మరియు ప్రోలయ నాయకుడు ఈ ప్రాంతం నుండి ముస్లిం పాలనను తరిమికొట్టడానికి ప్రయత్నాలు చేశారు.


రెడ్డి నాయక యుగం

కాకతీయ రాజ్యం పతనం తర్వాత ఆంధ్ర ప్రాంతం రెడ్డి రాజులు, ముసునూరి నాయకులు మరియు పద్మనాయకుల పాలనలోకి వచ్చింది. వారు ముస్లిం దాడిని ఎదుర్కోవడానికి ఏకమయ్యారు. ముసునూరి నాయకులు రేకపల్లి నుండి కృష్ణా నది ఉత్తర భాగాన్ని పాలించారు. పద్మనాయకులు తెలంగాణ ప్రాంతంలోని రాచకొండ మరియు వెలమకొండ నుండి పాలించారు. రెడ్డిరాజులు కోస్తా ఆంధ్ర ప్రాంతాలను పాలించారు.

ఈ కాలంలో చాలా మంది గొప్ప కవులు పోషించబడ్డారు. ఎఱ్ఱాప్రగడ మహాభారతాన్ని పూర్తి చేశాడు. పోతన సంస్కృత మహాభారతాన్ని తెలుగులోకి అనువదించాడు. 'శ్రీనాథుడు' పల్నాటి వీరచరిత్ర, భీమా కలాపం, కాశీ ఖండం మొదలైనవాటిని రచించాడు. తరువాత ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ విజయనగర సామ్రాజ్య పాలనలోకి వచ్చింది.

AP SCERT

https://aravathiteacher.com



5.13 Reddy Nayaka Region


AP SCERT



Before we move on ...

- → Kakatiyas were the rulers who united the Telugu region.
- → Duringthe preriod of Kakatiyas rich architecture and Telugu literature were flourished.
- → Inscriptions like Motupalli, Bayyaram explains about Kakatiya's rule.
- → They had to resist continuous expeditions of neighbouring rulers and the Delhi sultans.
- → Various small kingdons emerged in the Coastal Andhra after the fall of Kakatiyas.

https://aravathiteacher.com



5.13 రెడ్డి నాయకుల ప్రాంతం



ముగించే ముందు ...

→ కాకతీయులు తెలుగు ప్రాంతాన్ని ఏకం చేసిన పాలకులు.

→ కాకతీయుల కాలంలో గొప్ప వాస్తుశిల్పం, తెలుగు సాహిత్యం విలసిల్లాయి.

→ మోటుపల్లి, బయ్యారం వంటి శాసనాలు కాకతీయుల పాలన గురించి వివరిస్తాయి.

→ కాకతీయులు పొరుగు పాలకుల మరియు ఢిల్లీ సుల్తానుల నిరంతర దండయాత్రలను ప్రతిఘటించవలసి వచ్చింది.

→ కాకతీయుల పతనం తర్వాత ఆంధ్ర తీర ప్రాంతంలో వివిధ చిన్న రాజ్యాలు ఆవిర్భవించాయి.

AP SCERT

https://aravathiteacher.com

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. Which statement does not correctly explains Ganapatideva's action.( )

   A) Building forts to defend against northern invasions

   B) capturing Vijayawada and the island of Diviseema

   C) Inviting foreign traders to settle in coastal towns

   D) Establishing a new capital city near the sea

2. Which feature makes the Ramappa temple special in terms of religious worship? ( )

   A) It is dedicated only to Lord Vishnu during the Kakatiya period.

   B) It is famous for Lord Buddha and Mahavira being combinedly worshiped in the same place

   C) It is famous for Lord Vishnu and Shiva being combinedly worshiped in the same place

   D) It is the only temple built in the Telangana region for the worship of Lord Shiva.

3. Who were the Kakatiyas, and in what way did they rise to become independent rulers in medieval Indian history?

4. Why was Ganapati Deva regarded as a great ruler of the Kakatiya dynasty? Explain.

5. During your school trip to Chinaganjam village in Bapatla district, you saw an old stone inscription at a temple.

   Q: What is this inscription about? Write any two reasons why this inscription is important in history.

6. Despite facing many challenges as a woman ruler, how Rudrama Devi proved herself to be a capable and efficient administrator.

7. What role did the Kakatiya kingdom play in shaping the history of Telugu rulers?

8. Explain the Nayankara system under the Kakatiyas and mention four important features that made their administration unique.

9. Collect the list of authors and books composed during this period.

AP SCERT

https://anavathiteacher.com

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. గణపతిదేవుని చర్యను కింది వాటిలో ఏ వాక్యం సరిగ్గా వివరించదు. ( )

   ఎ) ఉత్తర దండయాత్రల నుండి రక్షించుకోవడానికి కోటలను నిర్మించడం.

   బి) విజయవాడ మరియు దివిసీమ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం.

   సి) తీరప్రాంత పట్టణాలలో స్థిరపడటానికి విదేశీ వ్యాపారులను ఆహ్వానించడం.

   డి) సముద్రానికి సమీపంలో ఒక కొత్త రాజధాని నగరాన్ని స్థాపించడం.

2. ధార్మిక పూజల పరంగా రామప్ప ఆలయాన్ని ప్రత్యేకంగా నిలిపే అంశం ఏది? ( )

   ఎ) కాకతీయ కాలంలో ఇది కేవలం విష్ణుమూర్తికి మాత్రమే అంకితం చేయబడింది.

   బి) ఒకే చోట బుద్ధుడిని, మహావీరుడిని కలిపి పూజించడం వల్ల ఇది ప్రసిద్ధి చెందింది.

   సి) ఒకే చోట విష్ణుమూర్తిని, శివుడిని కలిపి పూజించడం వల్ల ఇది ప్రసిద్ధి చెందింది.

   డి) తెలంగాణ ప్రాంతంలో శివారాధన కోసం నిర్మించిన ఏకైక ఆలయం ఇది.

3. కాకతీయులు ఎవరు? మధ్యయుగ భారత చరిత్రలో వారు ఏ విధంగా స్వతంత్ర పాలకులుగా ఎదిగారు?

4. గణపతి దేవుని కాకతీయ రాజవంశానికి చెందిన గొప్ప పాలకుడిగా ఎందుకు పరిగణించారు? వివరించండి.

5. బాపట్ల జిల్లాలోని చినగంజాం గ్రామానికి మీ పాఠశాల యాత్రలో, మీరు ఒక ఆలయంలో పురాతన శిలాశాసనాన్ని చూశారు.

   ప్రశ్న: ఈ శాసనం దేని గురించి? చరిత్రలో ఈ శాసనం ముఖ్యమైనది కావడానికి ఏవైనా రెండు కారణాలు రాయండి.

6. మహిళా పాలకురాలిగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, రుద్రమ దేవి సమర్థవంతమైన, దక్షతగల పరిపాలకురాలిగా తనను తాను ఎలా నిరూపించుకున్నారు.

7. తెలుగు పాలకుల చరిత్రను తీర్చిదిద్దడంలో కాకతీయ రాజ్యం ఎటువంటి పాత్ర పోషించింది?

8. కాకతీయుల పాలనలోని నాయంకర వ్యవస్థను వివరించి, వారి పరిపాలనను విశిష్టంగా నిలిపిన నాలుగు ముఖ్య లక్షణాలను పేర్కొనండి.

9. ఈ కాలంలో రచించిన రచయితలు, పుస్తకాల జాబితాను సేకరించండి.

AP SCERT

https://aravathiteacher.com

CHAPTER

6

Universal Franchise and India's Electoral System

B4A4Z7

LEARNING OUTCOMES


The student will be able to :

- Understand the concept of Universal Adult Franchise and its role in the election procedure in India. (CG - 1)
- Analyse India's electoral system and appreciates the role of Election Commission in overcoming the barriers of ensuring the voter's rights. (CG - 6)
- Explain the role of Election Commission of India and the Model Code of Conduct. (CG - 1)
- Describe the role of Election Commission of India in conducting elections to Lok Sabha, State Legislative Assembly, Rajya Sabha, President of India and Vice President of India. (CG - 6)

"[India] adopted the principle of adult franchise with an abundant faith in the common man and the ultimate success of democratic rule…never before in the history of the world has such an experiment been so boldly undertaken."

*– **Alladi Krishnaswami Ayyar** November 1949, Constituent Assembly Debates*

Fig. 6.1. Headlines of major newspapers during the 2024 Lok Sabha elections



The Big Questions ?

1. *What is universal adult franchise?*
2. *What is an electoral system?*
3. *How does India's electoral system work?*

© NCERT not to be republished

https://aravalliteacher.com

సార్వత్రిక ఓటు హక్కు మరియు భారతదేశ ఎన్నికల వ్యవస్థ

అధ్యాయం
6

I2L2C3

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

→ సార్వత్రిక వయోజన ఓటు హక్కు భావనను మరియు భారతదేశంలో ఎన్నికల విధానంలో దాని పాత్రను అర్థం చేసుకుంటారు. (CG - 1)

→ భారత ఎన్నికల వ్యవస్థను విశ్లేషించడం, ఓటర్ల హక్కులను కాపాడటంలో ఎన్నికల సంఘం పాత్రను అభినందిస్తారు. (CG - 6)

→ భారత ఎన్నికల సంఘం పాత్రను మరియు ఎన్నికల ప్రవర్తనా నియమాలని వివరిస్తారు. (CG - 1)

→ లోక్‌సభ, రాజ్యసభ,శాసనసభ భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పాత్రను వివరిస్తారు. (CG - 6)

"భారతదేశం సామాన్యుడిపైన మరియు ప్రజాస్వామ్య పాలన యొక్క అంతిమ విజయంపై అపారమైన నమ్మకముంచి వయోజన ఓటు హక్కు సూత్రాన్ని స్వీకరించింది... ప్రపంచ చరిత్రలో ఇంతకు ముందు ఎన్నడూ ఇలాంటి సాహసోపేతమైన ప్రయోగం జరగలేదు."

- అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, నవంబర్ 1949, రాజ్యాంగ సభ చర్చలు

చిత్రం 6.1. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రధాన వార్తాపత్రికల ముఖ్యాంశాలు



ప్రధాన ప్రశ్నలు ?

1. సార్వత్రిక వయోజన ఓటు హక్కు అంటే ఏమిటి?
2. ఎన్నికల వ్యవస్థ అంటే ఏమిటి?
3. భారతదేశ ఎన్నికల వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?

APSCERT



చిత్రం.6.2

Universal adult franchise

The Constitution makers decided that universal adult franchise would be a feature of Indian democracy right from the outset. This means that every adult citizen gets one vote, and all votes have equal value. Hence, every Indian citizen aged 18 and above has the right to vote irrespective of caste, creed, race, religion, gender, education, income, etc. The word 'universal' connotes this.

LET'S EXPLORE

India changed the minimum age for voting from 21 to 18 in 1988. Discuss whether this was a good move.

Universal franchise is a cornerstone of Indian democracy. Elections to the Lok Sabha, the legislative assembly of every state and union territory, and all the local elections in villages and cities are based on universal franchise (Article 326 of the Constitution). Remember that no one can vote on another's behalf.


→ Can you calculate how long you have to wait before you can vote?

To be able to exercise your right, you need to be registered as a voter in your constituency. However, one is barred from voting if found guilty of committing certain serious crimes.

Franchise: A right granted by the constitution or government.
Another term that is used is suffrage[1] a synonym of franchise.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం.6.2

సార్వత్రిక వయోజన ఓటు హక్కు

సార్వత్రిక వయోజన ఓటు హక్కు భారత ప్రజాస్వామ్య లక్షణం అని రాజ్యాంగ నిర్మాతలు మొదటి నుంచి భావించారు. దీని అర్థం వయోజనుడైన ప్రతి పౌరుడికి ఒక ఓటు ఉంటుంది మరియు అన్ని ఓట్లకు సమాన విలువ ఉంటుంది. అందువల్ల, 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి భారతీయ పౌరుడికి కులం, ప్రాంతం, జాతి, మతం, లింగం, విద్య, ఆదాయం మొదలైన వాటితో సంబంధం లేకుండా ఓటు హక్కు ఉంటుంది. **'సార్వత్రిక'** అనే పదం దీనినే సూచిస్తుంది.

అన్వేషిద్దాం

భారతదేశం 1988లో ఓటు హక్కు కనీస వయస్సును 21 నుండి 18 సంవత్సరాలకు మార్చింది. ఇలా మార్చడం మంచిదేనా? చర్చించండి.

సార్వత్రిక వయోజన ఓటు హక్కు భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం వంటిది. లోక్‌సభ, ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతం యొక్క శాసనసభ ఎన్నికలు, గ్రామాలు, పట్టణాలు మరియు నగరాల్లోని అన్ని స్థానిక ఎన్నికలు సార్వత్రిక వయోజన ఓటు హక్కుపై ఆధారపడి ఉంటాయి (రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం). ఎవరూ మరొకరి తరపున ఓటు వేయడం వీలుకాదని గుర్తుంచుకోండి.

→ మీరు ఓటు వేయడానికి ఎంతకాలం వేచి ఉండాలో ముందుగానే లెక్కించగలరా?

మీ ఓటు హక్కును వినియోగించుకోవడానికి, మీరు మీ నియోజకవర్గంలో ఓటరుగా నమోదు చేసుకోవాలి. అయితే, ఎవరైనా తీవ్రమైన నేరాలకు పాల్పడినట్లు రుజువైతే వారిని ఓటు వేయడానికి అనుమతించరు.

ఓటు హక్కు: రాజ్యాంగం లేదా ప్రభుత్వం మంజూరు చేసిన హక్కు సార్వత్రిక ఓటుహక్కుకి పర్యాయపదంగా-సఫ్రేజ్' అనే మరొక పదం కూడా ఉపయోగించబడుతుంది.

AP SCERT

https://aravathiteacher.com

Do you remember India had a general election in the summer of 2024? About 980 million voters were eligible to exercise their franchise for the 543 constituencies of the Lok Sabha. In Andhra Pradesh 413 million voters were eligible to exercise their franchise for the 25 constituencies of the Loksabha

Constituency : An area whose voters elect a representative to a legislative body.

DON'T MISS OUT

India has 3.1 million elected representatives (1.3 million of them women) in more than 250,000 local government bodies across India. In Andhra Pradesh 2,61,000 elected representatives(78,025 of them women) in more than 14,185 local government bodies. All these are democratically elected through universal adult franchise.

We need an elaborate and well-organised system to manage this massive exercise and ensure that the elections take place fairly and freely. In this chapter, we will briefly explore who can vote, a few of the types of elections we have, the electoral system, and how it is organised.

System: A group of interconnected or interdependent elements that work together to achieve a common purpose or function.

DON'T MISS OUT

→ Before Independence, only 13 per cent of Indians were allowed to vote, and franchise was not universal. We will delve more into this in another part of the textbook.

→ India was among the early nations to grant women the right to vote, ahead of many others around the world. For example, women were given the right to vote in Switzerland only in 1971. Women fought long and hard in many countries to win this fundamental democratic right. In India, on the other hand, a progressive constitutional vision and deep democratic values rooted in India's ancient traditions ensured women had voting rights from the very beginning.



Fig. 6.3 Women's suffrage parade, USA, 1913

AP SCERT

https://aravathiteacher.com

2024 వేసవిలో భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలు జరిగాయని మీకు గుర్తుందా? లోక్‌సభలోని 543 నియోజకవర్గాలకు దాదాపు 980 మిలియన్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హత కలిగి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ నియోజకవర్గాలకు 413 మిలియన్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హులు.

నియోజకవర్గం : పార్లమెంట్ / శాసనసభకు ఒక ప్రతినిధిని ఎన్నుకునే ఓటర్లు నివసించే నిర్దిష్ట ప్రాంతం.

తప్పక తెలుసుకోండి

భారతదేశం అంతటా 2,50,000 కంటే ఎక్కువ గల స్థానిక ప్రభుత్వాలలో 3.1 మిలియన్ల మంది ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు. (వారిలో 1.3 మిలియన్లు మహిళలు). ఆంధ్రప్రదేశ్‌లో 14,185 కంటే ఎక్కువ స్థానిక ప్రభుత్వ సంస్థలకు 2,61,000 మంది ప్రతినిధులు ఎన్నికయ్యారు (వారిలో 78,025 మంది మహిళలు). వీరందరూ సార్వత్రిక వయోజన ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయినవారే.

ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి, ఎన్నికలు నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా జరిగేలా చూసుకోవడానికి మనకు విస్తృతమైన నిర్వహణా వ్యవస్థ అవసరం. ఈ అధ్యాయంలో, ఎవరు ఓటు వేయవచ్చు, మనకున్న కొన్ని రకాల ఎన్నికలు, ఎన్నికల వ్యవస్థ మరియు దాని నిర్వహణ తీరును గురించి క్లుప్తంగా తెలుసుకుంటాము.

వ్యవస్థ : ఒక ఉమ్మడి ప్రయోజనాన్ని సాధించడానికి కలిసి పనిచేసే పరస్పరం అనుసంధానించబడిన లేదా పరస్పర ఆధారిత అంశాల సమూహం.

తప్పక తెలుసుకోండి

→ స్వాతంత్ర్యానికి ముందు, భారతీయులలో 13 శాతం మందికి మాత్రమే ఓటు హక్కు ఉండేది. ఓటు హక్కు సార్వత్రికమైనది కాదు. దీని గురించి మరింత విపులంగా పాఠ్యపుస్తకంలోని మరొక భాగంలో పరిశీలిస్తాము.

→ ప్రపంచవ్యాప్తంగా అనేక ఇతర దేశాల కంటే ముందు మహిళలకు ఓటు హక్కును కల్పించిన దేశాలలో భారతదేశం ఒకటి. ఉదాహరణకు, 1971లో స్విట్జర్లాండ్ మహిళలకు ఓటు హక్కు ఇవ్వబడింది. ఈ ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కును గెలుచుకోవడానికి మహిళలు అనేక దేశాలలో చాలా కాలం పాటు గట్టిగా పోరాడారు. మరోవైపు, భారతదేశంలో ప్రగతిశీల రాజ్యాంగ దృష్టికోణం, ప్రాచీన కాలం నుండి పాతుకుపోయిన ప్రజాస్వామ్య విలువలు మహిళలకు ఆరంభం నుండే ఓటు హక్కును కల్పించాయి.



చిత్రం 6.3 ఓటు హక్కు కొరకు మహిళా ఊరేగింపు. అమెరికా1913

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

In 1947, our literacy rate was about 14 per cent, only about 8 per cent among women. Some argued that the right to vote should be given only to literate people. Discuss in your group why the Constitution makers may have decided on universal franchise from the time of Independence itself.

There are several reasons why universal franchise is so important. A few are illustrated in the mindmap below. Can you add some more?




Fig. 6.4 Importance of universal franchise in a democracy. Add two reasons of your own in the empty boxes.

Bridging Barriers, Enabling Participation : Ensuring Universal Franchise

Democracy thrives when every eligible citizen can freely and fairly participate in the electoral process. Voting in elections is a powerful way for people to express their will. How does this take place in India?

India is a large, diverse, and complex country. To illustrate, the population of eligible voters in India is fifteen times the population of the United Kingdom, and in terms of area, India is six times larger than France. Geographic diversity is a challenge, too. Thus, elections in India need to be organised taking this complexity into account.

The Election Commission of India organises elections in India. (We will learn more about ECI later in the chapter.) The ECI has taken several innovative accessibility measures to remove barriers to exercising the franchise and ensure no voter is left behind.


APSCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

1947లో మన అక్షరాస్యత రేటు దాదాపు 14 శాతం ఉండేది. మహిళల్లో ఇది కేవలం 8 శాతం మాత్రమే. ఓటు హక్కు అక్షరాస్యులకు మాత్రమే ఇవ్వాలని కొంతమంది వాదించారు. రాజ్యాంగ నిర్మాతలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండే అందరికీ ఓటు హక్కు ఉండాలని ఎందుకు నిర్ణయించారో మీ బృందంలో చర్చించండి.

సార్వత్రిక వయోజన ఓటుహక్కు ఎందుకు అంత ముఖ్యమైనదో తెలియజేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఈ క్రింద ఉన్న మైండ్ మ్యాప్‌లో కొన్ని కారణాలు ఉదహరించబడ్డాయి. మీరు మరి కొన్నింటిని జోడించగలరా?



చిత్రం 6.4 ప్రజాస్వామ్యంలో సార్వత్రిక ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత.
ఖాళీ పెట్టెల్లో మీ స్వంత కారణాలను రెండింటిని జోడించండి.

APSCERT

అడ్డంకులను తొలగించడం, భాగస్వామ్యం కల్పించడం: సార్వత్రిక ఓటు హక్కుకు భరోసా కల్పించడం

ఎన్నికల ప్రక్రియలో అర్హతగల ప్రతి పౌరుడు స్వేచ్ఛగా, న్యాయంగా పాల్గొనగలిగినప్పుడు ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. ఎన్నికలలో ఓటు వేయడం అనేది ప్రజలు తమ అంగీకారాన్ని వ్యక్తీకరించడానికి ఒక శక్తివంతమైన మార్గం. భారతదేశంలో ఇది ఎలా జరుగుతుంది?

భారతదేశం భిన్నత్వంగల సంక్లిష్టమైన ఒక పెద్ద దేశం. ఉదాహరణకు, భారతదేశంలోని అర్హత కలిగిన ఓటర్ల సంఖ్య ఇంగ్లాండు దేశ జనాభా కంటే పదిహేను రెట్లు ఎక్కువ. విస్తీర్ణం పరంగా భారతదేశం ఫ్రాన్స్ కంటే ఆరు రెట్లు పెద్దది. భౌగోళిక వైవిధ్యం కూడా ఒక సవాలు లాంటిది. అందువల్ల ఈ సంక్లిష్టతను పరిగణనలోకి తీసుకొని భారతదేశంలో ఎన్నికలు నిర్వహించాలి.

భారత ఎన్నికల సంఘం భారతదేశంలో ఎన్నికలను నిర్వహిస్తుంది (ఈ అధ్యాయం చివరలో భారత ఎన్నికల సంఘం గురించి మరింత తెలుసుకుందాం). భారత ఎన్నికల సంఘం ప్రతి ఓటరు ఓటు వేయడానికి వీలుగా వుండే విధంగా ఉన్న అవరోధాలను తొలగించడానికి, అనేక సానుకూల చర్యలను తీసుకుంది.

https://aravalliteacher.com

Electoral officials travel to remote locations to ensure every citizen can exercise their democratic right. In 2024, for the first time, the elderly and people with disabilities could cast their votes from home, and the postal voting option was available for a specific category of voters. Assistive technologies like braille enabled voter cards and app based requests for assistance, including wheel chairs and ramps, were also made possible.

LET'S EXPLORE

→ Discuss in groups. What role do such measures play in a democracy? Do you know of anyone who benefited from these improved accessibility measures? How might they increase voter participation in your neighbourhood? How can technology assist?

→ If you have access to the internet, visit the ECI website (https://www.eci.gov.in/persons-withdisabilities). Read and identify the various interve - ntions that the ECI has taken to facilitate voting by people with disabilities.




fig. 6.5



Fig. 6.6. India's electoral system endeavours to enable every citizen to exercise their franchise. This includes measures such as organising a polling station for a single woman voter, postal voting and providing wheelchair assistance.

© NCERT not to be republished

https://aravathiteacher.com

ఎన్నికల అధికారులు మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్ళి ప్రతి పౌరుడు తమకు గల ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేలా నిర్ధారణ చేసుకుంటారు. మొదటిసారిగా 2024లో వృద్ధులు మరియు వికలాంగులు ఇంటి నుండే తమ ఓటును వేసుకోగలిగారు. ఒక ప్రత్యేక వర్గం ఓటర్లకు పోస్టల్ ఓటింగ్ పద్ధతి కూడా అందుబాటులోకి వచ్చింది. బ్రెయిలీ ఆధారిత ఓటరు కార్డులు, చక్రాల కుర్చీలు, మరియు ర్యాంప్‌లతో సహా సాంకేతికతతో కూడిన యాప్ ఆధారిత సహాయక సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి.

అన్వేషిద్దాం

→ బృందాలుగా చర్చించండి ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు ఎలాంటి పాత్ర పోషిస్తాయి? ఈ మెరుగైన అనుకూల చర్యల నుండి ప్రయోజనం పొందినవారు ఎవరైనా మీకు తెలుసా?
అవి మీ ప్రాంతంలో ఓటరు భాగస్వామ్యాన్ని పెంచడానికి ఎలా సహాయపడతాయి? సాంకేతికత ఎలా సహాయ పడుతుంది?

→ మీకు ఇంటర్నెట్ సదుపాయం ఉంటే, ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ **(https://www.eci.gov.in/persons-withdisabilities)** ని సందర్శించండి. వికలాంగులు ఓటు వేయడానికి భారత ఎన్నికల సంఘం తీసుకున్న వివిధ సదుపాయాలను చదవండి మరియు గుర్తించండి. బృందాలుగా చర్చించండి.




fig. 6.5











చిత్రం 6.6 భారతదేశ ఎన్నికల వ్యవస్థ ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేస్తుంది. ఇందులో ఒకే మహిళా ఓటరు ఉన్నప్పటికి పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, పోస్టల్ ఓటింగ్ మరియు వీల్‌చైర్ సహాయం అందించడం వంటి చర్యలు ఉన్నాయి.

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

About 34 per cent of eligible voters did not exercise their right to vote in the 2024 elections. Why do you think this is so? What are some challenges people face in exercising their rights? Design and conduct a short survey among adults in your family and neighbourhood to answer these questions. Analyse the data and write a report with suggestions on how it may be possible to ensure everyone votes.

DON'T MISS OUT

he Uttaramerur inscriptions from the 10th century describe a transparent process for the selection of representatives. Eligible candidates' names were written on fragments of palm leaves and placed in a pot, which was then sealed. On the selection day, it was opened publicly and a young boy drew the palm leaves randomly one by one; a respected individual, after showing his empty hands to the public, would read out each name of the selected candidates.

Election for class representative — Grade 8, ZPHS, Chandrapalem

It was time for the annual election of the Class Representative (Class Rep). The Class Rep would represent the class in meetings with teachers, organise events, and act as a bridge between the students and school authorities. Three students Ahmed, Gowri and Ravi decided to contest for the position. The class teacher, Ms. Usha, was appointed as the Election Officer to ensure the election process was fair, transparent, and followed all the necessary rules.




Fig. 6.7. Class representative electron campaign

Here's a brief introduction of each of the candidates:

Ahmed promised to improve the cleanliness of the classrooms and the playground. Gowri was interested in helping all her classmates learn better. She proposed creating a system of peer coaching and mutual support. Ravi wanted to make more space in their class timetable for the arts curriculum music, theatre, and visual art in line with the new curriculum.

APSCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం


2024 ఎన్నికల్లో అర్హత కలిగిన ఓటర్లలో దాదాపు 34 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఇలా ఎందుకు జరిగిందని మీరు అనుకుంటున్నారు? ప్రజలు తమ హక్కులను వినియోగించుకోవడంలో ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్లు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానమివ్వడానికి మీ కుటుంబం, పరిసరాల్లోని పెద్దలను కలిసి ఒక చిన్న సర్వేను నిర్వహించండి. డేటాను విశ్లేషించి, ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చేసేందుకు తగిన సూచనలివ్వండి. డేటా ను విశ్లేషించి ప్రతి ఒక్కరూ ఓటు వేయడం ఎలా సాధ్యమవుతుందనే దానిపై సూచనలతో ఒక నివేదిక రాయండి.

తప్పక తెలుసుకోండి

10వ శతాబ్దానికి చెందిన ఉత్తరమేరూర్ శాసనం ప్రజాప్రతినిధుల ఎంపిక పారదర్శకంగా జరిగినట్లు వివరిస్తాయి. అర్హత కలిగిన అభ్యర్థుల పేర్లను తాటి ఆకుల ముక్కలపై వ్రాసి ఒక కుండలో ఉంచి, ఆపై దానిని సీలు వేసేవారు. ఎంపిక రోజున ఆ కుండను బహిరంగంగా తెరుస్తారు. ఒక చిన్న పిల్లవాడు తాటి ఆకులను ఒక్కొక్కటిగా బయటకు తీస్తాడు. గౌరవనీయుడైన ఆ వ్యక్తి తన ఖాళీ చేతులను ప్రజలకు చూపించిన తర్వాత ఎంపికైన అభ్యర్థుల ప్రతి పేరును చదివేవారు.

తరగతి ప్రతినిధి ఎన్నిక -8 వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంద్రంపాలెం

తరగతి ప్రతినిధిని ఎన్నుకోడానికి వార్షిక ఎన్నికల సమయం ఆసన్నమైంది. తరగతి ప్రతినిధి ఉపాధ్యాయులతో జరిగే సమావేశాలలో తరగతికి ప్రాతినిధ్యం వహిస్తారు, కార్యక్రమాలు నిర్వహిస్తారు, విద్యార్థులు మరియు పాఠశాల అధికారుల మధ్య వారధిగా వ్యవహరిస్తారు. అహ్మద్, గౌరి మరియు రవి అనే ముగ్గురు విద్యార్థులు ఈ పదవికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగేందుకు, అవసరమైన అన్ని నియమాలను పాటించేలా చూసేందుకు తరగతి ఉపాధ్యాయురాలు శ్రీమతి ఉషను ఎన్నికల అధికారిగా నియమించారు.



చిత్రం 6.7 తరగతి ప్రతినిధి ఎన్నిక ప్రచార దృశ్యం

ప్రతి ఒక అభ్యర్థిని గురించిన సంక్షిప్త పరిచయం:

తరగతి గదులు మరియు ఆట స్థలం యొక్క శుభ్రతను మెరుగుపరుస్తానని అహ్మద్ హామీ ఇచ్చాడు. గౌరికి తన సహవిద్యార్థులందరూ బాగా చదువు నేర్చుకోవడానికి సహాయం చేయడంలో ఆసక్తి చూపింది. ఆమె విద్యార్థులలో సహశిక్షణ, పరస్పర సహకారం ఉండే వ్యవస్థను రూపొందించాలని ప్రతిపాదించింది. రవి వారి తరగతి ప్రణాళికలో కొత్త పాఠ్యాంశాలకు అనుగుణంగా కళలు అనగా సంగీతం, రంగస్థలం మరియు దృశ్య కళల కోసం ఎక్కువ సమయం కేటాయించాలన్నాడు.

AP SCERT

https://aravathiteacher.com



Fig. 6.8 A veiue of the agenda of elas representative campaign.

Campaigning :

Ahmed put up posters, Gowri used the notice board and spoke to classmates, while Ravi held a lunchtime music performance to promote his idea. As the Election Officer, Smt. Usha had to organise the elections and ensure it was conducted fairly. She explained the rules to the class, ensuring everyone understood how the secret ballot voting process would work; no one would know who voted for whom, ensuring the process was private and fair. She set up the voting booths in the corner of the classroom.

Voting day :

On election day, each student was given a ballot paper with the names of the three candidates. The students were asked to mark an 'X' next to the name of the candidate they wished to vote for. Smt. Usha also ensured that there was a ballot paper in braille for Neha. After all the students voted, Smt. Usha collected the ballots in a box and sealed it until the counting session.

The results :

After all the 33 votes were cast, Smt. Usha called Ms Sheeba from the next class to witness the counting process. One of the ballot papers was not marked, so it was declared invalid. The results were announced: Ahmed received 8 votes, Gowri 12 and Ravi 10. Gowri, with the most votes, was declared the new Class Representative. She thanked her classmates and promised to fulfil her commitments. Ahmed and Ravi congratulated her and told her they would support her.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 6.8 తరగతి ప్రతినిధిగా పోటీ చేస్తున్న వారి ఎజెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం.

ప్రచారం :

అహ్మద్ పోస్టర్లు అంటించాడు, గౌరి నోటీసు బోర్డును ఉపయోగించింది మరియు తోటివిద్యార్థులతో మాట్లాడింది, రవి తన ఆలోచనను ప్రచారం చేయడానికి భోజన సమయంలో సంగీత ప్రదర్శన ఇచ్చాడు. ఎన్నికల అధికారిగా శ్రీమతి ఉష ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చూసుకోవాలి. **రహస్య బ్యాలెట్ ఓటింగ్** ప్రక్రియ ఎలా పనిచేస్తుందో అందరికీ అర్థమయ్యేలా ఆమె తరగతిలోని విద్యార్థులకు నియమాలను వివరించింది. ఎవరు ఎవరికి ఓటు వేశారో ఎవరికీ తెలియదు, ఈ ప్రక్రియ రహస్యంగా మరియు న్యాయంగా ఉండేలా చూసుకుంది. ఆమె తరగతి గది మూలలో ఓటింగ్ బూత్‌లను ఏర్పాటు చేసింది.

ఓటింగ్ రోజు :

ఎన్నికల రోజున ప్రతి విద్యార్థికి ముగ్గురు అభ్యర్థుల పేర్లతో కూడిన బ్యాలెట్ పేపర్ ఇవ్వబడింది. విద్యార్థులు తాము ఓటు వేయాలనుకుంటున్న అభ్యర్థి పేరు పక్కన **'X'** గుర్తు పెట్టమన్నారు. శ్రీమతి ఉష కూడా నేహా కోసం బ్రెయిలీలో బ్యాలెట్ పేపర్ ఉందని నిర్ధారించుకున్నారు. విద్యార్థులందరూ ఓటు వేసిన తర్వాత శ్రీమతి ఉష బ్యాలెట్లను ఒక పెట్టెలో సేకరించి లెక్కింపు చేసేవరకు సీలు వేశారు.

ఫలితాలు :

33 ఓట్లు పోలైన తర్వాత శ్రీమతి ఉష ప్రక్క తరగతి నుండి షీబాను కౌంటింగ్ ప్రక్రియను వీక్షించడానికి పిలిచారు. బ్యాలెట్ పేపర్లలో ఒక దానిపై ఎలాంటి మార్కు లేనందున అది చెల్లని ఓటుగా ప్రకటించబడింది. ఫలితాలు ప్రకటించబడ్డాయి: అహ్మద్‌కు 8 ఓట్లు, గౌరి 12 మరియు రవికి 10 ఓట్లు వచ్చాయి. అత్యధిక ఓట్లతో గౌరిని కొత్త తరగతి ప్రతినిధిగా ప్రకటించారు. ఆమె తన సహవిద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పింది. అహ్మద్ మరియు రవి ఆమెకు అభినందనలు తెలుపుతూ ఆమెకు తమ సహకారం ఉంటుందని తెలిపారు.

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

- → What are the most important aspects of the election process in this caselet?
- → Why was it important to have a secret ballot?
- → What considerations might the students have had while exercising their choice?
- → Do you think the students have any responsibility after Gowri was elected as the class rep? If yes, what are they?
- → What was the role that Smt. Usha played? Why was it important?
- → Why was it important for Smt. Usha to organise a braille ballot paper for Neha?
- → What would happen if many students in the class chose not to mark a preference?

DON'T MISS OUT

Imagine if a student did not want to vote for any of the candidates Ahmed, Gowri, or Ravi. What option would they have? Some countries, including India, offer an additional option, **NOTA** (**N**one **O**f **T**he **A**bove)**.** This option allows voters to reject all candidates if they are not satisfied with any of them. It doesn't change the result but sends a message voters want better choices. NOTA is a quiet but powerful tool in a democracy.

The Role of the Election Commission of India (ECI)

We have seen the size and diversity that needs to be kept in mind in the organisation of the election process in India. In this section, we will look at the different types of elections that the ECI organises and oversees.

LET'S EXPLORE

India is a parliamentary democracy where, at the national level, citizens choose representatives for the Lok Sabha (the lower house of the Parliament). They focus on issues affecting the entire country. In addition, voters elect representatives from their constituencies to the legislative assemblies in the state and union territories where they are registered. These members focus primarily on regional issues.

These are just two of the elections that the ECI manages; we will see more in the later sections. However, before we get a glimpse of the election process, let us get introduced to the Election Commission of India, the institution that oversees it.

LET'S EXPLORE

In Grade 6, you read about direct elections to gram panchayats and urban local bodies. The State Election Commissions manage these.

AP SCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

→ పై కథనంలో ఎన్నికల ప్రక్రియలో అత్యంత ముఖ్యమైన అంశాలు ఏమిటి?

→ రహస్య బ్యాలెట్ కలిగి ఉండటం ఎందుకు ముఖ్యం?

→ విద్యార్థులు తమ ఎంపికను వినియోగించుకునేటప్పుడు ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు?

→ గౌరి తరగతి ప్రతినిధిగా ఎన్నికైన తర్వాత విద్యార్థులకు ఏదైనా బాధ్యత ఉందని మీరు అనుకుంటున్నారా? అవును అయితే అవి ఏమిటి?

→ శ్రీమతి ఉష పోషించిన పాత్ర ఏమిటి? అది ఎందుకు ముఖ్యమైనది?

→ శ్రీమతి ఉష నేహా కోసం బ్రెయిలీ బ్యాలెట్ పేపర్‌ను నిర్వహించడం ఎందుకు ముఖ్యమైనది?

→ తరగతిలోని చాలా మంది విద్యార్థులు ఎవరికీ ప్రాధాన్యతనివ్వకూడదు అనుకుంటే ఏమి జరుగుతుంది?

తప్పక తెలుసుకోండి

ఒక విద్యార్థి అహ్మద్, గౌరి లేదా రవి అనే ముగ్గురు అభ్యర్థులలో ఎవరికీ ఓటు వేయకూడదు అని అనుకున్నట్లు ఊహించుకోండి. అతనికి ఏ ఎంపిక ఉంటుంది? భారతదేశంతో సహా కొన్ని దేశాలు అదనంగా NOTA (None Of The Above) ఎంపికను అందిస్తున్నాయి. ఓటర్లు అభ్యర్థులందరితో సంతృప్తి చెందకపోతే వారిని తిరస్కరించడానికి ఈ ఎంపిక అనుమతిస్తుంది. ఇది ఫలితాన్ని మార్చదు. కానీ ఓటర్లు మెరుగైన ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారు అనే సందేశాన్ని పంపుతుంది. NOTA అనేది ప్రజాస్వామ్యంలో నిశ్శబ్దమైన, శక్తివంతమైన సాధనం.

భారత ఎన్నికల సంఘం యొక్క పాత్ర

భారతదేశంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించేటప్పుడు దృష్టిలో ఉంచుకోవలసిన పరిమాణం మరియు వైవిధ్యం గురించి మనం ఇప్పటికే చూశాం. ఈ విభాగంలో భారత ఎన్నికల సంఘం నిర్వహించే మరియు పర్యవేక్షించే వివిధ రకాల ఎన్నికలను పరిశీలిద్దాం.

అన్వేషిద్దాం

భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంను కలిగి ఉంది. ఇక్కడ పౌరులు జాతీయ స్థాయిలో లోక్‌సభ (పార్లమెంటు దిగువ సభ) కోసం ప్రతినిధులను ఎన్నుకుంటారు. వారు మొత్తం దేశాన్ని ప్రభావితం చేసే సమస్యలపై దృష్టి పెడతారు. అంతేగాక ఓటర్లు వారు నమోదు చేసుకున్న తమ నియోజకవర్గాల నుండి రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని శాసనసభలకు ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఈ సభ్యులు ప్రధానంగా ప్రాంతీయ సమస్యలపై దృష్టి పెడతారు.

ఇవి భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికలలో కేవలం రెండు మాత్రమే. మనం తరువాతి విభాగాలలో మరిన్ని చూస్తాము. అయితే ఎన్నికల ప్రక్రియ గురించి ఒక అవగాహన పొందే ముందు, దానిని పర్యవేక్షించే సంస్థ అయిన భారత ఎన్నికల సంఘం గురించి పరిచయం చేసుకుందాం.

అన్వేషిద్దాం

6వ తరగతిలో మీరు గ్రామ పంచాయతీలకు మరియు పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికల గురించి చదివారు. రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఈ ఎన్నికలను నిర్వహిస్తాయి.

AP SCERT

https://aravathiteacher.com

Election Commission of India — A brief introduction

The Election Commission of India (ECI) is an independent constitutional body responsible for conducting free and fair elections. It was established in 1950 and conducts elections to the Lok Sabha, Rajya Sabha, State Legislative Assemblies in India, and the offices of the President and Vice President. The first general elections in independent India were held in 1951- 1952.



Fig. 6.9. Tasks performed by the Election Commission of India




Fig. 6.10. Office of the the Election Commission of India in Delhi





Fig. 6.11. Structure of the Election Commission of India


https://aravathiteacher.com

భారత ఎన్నికల సంఘం – ఒక సంక్షిప్త పరిచయం


భారత ఎన్నికల సంఘం అనేది మన దేశంలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి బాధ్యత వహించే స్వతంత్ర రాజ్యాంగ సంస్థ. ఇది 1950లో స్థాపించబడింది. ఇది దేశంలోని లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర శాసనసభలు, రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుంది. స్వతంత్ర భారతదేశంలో మొదటి సార్వత్రిక ఎన్నికలు 1951-1952 లో జరిగాయి.



చిత్రం 6.9 భారత ఎన్నికల సంఘం యొక్క కార్యకలాపాలు



చిత్రం 6.10 భారత ఎన్నికల సంఘ ప్రధాన కార్యాలయము-ఢిల్లీ



చిత్రం 6.11 భాతర దేశంలో ఎన్నికల కమీషన్ వ్యవస్థ నిర్మాణం

APSPHK

https://aravalliteacher.com

Managing the electoral process

Managing elections in India is a mammoth task. The ECI has been upgrading its capacities to keep pace with the needs of modern India in conducting free and fair elections. The electoral system is massive and needs to work efficiently. We take the example of the Lok Sabha elections to illustrate this. Note that the elections to the state assemblies follow a similar process. All elections take place at different times but with some periodicity; so every year, several polls are conducted in various parts of the country based on when they are due.




Fig. 6.12. A few numbers showing the scale of the 2024 Lok Sabha elections.


As you can see, the numbers are very large. Many people are deployed to assist the whole process, including teachers.

LET'S EXPLORE

Identify teachers in your school or vicinity who may have performed election duty. Invite them to your class to share their experiences.

DON'T MISS OUT

84 of the Lok Sabha constituencies are reserved for persons from the scheduled castes, while 47 are reserved for scheduled tribes. In Andhra Pradesh out of 25 Lok Sbha contituencies 5 of the Lok Sabha constituencies are reserved for persons from the scheduled castes, while 3 are reserved for scheduled tribes.




AP SCERT

https://aravathiteacher.com

ఎన్నికల ప్రక్రియ నిర్వహణ

భారతదేశంలో ఎన్నికల నిర్వహణ చాలా పెద్ద ప్రక్రియ. ఆధునిక భారతదేశ అవసరాలకు అనుగుణంగా స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి భారత ఎన్నికల సంఘం తన సామర్థ్యాలను మెరుగుపరుచుకుంటుంది. ఎన్నికల వ్యవస్థ చాలా పెద్దది మాత్రమేకాక సమర్థవంతంగా పనిచేయవలసి ఉంటుంది. మనం దీనిని వివరించడానికి లోక్‌సభ ఎన్నికలను ఉదాహరణగా తీసుకుందాము. రాష్ట్ర అసెంబ్లీలకు జరిగే ఎన్నికలు కూడా ఇదే విధమైన ప్రక్రియను అనుసరిస్తాయని గమనించండి. అన్ని ఎన్నికలు వేర్వేరు సమయాల్లో జరుగుతాయి కానీ ఒక నిర్దిష్ట వ్యవధిలో జరుగుతాయి. కాబట్టి ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ ప్రాంతాలలో అనేక ఎన్నికలు వాటి గడువు ఆధారంగా నిర్వహించబడతాయి.



చిత్రం 6.12. 2024 లోక్‌సభ ఎన్నికల స్థాయిని చూపించే కొన్ని వివరాలు.


మీరు చూస్తున్న ఈ సంఖ్యలు చాలా పెద్దవిగా ఉన్నాయి కదా. మొత్తం ఎన్నికల ప్రక్రియకు సహకరించడానికి ఉపాధ్యాయులతో సహా చాలా మందిని నియమించారు.

అన్వేషిద్దాం

మీ పాఠశాలలో లేదా పరిసరాల్లో ఎన్నికల విధులను నిర్వర్తించిన ఉపాధ్యాయులను గుర్తించండి. వారి అనుభవాలను పంచుకోవడానికి వారిని మీ తరగతికి ఆహ్వానించండి.

తప్పక తెలుసుకోండి

మన దేశంలోని మొత్తం లోక్‌సభ నియోజకవర్గాలలో షెడ్యూల్డ్ కులాల వారికి 84, షెడ్యూల్డ్ తెగలకు 47 రిజర్వ్ చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 25 లోక్‌సభ నియోజకవర్గాలలో 5 షెడ్యూల్డ్ కులాలవారికి, 3 షెడ్యూల్డ్ తెగలవారికి రిజర్వ్ చేయబడ్డాయి



https://aravathiteacher.com

Process of voting for the Lok Sabha and State assemblies



1st polling officer: Checks name on voter list and ID proof.





2nd polling officer: Inks finger, gives chit and takes your signature.

3rd polling officer: Takes chit and checks your finger. NOTA (None Of The Above) option is also available.





4th Press button to vote on the electronic voting machine (EVM); you hear a beep sound. **Also check the** printed slip in VVPAT.

Fig. 6.13.



Fig. 6.14. Managing the elections — extensive use of technology



Fig. 6.15. Shyam Saran Negi, a school teacher in Himachal Pradesh, was the first voter in India's general elections of 1951. Here, in 2017, he cast his vote at the age of 100.

© NCERT not to be republished

https://aravathiteacher.com

లోక్‌సభ మరియు రాష్ట్ర అసెంబ్లీలో ఓటింగ్ పక్రియ




పోలింగ్ అధికారి (1) పోలింగ్ గుర్తింపు కార్డును తనిఖీ చేస్తారు





పోలింగ్ అధికారి (2) సంతకం తీసుకుని చీటి ఇచ్చి వేలికి ఇంకును పెడతారు

పోలింగ్ అధికారి (3) చీటిని తీసుకుని వేలిని పరిశీలిస్తారు.





(4) ఓటు మీట నొక్కిన పిదప ఈవిఎం యంత్రము నుండి బీప్ శబ్దాన్ని వినవచ్చు. వివి ప్యాట్ యంత్రంలో ప్రింట్ అయిన స్లిప్‌ను చూడవచ్చు. "నోటా" ఎంపిక కూడా కలదు.

చిత్రం 6.13



చిత్రం 6.14 సాంకేతికత సహాయంతో ఎన్నికలను నిర్వహించడం



చిత్రం 6.15 హిమచల్ ప్రదేశ్‌లో ఒక పాఠశాల ఉపాధ్యాయుడైన శ్యామ్‌శరణ్ నేగి 1951లో భారత ఎన్నికల మొదటి ఓటరు. 2017లో అతని 100వ సంవత్సరంలో ఓటు వేశారు.

APSCERT

https://saranavathiteacher.com

LET'S EXPLORE

→ India's electronic voting machines (EVMs) and Voter Verifiable Paper Audit Trail (VVPAT) systems have been used in countries like Namibia and Bhutan with support from the ECI. Other countries have also studied this technology and have received training from India to adopt it in their countries.



Fig. 6.16. Electronic voting machines

→ VVPAT is a system that produces a physical paper record, allowing voters to verify that their electronic votes were cast correctly. This paper trail provides a backup for verification and recounting purposes in case of disputes or failures of the electronic system.

Model Code of Conduct (MCC)

The code is followed to ensure free and fair elections, listing the dos and don'ts for leaders, political parties, and candidates that must be adhered to.

A few elements of the code:

i. There are rules that the party in government must follow; this ensures that the resources available to the government are not used for the purpose of the elections. For example, no new schemes and projects are to be announced that may influence voters during the election period

ii. All candidates are expected to exercise discretion and restraint to ensure that the elections take place peacefully.

iii. Influencing voters through gifts in return for votes is punishable.

LET'S EXPLORE

→ Here are a few types of complaints that the ECI handles.




Fig. 6.17. A candidate distributed sarees and household appliances to women voters.





Fig. 6.18. Abusive language used by the candidate of one party against the candidate from an opposing party.

© NCERT not to be republished

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

→ భారతదేశ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు **(EVM)** మరియు ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్ **(VVPAT)** వ్యవస్థలను భారత ఎన్నికల సంఘం మద్దతుతో నమీబియా మరియు భూటాన్ వంటి దేశాలు ఉపయోగిస్తున్నాయి. ఇతర దేశాలు కూడా ఈ సాంకేతికతను అధ్యయనం చేశాయి. తమ దేశాలలో కూడా వీటిని ప్రవేశపెట్టడానికి భారతదేశంలో శిక్షణ తీసుకున్నాయి.



చిత్రం 616. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు

→ **VVPAT** అనేది కాగితపు రికార్డును ఉత్పత్తి చేసే వ్యవస్థ. ఇది ఓటర్లు తమ ఎలక్ట్రానిక్ ఓట్లు సరిగ్గా వేశారో లేదో ధృవీకరించుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థలో వివాదాలు లేదా వైఫల్యాలు తలెత్తినప్పుడు మొత్తం ఓట్లను ధృవీకరించడానికి, తిరిగి లెక్కించడానికి ఈ పేపర్ ట్రైల్ ఒక సహాయకారిగా ఉపయోగపడుతుంది.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసుకోవడానికి ఈ నియమావళిని అమలుచేస్తారు. నాయకులు, రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు చేయవల్సినవి మరియు చేయకూడనివి ఇందులో ఒక జాబితాగా ప్రకటిస్తారు.

కోడ్‌లోని మరికొన్ని అంశాలు :


i. ప్రభుత్వంలో ఉన్న పార్టీ తప్పనిసరిగా పాటించాల్సిన కొన్ని నియమాలు ఉన్నాయి. ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న వనరులను ఎన్నికల ప్రయోజనం కోసం ఉపయోగించకుండా ఇది నివారిస్తుంది. ఉదాహరణకు ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసే, కొత్త పథకాలు మరియు ప్రాజెక్టులను ప్రకటించకూడదు.


ii. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడడానికి అభ్యర్థులు అందరూ విచక్షణ మరియు సంయమనం పాటించాలి.

iii. ఓటు వేసేందుకు బహుమతులు ఇచ్చి ఓటర్లను ప్రభావితం చేయడం శిక్షార్హమైనది.

అన్వేషిద్దాం

→ భారత ఎన్నికల సంఘానికి అందే కొన్ని రకాల ఫిర్యాదులు ఇక్కడ ఉన్నాయి.


చిత్రం 6.17. ఒక అభ్యర్థి మహిళా ఓటర్లకు చీరలు మరియు గృహోపకరణాలను పంపిణీ చేశారు..



చిత్రం 6.18. ఒక పార్టీ అభ్యర్థి ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిపై దుర్భాషలాడారు.

AP SCERT

https://aravathiteacher.com



Fig. 6.19. Officials of the government campaigning for the ruling party.




Fig. 6.20. Bundles of ₹500/- notes found in the car of a candidate during inspections.

→ **Why do you think these might be violations of the code of conduct?**

DON'T MISS OUT

The Model Code of Conduct was adopted in Kerala in 1960, voluntarily approved by representatives of the major political parties of the time. The ECI circulated it to political parties during the 1962 general elections, and from 1991, the ECI became proactive in ensuring the observance of the MCC.

DON'T MISS OUT

T.N. Seshan became the Chief Election Commissioner in 1990. He brought in reforms to ensure free and fair elections, among them: campaigning to follow precise rules, voter IDs to eliminate proxy voting, and strict vigilance on spending by candidates. T.N. Seshan worked hard to protect the rights of voters and is often remembered as the officer who made Indian elections fairer, transparent and fearless!



Fig. 6.21. T.N. Seshan

LET'S EXPLORE

When is the next election in the region where you are located? Is it to the state, urban local body or panchayat?

Understanding Elections in India A Very Brief Overview

Election to the Lok Sabha and State Legislative Assemblies


Elections in India are often referred to as the 'Festival of Democracy' a time when citizens exercise their right to choose representatives freely, fairly, and responsibly.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 6.19. ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ తరపున ప్రచారం చేస్తున్నారు..



చిత్రం 6.20. తనిఖీల సమయంలో అభ్యర్థి కారులో ₹500/- నోట్ల కట్టలు దొరికాయి.

→ ఇవి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు అని మీరు ఎందుకు అనుకుంటున్నారు?

తప్పక తెలుసుకోండి

కేరళలో 1960లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుచేశారు. దీనిని ఆ కాలంలోని ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వచ్ఛందంగా ఆమోదించారు. 1962 సార్వత్రిక ఎన్నికల సమయంలో భారత ఎన్నికల సంఘం దీనిని రాజకీయ పార్టీలకు పంపిణీ చేసింది. భారత ఎన్నికల సంఘం 1991 నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తూఉంది.

తప్పక తెలుసుకోండి

1990లో టి.ఎన్. శేషన్ ప్రధాన ఎన్నికల కమిషనర్ అయ్యారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరగడానికి ఆయన సంస్కరణలను తీసుకువచ్చారు. వాటిలో కొన్ని ముఖ్యమైనవి– నియమాలను ఖచ్చితంగా పాటించాలని ప్రచారం చేయడం, తప్పుడు ఓట్లను నివారించడానికి ఓటరు గుర్తింపుకార్డులు, మరియు అభ్యర్థుల ఖర్చుపై కఠినమైన నిఘా. ఓటర్ల హక్కులను కాపాడటానికి టి.ఎన్. శేషన్ చాలా కృషి చేశారు. భారత ఎన్నికలను మరింత స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిర్భయంగా నిర్వహించిన అధికారిగా ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు.



చిత్రం 6.21. టి.ఎన్. శేషన్

అన్వేషిద్దాం

మీరు ఉన్న ప్రాంతంలో తదుపరి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి? అది రాష్ట్రానికా, పట్టణ, స్థానిక సంస్థకా లేదా పంచాయతీకా?

భారతదేశంలో ఎన్నికలను అర్థం చేసుకోవడం– ఒక సంక్షిప్త అవలోకనం

లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు

ఎన్నికలు భారతదేశంలో పౌరులు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా మరియు బాధ్యతాయుతంగా తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కును వినియోగించుకునే సమయం కాబట్టి ఎన్నికలను తరచుగా **'ప్రజాస్వామ్య పండుగ'** అని పిలుస్తారు.

https://aravathiteacher.com

We know that India follows a parliamentary system of government where citizens participate in various levels of elections Lok Sabha (national level), state legislative assemblies (state level) and local bodies (city and village level). The country is divided into 543 constituencies for the Lok Sabha elections. The elected candidates to the Lok Sabha are known as **Members of Parliament** (MPs), whereas candidates elected to state assemblies are known as **Members of Legislative Assembly** (MLAs). India uses the 'First-Past-the-Post' electoral system, wherein the candidate receiving the most votes in a constituency wins. This means that a candidate can win without securing even 50 per cent of the total votes (like Gowri won despite getting only 12 out of the 33 votes).



DON'T MISS OUT



The legislative assembly is called by several names in regional languages, for example, Vidhan Sabha and Niyama Sabha. What is it called in our state?

After the voting process is completed, the process of government formation begins. The political party or coalition winning a majority of the seats in the Lok Sabha forms the national government. The leader of this majority typically becomes the prime minister. Similarly, at the state level, the leader of the majority party becomes the chief minister.




Fig. 6.22

© NCERT


https://anavathiteacher.com

భారతదేశం పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థను అనుసరిస్తుందని మనకు తెలుసు. ఇక్కడ పౌరులు వివిధ స్థాయిల ఎన్నికలలో పాల్గొంటారు – లోక్‌సభ (జాతీయ స్థాయి), రాష్ట్ర శాసనసభలు (రాష్ట్ర స్థాయి) మరియు స్థానిక సంస్థలు (పట్టణం, నగరం మరియు గ్రామ స్థాయి). లోక్‌సభ ఎన్నికల కోసం దేశం 543 నియోజకవర్గాలుగా విభజించబడింది. లోక్‌సభకు ఎన్నికైన అభ్యర్థులను **పార్లమెంటు సభ్యులు** (MPలు) అనీ, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికైన అభ్యర్థులను **శాసనసభ సభ్యులు** (MLAలు) అనీ పిలుస్తారు. భారతదేశం 'ఫస్ట్-పాస్ట్-ది-పోస్ట్' ఎన్నికల విధానాన్ని ఉపయోగిస్తుంది. అనగా ఒక నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు లభించిన అభ్యర్థిని విజయం సాధించినట్లుగా ప్రకటిస్తారు. దీని అర్థం ఒక అభ్యర్థి ఎన్నికలలో గెలవాలి అంటే 50శాతం ఓట్లు రావాలనే నిబంధన లేదు. (33 ఓట్లలో 12 ఓట్లు పొందిన గౌరి గెలిచినట్లుగా)

తప్పక తెలుసుకోండి

శాసనసభను ప్రాంతీయ భాషలలో అనేక పేర్లతో పిలుస్తారు. ఉదాహరణకు విధాన సభ మరియు నియమ సభ.
మన రాష్ట్రంలో దీనిని ఏమని పిలుస్తారు?

ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుంది. లోక్‌సభలో మెజారిటీ సీట్లు గెలుచుకున్న రాజకీయ పార్టీ లేదా సంకీర్ణం జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుంది. ఈ మెజారిటీ పార్టీ నాయకుడు సాధారణంగా ప్రధానమంత్రి అవుతాడు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో మెజారిటీ పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతాడు.



చిత్రం 6.22

https://aravathiteacher.com

As we saw in Fig. 6.11, the State Election Commission is a part of the election apparatus. It plays an important role not only in general and state elections but also in conducting elections to local bodies at the grassroots level. It works in consultation with the ECI in these matters, and universal adult franchise, and all other Constitutional provisions applicable in the case of direct elections by the people are pertinent here too.



LET'S EXPLORE



- → Who are the MP and MLA / MLAs of the constituency you are located in? (A Lok Sabha constituency may have two or more assembly constituencies.)
- → Which party does each of them belong to?
- → What are the concerns of the MP and MLA, respectively?

Dissolution: Expiry or termination due to the end of its term or other Constitutional reason

Election to the Rajya Sabha

The candidates elected to the Rajya Sabha are also known as Members of Parliament (MPs), but they are chosen through **indirect elections.**

Let us revisit the example of Zilla Parishad High School, Chandrampalem. Imagine that the school is setting up a special council at the school level. If the members of this council are elected by the class representatives, it would be an indirect election.

Of the 245 members of the Rajya Sabha, 233 are elected by the elected members of the state legislative assemblies (MLAs), while the President of India nominates 12. Each state is allotted a different number of Rajya Sabha seats based on population. For example, more populous states like Uttar Pradesh have more seats than less populous states like Arunachal Pradesh. The Rajya Sabha is also called the Permanent House — it is never dissolved. A member of the Rajya Sabha has a six-year term. Onethird of its members retire every two years, and new members are elected.

There is a difference, however, in the voting process. It uses what is called a 'single transferable vote system'. This is a special way of ensuring that smaller states also get fair representation in the Rajya Sabha. You will learn more about the exact mechanism of how this works in higher classes.

AP SCERT

https://aravathiteacher.com

మనం చిత్రం 6.11లో చూసినట్లుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల యంత్రాంగంలో ఒక భాగం. ఇది సాధారణ మరియు రాష్ట్ర ఎన్నికలలో మాత్రమే కాకుండా క్రిందిస్థాయి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విషయాలలో ఇది భారత ఎన్నికల సంఘంతో సంప్రదించి పనిచేస్తుంది. సార్వత్రిక వయోజన ఓటు హక్కు, ప్రజల ప్రత్యక్ష ఎన్నికల విషయంలో వర్తించే అన్ని ఇతర రాజ్యాంగ నిబంధనలు కూడా ఇక్కడ వర్తిస్తాయి.



→ మీరు ఉన్న నియోజకవర్గంలోని ఎంపీ మరియు ఎమ్మెల్యే / ఎమ్మెల్యేలు ఎవరు?
(ఒక లోక్‌సభ నియోజకవర్గంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండవచ్చు.)

→ వాళ్ళు ఒక్కొక్కరు ఏ పార్టీకి చెందినవారు?

→ ఎంపీ మరియు ఎమ్మెల్యేలు ఎలాంటి బాధ్యతలు కలిగి ఉంటారు?

రద్దు చేయడం : దాని పదవీకాలం ముగిసినందున లేదా ఇతర రాజ్యాంగ కారణాల వల్ల గడువు ముగియడం లేదా రద్దు చేయడం

రాజ్యసభకు ఎన్నిక


రాజ్యసభకు ఎన్నికైన అభ్యర్థులను కూడా పార్లమెంటు సభ్యులు (ఎంపి లు) అని పిలుస్తారు. కానీ వారు పరోక్ష ఎన్నికల ద్వారా ఎంపిక చేయబడతారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రపాలెం ఉదాహరణను మళ్ళీ చూద్దాం. అక్కడ పాఠశాల స్థాయిలో ఒక ప్రత్యేక మండలిని ఏర్పాటు చేసిందని ఊహించుకోండి. ఈ మండలి సభ్యులను తరగతి ప్రతినిధులు ఎన్నుకుంటే, అది పరోక్ష ఎన్నిక అవుతుంది.

రాజ్యసభలోని 245 మంది సభ్యులలో, 233 మందిని రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైన సభ్యులు (MLAలు) ఎన్నుకుంటారు, భారత రాష్ట్రపతి 12 మందిని నామినేట్ చేస్తారు. ప్రతి రాష్ట్రానికి జనాభా ఆధారంగా వేరువేరు సంఖ్యలో రాజ్యసభ సీట్లు కేటాయించబడతాయి. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్ వంటి ఎక్కువ జనాభా కలిగిన రాష్ట్రాలకు, అరుణాచల్ ప్రదేశ్ వంటి తక్కువ జనాభా కలిగిన రాష్ట్రాల కంటే ఎక్కువ స్థానాలు ఉంటాయి. రాజ్యసభను శాశ్వత సభ అని కూడా పిలుస్తారు.దీనిని ఎప్పుడూ రద్దు చేయరు. రాజ్యసభ సభ్యునికి ఆరు సంవత్సరాల పదవీకాలం ఉంటుంది. దాని సభ్యులలో మూడింట ఒక వంతు మంది ప్రతి రెండు సంవత్సరాలకు పదవీ విరమణ చేస్తారు. వారి స్థానంలో కొత్త సభ్యులు ఎన్నికవుతారు.

అయితే ఎన్నికల ప్రక్రియలో తేడా ఉంది. ఇది 'ఒకే బదిలీ ఓటు విధానం' అని పిలువబడే పద్ధతిలో ఉంటుంది. చిన్న రాష్ట్రాలకు కూడా రాజ్యసభలో న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించ చడానికి ఇది ఒక ప్రత్యేక మార్గం. ఇది ఎలా పనిచేస్తుందో తెలియజేసే దాని ఖచ్చితమైన యంత్రాంగం గురించి మీరు పై తరగతులలో మరింత నేర్చుకుంటారు.

AP SCERT
https://aravathiteacher.com



Election of the President of India

The President of India is not directly elected by the common people. Instead, an electoral college is formed to carry out the election. This Electoral College consists of:

- Members of Parliament (MPs) from both the houses of the Parliament Lok Sabha (Lower House) and the Rajya Sabha (Upper House)
- Members of the Legislative Assemblies (MLAs) from each of India's states and the union territories of Delhi and Puducherry


The single transferable vote system is followed in this election. Since the president represents the whole country, this method ensures the support of both the central and state governments. The rules for voting and counting are very elaborate; the more populous states have a greater say. (We need not go into the details at this stage.)

The following group of people is not involved in electing the President of India:

- Nominated members of Rajya Sabha (12).
- Nominated members of State Legislative Assemblies.
- Members of Legislative Councils (both elected and nominated) in bicameral legislatures.
- Nominated members of union territories of Delhi and Puducherry.

AP SCERT

https://aravathiteacher.com



భారత రాష్ట్రపతి ఎన్నిక

భారత రాష్ట్రపతిని సామాన్య ప్రజలు నేరుగా ఎన్నుకోరు. రాష్ట్రపతి ఎన్నికను నిర్వహించడానికి ఒక ఎలక్టోరల్ కాలేజీ ఏర్పడుతుంది. ఈ ఎలక్టోరల్ కాలేజీలోని ముఖ్యాంశాలు:

- పార్లమెంటు ఉభయ సభల పార్లమెంటు సభ్యులు. అంటే (MPలు), లోక్‌సభ (దిగువ సభ) మరియు రాజ్యసభ (ఎగువ సభ) సభ్యులు
- భారతదేశంలోని ప్రతి రాష్ట్రం మరియు ఢిల్లీ మరియు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతాల నుండి శాసనసభ సభ్యులు (MLAలు).

ఈ ఎన్నికల్లో ఒకే ఓటు బదిలీ విధానాన్ని అనుసరిస్తారు. అధ్యక్షుడు మొత్తం దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. కాబట్టి ఈ పద్ధతి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మద్దతును కోరుతుంది. ఓటింగ్ మరియు లెక్కింపు నియమాలు చాలా విస్తృతంగా ఉంటాయి. ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలు ఎక్కువ వాటాను కలిగి ఉంటాయి. (ఈ దశలో మనం వివరాల్లోకి వెళ్లవలసిన అవసరం లేదు.)

భారత రాష్ట్రపతిని ఎన్నుకోవడంలో ఈ క్రింది వ్యక్తుల సమూహం పాల్గొనదు:

- రాజ్యసభకు నామినేట్ చేయబడిన సభ్యులు (12)
- రాష్ట్ర శాసనసభలకు నామినేట్ చేయబడిన సభ్యులు.
- ద్విసభ శాసనసభలలో శాసన మండలి సభ్యులు (ఎన్నుకోబడిన మరియు నామినేట్ చేయబడిన).
- ఢిల్లీ మరియు పుదుచ్చేరి, కేంద్రపాలిత ప్రాంతాలకు నామినేట్ చేయబడిన సభ్యులు.

AP SCERT

https://aravathiteacher.com

Bicameral legislatures : A bicameral legislature is a system where the legislative body is divided into two separate chambers or houses.



THINK ABOUT IT



Why do you think the above group of people is not involved in electing the President of India? Why are the common people not involved in the election of the president?

It is because this ensures that only directly elected representatives vote to elect the President. This maintains democratic legitimacy, as the President is meant to represent the will of the people, indirectly but meaningfully.

Election of the Vice President of India

The Vice President of India is elected by an electoral college consisting of the elected and nominated members of both Houses of Parliament; again, the system of single transferable vote is used.

The vice president is the chairperson of the Rajya Sabha. If there are situations when the president is not able to discharge their function, the vice president steps in to play the role.

Challenges and The Road Ahead

India's electoral system is celebrated as the world's largest democratic exercise. However, like all systems, it faces its share of challenges. Issues such as the growing influence of money in elections, a significant proportion of candidates with criminal records, and voter apathy, (particularly in urban areas), raise important questions about the health and future of our democracy.

The way forward lies in empowering voters with the information they need to make thoughtful and responsible choices. Media, education, and awareness campaigns must work together to help people, especially the youth, understand the importance of voting wisely. An aware and vigilant voter is the strongest safeguard of a democratic system. It starts with asking the right questions and ends with casting a responsible vote.

AP SCERT

https://aravathiteacher.com

ద్విసభ శాసనసభలు: ద్విసభ శాసనసభ అంటే శాసనసభను రెండు వేర్వేరు సభలుగా విభజించిన వ్యవస్థ.



ఆలోచించండి



భారత రాష్ట్రపతి ఎన్నికలో పైన పేర్కొన్న వ్యక్తుల సమూహం ఎందుకు పాల్గొనడం లేదని మీరు అనుకుంటున్నారు? రాష్ట్రపతి ఎన్నికలో సామాన్య ప్రజలు ఎందుకు పాల్గొనడం లేదు?

ఎందుకంటే దేశ అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ప్రత్యక్షంగా ఎన్నికైన ప్రతినిధులు మాత్రమే ఓటు వేస్తారు. ఇది ప్రజాస్వామ్య చట్టబద్ధతను కాపాడుతుంది. ఎందుకంటే అధ్యక్షుడు ప్రజల ఇష్టాన్ని ప్రతిబింబిస్తాడు పరోక్షంగానైనా సరే అర్థవంతమైన ప్రాతినిధ్యం వహిస్తాడు.

భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక

భారత ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికైన మరియు నామినేట్ చేయబడిన సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. అందుకోసం మళ్ళీ ఒకే బదిలీ ఓటు విధానాన్ని ఉపయోగిస్తారు.

ఉపరాష్ట్రపతి రాజ్యసభకు అధ్యక్షుడు. రాష్ట్రపతి తమ విధులను నిర్వర్తించలేని పరిస్థితులు ఉంటే ఉపరాష్ట్రపతి ఆ పాత్రను పోషించడానికి ముందుకు వస్తాడు.

సవాళ్లు మరియు మన భవిష్యత్ మార్గం

భారతదేశ ఎన్నికల విధానాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియగా వర్ణిస్తారు. అయితే అన్ని వ్యవస్థల మాదిరిగానే ఇది కూడా అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. ఎన్నికలలో పెరుగుతున్న డబ్బు ప్రభావం, నేర చరిత్రలు ఉన్న అభ్యర్థులు గణనీయంగా పెరగడం, ఓటర్ల ఉదాసీనత (ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో) వంటి అంశాలు మన ప్రజాస్వామ్యం యొక్క మనుగడ, భవిష్యత్తు గురించి ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

ఓటర్లను ఆలోచనాత్మకంగా, బాధ్యతాయుతంగా శక్తివంతం చేయడానికి అవసరమైన సమాచారంతో ముందుకు సాగే మార్గం ఉంది. మీడియా, విద్య మరియు అవగాహన కార్యక్రమాలతో కలిసి పనిచేయడం ద్వారా ప్రజలు, ముఖ్యంగా యువత ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతను తెలివిగా అర్థం చేసుకోవడానికి సహాయపడాలి. అవగాహన మరియు అప్రమత్తత గల ఓటరే ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన రక్షణ. ఇది సరైన ప్రశ్నలు అడగడంతో ప్రారంభమై బాధ్యతాయుతంగా ఓటు వేయడంతో ముగుస్తుంది.

AP SCERT

https://aravathiteacher.com



Before we move on ...

- Universal adult franchise is the cornerstone of Indian democracy.
- The right to vote is a responsibility, too. It needs to be taken seriously by every voter. Voter awareness is an important aspect of the right to vote.
- It is important to facilitate the participation of all eligible voters.
- The Election Commission of India is the Constitutional body that conducts elections in the country.
- The ECI oversees all the elections in the country, including those of the president and vice president.
- Indian democracy faces challenges that call for the voters' vigilance and awareness.

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. The term 'Universal Adult Franchise' reflects. ( )

   A) The right to vote only for educated citizens

   B) Restriction of voting rights to those above 21 years

   C) Equal voting rights for every adult citizen

   D) Restriction of voting rights for migrated people

2. Which one of the following is not considered a challenge to the election system in India? ( )

   A) Influence of money on voters B) Criminal background of contestants

   C) Voter education D) Influence of caste

3. Why is universal adult franchise important for a healthy democracy?
4. What is the meaning of 'secret ballot'? Why is this important in a democracy?
5. Give examples of direct and indirect elections.
6. How is the election of members to the Lok Sabha different from that to the Rajya Sabha?

AP SCERT

https://aravathiteacher.com



ముగించే ముందు ...

→ సార్వత్రిక వయోజన ఓటు హక్కు భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం.

→ ఓటు హక్కు ఒక బాధ్యత. ప్రతి ఓటరు దీనిని తీవ్రంగా పరిగణించాలి. ఓటరును చైతన్యపరచడం అనేది ఓటు హక్కులో ఒక ముఖ్యమైన అంశం.

→ అర్హత కలిగిన ఓటర్లందరూ ఎన్నికలలో ఓటు వేసే సౌకర్యం కల్పించడం ముఖ్యం.

→ భారత ఎన్నికల సంఘం దేశంలో ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగ సంస్థ.

→ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలతో సహా దేశంలోని అన్ని ఎన్నికలను భారత ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుంది.

→ భారత ప్రజాస్వామ్యం ఓటర్లకు ఎన్నికల పట్ల అప్రమత్తత మరియు అవగాహన లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటుంది.

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. 'సార్వత్రిక వయోజన ఓటు హక్కు' అనే పదం దేనిని సూచిస్తుంది. ( )

   ఎ) కేవలం విద్యావంతులైన పౌరులకు మాత్రమే ఓటు హక్కు

   బి) 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి మాత్రమే ఓటు హక్కు పరిమితి

   సి) ప్రతి వయోజన పౌరునికి సమాన ఓటు హక్కు

   డి) వలస వెళ్లిన ప్రజలకు ఓటు హక్కు పరిమితి

2. కింది వాటిలో ఏది భారతదేశంలోని ఎన్నికల వ్యవస్థకు సవాలుగా పరిగణించబడదు? ( )

   ఎ) ఓటర్లపై డబ్బు ప్రభావం బి) పోటీదారుల నేర చరిత్ర

   సి) ఓటరు విద్య డి) కుల ప్రభావం

3. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సార్వత్రిక వయోజన ఓటు హక్కు ఎందుకు ముఖ్యం?

4. 'రహస్య బ్యాలెట్' అంటే ఏమిటి? ప్రజాస్వామ్యంలో ఇది ఎందుకు ముఖ్యం?

5. ప్రత్యక్ష మరియు పరోక్ష ఎన్నికలకు ఉదాహరణలు ఇవ్వండి.

6. లోక్‌సభ సభ్యుల ఎన్నిక రాజ్యసభ సభ్యుల ఎన్నికకు ఎలా భిన్నంగా ఉంటుంది?


AP SCERT

https://aravathiteacher.com

7. What, in your view, are the advantages of the EVM over paper ballots?
8. Voter turnout has been declining in some urban areas of India. What could be the reasons for this trend, and what steps can be taken to encourage more people to vote?
9. Why do you think a proportion of seats in the Lok Sabha is reserved for scheduled castes and scheduled tribes? Write a short note.
10. Social media is changing the way we experience elections - from catchy campaign reels and live speeches to political debates on Instagram and Twitter. But is this strengthening democracy or confusing it?

    Discuss in pairs: What are the benefits, what are the challenges, and what might the future of elections be in a digital age?
11. Visit the website https://www.indiavotes.com, and choose a parliamentary constituency election from any year and explore its results. Do the same for an assembly.
12. Create a poster with the step-by-step process of an election.

AP SCERT



https://aravathiteacher.com

7. మీ దృష్టిలో, కాగితపు బ్యాలెట్‌ల కంటే **EVM** ల వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

8. భారతదేశంలోని కొన్ని పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గుతోంది. ఈ ధోరణికి కారణాలు ఏమై ఉండవచ్చు, మరియు ఎక్కువ మందిని ఓటు వేసేలా ప్రోత్సహించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు?

9. లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం కొంత శాతం సీట్లు ఎందుకు రిజర్వ్ చేయబడ్డాయని మీరు అనుకుంటున్నారు? ఒక చిన్న వ్యాసం రాయండి.

10. ఆకట్టుకునే ప్రచార రీల్స్ మరియు ప్రత్యక్ష ప్రసంగాల నుండి ఇన్‌స్టాగ్రామ్ మరియు ట్విట్టర్‌లలో రాజకీయ చర్చల వరకు – సోషల్ మీడియా మనం ఎన్నికలను ప్రచార విధానాన్ని మారుస్తోంది. కానీ ఇది ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తోందా లేక గందరగోళానికి గురిచేస్తోందా?

    జతలుగా చర్చించండి : ప్రయోజనాలు ఏమిటి, సవాళ్లు ఏమిటి, మరియు డిజిటల్ యుగంలో ఎన్నికల భవిష్యత్తు ఎలా ఉండవచ్చు?

11. **https://www.indiavotes.com**, వెబ్‌సైట్‌ను సందర్శించి, ఏదైనా ఒక సంవత్సరానికి సంబంధించిన ఒక పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికను ఎంచుకుని, దాని ఫలితాలను పరిశీలించండి. ఒక అసెంబ్లీకి కూడా అదే విధంగా చేయండి.

12. ఎన్నిక యొక్క దశలవారీ ప్రక్రియతో ఒక పోస్టర్‌ను రూపొందించండి.

AP SCERT



https://aravathiteacher.com

The Parliamentary System : Legislature and Executive

CHAPTER

7

LEARNING OUTCOMES

The student will be able to :

- → Appreciate the structure of the newly constructed parliament building, its architecture and symbolism. (CG - 1)
- → Understand the different functions of the Indian Parliament. (CG - 1)
- → Explain the distribution of powers between the center and the state. (CG - 6)
- → Discuss the role of Judiciary as a custodian of the constitution. (CG - 1)
- → Describe the Legislative and Executive functions of the Parliament and understands the difference between the two. (CG - 6)

"The Constitution is not a mere lawyer's document; it is a vehicle of life, and its spirit is always the spirit of the age."

*– **Alladi Krishnaswami Ayyar** November 1949, Constituent Assembly Debates*

Fig. 7.1. Features of the new Parliament building



The Big Questions ?

1. *What is universal adult franchise?*
2. *What is an electoral system?*
3. *How does India's electoral system work?*

© NCERT not to be republished

https://aravalliteacher.com

అధ్యాయం

7

పార్లమెంటరీ వ్యవస్థ: శాసన నిర్మాణ మరియు కార్యనిర్వాహక శాఖలు

L1R9I2

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

→ఇటీవలన నిర్మించిన పార్లమెంటు భవన నిర్మాణం, దాని వాస్తు నిర్మాణం ను అభినందిస్తారు. (CG - 1)

→భారత పార్లమెంటు యొక్క విభిన్న విధులను అవగాహన చేసుకుంటారు. (CG - 1)

→కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పంపిణీని వివరిస్తారు. (CG - 6)


→రాజ్యంగ రక్షకుడిగా న్యాయవ్యవస్థ పోషించే పాత్రను గుర్తిస్తారు. (CG - 1)

→భారత పార్లమెంటు యొక్క శాసన, కార్యనిర్వహక విధులను వివరిస్తారు. వీటి మధ్య భేదాలను అర్థం చేసుకుంటారు. (CG - 6)

"రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం మాత్రమే కాదు. రాజ్యాంగం ఒక జీవన వాహనం, దాని ఆత్మ నిరంతరం కాలానికి అనుగుణంగా ఉంటుంది."

*-**అల్లాడి కృష్ణస్వామి అయ్యర్** (నవంబర్ 1949, రాజ్యాంగ సభ చర్చలు)*

చిత్రం 7.1. కొత్త పార్లమెంట్ భవనం యొక్క లక్షణాలు



ప్రధాన ప్రశ్నలు ?

1. సార్వత్రిక వయోజన ఓటు హక్కు అంటే ఏమిటి?
2. ఎన్నికల విధానం అంటే ఏమిటి?
3. భారత ఎన్నికల వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?


© SCERT

https://aravathiteacher.com

The Grade 8 students from Nalanda school were on a school trip to Delhi. Nirmala, Khaleel, Anjali, John, and Farida were especially excited to visit the new Parliament building.

It's not square or round — it's like a soft triangle!

The three-sided design reflects balance, inclusivity, and purpose.



It also uses green construction, cutting electricity use by 30 per cent.



Inside, they saw walls decorated with carvings — peacocks, lotuses, tribal art, temple patterns, and freedom fighters.



If feels like a museum of India

The Ashoka emblem!



This new building houses so many ancient symbols!

Exactly, democracy must look ahead — but never forget its roots.



© NCERT not to be republished

https://aravathiteacher.com

నలందా విద్యాలయానికి చెందిన 8వ తరగతి విద్యార్థులు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. నిర్మల, ఖలీల్, అంజలి, జాన్ మరియు ఫరీదా ముఖ్యంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని చూడటానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.

ఇది చతురస్రంగా, గుండ్రగా లేదు. ఇది మృదువైన త్రిభుజాకారంగా ఉంది.

దీని త్రిభుజాకృతి సమతుల్యతను, సమ్మిళితం మరియు ప్రయోజనాలను ప్రతిబింబిస్తుంది.



ఇది పర్యావరణ అనుకూల నిర్మాణం దీనివల్ల 30% విద్యుత్ వాడకం తగ్గుతుంది.



లోపల నెమళ్ళు, తామర పువ్వులు, గిరిజన కళ, దేవాలయ నమూనాలు మరియు స్వాతంత్ర్య సమరయోధుల కళాఖండాలతో అలంకరించిన గోడలను వారు చూశారు.



ఇది భారత దేశ వస్తు ప్రదర్శన శాల అనిపిస్తుంది.

అశోక చిహ్నం



ఈ క్రొత్త భవనంలో ఎన్నో పురాతన చిహ్నాలు ఉన్నాయి.

నిజమే! ప్రజాస్వామ్యం ఎప్పుడూ ముందుచూపుతోనే ఉంటుంది కానీ తన మూలాలను ఎప్పటికీ మరచిపోకూడదు.



APSCERT

https://aravathiteacher.com

Introduction

India's independence was achieved through great sacrifices by many people of the country after years of struggle against colonial rule. The citizens of a free country could now make decisions about their own governance. The first important step in this new epoch in the life of our nation was the drafting of the Constitution of independent India.This comprehensive document laid foundational principles for the nation, including that of Universal Adult Franchise which guarantees all adult citizens of the country the right to vote irrespective of their social or economic background, gender, race, or religion.

The people of India directly elect their representatives who become members of the Lok Sabha. A **majority group** from among these elected representatives forms the government. The Parliament is the supreme legislative body of the government (it makes laws for the country). It comprises all elected representatives of the people and controls and guides the work of the government. The government can therefore be seen as functioning with the people's consent. There have been 17 Lok Sabhas since the first one in **1952**. The 18th Lok Sabha was constituted in June 2024.



Fig. 7.2. Our old Parliament (now called Samvidhan Sadan) building was constructed in the 1920s. The Constituent Assembly met there for its deliberations, and it served as Parliament House for over seven decades.



Fig. 7.3. The Parliament Building (Sansad Bhavan) in New Delhi was constructed to accommodate the growing needs including capacity, technology, sustainability and safety.

AP SCERT

https://aravathiteacher.com

పరిచయం

వలస పాలనకు వ్యతిరేకంగా అనేక సంవత్సరాల పోరాటం తర్వాత దేశ ప్రజలు చేసిన గొప్ప త్యాగాల ద్వారా భారతదేశ స్వాతంత్ర్యం సాధించబడింది. స్వతంత్ర దేశ పౌరులు ఇప్పుడు వారి స్వంత పాలన గురించి నిర్ణయాలు తీసుకోవచ్చు. మన దేశ జీవితంలో ఈ కొత్త యుగంలో మొదటి ముఖ్యమైన అడుగు స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రూపొందించడం. ఈ సమగ్ర అధికార పత్రం దేశానికి ప్రాథమిక సూత్రాలను నిర్దేశించింది. ఇందులో సార్వత్రిక వయోజన ఓటు హక్కు కూడా ఉంది. ఇది దేశంలోని వయోజనులందరికి వారి సామాజిక లేదా ఆర్థిక నేపథ్యం, లింగం, జాతి లేదా మతంతో సంబంధం లేకుండా ఓటు హక్కుకు హామీ ఇస్తుంది.



చిత్రం 7.2. మన పాత పార్లమెంట్ భవనం (ఇప్పుడు సంవిధాన్ సదన్)అని పిలుస్తారు. 1920లలో నిర్మించబడింది. రాజ్యాంగ సభ చర్చల కోసం అక్కడ సమావేశమయ్యేవారు. ఇది ఏడు దశాబ్దాలకు పైగా పార్లమెంట్ భవనంగా పనిచేసింది.

భారత ప్రజలు ప్రత్యక్షంగా తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు, ఈ విధంగా ఎన్నికైన వారు లోక్‌సభ సభ్యులు అవుతారు. ఈ ఎన్నికైన ప్రతినిధులలో **మెజారిటీ సమూహం** ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుంది. పార్లమెంటు అనేది ప్రభుత్వం యొక్క అత్యున్నత శాసనసభ (ఇది దేశానికి చట్టాలను రూపొందిస్తుంది). ఇది ఎన్నికైన ప్రతినిధులను కలిగి ఉంటుంది, ప్రభుత్వ పనితీరును నియంత్రిస్తుంది, మార్గనిర్దేశం చేస్తుంది. కాబట్టి ప్రభుత్వం ప్రజల సమ్మతితో పనిచేస్తున్నట్లు భావించవచ్చు. **1952**లో ఏర్పడిన మొదటిలోక్‌సభ నుండి ఇప్పటివరకు 17 లోక్‌సభలు ఏర్పడ్డాయి. 18వ లోక్‌సభ జూన్ 2024లో ఏర్పాటైంది.



చిత్రం 7.3. న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవనం (సంసద్ భవన్) సామర్థ్యం, సాంకేతికత, స్థిరత్వం మరియు భద్రతతో సహా పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నిర్మించబడింది.

APSCERT

https://aravathiteacher.com

COMPOSITION OF THE PARLIAMENT OF INDIA

The Indian Parliament is composed of the President and two houses: the Lok Sabha (House of the People / Lower House) and the Rajya Sabha (Council of States / Upper House). This structure with two houses is called a 'bicameral'



Fig. 7.4. Lok Sabha Chamber in the new Parliament building



Fig. 7.5. A view of the Chamber of the Rajya Sabha taken from the Press Gallery

LET'S REMEMBER

The people of India choose their representatives for the Lok Sabha through a direct election (based on universal adult suffrage). The maximum number of members of this House envisaged by the Constitution is 550. The Members of Parliament (MPs) in the Rajya Sabha are elected indirectly by the **electoral college** that you read about in the previous chapter. Both, the number of Rajya Sabha seats allocated and the number of MPs represented in the Lok Sabha, are based on the population of each state.

DON'T MISS OUT

We are aware that several aspects of the Indian Constitution were drawn from the constitutions of other countries. Britain's system inspired our system of Parliamentary democracy. However, there were also experiences that our freedom fighters and Constitution makers had the practical experience gained through participation in British colonial governance structures, even if in a very limited way, that provided familiarity with Parliamentary procedures; the memory of the ancient republics (*mahajanapadas*); the village panchayats where elders made collective decisions, as we learnt in a previous chapter.




Fig. 7.6. Constitution of India

© NCERT not to be republished


https://aravathiteacher.com

భారత పార్లమెంట్ యొక్క నిర్మాణం

రాష్ట్రపతి, రెండు సభలైన లోక్‌సభ (ప్రజాప్రతినిధుల సభ / దిగువ సభ) మరియు రాజ్యసభ (రాజ్యాల మండలి / ఎగువ సభ) లను కలిపి భారత పార్లమెంటుగా పిలుస్తారు. రెండు సభలతో కూడిన ఈ నిర్మాణాన్ని ద్విసభా విధానం అంటారు. ఇక్కడ 'బై' అంటే రెండు, 'కామెరల్' అంటే సభ అని అర్థం.



చిత్రం 7. 4 కొత్త పార్లమెంటు లోని లోక్‌సభ భవనం .




చిత్రం 7.5 ప్రెస్ గ్యాలరీ నుండి తీసిన రాజ్యసభ ఛాంబర్ దృశ్యం

గుర్తు చేసుకుందాం

భారత ప్రజలు లోక్‌సభకు ప్రతినిధులను ఎలా ఎన్నుకుంటారు? భారత ప్రజలు సార్వత్రిక వయోజన ఓటుహక్కు ద్వారా ఎన్నికల ద్వారా లోక్‌సభకు తమ ప్రతినిధులను ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ సభలో ఉండగల గరిష్ఠ సభ్యుల సంఖ్య 550.రాజ్యసభ సభ్యులు (**MP**లు) పరోక్ష ఎన్నికల ద్వారా, మీరు ఇదివరకు అధ్యాయంలో చదివిన విధంగా **ఎలక్టోరల్ కాలేజ్** ద్వారా ఎన్నుకోబడతారు.ప్రతి రాష్ట్ర జనాభా ఆధారంగా ఆ రాష్ట్రానికి కేటాయించే రాజ్యసభ స్థానాలు, ఆ రాష్ట్రం నుండి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించే ఎంపీల సంఖ్య నిర్ణయించబడుతుంది.

తప్పక తెలుసుకోండి

మనకు ఇదివరకే తెలిసినట్లుగా, భారత రాజ్యాంగంలోని అనేక అంశాలు పలు దేశాల రాజ్యాంగాల నుండి సేకరించబడ్డాయి. బ్రిటన్ దేశపు పార్లమెంటరీవిధానం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు స్ఫూర్తి నిచ్చింది అని ఇది వరకే మనం తెలుసుకున్నాం. అయితే, మన స్వాతంత్ర్య సమరయోధులు మరియు రాజ్యాంగ నిర్మాతల యొక్క అపార జ్ఞానం మరియు అనుభవాలు కూడా అంతే ప్రేరణ ఇచ్చాయి.బ్రిటిష్ వలస పాలనా వ్యవస్థలో, పరిమితంగానైనా, పాల్గొనడం ద్వారా వారు పార్లమెంటరీ విధానాలపై కొంత ప్రత్యక్ష అవగాహన పొందారు. అలాగే ప్రాచీన గణ రాజ్యాల (మహాజనపదాలు) చారిత్రక జ్ఞాపకాలు, మునుపటి అధ్యాయంలో నేర్చుకున్నట్లుగా, గ్రామ పెద్దలు కలసి నిర్ణయాలు తీసుకునే గ్రామ పంచాయతీలవంటి ఈ అనుభవాలన్నీ భారత ప్రజాస్వామ్య వ్యవస్థను రూపొందించడంలో ముఖ్యపాత్రను పోషించాయి.



చిత్రం 7.6 భారత రాజ్యాంగము

AP SCERT

https://aravathiteacher.com

Extensive discussions took place during the making of the Constitution regarding whether India should have a bicameral system. It was felt that a single directly elected House would be inadequate to meet the challenges independent India would face. In the spirit of 'federalism', it was felt that a Council of States, the Rajya Sabha, was needed. The composition and process of election to the Rajya Sabha were also designed to be different. India practices federalism, which is a form of government where power is distributed between the centre, states, as well as local governments. This system helps to keep the balance between national unity and local interests.

Functions

Each House of the Parliament has a presiding officer to ensure that debates and discussions are conducted in an orderly manner. In the Lok Sabha, the members elect a speaker, who conducts the sessions, allows members to speak, maintains discipline, and ensures that rules are followed. The Rajya Sabha is presided over by the Vice President of India, who acts as its chairperson.

Sceptre: A decorated rod carried by a king or queen at ceremonies as a symbol of their power

DON'T MISS OUT

The **Sengol**, a gold-plated, silver sceptre was symbolically handed over to Pt. Jawaharlal Nehru, the first Prime Minister of India, on 14 August 1947 on the occasion of Indian Independence as a powerful symbol to mark the transfer of power. It is now placed near the Speaker's chair in the new Lok Sabha, and served as a symbol of righteous and just rule. Dating back to the Chola period, the Sengol was handed to new rulers as a reminder that power must be guided by dharma and righteousness. At its top sits Nandi, symbolising justice.




Fig. 7.7.
The Sengol

To help make Parliamentary discussions accessible to all, translation services are provided in multiple Indian languages. Previously, simultaneous interpretation was available in 12 languages, namely, Hindi, English, Assamese, Bengali, Gujarati, Kannada, Malayalam, Marathi, Odia, Tamil, Punjabi and Telugu. Recently, six more languages were added: Bodo, Dogri, Maithili, Manipuri, Urdu, and Sanskrit. More languages are expected to be added in the future.

AP SCERT

https://anavathiteacher.com

రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో భారతదేశంలో ద్విసభ్య వ్యవస్థ ఉండాలా లేదా అన్న విషయంపై విస్తృతమైన చర్చలు జరిగాయి.ఒక్క ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఏర్పడే ఒకే సభ భారత దేశం ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడానికి సరిపోదని భావించారు. సమాఖ్య వ్యవస్థ ప్రతిబింబించడానికి, రాష్ట్రాల ప్రయోజనాలకు ప్రతినిధ్యం వహించే ఒక రాజ్యాల మండలి (రాజ్యసభ) అవసరమని భావించారు.అందుకే, రాజ్యసభ సభ్యుల ఎన్నిక విధానం లోక్‌సభతో పోలిస్తే భిన్నంగా ఉండేలా రూపొందించబడింది. భారతదేశం ఒక సమాఖ్య రాజ్యంగా పనిచేస్తుంది, అంటే అధికారాలు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక ప్రభుత్వాలు మధ్య విభజించబడే విధానం. ఈ విధానం జాతీయ ఐక్యత మరియు స్థానిక ప్రయోజనాలు మధ్య సమతౌల్యం కాపాడేందుకు సహాయపడుతుంది.


విధులు

సభలు పనిచేసే విధానం పార్లమెంట్‌లోని ప్రతి సభకు రాజ్యాంగం ప్రకారం ఒక అధ్యక్ష అధికారి ఉంటారు. వారి బాధ్యత సభలో జరిగే చర్చలు, వాదోపవాదాలు క్రమబద్ధంగా, నియమాలకు అనుగుణంగా నిర్వహించబడేలా చూడటం. లోక్‌సభలో సభ్యులు తమలోనే ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. సమావేశాలను నడపడం, సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం, క్రమశిక్షణ పాటించేటట్లు చూడటం, సభా నియమాలు, అమలు చేయడం వంటి విధులను స్పీకర్ నిర్వహిస్తారు. రాజ్యసభకు భారత ఉపరాష్ట్రపతి అధ్యక్షత వహిస్తారు. ఆయనే రాజ్యసభ యొక్క చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

రాజదండం: ఒక రాజు లేదా రాణి వేడుకలలో వారి అధికారానికి చిహ్నంగా మోసుకెళ్ళే అలంకరించబడిన దండం.

తప్పక తెలుసుకోండి

బంగారు పూత పూసిన వెండి రాజదండం అయిన **సెంగోల్‌ను** 1947 ఆగస్టు 14న భారత దేశం స్వతంత్రం పొంది అధికార బదిలీ జరిగినది అనడానికి గుర్తుగా అధికార చిహ్నమును స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారికి అప్పగించారు. అధికార బదిలీకి గుర్తుగా శక్తివంతమైన చిహ్నంగా దీనిని పరిగణిస్తారు. దీనిని ఇప్పుడు కొత్త లోక్‌సభలో స్పీకర్ యొక్క ఆసనం వద్ద చూడవచ్చు. ఇది ధర్మానికి మరియు న్యాయమైన పాలనకు చిహ్నం. చోళుల కాలం నాటి సెంగోల్‌ను కొత్త పాలకులకు ధర్మం ద్వారా అధికారం నడిపించబడాలని గుర్తుచేసే చిహ్నంగా అందజేశారు. దాని పైభాగంలో న్యాయాన్ని సూచిస్తూ నంది ఆసీనమై వుంటుంది.



చిత్రం 7.7 రాజదండం

పార్లమెంటరీ చర్చలపై అందరికీ అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో, బహుళ భారతీయ భాషలలో అనువాదం చేస్తున్నారు. గతంలో, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, తమిళం, పంజాబీ మరియు తెలుగు అనే 12 భాషలలో ఏకకాల వివరణ అందుబాటులో ఉండేది. ఇటీవల, మరో ఆరు భాషలు జోడించారు : బోడో, డోగ్రి, మైథిలి, మణిపురి, ఉర్దూ మరియు సంస్కృతం. భవిష్యత్తులో మరిన్ని భాషలు జోడిస్తారని భావిస్తున్నారు.

AP SCERT

https://aravathiteacher.com

The 'executive' responsibility of the Parliament (i.e., ensuring that laws are implemented and enforced) is as important as its 'legislative' function (i.e., the making of laws). The Union Executive gives life to the legislative functions and power of the Parliament. The Union Executive consists of the following members:

- The President,
- The Vice President, and
- The Council of Ministers headed by the Prime Minister.

The Council of Ministers is chosen from among the MPs of both houses of Parliament. These ministers are collectively responsible to the Lok Sabha.

Let us now discuss the Legislative and Executive functions of the Parliament.

Legislative Functions of the Parliament

The Constitution lays down the key functions that the Parliament needs to fulfil. They can be broadly classified under the following heads:

1. Constitutional functions
2. Law making
3. Executive accountability
4. Financial accountability

We explore them briefly in the sections below.

AP SCERT

LET'S REMEMBER

From your previous lessons on the theme of Democracy and Governance, name a few Constitutional functions of the Parliament. Did you list the election of President and Vice President? What about amendments to the Constitution? Indeed, these are vital constitutional functions of the Parliament. There are other important functions that we will explore in higher grades.

1) Constitutional functions

The Parliament is directly entrusted with upholding the core values of the Indian Constitution, including:

a) Enabling parliamentary democracy through universal adult suffrage,

b) Following the separation of powers between the legislature, executive, and judiciary,

c) Ensuring federalism, and

d) Upholding Fundamental Rights and Directive Principles of State Policy by framing laws and policies.

https://aravathiteacher.com

పార్లమెంట్ యొక్క శాసన విధానాలను ఏర్పరచడం ఎంత ముఖ్యమో కార్యనిర్వాహక' బాధ్యత (అంటే, చట్టాలు అమలు చేయబడుతున్నాయా అనేది పర్యవేక్షించడం) కూడా అంతే ముఖ్యమైనది. కార్యనిర్వాహక శాఖ పార్లమెంటు యొక్క శాసన విధులు, అధికారానికి జీవం తెస్తుంది. కేంద్ర కార్యనిర్వాహక శాఖలో

- రాష్ట్రపతి
- ఉప రాష్ట్రపతి
- ప్రధానమంత్రి నాయకత్వం లోని మంత్రిమండలి సభ్యులు వుంటారు

మంత్రిమండలి,పార్లమెంట్ యొక్క ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) నుండి ఎన్నికైన సభ్యుల నుండి ఎంపిక చేయబడతారు. వీరంతా లోక్‌సభకు సామూహికంగా బాధ్యత వహిస్తారు.

ఇప్పుడు మనం పార్లమెంట్ యొక్క శాసన, కార్య నిర్వాహక విధులను చర్చిద్దాం.

పార్లమెంట్ యొక్క శాసన మరియు కార్యనిర్వాహక విధులు

పార్లమెంట్ యొక్క శాసన విధులు పార్లమెంట్ నిర్వహించాల్సిన కీలక విధులను రాజ్యాంగం నిర్ధారిస్తుంది.

వాటిని ఈ క్రింది విధంగా వర్గీకరించారు.

1. రాజ్యాంగ సంబంధిత విధులు
2. చట్టాలను రూపొందించడం
3. కార్యనిర్వాహక శాఖపై బాధ్యతాయుత పర్యవేక్షణ చేయడం
4. ఆర్థికపరమైన బాధ్యతల పర్యవేక్షణ

వీటిని గురించి ఇప్పుడు సంక్షిప్తంగా పరిశీలిద్దాము.

గుర్తు చేసుకుందాం

ప్రజాస్వామ్యం మరియు పాలన అనే అంశంపై ఇంతకు ముందు పాఠాల్లో గల పార్లమెంట్‌కు సంబంధించిన కొన్ని రాజ్యాంగ సంబంధిత విధులను పేర్కొనండి? మీరు రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ప్రక్రియను పేర్కొన్నారా? రాజ్యాంగ సవరణలు అంటే ఏమిటి? మీరనుకున్నట్లుగానే నిస్సందేహంగా, ఇవి పార్లమెంట్ యొక్క అత్యంత ముఖ్యమైన రాజ్యాంగ సంబంధిత విధులు. ఇవే కాక ఇంకా ఇతర ముఖ్యమైన విధులు ఉన్నాయి, వాటిని గురించి మీరు తరువాతి తరగతుల్లో తెలుసుకుంటారు.

1. రాజ్యాంగ సంబంధిత విధులు

భారత రాజ్యాంగ ఘనతను కాపాడే బాధ్యత పార్లమెంట్‌కు నేరుగా అప్పగించబడింది. వాటిలో ముఖ్యమైనవి :

ఎ) సార్వత్రిక వయోజన ఓటు హక్కు ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడం.

బి) శాసన, కార్యనిర్వాహక, న్యాయ శాఖల మధ్య అధికార విభజనకు సంబంధించిన నియమాలను అనుసరించడం.

సి) సమాఖ్య విధానాన్ని అమలు చేయడం.

డి) చట్టాలను రూపొందించడం ద్వారా ప్రాథమిక హక్కులు కాపాడడం మరియు ఆదేశికసూత్రాలను అమలుచేయడం.

AP SCERT

https://aravathiteacher.com

Bill: A bill is a draft of a proposed law that needs to be approved by the parliament before it can be enacted into law.

2) Law making

Among the primary responsibilities of the legislature is to make laws. The Constitution has laid out an elaborate and rigorous process for lawmaking. A law is generally brought into force through an instrument called an act. A bill, which is a draft of a proposed law, is introduced in Parliament and goes through a long and effortful journey before it becomes an act. Given below is the journey of how a bill becomes an act, and ultimately a law, in the case of the Right of Children to Free and Compulsory Education Act, 2009 (RTE).

"Most people call me RTE. I came into existence in August 2009, though the idea began almost a century before. My roots lie in the Directive Principles of State Policy of the Indian Constitution. Though the Constitution makers wanted me implemented within a decade after Independence, this didn't happen, leaving countless children without access to education. In the early 1990s, someone argued in court that I was inherently part of the Fundamental Rights in the Constitution, namely, the Right to Life as education is important to lead a meaningful life. Parliamentary action began some years later with the introduction of the 86th Constitutional Amendment Act, 2002, which mandated — as Article 21A of the Constitution that the state shall provide free and compulsory education to all children between the ages of 6 and 14 years.

Six years later, I was tabled as a bill in the Rajya Sabha. A committee studied me thoroughly and suggested modifications. The major debate concerned funding new schools, infrastructure, and teachers for millions of children would be costly. By 2008, the MPs determined it was time.

After the 2009 elections, the new government pursued the matter, and in August 2009, I was passed in the Lok Sabha and received the President's assent, becoming an Act. Today, I've enabled the creation of legal pathways for children to attend school, facilitated new school construction, and ensured free books and uniforms for children.

Standing Committee: It is a permanent committee consisting of MPs (the MPs may change,but the committee as a structure remains) that scrutinises government activities, makes recommendations and asks questions on actions taken by the government.

AP SCERT

https://aravathiteacher.com

బిల్లు : చట్టంగా అమలు కాకముందు పార్లమెంట్ ఆమోదం పొందాల్సిన ప్రతిపాదిత చట్టం యొక్క ముసాయిదా

2) శాసనాలను రూపొందించడం

చట్టాలను రూపొందించడం శాసనసభ యొక్క ముఖ్యమైన బాధ్యతల్లో ఒకటి. చట్టాలు రూపొందించుట కొరకు రాజ్యాంగం సంక్లిష్టమైన మరియు కఠినమైన ప్రక్రియను నిర్దేశించింది. శాసనాలు సాధారణంగా 'చట్టం' అనే అధికారక ప్రకటన ద్వారా అమలులోకి వస్తుంది. బిల్లు అనేది ప్రతిపాదిత చట్టానికి ఒక ముసాయిదా. ఇది పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడుతుంది. చట్టంగా మారే ముందు సుదీర్ఘమైన ప్రయాసతో కూడిన దశలను దాటి వెళ్తుంది. 'పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009 (RTE)' సందర్భంలో, ఒక బిల్లు చట్టంగా ఎలా మారిందో ఇక్కడ ఇవ్వబడింది.

చాలా మంది నన్ను విద్యా హక్కు చట్టం అని పిలుస్తారు. నా గురించిన ఆలోచన దాదాపు వందేళ్ల క్రితమే ప్రారంభమైనా, నేను 2009 ఆగస్టులో అమలులోకి వచ్చాను. నా మూలాలు భారత రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాల్లో ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశకంలోనే నన్ను అమలు చేయాలనే ఉద్దేశం అనేకమంది రాజ్యాంగ నిర్మాతలకు ఉన్నప్పటికి, అది సాధ్యపడలేదు. ఫలితంగా, అనేకమంది చిన్నారులకు విద్య అభ్యసించే అవకాశం లభించలేదు. 1990ల ప్రారంభంలో, ఎవరో నన్ను రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో ఒకటైన జీవించే హక్కులో భాగమని న్యాయస్థానాలలో వాదించారు, ఎందుకంటే జీవితం అర్థవంతంగా కొనసాగడానికి విద్య అనేది అత్యవసరం. ఇది జరిగిన కొన్ని సంవత్సరాల తరువాత, భారత పార్లమెంట్ 2002వ సంవత్సరంలో 86వ రాజ్యాంగ సవరణను ఆమోదించింది. ఈ సవరణ ద్వారా రాజ్యాంగంలో 21**A** ఆర్టికల్‌ను చేర్చి, 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను ప్రభుత్వం అందించాలి అని నిర్దేశించింది.

ఆరు సంవత్సరాల తరువాత అనగా 2008 లో, నన్ను (RTE బిల్లును) రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఒక కమిటీ నన్ను పూర్తిగా పరిశీలించి మార్పులు సూచించింది.చట్టం అమలుకు అవసరమైన నిధుల విషయమై అనేక చర్చలు జరిగాయి. ఎందుకంటే లక్షల్లో బడిలో చేరే విద్యార్థులకు నూతన పాఠశాలలు, మౌలిక వసతులు అవసరమయిన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించడానికి అత్యధిక నిధుల కల్పన అవసరం. 2008 నాటికి పార్లమెంటు సభ్యులు చట్టం తయారీ చేసే సమయం వచ్చిందని నిర్ణయించారు.

2009 ఎన్నికల తరువాత, కొలువుదీరిన నూతన ప్రభుత్వం ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లి, ఆగస్టు 2009లో నేను లోక్‌సభలో ఆమోదించబడి, రాష్ట్రపతి ఆమోదం పొందాను. అలా నేను చట్టం (Act) గా మారాను. ఈరోజు పిల్లలు పాఠశాలకు వెళ్ళడానికి చట్టపరమైన మార్గాలను కల్పించాను. కొత్త పాఠశాలల నిర్మాణానికి అవకాశం కల్పించాను. పిల్లలకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్‌లు అందేలా చూశాను.

స్టాండింగ్ కమిటీ : ఇది ఎంపీలతో కూడిన శాశ్వత కమిటీ. సభ్యులు మారవచ్చు, కానీ కమిటీ నిర్మాణం అలాగే ఉంటుంది. ఇది ప్రభుత్వ కార్యకలాపాలను పరిశీలిస్తుంది, సిఫార్సులు చేస్తుంది, మరియు ప్రభుత్వ చర్యలపై ప్రశ్నిస్తుంది.

AP SCERT

https://aravathiteacher.com

From bill to act – the process of lawmaking in the Parliament




Fig. 7.8. Process of lawmaking a simplified diagram to illustrate key steps.

Note: *All bills may not be referred to Committees.*

Reading: The origins are in the British Parliament. Many MPs were illiterate, so a clerk would read out the contents of the bill for the MPs to discuss. Today MPs read the bill before the discussions take place.

Clause: These are parts of a bill that explain the specific details of the bill; eg. RTE defines the age group to which it applies (6 to 14 years).

Gazette: This is an official government publication that announces legal documents and official information.


LET'S EXPLORE

Draw a small chart to show the process of how RTE became an act. What do you think the process would be if RTE had been tabled in the Lok Sabha?

AP SCERT

https://saraavathiteacher.com

బిల్లునుండి చట్టంవరకు – పార్లమెంటులో చట్టనిర్మాణ ప్రక్రియ



చిత్రం 7.8 చట్టం నిర్మాణ పక్రియ ప్రధాన దశలు చెప్పే సంక్షిప్త చిత్రం

గమనిక: అన్ని బిల్లులు తప్పనిసరిగా కమిటీలకు పంపబడవు.

రీడింగ్ : ఈ ప్రక్రియ బ్రిటన్ పార్లమెంట్ నుంచి వచ్చింది. అప్పట్లో అనేక మంది ఎంపీలు నిరక్షరాస్యులు , అందువల్ల పార్లమెంటు కార్యదర్శి బిల్లులోని విషయాలను చదివి వినిపించేవారు. ప్రస్తుత ఎంపీలు మాత్రం చర్చలు ప్రారంభించే ముందు బిల్లును పరిశీలిస్తున్నారు.

నిబంధన : బిల్లులోని ప్రతి భాగం, అందులోని నిర్దిష్ట నిబంధనలను వివరిస్తుంది. ఉదాహరణకు **RTE** చట్టం యొక్క వయస్సు పరిమితి (6–14 సంవత్సరాలు)ను పేర్కొంటుంది.

గెజిట్ : ఇది ప్రభుత్వ అధికారిక ప్రకటన పత్రం. ఇందులో చట్టపరమైన పత్రాలు మరియు అధికారిక సమాచారాన్ని ప్రకటిస్తారు.

అన్వేషిద్దాం

RTE ఒక చట్టంగా ఎలా మారిందో చూపించడానికి ఒక చార్టును గీయండి. **RTE**ను లోక్ సభలో ప్రవేశపెట్టే ఆ ప్రక్రియ ఎలా ఉంటుందని మీరు అనుకుంటున్నారు?

AP SCERT

https://aravathiteacher.com



DON'T MISS OUT



Some types of bills have to be tabled only in the Lok Sabha. One example is a 'Money Bill' that is concerned with financial matters (including taxation, government borrowing, etc.). It is essentially a draft law that can be introduced only in the Lok Sabha; however, the introduction of the bill requires the prior recommendation of the President.

3) Executive accountability

The Prime Minister and the Council of Ministers are part of the Union Executive. They are:

- **primarily responsible for implementing and enforcing laws and overseeing the effective running of the government;**
- **take decisions regarding the day-to-day functioning of the government based on the principles laid out in the Constitution and its laws;**
- **answerable to the Lok Sabha, through mechanisms like the Question Hour which require ministers to justify their actions and decisions. The Question Hour in the Lok Sabha is a select period (typically the first hour of a Parliam -entary session) where MPs can ask the ministers questions about government policies and activities. It is a process of the Parliament that holds the Executive 'accountable' (i.e., it must justify all actions and decisions). Special committees also hold meetings where ministries have to explain and answer questions about their policies. These committees may include MPs from different political parties.**

AP SCERT

The Parliament isn't always formal and serious. Sometimes, the atmosphere is set through poetry and humour!

Example 1: Verse in the Parliament

While presenting the Union Budget for the year 2025-26 on the 1st of February, 2025, Smt. Nirmala Sitharaman recited the following verse from *Tirukkural* (an ancient Indian treatise in Tamil on ethics and morality):

Vaanokki vaalum ulakellaam
Mannavan koalnokki vaalung kudi.

https://aravathiteacher.com



తప్పక తెలుసుకోండి



కొన్ని రకాల బిల్లులను ముందుగా లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. ఒక ఉదాహరణ 'ద్రవ్య బిల్లు', ఇది ఆర్థిక విషయాలకు సంబంధించినది (పన్నులు, ప్రభుత్వ రుణాలు మొదలైనవి). ఈ బిల్లు తప్పనిసరిగా లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టగల ముసాయిదా చట్టం; అయితే, బిల్లును ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి ముందస్తు సిఫార్సు అవసరం.

3) కార్యనిర్వాహక శాఖ జవాబుదారీతనం

ప్రధాన మంత్రి మరియు అతని మంత్రిమండలి కేంద్ర కార్యనిర్వాహక విభాగం లోనికి వస్తారు. వారి బాధ్యతలు:

- చట్టాలను అమలు చేయడం మరియు ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడపడం వీరి ప్రధాన బాధ్యత;
- రాజ్యాంగం మరియు చట్టాలలో పేర్కొన్న సూత్రాల ఆధారంగా ప్రభుత్వ రోజువారీ కార్యకలాపాలపై నిర్ణయాలు తీసుకోవడం;
- ప్రశ్నోత్తరాల సమయంలో వీరు లోక్‌సభలో అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది; ఇందులో మంత్రులు తాము చేపట్టిన చర్యలు, నిర్ణయాలకు తగిన వివరణ ఇవ్వాలి. ప్రశ్నోత్తరాల సమయం అనేది లోకసభలో నిర్దేశించిన ప్రత్యేక సమయం (సాధారణంగా సమావేశం ప్రారంభంలో మొదటి గంట కాలం), ఈ సమయంలో ఎంపీలు ప్రభుత్వ విధానాలు మరియు కార్యక్రమాలపై మంత్రులను ప్రశ్నించవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా కార్యనిర్వాహక శాఖను 'బాధ్యతాయుతంగా' ఉంచుతారు (అంటే, వారి చర్యలకు మరియు నిర్ణయానికి తగిన వివరణ ఇవ్వాల్సి వుంటుంది). ప్రత్యేక కమిటీలు కూడా సమావేశాలు నిర్వహిస్తాయి, అందులో మంత్రిత్వ శాఖలు తమ విధానాలపై వివరణలు ఇవ్వాలి మరియు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. ఈ కమిటీల్లో వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు సభ్యులుగా ఉండవచ్చు.

AP SCERT

పార్లమెంటు ఎప్పుడూ గంభీరంగా, అధికారికంగా మాత్రమే ఉండదు. కొన్నిసార్లు కవిత్వం, హాస్యం వాతావరణాన్ని మరింత సుహృద్భావంగా మారుస్తాయి !

ఉదాహరణ 1: పార్లమెంటులో కవితా పఠనం

2025 ఫిబ్రవరి 1న, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ, శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు **తిరుక్కురల్** (నైతికతపై ఆధారితమైన ప్రాచీన తమిళ గ్రంథం) నుంచి ఈ పద్యాన్ని చదివారు:

వానొక్కి వాలుమ్ ఉల్లకేల్లమ్

మన్నవన్ కాల్‌నొక్కి వాలుంగ్ కుడి

https://aravathiteacher.com

It means:

Just as living beings live expecting rains,
Citizens live expecting good governance.

On hearing this, there was an enthusiastic thumping of desks from the Treasury Benches.

Example 2: Humour in the Parliament

In 2011, during a spirited debate in the Lok Sabha, Parliamentarian Sushma Swaraj quoted a poetic verse to criticise the government:


"Tu idhar udhar ki na baat kar, yeh bata ki kafila kyun luta,
humein rahjano se gila nahi, teri rahbari ka sawal hai."

Don't change the topic, just say why the caravan was looted. We have no complaint with the robbers, but this is a question on your leadership.

In response, the then Prime Minister Dr. Manmohan Singh calmly replied with another poetic line:

"Maana ki teri deed ke qabil nahin hoon main, tu mera shauq tho dekh mera intezar tho dekh."

I admit that I am not worthy of your sight; you should look at my zeal and my perseverance.


REPORT NO.
162

PARLIAMENT OF INDIA
RAJYA SABHA

DEPARTMENT-RELATED PARLIAMENTTARY STANDING COMMITTEE ON HEALTH & FAMILY WELFARE

ONE HUNDRED SIXTY SECOND REPORT
ON
ACTION TAKEN BY THE GOVERNMENT ON THE RECOMMENDATIONS/OBSERVATIONS CONTAINED IN THE 156TH REPORT ON REVIEW OF NATIONAL AYUSH MISSION

(Presented to the Rajya Sabha on 20th December, 2024)
(Laid on the Table of Lok Sabha on 6th February, 2025)

Rajya Sabha Secretariat, New Delhi
December, 2024/Agrahayana, 1946 (Saka)

Fig. 7.9 Extract from a report of the standing commitee on Health and family welfare.

1.2 Co-location of Ayush facilities at Primary Health Centers (PHCs), Community Health Centers (CHCs) and District Hospitals (DHs) Recommendation:

1.2.1 The Committee, at this juncture, notices that in some states and UTs, a separate Department of Ayush has not been opened. The Committee, to boost the Ayush system and for better coordination in Ayush Healthcare, recommends the Ministry of Ayush to impress upon and persuade the States and UTs with no separate department of Ayush to create such a department for speedy development and implementation of Ayush sector and schemes respectively. **(Para 2.13 of the Report)**

Action Taken:

1.2.2 Public Health is being a state subject, creation of separate Department of Ayush in the States/UTs comes under purview of respective State/UT Governments.

APSCERT

https://aravathiteacher.com

శ్లోకం యొక్క అర్థం :

ప్రాణులు వర్షాల కోసం ఎలా ఎదురుచూస్తాయో, ప్రజలు అదే విధంగా మంచి పరిపాలనకై ఎదురుచూస్తారు.

ఈ పద్యం విన్న వెంటనే ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎంపీలు ఉత్సాహంతో బెంచీలను తట్టుతూ ఆమోదం వ్యక్తపరిచారు.

ఉదాహరణ 2: పార్లమెంటులో హాస్యం

2011లో, లోక్‌సభలో జరిగిన ఉత్సాహభరితమైన చర్చలో, పార్లమెంటు సభ్యురాలు సుష్మా స్వరాజ్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఒక కవితా పంక్తిని ఉటంకించారు:

తు ఇధర్ ఉధర్ కి న బాత్‌కర్, యహ్ బతాకి కఫిలా క్యోం లూటా,

హమే రెహ్‌జానోం నే గిలానహి, తేరి రహ్‌బారి కా సవాల్ హై

దీనికి తెలుగు అర్థం:


విషయం మార్చొద్దు, కారవాన్‌ను ఎందుకు దోచేశారో చెప్పండి.

దొంగలపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు; కానీ ఇది నీ నాయకత్వంపై ఉన్న ప్రశ్న

దీనికి ప్రతిగా, ఆ సమయంలో ప్రధానమంత్రి అయిన డా. మన్మోహన్ సింగ్ గారు ప్రశాంతంగా మరో కవితా పంక్తితో స్పందించారు : "మానా కి తేరే దీద్ కే కాబిల్ నహి హూమై, తూమేరా షౌక్ తో దేఖ్ మేరే ఇంతిజార్ తో దేఖ్"

"నీ దర్శనానికి నేను అర్హుడిని కాదని అంగీకరిస్తాను;

కానీ నా ఆసక్తిని, నీ కోసం నేను చూపుతున్న నిరీక్షణను గమనించు."


REPORT NO. 162

PARLIAMENT OF INDIA
RAJYA SABHA

DEPARTMENT-RELATED PARLIAMENTTARY STANDING COMMITTEE ON HEALTH & FAMILY WELFARE

ONE HUNDRED SIXTY SECOND REPORT
ON
ACTION TAKEN BY THE GOVERNMENT ON THE RECOMMENDATIONS/OBSERVATIONS CONTAINED IN THE 156TH REPORT ON REVIEW OF NATIONAL AYUSH MISSION

(Presented to the Rajya Sabha on 20th December, 2024)
(Laid on the Table of Lok Sabha on 6th February, 2025)

Rajya Sabha Secretariat, New Delhi
December, 2024/Agrahayana, 1946 (Saka)

చిత్రం 7.9 ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమస్థాయి సంఘం నివేదిక నుండి సంగ్రహించబడినది

1.2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు మరియు జిల్లా ఆసుపత్రులలో ఆయుష్ సౌకర్యాల స్థాపన కొరకు సిఫారసు:

1.2.1 కమిటీ గమనించిన దాని ప్రకారం, కొన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక ఆయుష్ శాఖ స్థాపించబడలేదు. ఆయుష్ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మరియు ఆయుష్ ఆరోగ్య సేవలలో మెరుగైన సమన్వయం కల్పించడానికి, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రత్యేక ఆయుష్ శాఖను ఏర్పాటు చేయాలని ప్రోత్సహించాలని కమిటీ సిఫారసు చేస్తోంది.

ఇది ఆయుష్ రంగం మరియు సంబంధిత పథకాల వేగవంతమైన అభివృద్ధి మరియు అమలుకు సహాయపడుతుంది.(రిపోర్ట్‌లోని పేరా 2.13)

ప్రతి చర్య:

1.2.2 ప్రజారోగ్యం రాష్ట్రాల అంశం కావున, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలల్లో ప్రత్యేక ఆయుష్ శాఖను ఏర్పాటు చేయడం సంబంధిత రాష్ట్ర/

AP SCERT

https://aravathiteacher.com

However. Ministry of Ayush has requested State/UT Governments in different meetings to create separate Directorates, deployment of manpower in SPMU & DPMU in the States/UTs for speedy development and implementation of NAM scheme As on date, separate Ayush Directorate is available in 24 States/UTs. (SPMU=state project management unit; DPMU=district project management unit)



LET'S EXPLORE



Given here is an extract from the report of meetings between the Standing Committee on Health and Family Welfare and the officers from the Ministry of Health and Family Welfare. Observe the screenshots above and discuss the following in small groups Who is reporting to whom? What is the subject that has been reviewed? Identify the Committee's recommendation. What is the government's reply?

4) Financial accountability

The Parliament approves and monitors government expenditure through the annual budget, and examining the distribution of funds to different ministries.



LET'S EXPLORE



Why do you think that Parliament keeps an eye on government expenditure? (*Hint: Whose money does the government spend?*)

The government is expected to provide the necessary information to Parliament in a timely and accurate manner.

EXECUTIVE FUNCTIONS OF PARLIAMENT

We have uncovered a few points on the role of the executive in the previous sections. We look at this a little more closely now.



DON'T MISS OUT



Part V of the Indian Constitution begins with Chapter I The Executive. It looks at the roles and responsibilities of the President, Vice President, and Council of Ministers, among others. It is in Chapter II that the role and functions of Parliament are listed. Why might this be so?

AP SCERT

https://aravathiteacher.com

కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల పరిధిలోకి వస్తుంది. అయితే, ఆయుష్ మంత్రిత్వ శాఖ వివిధ సమావేశాల్లో రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలను ప్రత్యేక ఆయుష్ డైరెక్టరేట్లు ఏర్పాటు చేయాలని, అలాగే పథకం వేగవంతమైన అభివృద్ధి మరియు అమలుకోసం యస్.పి.ఎం.యు మరియు డి.పి.ఎం.యు సిబ్బందిని నియమించాలని కోరింది. ప్రస్తుతానికి, 24 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలల్లో ప్రత్యేక ఆయుష్ డైరెక్టరేట్లు అందుబాటులో ఉన్నాయి.

(యస్.పి.ఎం.యు రాష్ట్ర కార్యక్రమ నిర్వహణ విభాగము, డి.పి.ఎం.యు జిల్లా కార్యక్రమ నిర్వహణ విభాగము)

అన్వేషిద్దాం

ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమంపై స్టాండింగ్ కమిటీ మరియు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారుల మధ్య జరిగిన సమావేశాల నివేదిక నుండి ఒక సారాంశం ఇక్కడ ఇవ్వబడింది. పైన ఉన్న స్క్రీన్‌షాట్‌లను గమనించి, కింది వాటిని చిన్న సమూహాలలో చర్చించండి. ఎవరు ఎవరికి నివేదిస్తున్నారు? సమీక్షించబడిన విషయం ఏమిటి? కమిటీ సిఫార్సును గుర్తించండి. ప్రభుత్వం యొక్క సమాధానం ఏమిటి?

4) ఆర్థిక బాధ్యత

పార్లమెంట్ ప్రభుత్వం చేసే వ్యయాలను వార్షిక బడ్జెట్ ద్వారా ఆమోదిస్తుంది మరియు పర్యవేక్షిస్తుంది. అలాగే, వివిధ మంత్రిత్వశాఖలకు నిధులు ఎలా కేటాయించబడుతున్నాయి అనే విషయాన్ని కూడా పరిశీలిస్తుంది.

అన్వేషిద్దాం

ప్రభుత్వ ఖర్చులను పార్లమెంటు ఎందుకు గమనిస్తుందని మీరు అనుకుంటున్నారు?

(సూచన: ప్రభుత్వం ఎవరి డబ్బును ఖర్చు చేస్తుంది?)

ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని నిర్దేశిత సమయంలో మరియు ఖచ్చితమైన సమాచారాన్ని పార్లమెంట్‌కు అందించాల్సి ఉంటుంది.

పార్లమెంట్ యొక్క కార్యనిర్వాహక విధులు

ఇప్పటి వరకు ముందు భాగాల్లో కార్యనిర్వాహక వ్యవస్థ పాత్ర గురించి కొన్ని అంశాలను చూశాము. ఇప్పుడు వాటిని కొంచెం మరింత వివరంగా పరిశీలిద్దాం.

తప్పక తెలుసుకోండి

భారత రాజ్యాంగంలోని భాగం V అధ్యాయం- I కార్యనిర్వాహక శాఖతో ప్రారంభమవుతుంది. ఈ అధ్యాయంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, మంత్రివర్గం తదితరుల పాత్రలు మరియు బాధ్యతలను వివరించారు. అధ్యాయం - II లో పార్లమెంట్ యొక్క పాత్ర మరియు విధులను జాబితాలో పేర్కొన్నారు. ఇలా ఎందుకు చేశారు?

AP SCERT

https://aravathiteacher.com

1) The President

The President is the Head of State and the nominal head of the Executive. The Prime Minister and the Council of Ministers are responsible for running the government. The President appoints the Prime Minister and other ministers, summons the Parliament, and gives assent to bills, among other functions. The Council of Ministers aids and advises the President. However, in specific circumstances, the President can exercise discretionary powers, particularly during political crises, like when no party holds a clear majority in a Lok Sabha election.

2) The Primeminister and the Council of Ministers

The Prime Minister is the de facto executive authority in India's Parliamentary system. The President appoints the leader of the majority party or coalition in the Lok Sabha as the Prime Minister. The Prime Minister serves with the support of the majority of the MPs in the Lok Sabha.

The Prime Minister's key functions include:

- Leading the Council of Ministers
- Advising the President
- Coordinating the work of different ministries
- Shaping national policies

The Prime Minister and the Council of Ministers take decisions and run the government. They are collectively responsible to the Lok Sabha. Most of the bills that come to the Parliament for discussion are initiated by the government. A permanent group of officials — called 'civil servants' help in implementing laws and policies. These officers, often called administrators or bureaucrats, work under the direction of ministers and ensure that government departments function smoothly.

LET'S EXPLORE

If the Executive is part of the Legislature, how do we say that there is separation of power?
(Hint: revisit the section on legislature above)

DON'T MISS OUT

In 1956, Railway Minister Lal Bahadur Shastri resigned after a train accident. Although he was not blamed for the accident, he believed that a minister must take moral responsibility for anything that happens in their ministry. He offered his resignation to the then Prime Minister Jawaharlal Nehru; Nehru declined at first, but Shastri insisted. Finally, his resignation was accepted.



Fig. 7.10. Lal Bahadur Shastri
(Minister for Railways and later Prime Minister of India)

APSCERT

https://aravathiteacher.com

1) రాష్ట్రపతి

రాష్ట్రపతి దేశానికి అధినేత మరియు కార్యనిర్వాహక శాఖకు నామమాత్రపు అధిపతి. ప్రభుత్వాన్ని నడిపే ప్రధాన బాధ్యత ప్రధాన మంత్రి మరియు మంత్రివర్గం పైనే ఉంటుంది.రాష్ట్రపతికి కొన్ని ముఖ్యమైన విధులు ఉన్నాయి. ప్రధాన మంత్రిని మరియు ఇతర మంత్రులను నియమించడం. పార్లమెంట్‌ను సమావేశపరచడం. బిల్లులను ఆమోదించడం. మరికొన్ని ఇతర విధులను కూడా నిర్వర్తిస్తారు. మంత్రివర్గం రాష్ట్రపతికి తన విధుల నిర్వహణలో సూచనలు, సలహాలు ఇస్తుంది. అయితే, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ప్రత్యేకించి రాజకీయ సంక్షోభాలు వచ్చినప్పుడు, ఉదాహరణకు లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానప్పుడు రాష్ట్రపతి విచక్షణాత్మక నిర్ణయాధికారాలు ఉపయోగించగలరు.

2) ప్రధానమంత్రి మరియు మంత్రి మండలి

భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో ప్రధానమంత్రి వాస్తవ కార్యనిర్వాహక అధికారం కలిగి ఉంటారు. లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా సంకీర్ణ నాయకుడిని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమిస్తారు. లోక్‌సభలోని మెజారిటీ ఎంపీల మద్దతుతో ప్రధాన మంత్రి పనిచేస్తారు.

ప్రధాన మంత్రి కీలక విధులు:

- మంత్రి మండలికి నాయకత్వం వహించడం
- రాష్ట్రపతికి పలు విషయాలలో సలహాలు ఇవ్వడం
- వివిధ మంత్రిత్వ శాఖల పనితీరును సమన్వయం చేయడం
- జాతీయ విధానాలను రూపొందించడం

ప్రధానమంత్రి మరియు మంత్రి మండలి సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు ప్రభుత్వాన్ని నడిపిస్తారు. వారు లోక్‌సభకు బాధ్యత వహిస్తారు. చర్చ కోసం పార్లమెంటుకు వచ్చే బిల్లులలో ఎక్కువ భాగం ప్రభుత్వమే ప్రారంభిస్తుంది. సివిల్ సర్వీస్ అధికారులు అని పిలువబడే శాశ్వత అధికారుల బృందం చట్టాలు మరియు విధానాలను అమలు చేయడంలో సహాయపడుతుంది. అడ్మినిస్ట్రేటర్లు లేదా బ్యూరో క్రాట్‌లు అని పిలువబడే ఈ అధికారులు మంత్రుల ఆదేశాల మేరకు పనిచేస్తారు మరియు ప్రభుత్వ విభాగాలు సజావుగా పనిచేసేలా చూస్తారు.

అన్వేషిద్దాం

కార్యనిర్వాహక వర్గం శాసనసభలో ఒక భాగమైతే, అధికార విభజన ఉందని ఎలా చెబుతాము? (సూచన: శాసనసభ విభాగాన్ని మళ్ళీ చూడండి)

తప్పక తెలుసుకోండి

లాల్ బహదూర్ శాస్త్రి (రైల్వే శాఖ మంత్రి, తరువాత భారతదేశ ప్రధానమంత్రి)1956లో, రైల్వే మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి ఒక రైలు ప్రమాదం జరిగిన తరువాత తన పదవికి రాజీనామా చేశారు. ఆ ప్రమాదానికి ఆయనను ఎవరూ విమర్శించనప్పటికీ, తన మంత్రిత్వ శాఖలో జరిగే ఏ విషయానికైనా మంత్రి నైతిక బాధ్యత వహించాలి అని ఆయన నమ్మేవారు. అందుకే, ఆయన తన రాజీనామాను ఆ సమయంలోని ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారికి సమర్పించారు.మొదట నెహ్రూ దాన్ని తిరస్కరించినప్పటికీ, శాస్త్రి గారు పట్టుబట్టడంతో చివరికి, ఆయన రాజీనామాను ఆమోదించారు.



(చిత్రం 7.10 లాల్‌బహదూర్ శాస్త్రి రైల్వేశాఖ మంత్రి మరియు మాజీ ప్రధానమంత్రి – భారతదేశం)

AP SCERT

https://aravathiteacher.com

Differences Between the Legislature and the Executive

It is important to understand some key differences between the Legislature and the Executive. The following table briefly summarises the distinctions.

Aspect	Legislature	Executive
Composition	The Parliament of India is the supreme legislative body of the country, composed of the President, the Lok Sabha and the Rajya Sabha.	The Executive is composed of the President, the Vice-President, and the Council of Ministers headed by the Prime Minister.
Main Role	Making laws and overseeing the work of the Executive	Enforcing the laws made by the Legislature
Functions	Can introduce some bills in the Parliament	Most of the bills are introduced by the Executive in the Parliament
	Keeps a check on the activities of the Executive by asking questions and seeking explanations	Provides information and explanations to the Legislature on its decisions and actions. Aids and advises the President on important matters, including calling sessions of Parliament.
	Sanctions all government-related expenses	Prepares and implements the budget approved by Parliament.
	Consults different Parliamentary committees	Can function independently in day-to-day matters and may consult committees when required.

AP SCERT

https://aravathiteacher.com

శాసననిర్మాణ శాఖ మరియు కార్యనిర్వాహక శాఖ మధ్య తేడాలు

శాసననిర్మాణ శాఖ మరియు కార్యనిర్వాహక శాఖ మధ్య ఉన్న కొన్ని ముఖ్యమైన తేడాలను అర్థం చేసుకోవడం అవసరం. క్రింద ఉన్న పట్టిక ఈ తేడాలను సంక్షిప్తంగా చూపిస్తుంది.

అంశం	శాసన నిర్మాణ శాఖ	కార్యనిర్వాహక శాఖ
కూర్పు	భారత పార్లమెంట్ దేశంలో అత్యున్నత చట్టసభ. ఇది రాష్ట్రపతి, లోక్‌సభ మరియు రాజ్యసభతో కూడి ఉంటుంది.	కార్యనిర్వాహక శాఖ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, మరియు ప్రధాన మంత్రి నాయకత్వంలోని మంత్రివర్గంతో కూడి ఉంటుంది.
ప్రధాన పాత్ర	చట్టాలను రూపొందించడం మరియు కార్యనిర్వాహక శాఖ పనిని పర్యవేక్షించడం	శాసనసభ రూపొందించిన చట్టాలను అమలు చేయడం
విధులు	కొన్ని బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగలదు	బిల్లులను ప్రభుత్వం (కార్యనిర్వాహక శాఖ) పార్లమెంట్‌లో ప్రవేశపెడుతుంది
	కార్యనిర్వాహక శాఖ కార్యకలాపాలను ప్రశ్నలు అడిగి, వివరణలు కోరుతూ పర్యవేక్షిస్తుంది	తీసుకున్న నిర్ణయాలు మరియు చర్యలపై శాసన నిర్మాణసభకు సమాచారం, వివరణలు అందిస్తుంది. పార్లమెంటును సమావేశ పరచడంతో సహా, ముఖ్యమైన అంశాలపై రాష్ట్రపతికి సహకారం, సలహాలను అందిస్తుంది.
	ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ఖర్చులను ఆమోదిస్తుంది	పార్లమెంట్ ఆమోదించిన బడ్జెట్‌ను రూపొందిస్తుంది. అమలు చేస్తుంది
	వివిధ పార్లమెంటరీ కమిటీలను సంప్రదిస్తుంది.	రోజువారీ పనుల్లో స్వతంత్రంగా పనిచేస్తుంది. అవసరమైతే కమిటీలను సంప్రదిస్తుంది

AP SCERT

https://aravathiteacher.com

The Judiciary - Role of Checks and Balance

The Judiciary is the branch of government that is responsible for interpreting and applying the laws of the land, including in specific cases of disputes. The Judiciary functions through a system of courts and plays a pivotal role in maintaining the democratic nature of society and governance. The Judiciary acts as the custodian of the Constitution, ensuring that all branches of the government operate within the principles and parameters enshrined in the Constitution. It keeps a check on the effective functioning of society and institutions of the government by interpreting laws, resolving disputes, and safeguarding fundamental rights.

The Constitution not only describes how the Legislature and Executive are given power to govern the country, but it also lists the specific responsibilities of these organs. To ensure that the powers of the Legislature are used properly and responsibilities are followed, the Judiciary is given the unique and critical responsibility of checking that the laws passed by Parliament have not violated the Constitutional framework. Similarly, if a violation of the Constitution occurs when the laws are implemented by the Executive, the Judiciary again has the power to step in. Just as the Parliament functions through its Legislature and the Executive arms, the Judiciary functions through its Courts.

In this chapter, we have explored how the organs within the Parliament balance making of the law and executing it, and how the Judiciary checks these actions. These are all examples of the separation of powers and the system of checks and balances among the Legislature, the Executive, and the Judiciary, ensuring that no one organ becomes too powerful.

APSCERT



LET'S EXPLORE



→ What might happen if one of the organs Legislature, Executive, Judiciary had all the power? How could it affect the rights of people? Discuss with your classmates how each organ checks the others. For example, how does the Legislature question the actions of the Executive? How does the Judiciary make sure that laws and government actions respect the Constitution? Do you think there might be ways in which the actions of the Judiciary itself are reviewed?

→ Can you find examples where the Judiciary has asked lawmakers to review a law?

We will learn more about the Judiciary in a later.

https://aravathiteacher.com

న్యాయవ్యవస్థ – నియంత్రణ, సమతుల్యత

న్యాయవ్యవస్థ అనేది దేశంలోని చట్టాలను వ్యాఖ్యానించడం మరియు అన్వయించడం అనే దానికి బాధ్యత వహించే ప్రభుత్వ శాఖ. వివాదాలున్న నిర్దిష్ట కేసుల్లో కూడా న్యాయవ్యవస్థే తీర్పు ఇస్తుంది. న్యాయవ్యవస్థ కోర్టుల వ్యవస్థ ద్వారా పనిచేస్తుంది మరియు ప్రజాస్వామ్య సమాజం, పాలన స్వభావం నిలకడగా ఉండేలా కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రాజ్యాంగానికి రక్షకుడుగా వ్యవహరిస్తుంది.అంటే ప్రభుత్వం యొక్క ప్రతి శాఖ కూడా రాజ్యాంగంలో పొందుపరచిన సిద్ధాంతాలు, పరిమితులకు లోబడి పనిచేసేటట్లు చూస్తుంది. న్యాయవ్యవస్థ చట్టాలను అన్వయించడం, వివాదాలను పరిష్కరించడం, ప్రాథమిక హక్కులను రక్షించడం ద్వారా సమాజం, ప్రభుత్వ సంస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పర్యవేక్షిస్తుంది.

రాజ్యాంగం శాసన నిర్మాణశాఖ మరియు కార్యనిర్వాహక శాఖ దేశ పాలనకు అవసరమైన అధికారాలను ఇవ్వడమే కాకుండా, అవి నిర్వర్తించవలసిన బాధ్యతలను కూడా నిర్దిష్టంగా వివరిస్తుంది. ఈ అధికారాలు సరైన విధంగా ఉపయోగించబడేలా వివరిస్తుంది. ఇది సమాజం యొక్క ప్రజాస్వామ్య స్వభావమును పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది మరియు బాధ్యతలు నెరవేరుతున్నాయో తెలుసుకోవడం కోసం, న్యాయవ్యవస్థకు ఒక విశిష్టమైన మరియు కీలకమైన శక్తి ఉంది. అది పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు రాజ్యాంగ పరిమితులకు లోబడి వున్నాయా లేదా అని తనిఖీ చేసే భాధ్యత న్యాయ వ్యవస్థకు ఇవ్వబడింది. అలాగే, కార్యనిర్వాహక శాఖ చట్టాలను అమలు చేసే సమయంలో రాజ్యాంగ ఉల్లంఘన జరిగితే, న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునే అధికారాన్ని కలిగి ఉంది. పార్లమెంట్ శాసన నిర్మాణశాఖ కార్యనిర్వాహక శాఖల ద్వారా పనిచేసినట్లే, అలాగే న్యాయవ్యవస్థ కోర్టుల ద్వారా పనిచేస్తుంది.

ఈ అధ్యాయంలో, పార్లమెంట్‌లోని శాఖలు చట్టం రూపొందించడం, దాన్ని అమలు చేయడం వంటి బాధ్యతలను ఎలా సమతుల్యం చేస్తున్నాయో, అలాగే న్యాయవ్యవస్థ ఈ చర్యలను ఎలా పర్యవేక్షిస్తున్నదో చూశాం. అధికార విభజన మరియు నియంత్రణ మరియు సమతుల్యతల వ్యవస్థలు దీనికి ఉదాహరణలు. ఇవి కలిసి పనిచేసి, ఏ ఒక్క శాఖ కూడా అత్యధిక శక్తి కలిగినదిగా మారకుండా నిరోధిస్తాయి.

అన్వేషిద్దాం

→ శాసన, కార్యనిర్వాహక, లేదా న్యాయవ్యవస్థ అనే అంగాలలో ఒకదానికి పూర్తి అధికారం ఉంటే ఏమి జరగవచ్చు? అది ప్రజల హక్కులను ఎలా ప్రభావితం చేస్తుంది? వీటిలో ప్రతి అంగం మిగతా వాటిని ఎలా నియంత్రిస్తుందో మీతోటి విద్యార్థులతో చర్చించండి. **ఉదాహరణకు:** శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ చర్యలను ఎలా ప్రశ్నిస్తుంది? న్యాయవ్యవస్థ చట్టాలు మరియు ప్రభుత్వ చర్యలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయో లేదో ఎలా నిర్ధారిస్తుంది? న్యాయవ్యవస్థ చర్యలను కూడా పరిశీలించే మార్గాలు ఉన్నాయని మీరు భావిస్తున్నారా?

→ న్యాయవ్యవస్థ, చట్టసభ సభ్యులను ఒక చట్టాన్ని పునర్విమర్శించమని కోరిన కొన్ని ఉదాహరణలను మీరు తెలియజేయగలరా?

న్యాయవ్యవస్థ గురించి మనం తరువాత మరింత తెలుసుకుందాం.

AP SCERT


https://aravathiteacher.com

Legislative and Executive Functions At The State Level

As discussed, the Union Government has a Parliament with legislative and executive functions. Similarly, each state has its own legislature and executive, called its 'State Assembly'. Just as the Parliament has Members of Parliament (MPs) who make laws, there are Members of Legislative Assembly (MLAs) who formulate laws on subjects that are on the 'State List' and on the 'Concurrent List'.

Union List, State List, and Concurrent List

The Constitution has lists that help to clarify the areas on which the Union and State governments can exclusively legislate, called the Union List and the State List, respectively. There is also a Concurrent List that has subjects on which both the Union and State governments can legislate. However, in the case that the Union government legislates on a subject in the Concurrent List, the state government is bound to follow it. In the case of RTE, for example, the Act is applicable all over India even though education is in the Concurrent List.



CONCURRENT LIST
Specific matters, like education and environmental policy, require collaboration between the union and states, exhibiting the interdependent nature of federalism.

Fig. 7.11

Parallel Structure of Union and State Governments in India

The structure at the state-level imitates the one at the union-level. You can see this structure across both levels in the table:

Feature	Union Government	State Government
Constitutional Head	The President of India elected by an electoral college	Governor of the State appointed by the President
Term of Office (Head)	5 years	5 years
Executive Head	The nominal head is the President, but the Prime Minister is the *de facto* executive authority at the centre	The nominal head is the Governor, but the Chief Minister is the *de facto* executive authority of the state

AP SCERT


https://aravathiteacher.com

రాష్ట్ర స్థాయిలో శాసనశాఖ మరియు కార్యనిర్వాహకశాఖ విధులు

ఇంతముందు చర్చించినట్లుగా, కేంద్ర ప్రభుత్వానికి శాసన నిర్మాణశాఖ విధులు మరియు కార్యనిర్వాహక విధులు కలిగిన పార్లమెంటు ఉంది. అదేవిధంగా, ప్రతి రాష్ట్రానికి దాని స్వంత శాసననిర్మాణశాఖ మరియు కార్యనిర్వాహక వ్యవస్థ ఉంటుంది. దీనిని 'రాష్ట్ర అసెంబ్లీ' అని పిలుస్తారు. పార్లమెంటులో చట్టాలను రూపొందించే పార్లమెంటు సభ్యులు (**MP**లు) ఉన్నట్లే, 'రాష్ట్ర జాబితా' మరియు 'ఉమ్మడి జాబితాలో' ఉన్న అంశాలపై చట్టాలను రూపొందించే శాసనసభ సభ్యులు (**MLA**లు) ఉంటారు.

కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా

రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి అంశాలపై ప్రత్యేకంగా చట్టాలు చేయగలవో ఆ రంగాలను స్పష్టం చేయడానికి జాబితాలు వున్నాయి. కేంద్రం చట్టాలు చేయగల అంశాల జాబితాను కేంద్ర జాబితా అని, రాష్ట్రాలు చట్టాలు చేయగల అంశాల జాబితాను రాష్ట్ర జాబితా అని పిలుస్తారు. వీటికి అదనంగా, ఉమ్మడి జాబితాలో కేంద్రం మరియు రాష్ట్రాలు రెండూ చట్టాలు చేయగల అంశాలు ఉంటాయి. అయితే, ఉమ్మడి జాబితాలో ఏదైనా అంశంపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే, ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర చట్టాన్ని తప్పనిసరిగా అనుసరించాలి. ఉదాహరణకు, విద్యాహక్కు చట్టం భారతదేశం మొత్తానికి వర్తిస్తుంది, ఎందుకంటే విద్య అనే అంశం ఉమ్మడి జాబితాలో గల అంశం కనుక, కేంద్రం చేసిన ఈ చట్టాన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి.



ఉమ్మడి జాబితా

కొన్ని ప్రత్యేక అంశాలు విద్య, పర్యావరణ విధానాలు సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయి.

Fig. 7.11

భారతదేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమాంతర నిర్మాణం

రాష్ట్ర స్థాయిలో ఉన్న ప్రభుత్వ నిర్మాణం కేంద్ర స్థాయి ప్రభుత్వ నిర్మాణాన్ని అనుసరిస్తుంది. ఈ నిర్మాణం కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలలో ఎలా సమాంతరంగా ఉందో క్రింది పట్టికలో చూడవచ్చు.

లక్షణం	కేంద్ర ప్రభుత్వం	రాష్ట్ర ప్రభుత్వం
రాజ్యాంగ అధినేత	భారత రాష్ట్రపతి ఎలక్టోరల్ కాలేజి పద్ధతిద్వారా ఎన్నుకోబడతారు.	రాష్ట్ర గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తారు.
పదవీకాలం	5 సంవత్సరాలు	5 సంవత్సరాలు
కార్యనిర్వాహక అధినేత	రాష్ట్రపతి నామమాత్ర కార్యనిర్వాహక అధినేత కానీ వాస్తవిక కార్యనిర్వాహక అధికారం ప్రధాన మంత్రికి ఉంటుంది.	గవర్నర్ నామమాత్ర అధినేత కానీ వాస్తవిక కార్యనిర్వాహక అధికారం ముఖ్యమంత్రికి ఉంటుంది.

AP SCERT

https://aravathiteacher.com

Selection of Executive	Leader of majority party/ coalition in Lok Sabha	Leader of majority party/ coalition in Vidhan Sabha
Council of Ministers	Selected by Prime Minister	Selected by Chief Minister
Responsibility	Collectively responsible to Lok Sabha	Collectively responsible to Vidhan Sabha
Legislature Structure	Bicameral - Lok Sabha and Rajya Sabha	Can be unicameral (Vidhan Sabha only) or bicameral (Vidhan Sabha and Vidhan Parishad)
Lower House	Lok Sabha (House of thePeople)	Vidhan Sabha (LegislativeAssembly)
Upper House	Rajya Sabha (Council of States)	Vidhan Parishad (Legislative Council) - in some states only
Term of Lower House	5 years	5 years
Presiding Officer (Lower House)	Speaker	Speaker
Legislative Powers	Makes laws on subjects in Union List and Concurrent List	Makes laws on subjects in State List and Concurrent List
Financial Powers	Money bills originate only in Lok Sabha	Money bills originate only inVidhan Sabha

AP SCERT

Structure of State Legislatures

Unlike the Centre, the State legislatures can be 'unicameral' (having only one house) or 'bicameral' (having two houses). The legislative assembly is called the *Vidhan Sabha*, and the legislative council (the upper house) is called the *Vidhan Parishad*. The states having a bicameral system are Andhra Pradesh, Bihar, Karnataka, Maharashtra, Telangana, and Uttar Pradesh, while the remaining states have a unicameral system.

https://aravathiteacher.com

కార్యనిర్వాహక నాయకుడి ఎంపిక	లోక్‌సభలో మెజారిటీ ఉన్న పార్టీ / కూటమి నాయకుడు	విధాన సభలో మెజారిటీ ఉన్న పార్టీ/ కూటమి నాయకుడు
మంత్రివర్గం	ప్రధాన మంత్రి ఎంపిక చేస్తారు	ముఖ్యమంత్రి ఎంపిక చేస్తారు
బాధ్యత	లోక్‌సభకు సమిష్టిగా బాధ్యత వహించాలి	విధాన సభకు సమిష్టిగా బాధ్యత వహించాలి
విధానసభ నిర్మాణం	ద్విసభ వ్యవస్థ లోక్‌సభ, రాజ్యసభ	విధాన సభ (లెజిస్లేటివ్ అసెంబ్లీ)
దిగువ సభ	లోక్‌సభ (ప్రజల సభ)	ఏకసభ వ్యవస్థ (విధాన సభ మాత్రమే) లేదా ద్విసభ వ్యవస్థ (విధాన సభ, విధాన పరిషత్)
ఎగువ సభ	రాజ్యసభ (రాష్ట్రాల మండలి)	విధాన పరిషత్ (లెజిస్లేటివ్ కౌన్సిల్) కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఉన్నాయి
దిగువ సభ పదవీకాలం	5 సంవత్సరాలు	5 సంవత్సరాలు
అధ్యక్షులు	స్పీకర్	స్పీకర్
చట్టనిర్మాణ అధికారాలు	కేంద్ర జాబితా మరియు ఉమ్మడి జాబితాలోని అంశాలపై చట్టాలు చేస్తుంది.	రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితాలోని అంశాలపై చట్టాలు చేస్తుంది.
ఆర్థిక అధికారాలు	ఆర్థిక బిల్లులు లోక్‌సభలోనే ప్రవేశపెట్టాలి	ఆర్థిక బిల్లులు విధాన సభలోనే ప్రవేశపెట్టాలి

AP SCERT

శాసనసభల నిర్మాణం

కేంద్ర ప్రభుత్వానికి భిన్నంగా, రాష్ట్ర శాసనసభలు ఏకసభా వ్యవస్థ లేదా ద్విసభా వ్యవస్థగా ఉండవచ్చు. రాష్ట్ర శాసనసభ యొక్క దిగువ సభను విధాన సభ / రాష్ట్ర శాసన సభ అంటారు. ఎగువ సభను విధాన పరిషత్ అంటారు. ద్విసభా విధానం అమలులో ఉన్న రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్. మిగతా రాష్ట్రాలకు ఏకసభా వ్యవస్థ మాత్రమే ఉంది.

https://aravathiteacher.com



Fig. 7.12. Vidhana Soudha houses the legislature in Karnataka.This building was envisioned by Kengal Hanumanthaiah, who was a freedom fighter and a member of the Constituent Assembly,Chief Minister of Karnataka, and later a Member of Parliament.

LET'S EXPLORE

What type of legislature does your state have?

Challenges to the Effective Functioning of the Legislatures

As discussed, the Indian legislature (including the Parliament at the Centre and the State Assemblies) has the critical and vital role of enacting laws, overseeing administrative processes, and approving the budget. It also provides a platform for discussing national policies, development plans, international relations, and addressing public grievances. However, the legislature also faces several challenges in its effective functioning. Some of these can include regular absenteeism of members, noncooperative conduct or communication of members, reduced quality of important debates, and disruptions of the Question Hour.

The Parliament typically meets three times a year. These meetings are called 'sessions' Budget Sessions, Monsoon Sessions and Winter Sessions. Each of these has 'sittings', where the Parliament meets to deliberate upon proposed laws, discuss important matters of governance, and seek explanations from the Executive on its decisions and actions. Usually, the Parliament sits for 6 hours a day during sessions. This can be extended on special occasions or when there is a need to complete urgent business. The State Assemblies too, have similar schedules.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 7.12. కర్ణాటక శాసనసభను విధాన సౌధ అని పిలుస్తారు. స్వాతంత్ర్య సమరయోధుడు మరియు రాజ్యాంగ సభ సభ్యుడు, కర్ణాటక ముఖ్యమంత్రి మరియు తరువాత పార్లమెంటు సభ్యుడు అయిన కెంగల్ హనుమంతయ్య ఈ భవనాన్ని నిర్మించారు .

అన్వేషిద్దాం

మీ రాష్ట్రంలో ఎటువంటి శాసనసభా వ్యవస్థ వుంది ?

శాసన నిర్మాణ శాఖల సమర్థవంతమైన కార్యకలాపాల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు

ఇంతకు ముందు చర్చించినట్టుగా, భారత శాసన నిర్మాణశాఖ(కేంద్రంలోని పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభలు) చట్టాలను రూపొందించడం, పరిపాలనా ప్రక్రియలను పర్యవేక్షించడం, మరియు బడ్జెట్‌ను ఆమోదించడం వంటి అత్యంత ముఖ్యమైన పాత్రలను నిర్వహిస్తుంది. అదే విధంగా, జాతీయ విధానాలు, అభివృద్ధి ప్రణాళికలు, అంతర్జాతీయ సంబంధాలు, మరియు ప్రజా సమస్యలను చర్చించే ఒక వేదిక కూడా. అయితే, శాసన నిర్మాణశాఖ తమ పనిని సమర్థవంతంగా నిర్వహించడంలో కొన్ని ప్రధాన సవాళ్లను ఎదుర్కుంటున్నాయి. వీటిలో తరచుగా సభ్యులు గైర్హాజరు కావడం, సభ్యుల మధ్య సహకారం లేకపోవడం, సమాచార మార్పిడి అంతరాయం ముఖ్యమైన అంశాల చర్చల నాణ్యత తగ్గడం మరియు ప్రశ్నోత్తరాల సమయానికి అంతరాయం కలగడం వంటివి ప్రధానమైనవి.

పార్లమెంట్ సాధారణంగా సంవత్సరానికి మూడు సార్లు సమావేశమవుతుంది. వీటిని **సెషన్స్** (సమావేశాలు) అంటారు. ఇవి బడ్జెట్ సమావేశాలు, వర్షాకాల సమావేశాలు మరియు శీతాకాల సమావేశాలు. వీటిలో ప్రతి ఒక్క సమావేశంలోనూ పార్లమెంట్ ప్రతిపాదిత చట్టాలపై చర్చిస్తుంది. పాలనకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను చర్చిస్తుంది. మరియు దాని నిర్ణయాలు మరియు చర్యలపై కార్యనిర్వాహకుడి నుండి వివరణలు కోరుతుంది. సాధారణంగా, పార్లమెంటు సమావేశాల సమయంలో రోజుకు 6 గంటలు సభ జరుగుతుంది. దీనిని ప్రత్యేక సందర్భాలలో లేదా అత్యవసర విధాన నిర్ణయాలను పూర్తి చేయాల్సిన అవసరం వచ్చినప్పుడు పొడిగించవచ్చు. రాష్ట్ర అసెంబ్లీలు కూడా ఇలాంటి షెడ్యూల్‌లను కలిగి ఉంటాయి.

AP SCERT

https://aravathiteacher.com

Productivity: In the Parliamentary context, productivity is measured by the number of hours either the Lok Sabha or Rajya Sabha actually functioned against the time it was scheduled to.

LET'S EXPLORE

→ Study the data given in the following table. What conclusions can you draw about the functioning of Parliament over time? Compile data for more recent years.

Period of Lok Sabha	Number of sessions	Number of sittings
1st Lok Sabha (1952-1957)	14	677
2nd Lok Sabha (1957-1962)	16	567
10th Lok Sabha (1991-1996)	16	423
13th Lok Sabha (1999-2004)	14	356

→ Read the following statement of the former chairman of the Rajya Sabha, M. Venkaiah Naidu given in 2021: "...the productivity of Rajya Sabha during 2004-14 has been about 78% and it declined to about 65% since then. Of the 11 sessions [that he presided over], four of them clocked low productivity of 6.80%, 27.30%, 28.90% and 29.55%; during the year 2018, the Rajya Sabha recorded the lowest ever productivity of 35.75% under the impact of disruptions." What conclusions can you draw from this statement? What implications does this have for the role that the Rajya Sabha is expected to play?

The Parliament and the State Assemblies have been envisioned as spaces for thoughtful debates and discussions where laws are made in the interest of the people. However, when debates are disrupted, sessions are cut short and some bills take years to be discussed and passed, it becomes a matter of concern.

LET'S EXPLORE

→ Take up a small group project. Compile data regarding the functioning of the legislature in your state or union territory.

→ Seek an appointment with an MLA and gather information about challenges with respect to the state legislature.

Concerns have been expressed by sections of the society about the fact that a substantial proportion of their representatives in the Lok Sabha have criminal cases against them, and that many sessions are marked by angry or biased debates that do not seriously address issues affecting the people.The media also plays an important role in communicating the concerns of the electorate. These cartoons express them with humour, a practice common to all healthy democracies.

AP SCERT

https://aravathiteacher.com

ఉత్పాదకత : పార్లమెంటరీ విధానంలో లోక్‌సభ లేదా రాజ్యసభ పనిచేయడానికి నిర్ణయించిన సమయంతో పోలిస్తే, అవి వాస్తవానికి ఎన్ని గంటలు పనిచేశాయనే దాని ఆధారంగా ఉత్పాదకతను కొలుస్తారు.

అన్వేషిద్దాం

→ క్రింద ఇచ్చిన పట్టికలోని సమాచారాన్ని అధ్యయనం చేయండి. ఆ పై మీరు పార్లమెంటు యొక్క పనితీరు పై ఏమని తీర్మానిస్తారు. ఇటీవలి సంవత్సరాలకు సంబంధించిన సమాచారంతో పూర్తి చేయండి. పార్లమెంట్ యొక్క కార్యకలాపాలు, నిర్ణయాలు కాలక్రమంలో ఏమైనా మారాయా?

లోక్‌సభ కాలం	సమావేశాల సంఖ్య	సభల సంఖ్య
1వ లోకసభ (1952-1957)	14	677
2వ లోకసభ (1957-1962)	16	567
10వ లోకసభ (1991-1996)	16	423
13వ లోకసభ (1999-2004)	14	356

→ రాజ్యసభ మాజీ చైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు 2021 లో ఇచ్చిన ఈ క్రింది ప్రకటనను చదవండి:
"2004–14లో రాజ్యసభ ఉత్పాదకత దాదాపు 78% ఉండగా మరియు అప్పటి నుండి ఇది దాదాపు 65%కి తగ్గింది. ఆయన అధ్యక్షత వహించిన 11 సమావేశాలలో, వాటిలో నాలుగు సమావేశాలు 6.80%, 27.30%, 28.90% మరియు 29.55% తక్కువ ఉత్పాదకతను నమోదు చేశాయి; 2018 సంవత్సరంలో, రాజ్యసభ అంతరాయాల ప్రభావంతో 35.75% అత్యల్ప ఉత్పాదకతను నమోదు చేసింది. ఈ ప్రకటన నుండి మీరు ఏ తీర్మానాలు చేయవచ్చు? రాజ్యసభ పోషించాల్సిన పాత్రపై దీని ప్రభావం ఏమిటి?

పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభలను ప్రజల ప్రయోజనాల కోసం చట్టాలు రూపొందించే ఆలోచనాత్మక చర్చలు వాదోపవాదాలు జరిగే వేదికలుగా రాజ్యాంగంలో ఏర్పరిచారు. అయితే, చర్చలకు అంతరాయాలు కలిగితే, సమావేశాలు ముందుగానే ముగిస్తే లేదా కొన్ని బిల్లుల చర్చకు, అమలకు సంవత్సరాల పాటు సమయం తీసుకుంటే అదొక ప్రధానమైన సమస్యగా మారుతుంది.

అన్వేషిద్దాం

→ ఒక చిన్న గ్రూప్ ప్రాజెక్ట్ చేపట్టండి. మీ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో శాసనసభ పనితీరుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించండి.

→ మీ నియోజకవర్గ ఎమ్మెల్యేను కలిసి రాష్ట్ర శాసనసభకు సంబంధించిన సవాళ్ల గురించిన సమాచారాన్ని సేకరించండి.

లోక్‌సభ ప్రతినిధులలో అత్యధిక సభ్యులపై క్రిమినల్ కేసులు ఉండటం, మరియు అనేక సమావేశాలు ప్రజలను ప్రభావితం చేసే సమస్యలను తీవ్రంగా ప్రస్తావించకుండా కోపంతో లేదా పక్షపాత చర్చలతో సమావేశాలు జరుగుతున్నాయని సమాజంలోని కొన్ని వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఓటర్ల ఆందోళనలను తెలియజేయడంలో మీడియా కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ కార్టూన్లు వాటిని వ్యంగ్యంగా వ్యక్తపరుస్తాయి, ఇది అన్ని ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యాలకు అత్యంత సాధారణమైన విషయం.

AP SCERT
https://aravathiteacher.com



Fig. 7.13.a. Monsoon Session: Expect thunder, lightning, storms, breaches etc. It's Monsoon Session.




Fig. 7.13.b. Scrutiny of papers filed by candidates

Yet, our democracy grows stronger when citizens stay informed and engaged. By asking questions, sharing their views, and participating in public discussions, people help shape better policies. Therefore, one of the best ways to overcome the challenges India faces regarding its legislature, is to ensure that many more citizens stay informed on matters of importance to society, participate in discussions through public debate on digital spaces that various government departments offer during policymaking processes, and constructively engaging with political representatives on policies.

Many more young leaders and diverse voices are entering public life, and technology is making it easier to stay connected and involved with governance. As future voters, your choices, and participation will play a key role in strengthening our Parliament and the assembly of the state you belong to, ensuring that they truly serve all people.

AP SCERT

DON'T MISS OUT

→ Atal Bihari Vajpayee, a former Prime Minister of India, said during a speech in the Lok Sabha, "*Sarkaarein aayengi, jaayengi. Paartiyaan banengi, bigadengi. Lekin yeh desh rehna chaahiye, is desh ka loktantra amar rehna chaahiye.*" (Governments will come and go, parties will rise and fall. But the nation must endure, and its democracy must live on.)

→ What message do you think this gives about the role of Parliament and leaders in a democracy? Why is it important to protect democratic values even when political power changes?



Fig. 7.14. Atal Bihari Vajpayee

https://aravathiteacher.com



చిత్రం 7.13.ఎ. వర్షాకాల సెషన్: ఉరుములు, మెరుపులు, తుఫానులు, విరిగిపడటం మొదలైనవి వుండవచ్చు. ఇది వర్షాకాల సెషన్.



చిత్రం 7.13.బి. అభ్యర్థులు దాఖలు చేసిన పత్రాల పరిశీలన

పౌరులు సమాచారం తెలుసుకొని, చురుకుగా పాల్గొనేటప్పుడు మన ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రశ్నలు అడగడం, తమ అభిప్రాయాలను పంచుకోవడం, ప్రజా చర్చల్లో పాల్గొనడం ద్వారా ప్రజలు మంచి విధానాలు రూపొందించడంలో సహాయపడతారు. భారతదేశం తన శాసన నిర్మాణ వ్యవస్థకు సంబంధించిన సవాళ్లను అధిగమించే ఉత్తమ మార్గాల్లో కొన్ని :సమాజానికి ముఖ్యమైన విషయాలపై అధిక సంఖ్యలో పౌరులు అవగాహన కలిగి ఉండటం, విధాన రూపకల్పన సమయంలో ప్రభుత్వ విభాగాలు అందించే డిజిటల్ వేదికల ద్వారా ప్రజా చర్చల్లో పాల్గొనడం, విధానాలపై రాజకీయ ప్రతినిధులతో క్రియాశీలకంగా సంభాషించడం.


ఇప్పుడు మరింత మంది యువ నాయకులు, విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన స్వరాలు ప్రజా జీవనం లో ప్రవేశిస్తున్నారు, అదే సమయంలో, సాంకేతికత పాలన ప్రజల భాగస్వామ్యాన్ని మరింత సులభతరం చేస్తోంది.భవిష్యత్తు ఓటర్లైన మీ ఎంపికలు, మీ భాగస్వామ్యం మన పార్లమెంటును మీ రాష్ట్ర అసెంబ్లీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అవి నిజంగా ప్రతి ఒక్కరి ప్రయోజనాన్ని కాపాడుతాయని నిర్ధారిస్తాయి.

AP SCERT

తప్పక తెలుసుకోండి

→ భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి లోక్‌సభలో ప్రసంగిస్తూ, "సర్కారేన్ ఆయేంగీ, జాయేంగీ. పార్టియాన్ బనేంగీ, బిగదేంగీ. లేకిన్ యే దేశ్ రెహ్నా చాహియే, ఇస్ దేశ్ కా లోక్‌తంత్ర అమర్ రెహ్నా చాహియే."(ప్రభుత్వాలు వస్తాయి, పోతాయి, పార్టీలు ఎదుగుతాయి, పతనమవుతాయి. కానీ దేశం స్థిరంగా వుండాలి. దాని ప్రజాస్వామ్యం కొనసాగుతూ వుండాలి.)

→ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు మరియు నాయకుల పాత్ర గురించి ఇది ఏ సందేశాన్ని ఇస్తుందని మీరు అనుకుంటున్నారు? రాజకీయ అధికారం మారినప్పుడు కూడా ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ఎందుకు ముఖ్యం?



చిత్రం 7.14.అటల్ బిహారీ వాజ్‌పేయి

https://aravathiteacher.com



Before we move on ...

- India's Parliamentary system ensures that power is shared, decisions are debated, and leaders are held accountable.
- The Legislature makes laws, the Executive implements them, and the Judiciary ensures that they follow the Constitution.
- The Parliament represents the voice of the people and reflects the federal spirit of our democracy.
- Both at the Centre and in the states, structures are designed to balance representation, responsibility, and unity.
- Checks and balances between institutions help protect citizens' rights and uphold democratic values.
- The functioning of the Parliament needs to become more efficient and productive so that the country's progress is not thwarted.

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. How does Question Hour in the Lok Sabha strengthen the relationship between Parliament and the Executive? ( )

   A) By allowing MPs to directly question ministers about policies and decisions

   B) By enabling ministers to justify their actions before elected representatives

   C) By promoting transparency and accountability in governance

   D) All of the above

2. Which of the following is a major difference between the Lok Sabha and the Rajya Sabha?

   A) Lok Sabha : directly elected; Rajya Sabha: elected by State Legislatures

   B) Lok Sabha : permanent body; Rajya Sabha: can be dissolved

   C) Lok Sabha : represents states; Rajya Sabha: represents people

   D) Lok Sabha : 6 years; Rajya Sabha: 5 years

3. Find out how many representatives from your state are in each House of the Parliament.

AP SCERT

https://aravathiteacher.com



ముగించే ముందు ...

→ భారత పార్లమెంటరీ వ్యవస్థలో అధికారాలు విభజించబడి, నిర్ణయాలు చర్చించబడి, నాయకులు జవాబుదారులుగా నిలబడే విధంగా వ్యవస్థ రూపొందించబడింది.

→ విధానసభ చట్టాలను రూపొందిస్తుంది. కార్యనిర్వాహక శాఖ వాటిని అమలు చేస్తుంది. న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నాయో లేదో నిర్ధారిస్తుంది.

→ పార్లమెంట్ ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది మరియు మన ప్రజాస్వామ్యంలోని సమాఖ్య వ్యవస్థను అనుసరిస్తుంది.

→ కేంద్రం రాష్ట్రాల లోని నిర్మాణాలు ప్రాతినిధ్యం, బాధ్యత, ఐక్యత మధ్య సమతుల్యతను సాధించేందుకు రూపొందించబడ్డాయి.

→ సంస్థల మధ్య ఉన్న ప్రణాళికల పర్యవేక్షణ సమతుల్యతను పౌరుల హక్కులను రక్షించి, ప్రజాస్వామ్య విలువలను నిలబెడతాయి.

→ దేశ అభివృద్ధి విఫలం కాకుండా ఉండాలంటే. పార్లమెంట్ మరింత సమర్థవంతంగా, ఉత్పాదకంగా పనిచేయడం అత్యవసరం.

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయం పార్లమెంట్ మరియు కార్యనిర్వాహక వర్గం మధ్య సంబంధాన్ని ఎలా బలపరుస్తుంది?

   ఎ) విధానాలు మరియు నిర్ణయాల గురించి మంత్రులను నేరుగా ప్రశ్నించడానికి ఎంపీలకు అవకాశం కల్పించడం ద్వారా ( )

   బి) ఎన్నికైన ప్రతినిధుల ముందు మంత్రులు తమ చర్యలను సమర్థించుకోవడానికి వీలు కల్పించడం ద్వారా

   సి) పరిపాలనలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం ద్వారా

   డి) పైవన్నీ

2. లోక్‌సభ మరియు రాజ్యసభ మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం క్రింది వాటిలో ఏది? ( )

   ఎ) లోక్‌సభ : ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు; రాజ్యసభ: రాష్ట్ర శాసనసభలచే ఎన్నుకోబడతారు

   బి) లోక్‌సభ : శాశ్వత సభ; రాజ్యసభ: రద్దు చేయవచ్చు

   సి) లోక్‌సభ : రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది; రాజ్యసభ: ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది

   డి) లోక్‌సభ : 6 సంవత్సరాలు; రాజ్యసభ: 5 సంవత్సరాలు

3. పార్లమెంట్‌లోని ప్రతి సభలో మీ రాష్ట్రం నుండి ఎంత మంది ప్రతినిధులు ఉన్నారో కనుక్కోండి.

AP SCERT

https://aravathiteacher.com

4. What makes the Indian Parliament the "voice of the people"? How does it ensure that different opinions are heard?
5. Why do you think the Constitution made the Executive responsible to the Legislature?
6. Why do you think we have chosen the system of bicameral legislature at the Union level?
7. Imagine if you are preparing a civic awareness report explaining how a new environmental law, such as banning single-use plastics, is created by the Legislature and enforced by the Executive. Clearly identify the distinct responsibilities of each branch in this process.
8. The Women's Reservation Bill, 2023, was passed with wide support. Why might it have taken over 25 years for this bill to be passed, despite being discussed for so long?
9. Sometimes the Parliament is disrupted and does not function for the number of days it is supposed to. What impact do you think this has on the quality of laws and the trust people place in their representatives?
10. Can you create 'interest' groups among students and list questions related to any policy that you may want to ask your MP and / or your MLA? How would these questions be different if it is to the MP instead of the MLA, and vice versa?
11. What is the role that the Judiciary plays in Indian democracy? What could happen if we didn't have an independent judiciary?
12. Try to track the journey of a recent bill passed by the Parliament. Identify in which House it was introduced. Were there any major debates or disagreements? How long did it take for the bill to become a law? Use newspaper archives, government websites, and Lok Sabha debates, or ask your teacher for help.
13. Choose a recent law passed by the Parliament. Divide into teams to role-play different parts of the process - MPs debating in Lok Sabha and Rajya Sabha, ministers answering questions, and the President giving assent. Present a short skit showing how a bill becomes a law; enact a 'model Parliament'.

AP SCERT

https://aravathiteacher.com

4. భారత పార్లమెంట్‌ను "ప్రజల గొంతుక"గా మార్చేది ఏమిటి? విభిన్న అభిప్రాయాలు వినిపించేలా అది ఎలా నిర్ధారిస్తుంది?

5. రాజ్యాంగం కార్యనిర్వాహక వర్గాన్ని శాసన నిర్మాణశాఖకు ఎందుకు బాధ్యురాలిగా చేసిందని మీరు అనుకుంటున్నారు?

6. కేంద్ర స్థాయిలో మనం ద్విసభ శాసనసభ వ్యవస్థను ఎందుకు ఎంచుకున్నామని మీరు అనుకుంటున్నారు?

7. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్‌లను నిషేధించడం వంటి కొత్త పర్యావరణ చట్టాన్ని శాసనసభ ఎలా రూపొందిస్తుందో మరియు కార్యనిర్వాహక వర్గం దానిని ఎలా అమలు చేస్తుందో వివరిస్తూ మీరు ఒక పౌర అవగాహన నివేదికను తయారు చేస్తున్నారని ఊహించుకోండి. ఈ ప్రక్రియలో ప్రతి శాఖ యొక్క విభిన్న బాధ్యతలను స్పష్టంగా గుర్తించండి.

8. మహిళా రిజర్వేషన్ల బిల్లు, 2023, విస్తృత మద్దతుతో ఆమోదించబడింది. ఇంతకాలం చర్చించినప్పటికీ, ఈ బిల్లు ఆమోదం పొందడానికి 25 సంవత్సరాలకు పైగా ఎందుకు పట్టి ఉండవచ్చు?

9. కొన్నిసార్లు పార్లమెంటుకు అంతరాయం కలుగుతుంది మరియు అది పనిచేయవలసినన్ని రోజుల పాటు పనిచేయదు. దీనివల్ల చట్టాల నాణ్యతపైనా మరియు ప్రజలు తమ ప్రతినిధులపై ఉంచే నమ్మకంపైనా ఎలాంటి ప్రభావం ఉంటుందని మీరు భావిస్తున్నారు?

10. మీరు విద్యార్థులలో 'ఆసక్తి' సమూహాలను ఏర్పాటు చేసి, ఏదైనా విధానానికి సంబంధించి మీ ఎంపీని మరియు/లేదా మీ ఎమ్మెల్యేను అడగాలనుకునే ప్రశ్నలను జాబితా చేయగలరా? ఒకవేళ ఎమ్మెల్యేకు బదులుగా ఎంపీని అడిగితే, మరియు దీనికి విరుద్ధంగా అడిగితే ఈ ప్రశ్నలు ఎలా భిన్నంగా ఉంటాయి?

11. భారత ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ పోషించే పాత్ర ఏమిటి? మనకు స్వతంత్ర న్యాయవ్యవస్థ లేకపోతే ఏమి జరగవచ్చు?

12. పార్లమెంటు ఇటీవల ఆమోదించిన ఒక బిల్లు యొక్క గమనాన్ని గుర్తించడానికి ప్రయత్నించండి. దానిని ఏ సభలో ప్రవేశపెట్టారో గుర్తించండి. ఏవైనా ప్రధాన చర్చలు లేదా విభేదాలు జరిగాయా? ఆ బిల్లు చట్టంగా మారడానికి ఎంత సమయం పట్టింది? వార్తాపత్రికల ఆర్కైవ్‌లు, ప్రభుత్వ వెబ్‌సైట్‌లు మరియు లోక్‌సభ చర్చలను ఉపయోగించండి, లేదా సహాయం కోసం మీ ఉపాధ్యాయుడిని అడగండి.

13. పార్లమెంటు ఇటీవల ఆమోదించిన ఒక చట్టాన్ని ఎంచుకోండి. ప్రక్రియలోని వివిధ భాగాలైన లోక్‌సభ, రాజ్యసభలలో ఎంపీల చర్చలు, మంత్రులు ప్రశ్నలకు సమాధానమివ్వడం, రాష్ట్రపతి ఆమోదం తెలపడం వంటివాటిని పాత్రపోషణ చేయడానికి జట్లుగా విడిపోండి. ఒక బిల్లు చట్టంగా ఎలా మారుతుందో చూపే ఒక చిన్న నాటికను ప్రదర్శించండి; ఒక 'ఆదర్శ పార్లమెంటు'ను ఏర్పాటు చేయండి.

AP SCERT

https://aravathiteacher.com

CHAPTER

8

Factors of Production

F1H4A2

LEARNING OUTCOMES

The student will be able to :

- Understand the importance of resources and the need to use them judiciously. (CG - 1)
- Identify people as a resource. (CG - 1)
- Explain the importance of capital and technology and the role of entrepreneurs in process of production. (CG - 9)
- Analyse the interdependence of the factors of production in producing goods and services. (CG - 9)

"For a country like India, the largest contribution to growth and productivity will probably come about from more efficiently using land, labour and capital, thus they must be used more efficiently."

-Bibek Debroy, *Chairman, Economic Advisory Council to the Prime Minister (2017-24)*



© NCERT

The Big Questions ?

1. *What are the factors of production?*
2. *How are these factors interconnected?*
3. *What is the role of human capital in production, and what are its facilitators?*

https://aravathiteacher.com

అధ్యాయం

8

ఉత్పత్తి కారకాలు

W4V7F8

అభ్యసన ఫలితాలు

విద్యార్థులు ఈ క్రింది వాటిని చేయగలుగుతారు :

- → వనరుల ప్రాముఖ్యతను అవగాహన చేసుకొని వాటిని వివేకంతో ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని తెలుసుకుంటారు. (CG - 1)
- → మనుషులను వనరుగా భావించి వారి పాత్రను అర్థం చేసుకుంటారు. (CG - 1)
- → ఉత్పత్తిలో మూలధనం, వ్యవస్థాపన మరియు సాంకేతిక పరిజ్ఞానం పాత్రను గుర్తిస్తారు. (CG - 9)
- → ఉత్పత్తి కారకాలు ఎలా పరస్పరం అనుసంధానమై ఉంటాయో తెలుసుకొని, వాటి పట్ల మన బాధ్యతను అర్థం చేసుకుంటాడు. (CG - 9)

"భారతదేశం వంటి దేశానికి – వృద్ధికి, ఉత్పాదకతకు అతి పెద్ద తోడ్పాటు బహుశా భూమి, శ్రమ మరియు మూలధనాన్ని మరింత సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారానే లభిస్తుంది. అందువల్ల వాటిని మరింత సమర్థవంతంగా వినియోగించాలి."

– బిబేక్ దేబ్రాయ్, *ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి అధ్యక్షుడు (2017–24)*



ప్రధాన ప్రశ్నలు ?

1. ఉత్పత్తి కారకాలు ఏవి?
2. ఈ కారకాలు పరస్పరం ఎలా అనుసంధానమై ఉన్నాయి?
3. ఉత్పత్తిలో మానవ మూలధనం యొక్క పాత్ర ఏమిటి? దానిని సులభతరం చేసేవి ఏవి?

© SCERT

https://aravathiteacher.com



Fig. 8.2. A glimpse at the production of some goods

Introduction

Have you ever wondered how your clothes, shoes, school bag, furniture, phone, computer, etc., are made? Every product around you goes through a production process before it finally reaches you. This production process involves using resources or inputs required to produce the final product. The resources or inputs used in producing goods and services are hence called *factors of production.*

Meet Ratna, who runs a small restaurant named Pause Point, on the city outskirts. Popular among highway travellers for its tasty, high-quality food, Pause Point is growing with a team of seven people who assist Ratna in managing the business. When she started five years ago, she had to choose a location, organise money for rent and equipment, hire staff, buy ingredients, and plan how to make her dream a success.

Businesses combine various inputs or factors of production to create goods and services, which also generate opportunities for people to engage in economic activities.

Business: A firm, a shop, a factory, etc., which produces or sells goods or provides a service.

LET'S EXPLORE

→ In small groups, study the economic activities around your locality. What are the different types of goods and services being made or provided?

→ Here's a small report that Latha, Asha, Mohan, and Kiran made. You can make your own report for shops of your choice.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 8.2: కొన్ని వస్తువుల తయారీ దృశ్యం

ఉపోద్ఘాతం

మీ బట్టలు, చెప్పులు, స్కూల్ బ్యాగ్, ఫర్నీచర్, ఫోన్, కంప్యూటర్ మొదలైనవి ఎలా తయారవుతాయో ఎప్పుడైనా ఆలోచించారా?

మీ చుట్టూ కనిపించే ప్రతి వస్తువు మీకు చేరే ముందు ఒక ఉత్పత్తి ప్రక్రియ ద్వారా బయటకు వస్తుంది. తుది ఉత్పత్తిని తయారు చేయడానికి అవసరమైన వనరులు లేదా ఉత్పాదకాలను పొడటం అనేది ఈ ఉత్పత్తి ప్రక్రియలో ఉంటుంది. అందువల్ల వస్తు సేవలను తయారు చేసే ప్రక్రియలో ఉపయోగించే వనరులు లేదా ఉత్పాదకాలను ఉత్పత్తి కారకాలు అని అంటారు.

నగర శివార్లలో పాజ్ పాయింట్ అనే చిన్న రెస్టారెంట్‌ను నడుపుతున్న రత్నను కలుద్దాం. రుచికరమైన, నాణ్యమైన ఆహారం కారణంగా హైవే ప్రయాణికులలో బాగా ప్రాచుర్యం పొందిన పాజ్ పాయింట్ వ్యాపార నిర్వహణలో రత్నకు సహాయపడే ఏడుగురు వ్యక్తుల బృందంతో అభివృద్ధి చెందుతోంది. ఐదు సంవత్సరాల క్రితం ఆమె ప్రారంభించినప్పుడు, స్థలాన్ని ఎన్నుకోవడం, అద్దెకు మరియు పరికరాలకు కావలసిన డబ్బును సమాకూర్చు కోవడం, సిబ్బందిని నియమించుకోవడం, పదార్థాలను కొనుగోలు చేయడం, మరియు తన కలను విజయవంతం చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవడం వంటి పనులను ఆమె చేయాల్సి వచ్చింది.

వస్తు సేవలను తయారు చేయడానికి అవసరమైన వివిధ ఉత్పాదకాలను లేదా ఉత్పత్తి కారకాలను **వ్యాపార సంస్థలు** కలుపుతాయి. ఇది ప్రజలకు ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొనే అవకాశాలను కూడా కల్పిస్తుంది.

> ***వ్యాపారం: ఒక సంస్థ, దుకాణం, కర్మాగారం మొదలైనవి, ఇవి వస్తువులను తయారుచేస్తాయి లేదా విక్రయిస్తాయి లేదా ఒక సేవను అందిస్తాయి.***

అన్వేషిద్దాం

→ చిన్న సమూహాలుగా కలిసి, మీ ప్రాంతంలో జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలను పరిశీలించండి. అక్కడ తయారయ్యే లేదా అందించబడే వస్తు సేవలు ఏవి?

→ లత, ఆశ, మోహన్ మరియు కిరణ్ తయారు చేసిన చిన్న నివేదిక ఇక్కడ ఉంది. మీకు ఇష్టమైన దుకాణాలపై ఇలాంటి ఒక నివేదికను తయారు చేయగలరేమో ప్రయత్నించండి.

https://aravathiteacher.com

Types of shops	Number in the locality	Goods produced or services provided	Types of inputs required
Grocery shops	13	Food grains, milk, bread	Packaged goods, perishables, storage space
Restaurants/ food stalls	8	Cooked meals, snacks, beverages	Raw ingredients like vegetables and fruits, gas, utensils; cook/helper
Vegetable vendors	15	Fresh vegetables and fruits	Fresh produce, baskets, weighing scale, cart or stall
Mobile repair shops	4	Mobile repair, mobile accessories	Tools, spare parts, knowledge and skills of mobile components
Salons/ beauty parlours	3	Haircut,grooming, beauty services	Scissors, creams, beauty products, water, electricity

Looking at your group's report, think about the following:

→ Where do people get the money that they need for their business?
→ Where did the hairdresser get trained?
→ Who taught the food vendors to cook?
→ What motivated the business owners to start their business?

In economics, the inputs used in a production process or the factors of production are classified into four types — land, labour, capital and entrepreneurship. Technology is a facilitator and a crucial factor that enables businesses to produce more goods with the same or fewer inputs. Let's learn more about these inputs in the sections ahead!

Factors of Production

Land (natural resources)

The word 'land' in economics encompasses not only geographical land but also natural resources like soil, forests, water, air, sunlight, minerals, oil, and natural gas. Recollect the chapter on *Natural Resources and Their Use*, where we discussed different types of resources that nature gifts to us and how we use them. Businesses either purchase the required land or pay rent to use it for a period of time.

AP SCERT

https://aravathiteacher.com

దుకాణాల రకాలు	ప్రాంతంలోని సంఖ్య	ఉత్పత్తి చేయబడిన వస్తువులు లేదా అందించబడిన సేవలు	అవసరమైన ఇన్‌పుట్‌ల రకాలు
కిరాణా దుకాణాలు	13	ఆహార ధాన్యాలు, పాలు, బ్రెడ్	ప్యాక్ చేయబడిన వస్తువులు, త్వరగా పాడైపోయే వస్తువులు, నిల్వ స్థలం
రెస్టారెంట్లు / ఆహార దుకాణాలు	8	వండిన భోజనం, స్నాక్స్, పానీయాలు	కూరగాయలు మరియు పండ్లు, గ్యాస్, పాత్రలు వంటి ముడి పదార్థాలు; వంటవాడు/సహాయకుడు
కూరగాయల విక్రయదారులు	15	తాజా కూరగాయలు మరియు పండ్లు	తాజా ఉత్పత్తులు, బుట్టలు, తూనిక యంత్రము లేదా త్రాసు స్కేలు, బండి లేదా స్టాల్
చరవాణి మరమ్మత్తు దుకాణాలు	4	చరవాణి మరమ్మత్తులు, మొబైల్ ఉపకరణాలు	మొబైల్ యొక్క పరికరాలు, విడిభాగాలు, పరిజ్ఞానం, నైపుణ్యాలు.
సెలూన్ / బ్యూటీ పార్లర్‌లు	3	జుట్టు కత్తిరింపు, వస్త్రధారణ, సౌందర్య సేవలు	కత్తెరలు, క్రీములు, సౌందర్య సాధనాలు, నీరు, విద్యుత్

మీ బృంద నివేదికను చూసిన తర్వాత, కింది ప్రశ్నల గురించి ఆలోచించండి:

→ వ్యాపారం చేయడానికి అవసరమైన డబ్బును ప్రజలు ఎక్కడి నుంచి పొందుతారు?

→ కేశాలంకరణ నిపుణులు ఎక్కడ శిక్షణ పొందారు?

→ ఆహార విక్రేతలకు వంట ఎవరు నేర్పించారు?

→ వ్యాపారాన్ని ప్రారంభించడానికి వ్యాపారస్తులను ఏది ప్రేరేపించింది?

ఆర్థిక శాస్త్రంలో ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే ఉత్పాదకాలను లేదా ఉత్పత్తి కారకాలను నాలుగు రకాలుగా వర్గీకరించారు. అవి భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపన. సాంకేతిక పరిజ్ఞానం వస్తూత్పత్తిలో గొప్ప సౌలభ్యకారిణి. ఇది తక్కువ లేక అదే పరిమాణం గల ఉత్పాదకాలను ఉపయోగించి ఎక్కువ వస్తువులను తయారు చేయడానికి ఉపయోగపడుతుంది. మనం రాబోయే విభాగాలలో ఈ ఉత్పాదకాల గురించి మరింత తెలుసుకుంటాము.

ఉత్పత్తి కారకాలు

భూమి (సహజ వనరులు)

అర్థ శాస్త్రంలో 'భూమి' అనే పదం కేవలం భౌగోళిక ప్రదేశం మాత్రమే కాకుండా నేల, అడవులు, నీరు, గాలి, సూర్యరశ్మి, ఖనిజాలు, చమురు మరియు సహజ వాయువు వంటి సహజ వనరులను కూడా సూచిస్తుంది. 'సహజవనరులు, వాటి ఉపయోగాలు' అనే పాఠ్యాంశాన్నిగుర్తుకు తెచ్చుకుందాం. దీనిలో మనం ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల వనరులు, వాటిని మనం ఎలా ఉపయోగిస్తున్నామో తెలుసుకున్నాం. వ్యాపార సంస్థలు వాటికి అవసరమైన భూమిని కొనుగోలు చేస్తాయి లేదా ఒక నిర్ణీత కాలానికి వాడుకోవడానికి అద్దె చెల్లిస్తాయి.

https://saranavathiteacher.com

LET'S EXPLORE

Revisit the table in your report. Which of the items on your list can be labelled as 'land'?

Labour (Human resources)

Labour is essential in production, involving physical and mental effort. Carpenters, farmers, construction workers, teachers, and doctors use varying levels of physical strength, knowledge, and skill. Everyone contributes differently through their work, helping create goods and services for society's needs.

People as a resource

Human beings play a key role in economic activities and production processes as they apply their knowledge, skills, and decision-making abilities to create goods and services. For example, a police officer maintains law and order, a scientist invents new technologies, a chef develops new recipes, etc. They all require a special set of knowledge and skills to perform well. Of course, they all must be dedicated to their work to do a good job. The word labour refers to the physical and mental effort used in production.

Skill: The ability to do an activity or job well with practice and training.



Fig. 8.3 Worker at a tea plantation



Fig. 8.4 Chemical engineer



Fig. 8.5 Carpenter




Fig. 8.6 Software developer

© NCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

మీ నివేదిక లోని పట్టికను ఇంకొక సారి చూడండి. మీ జాబితాలోని ఏ ఏ అంశాలను భూమి అనే వనరు క్రింద చూపించవచ్చు.

శ్రమ (మానవ వనరులు)

ఉత్పత్తిలో శ్రమ చాలా ముఖ్యమైనది. ఇది శారీరక, మానసిక కృషి రూపంలో ఉంటుంది. వడ్రంగి ఫనివారు, రైతులు, నిర్మాణ కార్మికులు, ఉపాధ్యాయులు, వైద్యులు తమ శారీరక శక్తి, జ్ఞానం, నైపుణ్యాలను వేర్వేరు స్థాయిలలో ఉపయోగిస్తారు. ప్రతి వ్యక్తి తమ పని ద్వారా సమాజానికి అవసరమైన వస్తు సేవలను తయారు చేయడంలో వివిధ రకాలుగా తోడ్పడతారు.

ఒక వనరుగా ప్రజలు

తమ జ్ఞానం, నైపుణ్యం, నిర్ణయ సామర్థ్యాలను ఉపయోగించి వస్తు సేవలను సృష్టించడం ద్వారా మనుషులు ఆర్థిక కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియలలో కీలక పాత్ర పోషిస్తారు. ఉదాహరణకు ఒక పోలీస్ అధికారి శాంతి భద్రతలను కాపాడుతాడు, ఒక శాస్త్రవేత్త కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తాడు, ఒక పాకశాస్త్ర నిపుణుడు కొత్త వంటకాలను తయారుచేస్తాడు. బాగా పనిచేయడానికి వారందరికి ప్రత్యేక జ్ఞానం, నైపుణ్యాలు ఉండాలి. వారు పనిని బాగా చేయాలంటే వారికి ఆ పని యెడల అంకిత భావం ఉండాలి. శ్రమ అనే పదం ఉత్పత్తిలో ఉపయోగించే శారీరక, మానసిక ప్రయత్నాన్ని సూచిస్తుంది.

నైపుణ్యం : సాధన మరియు శిక్షణతో, ఒక కార్యకలాపం లేదా పనిని బాగా చేయగల సామర్థ్యం.




చిత్రం 8.3 టీ తోటలో పని చేస్తున్న వారు



చిత్రం 8.4 రసాయన ఇంజనీర్



చిత్రం 8.5 వడ్రంగి



చిత్రం 8.6 సాఫ్ట్ వేర్ డెవలపర్

https://aravathiteacher.com

However, human capital refers to the specialised skills, knowledge, abilities and expertise required to perform that labour. Thus, human capital is not just the basic efforts of labour but also the quality and efficiency of that labour.

Facilitators of human capital

Education and training

Education helps individuals gain knowledge, starting with basic literacy and extending to expertise in specific fields. What you learn in school enriches your knowledge and prepares you to solve real-world problems. For example, a civil engineering student learns principles of design and materials, which are applied to building infrastructure like roads and bridges. The challenge lies in creating durable, cost-efficient, and ecofriendly solutions. This is achieved through training, such as observing construction sites, testing materials, understanding safety procedures and hands-on application. With education and training, individuals are prepared to excel in their careers.



Fig. 8.7. Education and training

Healthcare

Good health supports cognitive development, allowing children to attend school regularly and learn better. Similarly, workers are able to give their best, physically and mentally, when they are of sound body. They are able to do more in shorter time periods, be creative, and do not have to be away from work due to ill health.

***Training:** It is the process of learning the required skills to do a particular job or activity.*
***Cognitive:** It refers to the process of learning, knowing and understanding.*

THINK ABOUT IT

How do infrastructure and healthcare systems like hospitals, primary healthcare centres, doctors, pharmacies, diagnostic labs, etc., contribute to developing human capital?

© NCERT not to be republished

https://aravathiteacher.com

మానవ మూలధనం అంటే ఆ పని చేయడానికి అవసరమయిన ప్రత్యేక నైపుణ్యాలు, జ్ఞానం, సామర్థ్యాలు, పరిజ్ఞానం. కాబట్టి మానవ మూలధనమన్నది ఆ పనికి సంబంధించిన సాధారణ సామర్థ్యాలు మాత్రమే కాదు దానికి అవసరమైన గుణాత్మకత, విశేషసామర్థ్యం కూడా.

మానవ మూలధనాన్ని సులభతరం చేసే అంశాలు

విద్య మరియు శిక్షణ

వ్యక్తులు ప్రాథమిక అక్షరాస్యత నుంచి ప్రత్యేక రంగాల్లో నైపుణ్యాన్నిసాధించే వరకు కావలసిన జ్ఞానాన్ని విద్య అందిస్తుంది. పాఠశాలలో నేర్చుకున్న విషయాలు మీ జ్ఞానాన్ని పెంపొందించి, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి మిమ్మల్ని సిద్ధం చేస్తాయి. ఉదాహరణకు, సివిల్ ఇంజినీరింగ్ చదివే విద్యార్థి భవన నిర్మాణానికి ఉపయోగించే డిజైన్ల వంటి విధానాలు నేర్చుకుని, వీటిని రహదారులు, వంతెనలు వంటి మౌలిక వసతులను నిర్మించడంలో అన్వయిస్తాడు. మన్నిక గల, తక్కువ ఖరీదు గల, పర్యావరణ హితమైన పరిష్కారాలను కనుగొనడం మన ముందున్న పెద్ద సవాలు. నిర్మాణ ప్రదేశాలను పరిశీలించడం, సామాగ్రిని పరీక్షించడం, భద్రతా విధానాలను అర్థం చేసుకోవడం, అనుభవాధారిత పనులు చేయడం వంటి శిక్షణ ద్వారా దీనిని సాధిస్తారు. విద్య మరియు శిక్షణతో, వ్యక్తులు తమ వృత్తుల్లో ప్రతిభ కనబరచడానికి సిద్ధం అవుతారు.



చిత్రం 8.7 విద్య మరియు శిక్షణ

ఆరోగ్య సంరక్షణ

మంచి ఆరోగ్యం జ్ఞానాత్మక అభివృద్ధికి తోడ్పడి, పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యే లాగా,బాగా నేర్చుకునేలా చేస్తుంది. అలాగే కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు శారీరకంగా, మానసికంగా తమ పనిలో అత్యుత్తమ ప్రతిభను చూపగలరు. వారు తక్కువ సమయంలో ఎక్కువ పని చేయగలరు, సృజనాత్మకంగా ఆలోచించగలరు, మరియు అనారోగ్య కారణంగా పనికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉండదు.

శిక్షణ: ఒక నిర్దిష్ట పనిని లేదా కార్యకలాపాన్ని చేయడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే ప్రక్రియను శిక్షణ అంటారు.
జ్ఞానాత్మకత : నేర్చుకోవడం, తెలుసుకోవడం మరియు అర్థం చేసుకోవడం వంటి మానసిక ప్రక్రియలను ఇది సూచిస్తుంది.

ఆలోచించండి

ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యులు, మెడికల్ షాపులు, రోగ నిర్ధారణ ప్రయోగశాలల వంటి మౌలిక వసతులు మరియు ఆరోగ్య వ్యవస్థలు మానవ మూలధన అభివృద్ధికి ఎలా సహాయపడతాయి?

https://aravathiteacher.com

Social and cultural influences

A culture of hard work, continuous improvement, and endeavouring to do things well has helped countries to move forward. There is a Japanese concept called ***kaizen***, which means **'continuous improvement'**. This concept has been applied in Japan since the mid-1940s and has helped Japan achieve higher standards of living for its people. Another example could be that of the German work ethic, which is deeply rooted in their history. Germany is renowned for its high-quality industrial output. They place a high value on punctuality, attention to detail and quality. These qualities of their human capital contributed to their rise as a global leader in technology and manufacturing.



LET'S EXPLORE



- → Let's do a small experiment. Make a list of 10 working adults in your family and neighbourhood. Ask them to describe the culture at their workplace. Share notes with your classmates. What did you discover? What are some adjectives that occur more frequently?
- → In the Tapestry chapters, you have seen examples of the art and architecture in India across several centuries. What do you think are the factors that enabled their creators to achieve such high levels of excellence? Discuss in groups and share in class.

AP SCERT

Challenges to human capital

Our nation has come a long way in various aspects of human capital since independence. Literacy is an important characteristic of the population and helps enhance the skills and productivity of human capital. The Adult Literacy Rate in India is 85 per cent for males and 70 per cent for females as of 2023, as per the World Bank estimates. Despite progress in many areas, India faces challenges in developing human capital.

Productivity: Ability to do more in a particular time period.

Adult literacy rate: Percentage of people aged 15 and above who can read and write with understanding a short, simple statement about their everyday life.

https://aravathiteacher.com

సామాజిక మరియు సాంస్కృతిక ప్రభావాలు

కష్టించి పనిచేయడం, నిరంతరం మెరుగు పరుచుకోవడం మరియు చేసే పనిని బాగా చేయాలని ప్రయత్నం చేయడం అనే సంస్కృతి దేశాలను ముందుకు నడిపింది. జపాన్‌లో 'కైజెన్' **(Kaizen)** అనే భావన ఉంది, దీని అర్థం 'నిరంతర పురోగతి '. ఈ భావనను 1940ల మధ్యకాలం నుండి జపాన్‌లో అమలు చేస్తున్నారు. ప్రజలు అధిక జీవన ప్రమాణాన్ని సాధించడానికి జపాన్‌కు ఇది ఉపయోగపడింది. జర్మనీ వారిలో తరతరాలుగా పాతుకు పోయిన కార్యనిబద్ధతను ఇంకొక ఉదాహరణగా చెప్పవచ్చు. అధిక నాణ్యత కలిగిన పారిశ్రామిక ఉత్పత్తులకు జర్మనీ ప్రసిద్ధి. వారు సమయ పాలనకు అధిక విలువనిస్తారు. పరిపూర్ణత పైన మరియు నాణ్యతపైన దృష్టి పెడతారు. వారి మానవ మూలధనం యొక్క ఈ లక్షణాలు, సాంకేతికత మరియు తయారీ రంగాల్లో ప్రపంచ నాయకురాలిగా జర్మనీ ఎదగడంలో సహాయపడ్డాయి.

అన్వేషిద్దాం

→ చిన్న ప్రయోగం చేద్దాం: మీ కుటుంబం, పరిసరాల్లో ఉన్న పని చేసే 10 మంది వయోజనులను గుర్తించండి. వారు పని చేసే స్థలంలో పని సంస్కృతి ఎలా ఉందో చెప్పమని అడగండి. పరిశీలనలను మీ తోటి విద్యార్థులతో పంచుకోండి. మీరు ఏమి గమనించారు? ఎక్కువగా జరిగిన కొన్ని విశేషాలు ఏవి?

→ గత వైభవం అధ్యాయాల్లో, మీరు భారతదేశంలో వివిధ శతాబ్దాలలో ఉన్న కళ, వాస్తు శిల్ప ఉదాహరణలను చూశారు. అంత ఉన్నత స్థాయి ప్రావీణ్యం, నైపుణ్యాన్ని సాధించడానికి వారికి ఏ అంశాలు సహాయపడ్డాయని మీరు భావిస్తున్నారు? సమూహాలలో చర్చించి, తరగతిలో పంచుకోండి.

మానవ మూలధనానికి ఉన్న సవాళ్లు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మానవ మూలధనానికి చెందిన అనేక అంశాలలో మన దేశం చాలా పురోగతి సాధించింది. అక్షరాస్యత అనేది జనాభా యొక్క ఒక ముఖ్య లక్షణం. ఇది మానవ మూలధనం యొక్క నైపుణ్యాలు, ఉత్పాదకతను పెంచడంలో సహాయపడుతుంది. ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం, 2023 నాటికి భారతదేశంలో వయోజన అక్షరాస్యత పురుషుల్లో 85%, మహిళల్లో 70%గా ఉంది. అనేక రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ, మానవ మూలధనాన్ని అభివృద్ధి చేయడంలో భారతదేశం సవాళ్లను ఎదుర్కొంటోంది.

ఉత్పాదకత : *ఒక నిర్దిష్ట కాల వ్యవధిలో ఎక్కువ పని చేయగల సామర్థ్యం.*

వయోజన అక్షరాస్యత రేటు : *15 సంవత్సరాలు మరియు అంతకంటే పై వయస్సు కలిగిన వారు తమ దైనందిన జీవితానికి సంబంధించిన చిన్న, సరళమైన వాక్యాన్ని అర్థం చేసుకొని చదవడం మరియు వ్రాయడం చేయగలవారి శాతం.*

AP SCERT

https://aravathiteacher.com

THINK ABOUT IT

→ Shivay, a student at Saraswati Vidyalaya in Grade 8, had to drop out of school two years back as his father lost his job. How do you think the loss of schooling years will affect Shivay when he grows up?

→ What problems could businesses face when they do not find workers with the required skills?

According to the Economic Survey of India 2024, 65 per cent of people in India are below the age of 35 years. This means that India has a young, productive population, which may help the country reap the benefits of a demographic dividend.



Fig. 8.8. Students writing an exam

The demographic dividend refers to the benefit a country gets when it has a large number of young and working people. When more people are working and earning, and fewer people depend on them, the country can grow businesses and improve living standards. To take advantage of this potential, individuals must have access to quality education, health, training, and skilling, which would contribute to the nation's progress. You will learn more about this in the year ahead in the chapter on Demographics.

THINK ABOUT IT

Are some jobs more important than others? What would happen if nobody cleaned the streets, collected the trash, farmers stopped cultivating the crops, doctors were not available to treat patients, and so on?

Today, there is a vast variety of jobs requiring different kinds of skills. However, India has had a rich legacy of skill-based knowledge systems and workmanship.

https://aravathiteacher.com

ఆలోచించండి

→ సరస్వతి విద్యాలయలో 8వ తరగతి చదివే శివయ్ అనే విద్యార్థి, తన తండ్రి ఉద్యోగాన్ని కోల్పోయిన కారణంగా రెండు సంవత్సరాల క్రితం పాఠశాల మానివేయవలసి వచ్చింది. అతను పెరిగిన తరువాత తను కోల్పోయిన ఈ పాఠశాల విద్య సంవత్సరాలు అతనిపై ఎలా ప్రభావం చూపుతాయని మీరు భావిస్తున్నారు?

→ అవసరమైన నైపుణ్యాలు ఉన్న కార్మికులు దొరకక పోతే, వ్యాపార సంస్థలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటాయి?

భారత ఆర్థిక సర్వే 2024 ప్రకారం, భారత జనాభాలో 65 శాతం మంది, 35 సంవత్సరాల లోపు వయస్సు వారే ఉన్నారు. ఇది భారత్‌లో యువ, ఉత్పాదక జనాభా ఎక్కువగా ఉందని సూచిస్తుంది. జనాభా ద్వారా పొందే లాభాన్ని ఇది దేశానికి ఇస్తుంది.



Fig. 8.8. పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులు

ఒక దేశంలో యువత మరియు పని చేసే వయస్సు ఉన్న జనాభా ఎక్కువగా ఉన్నప్పుడు దేశానికి లభించే లాభాన్ని "డెమోగ్రాఫిక్ డివిడెండ్' అంటారు. ఎక్కువ మంది పని చేసి సంపాదిస్తే, తక్కువ మంది వారిపై ఆధారపడితే, దేశంలో వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే వ్యక్తులకు దేశాభివృద్ధికి దోహదపడే నాణ్యమైన విద్య, ఆరోగ్యం, శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి అందుబాటులో ఉండాలి. దీని గురించి మీరు రాబోయే సంవత్సరాలలో జనాభా శాస్త్రం అనే అధ్యాయంలో మరింత తెలుసుకుంటారు.

AP SCERT

ఆలోచించండి

కొన్ని ఉద్యోగాలు ఇతర ఉద్యోగాల కంటే ఎక్కువ ప్రాధాన్యత కలిగి ఉంటాయా? ఎవరూ రోడ్లు శుభ్రం చేయకపోతే, చెత్త సేకరించకపోతే, రైతులు పంటలు పండించడం ఆపితే, డాక్టర్లు రోగులకు చికిత్స చేయడానికి అందుబాటులో లేకపోతే ఏమి జరుగుతుంది?

ఈ రోజుల్లో వివిధ రకాల నైపుణ్యాలు అవసరం అయ్యే అనేక రకాల ఉద్యోగాలు ఉన్నాయి.అయితే, భారతదేశానికి నైపుణ్య ఆధారిత జ్ఞాన పద్ధతులు, పనితనం గురించిన సుసంపన్నమైన చరిత్ర ఉంది.

https://aravathiteacher.com

India's ancient skill heritage

For ancient Indians, work was a form of expressing their nature and striving for perfection, an offering to the deity or the receiver, as the case may be. It had to be created or done with devotion. The tools (a type of technology) used were worshipped; this tradition continues as Vishwakarma puja or Ayudha puja. So, creating products involved a unique blend of kala (art) and vidya (knowledge). Knowledge was passed on from generation to generation, and also built on. The *shilpa shastras* are ancient texts that contain detailed design guidelines on sculptures, paintings, buildings, wooden items, and jewellery. For example, texts on sculpture prescribe exact specifications regarding postures, colours, measurements, and proportions of figures.

DON'T MISS OUT

Generations of families of sculptors have worked on constructing India's temples over centuries. They used their skills without expecting to see the finished outcome. They pursued excellence, considering work as worship by practising regularly and learning new techniques.

Stitched shipbuilding

Indians used a unique stitching technique dating back over 2000 years to make ships and boats, which they used to conduct maritime trade and cultural exchanges across the Indian Ocean. The technique involved stitching wooden planks together using cords instead of nails, which made them flexible and helped the ships navigate the Indian Ocean with ease.



Fig. 8.9. Re-creation of a 5th-century stitched ship

APSCERT

https://aravathiteacher.com

భారతదేశ ప్రాచీన నైపుణ్య వారసత్వం

ప్రాచీన భారతీయులకు పని అనేది తమ స్వభావాన్ని వ్యక్తీకరించే ఒక మార్గంగా, పరిపూర్ణత కోసం చేసే ప్రయత్నంగా, అలాగే తమ ఇష్ట దేవతకు లేదా స్వీకరించే వ్యక్తికి చేసే ఒక సమర్పణగా భావించేవారు. ప్రతి పనిని భక్తి, నిబద్ధతతో చేయాలి అని వారు నమ్మేవారు. ఉపయోగించే పరికరాలను (ఒక రకమైన సాంకేతికత) కూడా పూజించేవారు. ఈ సంప్రదాయం ఇప్పటికీ 'విశ్వకర్మ పూజ' లేదా 'ఆయుధ పూజ' రూపంలో కొనసాగుతోంది. అలా వస్తువులను తయారుచేయడంలో కళ (art) మరియు 'విద్య' (జ్ఞానం) అనే రెండు అంశాల ప్రత్యేక సమ్మేళనం ఉండేది. వారి జ్ఞానాన్ని తరతరాలకు అందిస్తూ అభివృద్ధి చేస్తూ వచ్చారు. శిల్ప శాస్త్రాలు అనేవి శిల్పాలు, వర్ణ చిత్రాలు,కట్టడాలు, కొయ్య బొమ్మలు, ఆభరణాలు మొదలైన వాటి రూపకల్పనకు సంబంధించిన విస్తృతమైన మార్గదర్శకాలను తెలిపే ప్రాచీన గ్రంథాలు. ఉదాహరణకు, శిల్పశాస్త్ర గ్రంథాలు విగ్రహాల భంగిమలు, రంగులు, కొలతలు, ఆకృతుల నిష్పత్తుల వంటి అంశాలపై ఖచ్చితమైన నియమాలను సూచిస్తాయి.

తప్పక తెలుసుకోండి

శిల్పకళా కుటుంబాలు తరతరాలుగా శతాబ్దాల పాటు భారతీయ దేవాలయాల నిర్మాణానికి కృషి చేశాయి. వారు పని యొక్క అంతిమ ఫలితాన్ని చూడాలని ఆశించకుండానే, తమ నైపుణ్యాలను వినియోగించారు. వారు పనినే దైవంగా భావించి, నిరంతరం సాధన చేసి, కొత్త పద్ధతులు నేర్చుకుని అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు.

కుట్టు పద్ధతిలో నౌకా నిర్మాణం

భారతీయులు 2000 సంవత్సరాలకు పైబడిన ఒక ప్రత్యేకమైన కుట్టే పద్ధతిని ఉపయోగించి నౌకలు, పడవలు నిర్మించేవారు.ఆ నౌకలను వారు హిందూ మహా సముద్రం అంతటా సముద్ర వాణిజ్యం మరియు సాంస్కృతిక మార్పిడి కోసం ఉపయోగించేవారు. ఈ పద్ధతిలో కొయ్య పలకలను మేకులు ఉపయోగించకుండా, గట్టి తాళ్ళతో కుట్టి కలిపేవారు. దీనివల్ల పలకలు సర్దుబాటు చేసుకోవడానికి అనుగుణంగా ఉండేవి. అందువలన నౌకలు హిందూ మహాసముద్రం అంతా సులభంగా తిరగగలిగేవి.



చిత్రం 8.9 5వ శతాబ్దానికి చెందిన కుట్టు పద్ధతితో చేసిన నౌకను తిరిగి నిర్మించడం

AP SCERT

https://aravathiteacher.com

LET'S EXPLORE

- → Many of the traditional techniques of production have either disappeared or are on a decline. For example, the stitching of ships saw a severe decline after the arrival of Europeans in the Indian Ocean in the 16th century. This technique is now used for small fishing boats.
- → Why do you think the use of indigenous techniques has declined? Discuss in the class.
- → Find out some techniques and products from your region that showcase human effort and skill. Explain briefly using drawings and text in the class.

Capital: In economics, any asset, whether physical or financial, used to produce goods and services.

Capital

Businesses also require capital that comprises monetary resources and durable assets like machinery, tools, equipment, vehicles, vending carts, computers, shops, factories, office buildings, etc., for their day-to-day operations. Just as Ratna would have required money to take the land on lease, buy the furniture and kitchen equipment, etc. These are all called 'capital' money plus human-made resources that are used to produce goods and services.

Capital is essential to a manufacturing unit or a services sector enterprise. But where do businesses get the capital? Generally personal savings, family, and friends are the first source of funds and support for individuals when they start a business, just as Ratna did when she started her business. However, the funds were insufficient for Ratna to start the business, so she took a loan from the bank to meet the shortfall. She paid interest along with a part of her loan amount over a period of time. Similarly, large companies require a lot of money to expand their business; hence, they raise money from the general public through the **stock market**. The stock market is a special type of market where shares are bought and sold. Large companies raise money from the public by offering them a share of the profits, called a dividend. In other words, big businesses can raise money or financial capital through such a market and can sell shares of their business. You will learn the exact mechanism of how this works in the higher grades.

AP SCERT

https://aravathiteacher.com

అన్వేషిద్దాం

→ సాంప్రదాయ ఉత్పత్తి పద్ధతులలో చాలా మటుకు పూర్తిగా కనుమరుగయ్యాయి లేదా తగ్గిపోతున్నాయి. ఉదాహరణకు, 16వ శతాబ్దంలో యూరోపియన్లు హిందూ మహాసముద్రానికి వచ్చిన తర్వాత కుట్టిన నౌకల నిర్మాణం భారీగా తగ్గిపోయింది. ఇప్పుడు ఈ పద్ధతిని చిన్న మత్స్య కార పడవల తయారీలో ఉపయోగిస్తున్నారు.

→ దేశీయ సాంకేతిక పద్ధతుల వినియోగం ఎందుకు తగ్గిపోయాయని మీరు అనుకుంటున్నారు? తరగతిలో చర్చించండి.

→ మీ ప్రాంతంలో ఉండే మనుషుల శ్రమ, నైపుణ్యాన్ని చూపించే కొన్ని పద్ధతులు మరియు ఉత్పత్తుల గురించి తెలుసుకోండి. చిత్రాలు, పుస్తకాలు ఉపయోగించి తరగతిలో క్లుప్తంగా వివరించండి.

మూలధనం: అర్థశాస్త్రంలో, వస్తు సేవలను ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే భౌతిక పరమైన లేదా ఆర్థికపరమైన ఏ ఆస్తినైనా మూలధనంగా పరిగణిస్తారు.

మూలధనం

వ్యాపారాలకు మూలధనం కూడా అవసరం. ఇది వారి రోజువారీ కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన ద్రవ్య వనరులు మరియు యంత్రాలు, పరికరాలు, వాహనాలు, అమ్మకపు బండ్లు, కంప్యూటర్లు, దుకాణాలు, కర్మాగారాలు, కార్యాలయ భవనాలు మొదలైన మన్నిక గల ఆస్తుల రూపంలో ఉంటుంది. రత్న తన హోటల్‌ను ప్రారంభించడానికి భూమిని అద్దెకు తీసుకోవడం, ఫర్నీచర్ కొనడం, వంట సామగ్రి కొనడం వంటి పనులకు డబ్బు అవసరమైన విధంగా ఇది ఉంటుంది. వీటిని అన్నింటినీ 'మూలధనం' అంటారు. అంటే డబ్బు మరియు వస్తు సేవలను ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే మానవ నిర్మిత వనరులు ఇందులో భాగమే.

తయారీ పరిశ్రమకు లేదా సేవా రంగంలో ఉన్న సంస్థకు అయినా మూలధనం అత్యవసరం.కానీ వ్యాపార సంస్థలు మూలధనాన్ని ఎక్కడి నుండి పొందుతాయి? సాధారణంగా వ్యక్తులు వ్యాపారం ప్రారంభించేటప్పుడు వ్యక్తిగత పొదుపులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు వారు అందించే సహాయం ప్రాథమిక ఆర్థిక వనరులుగా ఉంటాయి. అంటే ఇది రత్న తన వ్యాపారాన్ని ప్రారంభించినప్పుడు చేసినట్లుగా అన్నమాట. అయితే, రత్నకి వ్యాపారం ప్రారంభించడానికి ఈ డబ్బు సరిపోలేదు, అందుకే ఆమె ఆ కొరతను తీర్చుకోవడానికి బ్యాంక్ నుండి రుణం తీసుకుంది. ఆమె తాను తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేటప్పుడు వడ్డీతో పాటు మొత్తాన్ని కొంత కాలంలో చెల్లించింది. అదేవిధంగా, పెద్ద కంపెనీలకు తమ వ్యాపారాన్ని విస్తరించడానికి ఎంతో డబ్బు అవసరం అవుతుంది. అందువల్ల అవి స్టాక్ మార్కెట్ ద్వారా ప్రజల నుంచి డబ్బును సేకరిస్తాయి. స్టాక్ మార్కెట్ అనేది షేర్లు కొనుగోలు చేసి, విక్రయించే ఒక ప్రత్యేకమైన మార్కెట్. పెద్ద కంపెనీలు తమ లాభాల్లో వాటాను, (దీనినే డివిడెండ్ అంటారు) ఇస్తామని చెప్పి ప్రజల నుండి డబ్బును సేకరిస్తాయి. అంటే, పెద్ద వ్యాపార సంస్థలు ఈ మార్కెట్ ద్వారా డబ్బును లేదా ఆర్థిక మూలధనాన్ని సేకరించి, తమ వ్యాపార సంస్థ యొక్క షేర్లను అమ్మగలవు. ఇది ఎలా పనిచేస్తుందో మీరు పై తరగతుల్లో మరింత వివరంగా నేర్చుకుంటారు.

AP SCERT

https://aravathiteacher.com



Fig. 8.10. Machinery



Fig. 8.11. Loans

LET'S EXPLORE

Identify a factory in your region. Find out how much capital may have been invested in the construction of the factory (you may provide an estimate). What kinds of equipment does the factory use to create its finished products?

Interest :The amount of money paid by the borrower of a loan to the lender for using their money for a specific time.
Dividend: An amount of money paid regularly by a company to its shareholders out of its profits.

Entrepreneurship

Entrepreneurship means starting your own business or creating something new to solve a problem. An entrepreneur is a person who comes up with an idea, takes risks, gathers other factors of production, and works hard to make their



Fig. 8.12. Bamboo and cane products, Andhra Pradesh



Fig. 8.13. Food processing

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 8.10 యంత్రాలు



చిత్రం 8.11 రుణాలు

అన్వేషిద్దాం

మీ ప్రాంతంలో ఒక కర్మాగారమును గుర్తించండి.ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎంత మూలధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఉండవచ్చు (మీరు ఒక అంచనా ఇవ్వవచ్చు) అనేది తెలుసుకోండి. ఫ్యాక్టరీ తన తుది ఉత్పత్తులను తయారు చేయడానికి ఏ రకపు పరికరాలను ఉపయోగించి ఉండవచ్చు?

వడ్డీ : రుణం తీసుకున్న వ్యక్తి, రుణదాతకు, వారి డబ్బును ఒక నిర్దిష్ట కాలంపాటు ఉపయోగించుకున్నందుకు అదనంగా చెల్లించే మొత్తం.

డివిడెండ్ : ఒక కంపెనీ తన లాభాల నుండి తన వాటాదారులకు నియమితంగా చెల్లించే మొత్తం.

వ్యవస్థాపకత

వ్యవస్థాపకత అంటే తమ స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడం లేదా ఒక సమస్యను పరిష్కరించడానికి ఏదైనా ఒక కొత్త దాన్ని సృష్టించడం అని అర్థం. ఒక కొత్త ఆలోచనతో వ్యాపారం ప్రారంభించి, నష్టభయాన్ని స్వీకరించి ఉత్పత్తికారకాలను సమీకరించి తన ఆలోచనలను విజయంతం చేయడానికి కష్టపడే వ్యక్తిని **వ్యవస్థాపకుడు** అంటారు.



చిత్రం 8.12 ఆంధ్రప్రదేశ్‌లో వెదురు మరియు కేన్‌తో తయారుచేసిన ఉత్పత్తులు



చిత్రం 8.13 ఆహార శుద్ధి చేసే విధానము

AP SCERT

https://aravalliteacher.com



Fig. 8.14. Pottery products, Delhi



Fig. 8.15. Petrochemical plant

Startup : A startup is an entrepreneurial venture with limited resources that aims at rapid growth and expansion while leveraging technology.

startup idea successful. An entrepreneur's vision for solving a problem helps bring innovative products and services to the market that benefit society and the nation. At the same time, they also create job opportunities and support livelihoods. In return, they derive a deep sense of satisfaction from seeing their dreams become a reality and serving the people.

Thus, an entrepreneur is one who:




Fig. 8.16. Tasks perfomed by an eletreprences.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 8.14 ఢిల్లీలోని మట్టిపాత్రల ఉత్పత్తులు




చిత్రం 8.15 పెట్రో కెమికల్ కర్మాగారం

స్టార్ట్ అప్ : *ఒక స్టార్ట్ అప్ అనేది పరిమిత వనరులతో ప్రారంభమయ్యే, వ్యవస్థాపకుల నూతన స్థాపన దీనిలో శీఘ్రాభివృద్ధి,విస్తరణను లక్ష్యంగా పెట్టుకుని, సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తారు.*

సమస్యను పరిష్కరించే వ్యవస్థాపకుని దృష్టి, సమాజానికి మరియు దేశానికి లాభదాయకమైన కొత్త ఉత్పత్తులు, సేవలు మార్కెట్లోకి రావడానికి సహాయపడుతుంది. అదే సమయంలో వారు ఉద్యోగ అవకాశాలు సృష్టించి, ప్రజల జీవనోపాధికి తోడ్పడతారు. దీనికి బదులుగా తమ కలలు నిజం చేసుకోగలగడం మరియు ప్రజలకు సేవ చేయగలగడం ద్వారా ఎక్కువ సంతృప్తిని పొందుతారు.

అందువల్ల ఒక వ్యవస్థాపకుడు అనగా ఎవరంటే:



చిత్రం 8.16. ఒక వ్యవస్థాపకుడు నిర్వహించే పనులు.

AP SCERT

https://aravathiteacher.com

The man who dreamed big for India

J.R.D. Tata — entrepreneur, industrialist and philanthropist



Fig. 8.17. J.R.D. Tata

Jehangir Ratanji Dadabhoy (J.R.D.) Tata was one of India's greatest entrepreneurs and played a big role in building modern India. He was born in 1904 and became the head of the Tata Group, one of the largest business groups in the country. He believed that businesses should not only make money but also help society.

He started India's first airline, Tata Airlines, in 1932, which later became Air India. Under his leadership, the Tata Group expanded into many areas like steel, cars, power, and chemicals. J.R.D. Tata was also known for caring about his workers and believed in providing them with good working conditions. He was a man of vision, hard work, and honesty. In 1992, he received the Bharat Ratna, India's highest civilian award, for his great service to the nation.



THINK ABOUT IT



- → What could be the lessons for young entrepreneurs that you can gather from the above case?
- → Does the existing knowledge of the entrepreneur help in finding solutions to the problem at hand? Or do they need to seek other sources?
- → Is profit the only motivation for an entrepreneur? Why or why not?
- → What are the other personality traits required to be a successful entrepreneur?

Technology : An Enabler of Production

Technology means the application of scientific knowledge. For example, a camera converts light into electrical signals to create a digital image. Any production-related activity uses some form of technology. Some early forms of technology that have existed since ancient times are still in use today.

Today, newer and advanced technological developments are applied in various areas, making our lives easier. For example, payments can be made at the click of a button through UPI (Unified Payments Interface); farmers can get advance weather updates; Global Positioning Systems (GPS) can discover the shortest routes for transporting goods, and so on. Have you noticed how old technology gets replaced by a new, better one?

APSCERT

https://aravathiteacher.com

భారతదేశం కోసం గొప్ప కలలు కన్న వ్యక్తి

జె.ఆర్.డి. టాటా– ఉద్యమదారుడు,

పారిశ్రామికవేత్త మరియు దాత



చిత్రం 8.17 J.R.D. టాటా

జహంగీర్ రతన్‌జి దాదాభాయ్ (జె.ఆర్.డి.) టాటా భారతదేశంలోని గొప్ప వ్యవస్థాపకులలో ఒకరు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన ఎంతో గొప్ప పాత్రను పోషించారు. ఆయన 1904లో జన్మించి, దేశంలోనే అతిపెద్ద వ్యాపార సమూహాల్లో ఒకటైన టాటా గ్రూప్‌కు నాయకత్వం వహించారు. వ్యాపారాలు కేవలం డబ్బు సంపాదించడానికే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడాలని నమ్మేవారు .

ఆయన భారతదేశపు మొదటి విమానయాన సంస్థ 'టాటా ఎయిర్‌లైన్స్' ను 1932లో ప్రారంభించారు, ఇది తరువాత ఎయిర్ ఇండియాగా మారింది. ఆయన నాయకత్వంలో టాటా గ్రూప్ ఉక్కు, కార్లు, విద్యుత్, రసాయనాలు వంటి అనేక రంగాల్లోకి విస్తరించింది. తన కార్మికుల పట్ల ఎంతో శ్రద్ధ చూపడంలో, వారికి మంచి పని పరిస్థితులు కల్పించడంలో జె.ఆర్.డి. టాటా సుపరిచితులు. ఆయన దూరదృష్టికి, కష్టపడే స్వభావానికి, నిజాయితీకి ప్రతీకగా నిలిచారు. దేశానికి చేసిన అసాధారణ సేవలకుగాను 1992లో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును ఆయన అందుకున్నారు.



ఆలోచించండి



→ పైన తెలిపిన ఇతివృత్తం నుంచి యువ వ్యవస్థాపకులు ఏయే పాఠాలు నేర్చుకోవచ్చు?

→ వ్యవస్థాపకులకు ఉన్న ప్రస్తుత జ్ఞానం ప్రస్తుత సమస్యల పరిష్కారానికి సరిపోతుందా? లేక వేరే మార్గాలను వారు వెతకాల్సి ఉందా ?

→ లాభం మాత్రమే వ్యవస్థాపకులకు ప్రేరణా శక్తినా? ఎందుకు లేదా ఎందుకు కాదు?

→ విజయవంతమైన వ్యాపారవేత్త కావడానికి ఏ ఇతర వ్యక్తిగత లక్షణాలు అవసరం?

సాంకేతికత : ఉత్పత్తికి ఒక సహాయకారి

సాంకేతికత అంటే శాస్త్ర జ్ఞానాన్ని అన్వయించడం. అంటే ఉదాహరణకు ఒక డిజిటల్ చిత్రాన్ని ఏర్పరచడానికి కెమెరా కాంతిని విద్యుత్ సంకేతాలుగా మారుస్తుంది. ఏ ఉత్పత్తి కార్యకలాపమైనా ఏదో ఒక రూపంలో టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రాచీన కాలం నుండి మనుషులు ఉపయోగిస్తున్న కొన్ని పురాతన సాంకేతిక పద్ధతులు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి.

ఇప్పుడు కొత్త మరియు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు అనేక రంగాల్లో ఉపయోగించబడుతూ మన జీవనాన్ని మరింత సులభతరం చేస్తున్నాయి. ఉదాహరణకు UPI (ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ) ద్వారా ఒక బటన్ నొక్కగానే చెల్లింపులు చేయవచ్చు, రైతులు ముందుగానే వాతావరణ సమాచారాన్ని పొందగలరు, సరుకుల రవాణాకు అతి దగ్గర మార్గాన్నిGPS (భూమిపై ఉన్న వస్తువుల ఖచ్చితమైన స్థానాన్ని తెలియజేసే వ్యవస్థ.) కనుగొనగలదు. ఇలా మరెన్నోఉన్నాయి. పురాతన సాంకేతికత స్థానంలో కొత్త, మెరుగైన సాంకేతికతను ఎలా వాడుతారో మీరు గమనించారా?

AP SCERT

https://aravathiteacher.com



Fig. 8.18. Drones spraying fertilisers to improve crop health



Fig. 8.19. Robots assisting in surgical processes

This process makes it easier for people and businesses to get things done and improve how they work. For example, instead of sending letters by post, we now use email to communicate with people quickly and at a lower cost. However, remember that technological progress does not always mean replacing old technologies some, like pulleys and wheelbarrows, are still in use.



Fig. 8.20. A wheelbarrow on a construction site



Fig. 8.21. Pulley used in boats

Now, let's look at examples of how technology is helping students learn, build new skills, and find jobs.*Technology paving the way for accessing knowledge, skills, and job opportunities*

https://aravathiteacher.com



చిత్రం 8.18 పంటల ఆరోగ్యం మెరుగుపరచడానికి ఎరువులను పిచికారీ చేస్తున్న డ్రోన్లు



చిత్రం 8.19 శస్త్రచికిత్స ప్రక్రియల్లో సహాయం చేస్తున్న రోబోట్లు

ప్రజలు మరియు వ్యాపార సంస్థలు తమ పనులను సులభంగా చేసుకునేలా, తమ పనితీరుని మెరుగు పరచుకునేలా ఈ ప్రక్రియ సులభతరం చేస్తుంది. ఉదాహరణకు, పోస్టు ద్వారా ఉత్తరాలు పంపడానికి బదులుగా ఇప్పుడు ప్రజలకు త్వరగా, తక్కువ ఖర్చుతో సమాచారం ఇవ్వడానికి ఇ-మెయిల్ ఉపయోగిస్తున్నాము. అయితే, గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే సాంకేతిక పురోగతి అంటే ఎప్పుడూ పురాతన సాంకేతికతలను పూర్తిగా మార్చేయడం కాదు. ఉదాహరణకు కప్పీలు మరియు చక్రాల బండ్లు వంటివి ఇప్పటికీ ఉపయోగంలోనే ఉన్నాయి.



చిత్రం 8.20 నిర్మాణ స్థలంలో ఒక చక్రాల బండి



చిత్రం 8.21 పడవల్లో ఉపయోగించే కప్పీలు

ఇప్పుడు విద్యార్థులు నేర్చుకోవడానికి, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, ఉద్యోగాలను పొందడానికి సాంకేతికత ఎలా సహాయపడుతుంది అన్నదానికి కొన్ని ఉదాహరణలను చూద్దాం. జ్ఞానం, నైపుణ్యాలు మరియు ఉద్యోగావకాశాలను పొందడానికి సాంకేతికత మార్గం సుగమం చేస్తోంది.

https://aravathiteacher.com

A variety of online courses are available to students through Government platforms like SWAYAM (Study Webs of Active Learning for Young Aspiring Minds), which offers courses for Grade 9 onwards and operates on Massive Open Online Courses (MOOCs) through which learners can explore subjects like robotics, aquaculture, textile printing, and so on that are free of cost. Students benefit from learning at their own pace, from anywhere, while pursuing other jobs or courses. Online portals, like the Government's National Career Service, help people find job opportunities across various sectors, from plumbing to accounting. This is how technology has eliminated geographical barriers, allowing people access to knowledge, skill development and jobs in India and abroad. The services to these online portals can be accessed through the following links:



Fig. 8.22. Online learning

* https://swayam.gov.in/
* https://www.ncs.gov.in/



LET'S EXPLORE



→ Can you think of some technological advancements that have impacted the lives of people and communities around you? Talk to elders at home and in the neighbourhood about it.

→ Think of an invention that you would like to make to solve a problem. Write its related information on a piece of paper, such as its name, what it does, and how it works, sketches or drawings of what it would look like, and so on. Discuss with your classmates.

How are the Factors Connected?

The factors land, labour, capital, entrepreneurship and technology are combined to produce goods and services, and the proportion of each factor used depends on the product. For example, output from the agriculture, construction, and handicraft sectors relies more on labour and thus is labourintensive, while semiconductor chips or satellites require more capital, specialised machinery, and are capital-intensive.

These factors complement each other and are interconnected; in case of some missing or misused factors, production can become inefficient or can be halted. However, in some cases, new techniques can change the proportion used and output.

AP SCERT

https://aravathiteacher.com



చిత్రం 8.22 ఆన్ లైన్ లో నేర్చుకోవడం.

SWAYAM (ఔత్సాహిక యువత, విద్యార్థుల కోసం చురుకైన అభ్యాసం మరియు అధ్యయన జాలాలు.) లాంటి ప్రభుత్వ వేదికల ద్వారా విద్యార్థులకు వివిధ రకాల ఆన్‌లైన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇది 9వ తరగతి నుంచి కోర్సులను అందిస్తుంది. Massive Open Online Courses (MOOCs) రూపంలో పనిచేస్తుంది. దీని ద్వారా విద్యార్థులు రోబోటిక్స్, ఆక్వాకల్చర్, టెక్స్‌టైల్ ప్రింటింగ్ మొదలైన విషయాలను ఉచితంగా నేర్చుకోవచ్చు. విద్యార్థులు మరో ఉద్యోగం లేదా కోర్సు చేస్తూనే, ఎక్కడి నుండైనా, తమకు అనుకూలంగా ఉన్న సమయంలో తన సామర్థ్యానికి అనుగుణంగా నేర్చుకోవచ్చు. ఇది వారికి లాభదాయకం. National Career Service వంటి ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్స్ ప్లంబింగ్ నుండి అకౌంటింగ్ వరకూ వివిధ రంగాల్లో ఉద్యోగావకాశాలను పొందడంలో ప్రజలకు సహాయం చేస్తాయి. ఈ విధంగా సాంకేతికత ప్రజలకు భారతదేశంలో మాత్రమే కాకుండా విదేశాలలో కూడా జ్ఞానం, నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల ప్రాప్తిని సాధ్యం చేసి, భౌగోళిక సరిహద్దులను చెరిపేసింది. ఈ ఆన్‌లైన్ పోర్టల్స్ యొక్క సేవలను క్రింది లింకుల ద్వారా పొందవచ్చు:

* *https://swayam.gov.in,*
* *http://www.ncs.gov.in/*

అన్వేషిద్దాం

→ మీ చుట్టూ ఉన్న ప్రజలు మరియు సముదాయాల జీవితాలను ప్రభావితం చేసిన సాంకేతికాభివృద్ధులలో కొన్నింటిని గుర్తు తెచ్చుకోగలరా? ఇంట్లో పెద్దలతో, పొరుగువారితో ఈ విషయంపై మాట్లాడండి.

→ మీరు పరిష్కరించాలనుకుంటున్న ఒక సమస్యకు సంబంధించిన కొత్త ఆవిష్కరణ గురించి ఆలోచించండి. ఆ ఆవిష్కరణ పేరు, అది ఏమి చేస్తుంది, ఎలా పనిచేస్తుంది అనేది ఒక కాగితంపై వ్రాయండి. అది ఎలా ఉంటుందో తెలిపే దాని రేఖా చిత్రాలను గీయండి. తరువాత మీ తోటి విద్యార్థులతో చర్చించండి.

ఉత్పత్తి కారకాలు ఎలా అనుసంధానమై ఉన్నాయి?

భూమి, కార్మికులు, మూలధనం, వ్యవస్థాపకత, సాంకేతికత ఈ అయిదు కారకాలను కలిపి వస్తు సేవలను ఉత్పత్తి చేస్తారు. వస్తువును బట్టి వాడే ప్రతి కారకం యొక్క నిష్పత్తి ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు వ్యవసాయం, నిర్మాణం, చేతివృత్తుల వంటి రంగాల్లో ఉత్పత్తి కార్మికులపై ఎక్కువగా ఆధారపడుతుంది, అందువల్ల ఇవి కార్మిక ఆధారిత రంగాలు. సెమీకండక్టర్ చిప్స్, ఉపగ్రహాలు వంటి వాటి తయారీకి ఎక్కువ మూలధనం, అధునాతన యంత్రాలు అవసరం అవుతాయి. అందువల్ల ఇవి మూలధన ఆధారితమైనవి.

ఈ కారకాలు ఒకదానికొకటి పూరకాలుగా ఉంటూ, పరస్పరం అనుసంధానమై ఉంటాయి. వీటిలో ఏదైనా లేకపోతే లేదా సరైన విధంగా ఉపయోగించకపోతే ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోవచ్చు లేదా పూర్తిగా ఆగిపోవచ్చు. అయితే కొన్ని సందర్భాలలో ఆధునిక పద్ధతులు కారకాల వాడుక మోతాదును, ఉత్పత్తిని మార్చగలవు.

AP SCERT

https://aravathiteacher.com

For instance, increased machine use in agriculture can lower dependence on labour. Similarly, 3-D printing can help revive the dying art forms in textiles by producing handloom products at a large scale to serve the market. The production inputs are available at different geographic locations. Businesses can procure them from these varied locations and combine the inputs to produce goods and services. Thus, the geographic interconnectedness provides businesses with access to varied inputs. However, production activities sometimes face severe supply chain challenges. The supply chain is a network of individuals, organisations, resources, activities and technology that are involved in the production and sale of goods.

When a disruption in the supply chain occurs due to relying on sources from far-off places, instead of local inputs, it results in a halt in the production process, as was the case during the COVID-19 pandemic.



DON'T MISS OUT



India is the world's second-largest mobile phone manufacturer after China in 2025! Let's understand these ideas through a flow chart depicting mobile phone manufacturing.




Fig. 8.23 The process of mobile phone assembly.

Human effort is involved at every stage of production to design, supervise, and improve products and processes. For example, teams of software, electrical, and mechanical engineers, along with project managers, use their expertise to develop a product. The entrepreneur provides guidance on how resources should be used. Then, procuring resources like land, factory space, machinery, and skilled workers requires financial resources.

Together, all these inputs are essential, working like puzzle pieces to create the goods and services we rely on!


https://aravathiteacher.com

ఉదాహరణకు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో కార్మికులపై ఆధారపడటం తగ్గుతుంది. అలాగే, 3-డి ప్రింటింగ్ సహాయంతో పెద్ద ఎత్తున చేనేత ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్లోకి పంపి, వస్త్ర రంగం లోని రంగులద్దే కళను పునరుద్ధరించవచ్చు. ఉత్పత్తి కోసం కావలసిన వనరులు వివిధ భౌగోళికప్రదేశాల్లో లభిస్తాయి. వ్యాపార సంస్థలు ఈ వేర్వేరు ప్రదేశాలనుంచి వనరులను తెచ్చుకుని, వాటిని కలిపి వస్తు సేవలను తయారుచేస్తాయి. ఈవిధంగా పరస్పర భౌగోళిక అనుసంధానం వ్యాపార సంస్థలకు విభిన్న వనరులను పొందే అవకాశం కల్పిస్తుంది. అయితే ఒక్కోసారి ఉత్పత్తి ప్రక్రియలో ఉన్న సరఫరా గొలుసులో తీవ్ర సమస్యలు ఎదురవుతాయి. సరఫరా గొలుసు అనేది వస్తువుల ఉత్పత్తి, విక్రయంలో పాత్ర పోషించే వ్యక్తులు, సంస్థలు, వనరులు, కార్యకలాపాలు మరియు సాంకేతికతల నెట్‌వర్క్ ను తెలుపుతుంది.

స్థానిక ఉత్పాదకాలపై కాకుండా సుదూర ప్రాంతాల నుండి వచ్చే వనరులపై ఆధారపడటం వలన సరఫరా గొలుసులో ఏదైనా అంతరాయం కలిగితే, COVID -19 మహమ్మారి సమయంలో జరిగినట్లు, మొత్తం ఉత్పత్తి ప్రక్రియ ఆగిపోతుంది.

తప్పక తెలుసుకోండి

2025 నాటికి భారతదేశం, చైనా తరువాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీ దేశం! ఈ భావనలను మొబైల్ ఫోన్ తయారీని చూపించే ఒక ఫ్లో చార్ట్ ద్వారా అర్థం చేసుకుందాం.



చిత్రం 8.23 చరవాణి యొక్క కూర్పు ప్రక్రియ

వస్తువులు రూపొందించడానికి, పర్యవేక్షించడానికి, వస్తువులు మరియు ప్రక్రియలను మెరుగుపరచడానికి ఉత్పత్తి ప్రక్రియలో ప్రతి దశలోను మానవ కృషి ఉంటుంది. ఉదాహరణకు, సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్ల బృందాలు ప్రాజెక్ట్ మేనేజర్లతో కలిసి తమ ప్రత్యేక నైపుణ్యాలను ఉపయోగించి ఒక వస్తువును తయారు చేస్తారు. వనరులను ఎలా ఉపయోగించాలో వ్యవస్థాపకుడు మార్గనిర్దేశం చేస్తాడు. తర్వాత, భూమి, ఫ్యాక్టరీ ప్రదేశం, యంత్రాలు, నైపుణ్యం ఉన్న కార్మికులను నియమించడానికి ఆర్థిక వనరులు అవసరం అవుతాయి.

ఒక ఫజిల్‌ను పూర్తి చేయడానికి పజిల్ ముక్కలు అన్నీ అవసరమైనట్లు, మనం ఆధారపడే వస్తు సేవలను తయారు చేయడానికి ఈ వనరులన్నీ అత్యవసరం అవుతాయి.

© NCERT

https://anavathiteacher.com

Responsibilities towards Factors of Production

When we produce goods, we use natural resources like land, water, and minerals. However, these resources are limited and can be harmed if we are not careful. For example, in Tamil Nadu, many people earn money by working in leather factories. This helps the local economy, but the waste from these factories can pollute rivers and soil. In the same way, when old smartphones are not recycled properly, harmful substances like lead and mercury can leak into the ground and water. This pollution can be dangerous for people, animals, and plants. That is why it is important for producers to use natural resources responsibly — so that we can meet our needs today without making it harder for future generations to meet theirs. They should try to reduce waste, avoid pollution, and protect the environment while making products.



THINK ABOUT IT



How are local communities and biodiversity affected by such activities? Do you also know some places around you that have seen water and land degradation over time? Discuss in class.

So, it is important for producers to adopt sustainable practices to replenish natural resources for future use.

SCERT



Fig. 8.24. Recycling industrial wastewater before releasing it into water bodies



Fig. 8.25. Use of recycled products as inputs

Apart from land and natural resources, businesses have responsibilities towards their workers and employees, which are summarised below.

https://aravathiteacher.com

ఉత్పత్తి కారకాల పట్ల మన బాధ్యతలు

మనం వస్తువులను తయారు చేసేటపుడు, భూమి, నీరు, ఖనిజాల వంటి సహజ వనరులను ఉపయోగిస్తాము. అయితే ఈ వనరులు పరిమితమైనవి. మనం జాగ్రత్తగా లేకపోతే వీటికి హాని జరుగవచ్చు. ఉదాహరణకు తమిళ నాడులో అనేక మంది చర్మ పరిశ్రమలలో పనిచేసి ఆదాయం పొందుతున్నారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు మంచిదే. కానీ, ఈ ఫ్యాక్టరీల నుండి వచ్చే వ్యర్థాలు నదులను, నేలను కలుషితం చేసే ప్రమాదం ఉంది. అదేవిధంగా పాత మొబైల్ ఫోన్‌లను సరైన విధంగా రీసైకిల్ చేయకపోతే, వాటిలో ఉండే సీసం, పాదరసం వంటి హానికర పదార్థాలు భూమి మరియు నీటిలో కలవవచ్చు. ఈ కాలుష్యం మనుషులకు, జంతువులకు, మొక్కలకు ప్రమాదకరం కావచ్చు. అందుకే ఉత్పత్తిదారులు సహజ వనరులను బాధ్యతగా ఉపయోగించడం చాలా ముఖ్యం. అలా చేస్తే భవిష్యత్తు తరాలు వారి అవసరాలు తీర్చుకోవడానికి ఇబ్బంది పడకుండా మన అవసరాలు ఇప్పుడు తీర్చుకోవచ్చు. వస్తువులు తయారు చేసేటపుడు వ్యర్థాలను తగ్గించడానికి, కాలుష్యాన్ని నివారించడానికి, పర్యావరణాన్ని రక్షించడానికి వారు ప్రయత్నం చెయ్యాలి.

ఆలోచించండి

అలాంటి కార్యకలాపాల వలన స్థానిక సముదాయాలు, జీవ వైవిధ్యం ఎలా ప్రభావితమైనాయి? మీ చుట్టూ ఉన్న, నీరు మరియు నేల క్షీణతకు గురైన ప్రాంతాల గురించి మీకు తెలుసా? తరగతిలో చర్చించండి.

అందువల్ల భవిష్యత్తులో వాడుకోవడానికి సహజ వనరులు పునరుద్ధరింప బడేలా, ఉత్పత్తిదారులు సుస్థిర విధానాలను అవలంబించడం చాలా అవసరం.



చిత్రం 8.24 పారిశ్రామిక మురుగు నీటిని నీటి వనరుల్లోకి విడుదల చేసే ముందు రీసైకిల్ చేయడం



చిత్రం 8.25 రీసైకిల్ చేసిన ఉత్పత్తులను ఉత్పాదకాలుగా వాడటం.

భూమి మరియు సహజ వనరులతో పాటు, వ్యాపార సంస్థలకు తమ శ్రామికుల మరియు ఉద్యోగుల పట్ల కూడా బాధ్యతలు ఉన్నాయి. వీటిని క్రింది విధంగా చెప్పవచ్చు:

https://aravathiteacher.com

- **Fair compensation and working conditions:** Employers need to ensure that workers are paid fairly for their labour and that they work in a safe environment.
- **Skill development and training:** There is a responsibility to invest in training and education to ensure that workers develop the skills necessary to remain competitive in the labour market.
- **Workplace rights and protections:** Laws and regulations for workers' rights relating to fair treatment, preventing discrimination, and providing benefits like health care or paid leave should be adhered to.

Businesses are motivated to address social and environmental concerns in their operations to benefit society and biodiversity through Corporate Social Responsibility (CSR). This includes reducing polluting activities, addressing the well-being of local communities, treating employees and customers with respect, and so on.



DON'T MISS OUT



India was the first nation in the world to bring a Corporate Social Responsibility law in 2014 that mandated companies to spend 2 per cent of their average profits of the last three years on CSR activities.



Before we move on ...

- Land, labour, capital and entrepreneurship are factors of production that are used in a particular proportion to produce goods and services. These factors complement each other and are interconnected.
- Human capital is the knowledge, skills, experience, and ability of individuals that contribute to their ability to perform work and create economic value. It is influenced by education, training, health, use of technology, and social context that make people more productive in the workforce.
- The resources help in the production of goods and services that serve society and need to be preserved and utilised judiciously.

AP SCERT

https://aravathiteacher.com

→ **న్యాయమైన పని పరిస్థితులు, పరిహారం :** యజమానులు, కార్మికులకు వారి శ్రమకు తగిన పారితోషికం అందేలా,వారు సురక్షితమైన వాతావరణంలో పనిచేసేలా చూడటం అవసరం.

→ **నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ:** విద్యపై కూడా పెట్టుబడి పెట్టవలసిన బాధ్యత కూడా ఉంది. తద్వారా కార్మికులు శ్రామిక మార్కెట్‌లో పోటీ పడగల నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.

→ **పని ప్రదేశ హక్కులు, రక్షణలు :** సరైన గౌరవం వివక్షత నివారణ, ఆరోగ్య పరిరక్షణ, ఆర్జిత సెలవులు వంటి ప్రయోజనాలను కల్పించే శ్రామిక హక్కులకు సంబంధించిన కార్మిక చట్టాలు, నియమాలను పాటించడం తప్పనిసరి.

→ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) ద్వారా సమాజానికి, జీవ వైవిధ్యానికి మేలు చేకూరేలా తమ కార్యకలాపాలలో సామాజిక, పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకునేలా వ్యాపార సంస్థలను ప్రోత్సహించాలి . కాలుష్యం తగ్గించడం, స్థానిక ప్రజల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడం, ఉద్యోగులు మరియు కష్టమర్లను గౌరవంగా చూడడం మొదలైనవి ఇందులో భాగంగా ఉంటాయి.



తప్పక తెలుసుకోండి



కంపెనీలు గత మూడు సంవత్సరాల సగటు లాభాలలో 2% CSR కార్యక్రమాలపై ఖర్చు చేయడం తప్పనిసరి చేసేలా2014 లో కార్పొరేట్ సామాజిక బాధ్యత చట్టాన్ని తీసుకువచ్చిన ప్రపంచంలోని మొదటి దేశం భారతదేశం.



ముగించే ముందు ...

→ వస్తు సేవలను ఉత్పత్తి చేయడానికి భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపకత అనే ఉత్పత్తి కారకాలను ఒక ప్రత్యేక నిష్పత్తిలో వాడతారు. ఇవి పరస్పర పూరకాలు, ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి.

→ జ్ఞానం, నైపుణ్యాలు, అనుభవం, పనిచేసే సామర్థ్యం, ఆర్థిక విలువను సృష్టించే వ్యక్తుల సామర్థ్యాన్ని మానవ మూలధనంగా వ్యవహరిస్తారు.

→ ఇది విద్య, శిక్షణ, ఆరోగ్యం, సాంకేతికత వాడకం, ప్రజలను మరింత ఉత్పాదకంగా చేసే సామాజిక పరిస్థితుల వంటి అంశాల ద్వారా ప్రభావితం అవుతుంది.

→ సమాజానికి అవసరమైన వస్తు సేవల ఉత్పత్తిలో వనరులు సహాయం చేస్తాయి. అందువల్ల వాటిని పరిరక్షించడం, జాగ్రత్తగా ఉపయోగించడం అత్యంత అవసరం.

AP SCERT

https://aravathiteacher.com

QUESTIONS, ACTIVITIES AND PROJECTS



1. What does the term demographic dividend refer to? ( )

   A) The benefit when a country has a large working age population

   B) The taxes collected from new entrepreneurs

   C) The profits earned by businesses in urban areas

   D) The financial aid given by the government to students.

2. What is the main aim of SWAYAM? ( )

   A) To provide free and accessible online courses to learners

   B) To conduct offline coaching classes for Grade 9 students

   C) To offer only vocational training in rural areas

   D) To replace schools and colleges completely.

3. How are the factors of production different from each other? What are the difficulties you faced in classifying the factors of production in the exercise given in-text?
4. How does human capital differ from physical capital?
5. How do you think technology is changing how people develop their skills and knowledge?
6. A skill is something you learn and practice to get better. It helps you do things well, like playing a sport, creative writing, solving math problems, cooking, or even communicating well with people. If you could learn one skill today, what would it be and why?
7. Do you think entrepreneurship is the driving force of production? Why or why not?
8. Can technology replace other factors like labour? Is this good or bad? Support your answer with the help of an example.
9. How do education and skill training affect human capital? Can they substitute for each other, or do they complement each other?
10. Imagine you want to start a business that produces steel water bottles. What kind of inputs are needed? How would you obtain them? Suppose one of the factors is missing; what happens to your business operations?

AP SCERT

https://aravathiteacher.com

ప్రశ్నలు, కృత్యాలు మరియు ప్రాజెక్టులు



1. జనాభా డివిడెండ్ అనే పదం దేనిని సూచిస్తుంది? ( )

   ఎ) ఒక దేశంలో పని చేసే ఫయస్సు గల జనాభా ఎక్కువగా ఉన్నప్పుడు కలిగే ప్రయోజనం

   బి) కొత్త పారిశ్రామికవేత్తల నుండి వసూలు చేసిన పన్నులు

   సి) పట్టణ ప్రాంతాల్లోని వ్యాపారాలు సంపాదించిన లాభాలు

   డి) విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం.

2. స్వయం (SWAYAM) యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి? ( )

   ఎ) అభ్యాసకులకు ఉచిత మరియు అందుబాటులో ఉండే ఆన్‌లైన్ కోర్సులను అందించడం

   బి) 9వ తరగతి విద్యార్థులకు ఆఫ్‌లైన్ కోచింగ్ తరగతులను నిర్వహించడం

   సి) గ్రామీణ ప్రాంతాల్లో కేవలం వృత్తి విద్యను అందించడం

   డి) పాఠశాలలు మరియు కళాశాలలను పూర్తిగా భర్తీ చేయడం.

3. ఉత్పత్తి కారకాలు ఒకదానికొకటి ఎలా భిన్నంగా ఉంటాయి? పాఠంలో ఇచ్చిన అభ్యాసంలో ఉత్పత్తి కారకాలను వర్గీకరించడంలో మీరు ఎదుర్కొన్న ఇబ్బందులు ఏమిటి?

4. మానవ మూలధనం భౌతిక మూలధనం నుండి ఎలా భిన్నంగా ఉంటుంది?

5. ప్రజలు తమ నైపుణ్యాలను మరియు జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునే విధానాన్ని సాంకేతికత ఎలా మారుస్తుందని మీరు భావిస్తున్నారు?

6. నైపుణ్యం అనేది మీరు నేర్చుకుని, మెరుగుపడటానికి సాధన చేసే విషయం. ఇది క్రీడలు ఆడటం, సృజనాత్మకంగా రాయడం, గణిత సమస్యలను పరిష్కరించడం, వంట చేయడం లేదా ప్రజలతో చక్కగా సంభాషించడం వంటి పనులను బాగా చేయడానికి మీకు సహాయపడుతుంది. మీరు ఈ రోజు ఒక నైపుణ్యాన్ని నేర్చుకోగలుగుతారు అనుకోండి అప్పుడు ఏ నైపుణ్యాన్ని నేర్చుకుంటారు. ఎందుకు నేర్చుకుంటారు?

7. వ్యవస్థాపకత అనేది ఉత్పత్తికి 'చోదక శక్తి' అని మీరు భావిస్తున్నారా! ఎందుకు? ఎందుకు కాదు?

8. సాంకేతికత, శ్రమ వంటి ఇతర కారకాలను భర్తీ చేయగలదా? ఇది మంచిదా చెడ్డదా? ఒక ఉదాహరణ సహాయంతో మీ సమాధానాన్ని సమర్థించుకోండి.

9. విద్య మరియు నైపుణ్య శిక్షణ మానవ మూలధనాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి? అవి ఒకదానికొకటి ప్రత్యామ్నాయంగా ఉండగలవా, లేదా ఒకదానికొకటి పూరకంగా ఉంటాయా?

10. మీరు స్టీల్ వాటర్ బాటిళ్లను ఉత్పత్తి చేసే వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటున్నారని ఊహించుకోండి. ఎలాంటి ముడిసరుకులు అవసరం? మీరు వాటిని ఎలా పొందుతారు? కారకాలలో ఒకటి లోపిస్తే, మీ వ్యాపార కార్యకలాపాలకు ఏమవుతుంది?

AP SCERT

https://aravathiteacher.com

11. Interview an entrepreneur or founder to understand their motivation to start a business and the opportunities and challenges they saw. You can work in pairs to create a questionnaire to collect the information and share what you have learned in a report.

12. Think like an economist. Let's explore what happens when things change. If you were Ratna, what would you do in the following situations? Discuss with your classmates.

I. Suppose the rent for your space suddenly doubles.
- Will you raise the price of the food served to cover the costs?
- Will you look for a cheaper location?
- How does this affect your business?

II. Imagine one of your helpers quits suddenly.
- Can the remaining workers manage the same amount of work?
- Will you need to offer a higher salary to attract a new worker?

III. You receive a small loan to invest in better technology for your restaurant.
- Will this increase the production or improve quality?
- Will it help you reach more customers?

IV. Suppose another restaurant opens in the neighbourhood.
- How will you attract and keep your customers?
- Will you improve your service, reduce prices, or offer something new?

V. What government laws or rules should be changed to improve the ease of doing business?

AP SCERT



https://aravathiteacher.com

11. ఒక వ్యవస్థాపకుని ఇంటర్వ్యూ చేయండి. తద్వారా అతనిని ఒక వ్యాపారం చేయడానికి ప్రేరణ కల్పించిన అంశాలు, అతినికి ఏర్పడిన అవకాశాలు, ఎదురైన సవాళ్ళను తెలుసుకోండి. సమాచారాన్ని సేకరించడానికి ఒక ప్రశ్నావళిని రూపొందించడానికి మీరు జంటగా పని చేయవచ్చు మరియు మీరు నేర్చుకున్న విషయాలను ఒక నివేదికలో పంచుకోవచ్చు.

12. ఒక ఆర్థికవేత్తలా ఆలోచించండి. పరిస్థితులు మారినప్పుడు ఏమి జరుగుతుందో అన్వేషిద్దాం. మీరు రత్న అయితే, ఈ క్రింది పరిస్థితులలో మీరేం చేస్తారు? మీ సహవిద్యార్థులతో చర్చించండి.

I. మీ స్థలం యొక్క అద్దె అకస్మాత్తుగా రెట్టింపు అయిందని అనుకుందాం.

- ఖర్చులను భర్తీ చేయడానికి మీరు వడ్డించే ఆహారం ధరను పెంచుతారా?
- మీరు చౌకైన ప్రదేశం కోసం చూస్తారా?
- ఇది మీ వ్యాపారాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?

II. మీ సహాయకులలో ఒకరు అకస్మాత్తుగా పని మానేశారని ఊహించుకోండి.

- మిగిలిన కార్మికులు అంతే పనిని నిర్వహించగలరా?
- కొత్త కార్మికుడిని ఆకర్షించడానికి మీరు ఎక్కువ జీతం ఇవ్వవలసి వస్తుందా?

III. మీ రెస్టారెంట్ కోసం మెరుగైన సాంకేతికతలో పెట్టుబడి పెట్టడానికి మీకు ఒక చిన్న రుణం లభించింది.

- ఇది ఉత్పత్తిని పెంచుతుందా లేదా నాణ్యతను మెరుగుపరుస్తుందా?
- ఇది ఎక్కువ మంది కస్టమర్లను చేరుకోవడానికి మీకు సహాయపడుతుందా?

IV. పొరుగున మరో రెస్టారెంట్ తెరుచుకుందని అనుకుందాం.

- మీరు మీ కస్టమర్లను ఎలా ఆకర్షించి, నిలుపుకుంటారు?
- మీరు మీ సేవను మెరుగుపరుస్తారా, ధరలను తగ్గిస్తారా లేదా కొత్తదాన్ని అందిస్తారా?

V. వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఏ ప్రభుత్వ చట్టాలు లేదా నిబంధనలను మార్చాలి?



AP SCERT

https://aravathiteacher.com


Integrating Artificial Intelligence(AI)

Q1C1S9

Learning Outcomes : The student will be able to

1. Identify basic AI terms like Artificial Intelligence, sensor, input, output, data, and algorithm while learning Social Science.
2. Understand how sensors collect information and change it into digital data.
3. Explore how data is sorted, grouped, and arranged to find patterns, like in machine learning.
4. Distinguish between human observation and computer detection using examples such as maps, census, and vote counting.

Digital maps, population charts, quick election results, and online government services are examples of how Artificial Intelligence (AI) supports the study and organisation of society. The skills needed to understand AI - such as observation, classification, comparison, and pattern recognition- are already developed through Social Science.



Understanding AI in Social Science helps students see how technology supports society while emphasising the importance of fairness, responsibility, and human judgment in using digital tools wisely.



Disclaimer : "The use of AI tools by students must be strictly under the direct guidance and supervision of teachers and parents / guardians".

AP SCERT

https://aravathiteacher.com




కృత్రిమ మేధతో అనుసంధానం

B6M3F1

అభ్యసన ఫలితాలు : విద్యార్థి ఈ క్రింది వాటిని చేయగలరు

1. విద్యార్థులు సాంఘికశాస్త్రం చదివేటప్పుడు కృత్రిమ మేధస్సు (AI), సెన్సార్, ఇన్‌పుట్, అవుట్‌పుట్, డేటా, అల్గరిథమ్ వంటి ప్రాథమిక పదాలను గుర్తించగలుగుతారు.
2. సెన్సార్లు సమాచారాన్ని సేకరించి, ఎలా దానిని డిజిటల్ డేటాగా మారుస్తాయో అర్థం చేసుకుంటారు.
3. మెషిన్ లెర్నింగ్‌లో వలె డేటాను వర్గీకరించడం, సమూహాలుగా చేయడం, క్రమంగా అమర్చడం ద్వారా నమూనాలను ఎలా గుర్తించవచ్చో అర్థం చేసుకుంటారు.
4. మనుషుల పరిశీలన మరియు కంప్యూటర్ల గుర్తించే విధానం మధ్య తేడాను మ్యాపులు, జనగణన సమాచారం, ఓట్ల లెక్కింపు వంటి ఉదాహరణల ద్వారా తెలుసుకుంటారు.

డిజిటల్ మ్యాపులు, జనాభా పట్టికలు, ఎన్నికల ఫలితాలు మరియు ప్రభుత్వ ఆన్‌లైన్ సేవల ద్వారా సమాజాన్నిఅధ్యయనంచేయడంలోకృత్రిమ మేధస్సు (AI) సహాయపడుతుంది. పరిశీలన, వర్గీకరణ, పోలిక మరియు నమూనాలను గుర్తించడం వంటి నైపుణ్యాలు సాంఘిక శాస్త్రంలోనే అభివృద్ధి చెందుతాయి.



ఇలా సాంఘిక శాస్త్రంలో AI ను అర్థం చేసుకోవడం ద్వారా సాంకేతికత సమాజానికి చేసే సేవలను విద్యార్థులు తెలుసుకుంటారు. అలాగే డిజిటల్ సాధనాలను ఉపయోగించే సమయంలో న్యాయం, బాధ్యత మరియు మానవ నిర్ణయానికి ఉన్న ప్రాముఖ్యతను వారు గ్రహిస్తారు.



డిస్క్లెమర్ : "విద్యార్థులు **AI** సాధనాలను ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల/సంరక్షకుల ప్రత్యక్ష మార్గదర్శకత్వం, పర్యవేక్షణలో మాత్రమే ఉపయోగించడం జరుగవలెను".

AP SCERT

https://aravathiteacher.com

Foundations of AI in Social Science Learning

Social Science develops skills such as observation, classification, comparison, and pattern recognition. These same skills are also used in Artificial Intelligence (AI), which helps machines study data from maps, numbers, images, and text to identify patterns and connections. Through activities like reading maps, arranging historical events, classifying resources, and analysing population data, students practise thinking skills that are essential for understanding AI systems. Machines perform similar tasks by collecting digital data, analysing it, and producing organised information. Thus, the skills learned in Social Science form the foundation for understanding AI and digital technologies


AI and Social Science

Artificial Intelligence (AI) lets machines do tasks that need analysis, classification, comparison, and decision-making. Using satellites, sensors, databases, and software, machines collect information about land, people, and activities, turn it into data, find patterns, and give useful results like maps, reports, predictions, and digital services.

The same skills we learn in Social Studies reading maps, studying history, understanding government, and analysing the economy are also used by AI.

Guidance : This section should be introduced through discussion so that students can participate and share ideas, rather than just listening to explanations. Encourage them to use examples from Social Studies, maps, classroom activities, and daily life. First, help students notice important skills like observing society, reading maps, comparing events, arranging information in order, and grouping data. Explain that these skills from History, Geography, Civics, and Economics like understanding events, finding patterns, and reasoning also form the basis for learning about Artificial Intelligence (AI).

Example 1: Observation and Classification



AP SCERT

https://aravathiteacher.com

సాంఘిక శాస్త్ర అభ్యసనలో AI ప్రాథమిక అంశాలు

సాంఘిక శాస్త్రాన్ని అభ్యసించడం ద్వారా విద్యార్థుల్లో పరిశీలన, వర్గీకరణ, పోలిక మరియు నమూనాలను గుర్తించడం వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. ఇవే నైపుణ్యాలను కృత్రిమ మేధస్సు కూడా ఉపయోగిస్తుంది. AI ద్వారా యంత్రాలు మ్యాపులు, సంఖ్యలు, చిత్రాలు మరియు పాఠ్య సమాచారం వంటి డేటాను పరిశీలించి అందులోని నమూనాలు మరియు సంబంధాలను గుర్తిస్తాయి. మ్యాపులను చదవడం, చారిత్రక సంఘటనలను క్రమంగా అమర్చడం, వనరులను వర్గీకరించడం, జనాభా సమాచారాన్ని విశ్లేషించడం వంటి కార్యకలాపాలు విద్యార్థుల ఆలోచనా నైపుణ్యాలను పెంపొందిస్తాయి. యంత్రాలు కూడా ఇలాంటి పనులను డిజిటల్ డేటాను సేకరించి, విశ్లేషించి క్రమబద్ధమైన సమాచారంగా మార్చడం ద్వారా నిర్వహిస్తాయి. అందువల్ల సాంఘిక శాస్త్రంలో నేర్చుకునే ఈ నైపుణ్యాలు కృత్రిమ మేధస్సు మరియు డిజిటల్ సాంకేతికతలను అర్థం చేసుకోవడానికి పునాదిగా పనిచేస్తాయి.


కృత్రిమ మేధస్సు మరియు సాంఘిక శాస్త్రం

కృత్రిమ మేధస్సు యంత్రాలకు విశ్లేషణ, వర్గీకరణ, పోలిక మరియు నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ఉపగ్రహాలు, సెన్సార్లు మరియు డేటాబేస్‌ల ద్వారా భూమి గూర్చి, ప్రజల కార్యకలాపాల గురించి సమాచారాన్ని సేకరించి, దానిని డేటాగా మార్చి విధానాన్ని గుర్తిస్తాయి. ఆ సమాచారాన్ని మ్యాపులు, నివేదికలు మరియు డిజిటల్ సేవల రూపంలో ఉపయోగిస్తారు.

మ్యాపులను చదవడం, చరిత్రను అధ్యయనం చేయడం, ప్రభుత్వ మరియు ఆర్థిక వ్యవస్థలను అర్థం చేసుకోవడం వంటి సాంఘికశాస్త్ర నైపుణ్యాలను కూడా AI ఉపయోగిస్తుంది. ఇది సామాజిక అవగాహన మరియు ఆధునిక సాంకేతికత మధ్య ఉన్న సంబంధాన్ని చూపిస్తుంది.

మార్గదర్శకత్వం: ఈ విభాగాన్ని కేవలం వివరణలు వినడమే కాక, విద్యార్థులు పాల్గొని తమ ఆలోచనలను పంచుకునేలా చర్చ ద్వారా పరిచయం చేయాలి. సాంఘిక శాస్త్రం, పటాలు, తరగతి గది కార్యకలాపాలు మరియు దైనందిన జీవితం నుండి ఉదాహరణలు ఉపయోగించమని వారిని ప్రోత్సహించండి. మొదటగా, సమాజాన్ని పరిశీలించడం, పటాలను చదవడం, సంఘటనలను పోల్చడం, సమాచారాన్ని క్రమబద్ధంగా అమర్చడం మరియు దత్తాంశాన్ని సమూహాలుగా విభజించడం వంటి ముఖ్యమైన నైపుణ్యాలను విద్యార్థులు గమనించేలా సహాయం చేయండి. చరిత్ర, భూగోళశాస్త్రం, పౌరశాస్త్రం మరియు అర్థశాస్త్రం నుండి వచ్చిన ఈ నైపుణ్యాలు–అంటే సంఘటనలను అర్థం చేసుకోవడం, నమూనాలను కనుగొనడం మరియు తార్కికంగా ఆలోచించడం వంటివి–కృత్రిమ మేధస్సు (AI) గురించి నేర్చుకోవడానికి కూడా ఆధారాన్ని ఏర్పరుస్తాయని వివరించండి.

ఉదాహరణ 1: పరిశీలన మరియు వర్గీకరణ




AP SCERT

https://aravathiteacher.com

We observe natural resources like land, water, forests, and minerals, and classify them into groups such as renewable and non-renewable. This helps us use and conserve them properly. Similarly, Artificial Intelligence collects data about resources using satellites and sensors. It converts this into digital data and analyses it using algorithms and machine learning. AI then classifies resources into categories like water, land, and vegetation. Thus, just as we classify natural resources for better understanding, AI systems also organise data using pattern recognition to manage and protect resources efficiently.

Thinking with AI :	How can Artificial Intelligence help in protecting forests when their area is decreasing? Scan the QR code for more information
Key Words:	**Sensor:** A device that detects physical features like light, colour, and surface patterns of Earth. **Input:** Information collected by the sensor about land, water, and vegetation. **Digital Data:** Information converted into numbers and codes so a computer can process it.

Example 2: Classification and Reorganisation of Regions



India's states were reorganised based on common features like language, culture, and administrative needs, which is called classification. Similarly, a computer or digital map uses data like population, language codes, and boundaries to find patterns and group areas into regions. Thus, just as humans classify regions to organise the country, machines use pattern recognition to organise data in digital maps.


AP SCERT

https://aravathiteacher.com

మనము భూమి, నీరు, అడవులు, ఖనిజాలు వంటి సహజ వనరులను పరిశీలించి, వాటిని పునరుత్పత్తి అయ్యేవి మరియు పునరుత్పత్తి కానివి అని వర్గీకరిస్తాము. ఇది వాటిని సరైన విధంగా ఉపయోగించడానికి మరియు సంరక్షించడానికి సహాయపడుతుంది. అలాగే, కృత్రిమ మేధస్సు (AI) ఉపగ్రహాలు మరియు సెన్సార్ల ద్వారా వనరుల గురించి డేటాను సేకరిస్తుంది. దానిని డిజిటల్ డేటాగా మార్చి, ఆల్గారిథమ్‌లు మరియు మెషిన్ లెర్నింగ్ ద్వారా విశ్లేషిస్తుంది. తరువాత AI , నీరు, భూమి, వృక్షావరణం వంటి వర్గాలుగా వనరులను విభజిస్తుంది. అందువల్ల, మనము సహజ వనరులను అర్థం చేసుకోవడానికి వర్గీకరించినట్లే, AI కూడా నమూనాలను గుర్తించి డేటాను క్రమబద్ధం చేసి వనరులను సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు సంరక్షించడానికి ఉపయోగపడుతుంది.

AIతో ఆలోచించడం :	అటవీ విస్తీర్ణం తగ్గుతున్నప్పుడు వాటిని సంరక్షించడంలో కృత్రిమ మేధస్సు (AI) ఎలా సహాయపడుతుంది? మరింత సమాచారం కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
కీలక పదాలు :	**సెన్సార్ –** కాంతి, రంగు మరియు భూమి ఉపరితల నమూనాల వంటి భౌతిక లక్షణాలను గుర్తించే ఒక పరికరం. **ఇన్‌పుట్ –** భూమి, నీరు మరియు వృక్షసంపదకు సంబంధించి సెన్సార్ సేకరించిన సమాచారం. **డిజిటల్ డేటా –** కంప్యూటర్ ప్రాసెస్ చేయగలిగేలా సంఖ్యలు మరియు సంకేతాలుగా మార్చబడిన సమాచారం.

ఉదాహరణ 2 : ప్రాంతాల వర్గీకరణ మరియు పునర్వ్యవస్థీకరణ




భారతదేశంలోని రాష్ట్రాలను భాష, సంస్కృతి, పరిపాలనా అవసరాలు వంటి సామాన్య లక్షణాల ఆధారంగా పునర్వ్యవస్థీకరించారు, దీనిని వర్గీకరణ అంటారు. అలాగే, కంప్యూటర్ లేదా డిజిటల్ మ్యాప్ జనాభా, భాషా కోడ్లు, సరిహద్దులు వంటి డేటాను ఉపయోగించి నమూనాలను గుర్తించి ప్రాంతాలను గుంపులుగా విభజిస్తుంది. అందువల్ల, మనుషులు దేశాన్ని క్రమబద్ధం చేయడానికి ప్రాంతాలను వర్గీకరించినట్లే, యంత్రాలు కూడా నమూనాలను గుర్తించి డిజిటల్ మ్యాప్‌లలో డేటాను క్రమబద్ధం చేస్తాయి.

https://aravathiteacher.com

Thinking with AI :	How does a computer use data like language, population, and boundaries to group areas into regions? Scan the QR code for more information
Key Words:	**Observation :** Noticing similarities or differences in people, places, or things. **Pattern recognition:** Finding similar trends or features in information or data. **Digital map:** A computer-based map that organises information about places.

Example 3: Counting Votes and Measuring Representation




In elections, each vote has equal value and is counted carefully to ensure fairness and accuracy. Similarly, electronic voting machines use Artificial Intelligence to record button presses, convert votes into digital data, and calculate results precisely. Thus, just as measurement ensures accuracy in science, careful vote counting ensures fairness in the electoral system.

Thinking with AI :	When a voter presses a button on an Electronic Voting Machine (EVM), what steps take place between the vote being cast and the final result being declared? Describe the process from recording the vote to announcing the winner. Scan the QR code for more information
Key Words:	**Digital Data:** Information converted into numbers that computers can store, process, and analyse. **Numerical Information:** Data represented in the form of numbers that machines use for counting, calculation, and analysis.

https://aravathiteacher.com

AIతో ఆలోచించడం :	కంప్యూటర్ భాష, జనాభా, సరిహద్దులు వంటి డేటాను ఉపయోగించి ప్రాంతాలను ఎలా గుంపులుగా విభజిస్తుంది? మరింత సమాచారం కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
కీలక పదాలు :	**పరిశీలన –** వ్యక్తులు, ప్రదేశాలు లేదా వస్తువులలో ఉన్న సామాన్యతలు లేదా తేడాలను గమనించడం. **నమూనా గుర్తింపు –** సమాచారంలో లేదా డేటాలో ఉన్న సమాన ధోరణులు లేదా లక్షణాలను గుర్తించడం. **డిజిటల్ మ్యాప్ –** ప్రదేశాల గురించి సమాచారాన్ని క్రమబద్ధంగా చూపించే కంప్యూటర్ ఆధారిత మ్యాప్.

ఉదాహరణ 3 : అధికారం మరియు పరిపాలనను వ్యవస్థీకరించడం




ఎన్నికల్లో ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుంది. న్యాయం, ఖచ్చితత్వం కోసం వాటిని జాగ్రత్తగా లెక్కిస్తారు. అలాగే, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు కృత్రిమ మేధస్సు (AI)ను ఉపయోగించి బటన్ నొక్కిన వివరాలను నమోదు చేసి, ఓట్లను డిజిటల్ డేటాగా మార్చి, ఫలితాలను ఖచ్చితంగా లెక్కిస్తాయి. అందువల్ల, శాస్త్రంలో కొలత ఖచ్చితత్వాన్ని నిర్ధారించినట్లే, జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు ఎన్నికల వ్యవస్థలో న్యాయాన్ని నిర్ధారిస్తుంది.

AIతో ఆలోచించడం :	ఒక ఓటరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (EVM)పై బటన్ నొక్కినప్పుడు, ఓటు నమోదు కావడం నుంచి తుది ఫలితం ప్రకటించే వరకు ఏయే దశలు జరుగుతాయి? ఓటును నమోదు చేయడం నుండి విజేతను ప్రకటించే వరకు జరిగే ప్రక్రియను వివరించండి. మరింత సమాచారం కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
కీలక పదాలు :	**డిజిటల్ డేటా –** కంప్యూటర్లు నిల్వ చేయడానికి, ప్రాసెస్ చేయడానికి మరియు విశ్లేషించడానికి వీలుగా సంఖ్యలుగా మార్చబడిన సమాచారం. **సంఖ్యా సమాచారం –** యంత్రాలు లెక్కించడానికి, గణించడానికి మరియు విశ్లేషించడానికి ఉపయోగించే సంఖ్యల రూపంలో ఉండే డేటా.

https://aravathiteacher.com


Example 4: Detecting Control and Influence



In economic activities, factors like land, labour, capital, and enterprise contribute to production, though their roles are not always directly visible and are understood through results like output and profit. Similarly, Artificial Intelligence analyses data such as costs, inputs, and production levels to find patterns and show how each factor influences results. Thus, both economics and AI help us understand hidden contributions through their effects.

Thinking with AI :	If a computer cannot see land, labour, or capital directly, it uses to analyse data on inputs and outputs, find patterns, and present their contributions through charts and reports. Scan the QR code for more information
Key Words:	**AI Systems:** Computer systems that use Artificial Intelligence to analyse data, recognise patterns, and make decisions or predictions automatically.


Example 5: Classification of Administration and Resources



APSCERT

https://aravathiteacher.com


ఉదాహరణ 4: నియంత్రణ మరియు ప్రభావాన్ని గుర్తించడం



ఆర్థిక కార్యకలాపాల్లో భూమి, శ్రమ, మూలధనం, వ్యాపార నైపుణ్యం వంటి అంశాలు ఉత్పత్తికి సహకరిస్తాయి, కానీ వాటి పాత్రలు నేరుగా కనిపించకపోవచ్చు; అవి ఉత్పత్తి మరియు లాభం వంటి ఫలితాల ద్వారా అర్థమవుతాయి. అలాగే, కృత్రిమ మేధస్సు (AI) ఖర్చులు, inputs, ఉత్పత్తి స్థాయిల వంటి డేటాను విశ్లేషించి నమూనాలను గుర్తించి ప్రతీ అంశం ఫలితాలపై ఎలా ప్రభావం చూపుతుందో చూపిస్తుంది. అందువల్ల, ఆర్థిక శాస్త్రం మరియు AI రెండూ కూడా వాటి ప్రభావాల ద్వారా కనిపించని భాగస్వామ్యాలను అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి.

AIతో ఆలోచించడం :	కంప్యూటర్ భూమి, శ్రమ, మూలధనం వంటి అంశాలను నేరుగా చూడలేకపోయినా, అది కృత్రిమ మేధస్సు (AI)ను ఉపయోగించి ఇన్‌పుట్‌లు మరియు అవుట్‌పుట్‌లపై ఉన్న డేటాను విశ్లేషిస్తుంది, నమూనాలను గుర్తిస్తుంది, మరియు వాటి పాత్రను చార్టు మరియు నివేదికల రూపంలో ప్రదర్శిస్తుంది. మరింత సమాచారం కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
కీలక పదాలు :	**AI వ్యవస్థలు –** డేటాను విశ్లేషించి, నమూనాలను గుర్తించి, స్వయంచాలకంగా నిర్ణయాలు లేదా అంచనాలు చేసే కృత్రిమ మేధస్సు ఆధారిత కంప్యూటర్ వ్యవస్థలు.

ఉదాహరణ 5 : పరిపాలన మరియు వనరుల వర్గీకరణ



AP SCERT

https://aravathiteacher.com

Artificial Intelligence (AI) helps students learn about the Kakatiya Kingdom in a simple and clear way by organising information into categories. Just as the Kakatiya rulers divided their kingdom into regions, assigned duties to officials, and classified land based on fertility and irrigation, AI also arranges information under headings like rulers, administration, land, and resources. It uses charts, maps, and visuals to make learning easy and interesting. AI also connects different ideas like agriculture, trade, and governance. Thus, like the Kakatiya system, AI uses classification and patterns to organise information and make learning easy and effective.

Thinking with AI :	A computer system uses programmed steps and AI to analyse data on land, irrigation, and administration, and then classify and store it into organised categories for easy understanding. Scan the QR code for more information
Key Words:	**Data Classification:** The process of organising data into categories so that it can be easily stored, accessed, and analysed by computer systems.

Guidence: When teaching examples, first focus on the textbook concepts through discussion, activities, or simple demonstrations like map work, timelines, charts, role-play, or classifying resources. Make sure students understand the social science ideas such as observing society, classifying regions, organising administration, understanding colonial impact, elections, factors of production, or governance before introducing AI applications. Use classroom activities with maps, tables, case studies, and historical examples first. Encourage students to describe in their own words how human processes like observing, comparing, classifying, and organising information are similar to how machines handle data

Exploring with AI

Understanding AI in Social Science Learning

Artificial Intelligence enables computers to analyse information, recognise patterns, and present explanations in simple language. In Social Studies learning, AI can help in understanding maps, timelines, historical events, government systems, and economic activities. It can generate practice questions, summaries, and simple explanations related to the lessons of Class 8 Social Studies. However, AI does not replace teachers, classroom discussion, map work, or textbooks.

The textbook remains the primary and reliable source of Social Studies knowledge. AI serves only as a supportive learning assistant.

https://aravathiteacher.com

కృత్రిమ మేధస్సు (AI), విద్యార్థులు కాకతీయ రాజ్యాన్ని సరళంగా మరియు స్పష్టంగా నేర్చుకునేందుకు, సమాచారాన్ని వర్గాలుగా ఏర్పాటు చేస్తుంది. కాకతీయ రాజులు తమ రాజ్యాన్ని ప్రాంతాలుగా విభజించి, అధికారులకు విధులు అప్పగించి, భూమిని సారవంతం మరియు సాగు ఆధారంగా వర్గీకరించిన విధంగా, AI కూడా సమాచారాన్ని పాలకులు, పరిపాలన, భూమి, వనరులు వంటి శీర్షికల కింద ఏర్పాటు చేస్తుంది. నేర్చుకోవడాన్ని సులభంగా, ఆసక్తికరంగా చేయడానికి, ఇది charts, మ్యాప్‌లు, దృశ్యాలను ఉపయోగిస్తుంది. AI వ్యవసాయం, వాణిజ్యం, పాలన వంటి విభిన్న ఆలోచనలను కూడా కలిపి చూపిస్తుంది. అందువల్ల, కాకతీయ వ్యవస్థలాగే, AI కూడా వర్గీకరణ మరియు నమూనాలను ఉపయోగించి సమాచారాన్ని సక్రమపరుస్తుంది. నేర్చుకోవడాన్ని సులభం మరియు సమర్థవంతం చేస్తుంది.

AIతో ఆలోచించడం :	కంప్యూటర్ సిస్టమ్ ప్రోగ్రామ్ చేసిన దశల మరియు AIని ఉపయోగించి భూమి, నీరావరణం, మరియు పరిపాలనపై డేటాను విశ్లేషించి, దాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికి వర్గీకరించి, క్రమబద్ధంగా నిల్వ చేస్తుంది. మరింత సమాచారం కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
కీలక పదాలు :	**డేటా వర్గీకరణ –** డేటాను వర్గాలుగా ఏర్పాటు చేసి, కంప్యూటర్ వ్యవస్థలు సులభంగా నిల్వ చేయడం, పొందడం మరియు విశ్లేషించడం చేయగల ప్రక్రియ.

మార్గదర్శకత్వం: ఉదాహరణలు బోధించే ముందు, పాఠ్యపుస్తకం అంశాలను చర్చ, కార్యకలాపాలు, మ్యాప్ వర్క్, టైమ్‌లైన్, చార్టు, రోల్-ప్లే లేదా వనరుల వర్గీకరణ ద్వారా చూపించండి. విద్యార్థులు సాంఘిక శాస్త్ర భావనలను-సమాజం, ప్రాంతాల వర్గీకరణ, పరిపాలన, వలస పాలన ప్రభావం, ఎన్నికలు, ఉత్పత్తి అంశాలు-సరైన విధంగా అర్థం చేసుకున్నారని నిర్ధారించండి. ఆ తర్వాతే AI వినియోగాలను పరిచయం చేయండి. మొదట పటాలు, పట్టికలు, కేస్ స్టడీలు మరియు చారిత్రక ఉదాహరణలతో తరగతి గది కార్యకలాపాలను ఉపయోగించండి. పరిశీలించడం, పోల్చడం, వర్గీకరించడం మరియు సమాచారాన్ని వ్యవస్థీకరించడం వంటి మానవ ప్రక్రియలు, యంత్రాలు డేటాను నిర్వహించే విధానాన్ని ఎలా పోలి ఉంటాయో వారి సొంత మాటల్లో వివరించమని విద్యార్థులను ప్రోత్సహించండి.

AI తో అన్వేషణ

సాంఘిక శాస్త్ర అభ్యసనంలో కృత్రిమ మేధను అర్థం చేసుకోవడం

కృత్రిమ మేధ (AI) కంప్యూటర్లకు సమాచారాన్ని విశ్లేషించడానికి, నమూనాలను గుర్తించడానికి మరియు సరళమైన భాషలో వివరణలను అందించడానికి వీలు కల్పిస్తుంది. సాంఘిక శాస్త్ర అభ్యసనంలో, పటాలు, కాలపట్టికలు, చారిత్రక సంఘటనలు, ప్రభుత్వ వ్యవస్థలు మరియు ఆర్థిక కార్యకలాపాలను అర్థం చేసుకోవడంలో AI సహాయపడుతుంది. ఇది 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠాలకు సంబంధించిన అభ్యాస ప్రశ్నలు, సారాంశాలు మరియు సరళమైన వివరణలను రూపొందించగలదు. అయితే, AI ఉపాధ్యాయులకు, తరగతి గది చర్చలకు, పటాల అభ్యాసానికి లేదా పాఠ్యపుస్తకాలకు ప్రత్యామ్నాయం కాదు.

సాంఘిక శాస్త్ర పరిజ్ఞానానికి పాఠ్యపుస్తకమే ప్రాథమిక మరియు విశ్వసనీయమైన మూలంగా ఉంటుంది. AI కేవలం ఒక సహాయక అభ్యసన సాధనంగా మాత్రమే పనిచేస్తుంది.

APSCERT

https://aravathiteacher.com

Accessing AI for Social Science Learning

AI tools may be accessed through school computer laboratories under teacher guidance or through digital devices at home under parental supervision. AI must always be used responsibly and strictly for educational purposes related to History, Geography, Civics, and Economics.

Safe and Responsible Use of AI

While using AI tools, personal information such as name, address, school details, or passwords must never be shared. AI responses must not be copied directly without understanding. All information generated by AI must be verified with the Social Studies textbook. AI must not be used during examinations.

Responsible use of AI strengthens discipline, honesty, and critical thinking in Social Science.

The results of AI can be used in Tool 1 and Tool 3 of the assessment book. All responses generated by AI must be verified with the Social Studies textbook before final understanding or submission.

Writing Effective Prompts in Social Science

A prompt is the instruction or question given to an AI tool.

A good Social Studies prompt should include :

- Class level (Class 8)
- Lesson name
- Clear topic or concept
- Request for simple or step-by-step explanation if needed

Example Prompt : "I am a Class 8 student. Please explain the causes of the reorganisation of Indian states in simple language with one example."

Types of Prompts in Social Science Learning

1. **Concept Understanding Prompt:** This type of prompt is used to understand a Social Studies concept clearly in simple language.

   Example: "I am a Class 8 student. Please explain the meaning of natural resources and their importance in simple language with one example.".

AP SCERT

https://aravathiteacher.com

సాంఘిక శాస్త్ర అభ్యసనం కోసం AIని వినియోగించడం

కృత్రిమ మేధస్సు (AI) డేటాను విశ్లేషించడానికి, నమూనాలను గుర్తించడానికి, మరియు సరళ వివరణలు ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది మ్యాప్‌లు, చరిత్ర, పాలన, ఆర్థికశాస్త్రం నేర్చుకోవడంలో సహాయం చేస్తుంది, కానీ ఉపాధ్యాయులు లేదా పాఠ్యపుస్తకాలను భర్తీ చేయదు; అవి ఇంకా ప్రధాన జ్ఞాన మూలాలు.

AI యొక్క సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన ఉపయోగం

AIని పాఠశాల ల్యాబ్‌లో ఉపాధ్యాయుల మార్గదర్శనంలో లేదా ఇంట్లో తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే ఉపయోగించాలి. వ్యక్తిగత సమాచారాన్ని పంచవద్దు. AI సమాధానాలను అర్థం చేసుకోకుండా నేరుగా కాపీ చేయరాదు. సమాధానాలను పాఠ్యపుస్తకాలతో ధృవీకరించండి. పరీక్షల్లో AI ఉపయోగించవద్దు.

AI ని బాధ్యతాయుతంగా ఉపయోగించడం వల్ల సాంఘిక శాస్త్రంలో క్రమశిక్షణ, నిజాయితీ మరియు విమర్శనాత్మక ఆలోచనా విధానం బలపడతాయి.

AI ఫలితాలను Assessment పుస్తకంలోని టూల్ 1 మరియు టూల్ 3లో ఉపయోగించవచ్చు. AI ద్వారా పొందిన సమాధానాలను తుదిగా అర్థం చేసుకోవడానికి లేదా సమర్పించడానికి పాఠ్యపుస్తకంతో ధృవీకరించాలి.

సాంఘిక శాస్త్రంలో సమర్థవంతమైనప్రాంప్ట్‌లను రాయడం

ప్రాంప్ట్ అనేది ఒక AI సాధనానికి ఇచ్చే సూచన లేదా ప్రశ్న.

ఒక మంచి సాంఘిక శాస్త్ర ప్రశ్నలో ఇవి ఉండాలి:

- తరగతి స్థాయి (8వ తరగతి)
- పాఠం పేరు
- స్పష్టమైన అంశం లేదా భావన
- అవసరమైతే, సులభమైన లేదా దశలవారీ వివరణ కోసం అభ్యర్థన

ఉదాహరణ ప్రశ్న: “నేను 8వ తరగతి విద్యార్థిని. దయచేసి భారత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు గల కారణాలను ఒక ఉదాహరణతో సులభమైన భాషలో వివరించండి.”

సాంఘిక శాస్త్ర అభ్యసనంలో ప్రేరేపణల రకాలు

1. **భావన అవగాహన ప్రేరేపణ:** సాంఘిక శాస్త్ర భావనను సరళమైన భాషలో స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ఈ రకమైన ప్రేరేపణ ఉపయోగపడుతుంది.

   ఉదాహరణ: “నేను 8వ తరగతి విద్యార్థిని. దయచేసి సహజ వనరుల అర్థాన్ని మరియు వాటి ప్రాముఖ్యతను ఒక ఉదాహరణతో సరళమైన భాషలో వివరించండి.”

AP SCERT

https://aravathiteacher.com

2. **Comparison or Analytical Prompt :** This type of prompt is used to compare two events, systems, or ideas or to analyse their differences and similarities. **Example:** "I am a Class 8 student. Please explain the difference between colonial rule and independent rule in India with two points." This type of prompt is used to apply Social Studies knowledge to an activity or real-life situation.
3. **Prompt :** Social science is used to apply what is learned to real-life situations. **Example:** "I am a Class 8 student. Help me to prepare a simple timeline of the major events in the rise of the Marathas and explain their importance."

Can AI Make Mistakes?

AI systems are useful, but they are not always correct. AI cannot understand history, society, or human values like people do. It depends fully on the information (data) given to it. If the data about historical events, maps, or government systems is incomplete or incorrect, the AI may give wrong or misleading answers. Sometimes AI may produce responses that sound correct but are not accurate.

Therefore, all AI-generated information in Social Science must be carefully checked with the textbook and teacher guidance. AI can support learning, but it cannot replace textbooks, map work, discussion, or critical thinking

Myth	Fact
AI is useful only in science subjects.	AI can also be used in Social Science to study maps, population, and history.
AI is "magic" that knows the future of the economy	AI identifies hidden relationships in datasets (like inputs vs. profit) to show us what might happen based on numbers.

Do You Know?

"Digital arrest" is an online scam where criminals pretend to be police or government officials and threaten people through phone or video calls. For more information ask AI about this topic.

Guidance:

Before allowing any AI-based activity, learners should first read the relevant Social Studies lesson thoroughly. Show students how to write clear, subject-based prompts by including the class level, lesson name, and topic. Monitor how students use AI tools and ensure that all responses are verified with the Social Science textbook. Make it clear that AI-generated answers must not be copied directly without understanding. Encourage responsible digital behaviour and academic honesty. AI should be used only to improve understanding of History, Geography, Civics, and Economics, and not to complete work mechanically.

AP SCERT

https://aravathiteacher.com

2. **పోలిక లేదా విశ్లేషణాత్మక ప్రేరేపణ :** రెండు సంఘటనలు, వ్యవస్థలు లేదా ఆలోచనలను పోల్చడానికి లేదా వాటి మధ్య ఉన్న తేడాలు మరియు సారూప్యతలను విశ్లేషించడానికి ఈ రకమైన ప్రేరేపణ ఉపయోగపడుతుంది.
ఉదాహరణ: "నేను 8వ తరగతి విద్యార్థిని. దయచేసి భారతదేశంలో వలస పాలన మరియు స్వతంత్ర పాలన మధ్య ఉన్న తేడాను రెండు అంశాలతో వివరించండి." సాంఘిక శాస్త్ర పరిజ్ఞానాన్ని ఒక కృత్యానికి లేదా నిజ జీవిత పరిస్థితికి అన్వయించడానికి ఈ రకమైన ప్రేరేపణ ఉపయోగపడుతుంది.

3. **అన్వయాత్మక :** సాంఘిక శాస్త్రంలో నేర్చుకున్న విషయాలను నిజజీవిత పరిస్థితులకు అన్వయించడానికి ఉపయోగిస్తారు.
ఉదాహరణ: "నేను 8వ తరగతి విద్యార్థిని. మరాఠాల ఎదుగుదలలోని ప్రధాన సంఘటనల సరళమైన కాలపట్టికను తయారు చేయడానికి మరియు వాటి ప్రాముఖ్యతను వివరించడానికి నాకు సహాయం చేయండి."

AI తప్పులు చేస్తుందా?

AI వ్యవస్థలు ఉపయోగకరమైనవే, కానీ అవి ఎల్లప్పుడూ సరైనవి కావు. మనుషుల వలె AI చరిత్రను, సమాజాన్ని, లేదా మానవ విలువలను అర్థం చేసుకోలేదు. అది దానికి అందించబడిన సమాచారం (డేటా)పై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. చారిత్రక సంఘటనలు, పటాలు, లేదా ప్రభుత్వ వ్యవస్థల గురించిన డేటా అసంపూర్ణంగా లేదా తప్పుగా ఉంటే, AI తప్పుడు లేదా తప్పుదారి పట్టించే సమాధానాలను ఇవ్వవచ్చు. కొన్నిసార్లు AI సరైనవిగా అనిపించే ప్రతిస్పందనలను ఇవ్వవచ్చు, కానీ అవి కచ్చితమైనవి కాకపోవచ్చు.

అందువల్ల, సాంఘిక శాస్త్రంలో AI ద్వారా రూపొందించబడిన సమాచారం అంతటినీ పాఠ్యపుస్తకం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో జాగ్రత్తగా సరిచూసుకోవాలి. AI అభ్యసనకు తోడ్పడగలదు, కానీ అది పాఠ్యపుస్తకాలు, పటాల పని, చర్చ, లేదా విమర్శనాత్మక ఆలోచనల స్థానాన్ని భర్తీ చేయలేదు.

అపోహ	వాస్తవం
AI కేవలం సైన్స్ సబ్జెక్టులలో మాత్రమే ఉపయోగపడుతుంది.	మ్యాపులు, జనాభా మరియు చరిత్రను అధ్యయనం చేయడానికి సోషల్ సైన్స్‌లో కూడా A.I ని ఉపయోగించవచ్చు.
AI ఆర్థిక వ్యవస్థ యొక్క భవిష్యత్తును అంచనా వేసే ఒక "మాయాజాలం".	AI డేటాసెట్‌లలోని దాగి ఉన్న సంబంధాలను (ఉదాహరణకు: పెట్టుబడి vs లాభం) గుర్తించి, గణాంకాల ఆధారంగా ఏమి జరగవచ్చో మనకు చూపుతుంది.

మీకు తెలుసా?

'డిజిటల్ అరెస్ట్' అనేది ఒక ఆన్‌లైన్ మోసం; ఇందులో నేరస్తులు పోలీసులుగా లేదా ప్రభుత్వ అధికారులమని నటిస్తూ, ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా ప్రజలను బెదిరిస్తుంటారు. దీనికి సంబంధించిన మరింత సమాచారం కోసం, AIని అడగండి.

మార్గదర్శకత్వం:

ఏదైనా AI-ఆధారిత కార్యకలాపానికి అనుమతి ఇచ్చే ముందు, అభ్యాసకులు మొదట సంబంధిత సాంఘిక శాస్త్ర పాఠాన్ని క్షుణ్ణంగా చదవాలి. తరగతి స్థాయి, పాఠం పేరు మరియు అంశాన్ని చేర్చడం ద్వారా స్పష్టమైన, విషయ-ఆధారిత సూచనలను ఎలా వ్రాయాలో విద్యార్థులకు చూపించండి. విద్యార్థులు AI సాధనాలను ఎలా ఉపయోగిస్తున్నారో పర్యవేక్షించండి మరియు అన్ని ప్రతిస్పందనలు సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంతో సరిచూడబడ్డాయని నిర్ధారించుకోండి. AI రూపొందించిన సమాధానాలను అర్థం చేసుకోకుండా నేరుగా కాపీ చేయకూడదని స్పష్టం చేయండి. బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తనను మరియు విద్యాపరమైన నిజాయితీని ప్రోత్సహించండి. చరిత్ర, భూగోళశాస్త్రం, పౌరశాస్త్రం మరియు అర్థశాస్త్రంపై అవగాహనను మెరుగుపరచడానికి మాత్రమే AIని ఉపయోగించాలి, అంతేగానీ పనిని యాంత్రికంగా పూర్తి చేయడానికి కాదు.

AP SCERT
https://aravathiteacher.com

Chapter-wise AI-Supported Exploration

Tasks for Students to Explore with AI (Social Science – Semester 1)

Chapter	Foundational Level	Analytical Level	Creative Level
Chapter 1: India and the world: Land and the people (Natural Resources and their use)	• Identify major landforms and natural resources. • Define renewable and non-renewable resources.	• Compare different types of resources. • Analyse how land and resources affect human life.	• Prepare digital map showing landforms and resources. • Compare human resource use with computer-based resource mapping.
Chapter 2 :Reshaping India`s Political map	• List Indian states and languages. • Define reorganisation of states.	• Compare political maps before and after reorganisation. • Analyse reason for linguistic states.	• Create a timeline of state formation. • Compare human grouping of regions with computer based classific ation. weather detection.
Chapter 3 : The Rise of the Marathas	• Identify Shivaji and major forts. • List featurs of Maratha administration.	• Compare miliatary and revenue systems. • Analyse the role of forts in defence.	• Design a chart of different types of fort. • Compare historical administration with digital data organisation.
Chapter 4 : The Colonial Era in India	• List major colonial policies. • Identify effects of British rule.	• Compare Indian economy before and after colonial rule. • Analyse Impact on farmers and industries.	• Prepare a flowchart ofcolonial exploitation. • Compare historical impact study with digital data analysis.
Chapter 5: The Kakatiya kingdom	• Identify major Kakatiya rulers. • List important features of administration.	• Compare fort admini stration and irrigation systems. • Analyse cultural and economic development.	• Prepare a timeline of Kakatiya rulers. • Compare historical administration with digital record systems.
Chapter 6 : Universal Freanchise and India`s Electoral system.	• Define Universal adult franchise. • List stages of elections.	• Compare voting rights before and after process. • Analyse importance of free and fair elections.	• Create a digital chart of the election Independence. • Compar human voting with electronic data processiong.

AP SCERT

https://aravathiteacher.com

అధ్యాయాల వారీగా AI ఆధారిత అన్వేషణ

విద్యార్థులు AI తో అన్వేషించవలసిన కృత్యాలు (సాంఘిక శాస్త్రం – సెమిస్టర్ 1)

అధ్యాయం	పునాది స్థాయి (Foundational)	విశ్లేషణాత్మక స్థాయి (Analytical)	సృజనాత్మక స్థాయి (Creative)
అధ్యాయం 1: భారతదేశం మరియు ప్రపంచం: భూమి మరియు ప్రజలు	• ప్రధాన భూస్వరూపాలు, సహజ వనరులను గుర్తించడం • పునరుత్పాదక మరియు పునరుత్పాదకతలేని వనరులను నిర్వచించడం.	• వివిధ రకాల వనరులను పోల్చడం. • భూమి మరియు వనరులు మానవజీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో విశ్లేషించండి.	• భూస్వరూపాలు మరియు వనరులను చూపే డిజిటల్ మ్యాప్‌ను సిద్ధం చేయడం. • కంప్యూటర్ ఆధారిత రిసోర్స్ మ్యాపింగ్‌తో పోల్చడం
అధ్యాయం 2 : భారతదేశ రాజకీయ పటం పునరాకృతి	• భారతీయ రాష్ట్రాలు మరియు భాషల జాబితా రూపొందించడం. • రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను నిర్వచించడం.	• పునర్వ్యవస్థీకరణకు ముందు మరియు తర్వాత రాజకీయ పటాలను పోల్చడం. • భాషాయుక్త రాష్ట్రాల ఏర్పాటు కారణాలను విశ్లేషించండి.	• రాష్ట్రాల ఏర్పాటు క్రమాన్ని తెలిపే టైమ్‌లైన్‌ను రూపొందించడం. • ప్రాంతాల వర్గీకరణలో మానవ మేధకు, కంప్యూటర్ ఆధారిత వర్గీకరణకు మధ్య వ్యత్యాసాన్ని పోల్చడం.
అధ్యాయం 3 : మరాఠాల ఆవిర్భావం	• శివాజీ మరియు ప్రధాన కోటలను గుర్తించడం. • మరాఠా పరిపాలనలోని ముఖ్యాంశాలను జాబితాచేయడం.	• సైనిక మరియు ఆదాయ వ్యవస్థలను పోల్చడం. • రక్షణలో కోటల పాత్రను విశ్లేషించండి.	• వివిధ రకాల కోటల చార్ట్‌ను రూపొందించడం. • చారిత్రక పరిపాలను డిజిటల్ డేటా ఆర్గనైజేషన్‌తో పోల్చడం.
అధ్యాయం 4 : భారతదేశంలో వలస పాలనాకాలం	• ప్రధాన వలస విధానాలను జాబితా చేయడం. • బ్రిటీష్ పాలన ప్రభావాలను గుర్తించడం.	• వలస పాలనకు ముందు మరియు తర్వాత భారత ఆర్థిక వ్యవస్థను పోల్చడం. • రైతులపై, పరిశ్రమలపై ప్రభావాన్ని విశ్లేషించడం.	• వలసవాద దోపిడిని తెలిపే ఫ్లోచార్ట్ సిద్ధం చేయడం. • చారిత్రక పరిపాలనను డిజిటల్ డేటా అనాలిసిస్‌తో పోల్చడం.
అధ్యాయం 5 : కాకతీయ రాజ్యం	• ప్రధాన కాకతీయ పాలకులను గుర్తించండం. • పరిపాలనలోని ముఖ్య లక్షణాలను జాబితా చేయడం.	• కోటల పరిపాలన మరియు నీటిపారుదల వ్యవస్థలను పోల్చడం. • సాంస్కృతిక మరియు ఆర్థిక అభివృద్ధిని విశ్లేషించండం.	• కాకతీయ పాలకుల కాల క్రమాన్ని సిద్ధం చేయడం. • చారిత్రక పరిపాలనను డిజిటల్ రికార్డ్ సిస్టమ్స్‌తో పోల్చడం.
అధ్యాయం 6 : సార్వజనీన ఓటు హక్కు మరియు ఎన్నికల వ్యవస్థ	• సార్వజనీన వయోజన ఓటు హక్కును నిర్వచించడం. • ఎన్నికల దశలను జాబితా చేయడం.	• స్వాతంత్ర్యానికి ముందు మరియు తర్వాత ఓటు హక్కును పోల్చడం. • స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రాముఖ్యతను విశ్లేషించడం.	• ఎన్నికల ప్రక్రియ యొక్క డిజిటల్ ఛార్ట్‌ను రూపొందించడం. • మానవ ఓటింగ్ విధానాన్ని ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్‌తో పోల్చడం.

AP SCERT

https://aravathiteacher.com

Chapter 7 : The Parliamentary System **Legislature and Executive**	• Identify Parts of Parliament. • List functions of Legislature and executive.	• Compare Lok sabha and Rajya sabha. • Analyse the relationship between Legislature and executive.	• Prepare a organisational chart of government. • Compare human governance structure with digital information systems.
Chpater 8: Factors of Production	• Define land, labour, capital, and enterprise. • Give examples of each factor.	• Compare differnt factors of production. • Analyse their role in economic activities. with other periods.	• Prepare aa concpet map of production factors. • Compare human production planning with computer based planning.

Students may undertake small community-oriented projects under teacher or parental guidance to apply Social Studies learning in real-life situations. Activities such as preparing simple village or ward maps, collecting information about local resources, making timelines of local history, observing election processes, or studying occupations in the neighbourhood help in strengthening understanding and social responsibility.

Guidance: During the concluding discussion, guide learners to reflect on how the eight lessons together develop core social science abilities. Help them express how observation of society, reading and interpreting maps, comparing historical events, classifying resources and institutions, and understanding systems of governance are essential both in Social Studies learning and in intelligent digital systems. Encourage small, supervised community-based activities that apply textbook knowledge to everyday life. Reinforce disciplined thinking, ethical use of technology, and careful verification of information from reliable sources. The focus should remain on strengthening historical, geographical, political, and economic understanding while responsibly exploring technological applications.

Conclusion: The eight lessons of this semester develop essential social science skills such as observing society, reading and interpreting maps, classifying regions and resources, comparing historical events, and understanding systems of governance and production. These same skills form the foundation for how digital and intelligent systems organise information and identify patterns.

Social Studies learning prepares students to understand how data about people, land, government, and economy can be collected, analysed, and presented using modern technology. With careful study of the textbook, responsible use of digital tools, and thoughtful discussion, social knowledge becomes meaningful and useful for understanding the past, interpreting the present, and acting responsibly in society.

AP SCERT

https://anavathiteacher.com

అధ్యాయం 7 : పార్లమెంటరీ వ్యవస్థ: శాసన నిర్మాణ మరియు కార్యనిర్వాహక శాఖలు	• పార్లమెంటులోని భాగాలను గుర్తించడం. • శాసన నిర్మాణ మరియు కార్య నిర్వాహకశాఖల విధుల జాబితా చేయడం.	• లోక్‌సభ మరియు రాజ్య సభలను పోల్చడం • శాసన నిర్మాణ మరియు కార్య నిర్వాహకశాఖల మధ్య సంబంధాన్ని విశ్లేషించడం.	• ప్రభుత్వ నిర్మాణాన్ని తెలిపే ఆర్గనైజేషనల్ ఛార్ట్‌ను సిద్ధం చేయడం. • మానవ పాలనా డిజిటల్ ఇన్ఫర్మేషన్ నిర్మాణాన్ని సిస్టమ్స్‌తో పోల్చడం.
అధ్యాయం 8 : ఉత్పత్తి కారకాలు	• భూమి, శ్రమ, పెట్టుబడి మరియు వ్యవస్థాపనను నిర్వచించడం. • ప్రతి కారకానికి ఉదాహరణలు ఇవ్వడం.	• ఉత్పత్తిలోని వివిధ కారకాలను పోల్చడం. • ఆర్థిక కార్యకలాపాల్లో వాటి పాత్రను విశ్లేషించండం.	• ఉత్పత్తి కారకాలపై కాన్సెప్ట్ మ్యాప్ సిద్ధం చేయడం. • మానవ ఉత్పత్తి ప్రణాళికను కంప్యూటర్ ఆధారిత డేటా ప్లానింగ్‌తో పోల్చడం.

సాంఘిక శాస్త్రంలో నేర్చుకున్న విషయాలను నిజ జీవిత పరిస్థితులలో అన్వయించడానికి, విద్యార్థులు ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో చిన్న సామాజిక ప్రాజెక్టులను చేపట్టవచ్చు. సాధారణ గ్రామ లేదా వార్డు పటాలను తయారు చేయడం, స్థానిక వనరుల గురించి సమాచారాన్ని సేకరించడం, స్థానిక చరిత్ర కాలపట్టికలను రూపొందించడం, ఎన్నికల ప్రక్రియలను పరిశీలించడం లేదా పరిసర ప్రాంతాలలోని వృత్తులను అధ్యయనం చేయడం వంటి కార్యకలాపాలు అవగాహనను మరియు సామాజిక బాధ్యతను బలోపేతం చేయడంలో సహాయపడతాయి.

మార్గదర్శనం: ముగింపు చర్చ సందర్భంగా, ఈ ఎనిమిది పాఠాలు కలిసి ప్రధాన సాంఘిక శాస్త్ర సామర్థ్యాలను ఎలా అభివృద్ధి చేస్తాయో ఆలోచించేలా అభ్యాసకులకు మార్గదర్శనం చేయండి. సమాజాన్ని పరిశీలించడం, పటాలను చదివి అర్థం చేసుకోవడం, చారిత్రక సంఘటనలను పోల్చడం, వనరులు మరియు సంస్థలను వర్గీకరించడం, మరియు పరిపాలనా వ్యవస్థలను అర్థం చేసుకోవడం వంటివి సాంఘిక శాస్త్ర అభ్యసనంలోనూ, తెలివైన డిజిటల్ వ్యవస్థలలోనూ ఎంత అవసరమో వ్యక్తపరచడంలో వారికి సహాయపడండి. పాఠ్యపుస్తక జ్ఞానాన్ని రోజువారీ జీవితానికి అన్వయించేలా, పర్యవేక్షణలో జరిగే చిన్న, సామూహిక కార్యకలాపాలను ప్రోత్సహించండి. క్రమబద్ధమైన ఆలోచన, సాంకేతికతను నైతికంగా ఉపయోగించడం, మరియు విశ్వసనీయ మూలాల నుండి సమాచారాన్ని జాగ్రత్తగా ధృవీకరించుకోవడం వంటివాటిని బలోపేతం చేయండి. సాంకేతిక అనువర్తనాలను బాధ్యతాయుతంగా అన్వేషిస్తూనే, చారిత్రక, భౌగోళిక, రాజకీయ, మరియు ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రీకరించాలి.

ముగింపు: ఈ సెమిస్టర్‌లోని ఎనిమిది పాఠాలు సమాజాన్ని పరిశీలించడం, పటాలను చదివి అర్థం చేసుకోవడం, ప్రాంతాలు మరియు వనరులను వర్గీకరించడం, చారిత్రక సంఘటనలను పోల్చడం, మరియు పరిపాలన మరియు ఉత్పత్తి వ్యవస్థలను అర్థం చేసుకోవడం వంటి అవసరమైన సాంఘిక శాస్త్ర నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. డిజిటల్ మరియు మేధో వ్యవస్థలు సమాచారాన్ని ఎలా వ్యవస్థీకరిస్తాయి, నమూనాలను ఎలా గుర్తిస్తాయి అన్నదానికి ఈ నైపుణ్యాలే పునాది వేస్తాయి.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలు, భూమి, ప్రభుత్వం మరియు ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సమాచారాన్ని ఎలా సేకరించవచ్చు, విశ్లేషించవచ్చు మరియు ప్రదర్శించవచ్చో అర్థం చేసుకోవడానికి సాంఘిక శాస్త్ర అభ్యసనం విద్యార్థులను సిద్ధం చేస్తుంది. పాఠ్యపుస్తకాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేయడం, డిజిటల్ సాధనాలను బాధ్యతాయుతంగా ఉపయోగించడం మరియు ఆలోచనాత్మక చర్చల ద్వారా, గతాన్ని అర్థం చేసుకోవడానికి, వర్తమానాన్ని వ్యాఖ్యానించడానికి మరియు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించడానికి సాంఘిక జ్ఞానం అర్థవంతంగా మరియు ఉపయోగకరంగా మారుతుంది.

APSCERT

https://amaravathiteacher.com

GLOSSERY

Alienated: Made to feel separated, unwanted, or no longer a part of something.

Apparatus: The complete structure of institutions and processes organized for a specific purpose, such as conducting elections.

Assent: Formal approval or agreement, especially by the President for a bill to become law.

Ballads: Song-like poems that tell a story, often passed down orally.

Ballot paper: A sheet of paper listing the candidates or parties that voters mark to indicate their choice in an election.

Barbaric: Extremely cruel or brutal; lacking civilization or culture.

Bibliophile: A person who loves and collects books.

Bureaucrats: Government officials who are not elected but help run departments and carry out laws and policies.

Cognitive development: How a child's brain grows and develops as they learn to think, understand, and solve problems.

Confederacy: A group of leaders or states that join together for a common cause.

Consortium: A group of separate organizations joining together for a common purpose or goal.

Corporate Social Responsibility: The responsibility of businesses to contribute to the wellbeing of society and the environment, beyond just making profits.

De facto: In reality or in practice, even if not officially stated.

Decolonisation: The process by which a country becomes free from foreign rule, and begins to recover its own control, identity, and way of life.

Demographic: Information about groups of people, such as their age, gender, income, and where they live.

Desecrate: To damage or treat a holy place or object with disrespect.

Devanagari: A script used to write Sanskrit, Hindi, Marathi, and several other Indian languages.

Epoch: A very important or significant period in history or in someone's life.

Guerrilla warfare: A fighting style where small groups use speed, surprise, and knowledge of the local terrain to defeat larger armies.

Impelled: Forced by a feeling or idea.

Incensed: Very angry or enraged.

Indigenous: Native to or naturally existing in a particular place; originating from that area.

Innocuous: Harmless; not likely to offend or provoke.

Insignia: A symbol or badge representing a kingdom or ruler.

Kaizen: A Japanese approach to work that focuses on making small, continuous improvements in how things are done.

Legacy: Something valuable (like knowledge, traditions, or achievements) passed down from earlier times.

Martyrdom: Dying or suffering greatly for a cause, especially religious or moral.

Mercenaries: Soldiers hired to serve in a foreign army group, or organization.

Mulching: Covering the soil with a layer of material (like straw or leaves) to protect it and improve its condition.

Notorious: Famous for something bad. Ornate: Highly decorated, often with complex and fancy designs.

Persecution: The act of treating someone unfairly and cruelly, especially because of their religion, race, or political beliefs.

Philanthropist: A person who helps others by giving money, time, or effort to good causes, especially to improve people's lives.

Plunder: To steal goods by force during a war or invasion.

Premium prices: Higher-than-average price for a product or service.

Proxy voting: Voting in someone else's name (which is not allowed in fair elections).

Resurgence: A rise or comeback of something after a period of little activity.

Retaliatory: Done in response to an attack or harmful action.

AP SCERT

https://aravathiteacher.com

పదకోశం

పరాయీకరణ : సమాజం, కుటుంబం లేదా స్నేహితుల నుండి మానసికంగా, భౌతికంగా దూరం కావటం, తనవారికే పరాయిగా మారటం.

ఉపకరణం : ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం ఏర్పడిన సంస్థలు, యంత్రాంగం. ఉదా : ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం.

ఆమోదం : ఏదైనా ఒక ప్రతిపాదనకు సమ్మతిని తెలియజేయటం. సాధారణంగా రాష్ట్రపతి ఒక బిల్లును ఆమోదిస్తే అది చట్టంగా మారుట.

జానపద గాథలు : చారిత్రక సంఘటనలను భావోద్వేగాలతో కూడిన పాటల ద్వారా మౌఖికంగా తర్వాతి తరాలకు అందించబడేవి.

బ్యాలెట్ పేపర్ : ఓటు పత్రం లేదా ఎన్నికల పత్రం. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల పేర్లు, గుర్తులు కలిగియుండి, ఓటర్లు తమకు నచ్చిన వారికి ఓటు వేసేందుకు ఉపయోగపడుతుంది.

అనాగరిక : అత్యంత క్రూరమైన, నాగరికత తెలియని.

పుస్తకాల పురుగు : పుస్తకాలను అమితంగా ప్రేమించే, సేకరించే, చదివే వ్యక్తి.

బ్యూరోక్రాట్స్ : ప్రభుత్వంలో ఉన్నతోద్యోగులు, పరిపాలనా యంత్రాంగంలో సభ్యులు, విధాన నిర్ణయాలలో కీలకపాత్ర పోషించేవారు.

సంజ్ఞాత్మక వికాసము : పిల్లలు తమ పరిసరాలను అర్థం చేసుకొంటూ ఆలోచించే విధానం. సమస్యా పరిష్కారాలు, తార్కిక ఆలోచనలకు సంబంధించిన అభివృద్ధి.

సమాఖ్య : ఉమ్మడి ప్రయోజనాల కోసం ఒకే లక్ష్యంతో కలిసి పనిచేసే వ్యక్తులు లేదా దేశాల సమూహం.

కన్సార్టియం : ఉమ్మడి లక్ష్య సాధనకు కలిసి ఏర్పడిన కొన్ని సంస్థల సమూహం.

కార్పొరేట్ సామాజిక బాధ్యత : పెద్ద వ్యాపార సంస్థలు కేవలం లాభాలను పొందటమే కాకుండా, తమ లాభాల నుండి కొంత వాటాను సామాజిక, పర్యావరణ శ్రేయస్సు కొరకు కేటాయించుట.

డిఫ్యాక్టో : ఎలాంటి అధికారిక హోదా లేనప్పటికీ వాస్తవ అధికారాలు చెలాయించేవారు.

వలస విముక్తి : ఒక దేశం విదేశీ పాలన నుండి విముక్తి పొంది, సొంత గుర్తింపు, నియంత్రణ, జీనవ విధానం సాధించే ప్రక్రియ.

జనాభా గణాంక అధ్యయనం: ఒక ప్రాంతం జనాభా యొక్క వయస్సు, లింగం, ఆదాయం, నివాస స్థలం వంటి వివరాలను తెలిపేది. దీనిని 'డెమోగ్రాఫిక్' అంటారు.

అపవిత్రం చేయు : పవిత్ర స్థలాన్ని లేదా వస్తువును దెబ్బతీయటం లేదా అగౌరవపరచటం.

దేవనాగరి : సంస్కృతం, హిందీ, మరాఠీ మరియు అనేక ఇతర భారతీయ భాషలను వ్రాయడానికి ఉపయోగించే లిపి.

శకం లేదా యుగం : చరిత్రలో లేదా ఒకరి జీవితంలో చాలా ముఖ్యమైన కాలం.

గెరిల్లా యుద్ధం : స్థానిక భూభాగం గురించి అవగాహన ఉన్న చిన్న సమూహాలు వేగంగా, ఆశ్చర్యం గొలిపే విధంగా పెద్ద సమూహాలపై చేసే మెరుపుదాడుల వ్యూహం.

ప్రేరేపించు : ఒక ఆలోచన లేదా భావన ద్వారా ముందుకు నడిపించు.

మండిపడు : చాలా కోపించు.

స్వదేసి : ఒక నిర్దిష్ట ప్రదేశంలో స్థానికంగా ఉండటం, ఆ ప్రాంతం నుండి ఉద్భవించటం.

నిరుపద్రవం : హాని చేయని, ప్రలోభపెట్టని.

అధికార చిహ్నం : హోదాను, అధికారమును తెలియజేసే గుర్తులు.

కైజెన్ : చిన్న చిన్న పనుల ద్వారా నిరంతర ప్రగతి సాధించే జపనీస్ పని విధానం.

వారసత్వ సంపద : పూర్వీకుల నుండి పొందిన జ్ఞానము, సాంప్రదాయాలు, విజయాలు వంటి విలువైన సంపద.

బలిదానం : మతపరమైన లేదా నైతిక కారణం కోసం బాధపడటం లేదా మరణించటం.

కిరాయి సైనికులు : విదేశీ సైనిక సంస్థలలో సేవ చేయుటకు నియమించబడిన సైనికులు.

మల్చింగ్ : నేలను రక్షించడానికి లేదా దాని స్థితిని మెరుగు పరచడానికి గడ్డి, ఆకులు వంటి పదార్థాల పొరతో కప్పివుంచడం.

అపఖ్యాతి : ఏదైనా చెడు విషయంతో ప్రసిద్ధి చెందుట.

పీడించు : మతం, జాతి లేదా రాజకీయ కారణాలవల్ల ఎవరితోనైనా అన్యాయంగా, క్రూరంగా ప్రవర్తించుట.

పరోపకారి : మంచి పనులకు ముఖ్యంగా ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి డబ్బు ఇవ్వడం ద్వారా ఇతరులకు సహాయం చేసే వ్యక్తి.

దోపిడీ లేదా కొల్లగొట్టడం : యుద్ధం లేదా దండయాత్ర సమయంలో బలవంతంగా వస్తువులను తీసుకెళ్లడం.

ప్రీమియం ధర : ఒక ఉత్పత్తి లేదా సేవ యొక్క సగటు ధరకంటే ఎక్కువ.

ప్రాక్సీ ఓటింగ్ : వేరొకరి బదులు ఓటు వేయటం.

పునరుజ్జీవనం : మరుగునపడిన ఏదైనా ఒక విషయం కొంతకాలం తర్వాత మళ్లీ ప్రారంభించబడి, అభివృద్ధి చెందడం.


ప్రతీకార చర్య: దాడికి లేదా హానికరమైన చర్యకు ప్రతిస్పందనగా చేసేది.

AP SCERT

https://aravathiteacher.com



https://www.vecteezy.com



APSCERT

https://amaravatiteacher.com

Exploring Society, India and Beyond for Class 8 develops students' understanding of human life, historical developments, and the interaction between geography, society and governance. Students examine the rise and expansion of empires, colonial transformations, natural resources and economic systems. The curriculum builds awareness of cultural diversity, democratic institutions, and the importance of sustainable resource use. It also helps learners understand historical continuity and change, governance structures, and economic life in modern India and the world.

SEM - 1

Class 8 — Social Science

Curricular Goals

Learning outcomes

CG 1: Understanding human life

- Locates important mineral regions on India map
- Interprets maps, pictures, and historical infographics
- Identifies Maratha cities, colonial centres
- Understands electoral and parliamentary visuals.

CG 2: Continuity and change in history.

- Identifies medieval period developments
- Explains rise of Marathas and Shivaji
- Understands colonial expansion and its impact.
- Examines leadership of Queen Rudrama Devi

CG 3: Social and historical changes

- Understands Bhakti Movement impact
- Analyses resistance movements against coloniaal rule
- Explains causes for Revolt of 1657

CG 4: India's place in geography and cultures

- Understands Mughal and Vijayanagara contributions
- Explore Kakatiya dynasty achievements.
- Appreciates cultural heritage and architecture.
- Understands administrative systems of empires.

CG 5: Analysing geography and society.

- Defines natural resources and their types.
- Understands sustainable resource use.
- Examines Green Revolution effects
- Identifies people as economic resources.

CG 6: Resources and livelihoods

- Understands Universal Adult Franchise.
- Explains Election Commission functions.
- Describe structure of Indian Parliament
- Understands Centre-State power

CG 9: Society and livelihoods

- Identifies factors of production
- Understands role of capital and entrepreneurs.
- Explains economic production systems
- Analyses colonial economic policies

THEME A: India and the World

- Natural resources and their use

THEME B: Tapestry of the Past

- Reshaping India's Political Map
- The Rise of the Marathas
- The Colonial Era in India
- Kakatiya Dynasty

THEME D: Governance and Democracy

- Universal Franchise and India's Electoral System
- The Parliamentary System: Legislature and Executive

THEME E:

Economic Life Around Us

- Factors of Production

APSCERT

https://saraswathitseaber.com